C

1869

1869

Vidwan Savitri Devi.
Mazumdar

VOL. 5.

I

శ్రీరస్తు.

శివపాంథ్ చరిత్ర

కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ పర్వములు.



చెన్నపురి:

వావిళ్ళ. రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

వారిచే ప్రకటితము.

1926

All Rights Reserved.

II

విషయసూచిక.

కర్ణపర్వము - ప్రథమాశ్వాసము.

విషయము.			పుట.
సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ గర్ణునితెగుటం జెప్పుట	...	...	1
ధృతరాష్ట్రుఁడు గర్ణమరణంబు విని పలవించుట	...	...	3
దుర్యోధనుఁడు గర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట	...	...	6
కర్ణునిమొదటినాఁటియుద్ధము	...	...	7
భీమధూర్తి యనురాజు భీమునితోఁ యుద్ధము సేసి చచ్చుట	...	...	9
ప్రతివింధ్యుఁడు చిత్రుఁ డనురాజుం జంపుట	...	...	12
దుశ్శాసనుఁడు సహదేవునితోఁ యుద్ధంబు సేసి మూర్ఛిల్లుట	...	...	14
కర్ణుఁడు నకులుని విరథుంజేసి యవమానించుట	...	...	16
ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యునితోఁ దలపడి యోడిపోవుట	...	...	18
దుర్యోధనుఁడు ధర్మజునితోఁ యుద్ధము సేసి విరథుఁ డగుట	...	...	20
దుర్యోధనుఁడు ధర్మజుతోఁ యుద్ధము సేసి మూర్ఛిల్లుట	...	...	22
కర్ణునికౌండవనాఁటియుద్ధము	...	...	24
దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబు నేయుమని ప్రార్థించుట		...	27
దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురులవృత్తాంతంబు సెప్పుట	...	...	28
త్రిపురసంహారముకొఱకు బ్రహ్మాదులు రుద్రునిం బ్రార్థించుట	...	...	30
రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోషపఱిచుట	...	...	33
శల్యుఁడు కర్ణునకు సారథ్యంబుసేయ నొడంబడుట	...	...	35

కర్ణపర్వము - ద్వితీయాశ్వాసము.

శల్యుఁడు కర్ణునుత్సాహంబునకు విఘ్నకరంబు లగువాక్యంబులు సెప్పుట		...	37
శల్యుఁ డర్జునుపరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలం బలుకుట	...	...	39
కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతనిదురాచారంబు లుగ్గడించుట	...	...	42
కాకము హంసముతోఁ సముద్రముమీఁదఁ బఱచి భంగపడుట	...	...	44
కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబులతెఱంగు సెప్పుట	...	...	46
కర్ణుఁడు హంసకాకీయోపాఖ్యానము విని కోపించి శల్యుని దూరుట	...	...	48
శల్యుఁడు కర్ణునితోఁ నప్పుడు దోఁచునుత్పాతంబులు సెప్పుట	...	...	50
కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట	...	...	52
కర్ణుఁడు పాంచాలకుమారుల నసేకులం జంపుట	...	...	55
భీమసేనుఁడు కర్ణనందనుఁ డగు సత్యసేనుంజంపి విజృంభించుట	...	...	56
కర్ణుఁడు ధర్మరాజు నొప్పించి యవమానించుట	...	...	59
భీముఁడు కర్ణుని మూర్ఛితుం జేసి నాలుక గోయంబూనుట	...	...	62
భీముఁడు శ్రుతవర్మాదికురుకుమారులఁ బెక్కండ్రఁ జంపుట	...	...	,,
సంశప్తకు లందఱు నొక్కపెట్ట యర్జునురథంబుపైఁ బడి యాఁగుట	...	...	65

విషయము.			పుట.
కృపాచార్యుండు సుకేతుం డనుపాంచాలకుమారునిం జంపుట	...	...	67
ధృష్టద్యుమ్నుఁడు దుర్యోధనుం డాఁకి విగళ్ళుఁ జేయుట	...	...	69
అశ్వత్థామ యర్జునుం బేరొక్కాని మారొక్కాఁ సంగ్రామంబు సేయుట	...	...	71
దండధారుం డనురాజు వెదండంబుతోడ సరుఁ జేఁ జచ్చుట	...	...	73
మలయధ్వజుం డనుపాండ్యమహారా జశ్వత్థామచేత జచ్చుట	...	...	75
కర్ణుఁడు పాంచాలసైన్యంబు భైన్యంబు నొందించి విజృంభించుట	...	...	78
దుర్యోధనుఁడు భీమసేనుం దలపడి పోరుట	...	...	80
అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు సేయుట	...	...	81

కర్ణపర్వము - తృతీయాశ్వాసము.

కృష్ణార్జునులు ధర్మరాజుసేమం బరయ నతనిశిబిరంబునకుఁ బోవుట	...	...	87
ధర్మరాజు కర్ణుఁడు బ్రదికియున్నవాఁడని విని యర్జునుం గినిసి పలుకుట		...	89
అర్జునుఁడు తన్ను ధర్మజుఁ డాడినపలుకులకుఁ గోపించి యతనితలనఱుక వాలు వెట్టికొనుట.			91
కృష్ణుఁ డర్జునుఁ బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱుమని చెప్పుట		...	92
ధర్మరాజు కృష్ణునివాక్యంబులం గలంకదేఱి ప్రసన్నుఁ డగుట	...	...	94
అర్జునుఁడు కృష్ణునివాక్యంబులచేఁ గర్ణునివధ కుత్సహించుట	...	...	97
భీముఁ డర్జునురాకఁగోరి విశోకునితో విచారించుట	...	...	98
శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుండై తనరథంబుమీఁదఁ గూలుట	...	...	100
కురుకుమారులు పదుగు రర్జునుం డాఁకి మృతు లగుట	...	...	103
దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట	...	...	105
భీమసేనుఁడు దుస్సనేనునియురంబు ప్రచ్చి రక్తపానంబు సేయుట	...	...	106
అర్జునుఁడు వృషసేనుని మృతిఁ బొందించుట	...	...	109
కర్ణార్జునులద్వంద్వయుద్ధకాలమున బ్రహ్మరుద్రేంద్రుల ప్రశ్నోత్తరములు		...	110
అశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట	...	...	112
కర్ణార్జును లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁ బూనుట	...	...	113
దుర్యోధనుఁడు తనయోధుల నర్జునుం దలపడఁ బురికొలుపుట	...	...	116
సర్పముఖశరంబున నర్జునుకిరీటంబు భూమిపైఁ బడుట	...	...	117
బ్రాహ్మణశాపంబునఁ గర్ణురథచక్రంబు భూమిం గ్రుంగుట	...	...	119
అర్జునప్రయుక్తంబగు ఘోరశరంబున కర్ణశిరంబు ద్రుంచుట	...	...	121
శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు సేయుట	...	...	124

శల్యపర్వము - ప్రథమాశ్వాసము.

కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశంబు చేయుట	...	...	131
దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట	...	...	134
దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట	...	...	136
కౌరవసైన్యంబు యుద్ధసన్నద్ధంబై వెడలుట	...	...	138
కురుపాండవులపదునెనిమిదవనాఁటియుద్ధప్రారంభము	...	...	140
కర్ణకొడుకులు చిత్రసేన సత్యసేన సుశర్మలు నకులునిచేతఁ జచ్చుట	...	...	142
శల్యభీమసేనులగదాయుద్ధము	...	...	145
గదాయుద్ధమున మూర్ఛితుఁ డైనశల్యునిఁ గృపుఁడు తోలంగం గొనిపోవుట	...	...	146
ధర్మరాజు శల్యునిబాణంబులచేత మూర్ఛితుం డగుట	...	...	148

విషయము.			పుట.
సురథుఁడను పాంచాలకుమారుఁడశ్వత్థామచేఁ జచ్చుట	...	...	150
శల్యధర్మనందనులద్వంద్వయుద్ధము	...	...	153
విరథుఁడైనశల్యుని నశ్వత్థామ దనరథముపై నిడుకొని పోవుట	...	...	154
ధర్మరాజు శక్తిప్రయోగించి శల్యునిం జంపుట	...	...	158
శల్యచుట్టంబు లొక్కపెట్ట ధర్మరాజుం జుట్టు ముట్టుట	...	...	159
ధృష్టద్యుమ్నసాత్యకులచేత సాళ్వుఁడేనుంగుతోడఁ బీనుంగై పడుట...		...	161
శకునిసహదేవు లాశ్వికసహాయులై ఘోరంబుగాఁ బోరుట	...	...	163
దుర్యోధనుమూర్ఖ్యం బుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట	...	...	164
దుర్విషహప్రభృతికురుకుమారులు భీమునిచేఁ జచ్చుట	...	...	166
ఉలూకుఁడు సహదేవుచేత మృతుం డగుట	...	...	169
శల్యపర్వము - ద్వితీయాశ్వాసము.			
దుర్యోధనుఁడు ద్వైపాయనం బనుమతుఁగున డాఁగియుండుట	...	...	173
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట	...	...	176
ధర్మరాజు మడుఁగున డాఁగి యున్నదుర్యోధనుని దూఱినాఁడుట	...	...	178
దుర్యోధనుఁడు నీరిలోన యుండి ధర్మజున కుత్తరం బిచ్చుట	...	...	179
దుర్యోధనుఁడు గదామండితుం డై హ్రదంబు వెడలి వచ్చుట	...	...	182
శ్రీకృష్ణుఁడు భీము నగ్గించి దుర్యోధనుతోడిగదాయుద్ధంబునకుఁ బనుచుట	...		184
భీమదుర్యోధనులగదాయుద్ధము చూడ బలరాముఁడు వచ్చుట	...	...	187
ప్రభాసతీర్థప్రభావవర్ణనము	...	..	188
మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము	...	...	190
కుమారస్వామిప్రభావాభివర్ణనము	...	...	192
కుమారస్వామి తారకాసురుం జంపి దేవతలకు ముదంబు సేయుంట	...	...	195
ప్రభావతి యనుమునికన్యకమహిమాభివర్ణనము	...	...	196
కురుక్షేత్రప్రభావాభివర్ణనము	...	...	198
పాండవదుర్యోధనాదులు ద్వైపాయనహ్రదంబు విడిచి పోలికలనికిఁ బోవుట	...		200
భీమసేనదుర్యోధనులగదాయుద్ధము	...	...	202
శ్రీకృష్ణుఁ డర్జునుతో భీమదుర్యోధనుల తారతమ్యంబు చెప్పుట	...	...	205
దుర్యోధనుఁడు భీముగదాదండమునఁ దొడలు విఱిగి పడుట	...	...	206
శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట	...	...	208
తొడలు విఱిగి పడినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట	..	...	211
పాండవులు కృష్ణసాత్యకులతోఁ గూడవశిబిరంబునకుఁ బోవుట	...	...	213
అగ్నిదత్తం బైనయర్జునురథంబు కాలిపోవుట	...	...	214
శ్రీకృష్ణుఁడు గాంధారి నూఱడింపఁ గరిపురంబునకుఁ బోవుట	...	...	216
శ్రీకృష్ణుఁడు కరిపురంబుననుండి పాండవులయొద్దకు వచ్చుట	...	...	218
కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం జేరి పిలపించుట	...	...	220
సౌప్తికపర్వము - ప్రథమాశ్వాసము.			
అశ్వత్థామ యులూకంబు కాకంబులఁ జంపుట నాలోకించుట	...	...	226
కృపాచార్యుఁ డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట	...	...	227
అశ్వత్థామ కృపాచార్యకృతవర్మలతోఁ దనపూర్వస్థిరీకరించుట	...	...	228

విషయము.			పుట.
కృపాచార్యుఁడు నిద్రాసక్తులఁ జంపఁ బగదని యశ్వత్థామకు హితవు చెప్పుట	...		232
అశ్వత్థామకు శివుఁడు భూతాకృతి యై తోఁచుట	...	...	233
అశ్వత్థామ శివున కాత్మోపహారం బొసంగ నిశ్చయంచుట	...	...	235
అశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షం గై ఖడ్గం బొసంగుట	...	...	237
అశ్వత్థామ నిద్రాపరవశుం డగుధృష్టద్యుమ్నుం జంపుట	...	...	240
అశ్వత్థామ కరితురంగంబులపై కుఱికి నఱుకుట	...	...	241
అశ్వత్థామ శిఖండిం బొదివి చంపుట	...	...	244
అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మలఁ గూడికొనుట	...	...	246
అశ్వత్థామాదిరథికత్రయంబు దుర్యోధనుం గనుంగొనుట	...	...	247

సౌప్తికపర్వము - ద్వితీయాశ్వాసము.

ధర్మరాజు తనపుత్రులశ్వత్థామచే జచ్చుట విని పలవించుట	...	..	252
ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట	...	...	255
ధర్మజ ధనంజయ కృష్ణు లశ్వత్థామమీఁదికిఁ బోవుట	...	...	258
అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లొండొంటిం దాఁకుట	...	...	259
శ్రీకృష్ణుఁడు ఉత్తరగర్భంబు దగ్ధంబు గాకుండఁ జేయ నిశ్చయించుట	...	...	261
భీమసేనుఁడశ్వత్థామశిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట	...	...	263
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట	...	...	264
రుద్రుఁడు దేవతలు చేయుయజ్ఞంబు సేయుట	...	...	266

స్త్రీపర్వము - ప్రథమాశ్వాసము.

విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట	...	...	271
విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగమనంబు తెఱఁగెఱిఁగించుట	...	...	273
కృష్ణద్వైపాయనముని ధృతరాష్ట్రునకు దుఃఖోపశమంబు చేయుట	...	...	276
ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట	...	...	279
కృపాచార్యుఁడు గాంధారి నూరార్చినప్రకారము	...	...	280
ధర్మరాజు దమ్ములతోడ ధృతరాష్ట్రినొద్దకుఁ బోవుట	...	...	282
ధర్మజుని శసింపఁ బూనినగాంధారిని వ్యాసుఁ డూరార్చుట	...	...	286
భీముఁడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట	...	...	,,
పాండవులు కుంతీదేవికడకు గాంధారిపంపునం బోవుట	...	...	288

స్త్రీపర్వము - ద్వితీయాశ్వాసము.

గాంధారి పొలికలనుచూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట	...	...	293
గాంధారి దుర్యోధనునికళేబరంబు చూచి పలవించుట	...	...	295
గాంధారి దుశ్శాసనునికళేబరంబు చూచి విలపించుట	...	...	297
గాంధారి యభిమన్యూకళేబరంబు గనుంగొని ప్రలాపించుట	...	...	299
గాంధారి సైంధవునికళేబరము చూచి వగపోవుట	...	...	301
గాంధారి శరత్తల్పగతుం డగుభీష్మునుద్దేశించి శోకించుట	...	...	303
గాంధారి శకునికళేబరము గాంచి యత్తనిచేఁత లుగ్గడించి శోకించుట	...	...	304
గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట	...	...	308
కుంతి ధర్మజునకుఁ గర్ణుండు దనకొడుకగుట చెలుపుట	...	...	309

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, ప్రథమాశ్వాసము.

పరిణామస్థితివి
ద్యాపారీణత్వకారితానిరతాపాం
గా పరమనైష్ఠికత్వ
వ్యాపారప[1]రానుషక్త హరిహరనాథా. 1

సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ గర్ణుని తెగుటం జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు మహాప్రాజ్ఞుం డగు సంజయుండు దండుననుండి హస్తిపురంబున కరుగుదెంచి ధృతరాష్ట్రు మంది రంబు ప్రవేశించి యంతఃపురంబున నున్నయన్నరనాథుం గనుంగొని కృతప్ర ణాముం డగుటయు నతం డాదరించిన నాసీనుం డై. 2

క. బలవిక్రమములు వినుతం,బులుగా మనమొనలుఁ బొండుపుత్రానీకం
బులు రెండునాళ్లు వోరుట, దెలియంగాఁ జూచి వచ్చితిం గురునాథా. 3

వ. అని పలికి కర్ణునిం బ్రశంసించి. 4

చ సరకుగొనండు పాండుసుతసైన్యనికాయము నించుకేనియుం
గరులు రథంబులుఁ హరులుఁ గాల్బలముల్ దనవీఁక విచ్చియుఁ
మరలియుఁ దూలియుం బిలుకుమూఁకయు నల్లడఁ బాఱియుఁ వియ
చ్చరులకు వేడ్కసేయ భుజసారము శౌర్యముఁ జూపె నేపునన్ 5

వ. చూపి యక్కొంతేయులం గలంచి యాడి పదంపడి. 6

తే. తనకు [2]బిమ్మిటి యైనయర్జునునిబాహు, లీల నెమ్మెయిఁ ద్రోవంగ లేక తెగియె
నధిప యాఁబోతు బెబ్బులిగ్గ మైన, పగిది [3]యై పాండవులకును బగ యడంగె. 7

వ. అనుచు శోకోపహతుం డై సూతసూనుండు నిట్టూర్పు నిగిడించి డగ్గుత్తిక వెట్టి యిట్లనియె. 8

చ. అది యొకఁ డేల కౌరవచయంబు జయాశ యడంగిపోవ బె
ట్టిదుఁ డగుభీమసేనుఁడు గడిందిమగంటిమి దుస్సనేనుదు

---

1 రానుర క్త. 2 మిక్కుటమైన. 3 యగ్నిఁ బొండవులకుఁ బగ.

ర్మ ద మడ ంగించి పేరురము ప్రచ్చి మహోగ్రతం ద్రావె నెత్తు ర
య్యి దుది నింత వుట్టు నని యా ప్తజనంబులు మున్న చెప్పరే. 9

తో కొడుకు లంత రాజ్యంబును గొనంగ శ క్తు, లనుదురాశను హారలయవినయములు
సీ వ్రపేక్షింతు మానునే యాపియద్ధ,కర్మమున ఫల మొందక కౌరవేంద్ర. 10

వ అనిన విని యాంబికేయుండు దుర్యోధనుండును దెగియెనకాఁ దలంచి విహ్వ
లించి మూర్ఛిల్లినం దల్లడిల్లి యా ర్తనాదంబులతో విశాంబు లయి వనితా
జనంబులు గన్నీరు గ్రమ్మ వసుంధర నొఱిగిన నంతకు మున్న వచ్చి యున్న
విదురుండును నాసూతనందనుండును జేరి చేతి శీతలజలసేచనమృదువ్యజన
వీజనంబుల నన్నరనాథుని నారీసముదయంబును సేదదేర్చిన నాసీనుం డై
యతండు దీర్ఘనిశ్వాసంబు లడరం జింతిల్లి యంతర్గతంబున దైవంబు గర్హించి
పాండవుల నగ్గించి తనబుద్ధియు శకునివెరవును నించించి తన్నుం దాన యుపశ
మించుకొని ధైర్యంబు సిక్క-ంబట్టి 11

క. తెలియ విన నీవు నెప్పిన, పలుకులు దుర్యోధనుండు నడఁపు గదా వై
రులవిక్రమమున సంజయ, కలరూ పెఱుఁగంగఁ జెప్పు క్రమ్మఱి నాకున్. 12

చ. అనుటయు నాతఁ డి ట్లనియె నమ్మనుజేంద్రున కాజిఁ గర్ణుఁడుం
దనయులుఁ దమ్ములుం బడిరి దారుణవిక్రమకేలి సల్పి నే
ట్టున బలు పారఁ బట్టి వికటంబుగ వక్షము ప్రచ్చి దుస్సనే
సునిరుధిరంబు మారుతతనూజుఁడు ద్రావె మదం బెలర్పఁగన్. 13

క. అనిన విని [1]యంత కేమియు, నన కూరక యుండు సంజయా నీమాటల్
విన నేరదు విభ్రాంతిని, మునిఁగినయది చిత్త మని విమూఢాత్మకుఁ డై 14

వ. ధృతరాష్ట్రుండు మ్రానుపడి యుండి కొండొకనేపునకు సేద దేఱి యాసూత
నందనున కి ట్లనియె.

15

క. నాదుర్ణయమునఁజేసియు, నాదురోధనునిబుద్ధి హీనివలననుం
గాదె యిటు లగుట మర్మవి,భేదన మగుశోక మింతపె ల్లయి యున్నే. 16

వ. దుఃఖంబు నిస్తరింపనోపుదునొకో యని తలంచుచున్న నాదుసంశయంబు వాయ
నింతకు మున్ను క్షయ్యంబునం గడచనినమనవారిని వారివారిని నేర్పడం జెప్పు
మనిన సతనికి సంజయుం డి ట్లను మనయందు భీష్మద్రోణకర్ణవికర్ణవృషసేన
దుశ్శాసనలక్ష్మణాదులును వారలలోన విరాటశ ంఖో త్తర ద్రుపదధృటద్యుమ్న చాభి
మన్యుపాండ్యప్రముఖులును[2] బేరుబేర నిట్టిట్టివారిచేత నిట్టిట్టివారు దెగి రని యే
ర్పడ నెఱిఁగించిన నమ్మహీపతి గురుసేన నింక నెవ్వరు గల రని యడుగుటయు
సతం డశ్వత్థామకృతవర్మశల్యశకునికృపాచార్యులం బేరొక్కని బ్రదికినకురుకుమా

---

1 యంత కేనియు. 2 పేరుపేఱ యిట్టిట్టి

రులను గర్ణుకొడుకులలో నున్న వారలను మఱియుం గలయోధులను జెప్ప వీర
లంగొని యనికి నుత్సహించి పొనుఁగుపడ్డయగ్గివేఁడిమివోనివాఁడిమితో దుర్యో
ధనుండు ధైర్యం బవలంబించి జయార్థి యై యున్న వాఁ డనిన విని కొడుకు
కడిమికి వెడవెడ యూఱడిల్లి నయుల్లంబునం దనవారు పెక్కండ్రు వొలిసిన
యలమట మునింగి యొక్కింత ప్రొద్దూరకుండి రాధేయుఁ దెగుట దలపోసి
యమ్మనుజనాథుండు. 17

తే. ఆలలోనియాఁబోతునుబోలె నొప్పు, గురుబలంబులో నున్నదద్విరదమూర్తి
సింహసంహననుండు నిస్సీమవిక్ర, మాభిరాముండు వోయెనే యక్కటకట. 18

వ. అని తొడంగి హాహాకారంబు లెసంగ రోదనంబు సేయుచు. 19

క. సంజయ మురభంజనుని ధ,నం జయునిం జీరికిం గొనఁడు కర్ణుం డిం
ద్రుం జెనకియైన గెలుతు న,నుం జచ్చెనె యట్టివాఁడునుం గయ్యమునన్. 20

ధృతరాష్ట్రుఁడు కర్ణమరణంబు విని పలవించుట.

సీ. పాండుసూనులతోడిపగ కోర్చె నెవ్వనియుత్సాహ మూఁది సుయోధనుండు
వై దేహపాండ్రాదివసుధేశు లెవ్వనికడిమిసొంపున నరిగాఁపు లైరి
మనమూఁక లెవ్వనిపెనుఁబ్రాపు గాంచి గర్వితము లై సంగరక్రీడ సలుపు
నద్భుతం బొనరించు నమరుల కెవ్వనియసమానవివిధదివ్యాస్త్రమహిమ
ఆ. యట్టికర్ణుఁ డీల్గె [1]నట్టి యిం కెక్కడి, బ్రదుకు మనకు నేటిభండనంబు
దీని వినియు నాదుమానసం బేమియుఁ, గాదు వజ్రమయము గాఁగ నోపు. 21

వ. అని విలాపించి మఱియును. 22

క. పొరి బంధుపుత్ర మిత్రుల, పరిభవములు వించు నిట్లు ప్రాణముతో నె
వ్వరు నుండుదురే యే నొ,క్కరుఁడును దక్కంగ నింతకష్టం బగునే. 23

వ. అని పలికి మరణోద్యుక్తుం డై జలాగ్నివిషప్రాయోపవేశాదు లుగ్గడించిన విని
సంజయుం డతని కిట్లనియె 24

చ. కులమును శ్రీయుఁ దేజము నకుంఠితకీర్తియుఁ జూడఁ దొంటిరా
జుల కెనవత్తు నీ విటులు శోకసమాకులచిత్తవృత్తివై
గలఁగుట యొప్పునే శ్రుతము గౌరవముం బొగ డొందునట్లుగా
నిలుపుము ధీరతాతిశయనిష్ఠఁ జలింపకయుండ భూవరా 25

వ. అనుటయు నాంబికేయుండు సంజయున కిట్లనియె. 26

తే. శోకవారిధిపారంబు నాకుఁ బొంద, నేల వచ్చుఁ జిత్తంబునఁ గీలుకొని యు
సహ్యమై కర్ణమరణోపజనిత మైన, పరిభవం బనుశల్య మాతురతఁ జేయ. 27

క. పౌరుష మేటికి దైవం, బేరూపునఁ జూడ ఫలదమే మందము దో
స్సారనితాంతోజ్జ్వలుఁ డగు, నా రాధేయుండు సచ్చె [2]నర్జునుచేతన్. 28

---

1 నంటి విం కెక్కడి, బ్రదుకు మీకు. 2 నటె యర్జునుచేన్.

క. అలఘుత రాయువు నాకుం, గల దది యె ట్లనినఁ బోరఁ గర్ణునిపా టిం
దెలియ వినఁగ నాడెందము, పలుపఱి యిలు గాక యున్న భంగి నెఱిఁగితిన్. 29

క. ముసు లోకముచే సత్కృతి, గని నెగడెడువాఁడ నాకుఁ గలవా రెల్లం
జన శోచ్యుఁడ నై దుర్దశ, నునికి మనికి యగునె దీని కోర్వఁగ వశమే 30

సీ. దుగిఖపరంపర [1]ద్రొక్కునఁ బెట్టె నాచిత్తంబు ననిమిషసింధుతనయు
పదుటయుఁ దోణింధుపరలోకమున కేగుటయు సూతజుని తెగుటయుసువినియు
నందుఁ గర్ణుఁడు లేమి యత్యంతదుగిఖంబు నేసె దుర్యోధనునాస మాసె
నతఁ డేడుగడయును నై యుండు నతనికి నెవ్వరు గలరు ది క్కింకఁ జెపుమ

ఆ. మనబలంబుచేవయును వైరిసైన్యంబు, భయముఁ జెడఁగ రాధపట్టి గొంతి
పట్టిచేత సమసిపడి యున్న వాఁడె వా,సవునికడినిఁ బడినజంభునట్లు. 31

క. విను [2]పిచ్చుకకుం టతిరయ,మునఁ బోకకుఁ బడుట వేదముదుకఁడు వేశ్యా
జనముం గోరుట దురోద్య,ధనుఁ డింక జయంబు గొనఁగఁ దలఁచుట యరయన్.

క. మనలోఁ గయ్యం బేటికి, సని ధర్మసుతుండు సెప్పె నది మాపతి గై
కొనఁ డయ్యె రోగి పథ్యా,శనమునకుం జొరనిభంగి సంజయ యెట్లున్. 33

సీ. శరతల్పమున నుండి శాంతనవుండు బీభత్సుదివ్యాస్త్రవైభవము దెలుపఁ
దివిరి జలం బట్లు దెప్పించికొని యప్డ పాండుసూనులతోడి బాంధవంబు
నడపుము సిరి పంచి కుడుచుట మే లంతతోఁ గయ్య ముడిగి శాంతుఁడవు గమ్ము
బ్రదుకుము నీ వన్న పనుపు సేయఁడు సుయోధనుఁ డిప్డు శోకాబ్ధి మునుఁగకున్న

ఆ. పడుచు లీక లూడ్చి పట్టి యాడెడునట్టి, పులుఁగుచంద మయ్యెఁ దలఁపనాయ
వస్థ యెందుఁ జొచ్చువాఁడ నీయలమట, దీర్ప నెవ్వ రింక దిక్కు గలరు. 34

వ. అని పెక్కుభంగుల నివ్వటిలునెవ్వగలు బయలుపడం బలుమాట లాడి రాధే
యు తెగినతెఱంగు తెలియ వినం దలంచి యి ట్లనియె. 35

మ. విజయుం దాఁకి పెనంగుచో నతనిదోర్వీర్యంబు నైరించెనో
భుజదర్పోద్ధతిఁ జూప నోపెనొ చలంబుం జేయఁగా నైన్యయు
గ్మజనంబుల్ వినుతింపఁ బేర్చెనొ తొలంగం బాఱెనో పేరు న
క్కజపుం బెంపును దీఱ డింపఁడు గదా కర్ణుండు దీనాకృతిన్. 36

క. తక్కటినైనికు [3]లని న,య్యొక్కని దిగ విడిచి పాఱిరో లావుం జె
రుక్కును మెఱయఁగ దోడ్పడి, పెక్కండ్రురు వడిరో బెరసుఁ బీనుంగులుగాన్.

వ. అని మఱియును. 38

క. ముందర శిఖండి నిడి సం,క్రందననందనుఁడు సేరి గంగాతనయున్
ద్రుందించెఁ గపటమున నా, చంద మొకటి కర్ణునందుఁ జర్చించిరొకో. 39

క. సామజము వడిన సశ్వ,త్థామ వడియె ననఁడె ధర్మతనయుఁడు గురునిం

---

1 త్రొక్కునఁబెట్టు; త్రొక్కుడుబెట్టు. 2 పిచ్చుగుంటి యతిరయ. 3 లాతని, నొక్కని.

దా మడియించుటకై య,ట్లేమని యొనర్చి రొక్కొ యితఁడు వడుటకున్. 40

క. మాయోపాయంబుల గాం,గేయుండును గురుఁడు ననిఁ దెగిర కకరణ
న్యాయంబు దప్పకుండఁగ, నాయిరువుర నోర్వ నెవరి కైసను వశమే. 41

సీ. పరశురాముని చేతఁ బడసినవాఁడు బ్రహ్మాస్త్రంబు సర్పముఖాస్త్ర మలఁతిఁ
బోవునె దివ్యాస్త్రములు పెక్కు మఱియును గలవు రాధేయున కలవు మెఱసి
యభిమన్యువిల్ దునుమూడఁడె నాగాయుతప్రాణు ననిలనందనుని బాడు
దలఁ బట్టి సహదేవుఁ జులుకన మర్దించి మందల విడువఁడే మాయలాని

తే. మేటిమగని ఘటోత్కచు గీటడఁపఁడె, యట్టిజెట్టికిఁ బోరఁ జా పెట్టిభంగి
నయ్యెఁ దేరికి సూతున కంచితాస్త్ర,ములకుఁ దైవోపహతిఁ జేటుమూఁడెనొక్కొ.

క. రథ మవితథ మైనను సా,రథి పని నెఱసిన మహాస్త్రరాజి విధికృతిఁ
వృథగా కున్నను గర్ణునిఁ, బ్రథనంబున గెల్వ దేనపతికిఁ వశమే. 43

ఉ. సారథి యెవ్వఁ డాతనికి శల్యుఁడు ద్రోణతనూభవుండు గాం
ధారవిభుండునుం గృపుఁడుఁ దత్సమయంబున నేమిభంగిఁ దో
డ్తెరి సుయోధనుండు హృదయంబునఁ దాఁ గృతవర్మదర్పము
స్థిరము నచ్చి యుండుఁ దగ నెయ్యము సూపెనె యాతఁ డత్తఱిన్. 44

క. వారలు గెలఁకుల నడవఁగ, రారాజుపిఱుందఁ గదిసి రా నెబ్బంగిం
గారణము లేదు చావఁగ, నారాధేయునకుఁ జోద్య మయ్యెడుఁ దలఁపన్. 45

ఉ. పాండవకోటి సూతసుతుపై నడ తెంచినచంద మెట్టు లా
ఖండలసూతి సర్పముఖకాండముతాఁకున రూపుమాసి పో
కుండుట యెట్లు కల్గె సమరోద్ధతి దక్కటినల్వురందు నె
ట్లుండె బలద్వయంబు నెటు లోపి పెనంగె దినద్వయంబునన్. 46

వ. అనిన విని సంజయుండు ధృతరాష్ట్రున కిట్లనియెఁ గయ్యంబు తెఱంగు మొదలు
కొనిచెప్పెద నాకర్ణింపుము ద్రోణుండు దెగిన నశ్వత్థామ దనయోపినంతసమ
రంబు సేసి చాలించి సేనలఁ దివియించి మరలి వచ్చిన దుర్యోధనుం డప్పుడు
గొలువిచ్చియుండి నశ్వత్థామ లో నగుదొరలం గలయం గనుంగొని మనకు నిట
మీఁదఁ జేయం గలపని యెయ్యది యని యడుగుటయు నగ్గురుసుతుండు. 47

క. విను మాదర ముత్సాహం, బనూనథార్ష్ట్యంబు నీతి యనఁ గద్గుణముల్
పని సఫలం బగునట్టుగ, జననాథ యొనర్చు దైవసాహాయ్యమునన్. 48

చ. తలఁపఁగ సద్గుణంబులకుఁ దావల మై పెను పొందునుజ్జ్వలా
త్ములు సని రైన [1]చేభరము దోఁపఁగ నీ దగుదొంటిశౌర్యముం
దలకొని నిర్వహింపు ముచితంబుగ దైవముతోడుపాటునుం

---

1 నేభరముఁ దోఁపఁగ నీక దొడంగి కార్యముం.

గలిగెడుం గాక యున్నరథికప్రవరుల్ దలపోయ నల్పులే. 49

క మనము బలశౌర్యఘనుం గ,ర్ణుని సేనాముఖము సేసి నూలొ్కాని యురిమ
ర్దన మొనరింత-మితనియం, దనూనతం బొల్చు సద్గుణాళియు నృపా. 50

క. వై వస్వతుచందంబున, నీ వీరుఁడు రిపుబలంబు నెల్లం నడంపం
గా వలఁతి దివ్యశరశి,ఖా వైభవపరమనిష్ఠకలిమి నరేంద్రా. 51

వ. అని సూతపుత్రుం జూపిన భవత్పుత్రుండు ప్రీతుం డయి యతండు పాండవుల
జయించు ననునాసయగ్గలం బైనయంతరంగంబుతో నయ్యంగపతి కిట్లనియె 52

శా. నీవిక్రాంతియు నాపయిం గలయతిస్నేహంబుఁ బ్రఖ్యాతముల్
గావే భీష్ముఁడు ద్రోణుఁడుం దెగుట నీకౌరవ్యసైన్యంబులం
గావంగాఁ దగు నీకు వారలయుపేక్షం గాక యిన్నాళ్లు లే
లా వైరం బడఁగింప నీ వయిన లీలఁ గల్గు కొంతెయులన్. 53

వ. నీవు ప్రాజ్ఞుండవు ప్రబలుండవు విశేషించి నా కేడుగడయు నీవ కావున నీకును
మదీయహితం బవశ్యకర్తవ్యం బట్లుం గాక మన మాభీష్మద్రోణుల నవమానిం
తము వారలు భండనంబునం బడిన నొదిఁగియుండ నేర్తుమే కడంగుము పగఱకు
నీకడంక చీఁకటికి సూర్యునుదయం బెట్టి దట్టి దయ్యెడుం గాక బృందారకసేన
సేనాని నడపినకైవడిం గౌరవసైన్యంబు నడిపి నన్ను గెలిపింపుము నిన్ను నీప
సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టికొ మ్మనినం ప్రీతుం డయి రాధేయుండు
గాంధారేయునకుం బ్రహర్షంబు గా భూపల్లభు లెల్ల నాకర్ణింప ని ట్లనియె. 54

మ వినుఁ నీ కిచ్చినబాస యే మఱుతునే వీరంబు బాహాబలం
బును ధైర్యంబును నస్త్రపీర్యమును నీభూలోకసంచారు లె
ల్లను గీర్తింపఁగఁ బొండుపుత్రులమదోల్లాసంబు మర్దింతు నీ
వనుమానింపక నిల్చి చూడుము మదీయం బైనసంగ్రామమున్. 55

దుర్యోధనుఁడు కర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట.

వ. నన్ను సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టు మనపుడుఁ బొంగి రా రాజు దగు
రాజులుం దానును శాతకుంభకుంభంబులం బవిత్రజలంబులు దెప్పించి మహనీయ
మణికుసుమౌషధిగంధాక్షతమంత్రకలనం బొచరించి సమున్నతోదుంబరపీఠం
బునం బరమాస్తరణం బొనర్చి యయ్యంగపతి నందు నిలిపి పుణ్యాహఘోషంబులుఁ
దూర్యనినదంబులు వందిజనస్తుతులును జెలంగ నభిషేకించి యలంకరించి పట్టంబు
గట్టిన నతండు భూసురోత్తములకు నర్థిజనంబులకును వివిధార్థంబులు దాస
త్యాగరూపంబున నొసంగుచు వెలిం గె నప్పుడుబ్బినశూరయోధులజయజయ
శబ్దంబులును భూపతులయభినందనవాక్యంబులును గృష్ణసమేతు లగుపాండవుల
గెలువు మని దీవన లిచ్చుమాగధులయొలుంగులును నింగి ముట్ట నవోదితుం

డైన భానుండునుంబోలె శోభిల్లునాకర్ణుండు సముదీర్ణుం డై యక్కురుపతియా
ననం బాలోకించి. 56

తే. బంధుమిత్రయుతంబుగఁ బార్థ రూపు, మాపి యే నిత్తు నీకు సామ్రాజ్యలక్ష్మీ
ధాత్రిఁ బాలింపు సుస్థితిఁ బుత్రపౌత్ర,గాఢభోగార్హ మగునట్లు గాఁగ నధిప.

క. విను [1]సత్యధర్మరతుఁ డగు, మనుజునకుం గార్యసిద్ధి మసలక యగుచా
డ్పున శౌర్యబాహువిక్రమ,ఘనుఁ డగునా కాజి జయము గలుగుం జూలుకన్.

వ అని పలికె నిత్తెఱంగున రాధేయు సర్వసైన్యముఖ్యుం జేసి యతని మంది
రంబునకు మహావిభవసమేతంబుగాఁ బుచ్చి సమస్తపరిజనంబులను నిజనివాసంబు
లకుం బోవం బనిచి సంతోషం బంతరంగంబు నిండి వదనంబున వెల్లిగొన
నీకొడు కభ్యంతరావాసంబున కరిగె రాత్రి యే నిట వచ్చి ద్రోణమృత్తాంతం
బంతయు నీకుం జెప్పి నీ వనుప మగిడి చని సూర్యోదయసమయంబున మనశిబి
రంబు ప్రవేశించితి నయ్యవసరంబున. 59

సీ. తళతళ మనియెడు[2]దంతప్రభలతోడ ఘనకేతువున హస్తికక్ష్య మెఱయ
హంసవర్ణము లైనహయముల పటుగతి నర్కప్రభం బగునరద మొప్ప
దీప్తకాంచనరసలిప్త మై చెలు వొందుసజ్యకార్ముకము హస్తమున వెలుఁగ
వీటికి సమరసమాటోప మొదవ నాభీలశంఖము దనమ్రోల మ్రోయ

తే. రణసముత్సాహలక్ష్మి వక్త్రమున వింత, చెన్ను వెలయింప నాప్తులు సేరి రెండు
పక్కయలయందు బవరంపుఁబలుకు లెసఁగ, నడవ సొంపాఱ కర్ణుండు వెడలె నధిప.

వ. అతండు పడవాళ్లం బనిచి వెడల నియమించిన నెల్లదొరలును దురంబునకు
వెడలి రిట్లు సకలబలంబులు నడవం దొడంగిన. 61

సీ. తురగరింఖాముఖో[3]ద్ధూతధూళీపటలములు నల్దిక్కు లలంకరించె
మాతంగకటిగళన్మదజలబాహులప్రవాహవిలాసంబు వాని నడఁచె
బహువిధవాదిత్రభేరవారావంబు పెల్లంబరము పిక్కటిల్లఁ జేసె
శింజినీటంకారసింహనాదంబుల పెక్కువ యామ్రోఁత [4]బిలుచుకొనియె

ఆ. రథికభూషణముల రశ్ములఁ గేతన, చ్ఛత్రచామరోపసక్తమణుల
రుచుల సుభటహేతిరోచులఁ బవలింటి, దివియచంద మయ్యె దినకరుండు. 62

వ. అట్టియెడ. 63

క. జనములు భీష్మద్రోణులు, సనినవగలు డిగ్గఁ ద్రావి సంతోషము నె
క్కొనియెడుమనములతోఁ గ,ర్ణునిఁ గనుఁగొని రతివికాసరుచిరనయను లై. 64

కర్ణుని మొదటినాఁటియుద్ధము.

వ. ఇవ్విధంబున బలంబులకుం బ్రమోదం బెసంగ నడచి రాధేయుండు దుస్సహం

---

1 మాతిథ్యరతుం డగు. 2 ధవళప్రభలఁ. 3 ద్ధుతధూళిపటలంబు కలయంగ దిక్కులఁ గప్పె మత్త, మాతంగ. 4 బీల్చికొనియె.

బుగా మకరవ్యూహంబు సమకట్టునెడ నందుఁ దుండంబునఁ దాను నిలిచి నయ
నంబుల శకునియు నులూకుండును శిరంబున నశ్వత్థామయుఁ గంఠంబున దుర్యో
ధనానుజులును స్తుదరంబున దుర్యోధనుండును ముందట వామపాదంబున నా రా
యణగోపాలయుతుండై కృతవర్మయు దక్షిణపాదంబునఁ ద్రిగర్తదాక్షిణాత్య
సంవృతుం డై కృపాచార్యుండును వెనుక డాకాల నానాదేశసేనతో శల్యుం-
డును వలకాల ననేకరథకరితురగసమేతుం డై సుషేణజననాథుండును బుచ్చుం
బున మహాసైన్యసమగ్రుం డయి చిత్రుండును నతనితమ్ముం డగు చిత్రసేనుం
డును నిలుచున ట్లొనర్చి తక్కినవారల నెడ నెడం బన్నించె నట మున్న యుధి
ష్ఠిరుం డుద్దామసామజాదిచతురంగోల్లాసభాసితుం డయి నడతెంచె నట్లు నడ
తెంచి యమ్మనుజవిభుండు మనమొనం జూచి సవ్యసాచి కి ట్లనియె. 65

చ. కనుఁగొనఁ జొల్క నైనయది కౌరవసైన్యము గంటె సూతనం
దనుఁ డొకయొడ్డుగా నిలిపి తాను ముఖంబున నిల్చి కయ్య మె
ల్లను దనమీఁదఁ బెట్టికొని లావున బీరముఁ జూపఁ బూని యే
పున నటమేఁక భవద్విశిఖపుంజములం దెగటార్చు మీతనిన్. 66

క. వనమునఁ బండ్రెండేఁడులు, మన [1]ముత్కటదుస్సహార్థిమగ్నుల మై యి
ట్లునికికిఁ దగ నితని భవ,త్సునిశితబాణాబ్ధి ముంపు దుర్దమలీలన్. 67

ఉ. [2]వీఁ డొకరుండె యింక బలవిక్రమసంపద గల్గి పోరిలో
వాఁడిమిసొంపుసూపఁ గలవాఁడు సుయోధనుపాలఁ బేర్చు నీ
వేఁడిమి సూపి రూ పడఁపు వీనిఁ బురందరపుత్ర యంతతోఁ
బోఁడిమి మాలు నాతఁడు ప్రభూతజయోన్నతి నిల్చు నీకడన్. 68

వ. నీకుం బోలినమొగ్గరంబు గావింపు మనవుడు నర్జునుం డర్ధచంద్రవ్యూహవిధా
నంబున మోహరించి తాను మధ్యప్రదేశస్థుం డై వామదక్షిణశృంగంబుల
భీమధృష్టద్యుమ్నుల నిలిపి యుధిష్ఠిరనకులసహదేవులం బింగలి గా నొనర్చి
నతనిచక్రరక్షకు లగుయుధామన్యుండును నుత్తమౌజుండునుం గయ్యంపు
వేడుక మొగంబులం జిగురొత్తఁ బొలిచిరి తక్కినయోధులుం దగినచోట్ల నిలిచి
రి ట్లిరువాఁగును బన్ని యున్నసమయంబున. 69

చ హరియును బొండునందనులు నాజి నవశ్యము నేఁడు సూడఁ బో
దురు జము నంచు నాత్మఁ బరితోషముఁ బొందె భవత్తసూజుఁడుఁ
దరమునఁ గర్ణయుక్తముగఁ ద్రుంగు సుయోధనుఁ డంతలంపుతోఁ
బరమసముద్యమస్ఫురణఁ బొండవముఖ్యఁ డెలర్చె భూనరా. 70

ఆ. ఒకటి కొకటికంటె నుబ్బుచు వర్తించు, చాడ్పు దోఁప రెండుసైన్యములును

---

1 మొక్కట; మూఁట. 2 వీఁడొకరుండు దక్క...సుయోధనుపాలలేమి. 3 హాభిధానంబున.

[1]బొలిచె నపుడు సెలఁగె భూరిభేరీముఖ, తూర్యములు నభంబు దూఁటుకట్ట. 71

వ. చిందంబులమ్రోఁతకు నిందు నందునుం దమకించి భటులు గెలంకులం దాఁకఁ
దోడ్తో నెఱపినయగ్గలిక నొండొంటి బెరయ మొగ్గరంబు లురవడించిన. 72

సీ నిబిడఘంటావళీనిక్వణంబులతోడ భీషణబృంహితఘోషములును
ఘనభేమినిష్ఠురధ్వనులపొందులఁ గేతునిర్ఝరకింకిణీనినదములును
జటులఖుర్వ్రాతపటురవంబులతోడ నాభీల హేషాసహస్వనములు
భూరిభుజాస్ఫాలనారావములతోడ మేదురతరసింహనాదములును

ఆ. బరఁగి దిక్తటములఁ బగిలింప ననిమిష, ఖచరసిద్ధయక్షగరుడగణము
లంతరంగములు నితాంతకౌతుకభరి,తములు గాఁగఁ జూడ్కి[2]గములు వఱపె.

వ. ఇట్లు దలపడి యిరువాఁగును[3]బేరువాఁడిఁ బోరునెడ గరుడప్రహారంబులనొచ్చిన
పంచాస్యపన్నగంబులంబోని బాహువులను గాంతత్వరుచిసౌరభంబులపెంపున
సంపూర్ణచంద్రార్కకమలంబులం గ్రేణి నేయునాననంబులను సంగ్రామరంగం
బలంకృతం బయ్యె వాహనంబులమీఁద నుండి భూషణకిరణంబులు మెఱయ
సైనికులు నేలం గూలునప్పుడు పుణ్యావసానకాలంబున నాకలోకపరిభ్రష్టంబగు
మహత్తల్లోకంబుచందంబు దోఁచెఁ జతురంగంబులునుం దమతమజాతిచేతం
బడుటయు నేనుంగు లడరిన నరదంబులు సదియుటయు నాశ్వికులు వొదివినం
గరులు ధరం దొరంగుటయు భటు లురవడించినం దురంగంబులు గడికండంబు
లగుటయు రథంబులు గవిసినం గాల్వురు దుము రగుటయుఁ గ్రందున నెల్ల
తెఱంగులు నన్ని దెఱంగులం గలయబడలువఱుచుటయు రౌద్రరసంబుఁ బెనిచె
నాసమయంబున సాత్యకి ధృష్టద్యుమ్న చేకితాన ద్రౌపదేయులు ప్రభద్రక
చేది పాండ్య చోళ మగధ వంగాదిదేశంబులబలంబుతోడ బరవసంబు సేసి
తఱిమి రట్టియెడ. 74

ఉ. దంతిఘటల్ మహోగ్రసముదగ్రతతో నడతేర దర్పదు
ర్దాంతగజాధిరోహణనితాంతసముజ్జ్వలభంగిఁ బ్రౌఢపి
క్రాంతివిలాస మొప్పఁగ నఖండితపౌరుషుఁ డైనభీముఁ డ
త్యంతసముద్ధతిం గవిసె నస్మదసీకము సంచలింపఁగన్. 75

క. ఉదయాచలమున రుచిసం,పదఁ బొలుచుపతంగుపగిదిఁ బ్రసరత్తీవ్ర
ప్రదరములు నెఱయ మెఱయఁగ, మదావళముమీఁద వెలిఁగె మారుతి యధిపా.

శ్రీమధూర్తి యనురాజు భీమునితో యుద్ధము సేసి చచ్చుట.

వ. అమ్మహావీరు నాలోకించి కులూత దేశాధీశుం డయిన శ్రీమధూర్తి నిజబలంబులం
బురికొల్పికొని యేచి త్రోచి యహ్వానంబు సేసి తనకరటిం గొలిపిన నది గిరి

---

1 బొదలినట్లు సెలఁగెఁ జదల భేరీముఖ. 2 తగుపఱుచె. 3 బేరువాఁడి; బేరువాఁడ; బేరువాఁడుచు.

గిరిం దాఁకు లెఱుంగున నతనిమాతంగంబునకు మూర్కొ.నియె నయ్యిరువురు నొండొరులపై దోమరస్తోమంబు లడరించి యార్చుచు నుద్దండపరాక్రమంబు లగు వేదండంబులపటు ప్రచారంబులు - చారుభీషణంబులుగా నొకళ్లొకళ్లం జుట్టు కొని వచ్చుచుం బెనంగి 77

క. కోదండంబులు గొని బా,హాదర్పము లెసఁగఁ బోరి యన్యోన్యధను
శ్ఛేదంబులఁ బొరిఁ బొరి నా,పాదించిరి రయము జనులు ప్రస్తుతి సేయన్. 78

వ. దానం గోపం బగ్గలించి. 79

తే శక్తులను దోమరంబుల సరభసముగఁ, బోరుచో భీమసేనుని వేరురమున
శ్రీమధూ_ర్తి సముజ్జ్వలతోమరంబు, [1]లేదు నాటించె దర్పంబు రూఢి కెక్క.

చ. అనిలతనూభవుండు ఉపనాంశునిభం బగుతోమరంబు వై
చిన నడుమం గరూశపతి చిత్రముగాఁ దునుమాడి వీఁక నా
తనిఁ బటుపట్టికాండపరితాడితదేహునిఁ జేయ మేటివిల్
గొని యతఁ డక్కులూతపతికుంజరముఁ బెసఁ గప్పె నమ్ములన్ 81

వ. అట్లు భీమసేనుండు గరూశపతివిక్రమంబు సరకుసేయక యతనివిక్కునుం జూడక శ్రీమధూ_ర్తిసామజంబును సాయకమయంబుఁ జేసిన నది మొగతిరిగి పఱచినం బోవ నీక యప్పావని వెనుకొనుటయు నక్కులూతపతి ప్రయత్నంబున నమ్మాతంగంబు మరల్చి యతనియంగంబునకు దద్గజంబుశరీరంబునను నిశాతశరపరంపరలు వఱపిన. 82

చ. ఉఱక సమీరసూనుఁడు దదుగ్రధనుర్ధ్వనం బొనర్చి యే
డ్తెఱఁ గరి నొంప నాతఁడు గడిందిమగంటిమి నొండువింట ను
న్నెఱుఁగులు [2]గ్రమ్ముకోల నతనిం గడునొంచి తదీయహస్తి పో
ల్పతి మహి మ్రొగ్గనేసిన ధరాధిప నీబల మార్చె నుబ్బునన్. 83

మ. గద నేతం గొని దంతి డిగ్గి చని యాకాంతేయుఁ డవ్వీరును
న్మదమాతంగముఁ గూల నేసినఁ గృపాణస్ఫారదోర్దండుఁ డై
కదియ వచ్చె నతండు నిష్ఠురగదాఘాతంబునం గూల్చె నే
పు దలిర్ప బెస నామరుత్తనయుఁ డాభూమీశు భూమీశ్వరా. 84

వ. ఇవ్విధంబున నేనుంగుపీనుంగుకడనపడిన శ్రీమధూ_ర్తి వజ్రప్రహారంబునంగూలిన కులశైలంబుసమీపంబున నిర్ఘాతపాతపతితంబయినకంఠీరవంబుకరణి నొప్పె నతనిం గనుంగొని మనమొన వెఱచఱచినం బొండనబలంబులు వెనుకొనుటయు.

మ పటుబాణప్రకరంబు లంబరముఁ గప్పం గర్ణుఁ డాసేనఁ దాఁ
కుటయున్ సైన్యము దైన్యముం దొఱఁగి మార్కొన్నన్ భుజాసంపదు
త్కటగర్వోద్ధురభంగిఁ బొండుసుతులున్ దర్పంబు సొం పేర్పరిం

---

1 రెండు...రెట్టిగాఁగ; లేదు...మాడి కెక్క. 2 గ్రమ్ముకో నతనిమే న్నడు.

చుటకుం జొచ్చినఁ బేర్చెఁ బోరనిమిషస్తోమాద్భుతాపాది యై. 86

వ. అందు. 87

క సూతతనయనారాచ, స్యూతము లై వారణంబు లొలిలును సొగయఁగ
భూతలమునఁ బొరలు దెరలు, వే తూలును జిట్టుఁ దిరుగు విచ్చుం జచ్చున్. 88

వ. అప్పుడు నకులుం డతని మార్కొనియె భీమసేనుం డశ్వత్థామను సాత్యకి శై
కేయు లగువిందానువిందులను జిత్రసేనుం డనురాజు శ్రుతకర్మను బ్రతివింధ్యుం
డు చిత్రుం డనుమనుజనాథుని ధర్మపుత్రుండు దుర్యోధనుని ధనంజయుండు
సంశప్తకులను ధృష్టద్యుమ్నుండు గృపాచార్యుని శిఖండి గృతవర్మను శ్రుతకీర్తి
శల్యుని సహదేవుండు దుశ్శాసనునిం దలపడి రట్టియెడ. 89

సీ. శైనేయుతోడ విందానువిందులు మహాహవము సేయంగ నయ్యాదవోత్త
ముఁడు వేర్చి వారికార్ముకములు రెంటిని దునిమి యంగంబుల నినిచేఁ దూపు
లవ్వీరు లన్యశరాస[1]నోద్ధారు లై యతనిపైఁ బఱపిరి శితశరంబు
లతఁడును వారు ననోన్యచాపచ్ఛిదావైచిత్ర్య మొప్పారి రేచి దొడ్డ

తే విల్లు గొని యతిరయమున భల్లనిహతి, నాతఁ డనువిందుతల ద్రుంప నది ప్రదీప్త
రత్నకుండలశోభాభిరామపతన, భంగిఁ దదనీకశోకసంపాది యయ్యె. 90

మ. కని విందుండు ప్రదీప్తచాపధరుఁ డై కాండప్రసారంబులన్
శినివీరుం గుసుమాధ్యకింశుకసముం జేయంగ నయ్యోధుఁ డా
తనియంగంబులఁ బంచవింశతిశితాస్త్రంబుల్ వడిం గ్రుచ్చె నే
పున వా రొండొరుసూతులం దునిమి నిప్పుల్ రాలుకన్డోయితోన్. 91

తే ఒకళు లొకళులహాయముల సుర్వీ గూల్చి
యొండొరుల కార్ముకమ్ములు ఖండితములు
నేసి తేరులు డిగ్గి రుద్భాసితాసి
చర్మశోభితహస్తు లై సరభసముగ. 92

వ. ఇట్లు పాదచారు లై మండలప్రచారంబుల మెఱయుచు. 93

క. చేరి బవఁచిత్రగతులం, బోరంగా నొడ్డనములఁ బొలిసెం బలకల్
నేరిమిమై [2]గెళవున శిని, వీరుం డిరువఱియ గాఁగ విందుని వ్రేసెన్. 94

వ. ఇత్తెఱంగున నయ్యిరువురం జంపి సాత్యకి యుద్ధామన్యుతే రెక్కి యుక్కున
వేఱొక్కరథంబు సన్నద్ధంబు గావించుకొని కైకేయబలంబులం బఱపెఁ జిత్ర
సేనుండును నీమనుమం డగు శ్రుతకర్మయుం బెనంగునెడ [3]నాశ్రుతకర్ముండు. 95

క. ఆరాజు నైదువాలిక, నారసముల నొంప నతఁడు నవశరముల న
క్కారవుని నేసి నొంచెను, సారథి నైదింట నధికసంరంభమునన్. 96

---

1 నోదారులై; నధారులై. 2 గెళువున; గెడవున. 3 నాశ్రుతవర్ముఁడు.

సీ శ్రుతకర్మ గోపించి క్రూరనారాచ మజ్జననాథుజత్రు దేశమున నాటఁ
బడి మూర్ఛవోయినఁ బైపయి పెండియు నేయఁ దెప్పిలి యతం డెసకి మెసఁగ
నుక్కునఁ దునుమూడె నక్కమారునిశరాసన మతఁ డొండొకచాప మెత్తి
తఱిపుటమ్ములనేదు వెఱిగిసచ్చందంబు నేసె రయంబునఁ జిత్రసేను
తే. నాతఁ డాతనియురమున శాతశరము
దూఱి నేయ నబ్బాలుండు దోఁచె వివిధ
[1]బాణజాల మన్నరపతిశోణితమున
భల్ల మొక్కటఁ దల నేల డొల్ల నేసె. 97

ప్రతివింధ్యుఁడు చిత్రుఁడనురాజుం జంపుట.

ఉ. ఏలినవానిపాటు గని యేడ్తెఱఁ దద్బల మొక్కపెట్టు యా
భీలతఁ జుట్టు ముట్టుటయుఁ బేర్చినయుద్ధతిఁ దీవ్రసాయక
జ్వాలల నేర్చి యుద్భటభుజావిభవం బలరంగ నల్లడం
దోలె నుదాత్తవిక్రమకుతూహలి నీఁడనుమండు భూవరా. 93

సీ. అప్పుడు ప్రతివింధ్యుఁ డొదుబాణముఁ జిత్రునిమేను నొంచి తత్క్షణపటు
మునఁ గ్రూరశరములు మూఁడు నాటించి యొక్కమ్మునఁ గేతు వల్లార్చి వేర్చి
యతఁడు ద న్నుగ్రనవాస్త్రపీడితుఁ జేయ విలుద్రుంచి వెసఁ బంచవిశిఖనిహతుఁ
గావించి శ క్తి యుగ్రమ్ముగ వైచినఁ బెలుచ నాలుగుదునియలుగఁ జేసె
తే నలిగి యాతండు గద వైచి యక్కుమారు
ఘోటకంబుల సూతునిఁ గూల్చె నదియ
పట్టుకొని వైచె మగుడ నప్పాండుపౌత్రు
చేయి వడి నుచ్చి పోవ నచ్చిత్రుఁ డధిప. 99

ఉ. బాహువు నొచ్చినం గినిసి భాసురతోమర మెత్తి కౌరవ
వ్యూహము సంచలింప నతఁ డుగ్రత వైచినఁ గంకటంబుఁ ద
ద్దేహము నుచ్చి పోవుటయుఁ ద్రెళ్లె నరేశ్వర యవ్విభుండు వ
జ్రాహతిఁ గూలుపర్వతమునాకృతి నుత్కటవైకృతంబుగన్. 100

వ ఇట్లు చిత్రుండు దెగటాఁతినం గనుంగొని మనయోధులు ప్రతివింధ్యునిపై నడరి
యనేకాస్త్రశస్త్రంబులం బొదివినం బొలివోసికలితనంబున నేల కుఱికి యక్కు-
మారుండు గోదండటంకారంబున నంబరంబు పూరించుచు బాణాసారంబు
పరఁగింపఁ బొండవసైనికులు బెట్టిదంపుటురవడిం గదిసి యతనికిం దోడ్పడుటు
యు మనవారలు వెన్నిచ్చి పఱచి రప్పు డశ్వత్థామభీమసేనులసంగ్రామంబు
భీమం బయి చెల్లె నందు. 101

క. గురుపుత్రుఁడు దొంబదిశిత, శరములఁ బొవనిరథంబు సంవృతముగఁ జే

---

1 బాణముల నాన్నపుని ముంచి శోణితమున.

సెరయం బారఁగ సాయక, పరంపరలు వఱపె నతనిపై నతఁడలుకన్. 102

వ. వాని మగిడించి. 103

క. అనిలజుఫాలము గురునం,దనుఁడు పటుప్రదరకీలితము సేయుఁడు నా
తనినిటలంబున నతఁ డే,పున బౌణత్రయము నాఁటె భూవరముఖ్యా. 104

వ. మఱియును. 105

చ. గురుసుతభీమసేను లతిఘోరవిధంబులఁ బోరి యొండొరుం
దెరలుప లేని[1] సామ్యమున దీపితు లై లయకాలవిస్ఫుర
త్తరణియుగంబుఁ బోలె శరధామసమగ్రతఁ బ్రజ్వరిల్లి యొ
ప్పిరి రథచిత్రచారులఘుభీషణసంచరణంబు లొప్పఁగన్. 106

తే. వారి వీక్షించి ఖచరులు వోరు లెందుఁ, జూడ మే దీని కెన యని యాడఁగలదె
కలుగ వింకను వీరలబలముఁ జలము, నలవు వెరవు నిట్లుండునే యనుచు నుండ. 107

ఉ. ఒండొరుకేతువుల్ దునిమి యొండొరుసూతుల నొంచి యేపుమై
నొండొరుతేరివాహములయుబ్బడఁగించి నిశాతవిస్ఫుర
త్కాండచయంబు లొండొరులకాయములఁ వడిఁ గ్రుచ్చి వ్రాలఁ ర
ప్పాండుసుతుండుఁ గుంభజునిపట్టియు మూర్ఛలు దమ్ముఁ గ్రమ్మినన్. 108

వ. ఇట్లు రథంబులపై నొఱగి మూర్ఛిల్లిన. 109

క. అనిలజుసారథియును గురు, తనయునిరథచోదకుఁడు నతని నాతనినిం
[2]గొని యుల్లంబుల బలితపుఁ, దునుకు సొరఁగ ననికిఁ దొలఁగఁ దోలిరి రథముల్. 110

ఉ. క్రీడితనూజుఁ డైన శ్రుతకీర్తియు శల్యుఁడు నేచి దిక్కులం
ల్లాడఁగఁ బోరుచో శరము లాఱయిదుల్ శ్రుతకీర్తి శల్యుమై
గాడఁగ నేయ మూఁడుపటుకాండము లాతనిమేనఁ గ్రుచ్చి సం
తాడితుఁ జేసె సూతు నిశితప్రదరంబున నాతఁ డుద్ధతిన్. 111

చ. నరతనయుండు దత్తనువు నాటఁగఁ దొమ్మిదియమ్ము లేసి స
త్వరముగ సూతునంగమున వాలికతూపులు మూఁడు నాటి ని
ష్ఠురశరపంచకస్ఫురణ సూపినఁ గోప మెలర్ప నమ్మహా
శ్వరుఁడు గడంగి విల్ దునిమి సప్తశరంబుల నొంచె నాతనిన్. 112

వ. అటియెడ. 113

సీ వేఱొక్కవి ల్లెత్తి విస్ఫుర్తిగొనుచదినాలుగమ్ములు వఱపె మద్ర
పతిమేన నతఁడు దొంబదితూపు లడరించి యేసె నవ్వీరుశరాసనంబు
ఖండంబులుగ వాఁడు గండడంగక గద వైచినఁ బొడిసేసి యేచి శక్తి
నిగిడింపఁ దునుమాడె నిశితభల్లంబునఁ ద్రుంచెఁ దదీయసూతునిశిరంబు
ఆ వాయుజవము లైనవాహంబు లప్పుడు, గలఁగి యరద మనికిఁ దొలఁగ నీడ్చెఁ

---

1 శౌర్యమున. 2 గనుఁగొని యుల్లంబు లలుఁ, దునుకు.

దెఱపి గాంచి శల్యుఁ డటమీఁదఁ బొచ్చి కి,లంచేఁ బొండుసుతుబలంబు నధిప.

సీ. కమలాకరములీలఁ గలఁచి యూడెడుగంధదంతావళేముసముద్దండతయును
దర మిడి మృగసముత్కరము ఘోరంబుగా వధియించుకిరవంబు నేపు
నిరసారణ్యంబు నిర్భరాటోపతేఁ గాల్చుదావాగ్నియుగ్రక్రమంబుఁ
బ్రకటవిక్రాంతేఁ బురత్రయంబును సమయించుఫాలాక్షునియే డ్రెఱయును

ఆ బొల్పుఁ బట్టు నయ్యె భుజగర్వశౌర్యప్ర,తాపదుర్దమప్రకోపములకు
మద్రపిభుఁడు గోలుమనఁగి శాత్రవసైన్య, హానన కేలి స్తల్పునవసరమున. 115

దుశ్శాసనుఁడు సహాదేవునితో యుద్ధంబు సేసి మూర్ఛిల్లుట.

ఉ ధీరజనోత్తముండు సహాదేవుఁడు [1]మైగల దుస్ననేనుఁడుఁ
వీరులు పిచ్చలింపఁ బ్రజ విన్నద్రువం బొరి నార్వఁ బోరుచో
వారక సాయకత్రయము వాఁడిమి నయ్యవరాజు నొంచె వి
స్తారమనోజ్ఞహారలసితం బగునాఘున బాహువక్షమున్. 116

చ. ధృత వొగడొంద నేచి సహాదేవుఁడు నిసుతు శాతదీప్తస
ప్తతశరవిద్ధుఁ జేసి వడిఁ దద్రథచోదకు మార్గణత్రయా
హతుఁడుగఁ జేయ నల్గి వెస నాతనిచాపము ద్రుంచి యాతఁ డు
ద్ధతి యలరంగ డెబ్బదిశితప్రదరంబుల మేను నొంచినన్. 117

సీ. నకులానుజుఁడు గృపాణంబున వైచిన దుస్ననేనునివిల్లు దునియ లయ్యె
నెడ గని యవ్వీరుఁ డేచి బల్వంట మంటలు గ్రమ్మున మ్రేయుటయు నతండు
గడువెస నెత్తినకరవాలమునఁ ద్రుంచి యతనిమై లక్ష్యించి యదియ వైవ
నడుమన యాతండు నఱికినఁ బ్రస్ఫీతచాపంబు గొని చతుష్షష్టినిశిత

ఆ. కంకపత్త్రములను గడఁక నయ్యవరాజు, పరఁగఁ జేయుటయును బొండుతనయుఁ
డడఁచె నొక్కటొకటి నైదైదుతీవ్రశి,లీముఖముల బాహులీల మెఱయ. 118

వ ఇట్లు విక్రమవిజృంభితుం డై సహాదేవుండు శతశాతశిలీముఖంబు లడరించిన. 119

చ. రయమున వాని నన్నిట శరత్రితయంబునఁ ద్రుంచి సాయక
ద్వయమున నాతనిం బటునవప్రదరంబుల సారథిఁ భవ
త్ప్రియతనయుండు నొంచి దివి దీటుకొనంగఁ జెలంగి యార్యు న
త్యయసమవర్తిచాడ్పున నతం డుదితభ్రుకుటీవిలాసుఁ డై. 120

మ పటునారాచముదీప్తిజాలము నభోభాగంబునం బర్వ ను
త్కటవేగంబున నేయఁ గంకటము పటుగపీఠముం దూఱి నె
త్తుటిపోం దేమియు లేక యుచ్చి చనినం దూగాడి యాతండు వ్రా
లుటయుం దేరు దొలంగ సూతుఁడు భయాలోలాకృతిం దోలినన్. 121

క. అమ్మాద్రీపుత్రుఁడు వా,లమ్ముల దుశ్శాసనునిమహాసైన్యము రొ

---

1 ఈరుఁడు దుస్ననేనుఁడుఁ.

ద్రవ్ముగఁ గలంచె దివిజగ,ణమ్ము వినుతిసేయఁ దమమొనలు నలి నార్వన్ 122

చ. నకులుఁడు సూతపుత్రుఁడుఁ బెనంగునెడఁ నకులుండు సూతపు
త్రకునకు ని ట్లనుం దలఁచి దైవము నేఁడు నిజప్రసన్నదృ
ష్టికి ననుఁ బాత్రభూతుఁడుగఁ జేయుట గానఁగ వచ్చె నాదుచూ
డ్కికి నిను గోచరంబుగ ఘటించినయాచతురత్వసంపదన్. 123

క. కౌరవపాండవులకు నీ, వైరము నీవలనఁ గాదె వచ్చెను నిను మ
ద్ఘోరశరనిహతిఁ బడఁ గ,న్నారఁ గనుంగొనక కోప మాఱునె యొంటన్. 124

చ. అనవుడు రాజసూతివి మహాస్త్రవిదుండవు నైన నీకు ని
ట్లనుట దలంప నర్హ మగు నైనను జెన్నఁటిపల్కులేల నె
ట్టన భుజశక్తి మార్తురకండక యడంచినఁ బల్కుటొప్పుఁ గా
క నిలిచి చూపు నీచలముకల్మియుఁ జేతులబల్మియుం దగన్. 125

వ. అని పలికి కర్ణుండు. 126

సీ. ఉబ్బి మాద్రీసుతు డెబ్బదిమూఁడుదూపుల గప్పుటయు నతఁ డలిగి యతని
[1]పైని శతనిశాతబాణంబు లేసిన నాసూతనందనుఁ డక్కుమారు
ధనువు నుగ్గుగఁ జేసి తనువున ముప్పది కాండముల్ సొనిపిన నొండువిల్లు
గొని డెబ్బదింట నాతని నొంచి మూఁడుమార్గణములు సూతునంగమునఁ బఱపి

తే. భల్లమున విల్లు దునుమాడి యెల్లజనులు, నద్భుతం బంద ద్రిశతసాయకపరీతుఁ
జేసి నకులుండు నిష్ఠురహాసభాసి,తాననాంభోజుఁ డై పొలు పారె నధిప. 127

క. సూతసుతుఁడు బలువిలు గొని, [2]యాతనివక్షమున నాఱు నైదమ్ములు ని
ర్ఘాతసమస్తశరముల, నాతఁ డతని నొంచి విల్లు నటమునఁ ద్రుంచెన్. 128

వ. మఱియు నొక్క మహనీయకార్ముకంబు గొని కర్ణుండు గడంగె నప్పు డయ్యిరు
వురు నొండొరులతూపులు ద్రుంచుచు నిజమార్గణంబుల నొకల్లోకల్ల నెత్తుట
ముంచుచుం బేర్చి వివిధవిశిఖజాలంబు లడరించిన నంబరంబు శలభపటలసంవృ
తంబునుంబోలె నుండె నాసమయంబున నకులునగ్రభాగంబునకు వచ్చిన సోమక
బలంబులు గర్ణక్రూరనారాచాది బహుళబాణపాతంబులఁ బలాయితంబు
లయ్యెఁ గర్ణునకు బాసట యై తటమినకౌరవసైనికులు మాద్రేయురౌద్ర
విజృంభణంబున దూరవిఘటితు లై రట్లిరువాఁగును నెడ గలిగి చూచు చుండ
నారథికోత్తము లుదారఘోరాకారంబుల నుల్లసిల్లి భల్లప్రముఖప్రదరంబులఁ
బరస్పరాంగంబులం బొదివి యంబుదపిహితమార్తు లగుమార్తాండశశాంకుల
చందంబు నొంది యన్యోన్యదివ్యాస్త్రతేజోవిలాసంబుల నయ్యెయస్త్రంబుల
వారించుచుం బోరి రట్టియెడ 129

క. అలుక వొడమి కర్ణుండు న,కులుచాపము ద్రుంచి సూతుఁ గూల్చి తురంగం

---

1 పై నశీతినిశిత; పై నవతినిశాత. 2 యాతనియశ్వముల.

బులఁ జంపి చక్రరక్షుల, తలలు నటికి సిడము ద్రుంచి దరహాసముతోన్ 130
వ మెఱసినం గుపితచిత్తుం డై.
చ పలకయు వాలనుం గొనియెఁ బాండుకుమారుఁడు వెక్కు చెక్కు లై
యిలఁ దొరఁగంగ నేసె గద యొత్తిన ద్రుంచె రథంబు డిగ్గి యు
జ్జ్వలపరిఘూభిరాముఁ డయి వచ్చిన నప్పరిఘుంబు రూపుమా
పి లసితలాఘవస్ఫురణ పెంపునఁ గర్ణుఁడు నొంచె నాతనిన్. 132
ఆ మర్మభేదు లైన మార్గణంబుల కోహ,టించి సిగ్గుఁ జలము డిగ్గఁ ద్రావి
యెల్లజనులుఁ జూడఁ బొల్లఁదనంబున, కోర్చి యకుఁ మారుఁ డోడి పాఱె.133

కర్ణుఁడు నకులుని విరథుం జేసి యవమానించుట.

క. వెనుకొని రాధేయుఁడు నిజ, ధను వాతనికంధరమునఁ దగిలిచి నలిఁ బ
ట్టిన నిద్రచాప[1]పరిగత, ఘనాకృతిని బొలిచె నతఁడు కౌరవనాథా. 134
వ. ఇట్లు పాండుతనయుఁ బాఱుదలఁ బట్టి మదస్మితసుందరాననుం డై. 135
క. పలుకులు వృథగా నన్నుం, బలికితి ము న్నింక నెన్ని వలుక వలసినం
బలుకుము నీకేఁ దగ నా, యలవుఁ జలము నీ వెఱింగి తంతియ చాలున్. 136
క. అల వెఱఁగి వెనఁగు వెనఁగం, దలఁచిన నది గాక సిగ్గు దలకొని యనికిం
దొలఁగుట యిం కిట దగు వి,చ్చలవిడి నర్జునునికడకుఁ జనుము కుమారా. 137
క. అని విడిచె నకులుఁ గుంతివ,చనములు దృఢవృత్తి చిత్తసంకలితము లై
యునికిం గర్ణుం డతఁడును, జని ధర్మజునరద మెక్కె సవ్రీడముగన్. 138
వ. ఎక్కి నిట్టూర్పు నిగుడం గుంభనితంబభుజంగంబుచందఁబున నుండె నివ్విధం
బున మాద్రీపుత్రమానమథనవిజృంభితుం డగునవ్వీరుం డప్పుడు మధ్యందిన
గతం బైనమార్తాండబింబంబునకుం బ్రతిబింబంబునుంబోలెఁ బ్రదీప్తమూర్తి
యై వెలిమావులును వెలిపడగయు నుల్లసిల్ల శోభిల్లుశరథంబు రయంబున
దర్శనీయంబుగాఁ బొంచాలబలంబు దఱిసి వెక్కు తెఱంగుల మెఱుంగుటమ్ముల
గములు గదియించి.
సీ. సూతులఁ దెగటార్చి కేతనంబుల వీటకాటంబు సేసి రథ్యములఁ గూల్చి
చామరచ్ఛత్రభూషణములు పొడి సేసి [2]రథికజనములశిరములు ద్రుంచి
కొమ్ములు నటికి యంకుశములు దునిమి తొండములుఖండించి కుంభములు వ్రచ్చి
ఘోదులతనువులు భేదించి మోరలు [3]గళ్యాలతోడఁ జెక్కలుగఁ జేసి
ఆ. [4]కందములు వగిల్చి కాళ్లులు ద్రెంచి యా,శ్వికులఁ జంపి చర్మవిశిఖకుంత
ముసలముద్గరప్రముఖసాధనములు భ,గ్నములు సేసి భటుల సమయుఁ జూచి.
వ బాహుచవిలాసంబు మెఱయ నెఱయుం బొలిచె భరత్సుతుం డగుగాయుయుత్సుండు

---

1 పాఠాంతర. 2 రథికశిరంబులు బృథివిఁ బూర్చి. 3 గళ్యాలుగూడఁ జెక్కలుఁ; గళ్యాలు చెక్కలు గాఁగఁ; గళ్యాలు చెక్కలు గాఁగఁ. 4 కంధరములు దుంచి.

పర్వతప్రతిముం డగునులూకుపయిం గవిసి కులిశనిభం బగువిశిఖంబున నొంచినఁ
గోపించి యాబల్లిదుండు విఱుగనేయుటయు నకుఁమారుండు. 141

తే. మేలువిలు గొని యఱువదినాలుగమ్ము
లతనిమెయిఁ గ్రుచ్చి సాయకత్రితయనిహతి
సూతు నొప్పించి మఱియు నిశాతశరచ
యమ్ము వరఁగించె నధికరయమ్ము మెఱయ. 142

వ. దానం గనలి 143

క. బలువిడి నులూకుఁ డిరువది, శిలీముఖము లొడలఁ జొనిపి సిడము రయమ్మై
నిలఁ గూల్చిన నీసుతుఁ డు,జ్జ్వలవిశిఖము లయిదు నాఁటె వానియురమునన్.

వ. నొచ్చి యాసౌబలనందనుండు రౌద్రంబు రూపంబు దాల్చినవిధంబున విజృం
భించి. 145

శా. భల్లం బొక్కటఁ ద్రుంచె సూతునిఁ జతుర్బాణాహతిన్ వాజుల
న్డొల్లంజేసె నిశాతపంచవిశిఖాటోపంబునం జించె 1వీ
రోల్లాసంబు వికాసముం బొరయ మే ను క్కేది నీనందనుం
డెల్లం జూడఁగ: బాఱి యొండొకరథం బెక్కెం గురుగ్రామణీ. 146

క. గెలుపున మెయి వొదలఁగ సౌ,బలసూనుఁడు రథము వఱిపి పాంచాలబలం
బులుగులపడఁ బలుదెఱఁగుల, యలవుల విహరించె నుద్భటాటోపమునన్. 147

సీ. శ్రుతకర్మ నకులునిసుతుని శతానీకుఁ దాఁకి యశ్వంబుల ధరణిఁ గూల్చి
సూతునిఁ బరిమార్చె నాతఁడు గద వ్రె చి రథవాహనముల సారథిని గేత
నముఁ బొలియించె భూరమణ యిమ్మెయినీదుతనయుండు నకులనందనుఁడు విరథు
లై యొండుదేరుల కరిగిరి 2సుతసోముఁ దలపడి కడిమి గాంధారనాథుఁ

తే. డతనియడరించువివిధసాయకము లెల్లఁ
దునిమి బాణత్రయంబునఁ 3దనువు నొంచి
తురగముల నరదమ్ముఁ గేతువుఁ దిలప్ర
మాణశకలంబులుగఁ జేసె మద మెలర్ప. 148

మ. విరథుం డై పొలివోనిబీరమునఁ బృథ్వీభాగసంచారి యై
శరజాలంబుల భీమసేనసుతుఁ డాశ్చర్యంబుగా నీమఱుం
దిరథం బేడ్తెఱఁ గప్పినం దునిమె నుత్సేకోగ్రుఁ డై యమ్మహీ
వరుఁ డబ్బాలునిచాపదండముభుజావష్టంభ మేపారఁగన్. 149

చ. అతఁడు ప్రదీప్తఖడ్గము రయంబుమెయిం గొని యాసృపాలుఁ డు
ద్ధతిఁ బరఁగించుసాయకశతంబులు ద్రుంచుచు నుల్లసిల్ల న
ప్పతి పటుభల్లఖండితకృపాణునిఁ జేసిన నీడఁబోక చే

---

1 ధీరోల్లాసంబు. 2 శ్రుతసోముఁ. 3 ధనువు,

తితునియ బెట్టు వైచె జగతీవర యాతనివిల్లు రెండుగన్. 150

వ. ఇట్లు కోదండంబు దుండంబులు నేసి తొలంగి యక్కుమారుండు శ్రుతకీర్తి స్యందనం బెక్కి సొబలుగడు వేఱొక్కవిల్లెత్తి యత్తెఱిం నురవణించి పాండవ రథికులం గలంచెఁ గృపాచార్యధృష్టద్యుమ్నులు పెనంగునెడ గౌతముండు పాం చాలవరుం బొదువునాటోహం బాలోకించి యక్కొంతేయసైనికులు దమలోన.

ధృష్టద్యుమ్నుఁడు గృపాచార్యునితోఁ దలపడి యొడి పోవుట. ఉ

ఉ. ద్రోణుపరాభవం బధికరోషము నేయఁగ నున్నయాతఁ డ
ద్రోణపరాక్రమంబు విలసిల్లఁగ నీద్రుపదాత్మజుఁ గత
ప్రాణునిఁ జేయ కేలుడుగుఁ బెక్కొను నంతటఁ బోక విస్ఫుర
ద్బాణవిలాసముల్ నెఱిపుఁ దా మనసైన్యము దల్లడిల్లఁగన్. 152

వ. అని వెండియు. 153

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుబలగర్వక్షేమనిర్వాహకుం
డరులం జిరికిఁ జేకొనం డితఁడు [1]క్రోధాత్తాత్ముఁ డై నేఁడు ని
ర్భరశౌర్యంబు నుదాత్తధైర్యము నుదగ్రస్ఫూర్తి శోభిల్ల దు
స్తరదర్పోద్ధతిఁ జేక యున్నె మనలం దా నేలకుం గోలకున్. 154

వ. ధృష్టద్యుమ్నుండును బెండువడి యున్నవాఁ డనుచు నుండి రట్టియెడ [2]బెట్టిదం బు లగుగృపాచార్యతూపులయేపు రథ్యంబులనొంచి సారథిక్రొవ్వడంచి యా ద్రుపదనందనుతనువు నెత్తుటం దోఁచి యుల్లంబు గలంచె నప్పు డాతనిసూతుం డతనితో ని ట్లనియె.

155

చ. వినుము కుమార విప్రభుజవీర్య మవార్యతఁ దేజరిల్లెడుం
జనవు భవత్సమగ్రశరజాలము లీతనిమీఁద దైవసం
జనితము సువ్వె యియ్యెడరు సంగర మిట్టిద తొల్లి యెందు నా
కనినది లేదు తేరు దొలఁగం గొని పోవుట కార్య మిత్తఱిన్. 156

వ. నీయట్టివానివిక్రమంబునుం దిట్టినయట్లు సమయుటంజేసి యిమ్మహాత్ముం డవ ధ్యుండని నిశ్చయించితి నామాట కియ్యకొను మనవుడు నాపృషతపౌత్రుం డిది యట్టిద యని నిశ్చయించి పలికి మఱియు హీనస్వరంబున ని ట్లనియె. 157

చ. చరణములుం గరంబులును సంచలభావము నొందఁ జొచ్చె మే
విరవిరఁ బోవు చున్నయది విహ్వల మయ్యె మనంబు నీతలం
పరయఁగ మేలు మారుతసురాధిపసూనులలోన నల్ల నొ
క్కరుదెస్సకై రథంబు దొలఁగం గొని [3]పో మ్మడిబీర మేటికిన్. 158

చ. అనవుడు సూతుఁ డెంతయు రయంబునఁ దేరు వృకోదరాంతికం
బున కెగవంగ శంఖరవముఁ గుణనిస్వనముఁ నిగిడ్చి యే

---

1 క్రోధావిష్టఁ డై. 2 బెట్టిదంబు గాఁ గృపాచార్యుం డేపు సూపి రథ్యం. 3 పో మ్మిఁక బీర.

పునఁ గృపుఁ డుజ్జ్వలప్రదరపుంజములం బరఁ గంగఁ జేయుచున్
వెనుకొని పొల్చి నిల్చె గిరి వెనొక్కని నిల్పినవజ్రికైవడిన్. 159

తే. కడఁగి కృతవర్మతోడ శిఖండి పెనఁగు, చుండి శరపంచకంబున నురము నొంప
నతని నయ్యాదవోత్తముఁ డలఘుషష్టి, విశిఖవిద్ధునిఁ జేసి విల్ విఱుగనేసె.

క. ఒండుశరాసన మెత్తి శి,ఖండి గురియునవతిసాయకమ్ములు పెలుచన్
ఖండించె నతఁడు తత్కో,దండం బాద్రుపదనృపతితనయుఁడు నఱికెన్. 161

క. ధనువు దునిమి కొమ్ములు మురి,సినవృషభముచంద మగుడు శీఘ్రస్ఫురణం
దనువున శితశరములు వడిఁ, జొనిపి యతం డతని గలితశోణితుఁ జేసెన్. 162

చ. అలుక మనంబునం గదిరి యాదవసత్తముఁ డొండువింట దో
ర్బల మెసఁగంగ డెబ్బదిశరంబుల[1]వాఁడిమి మేన రక్తధా
రలు దొరఁగించి పెక్కుప్రదరంబులు పైపయి నేయు చుండ న
గ్గలికఁ బెనంగె వెండియు శిఖండి విచిత్రరథప్రచారుఁ డై. 163

వ. ఆద్రుపదనందనుండు జత్రుదేశంబున నంబకత్రయంబు నాటించిన. 164

శా. క్రూరోల్లాసము పల్లవింపఁ గృతవర్ముం డుగ్రదీప్తిస్ఫుర
న్నారాచంబులు పెక్కు లొక్కమొగి మేనం [2]గ్రువ్వ మూర్ఛిల్లె న
వ్వీరాగ్రేసరుఁ డప్పు సారథి భయావిర్భావదీనాత్ముఁ డై
తేరచ్ఛోటు దొలంగఁ దోలుటయు భీతిం బాఱెఁ దత్సేనయున్. 165

వ. విశ్వచ్చువిక్రమవిహారంబున కోర్చి శిబిత్రిగర్తసాల్వసంశప్తకసైన్యనారాయణ
గోపాలోపేతుం డై సత్యసేన చంద్రదేవ మిత్రదేవ మిత్రవర్మ సౌశ్రుతి సువర్మ
సుశర్మాదు లగుసోదరసుతులు బాసటగాఁ త్రిగర్తపతి పెనంగునప్పుడు. 166

సీ. సత్యసేనుఁడు మూఁడుసాయకంబుల మిత్రదేవుండు షష్టిసందీప్తమార్గ
ణంబులఁ గ్రూరబాణంబులు మూఁటను జంద్రదేవుఁడు శరసప్తకమున
మిత్రవర్ముఁడు గంకపత్రత్రిసప్తతి సౌశ్రుతి యేడునిశాతవిశిఖ
ములను శత్రుంజయుఁ డలఘువింశతికాండములను సుశర్ముఁ డుజ్జ్వలనవాస్త్ర
తే. ములను గప్పిరప్పార్థు నాబలియుఁ డంబు,దములథారలు వొదువ నుదాత్తరేఖ
గరము పొలుపారు మేదినీధరముభంగిఁ, దలఁపఁ బట్టగుధీరతఁ బొలిచె నధిప. 167

వ. ఇట్లు సుస్థిరుం డై మిత్రదేవునంగంబునఁ గంకపత్రశతంబును సత్యసేనుతనువున
మార్గణత్రయంబును సుశర్మమిత్రవర్మలశరీరంబుల శిలీముఖాష్టకనవకంబులను
బఱపి శత్రుంజయు శిలాశితశరంబులం బడవైచి సౌశ్రుతిం బంచవింశతికాం
డంబుల గీటడంగించియుఁ జంద్రదేవుని నెనిమిదియమ్ములం దునిమి యుల్లసిల్లిన.

చ. కనకపుఁగామతోమరము గర్వ మెలర్పఁగ నెత్తిపద్మనా
భునిభుజశాఖ యుచ్చి చన భూరిబలుం డగుసత్యసేనుఁ డు

---

1 నాతని మేన. 2 గప్ప.

మ్మున నిగిడింపఁ జేతిమునికోలయుఁ బగ్గములుఁ మహీతలం
బున నొగలందునుం బడిన భూవర పార్థుఁడు గ్రోధదీప్తుఁ డై. 169

క. హరిదెసఁ గన్గొని యాతని, యరదముఁ గదియంగ నడపు మరద మనుడుఁ జె
చ్చెర నొండొకమునికోలం, గర ముద్ధతి నడపె ఘోటకంబుల నతఁడున్. 170

క. తే రతనియరదమునకుం, జేరువ యగుటయును గ్రీడి శితబహుభల్ల
స్ఫారగతుల గాత్రశిరో, దారణ మొనరించి యొప్పె దరహాసముతోన్. 171

వ. ఇట్లుసత్యసేనునిఁ జిత్రవధంబు చేసి. 172

చ. ఘనతరవత్సదంతశరఘాతమునం బడ వైచి మిత్రవ
ర్మని రథసూతు [1]నట్టి దొకక్రూరపుఁదూపున నుర్విఁ గూల్చె నా
తని సముదీర్ణ మై పెలుచఁ దాఁకి త్రిగర్తబలంబు సుట్టు ము
ట్టిన వివిధోగ్రసాయక పటిష్ఠత నొప్పి కలంచె నేపునన్. 173

వ. వెండియు సుశర్మనిజ్ఞాతులు వోక పెనంగిన. 174

ఆ. వెండిపింజఁ బొలుచువెడఁదయమ్మున మిత్ర, సేన ధరణినాథుశిరముఁ ద్రుంచి
వాఁడినారసము [2]సువర్మనికునికిట, నాఁటె నయ్యమర్త్యనాథసుతుఁడు. 175

వ. అట్టియెడ సంశప్తకగణంబు లన్నియు నార్పులు నింగి ముట్ట నలుదిక్కులం గిట్టి
బెట్టిదంబు లగునస్త్రశస్త్రపరంపరలు గురిసిన నమ్మేటివిలుకాఁ డలుక నూనిన
యలంతినవ్వుచెలువంబు మొగంబునకు వింతచె న్నొసంగ విజృంభించి యొం
ద్రాస్త్రంబు ప్రయోగించిన నది ప్రదీప్తభల్లాంజలికప్రముఖంబులం బరఁగు
టయు. 176

సీ. తేరులచెక్కలు వారణంబులఖండములు భూషణంబుల పొడియు ఘోట
కంబులతునియలుఁ గరవాలతోమరశరపరిఘాదులశకలములును
రథికజనంబులవ్రయ్యలుఁ జామరచ్ఛత్రకేతువులయంశములు భటుల
తుమురును[3]రౌతులతుండంబులునుగంకటములభాగములుఁ జిందములనుఱుముఁ

తే. గలసి నెత్తుట మునిఁగి ప్రేవులఁ బెనంగి, మెదటబ్రుంగి వియచ్చరహృదయమునకు
నద్భుతంబు బీభత్సంబు నావహింప, సంగరాంగణ మతిఘోరభంగి యయ్యె. 177

వ. అప్పుడు. 178

క. కరిహయశవముల విఱిగిన, యరదంబుల విషమ మైనయాజిస్థితి నె
త్తురురొంపిలోన రథ్య,స్ఫురణకతనఁ దవులఁబడక శోభితగతి యై. 179

దుర్యోధనుఁడు ధర్మజునితో యుద్ధంబు సేసి విరథుఁ డగుట. ❧

తే. నరుఁడు దివ్యశరార్చులు వరఁగఁజేయఁ
గలఁగి హతశేషసంశప్తకప్రజంబు
పలుగడల విచ్చుటయుఁ బొగ వాసి మెఱయు

---

1 బి ట్టదురఁ గ్రూరపుఁ. 2 సువర్మనినఱుకఁట, సువర్మనికుత్తుక. 3 రావృతతుండం.

నగ్నియునుబోలె వెలుఁగొందె నాతఁడధిప. 180

ఉ. కౌరవరాజు ధర్మజుఁడుఁ గయ్యము సేయునెడం గడంకయిమిఁ
గౌరవరాజు ధర్మజునికాయమునఁ నవసాయకంబులఁ
సారథిమేన నొక్కపటుసాయకముఁ నిగిడింప నాతఁడు
ఘోరతరాత్ముఁ డై యతని నొంచెఁ ద్రయోదశసాయకాహతిన్. 181

వ. నొంచి తోడన. 182

తే. తునియలుగఁ జేసె హరులఁ జతుశ్శరముల
సూతుఁ బంచమమున ఘనకేతుయష్టి
షష్ఠమునఁ జాపదండంబు సప్తమమున
నలిగి యొత్తినకరవాల మష్టమమున. 183

క. ఆలోనన యజ్జనపతి, వాలికనారసము లైదు వక్షమున వడిం
గీలించి ధైర్యసారము, దూలించినఁ దోలఁగి నీసుతుం డిల కుతికెన్. 184

చ. వికలరథప్రయత్నుఁ బృథివీపతిఁ గన్గొని ద్రోణపుత్రక
ర్ణకృపులుఁ దక్కినుం గలుగునాయకులుఁ రయ మార వచ్చి కూ
డికొనుట సూచి యెంతయు వడిం జనుదెంచిరి ధర్మసూనుపాం
తకు సముద్యు లై యతనితమ్ములు సంగరకౌతుకంబునన్. 185

వ. ఇత్తెఱంగున నపరాహ్ణంబున దొరలమొత్తంబు లొక్కదెసకుం దార్కొనిన
నుభయబలంబులు నురవడించి కలయఁ బెరసినం గ్రందుకయ్యం బయ్యె
నందుఁ జిందంబులమ్రోఁతయు నార్పులయలివును బాణకృపాణాది హేతిసం
ఘట్టనంబునం బుట్టురణనంబును రథావయవాస్థికపాలభంజనంబున నెసంగు
నినదంబునుం గూడి పరఁగినదిక్కులు పిక్కటిల్లెఁ గరులకొమ్ములం జిక్కి వ్రేలు
తురంగంబులును సందుకొని చొచ్చినసుభటులు నెరివిన నొఱగి కూలుశుం
డాలంబులును నాశ్వికులమొగంబునం బడి లులాయంబులు సొచ్చినసరోవరం
బులచందం బగుకాల్బలంబులును రథికులు వోక పెనంగిన నఱవఱ లయిన
యరదంబులును నెత్తురుకాలువలును గండలతిట్టలును బ్రేవులప్రోవులును నెమ్ము
లరాసులును నత్యంతరౌద్రంబు నావహించెననుటయు నాంబికేయుండు. 186

చ. సమరము[1] పెంపు నెప్పెదవు సంజయ చెప్పవు నీవు నీమహీ
రమణునిభంగి ధర్మజుశరంబులచే విరథత్వ మొంది మూ
నముఁ జలముం దెగం దొలఁగెనా మగుడం బురికొంట లేదె ని
క్కము నెఱుమా తనూజుభుజగర్వవిహీనత నొంచెఁ జిత్తమున్. 187

వ. అనిన నాసూతనందనుం డమ్మానవపతి కిట్లనియె. 188

తే. విరథుఁ డయ్యిన కాని యవీర్యుఁ డాహవంబు దక్కక యొండురథంబు వన్ని

---

1 భంగి; సొంపు.

కొని సముద్ధతి వచ్చి సక్రోధ మైన, మనముతో సూతునకు నిట్టు లనియె నధిప

ఆ. [1]తెల్ల సీవిరులును వెల్ల నిగొడుగు నై, యల్ల వాడె పాండవాగ్రజుండు
మెఱసియున్న వాడు వఱుపు మచ్చోటికి, రథము ఘోటకముల రయము మెఱయ.

వ. అనుటయు నతండు నట్లచేయ నయ్యధిష్ఠిరుండు నిజసారథి నాలోకించి యహి
కేతుమహితం బై వచ్చుచున్న ధృతరాష్ట్ర నందనస్యందనంబునకు సమ్ముఖంబుగా
మనరథంబు నడపు మనుటయు నాతం డవ్విధం బాచరింప నయ్యిరువు రతిరథి
కులకుఁ బ్రకటప్రథనం బయ్యె నట్టియెడ. 191

సీ. పాండవుచాపంబు ఖండించె నీకొడు కొండొకథను వెత్తి యటిక యాతఁ
డక్కురునాథుపై గ్రక్కునఁ దునుమాడె నతఁడు వేఱొకవింట నతని నేయ
నయ్యధిష్ఠిరుఁడు నానాస్త్రంబు లేసిన నాచ్ఛాదితం బయ్యె నంబరంబు
వా రొండొరుల రక్తధారాప్లుతులఁ జేసి ఫుల్లకింశుకభంగిఁ బొలిచి రేచి

ఆ. ఘోరశక్తి వైచెఁ గౌరవపతి యది, నడుమఁ దునిమి ధర్మనందనుండు
నొంచె నిశితవిశిఖపంచకమ్మున నమ్మహీశునురము దర్పమెసక మెసఁగ. 192

వ. ఇట్లు కౌంతేయముఖ్యుచేత నొచ్చియు గాంధారీనందనుండు 193

చ. బరవస మొప్పఁ గ్రూరనవభల్లవిదారితుఁ జేసె నమ్మహీ
శ్వరు నతఁ డల్లి బల్పిడుగుచాడ్పు శిలీముఖ ముచ్చి పోవ న
క్కురుపతి నేయఁ గయ్యమునకుం దుది యప్పుడ చేయువాఁడు గా
నరదము డిగ్గె నాతఁడు గదా కలనోద్భటబాహుదండుఁ డై. 194

క. డిగి రయమునఁ గదిసిన నా, జగతీపతి యేచి యుగ్రశక్తి నురము బె
ట్టుగ వైచిన నీతనయుఁడు, మగుడఁగ రథ మెక్కె వింట మార్కొనువాఁడై.

దుర్యోధనుఁడు ధర్మజుతో యుద్ధము నేసి మూర్ఛిల్లుట.

క. అత్తతఁ గడుఁ బెల్లుగఁ గ్రొ, న్నెత్తురు వడియుటయు నతఁడు నిర్భరమూర్ఛా
యత్తుఁ డగుడుఁ గృతవర్ముఁ డు, దాత్తత నెడసొచ్చె బాహుదర్పము నెఱయన్.

ఉ. ఆతనిఁ దాఁకె వీఁక ననిలాత్మజుఁ డప్పు బలంబు మారుతో
ద్ధూతపయోధివోలె వడిఁ దోడ్పడియెం గృతవర్మ కంత ను
ద్యోతితభంగి వచ్చి విజయుండు వెసం దునుమాడె లీలమైఁ
జేతులతీఁట వోవ రథసింధురవాజిభటోత్కరంబులన్. 197

వ. అంత. 198

క. కురుపతి దెప్పిఁతి బాహు, స్ఫురణంబు దలిర్ప నింద్రజుని మార్కొని ని
ష్ఠురవివిధవిశిఖవినిహత, శరీరుఁ జేయుటయు నతఁడు సక్రోధుం డై. 199

తే. కార్ముకముఁ గేతువును ఘోటకముల సూతు
వెడఁదబలుతూపు లేడింటఁ బుడమిఁ గూల్చి

---

1 తెల్లనైనసిడము తెల్లసిగొడుగు నై; తెల్లవారులఁథము వెల్లసిగొడుగునై.

భల్ల మొక్కఁట నతని పెన్విల్లు దునిమి
ప్రాణముల్ గొనఁ జాలెదుబొణ మేసె. 200

క. కని యాఅమ్ముల నెడ నది, దునియలు గావించె గురుసుతుం డాతనివి
ల్లును హరులఁ దునిమి పార్థుఁడు,దను మారొక్కనుకృపునిచాపదండముద్రుంచెన్.

చ. వడిఁ గృతవర్మ దాఁకిన నవారణఁ దద్ధనువ్రక్ హయంబులక్
సిడమును రూపుమాపి విలసిల్లి యెదిర్చినదుస్సనేనువిల్
నడిమికిఁ ద్రుంచి గాండివగుణధ్వని దిక్కులు పిక్కటిల్ల నే
క్కుడుమద మొప్పఁ గర్ణుదెసకుం జన నారథికుం డుదగ్రుఁ డై. 202

క. అన్నరుని మూఁడుశరముల, వెన్నుని నిరువదినిశాతవిశిఖముల వెసన్
భిన్నాంగులఁ జేసి విజయు, మున్నేసినయన్ని బాణముల [1]బిట్టెసెన్. 203

వ. అంతకు మున్ను సాత్యకితోడం బోరి పోరి యారాధేయుండు దనదెస కడరిన
కవ్వడిం గని యక్కడ మొగం బయి యిటు పరాక్రమించినం జూచి యేచి
యాసవ్యసాచి కడ్డపడి యక్కేశవానుజుండు. 204

తే. నవతిశరముల నవమార్గణముల శతశి, లీముఖంబుల నేసి దోర్శీల మెఱయ
సారథిధ్వజహయరథసహితముగ ను,దీర్ణదర్పుఁ డై కప్పె నక్కర్ణుఁ డధిప. 205

వ. అప్పుడు యుధామన్యుండును శిఖండియు ద్రౌపదేయులు నుత్తమౌజుండును
యుయుత్సుండును గవలును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును బ్రభద్రక
చేది కరూశ మాత్స్య కేకయ వత్సబలసమేతంబుగా ధర్మనందనోత్సాహదీపి
తాటోపశోభితు లయి కవిసి వివిధాస్త్రశస్త్రవ్రాతము లాసూతసూనుపయి
నడరించిన నవ్వీరుండు. 206

మ. అవి వేగంబ మరల్చి భూరిపవనవ్యాపారనిర్ధూతా
టవులం బోలఁగఁ జేసి దంతిభటఘోటస్యందనశ్రేణుల
దివిజవ్రాతము పిచ్చలింప రభసోద్రేకంబు రౌద్రంబుఁ బెం
ప విజృంభించె ధనుర్గుణధ్వని నభోభాగంబు భేదింపఁగన్. 207

మ. కని గాండీవధరుండు దర్ప మెసఁగం గర్ణాస్త్రజాలంబు నీ
సున వారించి శిలీముఖార్చులు పరిస్ఫూర్జత్ప్రభం బర్వఁ బే
ర్చినఁ గార్చి చ్చడరక్ మృగంబులు భయోద్రేకంబునం బాఱుచా
డ్పున నీమూఁకలు నల్లడం బఱచె [2]నుద్భూతభ్రమార్తంబు లై. 208

వ. అంత నంశుమంతుం డపరగిరియవ్రులకుం జనుటయు ధరాధూళికిఁ దోడు సం
ధ్యారాగమిళితం బైనతిమిరంబు గవిసిన నెద్దియుం గాన రామిం జిత్తంబులు
గలంగ రాత్రియుద్ధంబునకు నోహటించుటంజేసి మనదొరలఁ బాండవసైని
కులు దఱిమినం దాల్మి వాటింపక తిరిగి పోయిరి జయంబు సేకొని వీరి నవ్వుచు

---

1. బెల్లెసెన్. 2 నిష్ప్యాతాంబుదాభంబు లై.

వారు గవ్వడిం గమలనాభునిం బ్రశంసించుచుం జని రివ్విధంబున నుభయ సైన్యంబులు నిజశిబిరంబుల కరిగి విశ్రామంబు నొందె నని చెప్పుటయు సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 209

ఉ. తెల్లము మిమ్ము నందఱి వధింపఁగ నయ్యమరేంద్రనందనుం
[1]డొల్లక పోక వాఁడు దనయుగ్రత సూపెద నన్న మీమహీ
వల్లభు[2]వారికేల యమవహ్నుల కైనను రూపుతోడఁ బో
[3]జెల్లదు గాన తద్భుజవిశేషము రూక్షము గాదె సంజయా. 210

సీ. యాదవవీరచయంబునాటోపసముద్రేక ముడిపి సుభద్రఁ దెచ్చె
ఖాండవం బాహుతిగా లీల నొనరించి సప్తార్చి నత్యంతతృప్తుఁ జేసె
శబరవేషముఁ దాల్చి చనుదెంచి తొడరినశివునితోఁ బెనఁగి మెచ్చించె నతని
గంధర్వుచే పడ్డకారవసత్తము విడిపించె లావును వెరవు మెఱయఁ
ఆ. గాలకేయకులముఁ గాలునిప్రోలికి, ననిచె నఖిలనృపుల ననికి నియ్య
కొలిపెఁ గ్రీడి జగము గొనియాడ నేకకో,దండచండవిలసితమునఁ గాదె. 211

వ. కావున మనవారికి నోటమి యక్కఱిటివలనం గలిగె ననుకలుచ వారి గర్వ్హాం పం దగ దట్టిజెట్టితోడం బెనంగుటఁ బ్రశంసకుం దగుదురు పదంపడి వారేమి సేసి రనిన ధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె. 212

ఆ. [4]అట్లు దివిసి పోయి యాటుఁ బోటు నొడళ్లఁ,గలయఁ గలిగి డప్పి గదిరి సురియు
దొరలుఁ దాను నపుడు దుర్యోధనుఁడు విచా,రాభియుక్తి నున్న యవసరమున.

వ. పార్థుదెసఁ బలుకు పుట్టినం గ్రోధంబున నూర్పులు సందడింపఁ గర్ణుండు భగ్న దంష్ట్రం బయి విషంబు లేనిభుజంగంబునుం బోల్పం దగి పరాజయంబు నొంది దీనదశకు వచ్చి యున్న యారథికవరులం గలయం గనుంగొని కౌరవేశ్వ రున కి ట్లనియె. 214

ఆ. అలపు వెరవుఁ దలఁపఁ గలఁ డితం డన వాసి, కెక్కినట్టిరథికుఁ డక్కఱిటి
వలయు నెడల నతని వాసుదేవుండు బో,ధించు నెల్ల తెఱఁగుఁ దేటపడఁగ. 215

క. అనిమిషనాథుం డిచ్చిన, ఘనశక్తికి నసుర నొడ్డి గాండివిఁ దొలఁగిం
చినహరివంచన పదపడి, మన మెల్లను దెలియ వినమె మనుజాధీశా. 216

క. అగుఁ గాక యతని నాతని, మగఁటిమియును నేర్పు నెల్లి మాన్పెద నీకుం
బగ యనియెడుమాటయు ని,ర్జగమునఁ గలుగంగ నీను జగతీనాథా. 217

కర్ణుని రెండవనాఁటి యుద్ధము.

వ అనినం బ్రియం బంది నీనందనుం డతనిం దగువారలను నిజనివాసంబులకుం బోవం బనిచి తానును నభ్యంతరమందిరంబున కరిగె నారాత్రి సుఖనిద్ర సేసి

---

1 డొల్లక పోయె; డొల్లఁడుగాక. 2 వారికే శమనవహ్ను;ఁడే యెదిర్చు యము. 3 జెల్లునె
4 ఇట్లు...యేటుఁ బోటు లొడళ్ల.

రేపకడ సమస్తజనంబులు సంగ్రామంబునకు నడచి రంత నక్కడ నుక్కుమిగిలి పాండవబలంబులుం దోతెంచె ధర్మనందనుండు బృహస్పతిమతం బైనదుర్జయవ్యూహంబు వన్నించినం జూచి మనవారును దానికిం బ్రతిగా మోహరించుటకై రాధేయుశాకకు నెదురుచూచుచు నొకభంగిం బన్ని రనిన విని యాంబికేయుండు. 218

క. శీతార్తజనంబులు ప్ర,ద్యోతనుదయంబు గోరుచున్నకరణి తా
నేతేరఁ గోరుజనులకు, నాతఁడు నిజతేజమునఁ బ్రియం బొసఁగెనొకో. 219

ఉ. అమ్మెయి ధర్మనందనునియగ్గలికం దొలునాఁడు రాజు బ
న్నమ్ములపాటు సూచుచు రణంబుకడంక దొఱంగి చన్నబం
దెమ్మెయి నద్దినంబున నహీనపరాక్రమలీల సూపెనో
తమ్ము నెఱుంగ రేమియు నతండును నాతఁడు నేమి సేయుదున్. 220

తే. కర్ణుఁ డట్టి కలనఁ గౌంతేయవర్గంబుఁ, గృష్ణయుతముగాఁగ గెలువఁ జాలు
నేమి సెప్పఁగలదు మీమాన వేంద్రుని, చిత్తమాంద్య మతనిఁ జెఱుపకున్నె.

క. సౌబలునీతియుఁ గర్ణుభు,జాబలమును గూడి తనకు సామ్రాజ్యం బీఁ
గా బలసి వెలయువాఁ డై, యాబే లూఱిడు మనంబునం దేప్రొద్దున్. 222

క. జూదంబునాఁడు మొలచిన, యాదుర్దశ పెరిఁగి సంజయా నిర్భరదుఃఖోదయపరంపరాసం,పాదిని యై మనసు నిట్లు పఱిగొనియెడినే. 223

క. దుర్యోధనుచేసినయవ, కార్యంబున వచ్చినట్టికష్టంబులు దా
త్పర్యంబున వినియెదఁ బ్రతి,కార్యంబులు గామి మనసు గందుచు నుండన్.

క. పాండునృపసుతులలో నొ,క్కొం డైనను నొవ్వఁ డింతకును మును వనితా
మండలిచేరువ మెలఁగెడు, గండున మెఱిసెదరు కురునికాయము [1]నడుమన్.

వ. దైవంబు బలవంతం బనిన విని సంజయుం డజ్జననాథునితో దేవా వినుము వగచినం గృతపడినకార్యంబు గ్రమ్మఱిం బొడమునే డెందము గుందు సంతియ కాక యట్లుంగాక నీవు సేసినయదియ చూవె ఫలించె భండనంబు వలదని యెన్నిభంగులం జెప్పినం బాండవులకుం గీడు దలంచి యప్పలుకులు గొనవైతివి వారలవలన మున్న నేకపాపంబు లాచరించితి నీవలన జనక్షయంబు వాటిల్లెం గావునఁ గడవంబడినదానికి వగవం బనిలేదు. దారుణం బైనరణంబు వినుమనుటయు నతండు కర్ణుం డట్లు దడసినకారణంబుఁ దొడంగి యెఱింగింపు మనుటయు నమ్మానవేశ్వరునకు నాసూతసూనుం డిట్లనియె. 226

క. రేపకడ సకలబలములు, భూపాలురు వెడలి నడవఁ బోరికిఁ బిదపన్
నీపుత్రుఁడు వెడలెను సా,టోపతఁ దమ్ములును గర్ణుఁడును దో నడవన్. 227

వ. అయ్యవసరంబున. 228

సీ. రథము రథమ్ముఁ జేరఁగఁ దెచ్చి యమ్మేదినీశ్వరుతోఁ గర్ణుఁ డిట్లు లనియె

---

1 నెదుర్; మునుమ్.

నాకుఁ గృత్యంబు లనేకముల్ గలిగె ము న్నాధనంజయునకు నట్లు కాన
యీరసంబున మాకు నిద్దఱి కొండొరు విడువక పెనఁగఁ జొప్పడద యింకఁ
గలహా మొక్కఁ జొగంబు గావున నేఁ డేము దలపడి పోరుదు మలవుఁ జలము
ఆ. నుల్లసిల్ల నొక్క రొకరుని నొంపను, జంపఁ జూతు మానిలింపనాథు
వలనఁ గన్న శ క్తి వొలియుట నామాఁద, నలుకు లేక తఱుము నాతఁ డధిప.
వ. అప్పుడు చే నెత్తురు గా కుండ నక్కిరీటి గీ టడంగించువిధం బూహింపుము.
చ. సరి యగు నాకు దివ్యశరజాలములం దలపోసి చూడ న
న్నరుఁడు దృఢత్వలాఘువగుణంబులఁ దక్కువ దూరపాతవి
స్ఫురణఁ గరంబు [1]వ ట్రపడు భూవర సౌష్ఠవరేఖ నేమియున్
దొరయఁడు ధైర్యశౌర్యపటుదోర్విభవంబుల హీనుఁ డెంతయున్. 231
క. మును విశ్వకర్మ దేవేం,ద్రునకై నిర్మించె మహితరూపము విజయం
బనుచాపము దానన బహు, దనుజుల మర్దించె నతఁ డుదగ్రస్ఫూర్తిన్. 232
చ. పరిచయస క్తచిత్తుఁ డయి భార్గవరాముఁ న కాతఁ డిచ్చినం
బరుషపరాక్రమమ్మున నృపాలుర నెల్లను నిమ్మహాభుజుం
డిరువదియొక్కమాఱు సమయించెఁ దదీయనితాంతశ క్తి న
ప్పరమదయాపరుం డొసఁగెఁ బార్థివ నా కది గూర్మి పెంపునన్. 233
ఉ. ఆమహనీయచాపమున నర్జునుదర్ప మడంచి నేఁడు సం
గ్రామము నుజ్జగించెద నకంటకసుస్థితి గల్గ మేటి నై
భూమి [2]యమర్చెదం గొనుము భూవర నీ దగుపుత్రపౌత్రులఁ
శ్రీమహిమఁ సమ స్తజనసేవ్యమహోన్నతిఁ బొందునట్లుగన్. 234
వ. అని పలికి వెండియు ని ట్లను నావిజయంబును విజయుగాండీవంబును నొక్క
రూప యతనికి నక్షయతూణీరంబులు నగ్నిదేవుం డిచ్చినయభేద్యరథంబును నవ
ధ్యరథ్యంబులుం గల వవి యొక్కఁ డయినను దాని కంతఁ జింతింప. 235
క. నారాచము లాదిగఁ గల, ఘోరప్రహరములు బండ్లఁ గొని వచ్చెద బల్
తేరులు దృఢవాజులు నా, తేరివెనుకఁ బె క్కమర్చి తెచ్చెద నధిపా. 236
వ. మఱియు నొక్కం డాకర్ణింపుము భవనప్రవ ర్తకుం డయినకృష్ణుండు సారథ్యం
బు సేయుట నప్పార్థపరాక్రమం బసాధ్యం బై యుండు న ట్లగుటంజేసి. 237
తే. భండనము నేర్పు మెయిఁ గృష్ణుపాటియనఁగ,మహిఁ బొగ డ్తకునెక్కినమద్ర నాథు
నాకు సారథి గాఁగ నొనర్పవలయు, గెలుతు నట్టిన నన్నరు నలవు మెఱయ.
క. హరి కెక్కు డరయ మద్రే,శ్వరుఁ డశ్వజ్ఞానమున నసంశయ మే న
న్నరునకు మిక్కి లి బలవి,స్ఫురణంబునఁ గర్మకుశలబుద్ధిఁ దలంపన్. 239
క. కావున నవ్వీర మి మ్మటు, గావించుట యెల్లహితముఁ గావించినయ

---

1 దొట్రుపడు. 2 యొనర్చెదం.

ట్టి వెలయు నింత సేసి మ,హీవర ననుఁ జూడు పోర నెట్లేచెదనో. 240

క. వినుమిత్తెఱఁగున నే న,య్యనిమిషవర్గంబు నైన నాజి జయింతున్
మనుజులు పాండుతనూజులు, జననాయక నాకు నొక్కసరకే తలఁపన్. 241

వ అనిన విని నీపుత్రుండు ప్రీతుం డయి రాధేయు నగ్గించి నీ కెల్లభంగిని శల్యసారథిం గావించెద నని పలికి యుత్సాహదీప్తుం డై. 242

క. అమ్ములబండ్లును రథర,థ్యమ్ములునుం బెక్కు దెత్తు నవనీశులు నా
తమ్ములు నేనును నీపా,ర్శ్వమ్మున నడచెదము 1బరవసం బుగ్రముగన్. 243

క. అని చెప్పి ప్రీతుఁ డగునా,తనిఁ దోడ్కొని నడచి సముచితంబుగ శల్యుం
గని భక్తిఁ బ్రణతుఁ డై యి,ట్లను దుర్యోధనుఁడు సవినయముగ నతనితోన్.

దుర్యోధనుఁడు శల్యునిఁ గర్ణునకు సారథ్యంబును నేయుఁ మని ప్రార్థించుట.

సీ. సత్యవ్రతంబును శాత్రవదుర్దశాపాదనంబును మహాభాగతయును
నీకు నైజంబులు నాకుఁ బెద్దయుఁ గూర్తు గావున ని న్నేను గారవించి
వినతుండ నై వేఁడికొనియెద రాజుల నడుమ నీ దగుసౌమనస్య మెఱిఁగి
యర్జును ననిఁ దెగటార్పఁగ వలయుట యూహించి సంభృతోత్సాహలీలఁ

ఆ. గావు మితని ననుచుఁ గర్ణునిఁ జూపి యీ,తనిరథంబు గడపు మనఘు యిట్టు
లైన నితఁడు వగఱఁ బో నీక పొదివి యు,స్ఖలితగతుల నొంపఁ జంపఁ జాలు.

చ. గురుఁడును భీష్ముఁడుం జనినఁ గొంచెపుమూఁకలతోడ నేను సం
గరవిజయంబు గోరి భుజగర్వమునన్ సడి సన్న పాండుభూ
వరసుతువర్గముం దొడరువాఁడన కా మది నిశ్చయించు టె
వ్వరిఁ గొని యింత నీ వెఱుఁగవా నినుఁ గర్ణునిఁ గాదె నమ్మితిన్. 246

క. ఇ మ్మివ్వర[2]మ్ము సార,థ్య మ్మితనికిఁ జేయు మినున కరుణుఁడు సాహా
య్య మ్మొనరించినట్లుగఁ దివి,రమ్ముక్రియన్ రూపు సెడి యరాతు లడంగన్.

క. అనిన విని కెంపుసొంపునఁ, గనుఁగవ యుగ్రముగ బొమలు గదియఁగ ఫాల
మ్మునఁ జెమట వ్రొడమ నీసుతుఁ, గనుఁగొని యిట్లనియె నతఁడు కటములదరఁగన్.

సీ. నను నింతనీచపుఁబనికిఁ బంపఁగ నీకుఁ దగునె భూవర వర్ణధర్మవిధము
లెఱుఁగవే శూద్రుల కేనాఁటఁ బరిచర్య సేసిరి మూర్ధాభిషిక్తు లైన
రాజులు సూతజు రాధేయు దొరఁజేసికొని యేను సారథ్యమునకుఁ జొరఁగఁ
జాల నీతని బలశౌలిఁగాఁ దలఁచెదు [3]నాకంటె నిట్టిబన్నంబుఁ గలదె

ఆ. పగఱిలోన నొకనిఁ బొల్పెట్టు మెట్టివాఁ, డైన సమయఁజూచి యరుగువాఁడ
నట్టిభంగి సాల దంటేనిఁ దరవాయి, గొని వధింతు శత్రుకోటి నెల్ల. 249

---

1 బరవస ముద్యగ్రముగన్. 2 మితనికి సహా,జమ్ముగ నినునకు ననూరుసారథ్యసహా,యమ్మొదవి; మ్ము సార,థ్యమ్మితనికిఁ జేయుం వినతతనయుసహాయ, త్వ మ్మొదవినరవిగతి. 3 నా కింతకంటె బన్నంబు.

క. విను మేను విక్రమింపఁగఁ, గనుఁగొనియెడునంతవాఁడుఁ గలఁడే కులశై
లనికాయంబుల వగలుతు, వసనిధులు గలంతు ధరణి ప్రత్తుం గలయన్. 250

చ. నరవర చూడవే తెలియ నాదగుబాహులు మద్బలంబు నీ
వరయక పల్క తే నొకని కక్కట సారథి నై రథిత్వవి
స్ఫురణము దక్క నోపుదునె సూతతనూజుఁడు పోడశాంశమున్
దొరయఁడు నాకు వాసవసుతుఁ మురమర్దనుఁ జీరికిం గొనన్. 251

వ. ఇ ట్లగు టెఱుంగక చెప్పితి వెఱింగియుం గర్ణుపక్షపాతంబున నవమానించెదేని మాభూమికిం బోయి వచ్చెద నని పలికి రాజమధ్యంబున నుండి వెడలి పోవం జూచినం గురుపతి సప్రణయబహుమానంబునం జని నిలువరించి సాంతనస్వరంబున మధురాక్షరవిన్యాసంబుగా నతనితోఁ [1]గర్ణుండ యేల తక్కు నీకెక్కు డయిన నధికులుం గలరే కడిందిపగఱకు హృదయశల్యం బగుటఁగాదె నీకు శల్యుండను నభిధానం బయ్యె నాయభిప్రాయంబు వినుము ధనంజయునకు రథికగుణంబులం గర్ణుండు మిక్కిలి కృష్ణునకు నశ్వహృదయజ్ఞానంబున నీ వధికుండవు ధనంజయునకుఁ బ్రతివీరుంగా మనము కర్ణుం జాలించితి మది కృష్ణుండు సెల్లనీ కునికిం జేసి కృష్ణువర్తనంబునకుఁ బ్రతివిధానం బొచరింప నిన్నుం గోరితి నింతపని నీకుందక్కఁ
నొరులకు శక్యం బగునే యనిన విని ముదితహృదయుం డయి మద్రేశ్వరుండు.

క. ననుఁ గృష్ణుకంటె నధికుం, డని యిమ్మను జేంద్రకోటి యాకర్ణింపం
గొనియాడితి విమలయశో,ఘనుఁ డగుకర్ణునకు రథము గడపెద నధిపా. 253

వ. అని యాసూతనందను నుద్దేశించి వెండియు ని ట్లనియె. 254

క. జనవల్లభ యొకసమయము, విను మీతనితోడ నేను విచ్చలనిడిఁ దోఁ
చినమాట లెల్ల నాడుదు, ననుఁ నెగ్గులు [2]వట్ట కుండినం బొం దొనరున్. 255

క. అనుటయు గౌరవమున నీ, తనయుఁడు రాధేయుఁ జూచి తగు ని ట్లగుఁ గా
కని పలికి శల్యునిం గనుఁ,గొని యిది గడు లెస్స యనియెఁ గురువంశనిధీ. 256

వ. ఇ ట్లభినందించి యున్న యన్న రేంద్రుం డమ్మద్రపతిమనం బురియాడునో యని శంకించి యతనితో మఱియు ని ట్లను నివ్విధం బొచరించుటకు విచారంబు వలవదు తొల్లింటిపెద్దలవృత్తాంతంబు వినుము మార్కొండేయమహాముని మాతండ్రి కేను విను చుండఁ జెప్పినయది నీకుం జెప్పెద సురలతోడిదురంబున నసుర
వరుం డగుతారకుండు చెగిసపిదపఁ దదీయతనయులు విద్యున్మాలియుఁ దారకాక్షుండును గమలాక్షుండును ననువారలు వారిజాసను నుద్దేశించి.

దుర్యోధనుఁడు శల్యునకుఁ ద్రిపురాసురులవృత్తాంతంబు సెప్పుట.

క. దమమున నియమంబున ను, త్తమమును ఘోరంబు నై నతప మతినిష్ఠం
బ్రముదితు లై చేయఁగ న,క్కమలభవుఁడు దోఁచి పరమకారుణ్యమునన్. 258

---

1 గర్ణుండ యేలతక్కు నీకెక్కుడురథికులుం. 2 వల్కకుండినం.

వ. వరంబులు గోరికొం డనవుడు వా రందఱు నొక్కమాటయకా సకలభూతం బులవలనను సర్వకాలంబులయందును నవధ్యత్వంబు మాకు నీవలయు నని యడుగుటయు నయ్యజుండు. 259

క. ఆచంద మెందుఁ గల దది, గోచరమే [1]యిచ్చుటకును గొనుటకుఁ దగుమై
సూచి యడుగుండు శుభదం, బై చెల్లెడునట్లుగాఁ బ్రియంబున నిత్తున్. 260

వ. అనవుడు నయ్యసుర లట్లేని మాకు మువ్వురకు మూఁడుపురంబు లెల్లసుఖం బులుం గలిగి కామగమనంబు లై దేవదానవయక్షోరగాదిజాతులకుం జెఱుప రాక విలసిల్లునట్లుగా నొసంగు మేము భవత్ప్రసాదంబుసొంపున నిర్భయుల మై పెం పొంది సంచరించెద మనుటయుఁ బద్మభవుం డిది యిట్టిద యని నుడివి యట్టిది గా కుండ నప్రమత్తుల రై వర్తిలుం డనిన నద్దను జేంద్ర లప్పురంబు లెప్పు డొక్కెడం గూడె నప్పుడు బలియుం డగువాఁడు సెఱుపం దలంచినం జెడునదిగా నొడంబడితిమి త్రిపురంబులు సంగతంబులు గా కున్న నసాధ్యంబు లై వెలయ వలయు నని పల్కిన నద్దేవుండు మీరు పుర త్రయంబును సంపాదించుకొనుం డేనమ్మహానుభావంబులం బొందునట్లు గా నిచ్చితి నని నిజస్థానంబునకుం జనియె నిత్తెఱంగున. 261

తే. వరము వడసినయాదైత్యవరులు దమకుఁ
బురము లొనరింప దానవపూజ్యు మయుని
వేఁడికొనుటయు నాతఁడు విపులతపము
కలిమి నొప్పారుపురవరమ్ములు ఘటించె 262

వ. అవియుం ప్రాకారగోపురప్రాసాదప్రముఖవివిధావయవంబులు పసిండియు వెండి యు నినుమును నై నాల్గుదిక్కులు నూఱేసియోజనంబులు గలిగి యుండు నందుఁ బసిండిం జేసినయది దివంబునను వెండి నొనరించినయది యంతరిక్షం బునను నినుమునం గావించినయది భూమిని సంచరింపను వరుసన వానికిం దార కాక్షుండును గమలాక్షుండును విద్యున్మాలియు రాజు లయి దివ్యంబు లగునం బరంబులను నాభరణంబులను మాల్యానులేపనంబులను మఱియు ననేకవిభ వంబుల నుజ్జ్వలు లై [2]నెగడుదు రిట్లు పురత్రయవిహారంబున జగత్త్రయంబు ను నాక్రమించి యసురత్రయం బప్రతిహతవిభూతిమై వర్తించు సమువ్వ్రారుం ద న్ను నాశ్రయించుటంజేసి వారలయోగక్షేమంబు లరసికొని యెవ్వరికి నెయ్యది యిష్టం బయ్యది యెల్లం దనమాయాబలంబున మయుం డొదవించుచుండు నవ్విధంబునఁ బరమసౌఖ్యంబు లనుభవించు చుండ బహుకోటిసంవత్సరంబు లు సనియె నట్టియెడ. 263

సీ. తారకాక్షున కొక్కతనయుండు హరి యన జనియించి వారిజాసనుగుఱించి

---

1 నిచ్చువరము గొనుఁడు దగవు మై. 2 నెగడి రట్లు.

తపము సేయంగఁ బ్రత్యక్షమై యద్దేవుఁ డడుగుము వర మన్న నతఁడు త్రిపుర
ములవార లాయుధంబులు దాఁకి చచ్చినఁ బీనుఁగుల్ నీరిలోఁ బెట్టి తడుప
నొక్కఁడు పగుఁగుఱై యెక్కుఁడులోవును బీరంబు మెఱయ సంప్రీతి నుల్ల

ఆ. సిల్లునట్టిబావి చిరతరతోయ-మై, నూపురములఁ జిత్రమహిమ వెలయ
నావహిల్ల వలయు ననిన నిచ్చితి నని, యమ్మహాత్ముఁ డరిగె నదియుఁ గలిగె.264

వ. ఇట్లు మహాప్రభావంబైన [1]యబ్బావి వడసి యప్పురంబులవారు పోరికి శంకింపక
నిర్జరభయంకరు లగుచు భువనంబు లన్నియు బాధించుచుం బెఱతిగి లోభమో
హావశతం బొంది విచ్చలవిడిం దిరుగం దొడంగిన దేవపితృమునిజనస్థానంబుల
కు హాని వుట్టినం బురందరుం డఖిలబృందారకులుఁ బరివేష్టింప నప్పురంబులపై
నెత్తి చని పెనంగి భేదింపం జాలక విషణ్ణుం డయ్యె నంత నతండు దివిజులుం
దాను సంయమిసహితుండై చతురాననుపాలికిం బోయి ప్రణామపూర్వకంబు
గా నద్ధానవులతెఱుం గెఱిఁగించి తద్వధోపాయం బడిగిన నతండు వారల
కి ట్లనియె. 265

ఉ. ఏచిన యాపురత్రయము నేకశరంబున రూపు మాపఁగాఁ
జూచినఁ బోవుఁ గాని పెఱచొప్పునఁ బోవదు సంగరోన్ముఖుం
డై చనుదెంచెనేని మదనాంతకుచే నది సెల్లు నొండ్లకు
న్నోచర [2]మట్టె యింతలు పనుల్ సనుఁ డమ్మహితాత్ముపాలికిన్. 266

ఆ. అనిన నట్ల కాక యని దివ్యవర్షస, హాస్రకంబు వార లధికనిష్ఠ
నతులతపము సేసి యత్యంతశుద్ధాత్ము, లై మహేశుకడకు నరుగునపుడు. 267

వ. అవ్వారించిం బ్రార్థించి పురస్సరుం జేసికొని యరిగి. 268

క. వరదు శరణ్యు శశాంక, స్ఫురితశిరోభాగు సర్వభూతేశ్వరు శం
కరు సాంఖ్యయోగనిష్ఠా, పరసులభు ననంగదమనుఁ బరమాత్ము శివున్. 269

త్రిపురసంహారముకొఱకు బ్రహ్మాదులు రుద్రునిం బ్రార్థించుట.

వ. కని ఫాలంబులు భూమి సోఁకం బ్రణమిల్లిన నద్దేవుండు మీఁదాకకుం గారణం
బేమి యనవుడు లేచి నిలిచి వారు కరకమలంబులు భక్తి మొగిడ్చి. 270

క. స్తుత్యానుభావనిర్మల, నిత్యానందస్వరూప నిగమవిరోధి
స్థిత్యపనయనోన్ముఖ చి, త్సత్తాత్మక భక్తలోక దౌర్గత్యహరా. 271

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రస్తుతించినం బ్రసన్నుం డై భవుం డాదరించి మీకు భయంబు వలవదు మీరు చెప్పినయట్లు చేసెద వలయుకార్యం
బెయ్యది యనిన దేవమునిసంఘంబులు ప్రహర్షంబు నొందె సరవిందభవుం
డప్పరమేశ్వరున కి ట్లనియె. 272

---

1 యవ్వరంబువడసి. 2 మెట్టు లింతలు పనుల్ సనుఁ డమ్మ; మెట్లగుం జనుఁడు గొబ్బునమ్మ.

సీ. ప్రజలకుఁ బతిగాఁగఁ బనిచితి నీవు న న్నట్లు పదస్థుండ నగుటఁజేసి
విచ్చిలవిడి వరం బిచ్చితి నసురత్రయమునకు దుర్గత్రయంబు గలిగి
యిమ్ముఁవ్వీరును దాగుణాక్రమమున భువినత్రయసంబాధనం బొనర్చు
చున్నారు వారల నొరులకు నుడుప శక్యము గాదు నీవు శీఘ్రంబ చెఱుప
ఆ. వలయు మునులు దేవతలు నేను శరణు చొ,చ్చితిమి నిన్నుఁ గరుణఁ జేకొనంగ
వలదె మమ్ము నొరులు గలరె జగంబులు, గావ భూతనాథ నీవు దక్క. 273

వ. అనవుడు నద్దేవుం డయ్యసురులు నెఱుప వలయువా రగుదురు వారలు బలవం తు లే నొంటిమై నాపనికి నుత్సహింప నేర మదీయంబు లయినతేజోబలంబులం దర్థంబు వుచ్చికొని మీరందఱుం గూడి యాదుష్టదైత్యుల మర్దించుట కా ర్యంబనిన నద్దివిజులు మాకందఱకుం గలతేజోబలంబులకు నద్దనుజులతేజోబ లంబులు రెట్టి యయి యుండు నట్లగుటంజేసి మాచేతం జెడరు భవదీయతేజో బలంబులు భరియింప మేము శక్తులము గాము మాయందఱతేజోబలంబులలో సగంబు వుచ్చికొని నీవ యాశత్రుల సమయింపు మెల్లభంగిని నీకు రక్షణీయుల మగుమమ్ము రక్షింపు మనుటయు నజ్జగన్నాథుండు. 274

క. అమరులకు నసురులకు నే, సముఁడ శివం బఖిలభూతజాలంబులకున్
సమత నొనరింప శివనా,మము నాకుం జెల్లు లోకమాన్యం బగుచున్. 275

వ. అయినను. 276

చ. అనయముఁ గ్రూరకర్మ లగునట్టివిమూఢులఁ బిల్కుమార్పఁ బూ
నన తగు ధర్మవర్తను లనం జనుమీరొడ ద్రోహు లైనయ
ద్దనుజులఁ ద్రుంచి మీకుఁ బ్రమదం బొనరించెదఁ దేజమున్ బలం
బును సగపాలు వెట్టి ననుఁ బొందఁగఁ జేయుఁడు మీర లందఱున్. 277

వ. అని మఱియు నొక్కటి సెప్పెద లోకంబుల కెల్లను బశుత్వంబును నాకుం బ శుపతిత్వంబునుం గావలయు న ట్లయినఁ బశుహాననంబునం బాపంబు లేకుండు.

క. ఒనరింపుఁడు దివ్యరథం, బును దచ్ఛోదకుని నశ్వముల విల్లును న
మ్మును నాకు నట్టు లైనను, దనుజులదుర్గములు వినిహతము లగు నాచేన్. 279

ఆ. అనిన విని పశుత్వమునకు శంకించి వి,షణ్ణు లైనసురలచంద మెఱిఁగి
భయముగొనఁగవలదు పశుభావమోక్షణ,విధియుఁ గలదు దానివినుఁడు మీరు.

వ. అని పలికి హరుండు వారలతోఁ బాశుపతవ్రతానుష్ఠానంబునం బశుత్వమో క్షణం బగు నదియును ద్వాదశాబ్దంబులు నడప వలయు నిష్ఠానురూపంబుగా సంవత్సరంబునఁ దదర్ధంబున ఋతువున మాసంబునఁ బంద్రండుదినంబుల మాత్రను ఫలించు ననుటయు నట్ల కాక యని వార లందఱును లోకంబు

---

1 నత్రయంబును బాధ నలఁచుచున్న, వారల నుడుప నెవ్వారికి శక్యంబు తలఁగాదు శీఘ్రంబ చెఱుప నిపుడ.

లకు లోకేశ్వరునకుఁ బశుత్వంబుఁ బశుపతిత్వంబుఁ గలుగుటకు నొడంబడి యమ్మహాత్మునిఁ బశుపతి వని పేర్కొని నిజతేజోబలార్థంబులు సమర్పించినం గైకొని యత్యధికబలుం డై తొల్లింటికంటె వెలిఁగె నప్పు డద్దేవునకు దేవతలు విభవం బెసఁగఁ బురహాననంబునకయి యభిషేకంబు నేసి త్వష్ట నాలోకించి మహాదేవునకు దివ్యరథంబును దగియెడుసాధనంబులను గల్పింపు మనవుడుఁ దపఃప్రభావమహనీయుం డగువిశ్వకర్మ యవహితుం డై. 281

సీ. సామర్థ్య మొప్ప విశ్వంభరాచక్రంబు రథముగఁ జేసి-చంద్రమునిఁ నుష్ణకరునిఁ జక్రంబులు గాఁ బెట్టి వారిధి నటఁ మొనర్చి హిమాచలనీథరంబున వింధ్యనగంబున నస్తాచలంబున నుదయశైలమున [1]బలుపుటవయవంబులు దీర్చి యగ్నుల మూఁటఁ ద్రివేణుకరచనఁ గావించి మేరు

ఆ. పర్వతమున నాతపత్రంబుఁ గల్పించి, హరులు వేదములు శరాసనంబు వత్సరంబు శరము [2]వాసుదేవుండును, గాఁగ సంఘటించె గౌరవమున. 282

వ. ఇట్లు చరాచరాత్మకం బై తేజరిల్లునత్తేరు వీక్షించి ఫాలాక్షుండు గ్రహమండితవ్యోమమండలం బుపాదానకారణంబుగా విశ్వకర్మ గావించినకవచంబు దొడిగి శరాసనంబు [3]ధరియించి శరంబు వుచ్చికొని దానవసంత్రాసనోత్సాహుం డగుచు నారోహణంబు నేసి వృషభధ్వజంబునం బొలు పొందిఁ. 283

ఆ. అప్సరోగణంబు లాడుచుఁ బాడుచు, సంతసమునఁ జెలఁగ సకలమునులు బహువిధములఁ దన్నుఁ బ్రస్తుతి సేయంగ, నమరవరులఁ జూచి యల్ల నగుచు.

క. సారథి యెవ్వం డనుటయు, వారలు నీచిత్తమునకు వచ్చినవానిం గారుణ్యంబునఁ గైకొని, తేరునడపఁ బనుపు మనిరి ధీరవిచారా. 285

వ. అనవుడు నద్దేవుండు. 286

తే. అరయ నెవ్వాఁడు నాకంటె నధికుఁ డతని
మీఁద యెతేఁగి యెనర్చుఁడు సారథిత్వ
మునకు నని చెప్పుటయు మహామునులఁ గూర్చి
కొని యమర్త్యులు సంభృతవినయు లగుచు. 287

వ. కమలాసనుకట్టెదిరికిం జని భక్తిం బ్రణమిల్లి దేవా నీవలన నీలగ్రీవుండు ప్రసన్నుం డయ్యె భవదాజ్ఞ నే మితనికి రథంబుం దగుసాధనంబులు సమకట్టితిమి సారథి దొరకకున్నవాఁ డడి యెట్లనిన సారథ్యం బొచరించుపురుషుండు బలసత్త్వంబుల రథికున కధికుండు గావలసి యుండు రథంబు పృథ్వి రథ్యంబులు వేదంబులు రథికుండు రుద్రుండు రథచోదకుండు సులభుం డగునే గుణాధికుండ వగునీ విప్పనికిం బూనవలయు దానవభయభ్రాంతుల మైనమమ్ము రక్షింపుము

---

1 నవయవంబులు దీరిచి వర్ణత్రయముగఁ ద్రి. 2 వాసుసోమాగ్నులు. 3 ధరియించి విష్ణుసోమాగ్నిసంభవం బై వెలుంగుశరంబు.

మాకేడుగడయు నీవ భవదీయప్రసాదంబున బ్రదికెదమని చాఁగిలి మ్రొక్కినం
బరమాదరంబున నెత్తి యప్పరమేష్ఠి వారలఁ గారుణ్యంబునం గనుంగొని. 288

ఉ. మీరు నిజంబ చెప్పితిరి మిక్కిలినేర్పును లావు గల్గినఁ
సారథి వోరులఁ రథికసత్తముఁ దా గెలిపించు బుద్ధిదో
స్సారవిలాసభంగులకు శర్వుఁడు మెచ్చుఁగ నాగమాత్మకో
దారహయంబులఁ నడపెదఁ దనుజుల్ వెఱఁ గందునట్లుగన్. 289

వ. అని పలికి సురగణంబు ముదంబునం బొదలఁ దనచేతికమండలువొక్కెడ నిడి జడ
ముడి బిగియించి యజినపరిధానంబు దృఢంబుగా బంధించి ప్రణవంబునం ద్వేష్ట
యొనర్చినమునికోల వుచ్చికొని నొగ లెక్కి నిట్లు లోకపితామహుని సురలు
శంకరసారథ్యంబు నేయించి రని చెప్పి దుర్యోధనుండు వెండియు ని ట్లనియె.

క. హరు లమ్మహాత్ము లిరువుర, భరియించుట కోర్వలేక పడుటయు నెత్తెఁ
వెరవున [1]లావున వాఁగెలు, ధరియించుచుఁ బద్మభవుఁడు ధరణీనాథా. 291

వ. ఎత్తి యత్తురంగంబులకు వీర్యశౌర్యంబులు గలుగ ననుగ్రహించి రథంబు గడ
పం దతౌక్షలంబు గొనియాడి కామదమనుం డాదనుజులదుర్గంబులదెసకు నర
దంబు వఱపుము నేఁడు జగంబులయలజడి మాన్పెద నాచేతిబలువు సూడు మని
పలికిన నప్పరమసారథి మనోమారుతజవసత్త్వంబులు గలుగునవ్వేదాశ్వంబు
లం బఱప నథర్వాంగిరసులు చక్రరక్షకు లయి చనుదేర నత్తే రాపురంబుల కడ
రిన నయ్యాదిమరథికుండు 292

రుద్రుఁడు త్రిపురంబుల సంహరించి సురల సంతోషపఱచుట.

సీ. కోపసందీప్తుఁ డై చాపంబు సజ్యంబు గావించి మౌర్వి మార్గణముఁ గూర్చి
పాశుపతాస్త్రసంబద్ధంబుగాఁ జేసి పురములు మూఁటిని బుద్ధి నిలుప
నవి యొక్కచోటికి నప్పుడ కూడిన మునులును సురలును ముదముఁ బొంది
గెలు గెలు మంచు నగ్గింప నయ్యగ్రుండు దెగ వాపి యేసిన [2]దితిజయుతము

ఆ. గాఁ బురత్రయంబు గాలి నీఱై పఱ్ఱి, మాఱ్చిఁ దొరఁగ నమ్మహాగ్ని లోక
ములు దహింపఁ జొచ్చుఁ బురహరుఁ డది మాన్పె, సంతసిల్లె సకలజంతువులును.

వ. అప్పు డనిమిషమునిజనంబులు గృతకృత్యు లయి భూతనాథుం బ్రణుతించి య
తం డనుమతి నేయ నంబుజాసనుండు లోనుగా నందఱు నిజస్థానంబులకుం జని
రివ్విధంబున లోకహితార్థంబుగా నప్పరమేష్ఠి శివునకు సారథ్యం బనుష్ఠించె నీవు
నట్లపోలెఁ గౌరవరక్షణార్థంబుగా రాధేయురథంబు గడపు మిక్కర్ణునకు నక్క
రీటికిఁ గృష్ణునకుఁ బలశౌర్యంబుల నెక్కు డయినవాఁడవు మదీయజీవితంబును
రాజ్యంబును భవదధీనంబులు వానిం గలిగింపను జయంబును సుఖంబును గావిం
పను నీవ యొడయుండ వికారం బాచరించి నన్ను రక్షింపు మని ప్రార్థించి

---

1 వాజులవాగెలు. 2 దినిజరిపుయు, తంబుగాఁ బురత్రయంబు నీఱై.

నీపుత్రుండు మద్ర పతికి మఱియు ని ట్లనియె. 294

సీ. ఇది యొక్కయితిహాస మే నొద్ద నుండ ధర్మ ప్రవీణుం డగుబ్రాహ్మణుండు
ధృత రాష్ట్ర వసుమతీపతికిఁ జెప్పినయది వినుము భార్గవవంశమునఁ బ్రసిద్ధుఁ
డగుజమదగ్నికి నత్యంతనిర్మలమతి రాముఁ డుదయించె నతనిచేయు
తపమున హరుఁడు ప్రత్యక్ష మై నిలిచిన నతఁడు దివ్యాస్త్రంబు లడుగుటయును

ఆ. నమ్మహాత్ముఁ డశుచు లైనవారల నవి, నిర్దహించుఁ గాన నీవు పరమ
శుచివి గమ్ము నీకుఁ జూపుడు నఖిలమ,హాస్త్రవీర్య మనియె నాదరమున. 295

వ. అనిన విని జామదగ్న్యుండు వినతుం డై నా కెప్పుడు పాత్రత్వంబు గలిగె
నప్పుడు నీవ తలంచి దయసేతువు గాక నీకు శుశ్రూష సేయు చుండునట్లుగాఁ
బ్రసాదింపవలయు నని విన్నవించిన విని కరుణాయత్తచిత్తుం డగుభవుం డవ్వరం
బిచ్చిన నమ్మహాత్ముండు [1]నియమనిష్ఠాగరుం డై భూజోపహారప్రముఖవిధానం
బుల నద్దేవు నారాధించుచుండ ననేకసంవత్సరంబులు సన నొక్కనాఁడు పరమే
శ్వరుండు ప్రసాదలసితాననుం డై గౌరీదేవికి నతనిం జూపుచు. 296

క. రాముఁడు విమలవ్రతచ, ర్యామహితుఁడు నాకు భక్తుఁ డని పలుమాఱుం
దా ముద్దు సేసి మృదువచ,నామృతసంసిక్తుఁ జేయునాసమయమునన్. 297

వ. బలవంతు లగుదనుజులచేత బాధితు లయి బృందారకు లయ్యిందుధరుపాలికి
భయసంభ్రమంబులతో నరుగుదెంచి తమయలజడి యొఱింగించిన. 298

ఆ. జామదగ్న్యుఁ జూచి చయ్యనఁ జని దానవుల వధించి దేవతలకుఁ బ్రీతి
యాచరింపుమనియె హరుఁడు దానికి మది,ముదముఁబొంది కేలుమొగిచియతఁడు.

క. అక్కృతాస్త్రుఁడ నగునాకుం, బ్రకటభుజాబలులు నస్త్రపారీణులు నై
సకలసురనికరసంభృ,తకు లగుదానవుల గెలువఁ దరమే యనుడున్. 300

తే. అంబికానాథుఁ డి ట్లను నతనితోడఁ
దలఁపు నీచెస నిలిపెద దానఁజేసి
పగఱ నిర్జింప నగుఁ బదంపడి నునోర
థంబు సిద్ధించు నరుగుము దడయ కనఘ. 301

చ అనవుడు నట్ల కాక యని యాజమదగ్ని సుతుండు ధీరతం
జని సముదగ్ర లైనసురశత్రులఁ దీవ్రత[2] రాయుధోత్కరం
బున వధియించి వారి బలుపోటుల నొచ్చినమేనితోడ వ
చ్చినఁ బురవైరి నిర్వ్రణునిఁ జేసెఁ గరంబున నంటి యాతనిన్. 302

వ. ఇవ్విధంబునం [3]బ్రకృతిస్థశరీరుం గావించి భర్గుం డాభార్గవుపయిం బ్రీతిశీతలం
బగు నాలోకం బొలయ నాతని కి ట్లనియె. 303

---

1 యమనియమానష్ఠానపరత్వంబు గలిగి పూజో. 2 రాజగోత్కరం. 3 బ్రదీప్తశరీ

క. అనివర్తనమతిఁ గవయఁగ, నని నీ దగుతనువు సునిశితాయుధములు [1]దాఁ
కిన నొవ్వదు శత్రులు వ,న్నిన నుడుపుము గర్వ మడఁచి నిర్మలచరితా. 304

వ. కావున వరప్రతిగ్రహంబునకు నిదియ సమయంబు. 305

క. కొను మని దివ్యం బగున,స్త్రనికాయము శస్త్రచయము దద్దయుదయ ని
చ్చిన నవి యాతఁడు సాష్టాం,గనమస్కారంబు సేసి కైకొనియెు నృపా. 306

వ. తదనంతరంబ లోకగురుం డగునాహారునిచేత ననుజ్ఞాతుం డై యతండు నిజ
స్థానంబునకుం జనియెు నయ్యితిహాసప్రకారం బిట్టిది యివ్విధంబున వివిధదుష్కర
సత్కర్మానుష్ఠానఫలంబు లై వచ్చినసర్వదివ్యాస్త్రంబులు నారాముండు రాధేయు
నకుఁ బ్రీతచేతస్కుండై యొసంగె నట్టిమహాత్ములు హీనకులజాతుల నాదరింతురే
యప్పుణ్యపురుషుండు గయికొనుటఁ గర్ణుం డుత్కృష్టయోనిజాతుం డని తలం
చెద వదనవశోబాహుప్రముఖాంగకంబులు సూడ దేవకుమారుండుంబోలె ను
న్న వాఁడు ప్రకృతికాంత కుండలవజ్రకవచంబులతోడనాదిత్యసన్నిభుండగుకొడు
కుం గాంచునే సింగంబు లేడి కెట్లు వుట్టు నితనికి సూతసంవర్ధితుండై నకీడు దొడ
రె నింతియ కా నోపు రుద్రశిష్యత్వంబున విశ్రుతుం డగుభార్గవరాముసకుఁ బ్రి
యశిష్యుం డగునంగరాజు ననంగదమనుం బరిగ్రహించినవిరించిభంగిఁ బరిగ్ర
హించి నీవు సారథ్యం బాచరింపు మఖిలగుణంబులను సారథి రథికున కధికుండు
గావలయు ననునీతి నీవు ప్రసన్నుండ వగుటంజేసి నాకు సిద్ధించె ననుటయు.307

తే. క్రుచ్చి మద్రవిభుండు నీకొడుకుఁ గౌఁగి
లించి ప్రియ మానసమునఁ దలిర్ప నృపకు
మార నీవు నాకొలఁది యి ట్లరయ నెఱుఁగు
దేని యిది లెస్స నీకోర్కి యేను దీర్తు. 308

వ. అని మతీయును. 309

అ శల్యుఁడు కర్ణునకు సారథ్యంబు సేయ నొడంబడుట.

క. వీనులకుం బలుకులు సే, దైనను జెప్పుదు హితంబు లగుకార్యంబుల్
దానికి నోర్వఁగ వలయుం, గాని యలుక వలదు నీకుఁ గర్ణున కధిపా. 310

ఆ. అనినఁ గర్ణుఁ డిట్టు లను మద్రపతితోడ, హరున కజుఁడు నరున కచ్యుతుండుఁ
బోలె హితుఁడ వగుము బుద్ధిపరాక్రమ,శాలి నాకు నీవు సంగరమున. 311

వ. అనవుడు నట్లు కాక యని శల్యుండు వెండియు. 312

క. తగువార లొరులు దెగడుట, పొగడుట యగుపలుకుపొంతఁ బోవరు హితకా
ర్యగతుల సెప్పఁగఁ [2]దెగ డగుఁ, బొగ డగు నెదు రోర్వ వలయు బుద్ధిగలిగినన్.

తే. శక్రు తేరైన నడపంగఁ జాలువాఁడ, నుభువు సెప్పుదు రథికు నేమఱఁగ [3]నీను

---

1 దాఁకిన నొవ్వ కుండఁ జేసెద, విను మానుషకర్మ మడఁచి విమలచరిత్రా. 2 దెగడఁగఁ, బొగడఁగ నెదు. 3 నీక.

గృష్ణసారథ్యఘనుఁ డగుక్రీడి గెలువఁ, దలఁచునీ కేను గడపుట దగు రథంబు.

చ. అన విని భూవిభుండు ప్రియ మారఁగఁ గర్ణునిఁ జూచి దేవకీ
తనయుఁడు మద్రనాథునకుఁ దక్కువ మాతలియుం దలంప నీ
తని కెన రాఁడు భాగ్యముకత్తంబున సారథి యయ్యె నీకు నీ
యనఁ గొని నీవు పార్థనియహంకృతి మాన్పుము ధీరమానసా. 315

క. అని యతఁడు శల్యుఁ గనుఁగొని, వినతుం డై నీవు లావు వెఱపును మెరయం
దనుఁ గావ నంగపతి య,ర్జునుఁ గలన జయించువాఁడు రూఢిగ ననుడున్. 316

వ. అ ట్లయ్యెడుం గాక యని పలికి మద్రేశ్వరుండు సారథ్యంబున కనురూపం బగు సన్నాహంబు వాటించినం బ్రీతుం డగుచు సూతనందనుండు దనసూతు నాలోకించి తగురథంబునకుం గల్పన యొనర్పు మని సత్వరంబుగాఁ బనిచిన వాఁడును రయంబున దృఢసుందరం బగుస్యందనంబు సుకల్పితంబునేసి తెచ్చి దీవించి యిచ్చిన నయ్యురదంబుఁ బూజింపఁ బురోహితు నియమించి తదీయమంగళవిధానానంతరంబ తాను నర్చించి కృతప్రదక్షిణుండై ప్రణమిల్లి భాస్కరోపస్థానం బాచరించి సవినయంబున శల్య నారోహణంబు సేయు మనుటయు నతం డచలతటంబునకు లంఘించుసింగంబుచందంబున నొగ లెక్కిన. 317

ఆ. మెఱుఁగుతోడిలలితమేఘుంబుమీఁదికిఁ, బోయి వెలుఁగుభానుపొలుపు దోఁప
మద్రరాజసహిత మహిత మై యొప్పున, త్తేరు కర్ణుఁ డెక్కి తేజరిల్లె. 318

వ. అని యిట్లు కర్ణసారథిత్వంబు శల్యుండు మెయికొనుట సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పె ననిన విని యటమీఁదివృత్తాంతం బెఱిఁగింపు మనుటయు.

చ. అవిరళదర్శనస్థిరమహామునిమానస[1]వాసఖేలనో
త్సవరసికా రసాత్మక నితాంతకృపాకరదివ్యచిత్త స
త్త్వవిభవసంభృతైక్యసుఖతామయదేహ నిరామయా పున
ర్భవపరిహార[2]హరిపదపద్మయుగస్తవహృద్యసంస్తవా. 320

క. కమలవనసదృశదృగ్రుచి, సముదయశమితార్తిభక్త[3]సంఘా లక్ష్మీ
రమణత్వశివాప్రియతా,సమవాయాలంబ్యమాన సౌందర్యనిధీ. 321

మాలిని. అనుభవశమరమ్యా హంసభావైకగమ్యా
వినమదఘవిదారీ విశ్వలోపకారీ
దినకరశశినేత్రా ధీపరిస్పందచిత్రా
దనుజమథనలీలా ధర్మతత్త్వానుకూలా. 322

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర బొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజితిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున కర్ణపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

---

1 ఖేలనోజ్జ్వలోత్సవ. 2 సారపద. 3 సంభృతలక్ష్మీ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, ద్వితీయాశ్వాసము.



నిష్పాదననిపుణకృ
పానిరతిశయార్ద్రీభావ భావాతీతా
భానుసహస్రప్రభ ర
మ్యానంతవపుర్విప్రకాశ హరిహరనాథా. 1

శల్యుఁడు కర్ణునుత్సాహంబునకు విఘ్నకరంబు లగువాక్యంబులు సెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దనసుతుండు సూతసుతు
కోర్కి దీర్పంబూని యతిప్రయత్నంబు సేయుట యాకర్ణించి యాంబికేయుండు

ఆ. ఎట్లు ప్రియ మొనర్చె నట్లు సంప్రార్థితుం, డైన మద్రనాథుఁ [1]డంతఁ గోరి
తేరు గడప నతని తెచ్చికొన్నట్టియ, వ్వీరుఁ డేమిభంగి విక్రమించె. 3

వ. అని యడిగిన సంజయుం డిట్లనియె నట్లు రథికసారథులు విలసిల్లి వందిమా
గధప్రస్తూయమానుఁడు లగుచుఁ దనవలనను గౌరవంబునం గనుంగొనుటయుఁ
గురురా జయ్యంగరాజు నుద్దేశించి.

4

చ. గురుఁడును భీష్ముఁడుఁ బరునకుఁ బక్షవైరికి నగ్గలంబు వీ
రిరువురు వారి నిద్దఱు నహీనపరాక్రమలీల గీటడం
తురు ధ్రువ మంచు నాత్మఁ బరితోషముఁ బొందుదు నట్లు గాక ని
ర్భరబలశౌర్యముల్ మెఱయ గ్రక్కున నాపని నిర్వహింపుమా. 5

తే. బాడుదల నొండెఁ బట్టుము పాండుతనయ
ముఖ్యు వీరు వా రన నేల మునుము పట్టె
వైరివర్గంబు నెల్లను బారి సమరి
సైన్యయుతముగ నద్భుత జయము గొనుము. 6

---

1 నంత గోరి, తేరు నడప.

వ. నడవు మనుటయు నమ్మాటఁ గైకొని కర్ణుండు శల్యునిం దేరు నడపు మనిన నతం డట్లు చేసె నప్పుడు శంఖభేరీప్రముఖతూర్యనాదంబులు రోదసీగహ్వారంబు విహ్వలంబు గావించె నివ్విధంబునం జని చని గకాగ్రహావిధేయుం డగురా ధేయుం డమ్మద్రపతి కిట్లనియె. 7

శా. నారాచాదిమహోగ్రబాణపటలీనానావిధోల్లాసముల్
నైరింపఁ ధృతి లేక పాండుతనయుల్ సంభ్రాంతి నొందంగ వి
స్ఫారం బై ఖచరవ్రజంబు వొగడఁ మెచ్చుంగ నీచూడ్కి దు
ర్వారోదగ్రత నేఁడు సూపెద భుజావష్టంభసంరంభి నై. 8

సీ. అన విని మద్రరా జాతని కిట్లను సత్యపరాక్రముల్ శౌర్యఘనులు
భుజవీర్యమహితులు భూరితేజోధను లఖిలాస్త్రవిత్తము లార్య లమర
పతి కైన రణమున భయము పుట్టింపంగ నోపుదు రప్పాండుభూపతనయు
లేల వారల నింత దూలపోఁ బలికెద విప్పుడు వల్క రాదెట్లు నీకు

తే. గాండివజ్యానినాదమ్ము గ్రమ్మి కర్ణ
విదళనము సేసినను భీముగదమెఱుంగు
లొలసి చూడ్కులు మిఱుమిట్లు గొలిపినను భ
యంబు పెల్లున నప్పుడు వా యడఁగుఁ గాక. 9

వ. అని వెండియు. 10

చ. నరునిశరంబులఁ రథగణంబులు గూలఁగ భీమునుల్లస
త్పరిఘమునఁ గజవ్రజము భగ్నము గాఁ బెఱితమ్ములుఁ యుధి
ష్ఠిరుఁడును దాఁకినం జలము డింపి దొరల్ గలఁగంగఁ జూచియుం
దిర మయి నీవు నాలుకకుఁ దెచ్చినమాట గదా వినం దగున్. 11

క. అనుపలుకులు వినియుం దా, వినిచెవులు సేసి మద్రవిభుతో రాధా
[1]తనయుఁడు నాచేతిబరువు, గనుఁగొనియెద విపుడ యనియె గం డమరంగన్.

వ. ఇట్లు సంగరోత్సాహదీప్తుం డై నడతెంచునతని నుపలక్షించి. 13

చ. కురుబల ముబ్బి యార్చెఁ బటుఘోటకహేషితనిస్వనంబులుం
గరివరబృంహితధ్వనులు గాఢము లై విలసిల్లె నెత్తురుల్
గురిసె నభంబు మ్రోయఁ బిడుగుల్ మొరసెం బొరి నుల్క లెల్లెడం
దొరఁగెఁ బ్రదీప్తమారుతము ధూళిఁ గడుఁ వడిఁ జల్లె భూవరా. 14

వ. మఱియు బహువిధోత్పాతంబులు గౌరవులకు నాశంబగుటం దెలుపుచుం దోఁ
చెఁ దోఁచిన నవి యెల్ల సరకుగొనక వారు దైవమోహితులు గావున శల్యసహి
తుం డైనకర్ణుం గనుంగొని కుంతీనందను లతనిచే నిర్జింపఁబడుదుర కాఁ దలంచి

---

1 తనయుండు మూట లేటికిఁ.

సంతోషించి రతండు భీష్మద్రోణులదోర్వీర్యంబులు పాండుతనయులచేతఁ గొలు
పోయెనని మనంబున వారల మెచ్చుక ముంగలి యై మెఱసి నడచు చుండి పార్థ
పరాక్రమస్మరణంబునం గ్రోధంబు జనియించి యూర్పులు సందడింప మాన
దరోన్మాదంబున మద్రపతి కిట్లనియె. 15

వ. అరదం బెక్కి శరాసనంబు గొని తేం పారంగ నే నేచి సం
గరసంక్రీడకుఁ జొచ్చినం దృణసముం గాఁ గొందు నద్దేవతా
వరు నైన గురు నాపగాతనయుఁ జావం జూచుట్ట వైరు 1లే
తురు చెండాడెద నుగ్రతం దలలు నాదోర్దర్పముం జూడుమీ. 16

వ. అని పలికి యసంతరంబ గాంగేయకుంభసంభవులంతటిమానిసులు నిట్లు రిత్త
సావు సత్తురే యని యుగ్గడించి మఱియు ని ట్లనియె. 17

ఉ. వారల లోకవీరుల నవధ్యుల గీటడఁగించి పల్వీర
వారలయట్ల యెందు ననివార్య లనం జనుమేదినీశులం
బోర వధించి రౌద్రమునఁ బొంగి క్రమాగతమృత్యువొక్కొ నాఁ
గా రణకేళికిం గడఁగుగాండివి నేన యెదిర్చి యెూర్చెదన్. 18

ఉ. పాండునృపాగ్రనందనుఁడుఁ బావనియుం గవలుం జలంబుమై
నొండొరు మూదలించుకొని యొక్కటఁ దాఁకినఁ దీవ్రవిస్ఫుర
త్కాండవిదారితాంగకులఁగా నొనరించి యలంచి లీలమై
గం డడఁగింతుఁ బోక పెనఁగం గలచంద మెఱింగి చెండుదున్. 19

వ. 2అని వెండియు ని ట్లను భీష్ముఁడు దెగినను ద్రోణుదోర్విలాసంబునాస గలిగి
యుండె. 20

సీ. ద్రోణుండు బహుదివ్యబాణదీప్తుఁడు భుజాబలశాలి శౌర్యసంపన్నహృదయుఁ
డతులవిక్రముఁ డతిరథశ్రేష్ఠుఁ డవీరుండు పార్థుచేఁ బోరఁ బడిన
ధార్తరాష్ట్రులయేపు దటేఁగెఁ దదాప్తసైనికులు గం డడఁగిరి నీ వెఱుంగ
నైనను రామకృపాతిశయంబునఁ గనినయీరథమును గార్ముకాది

ఆ. దారుణాస్త్రశస్త్రతతులును గలిమి నే, నతనిఁ దొడరి దివిజు లడ్డపడినఁ
గూల్తు నెల్లభంగిఁ గురురాజుమన్నన, యప్పు దీర్తుఁ బ్రాణ మాసపడక. 21

శల్యుఁ డర్జునపరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ దూలం బలుకుట.

వ. అనిన విని శల్యుండు గర్ణున కి ట్లనియె. 22

చ. వినినజనంబు లీతఁ డవివేకి యనఁ వల దింతరజ్జు ల
ర్జునుబలశౌర్యసంపదలు సూచి యెఱుంగమె మున్ను నిన్ను నా
తనిఁ గలనఁ జగం బెఱుఁగదా యతఁ డద్భుతవిక్రమోజ్జ్వలుం
డెనయుదె నీవు పౌరుషవిహీనుఁడ వద్దివిజేంద్రనందనున్. 23

---

1 లేఁదురు. 2 'క. అనిపలికి వెండియును ని,ట్లను భీష్ముఁడు దెగిన ద్రోణు నతులతదివ్యా,
స్త్రనిచయము దోర్విలాసం,బును జాలం గఱగి యుండె భూనుత మగుచున్.'

సీ. రాత్రిమే దాఁకి క్రూరతఁ బోరి మగఁటిమి వాసినయంగారపర్ణుకంబు
ఘోషయాత్రావిధిఁ గురురాజుఁ జెఱపట్టి మాన మేదినచిత్రసేనుకంబు
ఖాండవోద్యానంబుఁ గావ నేఱిక సిగ్గు వడి చన్ననిర్జరప్రభునికంబుఁ
గ్రీడాకిరాతుఁ డై క్రోడంబునకుఁ గాఁగఁ బెనఁగి చిక్కినత్రిలోచనునికంబు
ఆ నెక్కు డైనవీరుఁ డే నర్జునునితోడఁ, బొడుతు నొడుతు ననినఁ బోలుఁ గాక
వినుము సూతతనయ మసబోఁటు లాతనిఁ, జెఱుతు మనుట నోరిచేటు గాదె.
చ. నృపుఁడును భీష్ముఁడుం గృపుఁడు నీవు గురుండును దత్కుతుండు ను
గ్రపుబల మేచి తో నడవఁగా [1]బెనుదాడిగఁ బోయి మత్స్యనా
థుపసులఁ బట్టి యద్దొరలతోఁ జెడి పాఱితి కర్ణ యప్డు క
య్యపుబలు పాడె దప్డు మనయర్జునునమ్ములు దుప్పు వట్టనే. 25
ఉ. ముందరియట్లు గాదు జనముల్ దెగడఁ వెఱఁ బాఱ నేఁడు సం
క్రందనసూతి మారొక్కని తిరం బయి పోరెద దాఁపఁ బ్రాణముల్
నిందకుఁ జాల నింక ననునిక్కపుఁబల్కులు వల్క టొప్పు దా
నం దుదిఁ జచ్చినం జను మొనఁ నరుఁ దాఁకుట రిత్త వోవునే. 26
వ. అనవుడు నలుక వొడమిన నడంచికొని రాధేయుండు మద్రపతి కిట్లనియె. 27
చ. నరునకుఁ బూని పల్కితి వినం జవి మాలినదొడ్డపల్కు లే
[2]నరగలి లేక బెట్టడరినప్పుడు సూడుము నన్ను నాతనిం
దిర మయి బాహుశక్తియును ధీరతయుఁ వెరవుం జలంబు నె
వ్వరిదెసఁ గాంచి తేక్కుడుగ వారి నుతింపుము మాను మంతకున్. 28
వ. అనుటయు నట్లు చేసెద నని పలికి శల్యుం డూర కుండెఁ దేరు వోని మ్మని
రాధేయుండు దఱిమి పలికిన నమ్మద్రేశ్వరుండును దురంగంబుల సత్వరంబుగా
నడపె నినిర్వ్యథంబునం జని మనమొన సొచ్చి సైనికులు సంతసిల్ల వారలం
గలయం గనుంగొని కర్ణుం డి ట్లనియె. 29
సీ. వలను శోభిల్ల నెవ్వాఁ డైన వీఁడె యర్జునుఁ డని నాకిట్లు సూపెనేనిఁ
బసదనం బే నిచ్చుభంగి యందఱకును వివరించి చెప్పెద వినుఁడు మీరు
వొగడంగఁ దగురథ్యములతోడిసౌవర్ణరథములు వలసిన రయము లావుఁ
బొలుపును గలుగుకాంభోజహయంబుల వలసిన [3]బేర్చుసత్త్వంబునందుఁ
తే. బరిణతము లగుసుందరకరివరముల, వలసినను జారులావణ్యవతుల వలసి
నను మహాగ్రామములు వలసినను గోర్కి, కెక్కుడమ్మేటిమగని కే నిచ్చువాఁడ.
క. మఱియొక్కటి నెప్పెద ని,ద్దఱు కృష్ణులఁ జంపి వారిధనములు నా కి
త్తఱిఁ దద్రథ మిడియే యని, యెఱిఁగించినయతని కిత్తు నేను ముదమునన్. 31
వ. అని పలికి శంఖం బొత్తిన దుర్యోధనుం డనుజసహితంబుగాఁ బ్రమోదంబు

---

1 ఖెస దాడిగ. 2 నరవయి లేక. 3 బెఱ్కుత్సవంబులందు.

నొండె నప్పుడు నిస్సాణాదితూర్యనిస్వనంబులు దిక్కులం బిక్కటిల్లె మనయోధవరులును వరూథినియు నుబ్బునఁ బేర్చి యార్చిన నినదంబులు నింగి ముట్టె నయ్యెడఁ బ్రహాసభాసురముఖుం డై మద్రవిభుండు రాధేయున కిట్లనియె. 32

ఉ. ఎవ్వరు సూప నేల నరు నిప్పుడ కాంచెదు రిత్తవారికిం
గ్రొవ్వున నుజ్జ్వలార్థములు గొం డని యీవల దిట్టు లిచ్చినన్
నవ్వు జనంబు మిక్కిలి ధనంబులు గల్గినఁ జేయ రాదె నీ
కెవ్విధి నైన [1]సద్వ్యయము లెందు నపాత్రపుటీవి యొప్పునే. 33

వ. అని యంత నిలువక. 34

క. కొలఁది యెఱుంగక కృష్ణులఁ, గలన గెలుతు ననియె డీవు గంటిమె సింగం
బుల నెత్తతి నైనను నే, పొలమున నేనియును నక్క పోరి గెలువఁగన్. 35

ఉ. అగ్ని సొరం దలంచునటు లర్జును నెక్కటి దాఁకఁ గోర్కి నీ
కెగ్గిది మాను [2]మీపలుకు లెవ్వరుఁ జెప్పఁగ లేరు రూపఱి
న్మగ్గఁగఁ గాల మయ్యెనొకొ నావచనంబు లొకింత కర్ణము
ల్లగ్గఱి నిచ్చి యోధులు బలంబులుఁ దోడుగఁ బోరు [3]టొప్పగున్. 36

ఆ. ఏను ధార్తరాష్ట్రహిత మాచరించుట, కై పెనంగి చెవుల కప్రియంబు
లైన నిన్ని మాట లాడితి నాబుద్ధి, విని దురాగ్రహంబు విడువ వలయు. 37

చ. అనవుడు నల్గి సూతసుతుఁ డాతని కిట్లను మద్బలంబు న
మ్మిన ననుఁ నిత్తెఱంగునకు మేఱొన కుండఁగ మాన్పవజ్రహ
స్తునకు వశంబు గా దనినఁ జొప్పడునే నినుబోఁటి [4]కాప్తిఁ జె
ప్పినక్రియఁ జెప్పి నీవు వెఱపించిన నే వెఱ పెక్కువాఁడనే. 38

వ. అనుటయు నతని నగ్గలంబు కోపింపం జేయుటకై శల్యుండు మఱియు
నిట్లనియె. 39

తే. ఇప్పు డే నీకు బుద్ధులు సెప్ప నేల, నరుఁడు గాండీవగుణనిక్వణంబు సెలఁగఁ
గదిసి నీమెయి బలుతూపుగములు నిగుడఁ, జేసి నిను బుద్ధిమంతునిఁ జేయుఁగాక. 40

వ. అని యంతం దనివోక యతండు. 41

సీ. రోషమహాటోపభీషణహరితోడ సమరంబునకు హరిణము గడంగి
దానధారాభీలదంతావళముతోడ సంగ్రామమునకు శశంబు గడఁగి
చండస్వభావోగ్రపుండరీకముతోడ నాజికి సారమేయంబు గడఁగి
దారుణతుండాతిఘోరగృధ్రముతోడఁ గలహంబునకు నురగంబు గడఁగి
ఆ. యడరునట్లు గాదె యస్త్రకళాసము, జ్జ్వలుఁడు పార్థతోడ సంగరమున
కీవు గడఁగి యడరు టెల్ల రాధేయ నీ, కేటిబలము నమ్మ నెందుఁ గలదు. 42

---

1 సద్వ్యయము. 2 మన్నలుకు. 3 మొప్పగున్; మెప్పుడున్. 4 కాప్తి చెప్పిన.

వ. అనియె నివ్విధంబున నధిక్షేపింపంబడి కర్ణుండు గోపించి కెంపారుకన్నుల నా
శల్యు నాలోకించి. 43

క. గుణవంతులగుణములు నిర్గుణు డెఱుఁగమి దెల్ల మిావ్వు గుణహీనుఁడ వీ
గుణ మితనియందుఁ గల దని, గణుతింపఁగ [1]నైపుణంబు గలదే నీకున్. 44

సీ. అర్జును నస్త్రవిద్యాప్రమాణంబు నాయెఱిఁగినయంత నీ వెఱుఁగ వతని
కొలఁదియు వనమాలికొలఁదియుఁగాంచి నాకొలఁదియు నెఱిఁగి వారల మదీయ
దివ్యాస్త్రబలమునఁ దెగటార్ప నగు నని యే నిశ్చయించితి నెట్టు లనినఁ
గడుఁ బెద్దకాలంబు గంధపుష్పాదుల నర్చించు చున్నాఁడ ననుదినంబు

ఆ. దొనఁ గరంబు భక్తి నునిచిన నున్నది, యహిముయంబు దారుణాస్త్ర మింత
యంత యనక యెదిరి నాహుతి గొను దాన, జిష్ణు నోర్తు నొండెఁ గృష్ణు నోర్తు.

వ. భార్గవాస్త్రంబున నొక్కనిం బొరిపుత్తు నట్లుఁ గాక యాదవపాండవనివహం
బులోనం గృష్ణార్జునులయందు లక్ష్మీనిజయంబులు సుప్రతిష్ఠితంబు లై యుండు
నయ్యిరువురం బొదివి పెనంగం గనుటకంటె మేలునుం గలదే వారల గరుడ
కపిధ్వజంబులుఁ జక్రగాండీవంబులు బెండుమానుసులకు భీషణంబులు నాకుఁ
బరితోషణంబులు వేవురుగోవిందులుఁ బదివేవురుపార్థులుఁ బన్నినం బోరెద
నీవు మహాయుద్ధకోవిదుండవు గామిం జేసి వెఱచఱచి కాఱు లఱచెద వక్కడి
పక్షపాతంబునఁ బ్రేలెదవో యెఱుంగ నింక నిట్టిమాట లాడితేని ప్రాణం
బుల కొఱ యొల్ల వని పలికి వెండియు. 46

కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారంబు లుగ్గడించుట.

సీ. విను పాపదేశసంజనితుండ [2]వగునీకు దుర్బుద్ధి గాక సద్బుద్ధి గలదె
క్షత్త్రియాధమ నీచ కలదు లోకంబున నాబాలగోపాల మైన వాక్య
మతికుటిలుండు సంగతుఁడుగాఁ డేమిటఁ జెలికిఁ గీ డొనరించుఁ జెట్ట వలుకు
దుష్టాత్మకుఁడుఁ గడుఁ గష్టుఁడు మద్రకుం డనునంతవట్టుఁ బ్రత్యక్ష మయ్యె

ఆ. వావి లేక యొల్ల వనితలుఁ బురుషులుఁ, గలయ మిాకు నెగ్గు గాక యుండు
మున్ను గల్లు పిదపఁ జన్నుఁబా లై పెరుఁ,గుదురు సెప్ప నేల గుణము లింక.

క. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ, గలు ద్రావుచుఁ బెరిఁగి [3]యొట్లు గఱతురు శీలం
బులు నుచితము లగుభాషణ,ములు నీ విమ్మాట లుడిగి పొదపొద మనికిన్. 48

చ. మఱియొకఁ డేను జెప్పెద నమానుషవిక్రమలీల నల్లడం
బఱపియుఁ జంపియుఁ రిపునృసాలకసైన్యము రూ పడంచి మై
దొఱఁగుట యొప్పదే తనువు దూఁటులు గాఁ [4]బెఱివారి గెల్పుకో

---

1 నైనగుణము. 2 వగుట దుర్బుద్ధియుఁ గాక సద్బుద్ధిగలవె. 3 యిట్లుగడుదుశ్శీలం,బులు నను చిత్రభాషణములుఁ, బలుమఱుఁ బలుకంగ నేల యుద్ర పద మనికిన్. 4 బలుపారి గెల్వఁగానుఱిదొ.

లుఱ దొక్కొ నాదుపెం పుడుప నోపుదురే నినుబోఁటు లెమ్మెయిన్. 49

వ. కినియించి గదం దల వగుల వ్రేటువడక యూరక తేరు వోని మ్మనవుడు మద్ర పతి యతని నవలోకించి. 50

ఆ. హితము సెప్పఁ దగనె యే నీకు నదియును, గాక నీరథంబు గడపు చుండి
కౌరవాధినాథ కార్య్యార్థి నగునాకు, నున్నరూపు సెప్పకుండ నగునె. 51

ఉ. సారథి దక్షుఁడై రథికసారము రథ్యబలంబు నాయుధో
దారత మానమున్ రణవిధంబు నిమిత్తశుభాశుభత్వని
ర్ధారణము మదిం గని హితం బెఱిఁగించుట నీతి గాన నీ
వీరస మెత్తి నోఁ బలికి తేనియుఁ జెప్పుదు సూతనందనా. 52

వ. ఏ నేమితప్పు సేసిన గదం దల వగులవ్రే సెదవు నీ వి ట్లంటివి గదా యని హితోపదేశంబు మాననేర్తునే యిది యొకదృష్టాంతంబు వివరించెద వినుము విని నీవు నాచెప్పినట్ల చేసి తేనియు మేలు సేయ కుండినం గడుమే ల ని యి ట్లనియె. 53

సీ. అంబుధిలో నొక్కయలఘుతరద్వీపమున ధర్మవర్తి నాఁ జనునరేంద్రు
పురమున నొకవైశ్యవరుఁ డధ్వరాదిసత్కర్మఠుఁడును శాంతిదాంతియుతుఁడుఁ
గరుణాపరుఁడు దాననిరతుండు ధనధాన్యశోభియు బహుపుత్రలాభవిలసి
తుండు నై వర్తించు చుండఁగ నిలు నేరె నొక కాకి యతనిపుత్త్రకులు దాని
తే. కెంగిళులు వెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి
క్రొవ్వి కడు మాఱి యొట్టిపక్షులును దన్నుఁ
బోల వనియెడుదుర్మానమునఁ దృణీక
రించి యది పెక్కుభంగులఁ గ్రీడ సలుపు. 54

వ. ఇట్లు విహరించు చుండ నొక్కనాఁడు గొన్నిహంసంబులు పక్షబలంబున సుప ర్ణుతో [1]సరిసేయం దగునట్టివి సముద్రంబుచేరువఁ జనం గని యాకోమటికో డుకు లక్కాకంబునకు వానిం జూపి యి ట్లనిరి. 55

క. పులుఁగులలో నీ వెక్కుడు, విలసద్గతి నంచ లిట్లు వినువీథిఁ గరం
బెలమిం జనియెడు వీనిం, గలసి పఱచి గెలువ వలదె [2]గతులబహులతన్. 56

వ. అని తారతమ్యజ్ఞానహీను లగునయ్యల్పబుద్ధులు సెప్పిన నుచ్ఛిష్టదర్పితం బగు నదియును మార్ఖ్యంబునం దా నంతటిదాన నని తలంచి వానిదెసకుం జని మనంబున వీనిలో మేటి యెయ్యదియో యనుచుం జేరి తనచూడ్కికి వచ్చిన యంచం బురుడించి పఱతము ర మ్మని పిలిచిన నయ్యంచ లన్నియు నిలిచి బెలుచ నవ్వి యవ్వాయసంబున కి ట్లనియె. 57

క. మానససరసి వసింతు మ,హీనబలము జవముఁ బక్షు లెల్లను బొగడం

---

1 సొరయనట్టివి. 2 గతిబహుగతుల్.

గా నెందుఁ దిరుగుదుము ద, వ్వైనను ఖేదంబు లేదు హంసల మగుటన్. 58

వ. ఇట్టిమాయందును. 59

క. బలశాలి యైనహంసముఁ, బిలిచితి పురుడించి పాఱ [1]బేలతనమునన్
గలవే యింతకు మును హం,సలతోఁ బురుడించువాయసంబులు జగతిన్. 60

సీ. అనుటయుఁ గాక మిట్లను హంసములతోడ గతులు నూటొక్కటి గలవు వాన
నొక్కటొక్కట శతయోజనవ్యాప్తి నే మెఱయుదుఁ బొడవుగా మీఁది కెగసి
చనుట యచ్చటనుండి చక్కా నేలకుఁ జోడు వట్టి డిగ్గుట్ట దూరపాతభంగి
[2]సంగతి పరువడి చారులీలాగతి వక్రయానము వలయక్రమంబు

ఆ. లోను గాఁగ నెట్టు లైనను మీకోరి, నట్ల పఱచి మేటియంచ యైన
దాని నిపుడ గెలుతుఁ దక్కటియంచలు, భయము వొందఁ గాకిపదువు వొంగ.

కాకము హంసముతో సముద్రము మీఁదఁ బఱచి భంగపడుట.

వ. అనుటయు విని ము న్నాహూతం బైనహంసం బక్కాకంబు నాలోకించి. 62

ఆ. నూఱుగతుల నీవు వాఱు దే నన్నియు, నెఱుఁగఁ బలుఁగు లెల్ల నెట్లు వాఱు
నడరి యాకసమున [3]నిడుబాట నట్ల పా,ఱుదము రమ్ము జలధిచదల ననిన. 63

వ. అయ్యెడం గూడినకాకంబు లపహసించి శతప్రకారగతి యగుదీనితో నేకయాన
పర్యవసానహీనసముత్సాహదోహలి వగునీ వెట్లు మచ్చరించెదవు పఱచి భంగ
పడియెదవు గాక యనుటయు నమ్మరాళం బాగమిం బాసి పఱవఁ దొడంగినం
దోన యవ్వాయసంబునుం బఱచె నిట్లు రెండును మున్నీటిపై మిన్ను దటి
సి పాఱునట్టియెడ. 64

క. రాయంచ మందగతిఁ జను, వాయస మతితీవ్రభంగి వలను మెఱసి లీ
[4]లాయితము లొప్ప బహుగమ,నాయాసము నొంది పఱచు నగ్గలికఁ మెయిన్. 65

ఆ. ఎలమిఁ గడచి పోవుఁ బిలుచుఁ గ్రమ్మఱి వచ్చి
ముక్కు ముక్కుమీఁద మోపు జుట్టు
నేచి తిరుగు నీఁక లీఁకలతో రాయు
నొరయుఁ జిత్రగతుల మురియు నవ్వు. 66

వ. ఇవ్విధంబునం గాకం బనేకప్రకారప్రసరణచతురం బై సంచరించుటం జూచి
ముదితంబు లైనవాయసంబు లధికస్వరంబుల మెఱయుచు హంసంబుల గేలి
గొని నవ్వుచుఁ దరువులపయిం ద్రుళ్లి త్రుళ్లియాడుచు మరాళంబు పరాభ
వంబుఁ బొందెడుఁ జూడుం డని పెద్దరొలుంగునం బలుకు చుండఁ దదీయ
కలకలం బాలించి హంసంబు భరితోత్సాహం బై. 67

క. పొడవునకు నెగసి యొప్పటి, పడమటిదెస నిగిడి పెలుచఁ బఱచినఁ గూడం

---

1 బేలుఁదనమునన్. 2 సంగడిఁ బరువడి. 3 నిడుబాఱు. 4 లాయతము నొప్ప.

గడురయమునఁ జని యంచం, [1]గడవం గా [2]కీలకఱచి కాకము పాఱున్. 68

వ. పాఱి పాఱి డయ్యుటయు నయ్యంచ యుదంచితత్వరితగమనకళావైదగ్ధ్యంబు మెఱయం బఱచిన బీఱువడి కాకం బొకులాంతరంగంబును వికలాంగంబును నై యి ట్లని వితర్కించు. 69

క. నేరక తొడరితిఁ గాలొక్కఁన, భూరుహములు లతలు గిరులుఁ బొదలేమియు లే
వారయ బహుసత్త్వమయము, వారిధి డిగి సోఁకినపుడ వలయుం బొలియన్.

వ. అనుచు దినమానసఁ బయి భయంబునం గలంగి డప్పి సొగసి యవశత నంత కంతకు డిగుచు చున్నయక్కాకిం గనుంగొని కలహంసం బి ట్లనియె. 71

ఆ. నీ వనేకగతులు నే ర్తిది యేగతిఁ, జనుట చెపుమ వాయసంబ యేను
గడవ నరిగి పిలువఁ గా నేల తడసెద, వెఱిక లేటి కిట్టు లెడల విడువ. 72

వ. అనియె నట్టియెడ. 73

క. తలకొని జలములు పఱుం,బులు దుండము దోఁక సోఁక బొరిఁబొరి నెగయఁ
బలమతి మెయి దిగఁబడఁగా, సొలసి యెగయలేక వాయసుఁడు వెగడొందెన్.

వ. ఇట్లు మున్నీటినీటిపయిం బడి [3]యగ్గలం బగుదురవస్థకు బెగ్గలంబు నొందుకాకంబు నాలోకించి పలుక నగుం గాక పలికినట్లు యెవ్వరికిఁ జేయఁ దీరుఁ బని తీరెం గదా యనిన రాయంచకు నక్కాకం బి ట్లనియె. 75

క. ఎంగిళులు గుడిచి క్రొవ్వునఁ, బొంగినమెయితోడ గర్వమునఁ దిరుగుచు నా
కుం గలదె యొందు నెదురు వి,హంగమపతి నైన గెలుతు నని మును దలఁతున్.

క. నాకొలఁది యిప్పు డెఱిఁగితి, నీకరుణాలోకనంబు నిగిడించి శర
ణ్యా కావు నన్ను మగుడం, గాకులలోఁ గలుపఁ [4]దగవు గాదే నీకున్. 77

వ. అని యిట్లెఱుంగున. 78

క. ఆకులతఁ బొంది పలుకుచుఁ, గా కా యని చంచు దెఱపగా నఱచుచు నీ
రాకరమున మునిఁగెడున, క్కాకిం గలహంస పరమకారుణ్యమునన్. 79

క. వెరవునఁ దత్తనువుం దన, చరణంబుల నిఱికి యొత్తి చా వుడిపి బల
స్ఫురణంబు మెఱయ వీఁపున, ధరియించుచు వచ్చెఁ బతివ్రతలు నుతింపన్. 80

వ. ఇవ్విధంబునం దెచ్చి యొప్పటినెలవున డించి రాయంచ యక్కాకికి దెప్పితిన దానితో నచ్చటికాకులు విన నింక నిట్టియవినయంబు లెన్నండును జేయకు మని పలికి నిజసహచరంబు లగుమరాళంబులుం దానును వలయుచోటికిం జనియె నీవు నాకోమటికొడుకులయొంగిలికూటం బెరిఁగినయక్కాకంబుచందంబునఁ గురుకుమారులయొంగిళులు గుడిచి క్రొవ్వి యొక్కుడువారల ధిక్కరించెదవు నీకొలఁది యొఱుంగవు దీనం జేటు వాటిల్లుఁ గాన తేటపడ నెఱిఁగించెద

---

1 గడపఁగఁ జనుకినుక నేచి. 2 కీలుకఱచి. 3 యగ్గలం బగు దురవస్థకు బెగ్గడిలునక్కాకంబు. 4 దరము గాదే.

నాకర్ణింపుము. 81

చ. విరటునిగోవులఁ మరల వెల్చి మదంబున నీదుతమ్మునిం
బొరిగొనఁ బార్థుఁ డాఁక కెట పోయితి నాఁ డలఘోషయాత్రలో
గురుపతి డించి క్రీడి కృపకుం-దగుపాత్రము నేసి యొక్కఁడన్
సురిఁగితి చెప్పుమా నిజము సూతతనూభవ నాకు నేర్పడన్. 82

వ. అని వెండియు. 83

చ. పనివడి జామదగ్న్యుఁడు సభఁ వినిపింపఁడె మీకు నెల్ల న
ర్జునుభుజవైభవంబు మధుసూదను పెంపును నాఁడ ద్రోణశాం
తనవులుఁ జెప్పరే బహువిధంబుల వారల గెల్వ రామి [1]మున్
వినమె యొఱింగియున్ మజీయు వీఱఁడిమాటలు వేయు నేటికిన్. 84

క. ఒంటిమెయిఁ డాఁక నాము,క్కంటికి వశ మగునె కృష్ణగాండీవుల ని
ట్లుంట యుడిగి తగురథికుల, జంటగొని రణమ్ము సలుపు శత్రులు దలఁకన్. 85

తే. గొంతికొడుకును దేవకికొడుకు మనము
గనియెదము దినకరనిశాకరులుఁ బోలె
వెలుఁగ నయ్యెడ ఖద్యోతవిలసితంబు
తోడి దగుఁ గాక నీపెంపు దోఁపఁ గలదె. 86

వ. అనిన విని కర్ణుండు గమలనాభునిపెంపును బార్థబలిమియు నెఱుంగక యేనేల
వారిఁ దొడరెద నెట్లు చెప్పినను దొడరుదుఁ దొడరి వా రొండె నే నొండె
నగుదు నింతియ నీవు వెడమాట లాడక యుడుగు మని పలికి యచ్చటిమహీ
పతులు విన నమ్మద్రపతి కిట్లనియె.

కర్ణుఁడు శల్యునితోఁ దనకుఁ గలిగినశాపంబులతెఱంగు సెప్పుట.

సీ. తలఁచిన నెదకు సంతాపంబుసేయంగఁ జాలెడునట్టివి జామదగ్న్య
కోపంబు బ్రాహ్మణశాపంబు గాక యే సరకు గొందునె మురహరుఁ గిరీటిఁ
జెప్పెద విను మస్త్రశిక్షార్థి నై మహేంద్రనగంబునకు జమదగ్నిసుతునిఁ
గోరి పోయినఁ గృపాంభోరాశి యగునమ్మహాముని గులము నన్నడుగుటయును

తే. బొంకునకు నోర్చి బ్రహ్మాస్త్రమునకుఁ గాఁగ
బ్రాహ్మణుఁడ నని చెప్పి తత్పాదభక్తి
గలిగి మెలఁగంగ శిక్షించె నలఘుబాహువి
ధాస్త్రశస్త్రసంవేదిఁ గా నతఁడు నన్ను. 88

వ. భార్గవాభిధానం బగుమహాస్త్రంబు లోనుగా ననేకదివ్యాస్త్రంబు లిచ్చుఁ బదం
-పడి బ్రాహ్మం బగునస్త్రంబు నొసంగె నొసంగి సమరంబున నాపత్సమయంబున
దీనిం బ్రయోగింపు మని యానతిచ్చె మఱునాఁ డత్తపోధనసత్తముండు మదీ

---

1 మీ, వినమి యొఱుంగుదున్ ...మాటలు బుద్ధిఁ జెప్పెదన్.

యాంకతలంబున నొఱగి నిద్రించు చుండ నొక్కజంతువు నాక్రిందితొడఁ దొలిచిన నమ్మహాత్మునకు నిద్రాభంగం బయ్యెడు నని కదల కుండితిఁ దదనంతరంబ మేలుకని యతండు నెత్తుటివెల్లువఁ గని తత్ప్రికారం బడిగి యేను జెప్ప విని మధ్ధైర్యంబున కచ్చెరువడి నీవు బ్రాహ్మణుండవు గా వెవ్వఁడవని యొత్తి యడుగుటయు వెఱచి సూతసుతుండ నని చెప్పితిఁ జెప్పునప్పు డక్కొటకంబు నాలోకించిన నది యదృష్టపూర్వవికృతాకారం బై యుండె నర్జునహితంబు గోరి యింద్రుం డమ్ముసీంద్రునకు నన్నుఁ దేటపఱిచి యతనిం గోపింపం జేయువాఁ డై కీటతనువు దాల్చి యట్లు నేసెం గానోపు నాసంయమి గోపించి కపటంబున బ్రహ్మాస్త్రంబుఁ బరిగ్రహించి తది నీకు వలయుకాలంబున దోఁపమియు మృత్యువాసన్నం బైనం దోఁచుటయు నాపద ముట్టినయెడ భార్గవాస్త్రంబు దోఁప కుండుటయుం గలిగెడు మని శపించె నిది జామదగ్న్యకోపంబు తెఱంగు బ్రాహ్మణశాపంబు తెఱం గెఱిఁగించెద నాకర్ణింపుము. 89

సీ. [1]శ్రమమునకై యేను సకలాంబకములు నెక్కుడువెస సేయ నయ్యెడకు నొక్కయాఁ బెయ్య యుటకి నాయజ్ఞానమున నంపతాఁకునఁ గూలుడు దానిఁ గలుగు బ్రాహ్మణుం డధికకోపంబున నిది హోమ[2]ధేనువత్సం బిట్లు దీని శల్య నిహతంబుఁ జేసితి నీవు నావచనశల్యంబున నిహతుండ వగుము నీకు

తే. సమర మేకాగ్రనిర్భరోత్సాహవృత్తి, నడవ నరదంబుచక్రంబు పుడమిఁ గ్రుంగ వలయు నెవ్వీరు మార్కొనిగెలువఁ గోరి, శ్రమమునేనెద వతనిచేఁ జావుమీవు.

చ. అనుటయు భీతి వేఁడికొని యాపులు వేయును నెట్లు నాఱునూ
ఱును రథముల్ శతంబును మెఱుంగుల మొత్తముఁ బోనియంగనా
జనశతకంబు దంతిశతసప్తకముం గొని శాంతిఁ బొందవే
యనినను మాన దయ్యె వసుధామరుకోపము తీవ్రరూపమై. 91

వ. మానక యున్న మఱియును. 92

క. నాకుఁ గలసొమ్ము లెల్లను, నీ కిచ్చెద ననుఁ బ్రసాదనిగతకటాక్షా
లోకితుఁ జేయు మనుడు నతఁ, డీకాఱులు మాను మనుచు నేఁగెం బెలుచన్.

వ. ఇట్లరుగుచు నలుకపెంపునం గన్నుల నిప్పులు రాల మరలి కనుంగొని నా పలుకులకు బొంకునుం గలదే నీ కీదుష్కర్మంబు పరలోకంబునకు బాధకంబు గాకుండ నిదియ ప్రాయశ్చిత్తం బయ్యెడుంగాక పొమ్ము సూతనందనా యేనెట్లంటి నట్లగుట దప్ప దరుగు మనియెం గావున నాజామదగ్న్యబ్రాహ్మణులశాపంబులకు వెఱతు సత్యంబ పలికితి నీయున్న రాజులును నాతోడిసుఖదుఃఖంబులకుం గలవా రగుటంజేసి కృష్ణార్జునులకు నే వెఱవ నింద్రయమవరుణకుబేరులు

---

1 శ్రవమునకై యేను వివిధాంబకంబుల నెక్కుడువెస సేయ నొక్కచిఱుత, యాఁబెయ్య

2 ధేనువుపత్సంబు దీని నిట్లు, నిహతంబు,

వజ్రదండపాశగదాహస్తు లై బెట్టు పుట్టినను బెదర నని యుండుదుఁ దక్కిన వారిం జెప్పనేల యిప్పుడు బ్రహ్మాస్త్రంబునుం దోఁచుచున్నది యన్నరునియున్నెడకు మనరథంబు నడపుము పుడమిజనంబులు మదీయకోదండపాండిత్యం బొండొరులకుం జెప్పికొని యచ్చెరు వందు చుండునట్లు నేనెద నమ్మేటిమగని మృత్యునివాసంబు నొందించెద 94

సీ. కాండమహాతరంగముల వైరుల ముంచువిజయాంబురాశికి వేల నగుదు
బాణరశ్ములఁ బరిపంథులఁ బొదివెడు నర్జునాదిత్యున కభ్ర మగుదు
విశిఖోగ్రశిఖల విద్విషుల నేర్చుకిరీటిఘోరదాహాగ్ని కాసార మగుదుఁ
బ్రదరవేగమున నరాతులఁ గూల్చుపార్థివాయువునకు నచల మగుదు

తే. విల్లు వట్టెడువారికి నెల్ల నెక్కు,డనఁగ నెగడినగాండీవి నాహవమునఁ
దొడరఁ బ్రాణంబులకు నాసపడులఘుప్ర,కారులకు వచ్చునే నాకుఁ గాక శల్య. 95

వ. అని పలికిన విని యమ్మద్రపతి వీనియంతరంగంబు గలంగఁ దా నర్జునుచేతం జచ్చుట నిర్ణయించె నే ట్లనిన నిట్టియప్పుడు జనులు దనమీఁదం జాలమి వెట్టకుండుటకుం గాదె జామదగ్న్యబ్రాహ్మణులశాపంబులు భూపాలురు విన నుగ్గడించె నిక్కలంక యే నీరజ్జులానికి నర్జునుగుణవిశేషంబు లెఱిఁగించి మదం బడఁచినకతంబునం గలిగెఁ గౌంతేయాగ్రజునకు నాయిచ్చినవరంబు సఫలం బయ్యె నని మనంబునం దలంచె మనుజేశ్వర విను మాశల్యుండు చెప్పిన యాఖ్యానంబునం జిత్తం బెరియు చునికించేసి యాసూతనందనుం డతనితో మఱియు నిట్లనియె. 96

కర్ణుఁడు హంసకాకీయోపాఖ్యానము విని కోపించి శల్యుని దూఱుట.

క. దృష్టాంతము సెప్పెద నని, కష్టాత్మా నీవు నన్నుఁ గాకము నరు ను
త్కృష్టమరాళము గాఁగ ని,కృష్టపుఁ గథఁ జెప్పి తిది సఖిత్వము తెఱఁగే. 97

ఆ. నీచులకు బలంబు నెట్టిన పరుసని, కాటు లఱచు చున్కి గాన యిట్లు
వలికి తింతఁ జేసి భయ మయ్యెనే నాకు, నట్టిమాట లింక నాడ కుడుగు. 98

క. అడిగితినే నిను నాక,వ్వడిభుజబల మెట్టిదని యవారణ నీ వి
ప్పుడు నృపు లెల్లను విన వా, విడిచి పొగడె దిట్లు వందివిధమున నతనిన్. 99

చ. అనిమొన శత్రులం బొగడు టూరయ మూర్ఖత గాదె యిట్టిదు
ర్జనుల సహింతురే పెలుచఁ జంపక నైరణ సేయుకాల మై
నినుఁ దెగఁ జూడ నైతి ధరణీపతి కయ్యముపై భరంబునఁ
గొనకొని సూతకృత్యమునకుం దగఁ బంచినవాఁడు గావునన్. 100

వ. అని వెండియు. 101

తే. అకుటిలుం డగునాకు నత్యంతకుటిల
వృత్తి సహితంబు నేనెద వితెఱఁగు

మిత్రవంచన మారయ మైత్రి సప్త
పదకృతోద్భూతి యనియెడుపలుకు వినవె. 102

క. జను లెట్టిది మిత్రవిధం, బని చెప్పుదు రట్టిచంద మఖిలము దుర్యో
ధనునందుఁ గలదు నాయెడ, మన మూఁబడియుండు నా కమంద ప్రీతిన్. 103

క. జను లెట్టిది శత్రువిధం, బని చెప్పుదు రట్టిచంద మారయఁగా దు
ర్జనుఁడ వగునీకు నాయెడ, వినుము కలిగె దీన మనసు విచ్చెం గుటిలా. 104

ఉ. కావున నీకు నప్రియముఁ గౌరవరాజునకుం బ్రియంబునుం
గా నిధి మెచ్చ బాహుబలగర్వ మఖర్వము గాఁగ లక్ష్మికిం
జేవయుఁ గీర్తి కున్నతవిజృంభణముం గలుగఁ ముకుందగాం
డీవులఁ దాఁకి గెల్చెదఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగన్. 105

వ. అని పలికి మఱియును. 106

తే. భండనంబునఁ బార్థుచేఁ బడక నేఁడు, గేలుచే యైతినేనియు మృత్యువునకు
నెన్నఁడును నగపడ నాకు నివ్విధంబు, సందియము లేక చిత్తంబునందుఁ దోఁచె. 107

చ. వినుతమహాస్త్రముల్ వఱపి విక్రమసంపద నాకుఁ జూపున
ర్జునుభుజలీల కోర్చెద వసుంధరఁ జక్రము గ్రుంగి నారథం
బునకు నవార్య మైయెడరు వుట్టక తక్కిన శల్య చూడుమీ
నను విశిఖావలీవిలసనంబున నాతనియేపు మాపెదన్. 108

వ. నీకు వెఱపింప నయ్యెడుకొలందివారిని వెఱపింపుము కర్ణుండు విక్రమంబునకుం
గీర్తికి నాస్పదం బగుటకు జనియించినవాఁడు గాని భయంబు గొనుటకుం గాదు
కురుపతిసన్నిధి నీవు సారథ్యంబునకుం బూను చుండి పలికికొన్న బాసకతంబున
బ్రదికిపోయి తనిన విని శల్యుం డీయనర్థప్రలాపంబులం బ్రయోజనం బేమి
వినుము కర్ణ కర్ణులు వేవ్రుఱైనం గిరీటిని గెలువం జాలుదురే యనుటయు నతండు
గినుక నెఱ్ఱనైనకన్నుంగవతోడి నవ్వునవ్వుచు నిట్లను భృతరాష్ట్రసన్నిధి నుత్తమ
ద్విజులగోష్ఠి నఖిలదేశాచారవిదుం డైనవృద్ధబ్రాహ్మణుండు సెప్ప వింటి బా
హ్లికదేశంబున వారు గోమాంసంబు నంజికొని మద్యపానంబు సేసి నగ్నులై
యసంగతదురాలాపంబులతోఁ దిరుగుదు రని తొడంగి యనేకప్రకారంబుల
బాహ్లికదేశనిందోపన్యాసంబుసేసె నట్టిబాహ్లికుల కొడయుండవు తత్కృతంబు
లగుపుణ్యపాపంబున నాఱవపాలు నిన్నుం జేరు నట్లుం గాక వారియనాచారం
బులు వారింపమిం జేసి యాకల్మషంబు లెల్లను నిన్నుం బొందు బాహ్లికులకంటె
మద్రదేశజాతు లవినీతు లని యార్యులు సెప్పుదురు ని న్నేమి సెప్పం గల దింత
వట్టు నెఱింగి నాలుక యడంచి యుండు మనవుడు నమ్రద్రోణ్వరుండు. 109

క. లావులు [1]రథ్యతిరథసం, ఖ్యావేళం దెలియఁజెప్పఁ గాదే భీష్మం

---

1 రథాతిరథసంఖ్యం.

డావచనమ్ములు మనమున, భావింపుము క్రోధమేల బలియుఁడ నీకున్ 110
తే. విడుతు రాప్తుల బంధుల వెలలు గన్న, నమ్ముదురు కులకాంతల నంగదేశ
జనితు లగువాడు విభుఁడ వజ్జనుల [1]కిట్లు, లేలొకో నొడ్లచరితంబు లెన్న నీకు.
క. పరదోషము సెప్పఁగ నే, ర్తురు-గా కాత్మీయ మైనదోషంబు మదిం
బరికింపఁగ నధములు నే, ర్తురె తలఁపక యుంటి వలుకతో నుండకుమీ. 112
వ. అని యుల్లసం బొడి మఱియును. 113
ఆ. సకలదేశములను సన్మార్గవర్తులుఁ, గలరు దుష్టతతియుఁ గలిగియుండు
మది నెఱుంగ నేర్చుమధ్యస్థు లదియును, నదియు నుగ్గడింతు రెదురు మెచ్చ.
వ. ఒకదేశంబు దాఁ గీడయగుట కలుగునే యట్లుంగాక సదాచారదురాచారంబు
లు చైవం బెఱింగెడు [2]నీ వనాత్మజ్ఞుండ వూర కుండు మనియె న ట్లయ్యిరువురు
వివాదంబునేయుట యాలించి చేరి కౌరవపతి సభిభావం బుపన్యసించి రాధేయు
రాజత్వగౌరవంబు గొనియాడి మద్రవిభుని వారించిన నాసూతనందనుండు
నగుచు శల్యు నుద్దేశించి పొద పొద రథమ్ము పో నిమ్ము పో నిమ్మని పలికె న ట్లరిగి
శల్యుండు సస్మితుం డగుచు వెండియు నగ్గను నుగ్గడించి కృష్ణుండు సారథియును
గాండీవంబు సాధనంబును నై యప్రతిహతమనోరథుం డగునారథికుతోడం
బెనంగ నోపితేని నీవ మాకేలను రాజ వమేటిమగనియరదంబు మనమొగ
రంబు సొచ్చి చిక్కువఱుచుట గలుగు నని యెఱుంగ నయ్యెడు మన మేమఱక
యుండ వలయు నీతోఁచుదుర్నిమి త్తంబు లనుసంధింపుము. 115

శల్యుఁడు కర్ణునితో నప్పుడు దోఁచునుత్పాతంబులు సెప్పుట.

క. వఱళులు మనచేరువఁ బె, ల్లఱచుట బెట్టిదురు గాలి యడరుట గ్రద్దల్
తఱి చయి యాడుట వికృతపు, టటిపులతో రేఁగి కాకు లఱచుట గంటే.
వ. అని వెండియు. 117
ఆ. సిడము కామ సూడు వడఁకెడు మనతేరి, చుట్టు మెఱయుఁ గట్టినట్టిచిఱుత
పడగలందుఁ గంకె వెడలెడు మంట లు, గ్రంబు గాఁగ నోపు రణము నేఁడు.
వ. అనియె నప్పుడు రాధేయుండు ధృష్టద్యుమ్నాభిరక్షితం బయినధర్మతనయ
వ్యూహంబు గనుంగొని రథికవరులం దగినయెడల నమర్చి తనమోహరం
బొయ్యతంబు సేసికొని యురవడింప నమ్మద్రపతి య బ్బొత్తి యాలోకించి. 119
ఉ. అల్లదె యర్జున ధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపీం
ద్రోల్లసనంబునన్ మెఱసి యుద్భటు లైనత్రిగర్తు లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁ దాఁకి రతండు నంపఁ బె
న్వొల్లి నిగిడ్చి ముంచె నదె నింగి గుణధ్వని వొంగ వారలన్. 120
ఆ. అనిన గర్ణుఁ డిట్టు లనియె సంశ్లక్ష్ణక, బలముచేతఁ బొదువఁబడి కిరీటి

---

1 కెల్ల, నొడ్లచరితంబు లెన్న నీ కుచిత మగునె. 2 నీవు నాత్మజ్ఞుండవు.

మేఘుపిహితుఁ డైనమిహిరునిచాడ్పున, వాఁడి లేక యున్న వాఁడు గంఁటె. 121

వ. అనుటయు శల్యుండు. 122

చ. వరుణుఁడు నీళ్లఁ జేఁ జెడునె వాయుసఖుండు మహేంధనోత్కర
స్ఫురణ నడంగునే నరుఁడు వోరుల నేపఱు బీల కల్లు నె
వ్వరికిని వానిఁ గీడ్పఱుప వచ్చునె గాలిఁ బరాభవింపఁగా
[1]దొరకొనినం జలంబు మెయిఁ దోయధి యంతయుఁ ద్రావ వచ్చినన్. 123

ఆ. దేవతలకు నైన దేనేంద్రపుత్రుని, సాహవమున గెలువ నలవి గాదు
మనము గెలుతు మిట్టిమాట లాతనిఁ జేరఁ, జనక యాడి దీన సంతసింపు. 124

ఉ. మేరువువోలె నొప్పినసమీరణపుత్రునిపేర్మియుఁ మహో
దారుఁడు ధర్మనందనునుదాత్తతయుఁ విజయానుజన్ము లే
పారఁగ నున్నసొంపును నహంకృతి యేర్పడ ద్రౌపదీసుతు
[2]ల్వీరల మీఱి పొల్పెసఁగులీలయుఁ జూడుము సూతనందనా. 125

వ. పాండవులు ధర్మపరు లెవ్వలన ధర్మంబు గలుగు నవ్వలనికి జయంబు గలుగుట
దప్ప దనుసమయంబున సంశప్తకకులంబుం గనుంగొని మనసైన్యంబును సవ్య
సాచిం జూచి వారిసేనయును గడంగి యొండొంటితోఁ దాఁకిన గంగాయమున
లసంపాతంబుచందంబు దోఁచె నట్టియెడం గురురాజు రాధేయుని మద్రరా
జుం దగురాజులను సాదరావలోకనంబున సంభావించి యిట్లనియె. 126

ఆ. ఎద్ది ప్రియము సేయు నేపారుశూరుల
చిత్తములకు నది యుదాత్తభంగి
నొదవె మీకు బాహుమదమునఁ గొనియాడుఁ
డుగ్రశౌర్యమహిమ యుల్లసిల్ల. 127

క. బలు పెసఁగఁ బొండుపుత్రులఁ, బొలియించిన నతులరాజ్యభోగంబును వా
రలచేతం బొలిసిన ను,జ్జ్వలనాకసుఖంబుఁ గలుగు వ్రాలుఁడు పోరన్. 128

వ. అనిన వార లందఱు నుబ్బి సింహనాదంబులు సేయఁ దూర్యనినదంబులు
సెలంగ సైన్యంబులు సంతసంబునం బొదలె నప్పు డశ్వత్థామ రథికజనంబుల
మనంబులం బ్రమదం బెసంగ నిట్లనియె. 129

క. ఆయుధము విడిచి యుండఁగ, సాయకగురు మీరు సూడఁ జంపినకష్టో
పాయుని ధృష్టద్యుమ్నుని, మాయించియ కాని తొడినమఱు వే నూడ్పన్.

క. కడువడి వడముడియును గ,వ్వడియు నతనిఁ గావఁ బూని వచ్చిరయేనిం
జెడుదురు మచ్చాపంబున, వెడలువివిధవిశిఖశిఖలవేఁడిమిచేతన్. 131

చ. అన విని యవ్వరిష్ఠరథికావలి పెల్లుగఁ బొండుపుత్రయో
ధనులపయిఁ వెసం గవియుదర్పము వార లుదగ్రవృత్తి మా

---

1 దొరకొనుసే చలం...ద్రావ వచ్చునే. 2 ల్వీరుల.

రొ॓నినమహోగ్రభంగియును ఘోరప్రలీలల విస్మయం బొన
ర్చె ననిమిషాంతరంగములఁ జెల్లె రణంబు నుదీర్ణరౌద్ర మై. 132

క. జనసంక్షయంబు-పె ల్లే, మన వచ్చుం బ్రళయకాల మయ్యెనొ కా కెం
దును నిట్టివి గలవే యని, మనమునఁ దలపోయ వలసె మముబోఁటులకున్.

వ. అట్టియెడ. 134

ఉ. ప్రీతి యొలర్ప వీరుల వర్ధించుటకుం జనుదెంచి యప్సరో
వ్రాతము గంధపుష్పపరివర్షణకేళి యొనర్ప సౌరభం -
బాతతి సంచరించులలితానిలుఁ డెక్కుడు సేసి వీచె సం
జాతనవీనఘర్మజలజాలకసైనికలాలనీయుఁ డై. 135

ఉ. ఆసమయంబునం గురుకులాగ్రణి భీమునిఁ దాఁకె వైరిసం
త్రాసనమత్తవారణకదంబసముద్భటుఁ డై యతండునుం
జేసె రణంబు దత్పరిబలసేన దలంకెడునట్లుగా సము
ద్భాసితదుర్ని వార్యబహుబాణవిసారణదారణోద్ధతిన్. 136

క. పదపడి రాధేయుం డు,న్మదవృత్తిం గవిసె గుణనినాదంబును బె
ట్టిద మగురథనిస్వనముం, జదల నిగుడఁ బాండవాగ్రజన్ముని దెసకున్. 137

వ. ఇట్లు గవిసిన మనసైనికు లిట్లని రివ్విధంబున ధర్మనందనుం గడియ నడరిన
నరుండు వచ్చి యడ్డంబు సొచ్చునపుడు. 138

చ. నరునకు సూతసూతికి రణం బగు నేఁ డతిఘోరభంగి నం
దరయ నితండు గీ టడఁచు నాతని నన్నటు లున్నవాఁడు దు
ర్భరరిపుబాధ దక్కి కురురాజు సుఖిత్వముఁ బొందు నిష్ఠు రం
డరదము సేరి యీతనిమహాస్త్రవిలాసము సూత మేర్పడన్. 139

క. గెలు పెల్లభంగి నితనికిఁ, గలుగు ననుతలంపు వుట్టఁ గా నిపుడు మనం
బుల జనియించు మనోరథ, మలవడుటయుఁ బోర విఱుఁగనయ్యెడునదియున్.

వ. అనుచుఁ గూడుకొని రథకరితురగసమ్మర్దనిర్దళితభూభాగంబు గా నురవడింప రా
ధేయుం డతిభీషణం బగురథంబున. 141

తే. మిగిలి యప్పాండవాగ్రజు మగఁటిమియును
జలముఁ గోల్పుచ్చి తూలఁ బో బలికి మెఱసె
నధిప యతనికి వీఁకమై నడ్డపడఁగఁ
గడఁగునద్దెసయోధులగర్వ మడఁచి. 142

కర్ణుఁడు ధర్మజుపైఁ గవిసి విజృంభించుట.

వ. అనిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియెఁ గర్ణుండు దనమొన యె
ట్లాయితంబు సేసెఁ గౌంతేయముఖ్యసైన్యసన్నాహం బెట్టి దతం డతనిం

బొదివినయప్పుడు గవ్వడి యెవ్వలన నుండె నవ్వీరుం డన్నకడ నున్ననాసూత నందనున కట్లు సేయ వశం బగునే వాసవుండు సకలసురగణంబులతోఁ బన్ని యన్నరునిపై వచ్చి ఖాండవంబు గాల్ప కుండఁ గావం జాలెనే బ్రదుకున కాస పడుమగల కతని మార్కొన వచ్చునే రాధేయునకు వచ్చుం గాక యనుటయు.

తే. ఇట్టు లను సంజయుం డమ్మహీశ్వరునకు
నంగపతిమోహరంబు లేఱింగు ధర్మ
సుతునియొడ్డువిధంబు నర్జునుఁడు వారి
పోరునెడ లేమియును మీఁదిపోరు వినుము. 144

వ. కృపాచార్యుండును గృతవర్మయు మాగధులు వలపట శకునియు నులూకుం డును గుఱ్ఱిపుదడంబులతో వారికెలనను సంశప్తకగణం బిరువదినాలుగువేలు ముఖ్యరథంబు లగ్గలిక నుల్లసిల్లి దాపటను నీకొడుకులందుఁ గొందఱు కాంభోజ శకయవనసైన్యసమేతంబుగా వారియవులను బహుబలభాసితుం డై దుశ్శాస నుండు వెనుకనుం గతిపయసోదరపరివృతుం డై కురురాజు పిఱుందను నశ్వ త్థామప్రముఖయోధులు గరినికరకృతసన్నాహు లై యన్నరపతి నియోగింప నతనిపజ్జ నిలువ నిజపుత్రులుఁ దనచుట్టునుం గదిసి యొసక మెసఁగుబరవసంబున మెఱయ సూతసూనుండు సేనాముఖంబునకుం దిలకం బై నిలిచి పొలిచె నట్లు మోహరించి మదకలమాతంగంబులతఱచుకతంబున మెయిళ్లమొత్తంబుల కైవడిం గాఱుకొనునమ్మొన నురవడి నడపించునాకర్ణునిం గనుంగొని కొంతే యాగ్రజుండు గాండీవి రావించి యి ట్లనియె. 145

ఉ. సూతతనూజుమోహరము సూచితె యొంతయు గట్టి యై సము
ద్యోతితభంగిఁ దోఁచె నది యుక్కునఁ బై పడి యబ్బలంబు ని
ర్ధూతము సేయ కుండఁగ నెదుర్కొని యొమ్మెయి నిల్వరింత మ
స్మీతి విధింపుమా బలుపు నేర్పును దజ్ఞులు పిచ్చలింపఁగన్. 146

వ. అనుటయు సంక్రందననందనుండు. 147

తే. సారవంత మై కర్ణునిసైన్య మురవ
ణించుఁ గా కేమి దీనికి నృపవరేణ్య
ఘనుని చేయంగ వలయుఁ బ్రధానకార్య
మతని సమయించుటయ నాకు నది భరంబె. 148

వ. అనిన విని యమ్మనుజపతి యతనికి ట్లనుఁ నట్లని నీవు రాధేయుని గెలువుము భీమసేనుండు సుయోధనుని నకులుండు వృషసేనుని సహదేవుండు సౌబలుని శతానీకుండు దుశ్శాసనుని సాత్యకి గృతవర్మను ధృష్టద్యుమ్నుండు ద్రోణ పుత్రుని ద్రౌపదేయులు శిఖండియుం దారును దక్కటితార్తరాష్ట్రులం దల పడువా రేను గృపునికోడం బెనంగెద ననుటయు నట్ల కాక యని యతండు

మున్ను దననిలిచిననెలవునకుం జనునెడ నయ్యుధిష్ఠిరుపనుపు తెఱంగు వార లంద
అకు నెఱిఁగించె నతండు వలపటివలన సైన్యాగ్రవర్తి యయ్యును వృకోద
రుండు వామపార్శ్ర్వవర్తి యయ్యును శైనేయద్రౌపదేయసమేతంబుగా నప్పాం
డవాగ్రజుండు మధ్యభాగస్థుం డయ్యు నున్నయమ్మోహరం బాసూతసందను
మొనయురవణి సరకుగొనక మార్కొనియె ననవుడు నాంబికేయుండు. 149

మ. నరుఁ డమ్మై విని వచ్చె నన్నరునకు న్సంశప్తకశ్రేణికి
న్దురమత్యుద్భటభంగిఁ జెల్లుటయు ము న్నూహించి తీవయ్యుధి
ష్ఠిరునిం గర్ణుఁడు దాఁకి యోర్చె ననియుం జెప్పంగ వింటిక రణం
బరయం జిత్రము సెప్పు మత్తెఱఁగు సువ్యక్తంబుగా సంజయా. 150

వ. అని యడిగిన సంజయుం డమ్మానవపతి కిట్లను నట్లు ధర్మజుండు నెప్పెన
కానియయ్యురువాఁగుం గదిసినప్పు డన్నియమంబు నడవక [1]కయ్యంపుటౌచి
త్యంబున నొండుదెఱంగు సెల్లె నది యెఱిఁగించెద నవధరింపు మవ్విధంబున
మొనలు రెండును నొండొంటిం దారొకొనుసమయంబున సవ్యసాచి గర్ణు నడ
చుచక్కటికి నడరం గడంగినఁ గ్రాలుకపికేతనంబు గనుంగొని తెంపుపెంపునఁ
బొంపిరివోవుచుఁ ద్రిగర్తాదిసంశప్తకులు సరభసంబుగా నడ్డపడి పైకొని తటిమి
పొంగినపయోనిధిం బోలిన నబ్బలియుండు సెలియలికట్టం బోలి నిలువరించి
మాతంగప్రముఖసేనాంగసకలాంగశకలంబుల నిలాతలంబు గప్పు చుండ నొం
డొండ పేర్చి యాబలం బాబలమర్దననందనునరదంబు ముంచికొనిన నవ్వీ
రుండు విజృంభితవిక్రముండై బడబాగ్నికీలాకలాపంబుచందం బగుసాయకనికా
యంబు నిగిడించుచు నెక్కుడుమదంబున నమ్మూఁకలం ద్రెక్కొనుచుండఁ
దత్ప్రకారం బాలోకించి రాధేయునకు శెల్యుండు. 151

ఉ. అల్లడె యర్జునధ్వజవిహారము గానఁగ నయ్యెడుం గపీం
ద్రోల్లసనంబునన్ మెఱసి యుచ్చటు లైనత్రిగర్తు లేపు శో
భిల్లఁగ వారె యన్నరుని బెట్టుగఁ దాఁకి రతండు నంపఁ బె
న్వెల్లి నిగిడ్చి ముంచె నడె నింగి గుణధ్వని వొంగ వారలన్. 152

వ. అని చెప్పి చూపెఁ బదంపడి భారద్వాజపుత్రునిబరవసంపుమాటల నాటోపంబు
మిగిలి మనరథికులు గవిసిన దారుణరణం బయ్యె నని యాకర్ణించి తది యేర్పడ
వినుము వివరించెద. 153

సీ. కృపుఁడు సౌబలుఁడును గృతవర్మయును నలిఁ
జెలఁగుమూఁకలతోడ బెలుచఁ గవిసి
కాశ కైకయ మాత్స్య కౌసల పాండ్యాది
బలములఁ దాఁకి రగ్గలిక మెఱయ

---

1 కయ్యంపుటుచితంబున.

నారెండువాఁగుల నాయుధంబుల[1]దొడ
మంటలుఁ బొళ్లును మింటఁ బుడమిఁ
జూడ నక్కజము గ శోణిత[2]ధామము
ప్రచురధూళీతిమిరముల నడఁప
తే. భగ్నరథములు నిపతితేభములు నిహత
హయములును మృతభటులును రయమునకు వి
ఘూత మొనరింప నున్నదగమనభంగు
లందు బలువెర వొలయఁ బోరాడి రధిప. 154

వ. ఆలోన. 155

కర్ణుఁడు పాంచాలకుమారుల నసేకులం జంపుట.

ఉ. మేలిమదావళంబులును మేటిహయంబులుఁ దమ్ముపిండు నా
భీలతఁ జుట్టి రాఁగ రథబృందముతోఁ గురురాజు కర్ణుదో
ర్గ్గీలకుఁ దోడ్పడం గడఁగె రేణు వుదీర్ణముగా నతండు పాం
చాలబలంబుపై నడరె శౌర్యసముద్భటబాహువీర్యుఁ డై. 156

వ. అబ్బలంబునకు బాసట యై చేదిసైన్యంబును బెనుఁబ్రై పై పాండవానీకంబు
నుం దటిమినఁ బెటిగినదర్పంబునం బ్రదీప్తుం డయి యక్కర్ణుం డాగట్టిమూఁ
కలం దటిసి మెఱుంగువాలమ్ములు వఱిప నవి పీనుంగుపెంట లగుచుండ నుఱిక
యుక్కునం బొదివినబలుమగలకుం గీర్తియు స్వర్గంబును నొసంగి తమవారి
కంటెఁ బ్రమోదభరితులం జేయుచు సాయకాసారంబులు వరఁగించుచు బహు
విధరథప్రచారంబు లుల్లసిల్ల నాసేనలును గృపకృతవర్మాదియోధబృందంబుల
తోఁ బెనంగుమొనలును నొక్కటిగాఁ గలంచి యందు శోణితజలంబును
మాంసమజ్జామస్తిష్కకర్దమంబులను బతితాతపత్రహంసంబులనుం బొలుచు
నట్టినదీప్రవాహంబులు వఱపె ననుటయు ధృతరాష్ట్రుండు ధర్మనందనుం
గర్ణుండు గదియునప్పు డతని కక్కడ నడ్డపడుట కెవ్వరు గడంగి రిక్కడ నితనికిఁ
దోడ్పడ నెవ్వారు గలిగి రనుటయు సంజయుం డవ్విభున కిట్లనియె. 157

తే. ఇవ్విధంబున సేనల క్రొవ్వడంచి
సూతసూనుండు ధర్మజుకేతనంబు
దెసకు నడర ధృష్టద్యుమ్నుఁ డెసక మెసఁగ
బంధులును దాను వడి నడ్డపడియె నధిప. 158

క. వారలఁ గడచి ప్రభద్రకు, లారాధేయుపయిఁ గవియ నాతండు మహో
దారుల నేడ్వుర భద్రా, కారుల నారాచసత్తకంబునఁ గూల్చెన్. 159

క. కని పాంచాలురు గోపం, బును దర్పము నెఱయ మెఱయఁ బొదివిన రాథా

---

1 దొఱికుంటలుఁ బొగలును. 2 ధారలు.

తనయుం డిరువదియేవురఁ, దునిమె నిరువదేనువెడఁదతూపులఁ బెలుచన్. 160

క. వెండియు నేపునఁ బైకొని, చండశరప్రకరములు వెసం గురియఁగ ను
ద్దండతఁ బొంచాలురఁ గ,ర్ణుం డేవురఁ జంపె నైదు క్రూరాస్త్రములన్. 161

వ. ఇట్లు భానుదేవ చిత్రసేన సేనాబిందు తపన శూరసేనులం గీటడంచి యాటో పదీపితుం డయి చక్రరక్షకు లగుసుషేణసత్యసేనులు వెనుక బలసి వచ్చువృష సేనుండు నిమ్ముప్పురుగొడుకులుఁ గడిమి రూఢి కెక్కఁదనకు రణక్రీడకుం దో డుపడిరియెడునుల్లాసంబున నుల్లంబు పల్లవింపం బొండవబలంబులం గలంచున య్యంగపతిమీఁద ధృష్టద్యుమ్న శిఖండి జనమేజయప్రముఖపాంచాలకుమా రులును సాత్యకికుంతులసహదేవద్రౌపదేయులును గేకయమాత్స్యయోధవీరవ్రా తంబును భీమసేనపురస్సరంబుగాఁ దోతెంచిన బహుళజలధరంబులు ధరణీధ రంబుపయిం గురియు వెనుసోనచందంబు దోఁప వివిధాస్త్రశస్త్రంబు లతనిపయిం దొరఁగింపం గనుంగొని కౌరవేశ్వరుండు దుశ్శాసనశకునితదీయతనయులు దన కెలంకులం దఱుమం గరిఘటలతోడం గడంగి యవ్వడమునిని మార్కొ-ని.

క. తానును వారును దూపుల, వాన పయిం గురియ నతఁడు వారించి గళ
ద్దానాంబులోలమధుకర, మైనగజవ్రజముఁ బటుశరార్చులఁ బొదివెన్. 163

క. పొదివెడునప్పుడు శౌర్యో,న్మదుఁ డగునయ్యనిలతనయు మార్గణములు బె
ట్టిదముగఁ గవియుడు నోటఁతి, యెదురుప లేరైరి కురుకులేంద్రుఁడు వారున్.

మ. బలుగాలి నలుదిక్కులం జెదరునభ్రశ్రేణిమాడ్కి సము
జ్జ్వలసూర్యాంశులచేత విచ్చునిబిడధ్వాంతంబుచందంబుఁ జూ
డుఁ-లకుం దోఁచెఁ బ్రచండసంగరపటిష్ఠుం డైనయాభీముతూ
పులమొ త్తం బడరం గరిప్రకర ముద్యోతా ర్తి యై తూలినన్. 165

వ. అట్టియెడం గృపప్రముఖరథికులు రాధానందనభవన్నందనులకుం దలకడచి పవన నందనుపార్శ్వంబులం దఱుముధృష్టద్యుమ్నాదియోధులం దలపడిరి దుశ్శాసన ప్రభృతులును వారిం గూడికొనిరి కర్ణనందను లక్ష్మీరమర్దనుం దాఁకి రందు సుషేణుండు. 166

క ఖరభల్లంబున నాతని, శరాసనము ద్రుంచి నారసములు రయమునై
నురమున నేడు సొనిపి నిష్ఠురనినదం బెసఁగ నార్చె సురలు నుతింపన్. 167

అ భీమసేనుఁడు కర్ణనందనుఁ డగుసత్యసేనుం జంపి విజృంభించుట.

సీ. కనలి యొండొకవిల్లు గొని కీచకాంతకుఁ డక్ష్మీరుని-ూపయష్టి విఱుగ
నేసి మై బల్దూపు లీరేడు నాటించి తన్నష్ట దొడరురాధాతనూజు
నుబ్బు వాలమ్ములు డెబ్బదిమూఁట వారించి తత్సూతుఁడు దోర్బల మెఱయఁ
జేరిన నాసత్యసేనురథ్యంబుల సూతుఁ గార్ష్మకమును గేతనంబు

తే. నేడు తూపులఁ దునుమాడి యేచి మూఁడు
నారసము లంగమునఁ గ్రుచ్చి నాళమునకు
వికసితాంభోరుహాముఁ బాపు వెరవు దోఁపఁ
దునిమె వెసఁ గ త్తివాతియమ్మున శిరంబు. 163

వ తునిమి దోస్సారంబు దుర్వారంబుగా నుక్కుఁనం తక్కటిరథికజనంబులయి నడరి [1]కృపకృతవర్మాదిరథికవరులకోదండంబులు దుండంబులు నేసి వారిం గ్రూర మార్గణంబుల మర్దించి దుశ్శాసనుని సాయకత్రయంబునను సౌబలునిఁ దద్ధ్వ గుణబాణంబులను స్రుక్కించి యులూకుని నతనితమ్ముని నొక్కుమ్మడి విరథులం గావించి కర్ణునొడుకుం గని యోరిసుషేణా పోలిసితి పొమ్మనుచు బలునారసంబు నిగిడించిన నది నడుమన కర్ణుండు నటికి మెఱుంగుటమ్ములు మూఁడు మేనం బఱుప నుటక మటీయు నట్టిమార్గణం బక్కుమారు నుపలక్షించి యేసిన నా సూతనందనుం డదియునుం ద్రుంచి యవ్వాడముడిమిూఁదఁ ద్రిసప్తతితీవ్రప్రదరం బులు వరఁగించె నప్పుడు నకులుండు గవిసిన. 169

ఆ. చిత్రచాపము క్తశితశరపంచకా, హతశరీరుఁ జేసె నాసుషేణుఁ
డేచి నకులుఁ డతని నిరువదియమ్ముల, నొంచి కర్ణుమనము నొవ్వ నార్చె. 170

చ అలిగి సుషేణుఁ డెంతయు రయంబునఁ దొమ్మిది దొడ్డవాఁడితూ
పులు మెయిఁ జొన్పి విల్ దునిమి పొంగిన నొండొకదీప్తచాపమ
గ్గలిక దలిర్ప నెత్తి వెసఁ గార్ముకదండము ద్రుంచి నొంచె దో
ర్బలవిభవం బుదాత్తముగఁ బార్థునితమ్ముఁడు సూతు నాతనిన్. 171

ఆ. అన్యచాపలసితహస్తుఁ డై కడఁగి సు,షేణుఁ డతని షష్టిబాణగాఢ
నిహతదేహుఁ జేసె సహదేవుఁ డడరిన, మేటితూపు లేడు మేనఁ గ్రుచ్చె. 172

క. అయ్యురువుర యబ్బాలుని, కయ్య మమరదైత్యరణముకరణి మహోగ్రం
బయ్యె వృషసేనుఁ డత్తఱి, నియ్యని సాత్యకి నెదిర్చె నిషుచయ మడరన్. 173

సీ సాత్యకి వృషసేను సప్తసప్తతిమార్గణంబులఁ బొడిచి బాణత్రయంబు
సూతుమైఁ బఱిపిన నాతఁ డాతని పెనుఁ[2]గడఁతవాలికయమ్ము గాఁడ నేయఁ
గోపించి మూఁడుబల్దూపుల సారథి నొకభల్లమున విల్లు నుజ్జ్వలాస్త్ర
సప్తకనిహతి నశ్వంబుల నేకకాండసూ ర్థిఁ గేతుదండంబుఁ దునిమి

ఆ శినివరుండు వక్షమున మూఁడుశరములు, నాట సొగసి కర్ణనందనుండు
డెలిసి కనలి వాలుఁ బలుకయుఁ గొని తేర, [3]డిగ్గ నవియు నతఁడు నుగ్గుసేసె

వ. ఇవ్విధంబున విరథుండును నిరాయుధుండును నగునక్కుమారం గనుంగొని దుశ్శాసనుండు రయంబున నెయిది నిజరథంబుమిూఁదికిం దిగిచికొని తొలంగం గొనిపోయిన నతండు వేఱొక్కయరదం బెక్కి యెప్పటియట్ల తండ్రి తేరివెనుక

---

1 కృపకృతవర్మలకోదం. 2 గణఁత వాలమ్మున. 3 డిగ్గి కవియ నవియు నుగ్గుఁ

వ ర్తించె నయ్యంగపతి దొమ్మిదియమ్ము లడరించి శై నేయుసూతాశ్వచాపంబులు
రూపడంచి యతనిఫాలమ్మున మూఁడువాలికయమ్ములు నాటించె నాసత్యక
నందనుం డన్యస్యందనారూఢుం డయి కవిసి కర్ణునకుఁ దోడుపడుబలంబులం
గలంచి యతనితనువున నేడునారసంబులు నిగిడించెఁ గూడికొని శతానీకుం
డన్నియశరంబు లేసె నప్పు డురవడించి తక్కటిద్రౌపదేయులు డెబ్బదిమూఁడును
ధృష్టద్యుమ్నుండును శిఖండియుం బదిపదియు భీమసేనుం డటుపదినాల్గును
సహదేవుం డేడును నకులుండు ముప్పదియును యుయుధానుం డేడును బాండ
వాగ్రజుండు నూఱును బాణంబు లాసూతపుత్రుపయిం గుప్పించి నొప్పించిన.

క. ముదమున నతఁ డందఱఁ బది,పదితూపుల నే పడంచి బహువిధగతులం
దదనీకంబునఁ దే ర్చొ,ప్పిదముగ వడి సంచరింపఁ బెద్దయు మెఱసెన్. 176

శా. శై నేయుండును భీమసేనుఁడును ధృష్టద్యుమ్నుఁడున్ ద్రౌపదీ
సూనుల్ ము న్నడరంగఁ గిట్టి విశిఖస్తోమంబు లొక్కుమ్మడిన్
మేనం గ్రుమ్మ శిఖండియున్ భుజబలోన్మేషంబు సూపన్ వెసం
దా నయోధ్యుల సూతసూతి [1]విరథత్వస్థుల్లం జేసినన్. 177

వ. వియచ్చరులు వెఱఁ గందిరి వెండియు నవ్వీరుండు వారల నందఱి నస్త్రధారలం
బొదువుచు నేడ్తెఱం బెఱవారిని బాణాంధకారంబున గప్పినం ద్రిప్పికొని
యును దొలంగియుఁ దెరలియు మరలియు నారథికసంఘంబు చైన్యంబు
నొందె నంత ధర్మనందనుని బాధింపఁ [2]దలం పెద్దిన. 178

క. ఆరాధేయుం డాతని, పై రయమునఁ గవియుఘోరభంగిఁ గని మహో
దారంబుగఁ జేదిబలము, బోరన నెడసొచ్చుఁ దూర్యములు మెఱయంగన్. 179

ఉ. సూతతనూజుఁ డబ్బలము సొచ్చి శతత్రయయోధవీరులం
జేతులతీఁట వో నుఱుము సేసి విశృంఖలదర్పదుర్దమిం
డై తఱుమంగఁ గల్పితరథాక్రమ మొప్పఁగ వచ్చి ధర్మజుం
బ్రీతునిఁ జేయుచుం గడిమిఁ బేర్చిరి సాత్యకియున్ శిఖండియున్. 180

క. వారికిఁ దోడ్పడి యక్కడి,వీరులు గొందఱు గడంగి వివిధోగ్రశరా
సారము లంగాధీశ్వరు, పై రయమునఁ గురిసి రుగ్రభంగిఁ జెలఁగుచున్. 181

క. కురుపతి యోధులును స,త్వరు లై యారథికవరులఁ దాఁకి భుజావి
స్ఫురణము సూపిన నద్భుత, కరమయ్యెఁ దదవసరంబు కయ్యం బధిపా. 182

వ. ఆసంకులసమరంబునందు. 183

శా. బాణజ్వాలలు బెట్టు పర్వ గగనప్రక్షోభణజ్వాలతా
క్వాణస్ఫూర్తి ఘటచ్ఛటారవముగాఁ గర్ణోగ్రదావాగ్ని య
క్షీణోదగ్రత వైరిసైన్యవనభస్మీభావనిర్వాహపా

---

1 విరథధ్వస్తాంగులం. 2 దలఁ పెట్టిన.

రీణం బై వెలుఁగొందె నిర్జరులు వర్ణింపంగ నే ముబ్బఁగన్. 184

వ. అమ్మహోగ్రవిజృంభణంబున. 185

క. ఆటోప [1]మడఁగి యచ్చటి, మేటిమగలు మీచ్చువడిరి మెయిగలి గర్ణుం
డేటలవికిఁ గవిసె ధను,ర్జ్యాటంకృతి సెలఁగఁ బొండనాగ్రజుఁ బెలుచన్. 186

వ. ఇత్తెఱంగునం గవిసిన నతనిమ్రోఁద నమ్మేఁదినీనాయకుండు సాయకజాలంబులు
వరఁగించిన నతం డుఱుక యతిరయంబున నవి వారించి. 187

సీ. నవ్వుచుఁ జాపంబు నడిమికిఁ ద్రుంచి మైమఱువుఁ దొంబదిశితనూర్ణముల
భేదింప రత్నప్రభాదీప్త మగునది సౌదామనీచారుజలద మంబు
జాప్తునితనువున కడ్డ మై యుండి వాతాహతం బై పాయునట్లువోలెఁ
బడుటయు మణిమయాభరణసుందర మైనయతనిగాత్రము సతారాంబరంబుఁ

తే. బోలి యప్పుడ యాసూతపుత్రు చేత, రక్తమయ మైనపల్లవోద్రిక్తకల్ప
తరువుచందంబు నొందె నతండు రాజ, ధర్మ మూఁది చలింప కదల్చె నధిప. 183

వ. ఇట్లదల్చుచు. 139

క. చదల మెఱుంగులు పర్వం, గొదమపిడుగునట్ల నిగుడఁ గుంతీసుతుఁ డు
బ్బు దలిర్ప శక్తి వైచిన, నది కర్ణుఁడు సప్తభల్లహతి నెడఁ దునిమెన్. 190

సీ పాండవాగ్రజుఁడు దర్పంబును వేగంబు నొప్ప నవ్వీరునియురమునందుఁ
గరముల ఫాలభాగంబున నాల్గుతోమరములు సొనిపి నెత్తురులు వఱపి
యార్చినఁ బేర్చినయగ్గలికంబున నాసూతనందనుఁ డతనిసూతుఁ
జంపి కేతువుఁ ద్రుంచి శాతశరంబుల నంగంబు నొప్పించె నపుడు సాత్య

తే. కియు శిఖండియు నెడ సొచ్చి రయము బలువు
మెఱయ రాధాతనూజునిమేన నమ్ము
లొక్కఁ మొగి నింప నయ్యోధుఁ డుఱుక వారి
విరథులుగఁ జేసి విండులు విఱుగ నేసి. 191

క. తనువులఁ బటుబాణంబులు, నినిచి వెగడుపఱచి కడచి నిరతిశయరయం
బునఁ గదిసి ధర్మనందను, ననేకసాయకపరిక్షతాంగుం జేసెన్. 192

వ. ఇవ్విధంబున రాధేయుండు నొప్పించినం దదీయసంరంభంబు సైరింపం జాలక
యమ్మహీపతి హతసారథికం బగురథంబు దొలంగం దోలుకొని పోయినం దోడన
తవిలి నిలువరించి హాసభాసితుం డగుచు నయ్యంగపతి యతనితో నిట్లనియె.

కర్ణుండు ధర్మరాజు నొప్పించి యవమానించుట.

సీ. క్షత్రియకులమున జన్మించి యిది ధర్మ మిది యధర్మం బని యెల్ల నెఱిఁగి
నట్టినీ [2]కిట్టిమహాహవమునఁ బ్రాణములు డాఁచికొన శాత్రవులకుఁ దొలఁగి
పోవుట దగునె నీబుద్ధి గానఁగ నయ్యె నృపనీతి యెఱుఁగవు నీవు బ్రాహ్మ

---

1 ముడిగి యక్కడి. 2 కిట్లు మహా.

ణాచారవేదివి యాగాధ్యయనముల వర్తింపు కయ్యంబు పలవ దుడుగు
తే. మింక ననుబోఁటిఁ దొడరిన నీతకంటె, నెడయ వాటిల్లు వేగ పొ మ్మింటికడకు
హరియుఁ బార్థుఁడు నున్నెడకైన నగుఁగు, మేను దెగ సీదుప్రాణాన కింత నిజము.
వ. అని పలికి గొంతిపచసంబున మనంబులు నునికించేసి వధియింప నొల్లనివా ఁడై
యప్పాండవాగ్రజు విడిచి యాపురుషసత్తముండు తదీయసేనాసముదయంబు
నానాస్త్రనిహతంబు నేసె లజ్జాకులమానసుం డగునమ్మానవపతియును దత్ప్ర
దేశంబున నిలువక తోలంగి పోయెం బోపుటయు. 195
క. విను మతనియోధజనములు, మొనయుఁ దిరిగె నట్లు సమరమున విముఖం బై
చినబ్బలముం గని వెసు,కొనియెం గర్ణుండు నీదుకొమకులుఁ దానున్. 196
క. పటుసింహానాదతూర్యభ్,తటరవగుణనిస్వనములు గలసి యఖిలది
క్తటదారణకేలిసము,ద్భటము లగుచుఁ గురుబలమునఁ బరఁగె నరేంద్రా. 197
ఉ. ఇమ్మెయి సూతనందనునియే డ్తెఱ కోడినయోధవీరసం
ఘమ్ములఁ బొండవాగ్రజుఁడు గన్గొని వేర్కొని పేరెలుంగుసం
గ్రమ్ములు దెంచుకౌరవనికాయముగర్వ మడంపుఁ డన్న ధై
ర్యమ్మిగురొత్త వే తిరిగి రారథికుల్ మరలెఁ బలంబులున్. 198
వ. ఇవ్విధంబున వృకోదరపురస్సరంబుగాఁ బొండవబలంబులు మార్కొనిన మన
మూఁకలుం గూడికొని తీరం బై త్రోచి తలపడుటయు నయ్యిరువాఁగునందు.
మ కరిబృందంబులు ద్రెళ్లెఁ బెల్లుగఁ దురంగస్తోమముల్ పెక్కు గూ
లె రథాసీకము లగ్గలంబు గెడసెఁ లెక్కింపఁ బె ద్దైక్యసం
ల్పురమొత్తంబులు ధూపడంగె సిడము ల్నిగ్గయ్యె నన్నేల నె
త్తురపెల్లిఁ మునిఁగెఁ మరుత్ఫచరసంక్షుల్ వెక్కసం బందఁగన్. 200
వ. అట్టిసందడిగయ్యంబున భీమసేనుండును శై నేయుండును బెట్టిదంపుటురవడిం గవి
సిన ధృష్టద్యుమ్నాదిరథికప్రకరంబును బరవసంబు సేయం గురుబలంబు పెఱుచ
అచి పఱచినఁ గర్ణుం డదల్చి కరతలం బొత్తి నిలు నిలు మని పలికిన నమ్మోహా
రంబు నిలువదయ్యె నవష్టంభవిజృంభితుం డైనయాసూతసూనుండు వెండియుం
గౌరవుల [1]వేఱుపెఱ పురికొల్పి మరల్చిన నమ్మొనయును మొగకట్టి నిలిచె నంతం
బవమానసూనుం దాను మార్కొన నగ్గలించె నతం డతని నాలోకించి యంతకు
మున్న శ్రుతకీర్తిస్యందనం బెక్క యున్నతమయన్నవలను సాత్యకి ధృష్టద్యు
మ్నులకుం జూపి వారలతో ని ట్లనియె. 201
ఉ. ఈతఁడు దుర్దశం బొరసె నేను గనుంగొనఁ గర్ణుఁ డేచి దు
ర్నీతిపరుఁ డయోధనునిఁ బ్రీతునిఁ జేయుటకై కడంగె మీ
చేతికి నిచ్చి [2]యిట్లరువు సేసెద నిన్నరనాథు నాన నా

---

1 వేరుపఱి. 2 యిల్లడము; యి క్రొవ్వు.

సూతతనూభవుక్ సమయఁ జూడక పోదు విషాద మెమ్మెయిన్. 202

క. ఏ నొండె నతనిచే నా, చే నొండె నతండు దెగుట సిద్ధముగ మదిం
బూని కడంగెద మీ రీ, భూనాథునిఁ గాచికొనియ పోరు నడపుఁడీ. 203

చ. అని పటుసింహనాదమున నంబరముం బగిలించి తేరు క
ర్ణునిదెసఁ బోవ నిచ్చినఁ గనుంగొని శల్యుఁడు కర్ణుతోడ ని
ట్లను మనమీఁద వచ్చుననిలాత్మజుఁ జూచితె యంతరంగ మే
ర్పునలుక కామిషం [1]బిడఁగఁ జూచినచందము గాన నయ్యెడున్. 204

చ. అలిగిన మూఁడులోకముల నైనను జీరికిఁ జేకొనం డితం
డలఘుపరాక్రమస్ఫురణుఁ డర్జునసూనుఁడు నాత్మపుత్రుఁడుం
బొలిసిర కాని కోపమునఁ బొంగఁడు [2]నాఁడును నాఁడు నింత దో
ర్బలమును శౌర్యసారముఁ దిరం బయి చూపఱు మెచ్చుఁ జూపుమీ. 205

చ. అనవుడు భీముఁ జూచి యతఁ డాతని కిట్లను నట్టివాఁడ కా
కనిలజుఁ డల్పుఁ డెట్లు సమరాగ్రమునక్ భవదుక్తియట్ల [3]యిం
తను వగునే కిరీటిఁ దెగటార్పఁగ నీతని నొంపఁ జంపఁ దాఁ
గని వెస వచ్చునాతఁ డధికం బగుమద్బల మప్డు సూడుమీ. 206

చ. తర మిడి చంపెఁ గీచకశతంబు నితం డది యేల యెల్లెడక్
బిరు దనఁగా బలాఢ్యుఁ డనఁ బెద్దయుఁ బేర్చినవాఁ డగుక్ వృకో
దరుఁ డటు లైన నీతనిమదం బడఁగించుట లీల నాకు నీ
వరదము సమ్ముఖంబుగ రయంబునఁ బోవఁగ నిమ్ము భూవరా. 207

ఉ. నావుడుఁ దేరు మద్రనరనాథుఁడు భీముని దిక్కుదగ్గరం
బోవఁగ నిచ్చోఁ దూర్యరవముల్ సెలఁగెక్ దివి పిక్కటిల్ల న
ప్పావని నవ్వుచుక్ బలమువాయ వడం గడుబెట్టు గిట్టినం
జేవ దలిర్ప నారథికసింహునిఁ గర్ణుఁడు గప్పెఁ దూపులన్. 208

వ. కప్పి యాలోన. 209

క. వెస నతనియురము బలునా, రసమున నొంచుటయు నతఁడు రాధేయతను
ప్రసరన్నవనారాచో, ల్లసితుం డై మెఱసెఁ గురుబలంబు దలంకన్. 210

ఉ. సూతతనూభవుం డనిలసూనునిచాపము ద్రుంచి యేచి యు
ద్యోతితమార్గణంబు మెయి నుచ్చి చనక్ నిగిడింప నొండువి
ల్లాతఁడు ధైర్యసారము రయంబును జూపఱు మెచ్చు నెత్తి సం
స్థితశరోత్కరం బతనిపేరుర మాడఁగ నేసి యార్చినన్. 211

తే. ఈడఁబోక రాధాసుతుఁ డేసె నిరువ, దేనునారాచములు పవమానతనయు
కత్తళము దూటి యంగంబు గాఁడి పాఱి, నిలువ కటచని మేదినీతలముసొరఁగ.

---

1 బడుగఁ. 2 నాఁడు నితండు నింత. 3 యిం, తనఁ దగునే.

మ అలుకం గెంపు గనుంగవం గదురఁ గా నప్పాండవుం డేసినం
గులిశంబో యనఁ బ్రజ్వరిల్లి నిగిడెఁ ఘూరంపుభల్లం బుర
స్థలి భేదిల్లఁగ్ దేరిమీఁదఁ బడి మూర్ఛం బొంది కర్ణుండు ని
శ్చలతం జచ్చినయట్టులుండె వైఱి దత్తై నవ్యంబుఁ దూలెం గడున్. 213

భీముండు కర్ణుని మూర్ఛితుఁజేసి నాలుక గోయం బూనుట.

వ. అప్పు డయ్యనిలతనయుండు దనయరదంబు గదియం దెచ్చి యా సూతనంద
నుం గనుంగొని యిన్నిచునాలుక గోసెద ననుచుం. గట్టినయలుఁగు వెఱికి
యతనియరపంబుమీఁది కరుగ నుత్సహించినం జూచి మద్రవిభుండు వారించి
యిది మూర్ఛ గాని మరణంబు గా దీయవస్థ నాలుక గోసినం జచ్చు నితనిం
జంపుటకుఁ బార్థుండు ప్రతన పట్టినవాఁడు నీవు సంపిన నతండు నెవ్వగం
బొందు ననిన విని యవ్వీరుండు మీఁ డిప్పుడు పాండవాగ్రజుని బాధించినం
గ్రోధాంధుఁడ నై యది మఱచితిం గాని చావు గామియు నిట్టియెడ నాలుక
[1]గోయం బడవఁ జచ్చుటయు నెఱుంగుదు ని ట్తైఱుంగు నీవు దలంపించి లెస్స
చేసి తద్దురాత్ముండు సభలోన నసభ్యంబు లగుమాటలు ద్రౌపది నుద్దేశించి
యాడిన సుద్దీపించినకోపం బజాతశత్రునకుఁ బ్రియంబుగా నడంచికొని యుం
డితి నేఁడు తద్వ్యాదన వెలార్పం జూచితి నట్ల చేసితినేని మానధనుం డైన
ధనంజయుండు దనచేసినపూనిక నెఱపంగానక మనంబునం [2]గుంది మడియుఁ
గృష్ణయుధిష్ఠిరులు నాతనితోడివార యింతప్రమాదంబు నీవు గలిమిం దెలసితి
మే లయ్యె మాతులా నీయాజ్ఞ యుల్లంఘింప ననిపలికి నిలిచె శల్యుండును
సంతసిల్లి తేరు దొలంగించె ననుటయు నాంబికేయుండు సంజయున కిట్లనియె.

క. పాండవుల నాజి నోర్చు నిఁతం డని మీరాజు సూతతనయునిఁ బొగడుఁ
గం డడఁచె భీముఁ డిట్టిమ, గండుఁ గలఁడె పిదప నెట్లు గయ్యము సెల్లెన్. 215

భీముఁడు శ్రుతవర్మాదికుమారులఁ బెక్కండ్రఁ జంపుట.

వ అనవుడు సంజయుం డాంబికేయున కిట్లను నట్లు బాధితుం డయినరాధేయుం
గనుంగొని కురుపతి దమ్ములతో భీమసేనుచేత సూతసూనుండు గడు నొచ్చుం
గావలయు వేగం బెయిదుఁ డనుటయు శ్రుతవర్మాదికుమారులు గొందఱు పటు
గతిం గవిసి యక్కొంతేయుం జుట్టు ముట్టిన నతండుఁ దదనుచరుల నేనూట
యేఁబండ్రువీరరథికులం బిలుకుమార్చి శ్రుతవర్మశిరంబు భల్లంబునం ద్రుంచిన
నది ముఖకాంతి మెఱయు జంద్రమండలంబు మహీకెఱఁగు తెఱంగు దోఁపం
బడియెఁ బటుబాణద్వయంబున పికటుని సమునిఁ బెట్టిసినబెడిదంపుగాలిం దూలు
తరువులకరణి ధరణిం ద్రెళ్ళిరి తదనంతరంబ తీవ్రనారాచంబునఁ గ్రాథుం గూ
ల్చి నందోపనందుల నొక్కఁ పెట్ట పెక్కమ్ములంబోరివు చ్చె నిట్లునీకొడుకులార్వురం

1 గోయ రామియు నెఱుంగుదు. 2 నందు మఱియుఁ.

దెగినఁ దక్కటివారు విచ్చి పైన్యంబు నొందిన సైన్యంబు గలంగె నంతకుఁ
దెప్పిఱి యెప్పటిబరవసంబు మోభిల్లం గర్ణుండు గడంగి డగ్గఱి. 216

చ. అనిలజుమీఁద నేసె నతఁ డాశరముల్ దునుమాడి స ప్తకాం
డనిహతుఁ జేసె నాతని దృఢప్రదరంబులఁ గప్పె నాతఁడున్
వినుము సముజ్జ్వలప్రదరవిద్ధునిఁ గా నొనరించి యమ్మరు
త్తనయుఁడు వేర్చి యార్వ వసుధావర యాగధికుం డుదగ్రుఁ డై. 217

మ. పది బాణంబులు నొంచి విల్లు దునుమం బ్రస్ఫీతదీప్త్యుజ్జ్వల
ద్గద వైచెం బసనాత్మజుం డది యెడ్డ ఖండించె నవ్వీరుఁ డు
న్మదుఁ డై పాండవుఁ డొండువిల్లు గొని నానాకంకపత్త్రంబులం
బొదువం గర్ణుఁడు నొంచెఁ దత్తను వతిస్ఫూర్జద్దశాస్త్రంబులన్. 218

వ దానం గోపించి. 219

చ. పటుతర మైననారసము పాండునృపాత్మజుఁ డుగ్రుఁ డై యుర
స్తటమున బెట్టు గ్రువ్వ సుగతం బయి వీఁపున నుచ్చి పోవ ను
త్కటధరణీప్రకంపచలితం బగుశైలముఁ బోలి తాల్మి మి
క్కుటముగ రోషరంజితముఖుం డయి కర్ణుఁడు ఘూర్ణి తాకృతిన్. 220

చ. రయమునఁ బంచవింశతిశరంబులు మేన నిగిడ్చి భల్లసం
చయహతి విల్లు సక్కడఁచి సస్మితవక్త్రసహస్రపత్త్రల
క్ష్మి యతిశయిల్ల రథ్యములఁ జెండిన మారుతి యేచి విద్విష
ద్భయదగదారుచిస్ఫురిత బాహువిలాసనిభాసమానుఁ డై. 221

వ. అరదంబు డిగ్గ నుఱికి కర్ణునిదెసం గవియం గురుపతి సేనం గలయేనుంగులం
బదియేడింటిం బురికొల్పిన నవి దివాకరుఁ బొదువునంబుదంబులచందంబున
నాజెట్టిమగనిం గిట్టిన నతండు జోదులతోడం గూడ నగ్గజంబులం జదుపుటయు
సౌబలునిఘోటకంబు లాటోపంబున మూఁడువే లొక్కట నురవడించిన వాని
ప్రాపున నరదంబులుం గాలుబలంబులుం గవిసి కూడికొని పొదివిన మదం బొదవి
యమ్మహాబలనందనుండు దారుణరణవిహారంబున నొండొండ వేర్చినయబ్బలం
బుజ్జ్వలానలంబున వైచినచర్మంబుచాడ్పున ముడిఁగి యొడిఁగె నప్పు డాశకుని
యోధులు పంచశతరథికులు రభసంబున నడరిన వారల సూతాశ్వకేతుస్యందన
సమేతంబుగా నటేముటే నుఱుమాడి యగ్గలిక మెఱసినం గని యగ్గాంధార
రాజు వనుపం గడంగినయవనదేశీయు లగునాశ్వికులం ద్రిసహస్రసంఖ్యుల
నవ్వడముడి పొడిసేయుచప్పళ్లు గార్చిచ్చువెదురుటడవి నేర్చు తెఱంగునం దోఁచె
నిట్లు గదపండువు సేసి యొండురథం బెక్కి యక్కొంతేయుండు భండనంబు సేయ
రాధేయుండు పాండవేయాగ్రజుం దాఁకి తీవ్రప్రకాండంబులం గప్పి సారథి

సమయించినఁ దేరు తురంగంబులు దొలంగ నీడ్చికొని పాతిన వెనుకొను
నమ్యంగపతిం గనుంగొని. 222

ఉ భీముఁ డదల్చుచుఁ రథము భీమగతిం గవియింప నాతఁ డు
ద్దామత మూఁకొన్న వివిధస్ఫురదస్త్రపరంపరాద్వయ
శ్రీమొన లప్పు డచ్చెరువుఁ జెంది సుతించె మురాంతకానుజుం
డామకుదాత్మజుం గడఁచి యంగపతిన్ వెసఁ దాఁకెఁ దాఁకినన్. 223

క. ఆయిరువురనిబిడకన, త్కాయకపటలములు నిగుడ సరిమథ్యాహ్న
స్ఫాయత్ప్రభాధ్వ్యాఁ డయ్యుం, దోయజబాంధవుఁడు మింటఁ దోఁపకయుండెన్. 225

వ. వారొండొరులశరపరంపర లడఁగించి రాసమయంబున. 225

చ. తనకరముల్ నిగిడ్చి [1]యుచితంపు మెయిం గొనియాడి యంతటం
దనియక లీలఁ జేరి సముదంబుగఁ బద్మినిఁ బొందె భాస్కరుం
డనుటకుఁ దావలం బయి జనాధిప చూడ శమంతపంచకం
బున విరిదమ్మితేనియలఁ బోల్పెసఁగెం బ్రతిబింబ మెంతయున్. 226

వ. అప్పుడు కృప సౌబల కృతవర్మాశ్వత్థామలయుద్దామ[2]సాహాయ్యంబున సమధి
కోత్సాహుం డగునాసూతనందనుని సంరంభంబునం గౌరవానీకంబు దర్పో
ద్రేకంబునం గడంగినం బొండవబలంబునుం బొంగె నివ్విధంబున నిరువాఁగును
గలయఁ బెరసిన నార్పుల నదల్పులం బొగడుటలం దెగడుటల నెసఁగు
నులివు తూర్యారవంబుల గెలువ నమ్మేనిని నెత్తుటఁ జొత్తిల్లి కెంజాయరంజిల్లు
పుట్టంబు ముసుంగు వెట్టినయంగనచందంబు నొందె మస్తకప్రముఖావయ
వంబులును గోదండాద్యాయుధంబులును మకుటప్రభృతిభూషణంబులును
నాతపత్రధ్వజచామరంబులుం దునిసిపడి భీమాభిరామంబులుగాఁ గరిహయ
నరసమూహంబులు రక్తసిక్తంబు లైన నకాలబాలాతపలీల యావహిల్లం
దక్కినసేనాంగంబుల మిగిలినమాతంగంబులు పెనంగినకనకలిప్తకాండంబు
[3]లూఁతకొనం దాఁకిన నెకగళ్లు వోవుకొండలకైవడిం బొలుచునవియును నస్త్ర
శస్త్రపాతంబులం గ్రమ్మురుధిరవ్యూల గైరికనిష్ఠ్యూరంబులతోడి ధరాధరంబుల నను
కరించునవియును మెయిమఱువు లఱువు ల్లై నానానిశితశరంబులు నోనాటినం
జేష్టలు దక్కి తెక్కలు దెగియున్నశైలంబులం బోలునవియును నగుచుండఁ
జెలంగి చతురంగంబులును బెరయఁ బెనఁగునుల్లాసంబున శోణితం బడంగ
మ ట్టవిసి రేణువు లెగసినం జూడ్కులు నిగుడ కున్ననుం దతీయ నుతికి
నిజాభిధానంబులను జనసీజనకనామంబుల బిరుదాంకంబులం ద మ్మెఱింగించి
కొనుచు వీరులు వోరుచక్కటికిం జొచ్చి ప్రాపై [4]వేరువాడు తదీయబంధు
మిత్రులం బొగడునమయలయొలుంగులు నింగి నిండఁ బెల్లు దొరఁగుకీలాలం

---

1 యుచితంబు మెయిం. 2 సహాయంబున. 3 లూఁదికొనం. 4 వేరువాడి.

బాధూళి నడంచినకొలంది నిలువక యేఱు లయి పాఱ నుబ్బి భూతబేతాళ
క్రవ్యాదంబు లోలలాడుచుం ద్రావుచు మడించి నృత్తంబులు నేయ నంబ
రంబున నట్ట లాడ వెక్కసపా టొనర్పం జాలునాసమయంబున మనంబు
లెప్పటితమకంబున ననిం దనివి సనమిం గవిసి కయ్యంబు సేయుసైనికోత్త
ములసింహనాదంబులు దిక్కులం చిక్కటిల్ల నాకలనికెలన నట మున్న తన్నుఁ
బొడిసిన త్రిగర్త కోసల నారాయణ గోపాలబలంబుల నబ్బలసూదనసూనుండు
గాండీవారావం బాకసంబు వగిలింప నొప్పించి. 227

చ. తఱిమి సుశర్మఁ దాఁకిన నతండుఁ దదంగమునఁ దశాస్త్రముల్
వఱపి మురాసురాంతకునిబాహువునం బటుమార్గణత్రయం
బఱిముఱిఁ జొన్పి బల్వెడఁదయమ్మున నుజ్జ్వలకేతుదండ మే
ఱ్ఱెఱుఁ జలియింప నేసిన నుదీర్ణతఁ దక్కఁపి యార్చె నార్చినన్. 228

సంశప్తకు లందఱు నొక్కపెట్ట యర్జునురథంబుపైఁ బడి యాఁగుట.

సీ. వెగడునఁ 1జె య్వేది వేగంబ తేఱి సంశప్తకు లర్జునసాయకముల
కోహాటింపక సముత్సాహంబు వదల కందఱు నొక్కపెట్ట త్రద్రథము వొదివి
హరులతో గాడియు హరికేలు నొగలును 2బలుగాఁడియును గండ్లుబట్టిమెలఁగ
మిడుక రా కుండ నమ్మేటివిల్కానిమేనును నిగ్రహించుట గనుఁగొనంగ
తే. నద్భుతం బయ్యె నపుడు సేయార్చి శౌరి
లీలఁ గొందఱి మత్తశుండాలభంగి
మెఱయఁ దూలించెఁ గాలను గుఱుచతూపు
గములఁ బార్థుండు పలువుర సమయఁ జేసె. 229

వ. అంతఁ గొంతయూరుపు వోయినం జిఱునవ్వు నవ్వి కవ్వడి కమలనాభున
కిట్లనియె. 230

ఆ. తేరు గదల నీక వైరులు బలువిడిఁ, బొదివి పట్టి రాచపొల్ల నైన
యేను దక్క నృపతిసూనుఁ డిట్లొరుఁడు స,హించు నెట్లు విక్రమించుఁగాక.

క. అని పలికి చూడుమీ న, న్ననుచు భుజంగాస్త్ర మేయ నది యరులకు గ్ర
క్కునఁ బాదబంధ మొనరిం,చిన ముంచె నతండు వారి శితవిశిఖములన్. 232

వ. ఇవ్విధంబున. 233

ఆ. నాగపాశబంధనంబుల గుదివడి, వారు వివిధబాణదారితాంగు
లై రథంబు విడిచి రప్పు డాసంశప్తకవ్రజంబు గని త్రిగర్తవిభుఁడు. 234

క. గరుడాస్త్రం బేసిన న,చ్చెరువుగ గరుడములు గవిసి చీరెం జంచు
స్ఫురణము మెఱయఁగ వెస న,య్యురగాత్మకబంధ మూడ నుర్వీనాథా. 235

క. తనకడిమి బంధమోక్షము, గనినరథికకోటి గడఁగి గాండివిపయి నే

---

1 జేడ్వడి. 2 బలుబండి కండ్లును బట్టి తొలఁగ.

పునఁ దూపులు దొరఁగింపఁగ, ఘనభుజుఁడు సుశర్మఁ డేనెఁ గనదస్త్రమునన్.

చ. అది [1]నరుడెంద మూడుటయు నాతఁడు మూర్ఛ మునింగి తేరిపైఁ
జదికిలఁ బడ్డ నుబ్బి యదె చచ్చె సుశర్మనియేటు దాఁకి బి
ల్లిదుఁ డగుపార్థుఁ డంచు మఱలీలల నార్చిరి నీదుసైనికుల్
సదలను దిక్కులం బరఁగె శంఖముఖోద్భటతూర్యనాదముల్. 237

సీ. అంతఁ దెప్పిఱి విలయాంతకునకైవడిఁ గవ్వడి యేచి మార్గణచయంబు
వెల్లడరించిన బీఱువోయె సుశర్మ యాసేనమీఁద నైంద్రాస్త్ర మక్కి-
రీటి నవ్వుచు నేయ నాటోపమున నది వివిధబాణాకృతిఁ గవిసి నుఱుము
గావింపఁగాఁ బదివేవురు సంశప్తకాగ్రేసరులు దెగటాఱి రప్పా
ఆ. దుక్కి దక్కి తలరి తక్కటియోధులు, చేష్టితంబు లెడలఁ జిత్రరూప
లట్టు లైరి ధూమ మడఁగిన వెలుఁగొందు, ననలుచంద మయ్యె నన్నరుండు.

వ హతశేషులైనసంశప్తకులు చతుర్దశసహస్రయోధముఖ్య లవ్విజయువిజయంబు
సహింపక యొండొరులం బురికొల్పికొని బలంబులకోడం గడంగిన నతం డతి
దారుణం బగురణంబు సేయఁ దక్కటిపాండవులదెసఁ బోరుకౌరవబలంబు దద్బల
శౌర్యంబు లోర్వక భీతిఁ గలంగి పఱచినం గృతవర్మకృపగురుపుత్రకర్ణులు
నులూకసౌబలసుయోధనులు దుశ్శాసనాదికుమారులును బరవసంబు నేసి
యాసైన్యంబు ద్వైన్యంబు వాయ విక్రమించి రట్టియెడఁ గృపునియపరిమితశర
జాలంబు పాంచాలపుంజంబుం బొదివినం గనలి శిఖండి యమ్మహీసురవరుని
మార్కొనియె నయ్యిరువురసమరంబు రామరావణులరణంబుకరణి నొప్పె నట్లు
వోరి పోరి శారద్వతుండు. 239

చ. హరులను సూతుఁ జంపిన నుదగ్రత నాద్రుపదాత్మజుండు వి
స్ఫురితకృపాణచర్మపరిశోభితుఁ డై యరదంబు డిగ్గి స
త్వరమున నేఁగుదేర శరవాహిని పై నిగిడించె నాత: [2]డ
య్యరి వెఱఁ గందుచున్ నిలుచునట్లుగ జోదులు పిచ్చలింపఁగన్. 240

వ. అట్లేచినకృపాచార్యపై నురవడించినధృష్టద్యుమ్నుం గృతవర్మయు ధర్మతనయ
ద్రౌపదేయుల నశ్వత్థామయుఁ గవలం గురుపతియును వృకోదరుం గర్ణుండునుం
దలపడి నిలువరించి రగ్గాతమునుండు శిఖండిపలక పటీయలు నేసిన నతండు దొరలక
కేవలకరవాలంబున విక్రమింపం గడంగిన నయ్యతిరథుండు. 241

క: వాలికతూపులు మేనం, గీలుకొలిపి నొంపఁ గని సుకేతుఁడు బాణ
జ్వాలలు నిగుడ నడరి యా,భీలత నాకృపునితోడఁ బెనఁగె నరేంద్రా. 242

తే. తనకు నెడ సొచ్చి యిట్టు లతండు పెనఁగ
ద్రుపదనందనుఁ డల్లన తొలఁగి పోయె

---

1 నరుమేన నాటుటయు. 2 డయ్యర.

నాసుకేతుండు గృపునిమై నాడ నిరువ
దాఱుశరములు వఱపి రయంబు మెఱయ. 243

వ. ధనువు దునిమి యొండుకోదండం బెత్తిన నదియును ఖండించి. 244

క. తోడన హయసూతుల నో, గాడఁగ నేయుటయు నతఁడు గనలుచు బలువిల్
క్రీడయపోలెం గొని మే, ల్గాడఁగ నిగిడించెఁ ద్రిదశనారాచంబుల్. 245

కృపాచార్యుండు సుకేతుం డనుపాంచాలకుమారునిం బంపుట

తే. అట్లు నొప్పింపఁ దూఁగాడునాసుకేతు
కంధరము మెఱుఁగారెడు కత్తివాతి
దొడ్డతూపున నేపునఁ ద్రుంచుటయును
శిరము ధర డొల్లెఁ గుండలస్ఫురణ మెఱయ. 246

వ. ఇట్లు సుకేతుండు సచ్చిన నతనిమూఁకలు విచ్చె ధృష్టద్యుమ్నుండు గృతవర్మ
యుం బోరునెడ ధృష్టద్యుమ్నుండు గృతవర్మవక్షస్థలంబు విశిఖనవకంబున
నొప్పించుటయు నప్పాంచాలవరు నతండు సూతకేతుహయస్యందనసమేతంబు
గా నిబిడశరజాలంబునం బొదివిన నవ్వీరుండు బలాహకపిహితమూర్తి యగు
మార్తాండు ననుకరించి తాను సైంధవవధదినంబునం బౌరావతవర్ణంబు లగు
రథ్యంబు లగ్గురునరుణాశ్వంబులఁ బెరయం బఱపిన నెఱుంగున. 247

తే. అలిగి నొగ నొగతోఁ దాఁక నతిరయమునఁ
దేరు వఱపి కృపాణప్రదీప్తపాణి
యగుడు గద వుచ్చికొనియును నలుము లేక
చలము డిగఁ ద్రావి కృతవర్మ యిలకు దాఁటె 248

వ. అక్కుంభసంభవుచందంబు గాక వంచకుం డై యప్పరుసున నబ్బలుమగండు
దొలంగిన నయ్యరదంబుమీఁదికి లంఘించి యాధృష్టద్యుమ్నుండు. 249

క. ఆరథికు నచటఁ గానక, సారథితల దునుముటయును సంతసమునఁ బొం
గారి తనశబ్ద మిచ్చి మ, హారవమున నిక్క డిక్క డనియె నతండున్. 250

చ. విని కృతవర్మ గాంచి పటువిక్రమ కేలి యొనర్ప నాత్మవా
హనమున కేఁగి యేచి ద్రుపదాత్మజుఁ డాతఁడు లోను గాఁగ న
మ్మొనఁ గలమేటిజోదులసముద్ధతి యే డ్డెఱ నిల్వరింప వి
ల్లొనెఁ బటుశౌర్యశోభితబలుం డగునయ్యదుముఖ్యుఁ డొక్కఁడున్. 251

వ. అట్టియెడ నొక్కరథికుండు రయంబున నిజరథంబుమీఁదికిఁ గృతవర్మం దిగిచి
కొని యనికిం దొలంగం గొనిపోయెఁ బాంచాలోత్తమునుండును దనమునుము
బలంబు గలంగం బరాక్రమించు చుండె. 252

సీ. ధర్మపుత్రుఁడు గురుతనయుతోఁ బెనఁగుచో బాసట యై శినిపౌత్రుఁ డడరె

నాయిద్దఱును ద్రౌపదేయులు వెఱఁగందునట్లు వారలను సైన్యంబుఁ బొదివి
బహుళాంధకార మాపాదించి యమ్మేటివిలుకానిసాయకవితతి నింగి
ఘనమయంబుగఁ బర్వ జననాథ వా రల్గి యొక్కొక్కరుం డనేకోగ్రబాణ
ఆ. నిహతుఁ జేయ నతఁడు ప్రహసితవదనుఁ డై, యొకని నొకని బహుసముజ్జ్వలాస్త్ర
విద్ధుఁ జేసి కడఁగి వివ్వచ్చుకొడుకుచా, పంబు దునిమెఁ గ్రూరభల్లనిహతి. 253
క. ధృతి నొండువిల్లు గొని యా, శ్రుతకీర్తి దదీయతనుపు పొనిపెం బ్రదర
త్రితయంబుఁ గనలి యాతం, డతనిం దత్పార్శ్వచరుల-నమ్ములమున్చెన్. 254
క. ముంచుమహోద్ధతి యాలో, కించి దనదుచూడ్కి దట్టకెం పెసఁగం గో
పించి శరనికరములు గు, ప్పించుచు ధర్మజుఁడు గవిసె భీషణభంగిన్. 255
చ. కదిసిన నమ్మహాభుజుఁడు గార్ముకముం దునుమాడి మూఁడు బె
ట్టిదపుమెఱుంగుతూపులఁ బటిష్ఠత సూపిన నాన్నపాలుఁ డు
న్మదుఁ డయి మేటివింట బలుమార్గణముల్ వెస నేసె మూఁడు న
ర్వాదియును నద్ధరామరునిపై శినివంశవరుండు దోడ్పడన్. 256
వ. ఇట్లు ప్రాపై కడంగి. 257
ఆ. అర్ధచంద్రబాణహతి గురుపుత్రుని, ధనువు శినివరుండు దునుముటయును
శక్తి వైచి యతఁడు సారథిఁ గూల్చి బల్, వింటఁ గురిసె బహుళవిశిఖవృష్టి.
క. సారథి లేమిని సాత్యకి, తే రిడ్డెఁ దురంగమములు దే రటు వాఁకన్
భూరమణ ధర్మనందను, వారు వొదివి రంపగముల వడి గురుతనయున్. 259
క. భీమాస్త్రశిఖల నశ్వ, త్థామాస్త్రము దహించె ధర్మతనయానుచర
స్తోమాటవి నొకవ్రేల్మిడి, నామెయి జనవిస్మయావహం బయ్యె నృపా. 260
వ. అప్పుడు కురురాజు పాండవుల నాచార్యనందనుచేతం దెగినవారలంగాఁ దలంచె
నంతఁ దటేమి యుధిష్ఠిరుండు ప్రచండకాండంబుల నవ్విప్రవరుం బీడితుం జేసి.
సీ. అలవును వెరవును గలవు కృతాస్త్రుండ వని నిన్ను నెఱుఁగుదు నైన నెల్ల
సొంపు పార్షతునకుఁ జూప నోపినఁ దెల్ల మగు నది య ట్లుండె నరయ నీకు
నెయ్యంబు వాటించునేర్పు గృతజ్ఞత యనునివి లేవు బ్రాహ్మణుఁడు దపము
దమమును గల్గువ ర్తనమున నుండుఁ గా కని సేయునే యెంత యడిచిపడినఁ
ఆ. బడితి గాని యడ్డపడలేవు కౌరవ, కులము నెల్లభంగి గెలుతు మేము
నీవ చూడ ననుడు నావీరుఁ డేమియు, ననక నగుచుఁ బఱపె నంపవెల్లి. 262
వ. ఆవెల్లికి నోర్వలేక యాభూవిభుండు దొలంగ నిట్లంతటిమానిసిం గెలిచినవాఁడై
నిలిచి నిజపార్శ్వంబులమూఁకలం గనుంగొని గురుపుత్రుండు గ్రూరవిహారం
బునను సమరి మెఱసె మారుతితోడం బోరుకర్ణుండు దదనుచరంబు లగుకరూశ
చేదిసృంజయపుంజంబులుం దన్నుం బొదివిన నబ్బలంబునకు బాహుబలంబు
సూపు చుండ సతని విడిచి యాభీమసేనుండు గౌరవసేనపయిం గవిసి కనుపుగొ

పైనారాధేయవృకోదరులమునుములు ధనంజయుమునుముభంగిం బ్రజాక్షయం
బగు చుండె నీదుర్మంత్రంబున ననేకులకుం బొలియ వలసె నయ్యవసరంబున.

సీ. కవలతోఁ బెనఁగెడుకౌరవనాథుఁ డన్నకులునంగంబున నవశలములు
సోనిపి యాసహాదేవు కనకపుసిడము ద్రుంచిన వార లిరువురు నెనిమిదింటఁ
బదితూపులను నొంపఁ బతి రెండువిండులుఁ దునుమాడుటయు నన్యధనువు లెత్తి
యన్నయుఁ దమ్ముండుఁ దన్నుఁ బెక్కమ్ములఁ బొదివినఁ గనలి యాభూవిభుండు
తే. వారి దివ్యాస్త్రములఁ గప్పు ఘోరభంగి
గాంచి జను లక్కుమారులు గాలవశతఁ
బొందుదుర కాఁ దలంప నప్పుడు గడంగి
యడ్డపడియె ధృష్టద్యుమ్నుఁ డతిరయమున. 264

వ. ఇట్లు పాండవసేనాపతి భూనాథుం దాఁకి యేసిన నతండు. 265

ధృష్టద్యుమ్నుఁడు దుర్యోధనుం దాఁకి విరథునిఁ జేయుట.

ఆ. ఇరువదేనునిశితశరముల నొప్పింప, నలిగి యాతఁ డతనియంగకముల
నటువదేనుతూపు లడరింప నటకె న, క్కొరవేశ్వరుండు గార్ముకంబు. 266

మ. బలువి ల్లుగ్రత నెత్తి యొక్కమొగి నప్పాంచాలవర్యుండు దీ
ప్తులు గ్రమ్మం బదియేనుమార్గణము లాభూమీశుపై నేసినం
గలయం బూచినకింశుకంబుచెలు వంగం బొందఁ దచ్చాపమున్
బెలుచం ద్రుంచి యతండు ఫాలమున గుప్పించెఁ దశోగ్రాస్త్రముల్. 267

క. కాలాయసనారాచము, లోలి నుదుట నాటి యున్న నొప్పారెం బాం
చాలవరుముఖము మధుకర, మాలికచేఁ బొలుచుతమ్మిమాడ్కిం జూడన్. 268

సీ. కనలి యవీరుండు గార్ముకాంతరమునఁ గ్రూరభల్లంబుల ఘోటకముల
సారథిఁ జాపంబుఁ దేరును గొడుగును దునుమాడఁగా భవత్పుత్రుఁ డేపు
గుందక శక్తి [1]నిగుడ్పఁగఁ ద్రుంచె నేడ్తెఱఁ గృపాణము గొన నటుమునేసె
గద యెత్తఁ బఱియలు గావించె నుబ్బి రత్నమయాహికేతువు నటకి వ్రైచె
తే. నిట్లు హయసూతకోదండహీను దళిత, రథుని విగతాతపత్రు నిర్భగ్నశక్తి
ఖడ్గముద్ధరకేతువిఖండితాపి, థానుఁ జేసె నప్పార్షతుం డానరేంద్ర. 269

తే. వికలసాధనుఁ డైనయవ్విభుని నతని
తమ్ముఁ డగుదండధారుండు దనదు తేరి
మీఁద నిడుకొని శత్రుసమీపభూమి
వాయఁ గొనిపోయెఁ జూచి రాధేయుఁ డపుడు. 270

క. శినివంశవరునితోడం, బెనఁగి పెనఁగి యతని విడిచి పెలుచ ద్రుపదనం
దనునిరథమునకు నెదురుగఁ, దనయరదము సనఁగ నిచ్చె ధరణీనాథా. 271

---

1 'నిగుడ్చిన' అనియే పెక్కుప్రతుల నున్నది.

వ. సాత్యకియును శరంబులు గురియుచుఁ దోన తవిలె నుభయసేనాపతు లగు నాసూతనందనధృష్టద్యుమ్న లట్లు దారొక్కనిన నయ్యిరువాగునందు నొక్క రుండైన నోల మాసగొనక కడంగినం బోరు ఘోరంబయ్యె నట్టియెడఁ బాం చాలకుమారులు వ్యాఘ్రకేతు సుశర్మ శుక్ల చిత్రోగ్రాయుధులును జయ రోచ మాన సింహసేనులును బలుదేరులమొత్తంబులతోఁ దన్నుం గవిసిన గర్ణుం డయ్యెనమండ్రువీరుల - నెనిమిదిభల్లంబులం దునిమి తత్సహచరుల బహు సహస్రరథికుల సమయించినం జేదిగధికప్రవరులు జిష్ణు జిష్ణుకర్మ దేవాపి భద్ర్ర లును దండ చిత్ర చిత్రాయుధులును హరి సింహ కేతు రోచమాన శలభులును సబలంబుగాఁ దలపడిన [1]నాపదునొక్కంద్ర నొక్కపెట్ట బెట్టిదంపుటంపఱిపా లుచేసి మతీయును బిరుదు లయి పయిం బడినదొరలను వారిపరివారంబులను వసుధం గూల్చియు నలంచియుఁ గలంచియుం గడిమిమెఱయుచు నిట్టిచందంబు భీష్మద్రోణులయందుఁ జూడ మని జనంబులు వెక్కసపడ వివిధసమరవిహారంబు సలిపి వెండియు. 272

సీ సింహంబుబారిఁ జొచ్చినగజంబులభంగిఁ బులి కగ్గ మైనజింకలవిధమున
జ్వలనంబుఁ గిట్టినశలభంబులట్లుఁ బాంచాలయోధులుఁ జేదిసైనికులును
దనుఁ దాఁకి పొలియ రాధాతనూభవుఁ డనిఁ దనివోక ధర్మనందనునియున్న
చక్కటి కడర ధృష్టద్యుమ్నుఁడును ద్రౌపదీపుత్రులును సహదేవుఁడును శి
తే. ఖండియును సాత్యకియు నకులుండుఁ జేయఁ
గలమహీశులుఁ బొదివి రక్కర్ణ నతఁడు
పెక్కుపాములు వొదివినఁ బెనఁగుగరుడు
ననువు దోఁపఁగఁ బోరాడె మనుజనాథ. 273

వ. ఆసమయంబున భీమసేనుబారిం బడినకౌరవసైన్యంబునం బ్రబలచతురంగంబు లొక్కమొగిఁ బడలువడి రణాంగణంబు [2]మూసికొనియెం బెఱమూఁకలు వెఱఁగునం జె య్వేది కర ళ్లడంగినమున్నీటియ ట్లుండె గాండీవి సంశ స్తకుల నసేకుల మేటిమగల గీటడంచి హతశేషం బగుబలంబు విచ్చుటయు వాసుదేవు నాలోకించి. 274

ఆ. అమరులకు నజయ్యు లగునట్టసంశ స్త, కులు మదీయబాణ ఘోరభంగి
కోహటించి పాఱు చున్నారు భీమునిఁ, మునుము కౌరవులును మొనయ లేరు. 275

క. కర్ణుం డొక్కరుఁడును సము,ద్కర్ణుం డై సిడము మెఱయఁ దిరిగి బలువిడిఁ
ఘూర్ణితము సేసె మనసై, న్యార్ణవమున మంథనగము ననువమరంగన్. 276

చ. అరదము వోవ నిమ్ము రయ మూరఁగ నాతనిదిక్కు నావుడు

---

1 నాపదునొక్కళ్ల. 2 ముసురుకొనియె; - ముసుంగువడియె.

ద్దరహసితంబుతో నలిననాభుఁడు భీమునిచేతఁ బోదు నీ
శరములవేఁడిఁ గౌరవులసంగరవాంఛ యడంపు మన్న న
న్నరుఁడును నియ్యకొన్నఁ గురునాథునియోధులు బెగ్గడిల్లఁగన్. 277

ఆ. అమ్మురారిధవళహయములు మెఱయ న, ద్దిక్కు సత్వరముగఁ దేరు వోవ
నిచ్చుటయును జూచి విచ్చె నబ్బలము సిం,గంబుఁ గనినలేడిగమియుఁబోలె.

వ. అప్పుడు నీకొడుకు సంశప్తకులం బురికొల్పిన రెండువేలరథంబులును మున్నూ
తేనుంగులును జతుర్దశసహస్రతురంగంబులును లక్షద్వయపదాతులును నప్పా
ర్థుపయిం గవిసిన నతండు శింజినీటంకారంబునం బటుశరాసారంబున నింగినించి
పదివేవు రుద్భటక్షత్త్రియులం బొలియించి యక్కలనం గాంభోజబలంబు దోఁ
చిన నం దుతీకి తదీయసైనికులకరంబులు శిరంబులు నఱికిన నది మహావాత
నిహతవిటపం బైనయాతామంబుచందం బయ్యె నట్టియెడ. 279

క. అడరి సుదక్షిణుతమ్ముఁడు, గడువడి నేయుటయు నతనికరశాఖలు గ
వ్వడి యర్ధచంద్రశరముల, వెడందతూపున శిరంబు వ్రేల్మిడిఁ ద్రుంచెన్. 280

క. యవనశకసైన్యములు పైఁ, గవిసినఁ దద్రుధిరజలము గాలువ లై పా
అ వెసం బఱపెను వివిధా,స్త్రవితానము లక్కరీటి ధరణీనాథా. 281

మ. కని సంశప్తకు లేచి యొక్కమొగి నాకాంతేయునిం జుట్టు ము
ట్టిన సేనాంగచతుష్టయాంగములు ఖండీభూతముల్ సేసె నా
తనిబాణోత్కరవేగ ముత్కటమరుత్సంక్రీడజీమూతపా
టనముం జేసినభంగిఁ జిత్ర బలగాఢస్ఫూర్తి శోభిల్లఁగన్. 282

క. హరి వెరవున ధవళాశ్వ, స్ఫురణమున రథంబు మెఱయఁ బొలు పారెడున
న్నరునత్యద్భుతవిక్రమ, పరిణతి సూడఁ గనుదోయి పదివేల్ వలయున్. 283

క. ననుబోఁటుల మనములు మె,చ్చునఁ గరఁగె ననంగ నేల సురతతి గృష్ణా
ర్జునులం గని దుందుభిని,స్వనములతోఁ గురిసె విరులవాన వొగడుచున్. 284

వ. అయ్యవసరంబున నశరీరవాణి యయ్యిరువుర నుద్దేశించి యఖిలజనంబులు నా
కర్ణింప వీరు చంద్రార్కులం గడచినకాంతిదీప్తుల నుల్లసిల్లెదరు తొల్లి యేకర
థస్థు లైనబ్రహ్మేశానులవిధంబున వెలింగెదరు గంటిరే వీరలు పరమమును లగు
నారాయణుండును నరుండును జుండీ యనియె నిట్లు మహనీయాశ్చర్యంబులు
గనియును వినియును మాత్సర్యధుర్యం డగునాచార్యనందనుం డరిగి యమ్మ
హత్తుల మార్కొని మార్గణోజ్జ్వలం బగుదక్షిణకరంబున నాఫల్గునుఁ బిలిచి
హసభాసితముఖుం డగుచుఁ గుపితుం డగునతని కిట్లనియె. 285

అశ్వత్థామ యర్జునుం బేర్కొని మార్కొని సంగ్రామంబు సేయుట.

క. ననుఁ దగియెడునతిథిం గా, మనంబునఁ దలంచి నీవు మన్నించెదవే
నిని వచ్చెద నీపాలికి, నసహ్య సంగ్రామ మొసఁగు మాతిథ్యముగన్. 286

ఆ. అనినఁ గృష్ణుఁ జూచి యర్జునుఁ డాచార్య,తనయు గెలువ కునికి ధైన్య మిపుడు
సమయఁ జూడ వలయు సంశ ప్తకులను నీ, మనసువచ్చుపనికిఁ బనుపు మనుడు.

ఉ. తేరు మురారి ద్రోణసుతుదిక్కు నకుం జన నిచ్చి మేలుమేల్
[1]పోరు ఋణంబు దీర్పు కురుభూపతికిఁ నరబాహులీలకు
నైరణ గల్గి నిల్వ మనినఁ విని యట్టుల కాక యంచు న
వ్వీరుఁడు షష్టిబాణముల వెన్నుని నేసె నుదగ్రుఁ డై వెసన్. 288

ఉ. అమ్ములు మూఁడు పార్థుతను వాడఁగ నేసినఁ ద్రుంచి వైచెఁ జా
పమ్మతఁ డమ్మహాద్విజుఁడు భారవహా మ్మగునొండువిల్లు శీ
ఘ్రమ్మున నెత్తి చేతులను గాళ్లను మోమున వింటికొమ్మునం
గ్రమ్మినభంగిగా [2]శితశరప్రతతుల్ వడి నించెఁ బైపయిన్. 289

క. కడుఁ బెక్కు వేలు దూపుల, వడిఁ గృష్ణార్జునుల సరభవాహంబుగ నె
క్కుడుమదమునఁ బొదివినఁ జె, య్వడలి వెఱఁగుపడిరి వారలిద్ధఱు నధిపా.

వ. ఇవ్విధంబున వివిధవిశిఖజాలంబులఁ గాలునే యూర్వరా కుండఁ గప్పి యార్చి
న నప్పార్థుం డతనిచేతఁ దనవిక్రమం బపహృతం బయ్యె నని తలంపఁ దత్తై
న్యంబున హాహాకారంబు లెసంగం జారణసిద్ధగణంబు లట్లు నిశ్చేష్టితు లైన
యాలోకరక్షకుల నాలోకించి లోకంబులకు బ్రదుకు గలుగునో యని పలుక
నప్పద్మనాభుండు గనలి యక్కవ్వడి నుద్దేశించి. 291

క. గురుసుతుఁడు నిన్ను మిగులుట, గర మాశ్చర్యంబు ముష్టి గాండీవము దాఁ
దిర మయి యుండదో బాహుల, వెరవుబలువు గుందెనో వివేకింపు మెడన్.

క గురునికొడు కనుతలంపునఁ, బరుసఁదనంబునకుఁ జొరక భంగపడితో యు
ద్ధరతఁ గడుఁ జెడియె ననవుడు, [3]సరోషసంరంభుఁ డై విజయుఁ డాతనితోన్.

క. వేసఁ బెక్కమ్ములు మనపై, ముసుఁగువడం బఱపి యతఁడు మురభంజన సం
తస మందెడు నింతన యేఁ, గసి మసఁగెదఁ జూడు నన్ను గాండీవంబున్. 294

మ. అని భల్లప్రకరంబులన్ గురుతనూజాస్త్రప్రతానంబుఁ ద
ద్ధనువుం గేతువు నాతపత్రమును జిత్రస్ఫూర్తిఁ దున్మాడి గ్ర
క్కున నవ్విప్రుఁడు శక్తియున్ గదయు నుక్కుం దాల్మియుం దోఁప నె
త్తినఁ దోడ్తో నవి ద్రుంచి వైచె సమరస్థైర్యాభిరామాకృతిన్. 295

ఆ. ఇట్లు ద్రోణసుతుని యేపు పార్థుఁడు దుహి,నంబుఁ జెఱుచునినువిధంబు మెఱయఁ
జెఱచె నంతఁ బొదివె నుఱక యారథికు సం,శప్తకవ్రజంబు సరభసముగ. 296

క. ఎందఱు వొదివిరి వారల, కందఱకును దమక తమక యర్జునచటుల
స్యందన మెదు రైనట్లు మ,దిం దోఁచెఁ దదీయబాణతీవ్రబహులతన్. 297

---

1 పోర ఋణంబు. 2 శితశరంబులు వే నిగిడించెఁ బై. 3 సరోషుఁ డై క్రీడి యనియెఁ జక్రాయుధుతోన్.

క. అప్పుడు గురుతనయాగ్రం, గప్పఁగ వజ్రోపమానకాండములు వెసం
గుప్పనఁగఁగార వఱిప నరుఁ, [1]డప్పరుసఁదనమున కోర్చి యతఁడుఁ బెనంగెన్. 298

వ. అట్లశ్వత్థామ పెనంగు చుండ సంశ్ప్తక[2]వ్రజంబునందు. 299

క. చేతులు దలలును బహువిధ, హేతులఁ దునియలుగఁ జేసి యిలఁ దొరఁగించెం
జేతులకసి వోవంగ న, రాతులు బెగ్గిలఁగఁ గ్రీడి ప్రకటస్ఫురణన్. 300

క. తురగద్విపరథతూర్య, భరణధ్వజచామరాతపత్రశకలముల్
వొరిఁ బొరి ధరఁ గప్పఁగ నె, త్తురుఁటులు వానిఁ దొలఁగఁ ద్రోచుచు వచ్చెన్. 302

వ. అట్టియెడ. 302

తే. అంగవంగనిషాదకళింగబలము, లర్జునునిమ్మోఁదఁ బెల్లుగ నడరుటయును
గురుతనూభవుఁ డతనిని మురవిరోధి, నంపఁ బెనువెల్లి ముంచి బెట్టార్చి పేర్చె. 304

వ. అవ్విక్రమవిశేషంబునకు రోషంబు నొంది. 305

క. అవ్వీరుం డవ్విభుని, క్రొవ్వును నాసైన్యసమితి క్రూరోద్ధతియున్
నివ్వటిల నీక ఖచరులు, నివ్వెఱపడ సమరకేళి నిపుణత మెఱసెన్. 306

వ. మెఱసిన నెఱసినరోషంబున మఱియును. 306

మ. గురుపుత్రుం డసురాంతకుఁ విజయునిం గ్రూరాస్త్రసంతానని
ష్ఠురపాతంబున నొంప నాహరి దదాటోపంబు సైరింప క
న్నరులో నౌషధ మూఁది చేసి తెవులు న్మర్దింప కున్నం దుది
న్భర మై యుండదె యే పడంపుము రిపు న్సంరంభివై నావుడున్. 307

వ. అతండు విజృంభించి గుణంబు సారించి. 308

చ. శిరమునఁ గంఠదేశమునఁ జేతులయందు నురస్థ్సలంబునం
జరణములఁ శరంబులు వెసఁ నిబిడంబుగఁ గీలుకొల్పుచుఁ
వెరవునఁ బగ్గముల్ దునుమ వేగమ యీడ్చెఁ దురంగమంబు ల
గ్గురుసుతు తేరు గయ్యమునకుం గడుదవ్వు దొలంగ భూవరా. 309

వ. ఆభూదేవుండును భగ్నోత్సాహుం డై యల్లన సూతనందనుసమీపంబునకుం
జనియె నప్పుడు శౌరి సంశ్ప్తకసైన్యంబుదెసకుం దేరు నడపుచుం దమసేన
దిక్కుఁ కోలాహలం బాకర్ణించి చూడ్కి యట నిగిడించి యర్జును నుద్దేశించి
వేదండారూఢుం డైనదండధారుండు మనబలంబులం గలంచుచున్నవాఁ డమ్మగ
ధోత్తముండు భగదత్తునంతవాఁడ యతని మడియించి మఱి చేయం గలపని
సూచికొంద మని పలికిన నక్కవ్వడి యెడంబడ నక్కడ కరదంబు వోవ నిచ్చె
నట్టియెడ. 310

దండధారుం డనురాజు వేదండంబుతోడ నర్జునుచేఁ జచ్చుట.

క. పాండవసైన్యంబుల వే, దండంబుల ఘోటముల రథంబుల భటులం

---

1 డప్పరుసన కోర్చి యప్ప డతఁడు. 2 సైన్యంబునందు,

జండగతి మగధపతి నిజ, శుండాలముఁ బఱిపి యేపుఁ జూపి తెరల్చెన్. 311

వ. అవ్విక్రమవిహారంబు వీక్షించి. 312

తే. మాగధునికో ల్లలకుఁ గాక మనబలంబు
వితీగెఁ బొద పొద మని తాఁను దటేమెఁ దేరు
హరియుఁ బఱపంగ నర్జునుం డడ్డపడియెఁ
జండచేష్టితోద్దండవేదండమునకు. 313

క. అగ్గలిక దండధారుఁడు, దిగ్గజనిభనిజగజంబుఁ [1]దీవ్రత మెఱయ
ఖడ్గజుఁగఁ బఱిపి హయముల, నగ్గరుడధ్వజుని నరుని నమ్ములఁ గప్పెన్. 314

చ. అలిగి కిరీటి మాగధధరాధిపుబాహులు ద్రెంచి గ్రక్కునం
దలయును ద్రుంచి యేనుఁగు నుదగ్రతఁ బీనుఁగుఁ జేసె నప్డు గొం
దల మొకయింత లేకతనితమ్ముఁడు దండుఁడు డాఁకి తోమరం
బులు వరఁగింపఁ గేలు శిరముం గరటిం దునుమాడె నుగ్రతన్. 315

క. తదనీకంబుగజంబులు, వొదివిన బలుగాలి మేఘములఁ దీవ్రగతిం
జెదరించుపగిది నరుఁ డు,న్మదుఁ డై నలుదెసలఁ దోలె మనుజాధీశా. 316

వ. ఇవ్విధంబున మగధసైన్యంబు మర్దించి సంశప్తకసైన్యంబుపైఁ గవిసి కపికేత నంబుమెఱుంగులు మెఱయ మధుమథనువెఱపున వెలిమావులగతు లక్కజంబు గా నుక్కున బొర్థుం భల్లనారాచప్రముఖప్రదరపరంపరలసొంపును బాహు వీర్యధైర్యంబులపెంపును నిలింపనికరంబు వర్ణింప నందు మహార్ణవంబునం దిరుగుముందరనగంబుచందంబున నిజస్యందనం బొప్ప నప్పటప్పటి కెక్కుడొద వుమదంబునం ద్రిగర్తాదు లగునమ్మార్తకు పైపయిం గ్రమ్మి కురియునస్త్రశస్త్రంబు లు విదళితచ్ఛిన్నచూర్ణితంబులు నేయుచుఁ దదీయగాత్రంబులుం గరటిఘోటక తనువులుం దునియ లయ్యను నుగ్గు లయ్యను బఱియ లయ్యను గుదు లయ్య ను ధరం దొరఁగఁ దామరబావిం గేలి సల్పుసామజంబుచాడ్పున విహరించి యవి హతధృతివ్రతహితు లగునహితుల నత్యుత్తమలోకంబులకుం బుచ్చినం గొంచెపుమూఁక విచ్చినం బెద్ద వెనుకొనక యరదంబు మరల్చి వచ్చునెడ నచ్యుతుం డర్జును నుద్దేశించి భవదీక్షణవిహారస్థలంబు సూచితే యని పలికి వివిధాయుధఖండంబులను వేదండాశ్వరథపదాతిశకలంబులను భూషణాతపత్ర కేతుచామరాంశంబులను జక్కుపెట్టుత్కరాపరిణతం బగురణస్థలంబు సూపె నప్పుడు గొఱప్రాణంబులతో నొఱలుపరతుగద్విరదంబులను గొందఱు దమ వారిం గానక [2]కన్నీళ్లు నించుచు నాలింగనరోదనప్రముఖంబు లైసకరుణాభాష ణంబు లగునవస్థావిశేషంబులం బొందువారలం గృపాళు వై యాలోకించుచు నయ్యిరువురుఁ దమమోహారంబున నెసంగుకలకలంబు విని యుదీర్ణగమనంబు

---

1 దీప్రయమునన్. 2 నీళ్ళిచ్చుచు.

నం జనుదెంచు చుండి రట మున్న కౌరవ్యులమొనయును గర్ణునిమొగ్గరంబు
ను రెండుముఖంబులం బెనంగు చుండి కయ్యంపు[1]టుచితత్వంబునం గలసె
నట్టియెడ రారాజు పురికొల్ప రాధేయునకుఁ బ్రాపయి పులిందబాహ్లీకతేంక
ణాంధ్రభోజానీకంబు గవిసినం గౌంతేయబలంబునకు భరం బగుటయు. 317

మలయధ్వజుం డనుపాండ్యమహారాజశ్వత్థామచేతఁ జచ్చుట.

సీ. పాండ్యుఁ డాసేనలపై బెట్టిబంబుగ నడరి బాహాబల నుక్కఁజముగఁ
[2]బేరిచి పీనుంగు పెంటగాఁ జతురంగముల రూపుమాపె నయ్యలఘుభుజుండు
ద్రోణభీష్ములు దనతోఁబాటి యనుపలుకున కోర్వఁ డచ్యుతార్జునులు దనకు
నెక్కుడు నా విన్ననేవగించుచు నుండు నవ్వీరుఁ డమ్మెయి నాక్రమింపఁ
ఆ. గని కడంగి యొదురు చని గురుతనయుండు
నగుచుఁ బగఱ నీవు మృగకులంబు
గలఁచుహరియుఁబోలెఁ గలఁచెదు నాదిక్కు
మొగము సేసి యనికి మొనయు మనియె. 318
చ. అన విని మేను వొంగ మలయధ్వజుఁ డుగ్రపునారసంబుఁ ద
త్తనువునఁ గ్రుచ్చి మార్వినినదంబు నభంబునఁ బర్వ నంపవె
ల్లి నిగుడఁ జేయఁ దొమ్మిదిశిలీముఖముల్ వెస నస్మహీశుపై
ననిమిషవర్ణనీయగతి నగ్గురునందనుఁ డేసె నేసినన్. 319
వ. అత్తొమ్మిదింటిలోన. 320
క. ప్రతిశరములు పాండ్యమహీ,పతియును [3]బరఁగింప నైదు భగ్నము లయ్యెన్
గతి సెడక నిగిడి రథ్య,ప్రతతి ధరం గూల్చె నాల్గుబాణము లధిపా. 321
తే. మఱియు గురుపుత్రుఁ డేయ నమ్మలయకేతుఁ
డాశరంబులుఁ దద్ధనుర్జ్యాలతయును
దునిమెఁ దునిమిన నతిరయంబున నతండు
నారి సంధించి యమ్ముల నభముఁ గప్పె. 322
వ. అప్పాండ్యమహీపతి పరివారసామర్థ్యంబున రథ్యవంతుం డయి వాయవ్యా
స్త్రంబున నయ్యంపపరంపరఁ బ్రతిహతంబు సేసి తదీయచక్రరక్షకులం దెగ
టార్చి యార్చినం గెరలి యగ్గురునందనుం దత్సహచరుల నుఱుమాడి రత్న
మయాగురుచందనసుందరం బైనమలయగిరిప్రకారంబునం బొలుచుకేతనంబు
గూల్చి గుఱ్ఱంబుల గీ టడంగించి సూతుప్రాణంబులు గొని చాపంబు ద్రుంచి
తేరు దుమురు సేసి యతండు వొలి వోనిపౌరుషంబునం బ్రయోగించునస్త్ర
శస్త్రంబుల నుఱుక నఱకి యగ్గ మై యున్నను గయ్యంబువలనివేడుక నతని
సమయింప నొల్లక యరవాయి గొనినయాలోనఁ బతితయోధం బైనసుకల్పిత

---

1 టుచితంబునం. 2 బేర్చినఁ బీనుంగు పెంట మై...రూపుమాసె. 3 నడరింప నేను.

మాతంగంబు నెక్కి గిరిశిఖరంబు నలంకరించుకేసరియ ట్లొప్పి యాద్రవిడే
శ్వరుండు సామజంబు నుద్దామగతిం దటీమి భీమాభిరామం బైనతోమరంబు
వైచిన మణిగణోజ్జ్వలం బైనయాద్రాణిశిరోభూషణంబు ధరణింబడినఁ ద్రొ
క్కంబడినభుజంగంబుపోలికం-గనలి యబ్బలుమగండు తత్పార్శ్వవర్తుల నార్వుర
రథికవరులఁ దద్వేదండంబుతుండంబును జరణచతుష్టయంబును నమ్మేదినీపతి
పాదంబులుఁ గరంబులు శిరంబును నతితీవ్రభల్లంబులం దునుమాడిన నద్దిక్కు
మూఁకలు విచ్చెం గురుభూవరుం డమ్మహీసురవరుం జేరఁ జని యగ్గించె నప్పుడు.

క. నిలు నిలు మని తమమూఁకల, నిలిపి వృకోదరుఁడు గవిసె నీబలములపైఁ
దలకొని ధృష్టద్యుమ్నా,దులు సంరంభోద్భటముగఁ దోడ్పడి రధపా. 324

క. [1]వారలవడి కోర్వక య,క్కారవసైన్యంబు దెరలఁ గర్ణుఁడు దర్ప
స్ఫారత నదల్చి నిల్చి యు,దారగతిఁ వైరిరథికతతి మార్కొనియెన్. 325

వ. అతనికి బాసట యై యడరినయశ్వత్థామచేతం బలువురు పాంచాలురు వొలిసిరి
కృష్ణుండు గ్రీడికిం బొండ్యమహీపతి సమయుట సూపి సమీరసందనకర్ణాదు
లగునిరువాఁగురథికులపరాక్రమంబును వేఱువేఱ నిరూపించి చూపిన నతండు
ను రథంబు మనసేనలోనికిం బోవ నిమ్మనిన నతం డట్ల చేయ నుబ్బినపాండవానీ
కంబునకును రాధేయగురుపుత్రులరభసంబునం బేర్చినమనమొనకును సంకుల
సమరం బయ్యె నం దాకర్ణునకు ధృష్టద్యుమ్ననకుం బరస్పరశరకర్తనంబును
నితరేతరచ్ఛత్ర కేతుఖండనంబును ననోన్యవర్మవిదారణంబును మిథశ్శరీర[2]పా
నంబును నగుసంగ్రామంబు సెల్లె నట్టియెడ నాసూతనందనునకుం దలకడచి
గురునందనుండు ద్రుపదనందనుం గవిసి బ్రహ్మఘ్ను నిలు నిలు మేను గలుగ
నెట్లు బ్రదికెద వని పలికి వెండియు. 326

క. మాతండ్రియెడం జేసిన, పాతకము గతంబు గాఁగఁ బొంచాలనికృ
ష్ణా తునిమెద ననుఁ నరుఁ డిట, యే తేరక యున్నఁ బాఱి కీవు నిలిచినన్. 327

వ. అన విని ధృష్టద్యుమ్నుం డతని కిట్లనియె. 328

క. మీతండ్రి [3]కుతికి నటికిన, హేతియ నీకొఱకు ననిచి తిపుడ నటుకుదు
నీతులువపలుకులకు నీఁ,డై తోఁచినయుత్తరంబు నడియె దురాత్మా. 329

వ. అని యంత నిలువక. 330

తే వినుము బ్రహ్మఘ్నుఁ డన నీకుఁ జనునె బ్రాహ్మ
ణబ్రువఘ్నుఁడ నై సమున్నతి వహించు
ననుఁ గిల్బిషపరుఁ డనునిన్ను జనకు
కడకుఁ బుచ్చెద వేగిరపడక నిలుము. 331

---

1 వారలయురవడి కోర్వక, కారవ. 2 శాంతనంబును. 3 కోర్కి నటికిన, హేతియ నీ కొఱకియును నిప్పుడ నటుకుదు; హేతిన నీవైనకోర్కి సిపుడ నటుకుదుదు.

వ. అనియె న ట్లయ్యిరువురు నొండొరులం బరుషంబులు వలికి తలపడి వియ
త్తలంబు విశిఖశిఖాకలాపంబులం గప్పిరి రాధేయుండు యుధామన్యును త్త
మాజోద్రాపదేయశ్రేనేయులను మఱియుంజేయంగలపాండవపాంచాలయోధు
లను బొదివి భండనంబు సేయుచుండె నాధృష్టద్యుమ్నుండు గురుపుత్రకోదం
డంబు దుండంబులు సేసినం గుపితుం డై యొండువిల్లు గొని యవ్వీరుండు. 332

క. సూతతురంగస్యందన, కేతనచాపములు నటికి కేలిమెయిన్
గైతోరఁగ నేసెఁ దోడ్తో, నాతతశక్తియును గదయు నతఁ డెత్తంగన్. 333

వ. అప్పాంచాలోత్తముండు వాలునుం బలకయుం గొని కవియం గడంగిన నవి
యును దుమురు నేసి పెల్లేసి పడ కున్న నశ్వత్థామ వేగిరపడి వెఱఁ గందుచు
చేతిబాణాసనంబు విడిచి కృపాణంబు గొని భుజంగంబుదెస కడరువిహంగపతి
విధంబునఁ జనుట సూచి సవ్యసాచితో శౌరి ధృష్టద్యుమ్నుండు గురుపుత్రుబా
రిం బడియెం గావ వలయు ననుచు నద్దికుఁ గూపిన నతండు సత్వరుండై యవ్వీ
రుం డాద్రుపదపుత్రుం గవిసినఁ గొలందిఁ గ్రూరంబు లగునారాచంబులు గుప్పిం
చుచు నొప్పించిన నమ్మహాసురవరుం డయ్యుత్సాహంబు వదలి మరలి యరదం
బున కరుగ సహదేవుండు దనతేరిపైకి నప్పార్షతుం దిగిచికొని తొలంగం గొని
పోయె నక్కుంభసంభవసంభవుం డగ్గాండీవి మార్కొని పెనంగి బెట్టిదంబుగాఁ
గనుకనిం డాఁకి యతండు నాటినసునిశితశరంబున సోలె సారథి రథం బొండు
వలనికిం దోలె నర్జునుం డట్లు నిజసేనానాథు రక్షించి ద్రోణిమదం బడంగించుట
గనుంగొని కౌంతేయసైనికులు సింహనాదంబులు సేయ నక్కడ నిస్సాణాదుల
నాదం బెసంగి నింగి నిండిన. 334

తే. సూతసుతుఁడు ధనంజయుఁ జూచి రోష
కలుషితాత్ముఁ డై తలపడఁ దలఁచె నపుడు
తత్క్షణమున సంశప్తకతతియుఁ దోఁచె
రెండుఁగని యిట్టు లనియె నాక్రీడి హరికి. 335

వ. కర్ణుండు మనల మార్కొనం గడంగెడు సంశప్తకులు గ్రమ్మఱి[1]ం బొదివిరి కర్ణు
చేతం దగులువడితిమేని సంశప్తకుల కోహటించినవారమగుదుము వారలదిక్కు
దేరు మోవ నిము. 336

చ. అన విని యట్ల చేసె నతఁ డర్జునుఁ డారిపుకోటి ముట్టి యే
పున నుఱుమాడు చుండెఁ గురుభూవర యప్పుడు ధర్మసూతనం
దనులు సముద్ధతిం గడఁగ దండడి క్రొత్తగ వారిసేనయున్
మనమొనయుం బెనంగె నుభమారహితం బగువిక్రమంబునన్. 337

ఉ. సంగర మేను బెక్కుదివసంబులు సూచితిఁ గాని యెప్డు నా

---

1 నినికిఁ బొడమిరి కర్ణు.

భంగి ముసుంగ దచ్చెరువుపాటునఁ జి త్తము వోరు చున్కి-యో
త్రుంగుచు నున్కి-యో [1]యెఱుఁగఁ దూలక పైపయిఁ గ్రమ్ముఁ గూలు నే
నాంగము లందు నిందుఁ గలహాంబుమహోగ్రత యేమి-చెప్పుదున్. 338

అ కర్ణుఁడు పాంచాలసైన్యంబు సైన్యంబు నొందించి విజృంభించుట.

తే. అందుఁబాంచాలవీరుల నశ్వసూత, రథసమేతంబుగా నంగరాజు దర్ప
మెసఁగ నేవురఁ బదువుర నేడ్వురను మ, హాస్యమార్గణములఁదునుమాడెనధిప.
క. పదపడి పాండవయోధు, ల్వాదివినఁ బెనుఁదుంగమఁడువులో గజపతి యు
న్మదవృత్తిఁ గేలి సలుపుచు, గిది నాతఁడు [2]వోలె సురలు గీ ర్తన సేయన్. 340
వ. అట్టియెడ. 341
చ. ద్రుపదతనూజులుం గవలు ద్రౌవదిపుత్రులు శౌరితమ్ముఁడుం
గుపితమనస్కు లై బలుపుఁ గో ల్తలఁ దాఁకి రతం డదల్చి యు
గ్రపురభసంబునఁ శరపరంపరలం బరఁగించెఁ గౌరవా
ధిపుహృదయంబు మోదమునఁ దేలఁగ నందఱియంగకంబులన్. 342
వ. వారలపై నక్కురుభూనాథుం డేనుఁగుకయ్యంబునకు వెరవు గలకళింగవంగాంగ
మగధసుహ్మపౌండ్రాదిదేశంబునబలంబులం గవియించిన నవి తదీయచతురంగ
బలంబుల మట్టి మల్లాడి చిత్రవధవిహారంబు సలుప నగ్గజప్రధాననేన లగ్గలికం
జించి చెండాడుచు నాదండిమగలును జేకితానప్రభద్రకులును రౌద్రరసంబునం
బెనఁచినం గనుంగొని మదంబునం బొదలి యుత్తరించి యురవడించిన. 343
శా. వంగాధీశుఁ గరీంద్రుతో [3]నడఁగ గర్వస్ఫూర్తి శైనేయుఁ డే
యం గేలీగతి మాద్రిలేఁగొడుకు పౌండ్రాధీశ్వరుం గిట్టి యా
భంగిం గూల్వఁ దదగ్రజుం డటుల దర్పం బొప్ప సుహ్మాధినా
థుం గోపంబునఁ ద్రుంప నేచెఁ గరటిస్తోమంబు లంతంతకున్. 344
క. వినుమ ట్లేచి నకులుఁ బొది,వె నుదగ్రధ్వని ననేకవేదండము లం
దెనిమిదిటిఁ గూల్చె ప్రాణము, లెనిమిదియెనిమిదులఁ దమ్ముఁ డేడ్తెఱ నధిపా.
క. ఆధృష్టద్యుమ్నాదులు, గ్రోధాంధత నడరి యేనుఁగుల నస్త్రహతిన్
వ్యాధూతములుగఁ జేయుచు, రాధేయుం గదియ సంగరము వేర్చె నృపా.
వ. ఆసమయంబున శోణితంబు పెల్లున ము న్నెగసినరేణు వడంగిన నిరువాఁగు
సైనికులును దమతమయడియాలంబులతోడిగొడుగులును సిడంబులును బెద్ద
యు మెఱసి పెనంగుచుండ సంశ్లిష్టకసంచయంబు గించిదవశిష్టంబుగా నష్టంబు
సేసిన సవ్యసాచికి శౌరి యక్కారవపాండవబలంబులపోరు సూపి యప్పుడు దు
ర్యోధనుండు దనయందుఁ జేయంగలవారును దానును ధర్మనందనుం బట్టు
తలంపున బెట్టు పొదువుటయు నమృతంబున కాసపడి యడరుననురుల మరల్చు

1 యనఁగఁ. 2 దోలె. 3 నడవ.

శక్రాగ్నులచందంబున భీమసేనుండును సాత్యకియుం బ్రతిహతులం జేయుట
యు నంత నిలువక యక్కురవిభుండును గర్ణకృపాశ్వత్థామలును నుద్దా
మగతి నయ్యిరువురశరజాలంబుల నమ్ముల జడియుచుం గసిసి యక్కొంతే
యాగ్రజుకంకటంబు ద్రుంచివైచుటయుఁ గన్గొనుత్సాహంబునం గడంగుధా
ర్తరాష్ట్రులసింహనాదంబులకుం దెరలక మరుత్సుతుండు మండలప్రచారుం
డగుటయు నాసూతనందనుండు మొద లగునమ్మేటిమగలమార్గణమ్ము లమ్మను
పతిపైఁ బఱఁగుటయు నకులసహదేవసాత్యకిధృష్టద్యుమ్నద్రౌపదేయప్రభృతు
లైనపాండవేయపాంచాలాదియోధులం గలంచి యక్కర్ణుండు కమలాకరంబు
నం గేలిసలుపుకుండాలంబులీల నటించుటయు నవ్వీరుం డగ్గలిక నక్కవ్వడిరాక
గోరి కపికేతనం బాలోకించుటయుం గలిగినయప్పరిపాటి యంతయు నేర్పడం
జెప్పి యారాధేయురభసం బుగ్గడించి మఱియు ని ట్లనియె. 347

క. నినుఁ దలపడఁ జూచినయా,తనియే డ్తెఱ మంట సొరఁగఁ దలఁచుమిడుతయు
బ్బున కెన యై నాకుం దో,చినయది మ్రుందింపు మితని శితవిశిఖములన్. 348

వ. అని పలికి యతని కప్పుడు దోడ్పడ నుత్సహించుభవత్సుతు నుపలక్షించి బీభ
త్సునకుం జూపి. 349

ఉ. ఇత్తఱిఁ ద్రుళ్లి సూపి నిను నేపున మార్కొని గెల్తు నట్ల తలం
పెత్తి సుయోధనుం డదె యహీనబలంబులఁ గూర్చెఁ గర్ణుతో
మత్తగజంబులీల నెలమామిడిఁ గూల్చినభంగిఁ బొండుపు
త్రోత్తమ వీనిఁ గూల్పు మతఁ డొంటిగ రాజ్యము నీకుఁ జేకురున్. 350

వ. అనునవసరంబున. 351

మ. సమదాటోపత వాయునందనుఁడు ధృష్టద్యుమ్నశైనేయు లే
కమనోవృత్తిఁ గడంగి త్రోసడర దోర్దర్పంబు శోభిల్ల శౌ
ర్యము సొం పార నిలింపకోటి వొగడఁగ రారాజుసైన్యంబు లో
కొకమొగిం బెల్లగిలంగ బెట్టడరె సక్రోధాంతరంగంబుతోన్. 352

క. అడరి పటుబాణజాలం, బడరింపఁగ వారిబలము లధికరయము నె
క్కుడుమనము నొలయఁ బైకొని, బడలువడఁగఁ జేసె నీదుబలముల నధిపా. 353

క. వడిఁ బొదివి భీముఁ డార్చినఁ, జెడ విఱిగినసేన నేమి సెప్పుదుఁ దనదొం
దడిఁ దాన చదిసె వెనుకొను, కడిఁదిమగలచేత గాసి గాదె నరేంద్రా. 354

ఉ. మ్రొగ్గెడువాహనంబులును మోములు వాడఁగ వాహనంబుల
న్డిగ్గి తలంగుసైనికులు నేలకుఁ గట్టపుఁజొప్పు సొప్పడం
ద్రగ్గుసిడంబులుం గులముఁ దన్నుఁ దలంచి యొదిర్చి యొంటిమై
మ్రగ్గెడువాఁడు నై కురుధరావరుసైన్యము రూపు మాయఁగన్. 355

ఆ. పావనికి నిషాదపతినందనుఁడు మాఱు,కొనిన నాతఁ డతనికుంజరంబు
కరముతోఁ దదీయకరములు శిరమును, నఱకె శితశరములు నాలుగింట. 356

క. మూఁ డడ్డ్రౌహిణు లిమ్మెయిఁ, బోఁడిమి నెడి పాఱఁ బవనపుత్రునియెదుర్
వేఁడిమి సూపఁగ నొకఁడు, న్వాఁడిమగఁడు లేఁడ యే మనం గల దధిపా. 357

వ. ఇవ్విధంబున విక్రమించినభీమసేనుబరవసంబును దదీయసైనికులసంరంభంబు
నుం బద్మనాభుండు ఫల్గునునకుం జూపి చెప్పె ననిన విని సంజయునకు ధృత
రాష్ట్రుం డి ట్లనియె. 358

క. నీచెప్పెడుమెయి సూడఁగ, నీచత వాటిల్లె మనయనీకమునకుఁ దా
రేచేటు నెడిరొ కౌరవు, లాచరిత ముపన్యసింపు మంతయుఁ దెలియన్. 359

క. అనవుడు నతఁ డిట్లను న,మ్మనుజపతికి హితులు సెప్ప మానక నీచే
సినదుర్నయమునఁ జేటొం,దెను వగవక రణము వినుము ధీరవిచారా. 360

వ. ఇట్లు భీముకడంక గని కవ్వడి దనమునుముకొంచెపుమూఁకలం దోలి మగిడి
మనసేనల మర్దించుటకుం దమవారిఁ జేరం జనఁ గౌరవపతి యమ్మారుతి
మార్కొ-ని.

దుర్యోధనుండు భీమసేనుం దలపడి పోరుట.

తే. ఎందు వచ్చెదు నిలు నిలు మేను గలుగఁ, గడిమి నెల్లునె నీకు నీక్షణమ నిన్ను
నంతకునిపాలి కనిచెద ననుచు రోష,రక్తలోచనరుచుల శరములు వఱపె. 362

క. రాధేయుండు నుదీర్ణ, క్రోధుం డై గర్జతోడిగుణరవము నభో
[1]బాధం బొనర్పఁగా నిజ, యోధులఁ బురికొల్పికొని సముద్ధతిఁ గడఁగెన్. 363

వ. అట్లయ్యిరువురు నుత్సాహంబు వాటించి నిజానీకంబు నిలువరించిన నది పురి
కొని పోరికి నమరుటయుఁ బాండవబలంబును దిరం బయి పెనంగం దొడంగె
నట్టియెడ నక్కడ నిక్కడఁ జేయం గలదొరలు దలపడి యుక్కున నక్కజం
బగుసమరక్రీడ సలిపి రందు. 364

సీ. కర్ణుఁ డేపారి శిఖండిరథ్యముల సారథిఁ గేతువును గూల్చి రయము మెఱయ
విగతాయుధుఁడుబాణవిహతాంగుఁడునుగానుదగ్రుఁడైతఱుమనతండు దొలఁగఁ
బాఱె దుశ్శాసనపార్శ్వతు లొండొరు తనువులు నొంచుచు ననిమిషులకు
నచ్చెరు వగునట్టియని సేయ వారలయనుచరు లెడసొచ్చి పెనఁగి రంగ

తే. రాజసూడఁ దత్పుత్రసారథిశిరంబు, నకులుఁ డొకభల్లమునఁ ద్రుంపఁ జకితమైక
లంగునచ్చటిమూఁకఁ జలంబు మెఱయ,నిలిచె నాసూతసూనుండు నృపవరేణ్య.

వ. అట్లు సారథిరహితుం డైనవృషసేనుండు వేఱొక్కసూతు నమర్చికొని తండ్రి
కిం జక్రరక్షకుం డై నిలిచె నకులుండు నొండుదెస కడరె సహదేవుం డులూ
కుని విరథుం జేసి పఱపె సాత్యకిసౌబలు లనోన్యకేతుపాతనంబును బరస్పర

---

1 వేధి యగుచు నిగుడఁగ నిజ; వీథిఁ బొలుపారఁగా నిజ.

కంటకర్తనంబునుం జేసి రాశైనేయుండు దురంగంబులం జదిపిన నరదంబు డిగ్గ
నుఱికి యోసరించునగ్గాంధారవిభుం గని యులూకుండు. 366

క. మును సహదేవుం డెగవం, జనినప్పుడ యొండువేరు సవరించుకొనం
గనుట నది పేర్చి యతనిం, గొనిపోయెను సంగరమునకుం దొలఁగంగన్. 367

ఉ. అచ్చటిమూఁక నల్లడల నాతురతం జెడి పాఱి భీముచేఁ
జచ్చెఁ గురుక్షితీశ్వరునిసారథి గూలె హయాళి నుగ్గు గాఁ
జొచ్చె రథం బతండు వెఱ సొచ్చి ధరిత్రికి డాఁటి పోయి వె
న్నిచ్చిన నీదుయోధవరు లేడ్తెఱ మారొక్కని రమ్మరుత్సుతున్. 368

వ. యుధామన్యుండు గృపాచార్యుధనువ్రు దునిమిన నమ్మహోత్సుండువేఱొక్కవిల్లెత్తి. 369

ఆ. కేతనంబు గూల్చి యాతపత్రము దును, మాడి సూతుఁ జంప నధికభయము
గదిరి తేరు దాన కయ్యంబునకుఁ దొలఁ, గంగఁదోలె నతఁడు కౌరవేంద్ర. 370

క. శితశరము లుత్తనూజుఁడు, గృతవర్మనిమేన నింతఁ గినుక గదిరి మూ
ర్ఛితుఁడుగఁ జేసె నతఁడు వెస, నతనిం దత్సూతుఁ డెగచె నరదముఁ దొలఁగన్.

అశ్వత్థామ యర్జునుం దలపడి మహాహవంబు నేయుట.

చ. గురుతనయుం డనేకరథికుల్ దనపార్శ్వములం దుదగ్రు లై
దురముకడంకమైఁ దఱుమ దోర్బలశౌర్యము లుల్లసిల్ల ని
ష్ఠురశరవృష్టి ముంచె మధుసూదను మధ్యమపాండవ్రు వియ
చ్చరులు ప్రశంస సేయఁగ నిజధ్వజినీనయనోత్సవంబుగన్. 372

క. అలిగి నరుఁ డైంద్ర మాదిగఁ, గలదివ్యాస్త్రంబు లేయఁ గా నర్జ్యోయు
జ్జ్వలమార్గణంబులను న,క్కలశభవసుతుండు మాన్పఁ గౌరవముఖ్యా. 373

వ. ఇవ్విధంబున వివిధాస్త్రంబులం బోరి పోరి. 374

సీ. ఉఱిక యశ్వత్థామ యుగ్రబాణంబులు విజయునిదక్షిణభుజము దూఱి
మూఁడేయ నొచ్చియుఁ బోడిమి సెడక యబ్బలియుం డదల్చెఁ దత్పార్శ్వవర్తు
లగు పెనుమూఁకల నమ్ములవెల్లిఁ బేరల్క నక్కుంభజునాత్మజుండు
రథ్యచయంబు నారాయణు వానరధ్వజము నవ్వీరుగాత్రమును బొదివె

తే. మెఱుఁగువాలంపగముల నమ్మెయి నరుండు, ద్రౌణితోడ భరంపడి రణమొనర్చు
చుండ నట మున్న ధర్మజుఁ డురవడించి, చిత్రసేనుని నమ్ములఁ జిక్కఁ వఱిచి. 375

క. తఱిమి తనమునుముసైన్యము, నుఱుమాడఁగఁ గని సుయోధనుఁడు మున్నుగనే
డ్తెఱ నీయోధులు మారొక్కని, యఱిముఱి నొప్పించి పట్ట నమరి పొదివినన్.

ఉ. పావని మున్నుగాఁ గవలుఁ బార్షతుఁడుఁ వెస వారిఁ దాఁకినం
జేవ దలిర్ప నచ్చటికిఁ జెచ్చెరఁ గర్ణుఁడు వచ్చి తీవ్రబా
ణావృతమూర్తిఁ జేసె మనుజాధిప యారథికావళిఁ ధను

జ్యా వితతస్వనంబున [1]వియద్వివరంబు ప్రపూరితంబుగన్. 377

క. అట్టియెడ [2]మాద్రిపిదపటి, పట్టి కురున్నృపాలు రెండుపదు లమ్ములు దా
చెట్టుగ నేసిన వేదన, ముట్టుడుఁ జేఁప్పడియెడు నతఁడు మెనయును దలఁకెన్.

మ. కని రాధేయుఁడు దివ్యబాణనిహతిం గౌంతేయసైన్యంబు నె
ల్లను నొప్పించిన బీఱువోయె నది యుల్లాసోగ్రుఁడై ధర్మనం
దను నమ్మేటిమగండు గిట్టుటయు నాతం డల్లి పె ల్లేసినఁ
విను మందస్థితసుందరుం డగుచు నవీరుండు ధీరోద్ధతిన్. 379

వ. అనేకచండకాండంబు [3]లంగంబునం గీలించి. 380

ఆ. వలుఁదనారసంబు వక్షంబుఁ దూఱింగ, నేయుటయును బొండవేయుఁ డార్తిఁ
గూరి నిలువ లేక కూర్చుండఁబడి సూతు, నరద మెగవు తోలఁగ ననియె నధిప.

వ. అనుటయు వాఁ డట్ల చేయం గౌరవులు గడంగి పో నీక పొదువుం డనునెలుం
గులతో నక్కొంతేయాగ్రజువె న్నాడి కవిసినం గేకయపాంచాలబలంబు లడ్డ
పడి పెనంగె భీమసేనుండు సుయోధను నిలు నిలు మని యదల్చి యమ్ములం
గప్పె నప్పుడు రాధేయుండు రభసంబున. 382

క. పాంచాలురఁ గేకయుల ను,దంచితగర్వమున వాలుగమ్ములవెల్లిఁ
ముంచిన నోటఁ యరికరి, పంచాననమూర్తి భీముపజ్జ కొదిఁగినన్. 383

వ. అక్కర్ణుండు నిజరథంబు మెఱయ ధర్మనందను వెనుకొనియె నతండు విశిఖవేదనం
జేడ్పడినచిత్తంబుతో శిబిరంబున కల్ల నల్లన పోవు చుండియుఁ దన్ను నాసూత
నందనుండు మూఁడుదూపుల నేసిన మరలి యమ్మేటిమగనిమేనం బలుమార్గణం
బులు సొనిపి తత్సారథి సాయకత్రయంబునను హయంబుల శరచతుష్టయంబు
నను స్రుక్కించె నట్టియెడ. 384

క. ఇరుదెసల నున్నకవ ల,న్నరపతిదురవస్థ సూచి నారాచపగం
పరలు వరఁగించుచును జె,చ్చెరఁ గర్ణునిఁ దాఁకి రతఁడు చిఱున వ్వాలయన్.

తే. వార లిరువుర నుగ్రంపునారసములఁ
గప్పి దంతవర్ణములును గాలవాల
సుందరంబులు నగుధర్మనందనునిత్తు
రంగమంబులఁ బడ నేసి రయము మెఱయ. 386

క. అతనిశిరస్త్రాణంబును, శితనిశిఖనిపాతితంబు సేసి యుదారో
ద్ధతి నకులుకార్ముకము హయ, తతియుం దునుమాడుటయు[4]నతండును నతఁడున్.

క. సహదేవుని తే రెక్కిన, నహితాంతకుఁ డైనకర్ణుఁ డమ్ములవ్రేర సం
పిహితశరీరులఁ జేసెను, బహువిధబాణముల జలముఁ బలమును మెఱయన్.

చ. కనుఁగొని శల్యుఁ డిట్లనియెఁ గర్ణునితో నిది యేల ధర్మనం

---

1 వియత్తలమెల్లఁ బ్రపూ. 2 మాద్రిపదపటి. 3 లొడలంగీలించి. 4 నతఁడు నాతండున్.

దనుపయి నాగ్రహించెదు హితం బగుకార్యమె యిమ్మహీశు నీ
వనిఁ దెగటార్చిన ట్లయిన నర్జునుఁ డుత్కటశోకరోషముల్
వెనఁగొన నిన్నుఁ గౌరవులఁ బీనుఁగు పెంటలు సేయకుండునే. 389

తే. ఇతఁడు దెగటాఁ తెనేనియు నేమిఫలము, గలదునరుఁబొలియించుటయలఘుశౌర్య
మది కురుక్షితిపాలున కఖిలరాజ్య, సిద్ధియును జేయు నింక నాబుద్ధి వినుము.

వ. అదియునుం గాక. 391

క. వాఁడె కురుక్షితిపాలుఁడు, పోఁడిమి సెడి భీముచేతఁ బొందువఁబడియె న
వ్వాఁడిమగని కడ్డము నీ, వేఁడిమి దక్కంగఁ గలదె వే ఱొకఁ డరయన్. 392

క. పవనసుతుచేత నాభూ,ధవుఁ డీల్గినయేని నీవు ధర్మతనయునిం
గవలఁ గమయించుట దలఁ,పవృక్షాస్ఫురణంబు గాదె పరబలభేదీ. 393

క. అనవిని యట్లెత్తి భవ,త్తనయునిదెసఁ జూచి వాయుతనయునిచే నా
తనిపొందువఁబడుట యేర్పడఁ, గని రాధాతనయుఁ డతనిఁ గావఁగఁ జనియెన్.

క. చనుటయు నజాతశత్రుఁడు, దనశిబిరంబునకుఁ బిన్నతమ్మునియరదం
బున నతని నతనియన్నను, గొనిచనియెను సత్వరముగఁ గురుకులముఖ్యా. 395

వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకు ధర్మనందనుపలాయనం బెఱిఁగించె
ననుటయు. 396

ఆ. మొదలిరాజు సభయముగ నిట్లు సమరంబు, దొఱఁగి చనియె నట్టి పెఱిబలంబు
దొరలు నిలిచి పోరు టరిది యనంతర, వర్తనంబు విప్రవర్య చెపుమ 397

వ. అని యడుగుటయు. 398

చ. అనిమిషవంద్యమాన ఘనసాదరశీలసుధాయమాన స
త్త్వనలినగంధరూప విబుధద్విషదంతకరప్రతాప సం
జనితనిరస్తకామ మునిసంఘమహార్ణవపూర్ణసోమ వే
దనికరసంవిధేయనిజతత్త్వపరిష్కృియ నిత్యనిష్కృియా. 399

క. ప్రమితివిదూరా సుమన, స్సమితిసమారాధనప్రసన్నాకారా
గమనాగమననిరసనా, శమన దమనసాధ్యపరమసారోల్లసనా. 400

మాలిని. ద్విజపతివృషభాంకోదీర్ణకారుణ్యపూర్ణా
భజననిరతరక్షాప్రౌఢ నిర్భేదరూఢా
గజదురితసముత్పేకఘ్నహృత్పద్మనిష్ణా
యజనవిధిఫలత్వావ్యాప్త నిత్యప్రదీప్తా. 401

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున కర్ణపర్వంబునందు ద్వితీ
యాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

కర్ణపర్వము, తృతీయాశ్వాసము.



మచ్చరణాంబుజయుగ
లీమధుమూర్తిప్రభా[1]విలీనవిమలచే
తోమత్తభృంగభక్తజ
నామృతసరసీస్వరూప హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు కర్ణుండు గౌంతేయాగ్రజు విడిచి దుర్యోధనసంరక్షణంబునకుం జనుట విని ధృతరాష్ట్రుండు దన మనంబున. 2

క. అనిలజునకుఁ జాలఁడె నా, తనయుఁడు మోసంబుగాక ధర్మజుఁ డట్లం
బినఁ బో నిచ్చుట రాధా, తనయునకున్ బుద్ధి [2]యగునె తప్పెం దప్పెన్. 3

వ. అని వగచి యుధిష్ఠిరుండు సనిసపిదప నెత్తెఱంగున సంగరంబు సెల్లె నని యడిగిన సంజయుం డతని కిట్లనియె నట్లు సని యాధర్మతనయుండు రథావతరణంబు సేసి మందిరంబు ప్రవేశించి సెజ్జ నొడలు సేర్చి నాటియున్నయమ్ములు వెఱికిం చుకొని హృదయంబున నమ్మెయి నున్నపరిభవంబు పీడ యొనర్ప విషాదవివర్ణుం డగుచుఁ గవలం గనుంగొని మీరు సమీరనందనుకడకుం జనుం డని చెప్పె నట మున్న నకులుం డొక్కయరదం బొయితంబు సేసికొని యుండుట నయ్యిరువు రుఁ ద్వరితగతిం జని యంబుదంబుచందంబున గర్జిల్లుచుఁ గౌరవులతోడం గయ్యంబు సేయుచున్నభీమసేనుఁ [3]జేరం జని యవష్టంభవిజృంభణంబునం బొలిచి రంత నప్పాండవాగ్రజుతెఱుం గేమియు నెఱుంగక నరుండు ద్రౌణితోడ భరంపడి రణం బొనర్చుచుండి. 4

క. నెఱి దగఁ దేజిత మై గమి, మెఱుఁగు లడరునారసమున మిక్కిలివడి నే

---

1 భిలీన. 2 యఱుగె. 3 సేనం బొచ్చి.

డైఱి మెఱియ నురము నొంచిన, నుఱి కవ్విప్రుండు వైచె నుగ్రంపుగదన్. 5

వ. వైచిన నవ్వీరుండు. 6

చ. అది దునుమాడి మేనఁ బదియమ్ములు గ్రమ్మఱిఁ గ్రుచ్చి సూతు బె
ట్టిద మగుకోలఁ గూల్చినఁ గడిందిమగంటిమి చాన రథ్యసం
పదయును నూలుకొల్పికొని పార్థునిఁ గృష్ణుని నొంచె విస్మయం
బొదవఁగ దేవకోటికి నృపోత్తమ యగ్గురుపుత్రుఁ డుగ్రుఁ డై. 7

వ. అ ట్లుద్భటవిక్రమంబున నశ్వత్థామ విజృంభించిన సహింపక. 8

చ. హయములు పగ్గముల్ వెడఁదయమ్మున నుగ్గుగఁ గ్రీడి యేయుడున్
రయమున నీడ్చెఁ దేరటు దురంబునకుం దొలఁగంగ నెంతయున్
భరమున నీమొనల్ గలఁగి పాఱె నరేశ్వర వారిసైన్యసం
చయ మెగవఱ మహీతలము సంభృతకంపము గాఁగ నల్లడన్. 9

ఉ. పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు సూతతనూజుతోడ నీ
కాతియ మబ్బలంబునకుఁ గాఁ దగునే వివిధాస్త్రసంపదన్
మీఱిన నీవె సూడఁగ నమేయపరాక్రమ నీకుఁ బొండవు
1ల్లాఱె తలంప నీదగుబలంబును జేవయుఁ జూపు మిత్తఱిన్. 10

వ. అనిన విని యబ్బలుమగండు మదోద్రేకంబున మద్రపతి నాలోకించి యిట్లనియె.

చ. కనుఁగొను మిప్పు డేను మురఘుస్మరుఁ బార్థుని భీమసేనునిం
దునిమెద నస్త్రసంపదయు దోర్విభవంబును శౌర్యసారము
న్నినులకు నెల్లఁ దెల్లముగ నా దగుపూనిక పార మెల్ల మే
దినిఁ గురునాథుఁ డొక్కఁడె యతిస్థిరసౌఖ్యత నేలునట్లుగన్. 12

వ. రథరథ్యగతులు నెఱియ మెఱియ వలయుం జూమ్మీ యని పలికి విజయంబు వీ
ఱించి గుణంబు సారించి గాండీవంబు నీ కెదు రే యని యగ్గించి యప్పుడు పైప
యి నురవడించుపరసైనికులం జే యొత్తి యదల్చి భార్గవాస్త్రంబు ప్రయోగిం
చిన నమ్మహానీయసాధనంబు. 13

శా. ఘోరానేకశరాకృతిం బరఁగి సంక్షోభంబు గావించుచుం
దేరుల్ 2ద్రుంగఁగ వారణంబులు ధరం ద్రెళ్లంగ నశ్వాలి ను
గ్గై రక్తంబునఁ దేలఁగా భటచయం బత్యంతచూర్ణీకృతా
కారత్వంబు భజింపఁ గేలి సలిపెం గౌంతేయసైన్యంబునన్. 14

వ. ఇప్పరుసున భార్గవాస్త్రబాధితం బై యప్పాండవబలంబు వెఱిచఱిచి మరల
పఱిచిన మనమూఁకలు వెన్నడిం దఱుమ నాసూతనందనుం డల్లెచి యార్చి
3యంటం దాఁకి విశిఖశిఖలు నిగిడించుచుఁ బొగ లేనిమంట పగిదిఁ బ్రదీపుం
డయినఁ దదుత్సాహంబున కోటువడి యాసైన్యంబును జనంబులు హాహాకా
రంబు లెసఁగ దీనదశం బొంది ముకుందపురందరనందనులం బేరొక్కని యా

---

1 మాఱు మసంగ నీ. 2 ద్రుగ్గఁగ. 3 యిదరంటం దాఁక.

క్రందించి రట్టియొడ. 15

ఉ. గాండివి శౌరి కిట్టు లనుఁ గర్ణునిఁ జూచితె యేకవిక్రమో
ద్దండతఁ దెంపు-నేసి పటుదర్పము సూపుచుఁ దేతి చూడ్ర రా
కుండెడునట్లుగా నలుక నుగ్రత మండెడు నిప్డు నేర్పులై
నుండక యీసునం దొడరి యోటమి దెచ్చికొనంగ నేటికిన్. 16

క. వచ్చిన మఱి గెల్పు గొనక, వచ్చునె తనయొడలు గలుగ వైరుల గెలువన్
వచ్చుం దఱి వచ్చిన నది, మెచ్చుజయార్థులకు [1]మరుదన్నిత్రధ్వంసీ. 17

తే. పట్టపగలింటిసూర్యునిపగిదిఁ గర్ణుఁ, డుగ్రమూర్తి యై వెలుఁగుచు నున్న వాఁడు
మనరథం బిప్డ మాధవ మరల నిమ్ము, బ్రదికియుండిన శుభములు వడయవచ్చు.

వ. అనిన విని వాసుదేవుండు వడముడిదిక్కు విలోకించునెడ నతండు కర్ణునకు
మార్కొని పరాక్రమించి పాండవసైన్యంబు నిలువరించి ధృష్టద్యుమ్నశి
ఖండిసాత్యకిద్రౌపదేయాదిరథికు లారథికునిం దలపడఁ దానును గౌరవులపయిం
గడంగె నట్లమ్మేటిమగనియాటోపం బప్పటికి వైరినివారణంబునకుఁ జాలి
యునికి యనుసంధించి రాధేయుం డొరులతో డయ్యం బోరుటయు బార్థుం
డు డప్పి దీర్చికొనుటయు మేల కాక యని యూహించి యమ్మురారి దేరక్కు
రుసేనాధిపతి సంగ్రామంబు సేయుచక్కటి కెడ గలుగం గొని చని యన్నరుని
తో మన మశ్వత్థామతోడిపెనంకువం జిక్కినసమయంబున ధర్మనందనుండు
సూతనందనున కగ్గమై యుండె నాతం డతనియమ్ముల నొచ్చెనో యని తలంచె
ద నయ్యవసీశునవస్థ యొటెంగి మఱి నీ వయ్యంగరాజు సనుయింపం గలవాఁడ
వనుటయు. 19

ఆ. అన్న నొచ్చె నన్నయమ్మాట చిత్తంబు, గలఁప నిజబలంబుఁ గలయఁ జూచి
యన్న రేంద్రుఁ గాన కనిలనందనుకడ, కేఁగి యడిగె నతఁడు నిట్టు లనియె.

ఉ. కౌరవకోటి నేఁ బొడివి క్రందుగఁ గయ్యము సేయఁ గర్ణుఁ డా
భూరమణుక వడిం గదిసి భూరిశరంబులు మేన నింప నొ
వ్వారుటయుం దొలంగె నత డాహవరంగమునందు లేడు నీ
వారయు మింత కెట్లగునొ యచ్యుతుఁ డుండఁగ నట్టులే లగున్. 21

వ. అనిన వివ్వచ్చుండు వృకోదరున కిట్లనియె. 22

క. క్రూరము లగుసూతసుతుని, నారాచము లొడలఁ జొక్కనాటినఁ జేత
స్సారము సెడి శిబిరమునకు, నారా జేఁగెనొకొ యకట యటు గా నోపున్.

క. ద్రోణాచార్యునియుగ్రపు, బాణంబుల కోర్చి యతఁడు వడునంతకు న
క్షీణధృతి నసమసమర, క్షోణి నిలిచి కర్ణుచేతఁ [2]గోల్పోయెఁ గదే. 24

వ. అని పలికి యనిలనందను నాలోకించి యన్నకుం డానృపాలుతెఱుం గెఱుంగు

---

1 నం ద్రమిత్రధ్వంసీ. 1 గోల్పడియెఁగదే.

టకు నీ వరుగు మేను సేనమొగంబు నిల్చెద ననిన విని యవ్వీరుం డవ్వి
ధంపునడవడి నీకుఁ జనుం గాని జనంబులు నన్నయినం బోరి కోహటించి
పోయె నని యాడుదు రని చెప్పిన నప్పార్థుండు. 25

ఆ. సరభసముగ నన్ను సంశప్తకులు వీరె, తొడరు చున్న వారు దొలఁగి నాకు
నరుగ నెట్లు వచ్చునని చూపె నతనికి, నపుడు గడఁగి వచ్చు నబ్బలముల. 26

క. చూపుటయు నగ్గలం బగు, నేపునఁ గిమ్మీరవైరి యేన కలఁచెదఁ
రూపు సెడఁగ నిమ్మొనలను, భూపతి నరయంగ నీవ పొమ్మనియె నృపా. 27

కృష్ణార్జునులు ధర్మరాజుసేమం బరయ నతనిశిబిరంబునకుఁ బోవుట.

వ. అనిన నట్ల కాక యని యర్జునుం డచ్యుతు నాలోకించి యామహీపాలుం
గనునంతకు నామనంబు గలంగెడు రథంబు రయంబునం బోవ నిమ్మని పలుకు
టయు నతండు భీముం జూచి యేము మీయన్న సేమం బరయుట వలయు
పని గావునం జనియెదము నీవు కురుసైన్యంబుల జయించుట యరుదె గెలుపు
గొను మని యగ్గించు తెఱంగున దీవన లిచ్చి తురంగమంబులం ద్వరితగతి
నడపె నివ్విధంబున నూధవధనంజయులు సమరంబునకు సమీరనందనుం
జాలించి శిబిరంబున కరిగి ధర్మనందనుమందిరంబు ప్రవేశించి యేకతంబ
శయ్యాతలంబున నున్న యన్నరపతిం గని యాతండు గుశలి యయి యునికికి
ముదంబు నొందుచుం దదీయచరణంబులకుఁ బ్రణతులయి రాధరణీనాథుండు
వారలు రాధేయు వధించి వచ్చిరకాఁ దలంచి డెందం బలర మందస్మితంబు
తో నభినందించి వారలవదనంబులు వీక్షించి యి ట్లనియె. 28

మ. సుర లైనం జల మెత్తి కర్ణుని రణక్షోణిక్ జయింపంగ నే
ర్తురె యవ్వీరుఁడు జామదగ్న్యకలితాస్త్రుం డిద్ధతేజంబునఁ
దొర సప్తార్చికి లావునం బవనుతోఁ దుల్యుం[1]డు కల్యుండు సం
గరసంక్రీడలయందుఁ బేరొక్కనఁ దగున్ గాంభీర్యధైర్యంబులన్. 29

తే. అట్టిబల్లిదు ననిఁ దెగటార్చి మీర, లేమియును గాక వచ్చితి రింతసంత
సంబు దొరకొనునే [2]నామనంబుచింత, వంత యొల్లను జెడ నరవర్యులార 30

చ. అతనికి నాకునుం గలిగె నాహవ మింతకు ముంద రందుఁ బా
ర్థతుఁడును సత్యకాత్మజుఁడు శాంతనవాంతకరుండు ద్రౌపదీ
సుతులును జూడఁగా నతఁడు సూతహయధ్వజపాతనంబు సే
సి తనువు దీవ్రకాండములఁ జెండఁగ నే వెగ డందితిం గడున్. 31

వ. అప్పుడు దుర్యోధనప్రభృతిధార్తరాష్ట్రులకు భీమసేనుప్రభావంబున బ్రదుక
రానియంత వుట్టిన నన్ను విడిచి యాతం డట పోవ నే నిట వచ్చితి నని చెప్పి
వెండియు గాండీవి నుద్దేశించి.

---

1 డు శల్యుండు. 2 మానసంబుచింత.

సీ. పదుమూఁడువర్షముల్ పగలును రేలును గర్ణు దర్పం బెట్లు గడతు నొక్కొ
యనుచింతఁ జేసి యాహారనిద్రలు లేక పరితాప మందితిఁ బళువుఁజేయ
విప్రులు పట్ట రా వెఱ సొచ్చి యొదిఁగెడు గవయంబుచాడ్పునఁ గర్ణభీతి
నుల్ల ల నుడుకుచు నుండుదుఁ.[1]గర్ణుండు విడువక మోమున వ్రేలు నాకు
తే. సురనదీసుతుచేతను గురునిచేతఁ, బడనిపరిభవమున వాఁడువఱిచె నన్ను
నంతయును నీఁగఁ గాంచి నీయట్టియనుజు, వలనఁ దేజంబు వడసితి నలఘుచరిత.
చ. వెరవును లావు దివ్యశరవీర్యము శౌర్యముఁ గల్గుకర్ణు నె
ప్పరుసునఁ జంపి తీ వతని బంధులు మిత్రులుఁ బుత్రులుఁ సము
ద్ధురబలు లాజికేలినిరతుల్ ధృతరాష్ట్రనిపుత్రు లెల్లఁ ద
త్పరిజను లెట్టు లట్టు లనిఁ బ్రాణము లిత్తురు వాని కడ్డమై. 34
చ. అరు దిది నీవు నొవ్వక మహాబలుఁ గర్ణు వధించి తాతఁ డ
క్కురపతి సంతసింప నరుఁ గూల్చెద సంగరభూమి నేన యొ
క్కరుఁడును వీఁకఁ దాఁకి యనుగర్వపుమాట సనంగ నీక నేఁ
టిరణములోన నిట్లు ప్రకటింతె భవద్భుజవీర్యశౌర్యముల్. 35
చ. పలికిన నేమి బీరములు వల్కుట సేవకనీతి యాసభం
బలుకునె యట్లు జూదపునెపంబున ద్రౌపది నింతకాల మ
ప్పలుకు లలంచు చుండె మదిఁ బాయవు గీతినయమ్ము లట్ల దో
ర్బలదృఢలీల నిప్పు డవి వాపితి తీర్చి తలంత యంతయున్. 36
క. అతిగర్వ[2]సమున్నత మగు, నతనిశిరము వానివార లందఱు భాస్వ
ద్గతితోఁ జూడఁగ సమర, క్షితి డొల్లెనె విజయ నీదుశితభల్లమునన్. 37
క. ఈరసమునఁ గదిసి శరా, సారము పైఁ గురియ నీవు సక్రోధుఁడ వై
పేరురమున వెస నాటిన, ఘోరం బగునారసమునఁ ద్రుళ్లి కెడసెనే. 38
వ. అనిన ధర్మనందనునకుఁ బురందరనందనుం డి ట్లను నేను సంశప్తకులతోడఁ
బెనంగు చుండ ననేకరథసమూహసమేతుం డయి యశ్వత్థామ వచ్చి నన్నుం
బొదివిన. 39
క. ఏనూఱురథంబులు వెసఁ, బీనుఁగుపెంటలుగఁ జేసి పేర్చినఁ గుపితుం
డై నిప్పు లురులుకన్నుల, తో నకోదండగురుసుతుఁడు నామోదన్. 40
క. ఉఱక యడరి మెఱసినయే, డ్డెఱ నెఱయఁగ గుడుసువడి యతిస్ఖరితరుచిన్
మెఱసి ధను వనలవలయము, తెఱఁగునఁ జక్రూర్తిప్రతిహతిం జేసెన్.
క. స్వాతిగతుం డగుశుక్రుం, డే తెఱఁగునఁ బరఁగఁ జేయు నెసకపువర్షం
బా తెఱఁగున సాయకవ, ర్షాతిశయం బావహించె నతఁడు నరేంద్రా. 42
క. తనయరదం బెద్దెసఁ జూ, చిన మొగమున వ్రేల దీప్తశితవిశిఖములన్

---

1 దస్మూర్తి. 2 సమున్నతుఁ డగు.

ననుఁ గృష్ణుం గప్పిన నే, ననఘా కెల నరయఁజాల నైతి వెగడునన్. 43

క. పదపడి యొకభంగి నతని, మద మడఁచినఁ దొలఁగఁ బాతె మానముదూలం
దదనంతరంబ నిన్ను, న్వేదకితి నరనాథ మనయనీకములోనన్ 44

క. ఆలోఁ గర్ణునిచేతం, దూలనిచతురంగములను నొరలను ధరణీ
పాల మనమొనల గానను, వ్రాలినదర్పమున మెఱయువడముడిఁ దక్కన్. 45

క. ఆతనిచే నీ విక్కడ, [1]కేతెంచుట వింటి నేమ మెఱుఁగుతలఁపు మై
నే తెంచితి నవ్వీరుని, చేతులలా వస్తదీయసేన నిలుపుటన్. 46

క. మనుజేంద్ర కుశలి వగునినుఁ, గని నామన మూఱడిల్లెఁ గావున మగుడం
జనియెదఁ గొనియెద రాధా,తనయునితల సలము నెఱియ దర్పము మెఱియన్.

క. ననుఁ జూడుము వేడుకకుం, జనుదెంచి భవద్బలంబు సంతస మందం
దునిమెదఁ గర్ణుని దుర్యో,ధనుకోర్కియు నీమనంబు తాపముఁ దీఱన్. 48

మ. ధనురాచార్యునిచావు సూచి తగ రాధానందనుం డాసుయో
ధనునిం దమ్ముల వారిసైన్యములనుం దాఁ గాచువాఁ డై రణం
బునకుం బూనుట నింత సేయ వలదే భూపాల యే పారి మం
దునె యూఱుం గలదీపమ ట్లతఁడు మండుం గాక యే నార్పెదన్. 49

చ. నరవర పంపు మేను బ్రథనంబున కేఁగిన సూతసూనుఁ డు
ద్ధురత నెదిర్చెనేనిఁ దల ద్రుంపక తక్కిన విప్రుతోడ ని
ష్పురుషునిఁ జూచుచూడ్కి ననుఁ జూడుఁడు నీవును వాసుదేవుఁడున్. 50

వ. భీమసేనునకు సేనాముఖంబునఁ దాన నిలుచుట భరం బయి యుండు నేను
నుం దడయుట గర్జంబు గాదు పోయెద ననిన విని యమ్మనుజపతి గర్ణుండు గుశ
లి యై యుండుట యెఱింగి యతనిబాణంబుల నొచ్చినవాఁ డగుట నలుక
గదిరి యక్కిరీటితో ని ట్లనియె. 51

ధర్మరాజు గర్ణుఁడు బ్రదికియున్నవాఁ డని యర్జునుం గినిసి పలుకుట.

క. అనిలోఁ దెరలుట దొలఁగుట, యనునివి సనుఁ గాక నొచ్చిరైనను గల నె
ల్లను వెడలఁ జనునె యే న,ట్లును గా కిట వచ్చుటం జులుక నైతిఁ గడున్. 52

క. విను కర్ణున కే నోడితి, నన నేటికి నీవు నోడి తనిలజమూద్రీ
తనయులు మున్నే యోడిరి, మనతోఁ గూడంగఁ గంస[2]మర్దియు నోడెన్. 53

క. కావున మన మిఁక ననికిం, బోవం బని లేదు విపినభూమికిఁ జని య
చ్చో వెఱపు దక్కి తపసుల, మై విచ్చలవిడిఁ జరింత మందఱమునుఁ దగన్. 54

క. కాదేని బిరుదు లాడక, సాదుల మై వినయ మొప్పఁ జని కురునాథుం
డేది పనిచినను జేసి ద,యాదృష్టి నతండు సూచున ట్లుండఁ దగున్. 55

---

1 యేతెంచుట. 2 మర్దనుఁ డోడెన్.

వ. అని కెంజాయ రంజిల్లుకన్నుల నన్నరు నాలోకించి. 56

ఉ. నీతెఱఁ గిట్టిదేని రణనిష్ఠకుఁ బూనక కార్యవాది వై
ద్వైతవనంబునఁద సముదగ్రభుజాబలదుర్జయుండు రా
ధాతనయుండు వాని ననిఁ ద్రాఁక నశక్యము నాకు నన్న నే
నీతెరు వేల వత్తు మహి యేల నశక్తుఁడు గాంతు నేయునే. 57

తే. అని వధించెదఁ గర్ణు నే నని ప్రతిజ్ఞ, నేసి యిటు దెచ్చి న న్నిట్లు నేసి తింత
కెట్లు నేర్చితి పొడవుగా నెత్తి [1]నేల, వైవ నోర్చితి నన్నుఁ బగవారనడుమ. 58

ఉ. పంకజనాభుఁడుఁ వినఁగఁ బల్కినయప్పలు కిమ్మెయిం దుడిఁ
బొం కగు టోర్చి తిట్టినినుఁ బుట్టినయప్పు నుతించెఁ బోరికిఁ
శంక గొనండు గెల్చుఁ గురుసంఘము నితఁడు పుణ్యుఁ డన్నయా
బొంకరి దివ్యవాణియుఁ దపోధనులుఁ మము ని ట్లలంతురే. 59

క. విను మప్పలుకులు పాటిగఁ, గొని దుర్యోధనునితోడఁ గొంటిని బగ ము
న్ను నిజంబుగ నెఱుఁగను వీఁ, డని రాధేయునకు వెఱచు నని యే నిన్నున్.

సీ. దేవత లిచ్చినతేరు నశ్వంబులుఁ గపికేతనంబును గలవు డైవి
కంబుచే నున్నది గాండీవ మనఁ దాటియంతవి ల్లది గాక హరి రథంబు
గడపెడు నట్టి పరికర మిట్టి దై యుండ నెట్లు కర్ణున కోడి యిట్టు వలియఁ
బాఱు తెంచితి నీవు భండనంబునఁ గర్ణుఁ గని పాఱు దని సుయోధనుఁడు నెప్పె

తే. నది నిజంబుగఁ గొనక బేలై తి నాదు, [2]బేలతనమునఁ గాదె పాంచాలమాత్స్య
పాండ్యులాదిగఁ గలిగినబంధుమిత్ర,జనులు దెగటాఱి రప్రయోజనముగాఁగ.

వ. అని పలికి కృష్ణునాననం బాలోకించి కర్ణు నిగ్రహించుట యశక్యం బయ్యె సుయోధనాదికారవులు గనుంగొన వానిచేతం బరిభవింపఁబడి యేను జీవంబు తో నునికిం గడచినకష్టంబునుం గలదే యదియ ట్లుండె నేను జావు దప్పి వచ్చుట వడముడికతంబునం గలిగె నతం డొక్కరుండును బ్రాణంబులు డాఁపక పర బలంబులు బడలువడం బోరు చున్న వాఁడు. 62

క. అని పార్థుఁ జూచి యతఁ డి, ట్లను నేఁ డభిమన్యుఁ డొండె హైడింబుం డొం
డెను గలిగిన ని ట్లగునే, విను మును చేసినది యనుభవింపఁగ వలదే. 63

ఆ. నిన్నుఁ దృణముఁ జేసి న న్నాదు రాత్మంబు, బంధుహీనుఁబోలెఁ బఱుప నెడరు
దోఁచి నప్పు డొదవి లోలఁగించువానిఁ గా,కన్య నేల బంధుఁ డంద్రుజనులు.

చ. హరి గలుగంగ నేటికి భయంబున వచ్చితి నీదుగాండివం
బెరవుగ నిచ్చి నీవు నొగ లెక్కి హరిక్ రథిఁ జేయఁ గన్న ని
ష్ఠురభుజవిక్రమోగ్రుఁ డగు సూతతనూభవుఁ దత్సహాయులం
బొరిగొనఁడే సుయోధనునిపోడిమి [3]దూలఁగ నొక్కమాత్రలోన్. 65

---

1 బయలవై వ నేర్చితి 2 బేలుఁదనమున. 3 మాలఁగ.

ఆ. గొంతికడుపునందుఁ గొడుకుఁజూలై నీవు, దోఁప కుండవైతి తోఁచినట్టి
పిండ మెడలియైనఁ బిదప దిగంబడ, దయ్యె నింత వుట్ట దట్టు లైన. 66

{ అర్జునుఁడు దన్ను ధర్మజుఁ డాడినపలుకులకుఁ గోపించి
యత్రనితల నఱుక వాలు వెలికికొనుట. }

సీ. అనినఁ గృపాణంబు గొని సవ్యసాచి యవిభు వ్రేయఁ దలఁచిన విష్ణుఁ డెఱిఁగి
వాలు గేల నమర్ప [1]వలసినకత మేమి కారవు లియ్యెడ లేరు మనము
ధరణీశ్వరునిసేమ మరయంగ వచ్చితి మీతనికుశల మి ట్లేర్పడంగఁ
గంటిమి సంతోషకాలంబు గా కిది క్రోధకాలమె వధ్యకోటి యిచట
ఆ. నేది గాఁగ నలిగి తీ వని పలికిన, రూక్షభంగి యగుకటాక్షదృష్టి
యానరేంద్రుమీఁద నడరంగ నర్జునుఁ, డమ్మురారి కిట్టు లనియె నధిప. 67
క. వినుమొరులకు గాండివ మి, మ్మని న న్నెవ్వండు వలికె నతనిశిరము గ్ర
క్కున బగులవ్రేయుటకుఁ జే,సినవాఁడఁ బ్రతిజ్ఞ నాదుచిత్తములోనన్. 68
తే. ఇట్టికష్టపుఁగేలికై యిట్లు సేయఁ
బ్రతిన వట్టుట దగదె యిప్పలుకు సీవు
వినఁగ నితఁ డాడ నిమ్మహీవిభుఁడు ధర్మ
వంతుఁ డగుఁ గాక చంపనవలయుఁ గృష్ణ. 69
వ చంపి పాలితప్రతిజ్ఞుండ నైననాకు నసత్యంబు రా కుండఁ బరిహరించెద దీనికి
నీ వేమి సెప్పెదవు సెప్పుము జగత్కృత్యసాకల్యవేదివి నీ చెప్పినట్లు చేయం గల
వాఁడ ననుటయు నచ్యుతుండు పోపో మ్మెక్కడివాఁడ వని యదల్చి వెండియు
ని ట్లనియె. 70
ఆ. నీకు వృద్ధసేవ లే కున్కి యెఱుఁగంగ, నయ్యె రిత్త యిట్టు లడిచిపడుటఁ
బట్టి ధర్మవిధివిభాగజ్ఞు లైనవా, రేల చేయఁ జొత్తు రిట్టిదాని. 71
క. చేయంగ వలయువానిం, జేయుట యిట్టివియె కొన్ని చేయ కునికి ధ
ర్మాయత్తచిత్తుఁ డై నా,నాయోగ్యస్థలము లెఱిఁగి నడవఁగ వలదే. 72
క. సత్యంబు నహింసయు ననుఁ, నత్యుత్తమధర్మయుగళ మందు నహింసక్
సత్యము గాచుట ధర్మ మ,సత్యమున నహింసఁ గావఁ జను నంద్రు బుధుల్.
ఆ. కర్మసూక్ష్మభంగి గానక యిమ్మెయి, సత్యరక్షణంబు సలుపుపొంతె
భ్రాంత ధర్మపరుఁడు రా జిమ్మహత్తుఁ జం,పఁగఁ దలఁచుట ధర్మపథముగాదు. 74
క. వినుపిన్ననాఁడు నీ వీ, యనుచిత మగువ్రతము వట్టి తది గాకయు బె
ట్టనృతము సూనృతమును నీ,కనియెడు చందంబు బుధులు గయికొనరెందున్.
వ. అది యెట్లంచేనిని. 76
ఆ. ప్రాణహాని వచ్చుపట్టున సర్వథ,నాపహారవేళయందు నడపు
సత్య మనృత మం ద్రసత్యంబు సూనృత, మని పరిగ్రహింతు రార్యజనులు. 77

---

1 వలసినవనియేమి.

వ. విను పెద్దయు వినికి లేనివాఁడు కౌశికుం డనునొక్కవిప్రుం డొక్కవిశిష్టగ్రా
మంబున కనతిదూరంబున సరిత్సంగమపుణ్యక్షేత్రంబున వసియించి సత్యం
బ పలుకువాఁడ నని వ్రతంబు వట్టి సత్యవాది యనం బ్రసిద్ధుం డయి తపంబు
సేయు చుండ నొక్కనాఁడు మ్రుచ్చులం గని వెఱచఱచి పఱతెంచినజనులు
గొంద అయ్యాశ్రమంబుచేరువఁ బొదలఁ దూఱి రంత వెనుతగిలివచ్చుమ్రుచ్చు
లత్తపోధనునికడ కేతెంచి యిప్పు డిట వచ్చినవార లెట వోయి రని యడిగిన
నతండు సత్యవిభాగవిధిజ్ఞుండు గామిఁజేసి తన కసత్యంబు వాటిల్లు ననుశంక
నీగుల్మలతాగహనంబు సొచ్చి రని చూపి చెప్పిన నత్తెక్కలికాఱు వారలం
జంపి ధనమ్ము గొని రమ్మని తద్వచనదోషంబున నరకప్రాప్తుం డయ్యె ననుఁ నితి
హాసంబు విందుము హింసాకరం బగుసత్యంబు ధర్మంబు గాదు తొలుత వినిన
దానిన పట్టి మూఢుండు పెద్దల నడిగి తెలిసికొనక వర్తించి దుర్గతిం బొందు
నింతవట్టు విచారించి యజాతశత్రుండు వధ్యుం డవుం గాఁ డని నిశ్చయింపు
మనుటయు నర్జునుం డి ట్లనియె. 78

తే. తల్లిదండ్రులమాడ్కి హితంబుసెప్పి, నన్ను ననుచితకృత్యంబునకుఁ దొలంగఁ
ద్రోచితివి లోకమున నీకు గోచరంబు, గానిధర్మ[1]నిబోధంబు గలదె కృష్ణ. 79

క. జనములు వృథాప్రతిజ్ఞుం, డని నను నిందింప కుండ నగ్రజుఁడు సుఖం
బునికియుఁ గలిగెడునట్లుగ, ననుగ్రహముఁ జేసి చేయునది పనుపు దగన్. 80

వ. అనిన నతం డతని కి ట్లనియె. 81

కృష్ణుఁ డర్జునుఁ బ్రతిజ్ఞాభంగంబు గాకుండ ధర్మజు దూఱు మని చెప్పుట.

చ. అతిశితకర్ణబాణహతి నంగము నొచ్చినదాన నల్గి యి
ప్పతి నిను నొవ్వఁ బల్కఁ టిది ప్రాభవ మింతియొ కాక నీయెడన్
మతిఁ బటుకోపముం గలదె మారుతసూనుఁడు నీవుఁ దమ్ములుం
జతురవినీతి నీతనివశంబునఁ గాదె చరింతు రెప్పుడున్. 82

క. కావునఁ బ్రభుత్వసంపద, నీవిభుఁ డాడినది యెల్ల నెగ్గుగొనక నా
చే వినుము నీదుప్రతినకు, నేవిధి నేయ నగు దాని నేర్పడ ననఘా. 83

క. నీ విట్టివాఁడ వని ధర,ణీవిభునిం బలుకు మదియ నీచంపుట సం
భావించి పిదపఁ బ్రణతుఁడ, వై వినయము నేయు చిత్త మలర నతనికిన్. 84

వ. అ ట్లయిన నసత్యదోషంబునకు గురువధపాతకంబునకుం దొలంగి సమాహి
తుండ వగుదు తదనంతరంబ కర్ణుని సమయింపఁ జనుటకు నమ్మనుజపతి యను
మతి వడయుద మనుటయు నప్పలుకుల కభినందించి పురందరనందనుండు ధర్మ
నందను నుద్దేశించి. 85

మ. కనదస్త్రంబుల నుజ్జ్వలోద్భటగదాఘాతంబులం గాలఁ గే
లను విదిర్చుతురంగసంఘములు గూలం గేలి సల్పంగఁ జా

---

1 విచారంబు గలదె.

లినయాభీముఁడు వల్కఁగాక ననుఁ దోర్లీలాసమగ్రుండ వై
యనిలో నిల్వఁగ [1]లేనినీ విటుల కీ డాడంగ నర్హుండవే. 86

క. నన్నెతేఁగి యెతేఁగి యిట్లనఁ, జన్నే నీజిహ్వా పెకుఁశకలము లై పో
కున్నది యేలాకొ రణమున, నెన్నఁడు నీ వేమి నేసి తింత యనుటకున్. 87

క. నకులుఁడు సహదేవుండును, బ్రకటభుజాస్ఫురణమున నరాతిబలము నే
లకుఁ గోలకుఁ దెత్తురు నో,రికి వచ్చినయట్లు లాడిరే యిబ్భంగిన్. 88

సీ. నీవు జూచం బొడఁగా వైరబంధంబు గౌరవజాతితోఁ గలిగె మనకు
రాజ్యనాశంబు నరణ్యవాసంబును దాస్యదైన్యంబు నత్యంతదుఃఖ
ములుఁ దెచ్చికొంటి సిగ్గొలయదు నీమనంబున నించుకేనియు ననికిఁ జాల
కున్న వానికిఁ దాల్మి యెప్పగుఁ గాక ప్రల్లదములు వలికినలాఘవంబు

తే. నెందు మున్నేమి నేసినఁ జేసి తింక
నైన దుర్బుద్ధితనములు మాని తగిన
పౌరుషము లేము నేయఁగ నూర కుండు
మిడుమ వడువారు సైఁతురే యింతవట్టు. 89

వ. అని యగ్రజు నప్రియంబు వలికి యంతరంగంబు సంతాపంబు వొంద నిట్టూర్పు నిగిడించి యంతకము న్నొఱఁబెట్టినవాలు వెజికినం గనుంగొని పద్మనాభుండు గ్రమ్మఱ నిది యేమి యని యడిగిన నతం డే నిన్నరనాథు నో నాడిన పలుకులకుఁ బ్రాయశ్చిత్తంబు [2]దలద్రించుకొనుటయకా నిశ్చయించితి ననుటయు నమ్మహాత్ముఁ డాత్మప్రశంస నేయు మది మరణం బని పెద్దలు నెప్పుదు రను టయు నీచెప్పినట్ల చేయ కునికికిం గడచినయధర్మంబును గలదె యిట్లు నేయు వాఁడన కాక యని యాధనంజయుండు ధనుర్ధరుండై ధర్మనందనున కిట్లనియె.

ఆ. హరుఁడు దక్కఁ జాపధరుఁ డొరుఁ డెన నాకుఁ
ద్రిభువనముల లేఁడు దిశలు గెలిచి
తెచ్చి నీకుఁ బ్రీతి నిచ్చితిఁ బెనుపారు
ధనము రాజసూయదక్షిణలకు. 91

వ. దీప్తప్రతాపం బగుసంశప్తకసంచయంబు నడఁగించి కించిదవశిష్టంబుగా నట్టం బు నేసితి గురునేన నాచేతం గూలి యెట్లున్నదియో యటు సూడు మని పలికి మొగంబు బిగువుడిపికొని సవినయంబుగా దండప్రణామంబునేసి నిలిచి చేతులు మొగిడ్చి యజాతశత్రున కప్పురహూతపుత్రుం డిట్లనియె. 92

క. నను సుప్రసాదదృష్టిం, గనుఁగొను మే నిపుడు గొన్నికాలు లఱచితిఁ
మనుజేంద్ర వానిఁ బెడచెవు,లను బెట్టుము వేఱుగాఁ దలంపక దయతోన్.

తే. వినుము సత్యంబ పలికెదఁ దనువుఁ బ్రాణ
ములును నీసొమ్ముగా మదిఁ దలఁతు నేను

---

1 లేక నీ విటుల. 2 దలగోసికొనుటయు.

నాదుమృత్తంబు భవదధీనం బనంగ
నేల పనుపుము నను భీముసాలి కధిప. 94

క. ఓపి యతనిరణభారము, వాపెదఁ గౌరవ్యసేన బడలువఱీచి సా
టోపతఁ గర్ణునిఁ దునిమెద, మాపెదఁ గురురాజుదురభిమానము బలమున్.95

వ. ఎల్లభంగుల నేఁడు రాథం బుత్తరహితం జేసెదఁ గాదేని గొంతి యైన నట్టిద
యగుం గాక. 96

చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కిట్లను మీకు నాకతం
బున బహుదుఃఖముల్ గలిగె భూరికులంబున కప్రియం బొన
ర్చినయవినీతుఁ బాపపరు వ్రేయఁ దగుం దల ద్రెవ్వ నీమనం
బునఁ గృప పుట్టి కాచినను బోయెద నిప్పుడ యేను గానకున్. 97

క. ననుఁ దొఱఁగి నీవు సౌఖ్యం,బున నుండుము సమరభీతు భుజబలహీనున్
జనపతిఁ గాఁ జేయుట యొ,ప్పునె కట్టుము పట్ట మనిలపుత్త్రునిఁ బ్రీతిన్. 98

వ. అని వలికి నెజ్జ డిగ్గి వనవాసగమనోన్ముఖుం డయినం గనుంగొని కమలనాభుం
డాభూపతిచరణంబులకుం బ్రణతుం డై యిట్లనియె. 99

సీ. నరునిప్రతిజ్ఞ భూవర ము న్నెఱుంగని యింతియ [1]కా దేను నితఁడు నిప్పు
డాడినమాటలు నంతరంగంబునఁ బట్టవు వేర్చుకోపమున నీకుఁ
దను నెవ్వఁ డుఱుక యన్యునకు గాండీవ మిమ్మని ధిక్కరించె నాతని వధింపఁ
బ్రతిన [2]వట్టినవాఁడు భావ్యంబు గానియప్పలు కీవు వలికితి పరమధర్మ

ఆ. మైనసత్యనిష్ఠహానిఁ బొందుట కోర్వ, కునికిఁ జూచి యేన యుల్లమునఁ ద
లంచి యట్లు వలుకఁ బంచితి గురునిఁ గీ, డాడుటయ వధించుటగుటఁ జేసి.100

క. శరణము వేఁడెదను భవ, చ్చరణంబులు వట్టికొని నిసర్గదయాని
ర్భరబుద్ధిని గావుము మ, మ్మిరువుర నీతప్పు నైఁపు మెల్లవిధములన్. 101

క. సూతసుతునిమెడనెత్తుఁడు, భూతలమున నివురు నేఁడు భూనాయక నీ
వాతనికి నలిగినప్పుడ, చూ తెగియెం బూని [3]యేన చుమ్ము పలికెదన్. 102

క. వినుసత్యం బాడెదఁ బా,ర్థునిచే నేఁ డెల్లభంగిఁ దనుమం బడుక
ర్ణునిదెసఁ జింతయు వంతయు, మనుజేశ్వర విడువు పంపు మమ్ముఁ దెలివితోన్.

- ధర్మరాజు గృష్ణునినాక్యంబులం గలంక దేఱి ప్రసన్నుఁ డగుట. -

వ. అనుటయు ధర్మసూనుండు ససంభ్రమంబుగాఁ గృష్ణు నెత్తి యతండు ప్రాంజలి
యై యుండ నతని కిట్లనియె. 104

క. ఇది యట్టిద మోసంబునఁ, బదిలుఁడఁ గా కేను మున్ను పదరినకతనన్
హృదయము గలఁగిన నా కె,య్యదియును దోషమి వికారి నైతి మహాత్మా.

ఆ. ఇట్టి నన్ను ననునయించి బోధించితి, కరుణపేర్మిఁజేసి గారవమున

---

1 కాదు నిన్నీతఁ డిప్ప. 2 వట్టినవాని. 3 యేను సుమ్ము.

నజ్జులైనమమ్ము నాపత్సహాయనిధి, మునుఁగ కుండఁ గాచి తనఘుమూర్తి. 106

వ. అనియె నప్పుడు వివర్ణం బగువదనంబు వాంచి యున్న వాసవిం జూచి వాసుదేవుండు నీ విట్లు విషణ్ణుండ వగుట గర్జంబు గా దిమ్మేదినీపతిముఖప్రసాదం బభినందించి యనుమతి వడసి చని రాధేయవధనిహారంబున నితనికిం బ్రియం బొపాదింతు గాక యింకఁ దడయ నేల యని వల్కి వెండియు. 107

ఉ. ఈతని నొగ్గ బల్కుటన యీదురవస్థకు వచ్చి తక్కటా
ఖ్యాతమహాసి నీనృపతిఁ జంపిన నెట్లగుదో విపత్తికిం
బాతకఘోరవృత్తికిని బాసితి ధైవ మనుగ్రహించుటన్
నీతెలి వాప్తబంధుజననిర్మితపుణ్యవిపాక మర్జునా. 108

వ. అనిన నతండు గన్నీ రొలుక నన్న పాదంబులపైఁ బడిన నప్పాండవాగ్రజుండు ను బాష్పాప్లావితముఖుం డగుచు నతనివీఁద నొఱగె ని ట్లయ్యిరువురు నొం డొరులం బట్టికొని యేడ్చి రచ్యుతుం డుడుపు నుడిగి తత్కాలోపగతసముచిత పరిజనానీతజలంబుల ముఖప్రక్షాళనంబు సేసికొనిరి తదనంతరంబ ధర్మనందనుండు దమ్మునిం గౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణంబు సేసి చిఱునవ్వుతో మనలనింత వఱుచునే కర్ణుం డని పలికి మఱియును. 109

ఆ. ఎల్లఁ జూడ సిడము విల్లు నశ్వంబుల, సూతుఁ డనిమి నన్ను నాతఁ డలఘు
నెఱయ గెలిచె నతని నీ విప్డు సంపక, యున్న నాకు బ్రదికి యుండఁ దగునె

చ. అనవుడు నమ్మహీపతికి నర్జునుఁ డి ట్లను నేఁడు కర్ణు నే
ననిఁ బడ వైతు నీయడుగు లాన తదీయసుహృద్గణంబుతో
విను మటు సేయ కే మగిడి వెల్వలఁబాఱెదు మోముతోడ వ
త్తునె యిట కృష్ణసారథియుఁ దూలునె మానవిహీనవృత్తియై. 111

వ. అని గోపాలదేవు నాలోకించి నీమనంబునం గర్ణుండు దెగటాఱి వలయు ననియించుక దలంపుము దాన నే నతని వధియింతు ననిన నమ్మహాత్ముం డట్టిపని కిం జాలుదు వని యుత్సాహదీప్తుం డై పలుకుటయుఁ బార్థుండు నిజరథంబు సవిశేషకల్పితంబు సేయించి రథ్యంబుల జలపానఖాద్యఖాదనంబులం బ్రబలంబులఁ గావించి పూన్పించి యగ్రజు వీడ్కొని గమనోన్ముఖుం డగుటయు నచ్యుతుం డవ్విభు నీక్షించి నీతమ్మునిం గారుణ్యార్ద్రకటాక్షంబుల నిరీక్షింపుము దీవన యిచ్చి పనుపు మని చెప్పిన నన్నరవరుండు గిరీటిం దిగిచి బిగియూరు కౌఁగిటం జేర్చి నీవు కృష్ణుపనుపునం దగుమాట లాడి తత్తెఱంగు నేనునుం దెలిసితి నాయెఱుంగమి నిన్నుం బలికినపలుకులకు నుమ్మలింపకుమీ యనుటయు నతండు వికసితవదనుం డగుచుఁ దత్పాదద్వయంబు ఫాలంబు సోఁకం బ్రణతుం డయిన నమ్మానవపతి యెత్తి పునఃపునరాలింగనంబు సేసి కర్ణుని

గెలువు విజయ నీకు విజయంబు శాశ్వతం బయ్యెడు మని దీవించిన నమ్మేటి మగండు నాటోపంబుగా దేవ నిన్ను నొప్పించినయప్పాపకర్మ మత్కార్ముక ముక్తశిలీముఖంబులం బొలివుచ్చి యిదె వచ్చెద ననుచు నంజలిపుటంబు నిట లంబునఁ గదియించి వీడ్కొనియెఁ దదనంతరంబ దామోదరుండును నన్నరుం డును నరదం బెక్కి యలరునుల్లంబులతో నరిగి శుభప్రదంబు లగునిమి త్తం బులకుం బ్రమోదంబు నొందిరి పదంపడి రాధేయవధప్రకారచింతా క్రాంతుం డైనగాండీవితనువునం బ్రస్వేదకణమ్ములు గ్రమ్మినం గనుంగొని కమలనాభుం డ తని కిట్లనియె. 112

ఆ. అమరులకు నజయ్యు లగువారిఁ బెక్కండ్ర, గెలిచి తీవు నీకుఁ గలయుదాత్త
దివ్యబాణములు నుదీర్ణధనుర్వేద, కౌశలంబు బలముఁ గలదె యెందు. 113

చ. అమరనదీతనూభవుఁడు నస్త్రగురుండు భవన్మహాస్త్రది
వ్యమహిమలో నడంగిరి జయద్రథుచా వధికాద్భుతంబు మ
ర్త్యమునన కాదు లోకముల నన్నిటి నీ కెదు రెవ్వ రేల చి
త్తమునఁ గలంక యూఁబడుము దర్పము నెక్కెడు నంతకంతకున్. 114

క. బలమును శౌర్యముఁ దేజముఁ, గలఁ డని కౌరవులు నమ్మి కర్ణునినీత్రోఁ
దలపెట్టిరి నీబాణం,బులఁ గానలేడు నతఁడు కీర్తివొందెడు నిన్నున్. 115

క. కురుపతి యాశలు 1మాలఁగ, దురమున రాధాతనూజుఁ దునుమూడి జయ
స్ఫురణంబునఁ గృతకృత్యతఁ, బొరయుము నీవారు మోదమునఁ దేలంగన్.

వ. అని వెండియు. 117

ఉ. కౌరవసైన్య మగ్గలము గాదె కడ్డు భవదీయసేన క
వ్వారణకోటు లాతురగవర్గము లారథసంచయంబు లా
వీరభటావళుల్ బహుళవిక్రమకౌతుకి వైననీశరా
సారములఁ బడల్పఁడఁ గృశం బగు టిప్పుడు నీకుఁ దోఁపదే. 118

క. కురుసేనలకుం బతి యై, సరిత్సుతుఁడు పదిదినములు సమరము సేసెఁ
శరమహిమ నతఁడు నీచేఁ, బరిరక్షితుఁ డైనసైన్యపాలు మిగిలెనే. 119

చ. అతని శిఖండిబాణముల కక్లైర మేసితి ద్రోణునిం జమూ
పతియుఁగఁ జేసెఁ గౌరవనృపాలకుఁ డగ్గురుఁడున్ భవచ్చమూ
పతి నడఁగించెనే దివసపంచక మమ్మెయిఁ బోరి తావకా
ప్రతిహతబాహురక్షి యిరువాఁగును జూడఁదె పాండవోత్తమా. 120

క. భీమునిరథవిహరణ ము,ద్దామం బగు టెల్ల నీదుదర్పంబునఁ గా
దే మాఱు లేనిభవద,స్త్రామేయబలంబు దెలియు నంతయు నాకున్. 121

వ. కృపాశ్వత్థామకృతవర్మకర్ణశల్యులు నీచేతం బోయెడువారు కృపాశ్వత్థామల
దెసం గృప సేసితేనియుం జంపక గెలిచి విడుము చుట్టం బని యరవాయి

---

1 మూలఁగ.

గొనుట కర్జంబు గాదు కృతవర్మను సమయింపుము శల్యుండు మేనమామయై
నను బగవారిం గూడి పరాక్రమించు చున్నవాఁడు గావున నతని వధించుట
పాపం బని తలంపవలదు కర్ణుండు జతుగృహదాహంబును గపటద్యూతోత్సా
హంబును లోనుగాఁ గలదురోధనుదుర్నయంబులకు మూలం బట్లుఁ గాక జూ
దంబునప్పుడాసభలోన ద్రౌపది నుద్దేశించి యప్పాపాత్ముండు. 122

క. లే రిచట మగలు నీకును, వీరలు జూదమున నోడి విడిచిరి నిన్నున్
వారిజలోచన నీవైఁ, గూరిమి గలమగని వెదకి కొను మెరు ననఁడే. 123

తే. ఏను సంధికిఁ బోయినఁ దాను ధార్త్, రాష్ట్రమానసములఁ బగ రాజఁ బెట్టి
నన్నుఁ బట్టింపఁ జూడఁడె యెన్నఁడైన, నాదికారణ మతఁడ మీయాపదలకు.

చ. వినుము సుభద్రపట్టి బలువిల్ మును వంచన వాఁడు డాసి త్రుం
చిన మఱి కాదె యందఱును జేరి వధించుట యాపరాభవం
బనలమపోలె నున్నది యహర్నిశముం బరితాపకారియై
మనమున నస్త్రవృష్టి నది మాన్పుము బంధులు మోద మందఁగన్. 125

క. ఆసభ నాడుష్టాత్ముఁడు, సేసినదుర్నయము సూచి చిత్తమునఁ గడున్
[1]నోసినబంధులు వానిని, గాసిన గ్రద్ధగమి దొలువఁ గనుఁగొన వలదే. 126

వ. వాఁడు వడినం దక్కటిరాజులుం గౌరవులు నీకు మొనకట్ట రని చెప్పె నిట్లు
సెప్పుచు సమరస్థలంబున కనతిదూరంబుగాఁ జని యట్లెత్తి చూచి కర్ణుండు
సంగరంబు సేయుసంరంభం బుగ్గడించి యగ్గాండీవికిం జూపి పుండరీకాక్షుండు.

క. కేతనము రథముఁ దురగ, వ్రాతముఁ బొడిచేసి నీశరంబులఁ గర్ణున్
వే తునిమినఁ గని శల్యుఁడు, వాతెఱ యొండంగఁ బాఱవలదె కిరీటీ. 128

వ. ప్రానిక నెఱిపి శోకం బుజ్జగించి లోకంబు సంస్తుతింప సుఖివి గ మ్మనినం బ్రము
దితహృదయుండై.

ఆర్జునుఁడు కృష్ణునివాక్యంబులచేఁ గర్ణునివధ కుత్సహించుట.

వ. ఇట్లు గాండీవం బెత్తి యెక్కువెట్టి యన్నరుండు నేఁడు నాబాణంబులు బాణాస
నంబును నరదంబునుం జూచి సుయోధనుండుశకునియడ్డసాళ్లునుబలకయు నమ్మం
డపంబును దలంప వలయుఁ దననమ్మినబంటైనకర్ణుండు నేనేయుతూపులతాఁకున
రూ పడంగినం గని యవ్వేంగలి దాను విదురుబుద్ధి వినమికి వగంబొందవలయు
ధృతరాష్ట్రుండు దనకుం గార్యదర్శనంబు లేమి యుగ్గడించితన్ను నిందించుకొన

1 మోసిన ; మ్రోసిన.

వలయు నతండు గొడుకుల దెసను వాగు రాజ్యంబు దెసను విగతాశులు గావ
లయు ననిపలికి మఱియును. 131

ఆ. రాజరాజుఁ జూసి రాజ్యసంపద ధర్మ,తనయుఁ జేరుపెంపు దారు దెలియఁ
గాంచి సాత్యకియును గవలును భీముండు, గారవించువారు గాక నన్ను. 132

క. సురగరుడోరగవిద్యా,ధరాదిభూతములు సూతతనయుని నేఁ డేఁ
బొరి వచ్చిన ననుఁ బొగడుచు, నరుగుం గా కునికిపట్లఁ గంబుజనాభా. 133

వ. అని యిట్లు సల్లాపంబు సేయుచుం గృష్ణార్జునులు నిజసేనఁ జేరి రంతకు మున్న
యిరువాఁగునం జేయం గలదొరలు దలపడినం బోరు ఘోరం బయ్యె నందు.

సీ కర్ణసూనులలో నొకం డుత్తమరాజునిచేతఁ జచ్చుటయు శోకాతురుండుఁ
గ్రోధదీప్తుండు నగుచుఁ గర్ణుఁ డాతని తురగకేతనములఁ దునుమ నాతఁ
డడిదంబు సేకొని యరదంబు డిగి కృపాచార్యరథ్యంబులఁ జంపి భీష్మ
పైరి తే రెక్కి నాశారద్వతుం డట్లు విరథుఁ డయ్యును బలువిడిఁ గడంగ

ఆ. నతఁడు పాదచారి యన యాశిఖండి య,వ్విప్రు నేయఁ డయ్యె వేగ మెద్ది
ద్రాణి యతనిఁ దనరథంబుపై నిడికొని, యనికిఁ దొలఁగి చనియె మనుజనాథ. 136

వ. అట్టియెడ

చ. అనిలసుతుండు దీవ్రవిశిఖంబులు పర్వఁగ నేచి యంబరం
బునడుమఁ దేజరిల్లురవిఁ బోలెడువేఁడిమి కోహటించి నీ
మొన దెరలంగ నారథికముఖ్యుఁడు పార్థుఁ దలంచి సారథిం
గనుఁగొని మానసంబు దలఁకంగ రణోగ్రత దక్కఁ యి ట్లనున్. 137

క. నరుఁ డన్నవర్తనము తెఱఁ, గరయుట కై మది గలంగ నట చనినాఁ డ
న్నరపతిదుర్దశ గని దు, స్తరశోకం బడరి తానుఁ బదవస్థుఁ డగున్. 138

తే. అయ్యిరువురకు నొకటి యై నట్టిదైన, మనము కౌరవసంఘుంబు మ్రగ్గఁ జేసి
గెలుపుగొంటిమయేనియు ఫలముదాన, నేమి గలదనువగఁ జిత్తమెరియఁజొచ్చె.

ధర్మభీముఁ డర్జునుగాక గోరి విశోకునితో విచారించుట.

క. ఐనను నిప్పటిదుర్గిఖము, మానింపఁగ మనకు నొండు మం దెయ్యది యీ
సేనల దొరలను గౌరవ, భూనాథుని సమయఁ జూచి పోవుట దక్కన్. 140

వ. అని పలికి యవ్విశోకునకు మనదిక్కుసిడంబులు సూపి యవి యెవ్వ రెవ్వరి
చిహ్నంబు లేర్పడం జూచికొనుము మనశరంబులకొలంది యె ట్లున్న దరయు
మనవుడు నతండు వీ రెవ్వరై రేమి నీ వలిగినఁ బడక పాఱక నిలువం జాలువాఁ
డిం దెవ్వం డస్త్రశస్త్రంబులసంపద యడుగ వలదు నేఁడు దెచ్చినవానిలోన
నాతెఱ్ఱులవ్రేఁగుపడి పూని వచ్చుబండి యొక్కటి యించుకయు వెలితిగాకయున్న
యది గాక యున్న నేమి భవద్బాహుదండంబునకు మూలధనం బైనగదా
దండం [1]బెల్లపనికిఁ జాలు నని చెప్పినఁ బవమానసూతి యాసూతుచేతి

1 బెల్లపనులకుం జాలు.

నప్పళించి. 141

ఉ. వేడుకఁ జూడు మేను బటువిక్రమకౌతుకలీలఁ బేర్చి చెం
డాడెద వైరులఁ విదురుఁ డప్పుడు సెప్పఁడె జూద మిట్లు గా
నాడెనె రాజరా జకట యాప్రతినల్ గడతేర్పఁ గాక బొం
కాడునె ధర్మజావరజుఁ డంచుఁ దదాప్తులు వంతఁ బొందఁగన్. 142

వ. అని వెండియు. 143

ఉ. ఉత్తమకర్మ మిట్టి దని యొక్కరుఁడుం దగఁ జెప్పలేఁడు నా
కిత్తఱి నేన పోలుతెఱఁ గెల్లను జేసెద నట్లుఁ గాక నా
చిత్తము మార్గవర్తియుఁగ శిక్షక మయ్యెడు ధైవ మంచు న
ట్లెత్తి భవద్బలంబుపయి నెల్లను జూ పడరించె నేపునన్. 144

వ ఇట్లు గలయం గనుంగొని యద్దిక్కు గలగుండు గొనుట యొతేంగి విశోకునితోఁ
గౌరవసైన్యంబు మనము దటుమకయ తాన కలంగెఁ గెలనం గవ్వడి గదిసెనొ
కాక యనుటయు వాఁడు నిపుణంబుగా నిరూపించి ముదంబునం బొదలుచు.

క. నరుఁ డడె కంటె కౌరవ, కరిసేనం గవిసెఁ గేతుకపిరుచు లంభో
ధరబృందముపైఁ గలయం, బరఁగుతటిల్లతలఁ దలఁపఁ బట్టయి నిగుడన్. 146

క. హరిమేనికాంతియును నరు, కిరీటరశ్మ్యాంశువులును గితిగొన రథర
థ్యరుచులు బెరసి విచిత్ర, స్ఫురణంబునఁ దేజరిల్లెఁ జూడు కుమారా. 147

వ. అనిన విని యంతరంగంబు సంతోషమయంబు గా నంగంబు వొంగ నేర్పడ
నాలోకించి విశోకునకు వృకోదరుం డిట్లనియె. 148

తే. వరవృడుల నూర్వ్వరను మేలివాజు లిరువ,దింటి నూళులు పదునాల్గు నిత్తు నీకుఁ
బసదనము నీవు నాకు బీభత్సరాక, సూపి ముద మొనరించితి సూతవర్య. 149

వ. అనియె నప్పుడు వారణఘటావిదారణంబు నేసి వాసవి వాసుదేవ్రతో మనతేరు
భీమసేనుఁ జేరం బోవ నిమ్మనుటయు. 150

క. అతఁడు హరులఁ దటుమఁగ ను,ద్ధతిఁ జనునెడ మనబలంబు దర్పమహోగ్రా
కృతిఁ బొదివినఁ జతురంగ,ప్రతతుల నన్నరుఁడు నేలపాలుగఁ జేసెన్. 151

ఆ. మందరంబుచేత మథిత మై దిరుగుసా,గరమునులివ్ర గెలిచె ధరణినాథ
పార్థుఁ డురవణింప బలువడిఁ [1]గలఁగెడు, కౌరవేంద్రసేన [2]కలకలంబు. 152

వ. కేతుచామరాతపత్రభూషణశకలంబుల నాశౌర్యభూషణుండు రణక్షోణికి విభూ
షణం బొచరించె నట్లు కర్ణువధంబునకు వేగిరపడి తటుమ నుఱక మనమొన
వెండియు నొండొండ పయిం గ్రమ్మిన నమ్మేటిమగండు. 153

క. పేరు గలరథికముఖ్యుల, సారథిరథరథ్య కేతుసహితంబుగ దు
ర్వారవిశిఖవిస్ఫురణవి,హారంబున శతచతుష్టయము పొడి చేసెన్. 154

---

1 గడఁగెడు. 2 కళవళంబు. 3 విస్మరణ.

వ. అవ్వీఁడిమికి వెఱచఱచి యచ్చటిమూఁక విచ్చుటయుఁ గర్ణుముందటిమోహారం
బుత్సాహతీవ్రం బయి యురవణించినం గని యన్నరుం డురగనికరంబునకుఁ
గవియుగరుడున్నిశైవడి నద్దెస కడరె నట్లడరుట యాలోకించి తనకట్టెదుటిమొ
న బెట్టు దాఁకి. 155

తే. హాయసత్త్వుండు వాయుజవప్రదీప్త, తనుఁడు హాయుతనూజుఁ డుదగ్రవృత్తి
నేచి బాహాసముల్లాస మెసకమెసఁగఁ, గనుపు గొట్టె వాలమ్ములఁ గౌరవేంద్ర.

వ. అవ్వీరునాటోపంబు సూచి కురుభూపతి ప్రధానసైనికులకుం జూపి యితండు
సమసిన నక్కడ సకలంబు సమయు మీ రొక్కమ్మడిం బొదివి పొరివుచ్చుం
డనిన వారును వారణాదిచతురంగంబులయగ్గలిక మెఱయ నతనిం జుట్టు ముట్టి
యస్త్రశస్త్రంబులం బొదువుటయు నతండు. 157

ఆ. వానినెల్లఁ ద్రుంచి వల వ్రచ్చికొని లీల, నిగుడుచోఱవోలె వెగడువడక
తఱిమి రక్తనదులు వఱపె మస్తకకూర్మ, హస్తభుజగతతుల నతిశయిల్ల. 158

క. కురువిభుఁడు సూచి శకునిం, బురికొల్పిన నాతఁ డుగ్రముగ మారొక్కని పే
రురమున నారాచంబులు, గురిసినఁ బవనజుఁడు సరకుగొన కారథికున్. 159

క. బలునారసమున నేసిన, నలఘులఘుత మెఱయ నాతఁ డది యిరుమూఁడ
మ్ములఁ దునియలు సేయుడు నతఁ, డలిగి యతనిధనువు దునిమె నల్లన నగుచున్.

ఉ. ఒండొకవిల్లు వుచ్చికొని యుజ్జ్వలపోడశభల్లముల్ సము
ద్దండత నేసె నీమఱఁది తత్తను వాడఁగఁ జాపకేతువుల్
ఖండము లై పడంగఁ దురగంబులు నొవ్వఁగ సూతుమేనఁ బెఁ
గండలు నెత్తురుల్ దొరఁగఁ గౌరవపుంగవుఁ డిచ్చు మెచ్చుఁగన్. 161

తే. అలిగిజమునాలుకయుఁబోనియతులశక్తి, వాయుపుత్రుఁడారథికుపైవైచెనతఁడు
వెరవుమైఁ బట్టి దాన నవ్వీరుబాహు, వుచ్చిపోవైవ మనమొన యుబ్బియార్చె.

శకుని భీమసేనుం దలపడి మూర్ఛితుం డై తనరథంబుమీఁదఁ గూలుట.

చ. అనిలజుఁ డట్లు పె ల్లెసఁగు నార్పులు సైఁపక మేటివిల్లు వే
ఱొని కనుదోయి చెంపుగ నకుంఠితవిక్రమ మొప్పఁ ద్రుంచె నా
తనిఘనకార్ముకంబు నిశితప్రదరంబులు మేన నించె నిం
చిన నతఁ డుర్వీ గూలెఁ గురుసేనకు బెగ్గల మగ్గలంబుగన్. 165

తే. కూలి మూర్ఛ మునింగినఁ గురువిభుండు
దనరథంబుపై నిడికొని యనికిఁ దొలఁగఁ
బోవుటయుఁ జూచి తమతమపోరు మాని
దొరలు దెరలిన మూఁకలు మరలి పఱచె. 164

వ. ఇట్లు [1]వెఱచఱచి యవిసినకలంబుజనంబులు దీవి సేరిన యట్లు కర్ణుం జేరి కాలు
దన్ని నిలిచె నన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 165

---

1 పఱచి యవిసిన.

తే. అట్టియెడఁ గృతవర్మ ద్రోణాత్మజుండుఁ
గృపుఁడు నృపతియుఁ గర్ణుండుఁ గినియఁ జాల
[1]రయిరె కిమ్మీరవైరికయ్యంబుకడఁక
యిట్టు లుండునె పదపడి యెట్టు లయ్యె. 166

వ. అనిన సంజయుం డమ్మహీపతి కిట్లనియె నప్పుడు కరూశపాంచాలచేదిసైన్యం బులఁ దఱుముటయుం గని కర్ణుండు గడంగిన మనమూఁకలుం బురికొని పవన తనయుతోడం బోరె నప్పాండవసేనాసముదయంబు రభసంబున రాధేయుం బొదివిన. 167

క. అతఁడు వివిధోగ్రవిశిఖ,ప్రతతులు నిగిడించి ఘోరభంగి నుదారో
ద్ధతి సూపినఁ జేడ్పడి త,చ్చతురంగంబులును గలఁగె జగతీనాథా. 168

చ. కనుఁగొని భీమసేనుఁడు శిఖండియు సైన్యవిభుండు ద్రౌపదీ
తనయులుఁ గేశవానుజుఁడుఁ దాఁకిన నందఱి కన్నిరూపు లై
తనువులు సించుచుఁ హాయవితానము నొంచుచుఁ గేతుదండఖం
డన మొనరించుచుం బెనఁగె డయ్యక క్రుయ్య కతండు గండునన్. 169

క. నకులసహాదేవులును వా,రికిఁ దోడ్పడి నిశితశరపరీతునిఁ జేయం
బ్రకటితబలశౌర్యుఁడు సూ,తకులోద్వహుఁ జేచి వారిఁ దలఁకం జేసెన్. 170

క. పెక్కుండ్రతోడఁ గర్ణుం, డొక్కఁడ పోరాడి యొక్కఁ డుక్కున వారిం
జిక్కువడం జేయుట గడు, నక్కజ మై యుండెఁ గౌరవాధిప చూడన్. 171

వ. ఇవ్విధంబున నద్దెసఁ జేయంగలమగల వెగ డందించినం బోక పొదుపుపాంచా లచేదిమాత్స్యాదివర్గంబులపై నతం డనర్గళప్రసారంబు లగుశరాసారంబులు నిగిడించినం గరిరథ ఘోటకభటావయవఖండంబులును వివిధాస్త్రశస్త్రశకలంబు లును జామరచ్ఛత్ర కేతుభూషణభాగంబులును భూభాగంబునం దొరఁగం బెరిఁ గి నెత్తురుటేఱులు వాఱ మఱియుం బొండవయోధవరులు వరుసం బోరి పోరి యంత కంతకు నివ్వటిల్లునాకర్ణుక్రోవ్వున నివ్వెఱపడిన నవీరుండు గోవులం దోలుకోల్పులికైవడిఁ గొంతేయబలంబులం బఱపఁ బొంచాలురు వెండియుం దండితనంబున నతనిం దలపడిన నాతండు పంచవింశతిరథికులం దునిమి వైవస్వతుచందంబునం బేర్చినం దూర్యరవంబులు సెలంగం దత్పుత్రులును దుర్యోధనకృపదుశ్శాసనులు నశ్వత్థామశకునికృతవర్మలుం బైకొని యాధర్మ నందనుసైన్యంబు సమయింప నది విచ్చిన నెలుం గిచ్చి పోనీక నిలిపి భీమ నకుల సహాదేవ ధృష్టద్యుమ్న శిఖండి ద్రౌపదేయులు గడంగి గౌరవసైనికులం గనుపుగొట్టం దొడంగినం బోరు ఘోరం బయ్యె నిత్తెఱంగున రెండుదెఱం గుల మూఁకలు దెగటాఱు చుండ గాండీవి దమమోహారంబున కుత్సాహం బెసంగ నొక్కవలన మనమొనల నెత్తుటం దోఁచుచుం గదిసి దలయొత్తి చూచి

---

1 రయిరి కిమ్మీర.

శౌరి నుద్దేశించి. 172

సీ. కర్ణునికేతువు గ్రా లెడుఁ జూచితే భీముఁడు లైనయుద్ధావధిక
జనులు పెక్కండ్రతో ననిసేయుచున్నవాఁ డితనిప్రాపునగురుసుతుఁడుఁగృపుఁడుఁ
గృతవర్మయును గురుపతి సురక్షితుఁ జేసికొని వీఁకఁ బొంచాలకోటి బడలు
వఱిచెద రురవడిఁ దఱిమి యారాధేయు గీటడఁగింతము ఘోటకములఁ
తే. బటురయమునఁ బోనిమ్మని పలుకుటయును, శౌరి యట్లులుసేయంగ శల్యుఁ డమ్మ
హోగ్రరథవేగమును నరునుజ్జ్వలంపు, లేపుఁ గని సూతపుత్రుతో-నిట్టులనియె.
క. కేతనకపిభయదం బై, తోఁతేరఁగఁ జక్రధరచతురసారథ్య
ద్యోతితవల్గనచారు, శ్వేతహరులు మెఱయ వచ్చు వీరునిఁ గంటే. 174
వ. అని మఱియును. 175
సీ. నవ్వోడుతలలను గ్రొవ్వారుచేతుల బిరుదులు వెట్టిన చరణములను
వాతులు దెఱచిన వాజిమస్తకముల గిరిశృంగములఁ బోని కరిశిరముల
నవయవభేదంబు లడఁగెడునట్లుగఁ దుము లైనబహుగాత్రసముదయముల
భయదంబు లై మహిఁ బడువిమానములట్ల యఱివఱి లైనట్టి యరదములను
తే. నేలఁ గప్పుచుఁ దనబాణజాల మడర, నెవ్వ రడ్డము సొచ్చిన నించుకయును
దవులఁబడక సమున్మథిఁ దివిరి మనల, దేఱి చూచుచుఁ బార్థుఁ డీదిక్కు గవిసె.
క. తోడై డాపట వలపటఁ, గూడి తఱుమువారు లేరు కోపంబున నీ
తోడిబవరమున కడరెడుఁ, గ్రీడి మనతలంపు గూడె గెలుపుము గడఁకన్. 177
ఆ. పాయ వడియెఁ సేన బరవస మలరంగ, మార్కొనంగ మేటిమగఁ డొకండుఁ
గలుగ నోపఁ డేపు దలకొన మనమ యి, బ్బలియుఁ దలపడంగ వలయుఁ గర్ణ.
వ. అనిన విని కర్ణుండు గవ్వడిబాహాబలంబును శౌర్యసారంబును దపగ్రభావం
బును ముక్కంటితోడ నెక్కటి పోరుటయును బాశుపతాదిదివ్యాస్త్రంబులు
వడయుటయును బురందరప్రముఖబృందారకులకు నజయ్యు లగుకాలకేయుల
నిర్జించుటయు విరాటుపసులం [1]బట్టించుకొనుటయు లోనుగాఁ గలవిశేషంబు
లుగ్గడించి కృష్ణుమాహాత్మ్యంబు వొగడి యిట్టివారల నే నొక్కరుండన మా
ర్కొని మదం బడఁగించెద మద్రనాయక మనతేరు వారియరదంబునకు సమ్ముఖం
బుగాఁ జనని మ్మనిన నతం డట్లచేయఁ గనుంగొని కురుపతి పురికొలుపఁ గృపకృత
వర్మగురుపుత్రగాంధారవిభులును గొందఱు కుమారులును విక్రమాటోపంబు
దీపింప సయ్యంగరాజుం గడచి యడరి యాఫల్గునుం బొదివిన నమ్మహాభుజుండు
హరిణకులంబు గనినసింగంబువిధమున విజృంభించి యారథికులపైఁ గలయ
వివిధవిశిఖంబులు నిగిడించి ధనువులు దునిమియు ఘోటకంబులఁ గూల్చియు
సారథుల సమయించియుఁ దత్సేనాచతురంగంబుల బడలువఱిచియు నబ్బలు
మగలం దెరల్చి యొత్తరించి కెలనన దురంబు సేయునమ్మరుత్తనయుం జేరం

1 బెట్టించుకొనుటయు.

జని బవరువిరోధిజనపయోధిమగ్నుం డగుచున్నయతని నుద్ధరించి సంప్రీతుం డగునతనికి నగ్రజుకుశలం బెఱింగించి సంతోషసాగరంబునం దేల్చి నీ విఁక శపి్ప యార్చి కొమ్మని పలికి రాధేయరభసోత్సాహసహితం బగునీబలంబువిూఁ దం గవిసిన. 179

కురుకుమారులు పదుగు రర్జునుం డాఁకి మృతు లగుట.

చ. తొడరి భవత్తనూజులు పదుంద్రు సముద్భటసింహనాదు లై
వడిఁ దనుఁ జుట్టు ముట్టుటయు వారలసూతహయధ్వజంబులం
బొడి పొడి సేసి యాతఁడు రిపుల్ వెగ డంద వెడందఱూపుల్
మెడలు దెగంగ నేసి రణమేదినికిఁ బలిసేసె నత్తలల్. 180

వ. అట్టియెడ. 181

తే. నవతికారవరథకులు గవిసి కడిమిఁ
బొదువుటయు నన్నిశరముల భూరిరయము
మెఱయ నందఱ దెగటార్చి తఱుమునతనిఁ
డాఁకె వేయుమున్నూఱుదంతావళములు. 182

వ. ఇట్లు డాఁకిన యాభీరాదిమేచ్ఛ[1]నికరంబుల నతం డనేకవిధవిశిఖంబుల విరియిం పం బైపైఁ గరితురగసుభటరథసమూహమ్ములు గ్రమ్మినం గని కడంగిన వడ ముడితోడ్పాటునం జేడ్పడియు నవి వోక పొదివి పెనంగిన గద గొని యరదంబు డిగ్గి యగ్గలిక నప్పవనతనయుండు దారుణరణవిహారంబున నెఱియ మెఱియం దఱుచుగా మెఱుంగువాలంపగములు గాండీవి గుప్పింప నప్పు డ మ్ముఖంబు చతురంగంబులయం దొక్కఁడేనియు రక్తంబునం దోఁగనియట్టిది లేక యుండె నట్లు గార్చిచ్చు వొదివినకాననంబు చందం బయి యాసైన్యం బు రూపఱి విఱిగి 'కర్ణ కర్ణ కావు కావు' మను నెలుంగులతో నతనివెనుక కొదిఁగిన నీకొడుకు లబ్బలుమగని బలసి నిలువ నావీరుండు దీవిసై వడి సమరా ర్ణవంబున మునుంగ నీక యమ్మోహారంబు నుద్ధరించి మార్విఁ దాటించి కిరీటిదె సకు నడరె నంతకుమున్న యరదం బెక్కి యనిలతనయుం డాధనంజయునిం గూ డుకొనిన నయ్యిరువురకుం దలకడచి పాంచాలు రాసూతనందనుందలపడుటయు.

తే. ద్రౌపదీనందనులును సాత్యకియు లోను
గాఁగఁ బొండవసైనికోత్కరము గవిసి
కూడికొనియెఁ బొంచాలురఁ గురువరేణ్య
యందఱకు నన్నిరూపులై యతఁడు పెనఁగె. 184

వ. అప్పుడు. 185

సీ. జనమేజయునిసూతుఁ దునిమి రథ్యంబున నో నేసి భీమతనూజనకుల
సుతులచాపములు ఖండితములు సేసి ధృష్టద్యుమ్ను మూవుల సమయఁ జూచి

---

1 నివహంబుల...విదళింపం బైపైఁ.

మెయి వెంచి సాత్యకిహాయములఁ గూల్చి కేకయకుమారుని జముకడకు ననుపఁ
డజ్జనకుం డల్గి తన్ను నొప్పించి [1]ప్రసేనునిఁ దాఁ జూచుఁ జెలఁగి చంపు
తే. టయును బుత్రశోకంబు గిన్కయు మనంబు
నందుఁ బిరిగొన రాధేయుఁ డతని నఱకె
శినివరుం డొండువాజులఁ దనరథమునఁ
బూన్చికొని వచ్చి తత్సుతుఁ బొదివె నధిప. 186

వ. ఇట్లు సూతపుత్రుం డగుసుషేణుం బొదివి శినిపౌత్రుండు. 187

చ. హయములఁ జంపి మప్పదిశితాస్త్రములం దెగటార్చుఁ జూచి తం
డ్రి యమునిచంద మై [2]తెగితిరే శినివీరుఁడ యంచు నేయుడు
న్భయదమహోగ్రతన్ నిగుడునారసముల్ నడుమన్ శిలీముఖ
త్రయమునఁ ద్రుంచి మేనఁ బ్రదరత్రితయంబు శిఖండి గ్రుచ్చినన్. 188

తే. కనలి యాసూతపుత్రుఁ డాతనిసిడంబు
ధనువుఁ దునుమాడి పార్షతతనయుఁ డగుసు
దేవుఁ దంద్రులు గనుఁగొనం గా వధించి
యేసె సుతసోముఁ డడరిన నేపు దఱుఁగ. 189

వ. వెండియుఁ బొంచాలరథికసంఘుంబులు రాధేయుమీఁద నురవణింప సమీరణ
సుతసహాయుం డగుసవ్యసాచి వానిం గడచి యక్కర్ణ నరదంబున కడరె నట్టి
యెడ నుత్తమౌజుండును జనమేజయుండును యుధామన్యుండును శిఖండియు
ధృష్టద్యుమ్నుండును నతనిం దలమిగిలి యబ్బలుమగనిం బొదివి యంద్రియుం
బులు దృఢాత్మునిం గలంపం జాలనిచందంబున నాసూతనందనుఁ [3]దెలర్పం
జాలరైరి వారలకేతుచ్ఛత్రసూతతురగధనుస్తూణీరంబులు రేణువులు నేసి
బహుబాణంబులఁ దనువులు నో నేసి సింహనాదంబు నేసిన యయ్యంగపతిపై
సుసంగతులై ద్రౌపదికొడుకులు గవిసిరి వారిం గూడికొని శినివరుం డాసేనా
పతి వారి నేయుసాయకంబులు ద్రుంచి యాతనికిం దోడ్పడుటకుం గడంగినకౌ
రవపతియంగంబున నెనిమిదిసునిశితవిశిఖంబులు గ్రుచ్చి వేర్చిన. 190

క. అలిసినయన్నరనాథుని, కెలఁకుల వెసఁ దమిని కర్ణకృపకృతవర్మల్
బలుతూపుల నేయఁగ న,న్నలువుర స్రుక్కించె నతఁడు నారాచములన్. 191

తే. దొరలఁ గడఁచి బలంబు లుద్ధురతనిగుడ
వారిమొనలు నెదిర్చిన ఘోరతుములఁ
సంగరం బయ్యె నయ్యవసరమునందుఁ
దాఁకె దుశ్శాసనుఁడు వాయుతనయుతోడ. 192

---

1 సుదేవునిఁ దాఁ జూడఁ గా వధించు.-2 తెగితేఁ. 3 గదల్పలేర్పరి.

దుశ్శాసనుఁడు భీమసేనునితోఁ బోరి చచ్చుట.

తే. సారథులయుబ్బువాజులచటులతయును, మెఱయనొప్పారుతేరులమీఁదఁ బొలిచి
రఘుడు గయ్యంపుచేడుక నాతఁడును న,తండుఁ జూపఱికన్నులపండు వగుచు.
క. ఒండొరులమీఁద నుజ్జ్వల, కాండము లడరించు చట్లు గదిసినయొడ భీ
ముండు ప్రమోదభరితచి,త్తుం డయి తగనిట్టు లనియె దుశ్శాసనుతోన్. 194
ఉ. ఆసభలోనఁ గొన్నఋణ మంతయు నీఁగఁగఁ గంటి వడ్డితో
బాస కొకింతయుం దొలఁగఁ బాఱకు తీర్చెద నిప్డు నేఁడు నా
చేసినపుణ్య మెవ్వరును జేయరు ని న్నిటు నేరఁ దెచ్చుటం
జేసి విధాత నాకుఁ గృప సేయుట గానఁగ వచ్చెఁ దమ్ముఁడా. 195
వ. అనిన విని యతఁ డతని కి ట్లనియె. 196
సీ. ఎఱుఁగుదు మఱిచితి నే లక్కయింటఁ జిచ్చిడి మిమ్ముఁ బఱిచినయిడుమలవియుఁ
[1]గాకయు నమ్మెయి గాంధారరాజు మాయన్నతో వెడజూద[2]మార్చి రాజ్య
లక్ష్మిఁ జేకొని కానలకుఁ బోవ నడిచితి మందుఁ బెక్కాపద లనుభవించి
యజ్ఞాతవాసార్థ మవ్విరాటునిప్రోలి కరిగి యత్యంతదైన్యంబు నొంది
ఆ. యట్లు మీర లునికి యప్రసిద్ధమె యివి, యేల రిత్తమాట లేటు పోటు
తలకు వచ్చి యనుఁడు దరహాసమునఁ గెంపు,గదురఁ బవనసుతుఁడు గడఁగి డాసి.
క. భల్లములు మూఁట సిడమును, విల్లు నటకి సూతకంతవిదళనమున శో
భిల్లి నిటలమునఁ బటుద,ర్పోల్లసితుం డగుచు నాఁటు నొకనారసమున్. 198
వ. దాన బీఱు వోవక దుశ్శాసనుండు. 199
క. తురగములఁ దాన నడపుచు, వెరవు రయము మెఱయ నొండువిలు గొని గాఢ
స్ఫురణమున భీముతనువునఁ, బరఁగించె మెఱుంగు లడరఁ బండ్రెం డమ్ములన్.
క. క్రోడన కోదండము దును,మూడెను సూతుమెయిఁ గ్రుచ్చె నాఱమ్ములు సం
క్రీడయపోలెను ముప్పది, యూడించెను మఱియుఁ దూపు లనిలజుమేనన్. 201
మ. ధను వొం డుగ్రత నెత్తి యేఁబదిశితాస్త్రంబుల్ మరుత్సూనుఁ డా
తనిగాత్రంబునఁ గ్రుచ్చినం గినుకమై ధైర్యంబు శౌర్యంబు నొ
ప్ప నతం డుజ్జ్వలభల్లయుగ్మయుగళస్ఫారాహతిన్ వాజులం
దునిమెం జూపఱు పిచ్చలింప విలసద్దోర్దర్పదుర్వారుఁ డై. 202
వ. ఇట్లు విరథుం డై వృకోదరుండు మెయివెంచి. 203
మ. గదలీలం గొని తేరు డిగ్గి మెఱుఁగుల్ గ్రమ్మంగ సారించి యు
న్మదయానంబునఁ గిట్టి ఘోటకములఁ ద్రుంచి బాహాబలం
బు దలిర్పఁ భవదీయసూనునరదంబుం ద్రెళ్లఁ ద్రోవంగ బె
ట్టిదపుందోమర మెత్తికొం చతఁడు దాఁటఁ నేలకుఁ గ్రక్కునన్. 204

---

1 గాక యే మమ్మెయిఁ 2 మాడి రాజ్య.

వ. అట్లు దాఁటి బెట్టు వైచినయత్తోఁపురం బురం బొడ నేచి యక్కీచకాదాతి పదుమూఁడువత్సరంబులు దమపడినపాట్లును బ్రతినచందంబును డెందమున నావహిల్ల నుద్దండగదాదండంబున దుశ్శాసను వైవ నతండు నెత్తురు దొరఁగ ధరణిం బడిన బెబ్బులి లేడికొదమం బొదువుపోలికం బొదివి మెడ ద్రొక్కి యొక్కుడుమదంబున నక్కుమారునితో ని ట్లనియె. 205

క. మును సభఁ బలికినదానం, దని వోవక యిచ్చటికి వెనకి వచ్చితి యే
మనియె దనుము నీమాటలు, వినుటకు నాకినుక సాల వేడ్కపడియెడున్. 206

వ. అని యమ్మహాబలనందనుండు మహోగ్రలోచనప్రభలు నిగుడ మనబలంబులం జూచిన. 207

క. నిగుడుదవాగ్నిజ్వాలల, వెగడంటినమృగకులంబువిధమున నతిభీ
తి గదిరి నలుగడ విచ్చిన, జగతీశ్వర యతఁడు మెఱసెఁ జక్కనిబయలన్. 208

వ. అప్పుడు నీయందుఁ జేయంగల సైనికులుసూచి తత్తేజోవిశేషంబునం జూడ్కులు మిఱుమిట్లు గొన వెఱచఱచి యంతంత తొలఁచవడియుండ. 209

శా. లీలం గేల నమర్చి మత్తగజకేళీసుందరోల్లాస మా
భీలత్వం బలరింపఁ ద్రిప్పుఁ జదలం బృథ్వీస్థలిన్ వైచు ముం
గాలం ద్రోచు మొగంబు వ్రేయు దెసలుగ్రస్ఫూర్తి వీక్షించు మో
కా లూఁదుం బయిఁ గ్రమ్మఱింగ మెడ [1]చిక్కం ద్రొక్కి నిల్పుఁ నగున్. 210

వ. ఇవ్విధంబున ఘోరవిహారంబు సలిపి భీమవిక్రముం డగునాభీమసేనుం డయ్యువ రాజునాననం బాలోకించి. 211

క. ఏ నురము వ్రచ్చి నెత్తురు, దేనియ [2]యిచె ద్రౌవెదం గదిసి ననుఁ గడిమిన్
మానుప దిక్కు గలిగిన, న్నాని [3]మ్మెలుఁగింపు మీమొనం గలవారిన్. 212

వ. అని పెలుచం బలికి కఠారంబు వెటికి యతనిమొగంబుమీఁద జళిపించి. 213

భీమసేనుఁడు దుస్సనేనుని యురంబు వ్రచ్చి రక్తపానంబు సేయుట.

మ. నరసింహుం డసుకేంద్ర వ్రచ్చుకరణి న్రౌద్రం బుదగ్రంబు గా
నుర మత్యుగ్రతఁ జీరి క్రమ్మురుధిర మ్ములాసి యై దోయిట
న్వార వారం గొని త్రావు మెచ్చుఁ జనికి న్మేనున్ మొగంబున్ భయం
కరరేఖం బొరయంగఁ జల్లికొను నక్కోరవ్యుఁ జూచుం బొరిన్. 214

వ. ఇట్లు దారుణభంగిం బ్రతిజ్ఞాకరణపూరణం బొచఱించి. 215

తే. తల్లి చన్నులపా లేను ద్రావ నెట్టు, లాననే పలుతెఱఁగులతేనియలును
ఖండశర్కరతోడిదుగ్ధంబు లనుభ, వింపఁబడవే యవియు నింతయింపు గావు.

చ. అని యెలుఁ గెత్తి పల్కి నలి నాడు మహోద్ధతిఁ ద్రుళ్లు నార్చుఁ బె
ల్చిన భుజ మప్పళించుఁ దమసైనికులున్ మనవారు రక్కసుం

---

1 సక్కం ద్రొక్కు. 2 వలెఁ ద్రౌవెదం. 3 మ్మెఱుఁగింపు.

డని వెఱఁగందువారు గళితాయుధు లయ్యెడువారు భీతి మూ
ర్ఛను బడువారు నై రణవిరామముఁ బొంద మదోత్కటాకృతిన్. 217

వ. పదంపడి. 218

మ. గద సేతం గొని యంత్యకాలయమరేఖం బేర్చి రక్తంబుచా
య దలిర్పం దను వుగ్రసుందరముగా నవ్వీరుఁ డేతెంచి యు
న్మదమాతంగములీల దోఁప మనసేనం బొల్పుఁ దోలి వే
పొదివెం గ్రమ్మఱి దుస్ససేను వికటస్ఫూర్తిస్ఫురన్మూర్తి యై. 219

వ. చలంబు నెఱియ నతనికాలు గేల నమర్చి మొగంబు గనుంగొనుచు నక్కి
మ్మీరవైరి యి ట్లనియె. 220

క. ఏమిర పసు లని యార్వవు, నీమాటలు నిలువఁబడియెనే పసరమ మి
మ్మేము మగుడ నిదె యార్చెద, మీమాటకు మాఱు పల్క రెవ్వరుఁ గంటే. 221

ఉ. నెట్టన యల్గినం దగునె నీళ్లను ద్రోచుటయుఁ బ్రవిషాన్నముం
బెట్టుటయుఁ మహాభుజగభీషణదంష్ట్రలపాలు సేఁతయుం
జుట్టలుఁ బెద్దలుం జెలులుఁ జూడ సభఁ నెఱి మాలి యమ్మెయిం
దిట్టున కోర్చు టెందుఁ గలదే విను గెల్వరె జూద మెవ్వరున్. 222

క. అని పలికి క్రమ్మఱఁగ మన, మొనమీఁదఁ బ్రమరివాఁతి ముద్దరలలితం
బునఁ గేలు మెఱయఁ జని తన, కన [1]లడఁగక దుస్ససేనుఁ గనుఁగొని పలుకున్. 223

ఉ. ప్రేవడి పోరియుఁ గాక ధృతరాష్ట్రుఁడు గన్నది యేమి యాసభం
దా వల దన్నఁ గీ డుడుగదా పతి లేఁ డనఁబడ్డకాంత నేఁ
డీవు గనుంగొనంగఁ బతియేడ్తొఱ నొప్పెఁ బతుల్ విజృంభిత
శ్రీ విలసిల్లుకామినులు సేడ్పడి రి ట్లపతిత్వదీనతన్. 224

క. విను మేను జేయఁ బూనిన, పనులం దొకటి గడతేఱెఁ బాపాత్ము సుయో
ధనుఁ బొరిగొని తల దన్నుదు, ననుఁ రెండవపనియుఁ దీర్ప నరిగెద నెలమిన్. 225

చ. అని యిలుఁ గెత్తి చెప్పి యతఁ డాతనిగీ టడఁగించి యార్చెఁ గ
ర్ణునకును లోను గా మనవరూథినియోధులకుఁ మహాభయం
బున మనముల్ గలంగఁబడి పోరికి నూల్కొన నీనిఱిచ్చపా
టున సకలాంగకంబులు గడుఁ శిథిలంబులుగా మహోగ్రుఁ డై. 226

క. జనపతియుఁ గృపప్రముఖులుఁ, గనుఁగొన నిట్లనిలసుతుఁడు భ్రాగ్రాజ్య మొడల్ గై
కొనినట్లు వేర్చి దుశ్శా,సనుఁ జంపుటఁ జూచి రోషసంరంభమునన్. 227

వ. నీకొడుకులు కవచియు నిషంగియుఁ బాశియు దండధారుండును ధనుర్గ్రహుం
డును నలోలుపుండును సహుండును షండుండును వాతవేగుండును సువర్చసుం
డును గూడి కవిసి వివిధవిశిఖంబుల నతనిం బొదివిన నంతకుమున్న దుశ్శాసన

---

1 లడరఁగ. 2 క్రోర్యాధిక్యం బునఁ జేర్చినట్లు.

ర క్తపానకౌతుకాధీనమానసుం డైనయాభీమసేను పై నెవ్వారు గడంగుదురో
యని క న్నిడి యుండి యతం డప్రతిహతంబుగాఁ బ్రతిన [1]దీర్చుటకుఁ బ్రీత
చిత్తుం డగుఫల్గునుండు భల్లదశకంబున నక్కుమారదశకంబుశిరంబులు దును
మాడె [2]నట్టిభీమార్జునుల యాటోపంబున కోటతి నీసైన్యంబు సమరవిముఖం
బయ్యె నాసూతనందనుండును భీతుం డై వదనంబు వెలవెలఁ బాఱ నూర
కుండె నప్పుడు శల్యుం డతని నాలోకించి యి ట్లనియె. 228

తే. ఉగ్రుఁ డై దుస్ససేనుని యురము వ్రచ్చి
రుధిర ముగ్రతఁ ద్రావుమరు త్తనూజుఁ
జూచి చేడ్పడి చె య్వేదెఁ జూచితే సు
యోధనుని నీవు నట్లైన నొప్పు నెట్లు. 229

క. బలియు రగురాజులును గాల్, నిలువక తెరలంగ వీరె నీప్రాపున శ
త్రులఁ దాఁకఁ దలంచి కృపా,దులు నిలిచిరి కూర్చికొను మతులధైర్యమునన్.

చ. కడు వెగ డంది యున్ననినుఁ గన్గొన [3]వీఁడె యుదారధైర్య మే
ర్పడ వృషసేనుఁ డొక్కరుఁడుఁ బొండుతనూజుల మార్కొనంగఁ బో
యెడు నరు నీవు దాఁక వలదే రణభారము నీభుజంబునం
దిడియె సమస్తముం గురునరేంద్రుఁడు దానిఁ దలంపు మిత్తఱిన్. 231

వ. అనినవిని యతండు సమరోన్ముఖుం డయ్యె వృషసేనుండు భీమసేనుపై నురవణింప
నకులుండడ్డపడి యక్కుమారునిసిడంబును గొడుగును గోదండంబును ఖండించిన.

చ. అలిగి యతండు వేఱొకశరాసన మెత్తి రథమ్ము ఘోటక
మ్ముల నిలఁ గూల నేయఁ బొలివోవనిధైర్యము పేర్మి వాలునుం
బలకయుఁ గొంచు మాద్రితొలుపట్టి ధరిత్రికి దాఁటి బెట్టుగో
ల్లలఁ జని తత్సహాయభట దారణకేలి యొనర్చి పేర్చినన్. 233

ఆ. కర్ణసుతుఁడు పలక ఖండించి కృష్ణస, ర్పంబుఁ బోనిపటు కృపాణ ముఱక
నఱికి నారసములు సాటించె నయ్యర్జు, నానుజన్ముమేన నల్ల నగుచు. 234

వ. అప్పుడు ధృష్టద్యుమ్నుండును యుధామన్యుండును నుత్తమౌజుండును శిఖండియు
జనమేజయుండును సాత్యకియు ద్రౌపదేయులును రౌద్రంబు శోభిల్ల రుద్రుల
పైవడి వృషసేనుపయిం గవిసిరఁ గృతవర్మకృపద్రౌణిదుర్యోధనులును శకు
నియుఁ దత్సోదరులు గొందఱును గ్రందం దఱిమి దుర్వారవిశిఖవర్షంబుల
వారలం గప్పినం గని గజసాధను లగుకళింగు లురవణించి. 235

క. కృతవర్మ సిక్కుపడ భూ,పతి సేడ్పడ శకుని వెగడుపడఁ దదవరజ
ద్వితయము ధరఁ బడఁ దీవ్రో, [4]దతిఁ బోరిరి చాపటంకృతంబులు సెలఁగన్.

---

1 దీర్చుటకు ఫల్గునుండు ప్రీతచిత్తుండైయుండె నంతభీముండు భల్ల. 2 నట్టిభీమునిఁ యాటో
పంబున. 3 వెండి. 4 ద్వయి...టంకృతులు సెలఁగఁగన్.

వ. ఇత్తెఱంగునం బోరినం గనలి కడంగి. 237

క. ఆమువ్వురుఁ జలమున ను,ద్దామదివ్వీపసహితచిత్రదళనంబున సం
గ్రామతలము రక్తాక్తం, బై మెఱయ బలాధిపత్రయముఁ జొరిగొనినన్. 238

క. తక్కటిరథికజనులు పే, రుక్కున నయ్యిభచమూంబు నొదిఁగించియునుం
జిక్కువఱిచియుం దునిమియు, నెక్కుడుమద మొప్ప మెఱసి రిభపురనాథా.

వ. మెఱసినం జూచి. 240

ఆ. అరద మెక్కి తతిమె నిలతనూజుఁ డవ్వీరుతోన పాండవేయసేనఁ
జేయఁ గలుగుదొరలు శితశరాసారంబు, లడర వారిమీఁద నడరుటయును.

వ. రణంబు దారుణం బయ్యె నందు. 242

సీ. కర్ణునియగ్రభాగంబునఁ గరిఘటల్ దునుమాడునకులనందనునిఁ గిట్టి
వృషసేనుఁ డమ్ములవెల్లిపైఁ బరఁగించి శితభల్లమున సూతుశిరము ద్రుంపఁ
గనుఁగొని యక్కర్ణతనయునిమీఁదఁ బొర్థాదులు గవిసిన నతఁడు పార్థు
ననిలజు మూఁడుమూఁ డమ్ముల నొప్పించి యాశరానీకుని నట్ల చేసి

తే. నకులుతనువునబాణసప్తకము సొనిపి, శార్ఙ్గధరుమేనఁ బండ్రెండు సాయకములు
వఱిపి పేర్చినఁ గౌరవప్రతతిమెచ్చి, పార్థువేడిమి యూహించి భయముఁబొందె.

చ. కెలఁకులయోధులం గడచి క్రీడి వడిక వృషసేనుమీఁద న
మ్ములు నిగిడింప నారథికముఖ్యునిమూఁపున నక్కుమారుఁ డే
పలరఁగ వాఁడితూపులు రయంబుమెయిం బది బెట్టు గ్రుచ్చి య
గ్గలిక ముకుందు నేసె నవకాండములన్ దివి ముట్ట నార్చుచున్. 244

వ. ఇట్లు విజృంభించిన. 245

అర్జునుఁడు వృషసేనుని మృతిఁబొందించుట.

మ. భ్రుకుటిస్ఫూర్జితఫాలభాగుఁ డగుచుం బొంగారి యాసూతపు
త్రకుకోదండము బాహుదండములుఁ జిత్రస్ఫూర్తిఁ దున్మాడి మ
స్తక ముగ్రోద్ధతిఁ గ్రూరభల్లవిలసద్ధారాహతిం ద్రుంచె బా
ణకళాదుర్దముఁ డన్నరుండు పతియు న్రాధేయుఁడుం జూడఁగన్. 246

వ. ఇవ్విధంబున వృషసేను సమయించుటం జూచి కర్ణుండు శోకవ్యాకులచిత్తుండై
కన్నీ రొలుకం గోపాటోపంబున నుద్భటుం డగుచు నమ్మహారథునితేరికి సమ్ము
ఖంబు గాఁ దనయరదంబు వఱపించి యర్జున యర్జున యని యాహ్వానంబు
సేసిన నతండును సవిశేషోత్సాహంబునం బొదలి యడరె నట్టియెడ దురంబు
దక్కి యిరువాఁగునుం బరమకౌతుకంబునం గనుంగొను చుండ నయ్యిరువురు
రామసన్నిభంబులు నాదిత్యసంకాశంబులుఁ ద్రినయనప్రతిమంబులు నగునాకా
రంబుల నుల్లసిల్లిరి వారలయొక్కటికయ్యం బాలోకించు కుతూహలంబున
సుర పితృ విద్యాధర సంయమిసంఘంబులును శచీపతి ప్రజాపతి పశుపతులును

లోనుగా ననేకదివ్య లేతెంచి నభోభాగంబున నిలిచి రప్పుడు బ్రహ్మ రుద్రుల కిట్లనియె. 247

కర్ణార్జునులద్వంద్వయుద్ధారంభమున బ్రహ్మరుద్రేంద్రుల ప్రశ్నోత్తరములు.

క. ఇరువురు నతిరథులు సమ,స్ఫూరణులు విక్రాంతిపరులు శూరులు వీ రొం
డొరువులతోఁ బెనఁగఁగ న,శ్వర మగు జగ ముడుపరాదె సమరం బనఘా. 248

క. అన విని యాదేవుం డ,వ్వినజభవున కిట్టు లను నవార్యోద్ధతు లీ
ఘనభుజులు వీరిరణ మె,ట్లును జెల్లుం దప్ప దప్పలుకు విడు మింకన్. 249

వ. అని యి ట్లమ్మహాత్ములు సల్లాపంబులు నేయ నాకర్ణించి పాకశాసనుండు సప్రణ
యంబుగా బ్రహ్మ కిట్లనియె. 250

చ. తపము నుదాత్తశౌర్యము నుదగ్రబలంబును గల్గు క్రీడిక
య్యపువెర వెక్కు డై గెలుచునట్లు గ నీవు దలంపవే పురా
ణపురుషు లైనకృష్ణుల రణంబున శాత్రవు లాక్రమించుటం
గుపితమనస్కు లైన నిలకుఁ బ్రదు కెమ్మెయిఁ గల్గనేర్చునే. 251

వ. నరనారాయణులకు నెందును జయంబు ధ్రువం బని తొల్లియుం జెప్పితి రిమ్మహా
త్ములు జయించుట లోకహితంబు గర్ణుండు ద్రోణభీష్మప్రాప్తం బైనపుణ్యలోకం
బు వడయుఁ గిరీటి చిరకాలం బిడుమలం బడినవాఁడు గావున రాజ్యసుఖంబు
లనుభవించుం గాక యనిన నప్పరమేష్ఠి వీరలజయాపజయంబులు నిశ్చయిం
చి పలుక నేల యనుటయు నీశానుం డతని నాలోకించి నిశ్చయించుట మేల కాక
యొ గ్గేమి నిశ్చయింత మని కలిసికొని యతండునుం దానును వాసవువలను
విలోకించి కృష్ణార్జునుల నుద్దేశించి. 252

తే. మహితమును లగువీ రెందుమాఱు లేక,మెలఁగువా రయి కాదె జన్మించినారు
వినుము నీచెప్పినట్టుల వీరి నొరులు, ధిక్కరించుట లోకహితంబు గాదు. 253

వ. వీరికి జయంబు ధ్రువం బని పలికి యంత నిలువక వీరిజయంబులు ధ్రువం బయ్యెడు
మనవుడు నయ్యమడవిభుండు సురమునిప్రభృతులం గలయం గనుంగొని
దేవదేవు లిరువురు నేకమతంబు గా నిశ్చయించిన లోకహితం బగునానతి
యాకర్ణించితిరే మీచిత్తంబు లిత్తెఱంగున కనుకూలంబులు గావలయు ననిన
నందఱు నది యిట్టిద కాక యొం డగునే యని రనిమిషులు గుసుమవర్షంబులు
గురియించుచు దివ్యదుందుభిధ్వానంబులు సెలంగించి రయ్యవసరంబున నఖిల
భూతంబులును విస్మయోత్ఫుల్లనయనంబు లగుచు నమ్మహాద్వంద్వయుద్ధంబు
వీక్షించువేడుక నొండుదలంపులు దక్కి యుండె నట్లు దార్కొనినమహనీయ
రథంబులు రెంటియందును సన్నాహసముజ్జ్వలు లై యొప్పువాసుదేవార్జును
లును గర్ణశల్యులును దమతమశంఖంబు లొత్తి రప్పుడు.

తే. రెండుసేనలశంఖభేరీముఖంబు, లైనబహుతూర్యములపటుధ్వాన నుడరి

నింగి [1]వొంగారె నత్యంతనిశ్చలంబు, లయ్యె సైనికనికరంబు లద్భుతముగ.255

సీ. కపికేతనము హస్తికక్ష్యయు నమ్మహాబలు లిద్దఱును దపోబలమువలనఁ
గన్నవి యై బుద్ధి గల్గి శోభిల్లు నుర్వీశ యప్పుడు కపి యెరఁగి హస్తి
కక్ష్యపై నడరినఁ గయ్య మూరెంటికిఁ గలిగె నం దాహస్తికక్ష్య దెరలె
నంబుజాక్షుండు మద్రాధినాథుండును దృక్కలహంబునఁ దేజరిల్లి

తే. రర్జునుండును గర్ణుండుఁ దర్జనంబు, లైనచూడ్కి లొండొరువులయాననములఁ
బఱపి రాకృష్ణపార్థులబలుపు శల్య, కర్ణచిత్తదౌర్బల్యముల్ గానవచ్చె. 256

వ. అట్టియెడ నాసూతనందనుండు మద్రపతి నాలోకించి. 257

తే. అర్జునుఁడు నన్ను నోర్చిన యట్టులైన, నెట్లు సెప్పుమ యనుడు మద్రేశుఁ డేను
గృష్ణు లిద్దఱ నొక్కటఁ గిట్టి తీవ్ర, బహుళశరజాలములపాలుపఱుతు ననియె. 258

ఆ. అట్ల సవ్యసాచి యడిగిన మురవైరి, నగుచు నినుఁడు గూలినను ధరిత్రి
పతియలైన మేరు వొఱగినఁ గర్ణుచే, నీవు గోలుపోవు లేల కలుగు. 259

వ. అని వెండియు. 260

ఉ. [2]అట్టిద లోకపర్యవస మాదురవస్థకు స్రుక్కనేర్తునే
కిట్టుదుఁ గర్ణశల్య లనుకీటములం గరతాడనంబులం
బెట్టుదు నేలఁ గౌరవులఁ బీనుఁగుపెంటలు గాఁగ ధర్మజుం
గట్టుదుఁ బట్ట మన్న నగి గాండివి యద్దనుజారి కిట్లనున్. 261

ఉ. నవ్వుల కంటిఁ గాక యని నాకు నశక్యమె కర్ణశల్యులం
గ్రొవ్వడఁగించుటే ద్రుపదుకూఁతురు గొల్వునఁ బడ్డపాటునఁ
నెవ్వగఁ బొందుచుఁ సమయనిష్ఠ నడంగితిఁ గాని యింక నా
మువ్వురుఁ బూని వచ్చినను ముట్టెదఁ గర్ణుని నేలఁ బెట్టెదన్. 262

మ. అరదంబుఁ సిడముఁ హయవ్రజము శల్యాంగంబులుం జాపముం
గరకాండంబులుఁ బెక్కుభల్లముల నుగ్రస్ఫూర్తిఁ దున్మాడి ని
ష్ఠురభల్లం బొకటఁ సుయోధనునిచూడ్కుల్ నీఱుగా నిప్డ యు
ద్ధురగర్వోన్నత మైనకర్ణుతలఁ ద్రుంతుం జూడుమీ వేడుకన్. 263

ఆ. కర్ణమద్రపతులకాంతల విధవలఁ, జేయువాఁడ నీవు సెన్ను మిగిలి
నగుచు నేఁడు ద్రుపదనందనవీనుల, ధర్మసుతునిచెవులఁ దనివు నినుపు. 264

క. సంతసపువార్త వచ్చుము, కుంతికి నే దంతి దరువుఁ గూల్చినక్రియ దు
ర్దాంతగతిఁ గర్ణుఁ గూల్చుట, యంతయుఁ గన్నారఁ జూచి యచ్యుత రొలమిన్.

వ. అని పలికె నాసమయంబున నుభయసైన్యంబులజనంబులకు నంబరంబున
నున్న దివ్యసమూహంబులు నందు గీతన్మృత్తంబుల నుల్లసిల్లునప్సరోగణంబు
లుం గాన నైన నద్భుతంబున వారు ననిమిషులైయుండి రప్పు డేకనిశ్చయ

---

1 వొంగారె. 2 ఇట్టిద లోకపర్యవస మే దురవస్థకు.

లగుకర్ణుండును దుర్యోధనుండును నచ్చెరువాటునం బొరయక దురంబుమీఁది భరంబునం బొలిచి రిరువాఁగునైనికులు గిరీటికిఁ గర్ణునకు నభిముఖంబుగాఁ దల మిగులఁ దగ దనుబుద్ధిని భయంబునను ద్రథంబుల్ రెంటిని బలసి నిలిచి రమ్మహావీరులు ధనుర్ధ్వతులను బాణప్రభలను దీవ్రతేజంబులును బ్రదీప్తు లై కల్పాంతసూర్యులచందం బగుచు నొండొరుల నోర్చుకడంకలఁ బేర్చి రయ్య వసరంబున నశ్వత్థామ గురుపతిఁ జేరం జని కరంబు సేతం దెమల్చి సాంత్వన [1]స్వరంబున ని ట్లనియె. 266

అశ్వత్థామ దుర్యోధనునకు హితోపదేశంబు సేయుట.

చ. కలన గురుండు భీష్ముఁడును గాండివిచేఁ బడి రంగరాజు వా
రల కధికుండె యాతని దురంబున నోర్వఁ గలండె పూని యే
వల దని బుద్ధి సెప్పిన నవశ్యము నాతఁడు నిల్చు నీతనిఁ
నిలుపుము నీవు ధర్మసుతునిం దగుమాటలఁ దేర్పఁ జొప్పడున్. 267

వ. తెలిపిన దామోదరుండునుం దెలివి నొందు. 268

క. భీముఁడుఁ గవలును ధర్మజు, చే మరలెడువార లేను జెప్పెడిపలుకుల్
భూమీశ కురుకులమునకు, నీమొనరాజులకుఁ బ్రజకు హిత మూహింపన్. 269

చ. వలవదు నన్ననుం గృపు నవధ్యులఁగాఁ గొని క్రీడి గెల్వ శ
క్తు లని తలంప భీష్ముఁడును ద్రోణుఁడు లోక మెఱుంగఁగా నవ
ధ్యుల హరికల్మి నారథికు దోర్బలలీల నడంగి [2]పోరె య
చ్చలమొ ఫలంబొ యిం కయిన సంధి యొనర్పుట మేలు వారితోన్. 270

చ. హరి సనుదెంచినప్డు మన మమ్మెయిఁ బల్కితి మింక సంధికి
న్వార వగు కేల గల్గు నని నీవు దలంపకు మాంబికేయు భూ
వరుఁడుగఁ జేయు ధర్మజుఁ డవశ్యముఁ బొందునృపాలుపాల యే
వురకు నమర్చుఁ గాని చనవ్రఁ వెలిమెచ్చును నొల్లఁ డేమియున్. 271

తే పాండవులయట్ల రాధాసుతుండు నాదు
పలుకులకు నియ్యకొను నీవు బ్రదుకు తెరువు
వట్టు బ్రదికిన నెల్లశుభములుఁ గలుగు
నీసు మానుము చచ్చిన నేమి గలదు. 272

క. వెడతలఁపు లుడిగి సంధికి, నొడఁబడు మిది లెస్స దీని కొడఁబడమి గడుం
జెడు తెరు విప్పటి [3]పదసుఁ, గడవఁబడుట ద్రాటఁ దప్పుకరణియ చుమ్మీ. 273

చ. అన విని యమ్మహీరమణుఁ డాతని కి ట్లను నిర్దు దుస్సనే
నునిపని దీర్చి మారుతతనూభవుఁ డాడినమాట యేర్పడ
న్వినియును సంధి సేయుటకు నీ వభిలాషము సేత యొప్పునే

---

1 పూర్వంబున. 2 పోవరే చలమొ. 3 ప్రదనం, గడపఁబడుట.

పెనఁకువ కర్ణుఁ డే లుడుగు బేలవె మానుము ద్రోణనందనా. 274

శా. శ్రాంతిం బొందినవాఁడు పార్థుఁ డపరిశ్రాంతుండు గర్ణుండు దు
ర్దాంతోదగ్రత నేఁడు గీటడఁచు నీతం డాతనిఁ బ్రహ్మాయ
త్యంతంబుఁ శిశిరత్వ మొందినను గోత్రాళుల్ వడం గాడినం
గుంతీసూనునిచేతఁ గర్ణున కనిం గోల్పాటు వాటిల్లునే. 275

వ. అని పలికి యజ్ఞనపతి తనసైనికుల నాలోకించి సమరసముత్సాహాపోషణంబు లగుభాషణంబుల ముఖరుం డగుటయు నఖిలతూర్యంబు లొండొండ మ్రోసెఁ బొండవబలంబునను భేరీపణవాదులరణనంబులు నిగిడె నప్పుడు కర్ణుండును నర్జునుండును. 276

క కరి కరి గిరి గిరి నంభో,ధర మంభోధరముఁ బెలుచఁ దాఁకినక్రియఁ దాఁ
కిరి కడఁగి గగనతటియును, ధరణియు మ్రోయుచు వడంక ధరణీనాథా. 277

క. మెఱయ వెలిమూవులును గడు,మెఱుఁగా రెడునరదములును మింటను మంటల్
వఱపెడు వాలమ్ములుఁ జూ,పఱు నత్తోలుతాఁకు వెఱఁగుపడఁ జేసె నృపా. 278

వ. ఇవ్విధంబున నవ్వీరోత్తము లుదాత్తభంగిం దలపడి పెనంగం దొడంగిన నుభయసేనలవారలు నార్పులు నింగి ముట్టఁ జెలంగి రట్టియొడ. 279

మ భరితోత్సాహతఁ బేర్చి దీప్త లడరఁ భల్లమ్ములొక్కుమ్మడిం
బరఁగం జేయుము కర్ణగాత్రములలోఁ బార్థుండ వే త్రుంపు మి
క్కురుభూపాలకు రాజ్యకాంక్ష దొరయే ధోదండపాండిత్యవి
స్ఫురణం గర్ణుఁడు నీకు నీబలుపు నేపుం జూపు మత్యుగ్రతన్. 280

వ. అని పాంచాలురు పార్థజయార్థసంభాషణంబులు నేసిరి కౌరవులును గర్ణుడగ్గటి.

చ కడఁగుము నీదుబాణములఁ గవ్వడి గూలినఁ జాలు నంతతోఁ
జెడుదురు పాండవుల్ రణము సేయునుదగ్రత యెల్లఁ దక్కి పే
రడవుల కేఁగి సాధుమును లై చరియింతురు కౌరవేంద్రుఁ డీ
పుడమి సమస్తముం బొగడు పొంపిరి వోవఁగ నేలు లీలతోన్. 282

వ. అని తతిమిరి ప్రొద్దునుం జాల వ్రాలెఁ గాలాంతకప్రతిము లగునప్పార్థకర్ణు లన్యోన్యజయార్థు లై పెనంగునప్పుడు. 283

కర్ణార్జును లొండొరులమీఁద దివ్యబాణంబు లేయఁబూనుట

సీ. కర్ణుండు పదిచండకాండంబు లర్జునుతేనువునఁ జొనుప నర్జునుఁడు దీప్త
ఘనబాణములు పదునెనిమిది కర్ణు మీఁ బరఁగింప నయ్యంగపతి దశోగ్ర
చక్రమార్గణముల సరభసంబున నొంచె నన్నరు నాతండు నట్టి వన్ని
శరములు రాధేయు[1]నురమున నాటించె నతఁడు దొమ్మిదివాలురమ్ము లతని

తే. వక్షమునఁ గ్రుచ్చి సాయకద్వయముశౌరి, మేననిగిడింప బీభత్సుఁడేను మెఱుఁగు

1 నురము నాడించిన.

తూపు లాసూతపుత్రు నెత్తుట మునుంగ, నేసె బాహాసముల్లాస మెసకమెసఁగ

చ. అలిగి కడంగి సూతసుతుఁ డచ్యుతపార్థుల దీప్రబాణపం
క్తులఁ బొదువం బరాక్రమకుతూహలి యవ్విజయుండు పిన్నన
వ్వాలసి ముఖాంబుజంబునగు నొప్పుగఁ దద్రథరథ్యకేతుసూ
తులను దదీయగాత్రమును దూపులవెల్లి మునుంగఁ జేసినన్. 285

క. ఆతఁడును దురగసారథి, కేతుయుతము గాఁగ మించె గ్రీడయపోలెన్
శాతశరవృష్టి నన్నరు, నీతెఱఁగున మఱియుఁ బెనఁగి [1]రిద్దఱు గడఁకన్. 286

శా. ఆయుగ్రాహవకేలి నిట్లు నిపుణుం డైయొప్ప నప్పార్థుఁ డా
గ్నేయాస్త్రం బరివోసి దారుణమహాగ్ని జ్వాలికల్ భీషణ
స్ఫాయద్భంగి నభస్థలిన్ నిగుడ దర్పస్ఫూర్తి శోభిల్ల రా
ధేయాంగోద్దహనాభిలాష మెడఁదన్ దీపింప చెట్టిసినన్. 287

ఉ. అంతకకోపవహ్ని విపులాకృతి గైకొని వచ్చినట్లు మి
న్నంతయుఁ దాన యై కవియునవ్విశిఖంబు మనంబులోన నా
వంతయు శంక లేక సముదగ్రత వారుణమార్గణాహతిన్
శాంతనుఁ జేసె విక్రమవిశాలుఁడు గర్ణుఁడు మాకు నుబ్బుగన్. 288

ఆ. ఫల్గునుండు మేఘబాణ మేసిన భూన,భోంతరంబు సంభృతాంధకార
మయ్యె సూతసూనుఁ శనిలాస్త్ర మేయుడు, నాతమంబు నిరిసె నాక్షణంబ.

ఉ. అర్జునుఁ డైంద్రబాణము సమంచితభక్తి[2]ధరించి మంత్రవి
స్ఫూర్జితగాండివుం డయి రిపుప్రకరంబులు సంచలింప న
త్యూర్జితశక్తి నేయుడు మహోగ్రబహుప్రదరప్రకారతా
దుర్జయలీల నిర్మథనదోహలి యై యది కర్ణుఁ గిట్టినన్. 290

క. అతఁ డభిమంత్రితబాణ,ప్రతతిఁ దదుద్రేక మడఁచి పార్థునిమేనన్
శితశరములు నినిచిన మా,రుతపుత్రుఁడు గనలి యన్నరున కిట్లనియెన్. 291

ఉ. సూతసుతుండు నీయెదుర స్రుక్కక నిల్చుట కాక నీశర
వ్రాతము నిల్వరించి యనివారణ నొంపఁ దొడంగె ఖాండవం
బేతెలి వొంది కాల్చితి మహేంద్రుఁడు నివ్వెఱఁ గంది యుండఁగా
నాతెలి వాత్మ నూల్కొలిపి యగ్గలికం దెగటార్పు మీతనిన్. 292

చ. తెగి మన కగ్గ మై యరుగుదెంచినవాఁ డితఁ డల్క యింక నో
దుగడకుఁ బోవ కుండఁగఁ గడున్ వెస డగ్గతి యేఁ గపాలముం
బగులుతునో గదానిహతిఁ బార్థ భవత్ప్రికటప్రతిజ్ఞకై
తగ దని మాన్పఁ దేని నిశితప్రదరంబులఁ ద్రుంపు కంతమున్. 293

వ. అని పలికె నప్పుడు. 294

---

1 రిద్దఱును దగన్. 2 దలంచి.

సీ. పుండరీకాక్షుండు గాండీవితో నీదుదివ్యబాణములు రాధేయుచేతఁ
దూలపోవుటయు బల్ దూపుల నాతండు నిను నొంచి యిట్లు పేర్చినవిధంబు
నుత్సాహ మెడలి నీ వునికియుఁ గని కురుసంతతి యార్వఁ బాంచాలకోటి
పిఱుసని పోవంగ నెఱుఁగవో యెఱిఁగియుఁ గగఁజేయునది లేక వెగడుపడితో

తే. చక్ర మిచ్చెద నతని మస్తకము దునుము, మనిన నగుచుఁ గిరీటి బ్రహ్మాస్త్రమధిక
నిష్ఠ మై నేయ నది బహునిష్ఠురప్ర,దీప్తశరమూర్తిఁ గర్ణునిదెసకు నడచె. 295

క. ఆరథికుఁడు దలఁకక నియ,మారూఢప్రౌఢభావుఁ డగుచుఁ దదస్త్రో
దారతరబలమునన త,ద్దారుణసంరంభ ముడిపె ధరణీనాథా. 296

తే. ఉడిపి తోడన కవ్వడి యొడలఁ గృష్ణు
మేన మూఁడుమూఁ డడరించె మెఱుఁగుఁదూపు
లన్నరుఁడు గర్ణుతనువు శల్యాంగకములుఁ
జించెఁ దొమ్మిదితొమ్మిది శితశరముల. 297

ఆ. మొనసిక్రీడి వఱీయు మూఁడు నెనిమిదియు, రెండు నాల్గు పదియుఁ జండమార్గ
ణములు గ్రుచ్చె సూతనందనుమై నతఁ, డుల్బక యతనిమార్వి యూడనేసె.

వ. ఏసి మఱీయు శితశరంబులం బొదువం బొలి వోవక పార్థుం డాగుణంబు సమా
హితంబు సేసి పెల్లేసిన రయంబున రాధేయుం డతనిశింజిని శిథిలంబు గాద
కాక యని తలంచె నాధనంజయుం డతనివింటినారి వికలంబుఁ గాఁ జేసి. 299

క. చిఱునగవుతోడ మైమఱు, వఱువుళ్లుగఁ జేసి యతనియంగము దోఁగం
బఱపె రుధిరంబు బెడిదప్ర, మెఱుఁగువెడఁదయంపగమి నమిత్రులు దలఁకన్.

చ. తెరలక కర్ణుఁ డవ్విజయుఁ దీవ్రశరత్రయవిద్ధుఁ జేసి మం
దరధరు నస్త్రపంచకనితాంతహతిం గడు నొంచె నాశరో
త్కరము [1]వరప్రభావకలితం బగుటన్ మగుడంగ వచ్చె ని
ష్ఠురరభసం బెలర్వ మధుసూదనుఁ గ్రమ్మఱ నేసె నాతఁడున్. 301

క. అలఘుపటుభల్లపంచక,ముల రెంటం గ్రీడి చిత్రముగ నయ్యస్త్ర
మ్ములు మూఁడు మూఁడు శకల,మ్ములుగాఁ దునుమాడె జనులుపొగడన రేంద్రా.

క. కర్ణునిమెయి నాలోనన, కర్ణాంతాకృష్టచండకాండము లధికో
దీర్ణక్రోధంబున న, భ్యర్ణగతుం డగుచుఁ గ్రుచ్చె నతఁ డే పలరన్. 303

చ. మఱియు నరుండు సూతసుతు మర్మవిభేదన మాచరించిన
న్నెఱుఁగులు గ్రమ్మునమ్ముల వినిశ్చలధైర్యము పేర్మి నాతఁ డు
క్కఱిక పెనంగె దానఁ గన లగ్గల మై వెస నమ్మహాభుజుం
డతిమతిఁ జీకటుల్ గవియు నట్లుగ రోదసి నించెఁ దూపులన్. 304

తే. వెగడుపడి చక్రరక్షకుల్ వెనుక దిక్కు,గాచురథికులుఁ బార్శ్వసంగతులుఁ గమ్ము
విడువఁ జాలక లజ్జ వో విడిచి రపుడు, గర్ణువారలు వాఱుట గని విభుండు.

---

1 వరప్రసాదకలితం.

క. ఆదిక్కు-వారు భీముం, డాదిగ నని సేయ కుండు నన్నియతియొడం
దా దైన్య మొంది తప్పం, గా దని యూహింప నీని కలఁకకతమునన్. 306

దుర్యోధనుఁడు తనయోధుల నర్జునుం దలపడఁ బురికొలుపుట.

వ. ఇరుగెలంకులమూఁకలం గలయం గనుంగొని యెలుం గెత్తి. 307

క తొడరుఁడు పొదువుం డేయుఁడు, పొడువుఁడు బీభత్సుఁ బ్రిదిలి పో నీకవెసం
బడ వైవుం డొక్కు-మ్మడిఁ, గడఁగి యనుచుఁ జేయి వీచెఁ గౌరవనాథా. 308

క. విను మతఁ డిమ్మెయిఁ బురికొలి,పిన రథ కరితురగసుభటబృందములు రయం
బున నురవణించె నయ్య,ర్జునుపైఁ దగువారు నిలిచి చూచుచు నుండన్. 309

వ. ఎదిరి సైన్యంబు సమరంబు దొఱంగి యుండుట యెఱింగి కడంగుట పాడి
గా దని దొరలు దురంబునకుం జొర కుండిరి గాండీవి కోదండగుణ[1]రణనభరి
తభూనభోంతరుం డగుచు వివిధవిశిఖజ్వాలాకలాపంబులవేఁడిమి సూపిన నే
పతి వెఱచి యమ్మూఁకలు వఱచిన నక్కు-రునాథుం డద్దొరల నుద్దేశించి. 310

క. బీరమును లావుఁ గల్గిన, మీ రందఱుఁ గర్ణు నొకనిమీఁదన యిమ్మో
బో రెల్లఁ ద్రోచి ఫల్గునుఁ, జేర కునికి యాయుధోపజీవుల తెఱఁగే. 311

వ. అనిన విని యుల్లంబుల లేనియుత్సాహంబు దెచ్చికొని వా రొక్కు-మ్మడి నుర
వడించిన. 312

మ. భరితక్రోధమహోగ్రవృత్తి సిడములో భంజించుచుఁ సూతుల
న్ధరణిం గూల్చుచుఁ జాపముల్ నఱుకుచు స్రక్థ్యంబులం జంపుచుఁ
నరుఁ డాభీలపరాక్రముం డగుడు దైన్యం బంది వె న్నిచ్చి వి
చ్చిరి వా రందఱు దివ్యసంఘము నుతించెం జూచి యవ్వీరునిన్. 313

చ. కురుపతి వెండియుం దఱుమఁ గోల్తలు సేయర క్రమ్మఱంగ నె
వ్వారు నతిభీతి నిట్లు మనవా రెడ గాఁ జని చూచు చుండి ర
ప్పరుసున నాసమిద్ధరణిభాగము శూన్యతఁ బొందఁ గర్ణుఁ డ
న్నరుఁ దలపడ్డ నప్పటిరణంబు మహాద్భుత మయ్యె భూవరా. 314

చ. శ్రమమున సోలు చుండియుఁ బరాక్రమసంపదసొంపు మీఱ దు
ర్దమవివిధాస్త్రజాలతిమిరంబుల నొండొరుఁ గప్పి కప్పి శౌ
ర్యములును బాహుపీర్యములు రాజుల నచ్చెరు వందఁ జేయ ను
గ్రముగఁ బెనంగి రయ్యమరరాజతనూజుఁడు సూతసూనుఁడున్. 315

వ. అట్టియొడఁ దక్కినపత్యం బై తత్సోదరుం డగునైరావతుండు పెనిచి యుప
లాలింప నుల్లసిల్లినయశ్వసేనాభిధానుం డగునాగకుమారుండు సర్పముఖశ
కారంబుగైకొని తనయొద్ద నుండఁ దాను బసిండియెఱుం బెట్టి యనుదినంబును
గంధపుష్పంబుల నక్షతంబుల నర్చించుచు నయ్యర్జునుమీఁదం బ్రయోగించు
వాఁడై యున్న యట్టియమ్మహానీయాస్త్రంబు రోషావేశవివశుం డగుచుఁ బుచ్చి

1 రవభరిత 2 యునిచి నట్టియమ్మ.

కొని తలదెగ వ్రేయుటకై యక్కర్ణుండు సముదీర్ణజ్వాలాజాలంబు లంబరంబు నం బర్వఁ జూపఱు హాహాకారంబులు సేయం గార్ముకగుణంబున సంధించి తెగవాపినం గని [1]యూరధికుచూపు కంఠంబుచక్కటికిం గాక తప్పి యపాంగ ప్రదేశంబుకొలంది యగుటంజేసి యది నెపంబుగా శల్యుం డతనికిఁ జిత్తవైక ల్యం బొసఁగింపం దలంచి యీసంధానంబు మెడ దునుముట కనుగుణంబు గాదు నిపుణంబుగా నిరూపించి యొండుభంగి సంధింపు మనినఁ గర్ణుండు గన లునఁ గనుఁగవఁ గెంపు గడలుకొన నమ్మద్రపతిం జూచుచుఁ జూచి. 316

క. ననుబోఁటిజోదునుం గా, దని పలుకఁగ నేర్పు నీకు నంత గలదె య
ట్లును గాక వినుము కర్ణుం, డినుమా యొకశరము దొడుగునే పరులు నగన్.

వ. అని పలికి కలుషం బగుచిత్తంబుతో నెలుం గెత్తి ఘల్లున ఘల్లున పొలిసి తం చు నేసిన. 318

క. పలుదెస మంటలు ప్రబ్బఁగ, నలఘుస్ఫురణమున నిగుడు నయ్యస్త్రంబుఁ
జలజాక్షుఁడు గని పంచాం,గుళమాత్రము రథము ధరణిఁ గ్రుంగ నదుముడున్.

క. సురగరుడఖచరవిద్యా, ధరఖేచరు లంబరం బుదాత్తధ్వనిసం
భరితముగఁ బొగడి రమ్మురఁ, హారు దివ్యప్రసవవిరచితార్చనతోడన్. 320

సర్పముఖశరంబున నర్జునకిరీటంబు భూమిపైఁ బడుట.

మ. కురువంశోత్తమ వారిదిక్కు ప్రజ సంక్షోభింప నప్పాఁపతూ
పు రయం బుగ్రము గాఁగ బిట్టడరి దంభోళిప్రభగ్నక్షమా
ధరశృంగాకృతి గా హరించె బహురత్నస్ఫీతరశ్మిచ్ఛటా
స్ఫురితం బైనకిరీటముక్ విజయునొప్పుం దేజముం గుందఁగన్. 321

తే. జనులు విహ్వలు లగునట్టి ఘనరవంబు, దిశలయందు నాకసమున దీటుకొనఁగఁ
గర్ణుఁ డట్లు భేదించె దిక్పతులచేత, నైనఁ జెడనికిరీట మయ్యహిశరమున. 322

క. సురపతి దపంబు సేసినఁ, బరమేష్ఠి ప్రియంబుఁ బొంది బహుమానపుర
స్సరముగ నిచ్చినయది య, క్కిరీట మరిభీషణత్వకీర్తిదము నృపా. 323

ఆ. వనధివాసు లగునివాతకవచు లను, దనుజు లాపురందరున కజయ్యు
లైన నతఁడు వనుప నర్జునుఁ డోర్చిన, మెచ్చి యక్కిరీట మిచ్చె నధిప. 324

చ. వినుము నరేంద్ర చూడ విన విస్మయ మిట్టిది [2]పాఁపరమ్ము వా
త నెగయు ఘోరరూపభయదప్రథమానవిషాగ్ని జిహ్వికల్
దనికినఁ బెల్చ మండుచు నిలాస్థలి డొల్లె నినుండు పశ్చిమాం
బునిధి నితాంతదృశ్యరుచి పొ ల్పెసఁగం బడుభంగి దోఁపఁగన్. 325

వ. అప్పుడు. 326

ఉ. శృంగము లేనినీలగిరి చెల్లునఁ గ్రీడి కిరీటహీనుఁ డ

---

1 యూపాఁపర్వ పశరంబు. 2 పామురమ్ము; పాముటమ్ము.

య్యుం గనుపట్టి వెల్లతల యొల్లియ మాళి దృఢంబు గా నము
ర్చెం గురునాథ పూర్ణశశిచెన్నునఁ బూర్వమహీధరంబు కాం
తిం గడచన్నయందము ప్రతీతము గాఁగ నటించు చాడ్పునన్. 327

వ. అట్లు రాధేయకరప్రముక్తం బై కిరీటంబు నిర్దహించి నేలం గలపినయమ్మహో
రగంబు గ్రమ్మఱం గవిసినం గని కమలనాభుండు గవ్వడితో మనమీఁద మగు
డ నిమ్మహాసర్పంబు సనుదెంచు చున్నయది యనిన నతం డిది యొక్కఁడిపా
మిట్లు వచ్చుటకుఁ గతం బేమి యని యడిగిన దీని నెఱుంగవే ఖాండవం బేర్చు
నప్పుడు దనతల్లిని రక్షించికొని యనలంబునకుఁ దప్పిపోవం బోవ నీక నీ వేసిన
నన్నాగాంగన మృతిం బొందె నప్పగ వాటించికొని కర్ణుకడ నమ్మెయి నున్న
యశ్వసేనాభిధానభుజంగంబు. 328

తే. ఆతఁ డేయఁ గిరీటంబు నపహరించి
దానఁ గోపంబు వోవక తాన కడఁగి
నిన్నుఁ బరిమార్పఁ గడఁగెడు నన్న నెఱిఁగి
యాఁఅపటుభల్లములఁ దునుమాడె నతఁడు. 329

వ. అ త్తెఱంగున. 330

సీ. ఉరగంబుఁ దునిమి వే మరలి కర్ణునిమీఁదఁబడియుఁ బండ్రెండును బటుశరములు
నిగిడించి యుజ్జ్వలం బగుదొడ్డనారసం బేసిన నది రుధిరాసవంబు
పానంబు సేయుచు మే నుచ్చి చనిన దండాహతం బైనమహాహివోలె
సాసూతనందనుఁ డత్యుద్గ్రం డయ్యు నంతకుమును [1]పాఁపరమ్ముచేత
తే. నర్జునుఁడు సావమికి వెఱఁగంది యాతఁ, డటులు గెరలి పండ్రెండువాలమ్ము లేసి
పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి, కొఱఁతగా నూఱుశరములనుఱకనొంచె.
క. వెండియు బలువిడి నయ్యా, ఖండలసుతునురము గ్రూరకాండంబుల నొం
డొండ కడు నొవ్వ నేసి య, తం డుబ్బున నార్చె గగనతల మద్రువంగన్. 332
ఆ. ఆర్చి పెలుచ నట్టహాసంబు నేసిన, నలిగి యతఁడు భల్లములఁ దదీయ
భూరికంకటంబు పొలు పఱి నఱికి యు, ల్లసితమకుటకుండలములు డులిచె. 333
వ. డులిచిన నబ్బలుమగండు. 334
క. శిరమునఁ గర్ణంబుల నె, త్తు రొలుక బరిమేనితోడఁ దూలక బాహు
స్ఫురణంబు మెఱయ సాయక, పరంపరలు నరునిమీఁదఁ బఱపెం బెలుచన్. 335
తే. వానిఁ దునుమాడి యాపాండుసూనుఁ డలఘు
శరచతుష్కతిఁ బోదివి నెత్తురులు మేనఁ
బఱప గైరికనిర్ఝరప్రకరశోభి

---

1 పామురమ్ము, పామటమ్ము.

తాచలము వోలి పొలిచె నయ్యంగరాజు. 336

ఉ. అమ్మెయి నుగ్రుఁ డై మఱియు నర్జునుఁ డుజ్జ్వలవత్సదంతకాం
డమ్ములు పెక్కు సత్వరదృఢస్ఫురణం బలరంగ నేసి ర
థ్యమ్ముల సూతుఁ గేతనము నాతనితేరును గూడఁ గప్పె మే
ఘమ్ములు గ్రమ్మి భూధరము గప్పినభంగిఁ దలంపఁ బట్టుగన్. 337

వ. ఇవ్విధంబున విక్రమకుతూహలి యై విజృంభించె నప్పుడు. 338

ఉ. నెత్తుటఁ దోఁగి మేను కమనీయరుచిం గొమరార బాణసం
పత్తి యుదగ్రతఁ మెఱయ భాస్వరుఁ డై యరదంబుమీఁద భూ
పోత్తమ కర్ణుఁ డొప్పె నరుణోజ్జ్వలమండలకాంతిపూరము
న్మోత్తపుదీప్తులుం దగ నినుం డపరాద్రి వెలుంగుచాడ్పునన్. 339

వ. ఇట్లు సూతనందనుండు నొచ్చియుఁ బొలివోనిబంటుతనంబున జంట మెఱుం
గులు చదలం బరఁగ శరంబు లడరించుచు బహుబాణంబులు రేణువులు గాఁ
జేయు చుండ సవ్యసాచిదివ్యాస్త్రవిలాసంబు భాసమానం బయ్యె నయ్యవసరం
బునఁ గాలుం డదృశ్యాకారంబున. 340

బ్రాహ్మణశాపంబునఁ గర్ణురథచక్రంబు భూమిం గ్రుంగుట.

క. భూసురశాపంబున నిదె, యీసూతజురథముచక్ర మిలఁ గ్రుంగెడు వీ
తాసుఁ డగు నీతఁ డని సే,నాసముదయయుగ్మకము వినం బలికె నృపా. 341

వ. పరశురాముదత్తం బయినభార్గవాస్త్రం బనుపేరితిమహనీయసాధనం బప్పుడు
రాధేయునకుం బ్రతిభాసింప కుండె డాపటికల్లు [1]గ్రుంగినఁ దేరు ఘూర్ణిల్లె
నట్లు జామదగ్న్యమహీసురులశాపంబు లస్త్రబలంబునకు రథంబునకు వైకల్యం
బాపాదించి చిక్కువఱిచుటయును సర్పముఖశరం బాభంగి నిష్ఫలప్రయత్నం
బగుటయును దనమనంబున నొవ్వఁడరి యక్కర్ణుండు గరంబులు విదుర్చుచు 342

తే. ధర్మవాదులు ధర్మతత్త్వప్రధాన, చిత్తు లగువారిఁ బూని రక్షించు ధర్మ
మందు రది బొంకు గావించె నతులధర్మ,శీలుఁ డగునన్ను ధర్మువు సెలవు లేద.

క. అని ధర్మంబును దూఱఁగఁ, దను నర్జునుబాణవితతి [2]దద్దయు వడిఁ దాఁ
కినఁ గర్ణుండు విషాదం,బున వెండియుఁ బెద్ద దూఱు భూవరముఖ్యా. 344

క. కన లధిక మైన లావె,క్కినయయ్యంగపతి నొంచెఁ గృష్ణార్జునులక్
సునిశితశరములు మఱియుం, జొనిపెను దనధైర్యమహిమ సుర [3]లగ్గింపన్. 345

వ. అలిగి యర్జునుం డాశీవిషంబులుం బోనివిశిఖంబు లాఱు కర్ణుమే నుచ్చి చన
నేసినం గ్రోధభాసితుం డై యతండు బ్రహ్మాస్త్రంబు ప్రయోగించుటయు నప్పా
ర్థుం డైంద్రాస్త్రంబు ప్రయోగించిన. 346

క. అమితబలం బగుబ్రహ్మా, స్త్రముచే నయ్యస్త్ర మపహృతం బగుటయుఁ జి

---

1 డిందిన; డించిన. 2 దాఁకిన నొవ్వా, నినఁ గర్ణుండు. 3 లు నుతింపన్.

త్తమున విషాదము దనుకఁగఁ, గమలాక్షుఁడు గారవమున గాండివిత్రోడన్.347

వ. నీయస్త్రం బిప్పుడు కర్ణాస్త్రంబుచే విధ్వస్తం బయ్యె నిట్లు గా నేల యన వుఱుఁ గవ్వడి - బ్రహ్మాస్త్రప్రయోగంబున నమ్మహనీయసాధనంబు బాధితంబు నేసి గాధేయాంగంబు బాణజాలంబులం బొదివి నొప్పించిన నమ్మేటిమగండు గాండీవంబు మార్వికోటిఁ బాసి పో నేసిన నాసవ్యసాచి మగుడ నమర్చి మార్గణంబులు నిగిడించిన రయంబున నాసూతపుత్రుచూడ్కి కమ్మార్వి యూడుట దోఁప కుండె నవ్వీరుండు వివ్వచ్చువిశిఖంబులు వారించి యతని నొంచిన వెండియుఁ బుండరీకాక్షుండు సహస్రాక్షునందను నుద్దేశించి. 348

క. నిను నొంచువాఁడె కర్ణుం, డనితరసులభప్రకారమగుభుజవీర్యం
బున నసమానోజ్జ్వలఖే, లనమునఁ దెగటార్పు శరవిలాస[1]నిరూఢా. 349

వ. అనునప్పుడు విషవిస్ఫురద్భుజంగభంగికం బైనబాణంబు రౌద్రమంత్రసహితంబు నేసి కర్ణుండు పార్థప్రాణంబులు గొన నప్పళించి సంధింప మున్ను గొండొకక్రుంగినచక్రంబు[2]కుండ మునుంగం దిగఁబడిన నొడ్డిగెడ వై యరదం జేటునకు నను వీక తక్కిన నుక్కఱి యక్కర్ణుం డప్రతీకారంబు లగురోష విషాదంబులఁ గన్నీ రొలుక రథంబు డిగ్గి కవ్వడిదెసఁ గనుంగొనుచు నిటనియె. 350

సీ. అరదంబుచక్రంబు ధరఁ జాలఁ గ్రుంగిన నెత్తెద నంతకు నేయ కుండు
మేను భూమిస్థుఁడ వీవు రథస్థుండ వియ్యెడఁ దగ వగు నేయ కునికి
విరిదలవానిని విరథుని నాయుధం బిడినవానిని శూరు లేయ రెందు
మహిని శూరుఁడ వనుమాత్ర గా దుత్తమకులుఁడవు రణధర్మకోవిదుండ

ఆ. విట్టి నీవు దగినయట్టిభంగిన యని, నేయ వలయు నిట్లు నెప్పు లెల్ల
బాడి యేర్పడంగఁ బలుకుట గాని గో, విందునకును నీకు వెఱచి కాదు. 351

వ. అనిన విని యచ్యుతుం డతని కి ట్లనియె. 352

క. ఏమీ తగవును ధర్మము, నీమనమున నేఁడ పుట్టెనే గర్వము ను
ద్దామదురభిమానము నే,లా మఱచితి కర్ణ యాచలం బెట వోయెన్. 353

అ. పరమధర్మపరులు పాండుభూవల్లభ, సుతులు వారి నతులశుభము లొందు
ధర్మహీను లైనధార్తరాష్ట్రులకుఁ బా,టిల్లు నివ్విధమున నెల్లచేటు. 354

వ. దీనికి నీవు కటకటంబడినం బోవునే యని పలికి వెండియు. 355

సీ. గొంతియు నందఱుగొడుకులు సుఖ్తులై యుండంగ లక్కయిల్ మండఁ జేసి
కపటంపుజూదంబు ఘటియించి ధర్మాత్ముఁ డగుధర్మసుతుసిరి యపహరించి
యంతఁ బోవక ద్రుపదాత్మజఁ దెచ్చి సభాస్థలి నమ్మెయి భంగపఱిచి
యమ్మహాత్ములఁ జంప నడవికి ఘోషయాత్రావిధినెపమున దాడి వెట్టి

---

1 నిరూఢిన్. 2 కుండు; గుండు.

తే. బాలు నభిమన్యు నొక్కని బహురథికులఁ
బనిచి చంపించె మీసుయోధనుఁడు దలఁపఁ
గాని యిప్పాపముల కాదికర్త వీవ
యిన్నియెడలను నీపాడి యెందుఁ బోయె. 356

వ. అని యిట్లు కృష్ణుండు గర్ణుతో నాడుమాటలఁ దోడ్తోడం బెరిఁగినయద్ధనంజయు మనంబు రోషానలంబు రోమకూపంబులఁ బటుజ్వాలారూపంబులవెడలుట యతి విస్మయప్రదంబై యుండె నయ్యగ్రమూర్తి సముదగ్రపరాక్రమంబునం గురి యుపటుబాణాసారంబు వారించి యనీశ్వరునంగంబున నయ్యంగపతి నిశితాస్త్రం బులు నిగిడించుట మహాద్భుతం బయ్యె నత్తెఱంగున నీడంబోక పెనంగునతం డతిరయంబున నన్నరునిం బదిదొడ్డనారసంబుల నొప్పించిన నత్తేజోధనుం డాజ్యధారాచ్ఛటాసేకంబున నుద్రేకంబు నొందినహుతవహుండునుం బోలె మండి శత్రుసంత్రాసనంబును మిత్రోల్లాసనంబును బ్రగుణమణిజాంబూనదమయంబును జనప్రస్తుతిపాత్రంబును హస్తికక్ష్యోత్థకంబును నగునతనికేతనంబును గనకపుంఖ ప్రభాభాసితం బైనభల్లంబునఁ బడనేసినం గౌరవులు నిజయశోబలదర్పప్రియం బులమొత్తంబులు వడుటగాఁ దలంచుచు హాహాకారంబులతో నారాధేయుని దెస నిరాశు లై రట్లు ప్రస్ఫీతకేతుపాతనం బొచరించిన దానం గనలి కర్ణుం డతినిశితక్రూరనారాచజాలంబులు గృష్ణార్జునులమీఁదం గురిసి వెగడుపఱిచి యరదంబుపిఱిందికొమ్ముక్రిందికి మూఁపు సొనిపి లావున నెత్తిన రథచక్రంబు విడువక భూమి గులపర్వతకాననసముద్రసహితం బొఱయంగుళంబు లెగసె నట్లు కర్ణుండు రథంబు నిలిపి మీఁదికిం జని యెప్పటిబాణంబు సంధింప వెండియుఁ జక్రంబు క్రుంగినఁ గ్రమ్మఱ రథంబు డిగ్గి యెత్త నమరె నయ్యవసరంబునఁ గృష్ణుపనుపునం గ్రీడి దోడన. 357

మ కులిశప్రస్ఫుర[1]ణాసహాసనవిభాగుచ్ఛంబులం గల్గి యూఁ
కలిమై వచ్చుకృతాంతవక్త్ర మన నుగ్రం బై మురారాతిరు
ద్రులచక్రంబును శూలముం దెగడుచుం గ్రూరంపు టొప్పారు నం
జలికం బైనమహాస్త్రముం దొడివి కర్ణం బబ్బునం జేయుచున్. 358

క. ఏను దపశ్చరణంబున, దానంబున గురుజనాభితర్పణమున ని
త్యానూనవ్రతశీలుఁడ, నేనియుఁ గర్ణుతలఁ ద్రెంచు నీశర మనియెన్. 359

క. అని తెగ నిండఁ దిగిచి యే,సిన నయ్యస్త్రంబు రోదసీకుహరంబుం
దనమెఱుఁగుల నించుచు నిరు, మొనలజనుల గాఢమూర్ఛ ముంచుచు నిగిడెన్.

ఆర్జునప్రయుక్తం బగుఘోరశరంబు గర్ణశిరంబు ద్రుంచుట.

చ. నినదసముద్భటస్ఫురణ నింగి వగుల్పఁగ సర్వభూతకం
పన మగు చమ్మెయిన్ నిగిడి పార్థివసత్తమ యేమి సెప్పుదుం

1 ణాపహాసిసువిభా.

దునిమె శిరంబు ర క్తమునఁ దోఁగుచుఁ గర్ణునియట్ట వజ్ర ఘో
రనిహతిఁ గూలుగైరికధరాధరముం 1దలఁపింపఁ బట్టుగన్. 361

క. చరమగిరినుండి పడియెడు, తరణికరణి సూతపుత్రుతల వడఁ గాంతి
స్ఫురణోజ్జ్వలంబు నతిసుం,దచమును నగుకాయ మట్లు ధరణిం బడియెన్. 362

తే. అధిప యంతన గను విచ్చి యఖిలజనులు
గనుఁగొనంగ నయ్యుజ్జ్వలతనువు విడిచి
చని సముద్దీప్త మైనతేజంబు వారి
జాప్తబింబంబు సొచ్చె నత్యద్భుతముగ. 363

వ. అట్టియెడ. 364

క. వినుము మహీసురశాపము, మనుజేంద్రా సూతపుత్రుమరణాంతం బై
యునికినొ రథచక్రము మే,దినిఁ గ్రుంగుట లేక తొంటితెఱఁగున నుండెన్.

తే. దారుణాస్త్రజాలాంశులవైరిసైన్య,తాప మెనరించి యాసూతతనయతరణి
పార్థదుస్తరకాలవైభవము గడవ, ననువు లేమి నవ్విధమున నస్తమించె. 366

క. సూతతనూజుఁడు వడినం, బ్రీతిం బొంచాలు రార్వఁ బెల్లుగఁ దూర్య
వ్రాతంబు సెలఁగ సమ్మో,దాతిశయము వొందెఁ బాండవానీకంబుల్. 367

క. నిడుఁగేలుఁ బలుతొడలు, న్వెడఁదయురము నై రణావనిం గర్ణునొడల్
పడి యున్నఁ గని విషాదం, బడరి తొలఁగుమాడ్కిఁ గ్రుంకె నర్కుం డంతన్.

తే. నిర్గతప్రాణు రాధేయు నిజకరములఁ, గరుణఁ బెంపున నంటుట కారణముగఁ
బావనస్నాన మెనరింపఁ బోవునట్లు, లపరజలనిధిలోనికి నరిగె నినుఁడు. 369

వ. అప్పుడు. 370

తే. కామఁ బొసినకమలంబుకరణిఁ బొలుచు
కర్ణుతల యిలఁ బడియు నుదీర్ణకాంతి
నొప్పునట్టయుఁ జూచి శల్యుండు సిడము
ద్రెస్సి మో డైనయరదంబు ద్రిప్పె నధిప. 371

క. బలితపువెస నాఁబోతుం, బులిగొనినం బసులు వాఱుపోలికిఁ గ్రోధో
జ్జ్వలుఁ డగుపార్థుఁడు గర్ణునిఁ, బొలియించిన సీదుసైన్యములు వెఱఁ బఱచెన్.

తే. దీనవృత్తి శల్యుండు నీసేనజనులు, నట్లు పాంచాలు రుబ్బున నార్వ సిగ్గు
వడక పాండవమధ్యముసిడము మరలి, మరలి చూచుచుఁ బాఱిరి మనుజనాథ.

ఉ. గాండివము క్తబాణమునఁ గర్ణుఁడు గూలుటయుం దలంకి శ
ల్యుం డరదంబు ద్రోలుటయు నొక్కమొగిఁ భవదీయసేన లొం
డొండ 2కలంగి పాఱుటయు నుల్లసితుం డయి చూచి వాయుపు

---

1 దలపించునట్లుగన్. 2 కలంగఁ బాఱుటయు.

త్రుండు మహావిరావమున రోదసి పిక్కటిలంగ నార్చినన్. 374

క. ఆనినదంబున బొండవ, సైనికహృదయములు సౌఖ్యసంపద నొందెన్
మానవనాథ భవత్సుత, మానసములు శోకఘూర్ణమానము లయ్యెన్. 375

వ. ఇవ్విధంబున నరదంబు దోలికొని యరిగి యమ్మద్రపతి బాష్పాకులలోచనుండును దీనాననుండును సుదీర్ణతరనిశ్వాసుండును సైన్యకోరవేశ్వరుం జేరంజని యతనితో ని టనియె. 376

చ. నరవర యెందుఁ జూడమె రణంబులు కర్ణుఁడు నర్జునుండు సం
గర మొనరింతురే యిటులు క్రౌర్యనిరూఢికి దివ్య లొంది ర
చ్చెరు వది యట్టు లుండె విను చెప్పెద నెంతయు భీతిఁ బొంది రా
హరియు నరుండుఁ గర్ణువడి [1]కంత విధాత్రుఁడు దప్పె వానికిన్. 377

వ. అని వెండియు. 378

మ. ధరణీచక్రము నీవ యేలుటకు నుత్సాహంబు వాటించి పో
రిరి ప్రాణంబులు డాఁపమిం బడిరి వీరిం జూడు మంచుం దురం
గరథేభంబులు చుట్టుఁ గూలి వికటాకారంబు లై యుండ నొ
ప్పి రణోర్విం బడి యున్న భూపతులఁ జూపెం జూపి యారాజుతోన్. 379

వ. మతీయు నమ్మద్రపతి యింద్రయమవరుణకుబేరులఁ బోల్పందగిన [2]యింతలింత లు మేటివగలు మనకార్యంబునకై శౌర్యంబును బాహువీర్యంబును మెఱయించి ధైర్యంబు వొగడొందం బెనంగుట విఫలంబగుట విధికృతంబు దీనికి వగవంబనిలే దని చెప్పి ధనుర్గిఖండంబుల నాయుధశకలంబులఁ గేతనాతపత్రచామరగజఘంటాతురంగకింకిణులతునియలం గంకణకేయూరహారమకుటంబులతు ముళ్లనభిరామభీషణం బగురణాంగణంబు సూపి నీకయి పెనంగి సమసినసైన్యంబు నాలోకింపు మనునప్పు డసురాంతకపార్థులు పాంచజన్యదేవదత్తంబులు పూరించిన నింగి వగుల్చునమ్మహారవంబున గుండియ లవిసి కురుబలంబు లత్యంతవికలంబు లయి వినిపాతితరావణనందనుఁ డగుసుమిత్రానందనుసింహానాదంబున భయం బంది పఱచుదానవసేనలచందంబున నీకొడు కున్న నెలవు విడిచి వలియం బాఱిన వెలువెలంబాఱు నక్కురుపతితో నాశల్యుండు సంధ్యాసమయం బయ్యె నేఁటికిఁ గయ్యంబు సాలింపుము వేగుటయుఁ జేయవలయుకర్జంబు సూచికొంద మనియె నట్టియెడఁ గృపాశ్వత్థామకృతవర్మశకునిసుశర్మప్రభృతు లగుదొరలు పాండవజయంబునకు దైన్యంబునొందినయాననంబులతో నిశ్వాసంబులు నిగుడ నక్కురుపతిఁ జేరం జనుదెంచిన నతండు మూఁకల మరల్ప రామియు దొరల యుత్సాహావైకల్యంబును శల్యమాటలతెఱంగు నూహించి మరలి కర్ణుం బేరొక్కని విలాపంబు సేయుచు హాకర్ణ హాకర్ణ యనునెలుంగులతో బలంబులఁ

1 సంత. 2 యంతలంతలు.

దివియ నియమించినం దివిసి కౌరవులు దోడం జనుదేర నిజశిబిరంబునకుంబోయె
నప్పోవుట జూదంబున నోడి పాండునృపకుమారులు పురంబు వెడలి యడవికిం
బోవునప్పటిభంగి రై యుండె నయ్యవసరంబున. 380

చ. తనువులఁ గర్ణబాణము లుదాత్తగతిం జెలువొందఁ గౌరవుల్
కనుకనిఁ బాఱ శౌరియును గవ్వడియుఁ వెలుఁ గొంది రొక్కెడ
న్వినుతమరీచు లై పొడిచి నిర్భరసంతమసంబు నల్గడం
జన నభిరామమూర్తు లగుచంద్రుని సూర్యునిఁ బోల్ఁ బట్టుగన్. 381

వ. ఇట్లొప్పి యమ్మెయిఁగుంగుటమ్ములు పెఱికి వైచి యొండొరులయాసనంబు లాలో
కించి రాత్రిముఖం బయ్యె విరోధుల వెనుకొనుటకు సమయంబు గా దని సంభా
షణంబులు నేసి తమసేనలం దివియ నియమించి. 382

తే. బలునిఁ దెగటార్చి మరలుగోపతియు హరియుఁ
బోలెఁ గర్ణుని సమయించి లీల మెఱయ
మరలి రత్యంతమోదసంభరితు లగుచుఁ
గవ్వడియుఁ గృష్ణుఁడును బంధుగణము ललర. 383

వ. అప్పుడు దివ్యు లన్నరనారాయణుల ననేకప్రకారంబులం బ్రశంసించుచు నిజ
నివాసంబులకుం జనిరి పాండవసేనాజనంబులు సంతసంబునం దేలుచు ధనం
జయుం జెలంగి పొగడుచుం బోయి రివ్విధంబున జయంబునం బొంపిరివోవు
చుఁ బొండవులు విడిదల కరిగి ధర్మనందనునగరిమొగసాలఁ జొచ్చి రట్టియెడ.

క. చెన్నునఁ బొంచాలురు మును, మున్నాసృపుకడకు నేఁగి ముదితాత్ముం డై
యున్నయతనిఁ గని దీవన,ల న్నతులను సమ్మదానులాపములఁ దగన్. 385

వ. గారవించిరి వివ్వచ్చుండు వేగంబ యరదంబు డిగ్గి చని యజ్జనపతిచరణంబులకుఁ
బ్రణతుం డైన నతం డెత్తి యాలింగనంబులు మూర్ధఘ్రాణంబును జేసె భీమ
నకులసహాదేవు లన్నరదేవోత్తమునకుఁ బ్రణమిల్లి పార్థుం గౌఁగిలించిరి కృష్ణ
సాత్యకు లప్పాండవాగ్రజునకు సవినయప్రణామంబు లాచరించిన నమ్మహీవరుం
డభినందించె నప్పుడు కృష్ణుం డతని కిట్లనియె. 386

శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతో సరససల్లాపంబు చేయుట.

క. భువనము లన్నియు నొక్కటఁ, గవిసియుఁ గర్ణుఁ బరిమార్పఁగా నోపునె భూ
ధవ భవదీయక్రోధా,గ్ని విహతుఁ డై క్రాఁగెఁ గాక నిక్కం బరయన్. 387

ఆ. రథికవర్యుఁ డైనరాధేయుపోలిసిన, యపుడ యొల్లఁ బొలిసె ననిఁ తలంపు
కౌరవుల కడంగె వైరంబు నీ కింక, నెదురులేదు ప్రీతిఁ బొదలు మధిప. 388

చ. అన విని యమ్మురాంతకుఁడు కాన్పుఁ డిట్లను నీవు చక్కఁ జూ
చిన సులభంబు శోభనము శ్రీధర నీదగుకూర్మి కేను భా

జనమటె నాకు దుష్కరమె శత్రుజయంబు భవత్ప్రసాదజీ
వనులము మాకు సంపదలు వచ్చు నవశ్యము నింత నమ్ముదున్. 389

ఆ. అఖిలరక్షకుండ వగునీకు భక్తుల, మైనమమ్ముఁ గాచు టరుదె తలఁప
భయము నెవ్వగయును బాసి నాకంటికి, నిదుర వచ్చు నేఁడు నీరజాక్ష. 390

వ. అనవుడు నచ్యుతుండు. 391

చ. మనమునఁ గూర్తు గాన తగుమాటల నాకుఁ బ్రియం బొనర్చు టొ
ప్పును విను మీాజయంబునకు భూవర యేను నిమిత్తమాత్ర మీా
యనుజులు నీమఱఁదులు మహాద్భుతవిక్రమశీలు రిట్టిని
న్ను నొకఁడు పోర మార్కొనఁగ నూల్కొని రూ పఱి కుండ నేర్చునే. 392

వ. అని యిట్లు మధురసల్లాపసౌఖ్యంబు నొంది ధర్మనందనుండు పాలికలను సూచు
వేడుక దనకుం బుట్టినఁ గృష్ణునితోడం జెప్పి యతం డనుమతిసేయం గాలవా
లంబులు దంతవర్ణంబులు నగురథ్యంబులఁ దనరథంబునఁ బూన్పించి యూరో
హణంబు సేసి కరదీపికాసహస్రంబులు వెలుంగ సమస్తబంధుమిత్రసోదరపరివృ
తుం డై యరుగునప్పుడు కృష్ణు నాలోకించి. 393

ఆ. సకలధరణీవలయసామ్రాజ్యమునకు నేఁ, డేను భర్త నైతి నెల్లపెంపు
గలిగి నీదుకరుణఁ గడిఁదిమగం డగు, పగతుఁ డశ్రమమునఁ దెగుటఁ జేసి. 394

క. అని కీర్తించుచు నరుఁ గనుఁగొని యగ్గించుచు ముదంబు గూరినమదితోఁ
జని కర్ణునిశిరమును ద, త్తనయులగాత్రములుఁ జూచె ధరణీనాథా. 395

వ. చూచి తన్నప్పుడు గ్రమ్మఱ జన్మించినవానిఁ గాఁ దలంచి యాపదలకుం బాసి
సంపదలకు భాజనంబ నైతి ననియూఱడిల్లి యుల్లాసంబున మరలె నిట్లు కర్ణ
సాగరంబు గడవ నీఁది పాండునందనులు పరమానందంబు నొంది రని సంజయుం
డు ధృతరాష్ట్రునకుం జెప్పెనని జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 396

చ. అనలుఁడు భాస్కరుండును సుధాంశుఁడు నధ్వరసంప్రవర్తకుల్
వినుము నరేంద్ర యీక్రతువు విష్ణుమయం బిది నిర్వహించి ర
ర్జునుఁడును గర్ణుఁడుఁ సమరరూపమునం దగ నీప్రబంధ మిం
పొనరఁ బఠించినఁ వినిన నొందు నరుం జిరసౌఖ్యసంపదల్. 397

వ. అనుటయు. 398

చ. ప్రకటమహార్థసౌరభపరాశరనందనవాక్యమంజరీ
ప్రకరసమర్చితా పరమపావననామ జగత్త్రయీవిధా
యకపరిరక్షక ప్రతిసమూహ్యతికారకచిత్తవృత్తిభా
వక భవబంధమోచన దివాకరచంద్రకృశానులోచనా. 399

క. వినతదురితనిరసనశు భ, జననకలాకల్య[1]చరణసంభావనపా
వనతటినీమాల్య సమ, స్తనిగమసంవేద్య పరమసంయమిహృద్యా. 400

మాలిని. కరణఫలపరిత్యాగవ్రతోదాత్తచేతః
పరిణతసుఖపీఠభాజమానా నతాంహో
నిరసనచరణాబ్జోన్నిద్రతారాజమానా
నిరవధిపరిణాహా నిర్భరానందదేహా. 401

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబునం గర్ణపర్వంబునందు
సర్వంబును దృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి
కర్ణపర్వము సమాప్తము.

---

1 దివ్యచరణసుసంభా, వనతటినీ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శల్యపర్వము, ప్రథమాశ్వాసము.



గిరిజాసమవాయమ
హాగురుతరశుభగసంపదాలంబసదా
మోగిజనహేమసమీ
హాగర్భితదివ్యచిత్త హరిహరనాథా. 1

క. దేవా జనమేజయథా, త్రీవల్లభుఁ డుత్సుకత్వరేఖాసామ్య
శ్రీవిలసితుఁ డై యిట్లనుఁ, దా వైశంపాయనున కుదాత్తవినీతిన్. 2

క. దురమున నమ్మైయిఁ గర్ణుఁడు, పరిమార్పంబడిన నల్పపరిజనుఁ డై య
క్కురుపతి యజయ్యు లగున, య్యరులయెడం బిదప నెట్టు లయ్యె మునీంద్రా.

తే. ఏను మును విన్నయక్కొరవేంద్ర పాండు
విభుతనూజులచరితంబు వేడ్కఁ బెంచెఁ
జెవులతియ్యంబు దళుకొత్తఁ జెప్పు మనఘ
వారి నైనయనంతరవర్తనంబు. 4

వ. అని యడిగిన వైశంపాయనుం డమ్మహీనాయకున కిట్లనియె నట్లు కర్ణుండు దెగిన దుర్యోధనుండు హతావశిష్టవసుధావరులు పరివేష్టింపఁ గొంచెపుమూఁకల తోడ విడిదలకుం జని సుహృజ్జనంబులు దేర్చ విషాదం బుడిగి సముత్సాహ దోహలి యై శల్యునిం దనకు సేనాపతిఁ గావించి వేగుటయు బలుపు బొలు పును వెలయఁ బొలికలనికి నడచెఁ బాండవేయులును బలంబుతోడం బన్ని యేతెంచిన నయ్యిరువాఁగునకు సురాసురసమరంబునుం బోనిసంగ్రామం బయ్యె నంత మధ్యాహ్నంబున నమ్మద్రపతి యుధిష్ఠిరుపరాక్రమంబునం దెగియొఁ బదంపడి భటులుం జెలులుఁ జుట్టంబులును సమసిన నుక్కుదక్కి యక్కురు విభుం డనిపని సాలించి వెఱఁ బొందెడుడెందంబుతో నొక్కరుండు దొలం గం బాఱి యొక్కమడువు సొచ్చి దాఁగి యుండె నట గెలుపునుబ్బునం బొంపిరి

వోవుపాండవేయు లతం డం దునికి యెటేంగి యయ్యెడకు నరిగి నలి రేఁగి చుట్టు ముట్టి పిలిచిన వెడలి వడముడితోడి పెనంకువం బెద్దయుంబ్రొద్దు పెనంగి యా భూనాథుండును బ్రొద్దు సాల వాలినప్పుడు [1]భీముగదాఘాతంబునఁ దొడలు విటిగి పడియె నంత నిశాసహాయంబున నశ్వత్థామ గృపకృతవర్మలు దనకుం దోడుగా ధర్మనందనస్కంధావారంబుఁ బొదివి పాంచాలప్రభద్రకమాత్స్య ప్రభృతిశేషసైన్యంబుల సమయించె మఱునాఁడు సంజయుండు కురుక్షేత్రం బునం దుండి పూర్వాహ్ణంబునఁ గరినగరంబున కరుగుదెంచి. 5

చ. పోరిఁబోరి మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ నూర్ధ్వబాహుఁ డై
చరణయుగంబు దొట్రువడ సంభృతశోకత రాజవీథి నై
వ్వారిఁ గని యైన హామహితవైభవ హాధృతరాష్ట్రపుత్ర హా
కరిపురనాథ యం చెలుఁగు గద్గదికం దగులంగ నేడ్చుచున్. 6

క. జననయనచకోరానం,దనుఁ డగునృపచంద్రుఁ డనుచితం బయినవిధం
బున నస్తమించె నంచుం, [2]దనుడోలనభరితభూరిదైన్యం డగుచున్. 7

వ. చని ధృతరాష్ట్రమందిరంబు ప్రవేశించి లోపలికొలువున గాంధారియుం గోడం
ద్రును విదురుండును మఱియును దగుచుట్టంబులునుం బరివేష్టింపఁ గర్ణులేమికిఁ
బ్రేమండించుపలుకులు సెల్ల నుల్లంబు దురపిల్ల నున్నయన్నరనాథుం గని
డగ్గుత్తిక వెట్టుచుఁ దనపేరు సెప్పికొని చేరి పాదప్రణామం బాచరించి యేడ్చు
బెరయునెలుంగుతో నిట్లనియె. 8

సీ. జననాథ శల్యుండు సమసె సౌబలుఁడు గీటడఁగె నులూకుండు మడిసె సకల
సంశప్తకులు గడచనిరి కాంభోజశతానీకములు దెగటాజె యవన
పార్వతీయమ్లేచ్ఛబలములు ద్రుంగె సల్దికుక్కల మన్నిలుఁ దక్కగలుగు
నరనాయకులును జచ్చిరి కుమారులు గలయందఱుఁ దెగిరి కర్ణాత్మజులును
తే. బొలిసి రయ్య వృకోదరుపలుకు దప్ప, కుండఁ దద్గదాదండప్రచండనిహతి
చెండుదొడలును విటిగి ధరిత్రిఁ బెలుచఁ, గూలి రూపతి రారాజు ధూళి బ్రుంగె.

వ. మఱియు ధృష్టద్యుమ్నుండును శిఖండియు నుత్తమౌజుండును యుధామన్యుం
డును లోనుగాఁ గలపాంచాలురును జేదిమాత్స్యప్రభద్రకప్రభృతిబలంబులు
లోనుగా నవశిష్టజనంబులును నీమనుమ లైనప్రతివింధ్యాదిద్రౌపదేయులును
సకలరథసామజఘోటకసుభటసమేతంబుగా మృతిఁ బొంది రిట్లు కౌరవశిబి
రంబును బాండవస్కంధావారంబును విధివశంబున [3]వనితావశేషంబు లయ్యె
నిందుఁ గృపకృతవర్మలు నశ్వత్థామయుఁగా ముప్వ్వురును నందుఁ బాండవు
లేవురును గృష్ణసాత్యకులుగా నేడ్వురును భవత్సుతుం డయినయయుయుత్సుండును

---

1 తాను బడియె నంత; తాను వ్రాలె నంత. 2 తనలోననభరిత; తనుదోహలభరిత. 3 నిరవ శేషంబు లయ్యె.

శేషించి రివ్విధంబునఁ బదునొకండు నేడఱౌహిణులు సఖిలక్షోణికి దుర్యోధను నధిపుఁ గావింపనుం జంపనుం బూని కాలం బగుటయు నాలంబున నిశ్శేషత్వం బు నొందె నని చెప్పుటయు నమ్మహీపతి మూర్ఛిల్లె విదురుండును వివశుం డై యొఱగి గాంధారియుఁ గోడండ్రును జె య్వేది పుడమిం బడిరి తక్కటిచుట్టం బులు మొగంబులు మొగుడం జిత్రరూపంబు చందం బైరి సంజయప్రయత్నం బున నందఱుం గ్రమంబునం దేఱి రప్పుడు మేను నడంక నమ్మానవనాథుండు నలుదిక్కులకు మొగంబు ద్రిప్పి విదురు నుద్దేశించి పుత్రహీనుండ ననాథుండ నగుట యెఱింగితిఁ దమ్ముండ యిటమీఁద నీవ నాకు గతి యగు మనుచు మగుడ నిగుడుమూర్ఛాతిశయంబునం బరవశుం డయిన నతండును నారీజనం బును శీతాంబుసేచనంబులను లలితవ్యజనవీజనంబులను గొండొకసేపునకు నేద దేర్చినం గూర్చుండి యక్కురువిభుండు గుంభనిభీ ప్తభుజంగంబుచందంబున నిశ్వాసంబు నిగుడ్చుచు నూర కున్నం గనుంగొని యక్కాంతాసముదయంబు ను సంజయుండును రోదనంబు నేసిరి పదంపడి యవ్విచిత్రవీర్యనందనుండు. 10

ఆ. అనఘ వశము గాదు మనసు గోడండ్ర మీ, వదినెఁ జుట్టములను సదనములకుఁ
బుచ్చు మనియెఁ [1]బలుకు లచ్చుపా టడఁచుగ, ద్దదిక దైన్యమెసఁగ విదురుతోడ.

క. అనుటయు నాతం డందఱి, కును మెలపునఁ జెప్ప వగలఁ గుందుచు నల్ల
ల్లన తమనిలయంబులకును, జనిరి మఱియు నేడ్చుచుండె సంజయుఁ డలఁతన్.

వ. అమ్మేదినీశ్వరుం డేది గతి యని దుఃఖాతిశయంబునఁ జేతులు విదిర్చి యాసూత నందనుదిక్కు మొగం బయి. 13

క. చావరు నొవ్వరు పాండవు, లేవురు నని నీవు చెప్ప నిప్పలుకులు దుఃఖా
వేశకరము లై చే,త్రోవృత్తి దహింపఁ జొచ్చె దుర్భరభంగిన్. 14

క. తనయు లని నందఱుం బడి, రనఁగా విని పెక్కుపఱిచి లై పోవక యి
ట్లునికి యరయ వజ్రమయం, బని తలఁపఁగఁ దగుమదీయ మగుహృదయంబున్.

ఉ. కన్నులు చీకు లై సుతనికాయముబాలవిహారలీలలుం
జె న్నగుప్రాయ మొంది విలసిల్లుతెఱంగును జూడఁ గాన కి
ట్లున్నను బంధుకోటి సమయోచితలాలనఁ బల్కుపల్కులన్
విన్నవి వీను లిప్డు గొఱవిం దముఁ జూఁడినయట్ల పొక్కెడిన్. 16

వ. అని దుర్యోధను నుద్దేశించి. 17

సీ. ఇట రమ్ము నన్నుఁ గౌఁగిటఁ జేర్పు కొడుక మీయమ్మనూరార్పరావయ్య వృద్ధు
లగుమమ్ము విడుచుట దగునె యేగతిఁ బోవువారము సెప్పుము కౌరవేంద్ర
యంధత్వవికలుల నరయక యి ట్లుపేక్షించితి నామీఁదఁ గృపయుఁ బ్రియము
నెక్కడ వోయె భూమీశులు గొలువంగ నుండు [2]దీ వట్లొంటి నున్నవాఁడ

---

1 బలుకు నచ్చుపా. 2 నీ వొంటి యె ట్లున్న ; నీ వె ట్లొలంటి నున్న.

తే. వధికబలదుర్ని వారుండ వైననీకుఁ, బాండుపుత్రులచేత నప్పాటఁ జూవు
వచ్చె నిచ్చలు భ క్తిమై వచ్చి కొలిచి, గారవింప నిం కెవ్వరు గలరు నాకు. 18

వ. కయ్యంపుమాట పుట్టినయప్పుడు నీవు నాతోడ. 19

శా. చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గల్గ నా
కోపాండుసుతీతిపాలపుత్రు లెదు రిం దెవ్వాఁడు దృష్యద్భుజా
వ్యాపారుం డనిఁ గర్ణుఁ డొక్కరుఁడు మాయం జేయు మద్బాణవి
ద్యాపారీణత గెల్తు నొక్కఁడన యే నయ్యేవుర వ్రేల్మిడిన్. 20

తే. మున్ను చెప్పినవారు గా కెన్నఁ గలరు, సుమ్ము బాహ్లీకభగదత్తసోమదత్త
శకునిభూరిశ్రవశ్శలశల్యసింధు, రాజవిందానువిందాదిరథికవరులు. 21

క. ఏనును గర్ణుఁడుఁ దమ్ములు, నా నలువురు వీరు లైన నటు సూడు పృథా
సూనుల నెట్లు జయించెద, నో నమ్ముము నాబలంబును గలితనంబున్. 22

క. అని యూఱడిల్లఁ బలికిన, విని భవదీయానివార్యనిక్రమమునఁ బొం
డున రేంద్రసుతులు దెగుదుర, యని తలఁచితి నీవె తెగితె యవ్వీరులచేన్. 23

క. అమరనదీతనయుఁడు సిం,హము గాక నరుండె పార్థుఁ డట్టిమహాత్మున్
సమయించె నట్లు జంబుక,సనుని శిఖండిఁ గొని విధి కసాధ్యము గలదే. 24

చ. శరగురుఁ డట్టియోధుఁ డఱె చచ్చె ననిన్ దొర గానివానిచే
వెరవున లావునన్ జనులు వెక్కస మందఁగఁ జేయుసింధుభూ
వరుఁ డఱె రిత్త వోయె ననివార్యుల బాహ్లీకసోమదత్తులం
బరు లవలీలఁ జంపి రఱె పల్కుదు నేమని యేను దైవమున్. 25

క. నీనమ్మినభూరిశ్రవు, డేనికలా వతఁడు నెందు నెన లేనిమగం
డైనభగదత్తుఁడును వ, మ్మైనతెఱం గట్టి యేమి యందుఁ గుమారా. 26

ఉ. నచ్చినకర్ణువిక్రమమునం బరవీరులయం దొకండునుం
జచ్చుట లేదు దుర్దమము శల్యభుజావిభవంబు లోకముల్
మెచ్చినయట్టి దందు నొకమేలు వినంబడ దమ్మహాత్ములన్
మ్రుచ్చులఁ జంపినట్టులు పరుల్ దెగటార్చిరి దైవ మిచ్చినన్. 27

తే. కొడుక తమ్ములుదోడ్పడఁగడఁగి శత్రు,వరుల గెలిచెద నంటి వొక్కరుఁడుదక్క
కుండ నీతమ్ముఁగుఱ్ఱల నూచముట్టు, గొనియె నే విధి యేగతిఁ జనుదుఁ జెపుమ. 28

క. కదిసి పవనజుఁడు బెట్టుగ, గద వ్రేసినఁ దొడలు విఱిగి కయ్యపునేలన్
మద మఱి పడినప్పుడు నీ, మది నే మని తలఁచితో కుమార యెఱుంగన్. 29

వ. అని పెక్కుభంగుల విలపించి. 30

చ. తలపఁగ భాగ్యవంతుల కుదాత్తశుభం బగుఁ గాక పుణ్యహీ
నుల కది గల్గ నేర్చునె తనూభవు లాఱడిఁ బోయి రింకఁ గా

నలఁ జరియింపఁ బోవ్వుటయ నా కుచితం బటు గాక చండి నై
నిలిచితి నేని మాటలనె నిచ్చలు భీముఁడు చూడు చుండఁడే. 31
క. విను దుర్యోధనదుశ్శా,సనులఁ బలికి పలికి నిచ్చ చావ్వుగ నప్పా
వని యలఁచుఁ గాన నడవికిఁ, జనుటయ మే లైన తెఱఁగు సంజయ నాకున్. 32
వ. అని పలికి యత్యంతదుఃఖదూషితస్వాంతుం డగుచు నమ్మహీకాంతుండు
నిట్టూర్పు నిగిడించి యాసూతనందనున కి ట్లనియె. 33
క. సురసరిదాత్మజుఁడును శర,గురుఁడును గర్ణుండుఁ దెగుటకుం దలఁకక యె
వ్వరిబాహుబలము గొని యే,మరి కోల్తల నేసి రొక్కొ మనవా రనికిన్. 34
వ. అని తనకొడుకుచలం బూహించి. 35
చ. మును విదురుండు సెప్పె నతిమూర్ఖమనోగతి యైనయీసుయో
ధనుచరితంబు గీ డఖిలధాత్రిజనంబులకుం బొనర్చు నా
శన మని దానిఁ గొంద అవిచారులు పాటిగఁ బట్టి రేరి నా
కును మది వారికె ట్లటుల కుత్సిత మయ్యె విధాతత్రిప్పునన్. 36
క. అప్పు డటు లతఁడు సెప్పఁగఁ, దప్పఁ దలంచినఫలంబు దగఁ గుడువక పో
జొప్పడునె సూతనందన, చెప్పు మనికి నెవ్వఁ డమరు సేనాపతి యై. 37
చ. దురమున నర్జునప్రకటదోర్విభవంబు నెదుర్పఁ జాలును
ద్ధురుఁ డొకరుండు గల్గెనె విధూతవిరోధిబలుండు శల్యుఁ డె
వ్వరిభుజశ క్తిఁ జిక్కి గురువర్గము సంక్షయ మట్లు సెల్ల దు
స్తరబలభాసిభీమునిగదం బడియెం గురుముఖ్యుఁ డెమ్మెయిన్. 38
వ. కృపకృతవర్మాశ్వత్థామ లెబ్బంగి బ్రతికిరి ధృష్టద్యుమ్నశిఖండిప్రముఖపాంచా
లురును జేదిమాత్స్యప్రభద్రకప్రభృతిబలంబులును నామనుమ లైనప్రతి
వింధ్యాదిద్రాపదేయులును దక్కినుం గలుగుయోధవీరులు నెవ్విధంబున
మృతిఁ బొందిరి పాండవ్ర లేవ్వురును బద్మనాభసాత్యకులును యుయుత్సుండు
ను నెత్తెఱంగునఁ దెగటారక తప్పి రింతయుఁ బరిపాటిఁ దేటపడం జెప్పు మనిన
విని సంజయుండు ధృతరాష్ట్రున కి ట్లనియె. 39
ఉ. సూతసుతుండుఁ జేయఁ గలశూరులు దర్పసమగ్రభూపతి
వ్రాతముఁ బెక్కుదంతిరథవాజిభటావలులుఁ భుజాబల
స్ఫీతులు పాండుసందనులచేఁ దెగటారిన నోడి వీటికిఁ
నీతనయుండు హీనరథినీయతుఁ డై యటు లేఁగి నెవ్వగన్. 40

కృపాచార్యుఁడు దుర్యోధనున కు హితోపదేశంబు చేయుట.

వ. మందిరంబుఁ బ్రవేశింపక యొక్కబయల నిఖిలబంధుమిత్రపరిజనపరివృతుం
డై నిలిచె నయ్యవసరంబునఁ గృపార్ద్రచిత్తుం డై కృపాచార్యుం డన్న రేం ద్రున
కి ట్లనియె. 41

క. సమరము మిముబోంట్లకు ను, త్తమధర్మం బిడియ తొంటిధాత్రీశులు కృ
త్యముగఁ గొని యాచరించిరి, తమకు సుగతి గోరి కీర్తితస్ఫురణమెయిన్. 42

క. [1]ఐనను నొకపలు కడ్డము, గా నొడివెద దాని లెస్స గా వినియది మే
లైనను జేసెదు గాదే, న్మానెద నేర్పడఁగ వినుము మనుజాధీశా. 43

చ. అమరనదీతనూభవుఁడు నస్త్రగురుండును గర్ణుఁడుం బరా
క్రమమహనీయు లాహవధురంధరు లట్టిర తక్కుఁ గల్గుభూ
రమణులు బంధుమిత్రులు దురంబున నందఱఁ బొండుసందనుల్
సమయఁగఁ జేసి రట్లు భుజశక్తియు దైవబలంబు నెక్కుడై. 44

చ. వెరవును లావునుం గలుగువీరులు పోరులఁ బడ్డ హీనతం
బొరసితి మస్త్రశస్త్రహతి భూవర చిక్కినవారు నొల్లఁ బో
యిరి విను పాండురాజసుతు లేవురు గంటికి రెప్పచంద మై
హరి తముఁ గావఁ గా వెలసి రక్షితదేహవిలాససంపదన్. 45

క. శ్వేతాశ్వపాటవం బు,ద్యోతిత మై మెఱయఁగాఁ జతుర్దంతరుచి
స్ఫీత మగుగజముక్రియ నరుఁ, డాతతకురుసైన్యసరసియందుఁ జరించున్. 46

క. జ్యారవము నాదముగ నతి, ఘోరత వైరు లనుకరటికోటికి రయదు
ర్వారం బగునర్జునకం,ఠీరవము శితాస్త్ర నఖపటిష్ఠతఁ జూపున్. 47

తే. అర్జునోదగ్రదవశిఖ హరిమహాని,లంబు ప్రేరేప వైరిబలప్రకీర్ణ
గహనదహనవిహార ముగ్రముగఁ జలుపఁ, దేతిచూడను రాకున్కి దెల్ల మధిప. 48

ఉ. ద్రోణుఁడు సూతనందనుఁడు ద్రోణతనూజుఁడు నేను శల్యుఁడుం
ద్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ నీవుఁ దమ్ములుఁ
బాణపరంపరల్ గురియ ఫల్గును దండఱి మీఁతి సైంధవ
ప్రాణము నాచికోలు నరపాల తలంపఁగ మర్త్యకృత్య మే. 49

ఉ. ఇంతకమున్ను సెల్లెఁ బదియేడుదినంబులసంగరం బతి
శ్రాంతతఁ [2]గుంది రిందుఁ గలసైనికు లద్దెసఁ గల్గుయోధు లా
క్రాంతవిరోధిదర్పుఁడు పురందరనందనుబల్మికల్మి ని
శ్చింతత నుల్లసిల్లెదరు చెక్కు చెమర్పక కౌరవేశ్వరా. 50

క. బలవిక్రమఘను లగుదొర, లిలిగిన మనసేన మేదినీశ్వర విను క
న్నులు సెడిన ట్లున్నది యీ,కొలఁదిం బొరిగొనుట నరునకుఁ సుకర మగున్. 51

వ. అని చెప్పి కృతవర్మశల్యగురుపుత్రులను దన్ను నెన్ని. 52

క. దామోదరుతమ్ముండును, భీముఁడు నిరుగెలఁకులందుఁ బేర్చి తలుమ ను
ద్దామగతి నడరుకవ్వడి, కే మిందఱుఁ గలఁప నొక్కరొత్తు కుమారా. 53

చ. అనిలసుతుండు పూన్కి- బలుపారఁగఁ గొండొక దీర్చి నేపు నొం

---

1 ఏ నొకపలు కడ్డముగా, వే నొడివెద దాని లెస్స వినిమది యది. 2 బొండి.

దినభుజసంపదం గొఱఁత దీర్పఁగ నింకఁ గడంగ కుండునే
మనకు నజాతశత్రునిసమంచితమార్దవ మూఁది సంధి సే
యనుచిత మైనకాల మిది యాగ్రహముం జొరనీకు చిత్తమున్. 54

క. సమరము నిష్కారణవై,రమునం బాటిల్లె నెల్లరాజులు భరతో
త్తములును మడిసిరి విడు కో,పము దీర్ఘక్రోధుఁ డైనపతి కీ డొందున్. 55

క. తమకు బలం బెక్కినతఱి, సముచిత మగు విగ్రహంబు శత్రుల కుత్సా
హము మీఱినపుడు గర్త,వ్యము సంధి యనంగ విందు మార్యులచేతన్. 56

క. కలవా రెల్లను దెగి నీ, తలన నిలిచెఁ గార్య మధిప తగ నొడఁబడు మి
ట్టల మగునాత్మవినాశము, కలుగుట యది విపులపాతకం బండ్రు బుధుల్. 57

క. తనకై కాదే మది నె,ల్లను గోరుట వినుము దాఁ బ్రళయ మొందెనయే
నిని వారనియుద్యోగం,బునకు ఫలం బేమి రాజపుంగవ చెపుమా. 58

క. నినుఁ గాచికొనుము నీ వు,న్నను సర్వము గల్గుధర్మనందనునిఁ దగం
గను మతఁడు రాజ నని తన, మనమున నెక్కించుకొనఁడు మదగర్వంబుల్. 59

తే. రాజ్యభాగంబు దగ ధృతరాష్ట్రునకును,నీకు నున్నదమ్ములకు నానృపతి యొసఁగు
నాతఁడెపుడుఁ గ్రూరసేయంగఁగోరు, గురుజనములకుఁ గావునఁగూడుటొప్పు. 60

చ. హరియును గా దనండు గరుణాన్వితు లై తగ నమ్మహాత్ము లె
ప్పరుసునఁ గార్యనిశ్చయము వల్కినఁ గీచకవైరియుం బురం
దరతనయుండునుం గవలు దానికి మా ర్పలుకంగ నెమ్మెయిం
జొర రగు సంధి యొట్లు ననసూయత నూల్కొని చేయు మిత్తఱిన్. 61

ఆ. ఇంత చెప్పు టనికి నే నోడి ప్రాణర,క్షణము సేసికొనుట గాదు నీకుఁ
బథ్య మనియుఁ దఱిమి పల్కితి విను విన, వేని నొచ్చి తలఁచె దిట్టు లగుట. 62

వ. అని యగ్గౌతముండు శోకాయత్తచిత్తుం డగుచుం దనకు హితోపదేశంబు
సేసిన విని దురోధ్యనుండు వేఁడినిట్టూర్పు నిగిడించి యొక్కింతసేపు చింతా
క్రాంతుండై యూర కుండి వ్రాల్చినకనుదోయి విచ్చి యవ్విప్రవరుమొగంబు
సూచి యి ట్లనియె. 63

చ. చెడుటకు నోర్వ కీ విటులు చెప్పితి నాకు హితంబు నెయ్య మె
క్కుడు గలయట్టిచుట్టమునకున్ నయశిక్ష దగుం గదా భరం
పడి బవరంబులం బెనఁగుభంగిని గార్యము దెల్పఁ జాలిన
ప్పుడు నిను రక్షణార్థి వని భూసురసత్తమ యే నెఱుంగుదున్. 64

వ. నీకూర్మి పేర్మిం జేసి కీడు దొలఁగెంపం జూచి సంధి కర్తవ్యం బని పలికితివి గాని
యప్పలుకులు నాకు రుచియింప వె ట్లంటేని. 65

సీ. కపటంపుజూదంబు ఘటియించి రాజ్యంబు గొని ధర్మజునిమది గుందఁ జేసి
సభ కేకవస్త్ర రజస్వల నమ్మెయిఁ బొంచాలి ముందల వట్టి యీడ్చి

సంధి సేయఁగఁ బూని శౌరి యే తెంచిన నవ్విధంబున కప్రియం బొనర్చి
పలువురు గూడి సౌభద్రు నొక్కని బాలుఁ గిట్టి య త్తెఱఁగునఁ గీ టడంచి
తే. నేఁడు దుశ్శాసనునిఱొమ్మునెత్తురనిల,సుతుఁడుమదమునఁ ద్రావుటసూచికొఱఁత
ప్రతినదీర్ఘనతండని భయముఁ బొంది,పొందుగోరిన నదియేల పొసఁగుఁజెపుమ.
ఉ. రాజులు భక్తిఁ గొల్వఁగ ధరావలయం బఖిలంబు దర్పవి
భ్రాజితవృత్తి నేలి యనురక్తులఁ బ్రోచుచు శత్రుకోటికి
న్దేజము [1]దప్పఁ జేయుచు [2]నతిప్రమదంబున నున్న నాకు నిం
కాజియె కాక యొక్కనిదయం గనురాజ్యసుఖంబు లేటికిన్. 67
వ. నిశ్చయం బిట్టిద యగుటంజేసి. 68
ఆ. పొడుతు నెట్లు పాండుపుత్రులతోఁ గయ్య, మేను నీవు దీని కియ్యకొనుము
పలుకు వినమి గాఁగఁ దలఁపకు ముచితంబు, తెఱఁగు ధీరజనుల కెఱుఁగరాదె.
చ. విభవమునుం బ్రతాపమును విశ్రుతకీర్తియు మాయ ధర్మపు
త్రభటసమానవృత్తమున ధైర్యము నొందుట కోర్వ రాదు వీ
తభయతఁ బోరఁ బేర్కొని యుదాత్తపదంబున కేఁగి భీష్మకుం
భభవజయద్రథాదు లగుబంధుల మిత్రులఁ గూడు టొప్పగున్. 70
వ. అంత వలవ దిమ్మాట మగపాడి కాడితిం గాని. 71
ఆ. ఏను దెంపు చేసి యీయన్న రథికజ, నంబుతోడఁ గడఁగి నడవ బెట్టు
దఱిమి పాండురాజతనయుల మర్దింతు, ననఘ నీవు మెచ్చునట్లు గాఁగ. 72
చ. అన విని చుట్టు నున్ననృపు లందఱు సంతస మంది యన్న రేం
ద్రుని వినుతించి యోటమికి రోయుట నొందినచింత వంత యొ
ల్లను దిగఁద్రోచి నెమ్మనముల్క రణకౌతుక మావహిల్లునా
ననములు దోఁప దర్పవచనంబుల సేనకు ను బ్బొనర్చుచున్. 73

దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట.

వ. చెలంగి కృపకృతవర్మాశ్వత్థామశకునిశల్యులు గార్యంబు విచారించి కౌరవే
శ్వరు నాలోకించి మన మీరాత్రి శిబిరంబున నిద్రించుట యొప్ప దెట్లనినఁ
గర్ణుం దెగటార్చుటంజేసి పేర్చినయుబ్బునఁ బొండవులు పైకొని పరాక్రమింప
నప్పళింపఁ గలుగుఁ బో యని తలంచెదము వినుము వంచనఁ దొలంగియుండి
మనకుం గలచతురంగంబుల నాయితంబు సేసికొని పెనఁగువం బన్ని వారికి వే
ఱఁ గగునట్టిబెట్టిదంపుటురవడిం గదిసి రణంబు సేయుద మ ట్లైన జయంబు
గొన వచ్చు నని చెప్పిన నవ్వసుమతీపతి ప్రీతుం డై యది లెస్సవెర వట్లు
చేయుద మని సముచితభంగిం దగువారల కెఱిఁగించి కదలి యచటికి రెండా
మడ యగుసరస్వతిపొంతం బయలికి బలంబులం గొని చని సకలజనవాహన

---

1 దవ్వు చేయుచు. 2 నసింద్యపరాక్రమల్లీ నున్నవా కాజియె.

సహితంబుగా నమ్మహానదియం దిచ్ఛానురూపస్నానపానంబు లాచరించి వల
యు తెఱంగున వెనుక నడతెంచిన వివిధాహారంబులం దుష్టిఁ బొంది యిష్టా
లాపంబులు సెల్లుచుండ నున్నసమయంబు ము న్నాకర్ణంబు నడపినదొరలు
ను జిత్రసేనాదిభవత్కుమారులును గర్ణుకొడుకు సత్యసేనుండును లోనైనయా
ప్తజనంబు లమ్మనుజనాథున కిట్లనిరి. 74

చ. వెరవును లావునుం గలిగి విక్రమసంపద సొంపు మీఱి భూ
వర భవదీయ మైనబలవర్గము నొడ్డన మేర్పు వీఁకమైఁ
బురికొలుపంగ నిర్భయతఁ బోలెడునట్లుగఁ దాను [1]ముంద రై
తిరముగఁ జేయఁ జూలు నొకధీరు నొనర్పుము సైన్యనాథుఁ గన్. 75

వ. అనిన విని వృషసంధుండును బీనదీర్ఘభుజార్గళుండును భర్గవరలబ్ధజన్ముండును
దివ్యాస్త్రవేదియు నవ్యాహతవిక్రమోద్దామముండును నగునశ్వత్థామ నాలో
కించి యాదరభరితుం డగుచు నాధరణీవరుం డతని కిట్లనియె. 76

ఆ. అనఘ నీవు నాకు నాచార్యునట్టుల, నేడుగడయుఁ గాన హితము సెప్పఁ
దగు బలాధినాథుఁడుగఁ జేయ నర్హుని, నెల్ల వినఁగ నిశ్చయింప వలయు. 77

చ. అనుటయు నాతఁ డిట్టు లను నజ్జనపాలున కాజినైపుణం
బును మహనీయశౌర్యమును భూరిబలంబును [2]సర్వసత్త్వవే
ధనముఁ బరాక్రమోద్ధతియు ధైర్యసమగ్రతయుం గలండు శ
ల్యుని రథినీపతిత్వమహిమోజ్జ్వలుఁ జేయుము కౌరవేశ్వరా. 78

క. నినుఁబట్టి పాండుపుత్రులఁ, దనమేనల్లురఁ దొరంగె ధరణీశ్వర యీ
తనిఁ గడచినపరమహితులు, మనకుఁ గలరె యితఁడు లోకమాన్యుఁడు గాఁడే. 79

తే. కార్తికేయుం డధీశుఁడుగా నమర్త్యు, లెలమిఁ బురికొని దైత్యుల గెలుచుకరణి
మద్రవిభుఁ డగ్రణిగ నేచి మనము నడచి, కడిందిపగఱ జయింతము కౌరవేంద్ర. 80

వ. అనిన విని సమస్తజగతీశులును జయజయశబ్దంబులతో శల్యుం బరివేష్టించి
సంగరోత్సాహంబునం బొంగిరి కురునాథుండు గద్దియ డిగి [3]సవినయంబున
నమ్మద్రవిభున కభిముఖుం డై యిట్లనియె. 81

ఉ. పొచ్చెము లేనినెయ్యమునఁ బూని విపద్దశ నొంద కుండఁగా
నెచ్చెలిఁ గావఁ జూచుమహనీయున కిట్టిద కాల మిప్పు డీ
వచ్చుపడంగ నీభుజబలాతిశయంబున నద్భుతంపు గె
ల్పిచ్చి కృతార్థుఁ జేయు ననుఁ నే నినుఁ జెందియుఁ దూలఁ బోదునే. 82

క. పూనుము చమూపతిత్వము, నానమ్మినవారు నేను నరపతిబలసం
తానంబుతోడఁ బరిజన, మై నడచెద మార్గమింపు మరివర్గంబున్. 83

చ. అన విని శల్యుఁ డిట్లనియె నమ్మనుజేంద్రున కిప్పు డింతప్రా

---

1 ముంగ రై. 2 సర్వశస్త్రవేదనము. 3 సగౌరవంబుగా నమ్మ.

ర్థన మొనరింప నేల వసుధావర యే నినుఁ జేరినప్డ నా
ధనమును బ్రాణముఁ బలవితానము నీకు సమర్పణంబు సే
సినయవి గావె నీపనుపు నేసెదఁ గౌరవసేనఁ గాచెదన్. 84

మ. భుజవీర్యంబున నచ్యుతార్జునులు నఁ బోలంగ లే రల్క వ
చ్చి జయింపంగఁ గడంగినఁ సురలు నాచే నొత్తు రే నేచి య
క్కజపుంజేవయు లావు [1]జూపువడికిం గాంతేయు[2]లే యోర్తు రా
ప్రజయుఁ నీప్రజయుం గలంగఁ జెలఁగం బాటింతు నాటోపమున్. 85

చ. అతిమతి బాణజాలముల నక్కడిసై నికులం దెరల్చెదఁ
గుఱుకొని నాకు మాఱుకొని కోల్తలఁ జేసినవీరవర్గముఁ
నతికెదఁ జూచుఖేచరగణంబుల కచ్చెరుపా టొనర్చెదఁ
బఱపెదఁ బొండునందనులఁ బాఱక నిల్చిన రూ పడంచెదన్. 86

శా. గంగానందనుపోటు మెచ్చక గురుం గా దంచు రాధాతనూ
జుం గీ డాడుచు నీతఁ డెవ్వఁ డొకొ యంచుఁ శల్యుఁడే యిట్టిహా
నిం గయ్యంబుల మున్ను గాన మనుచు న్వేభంగులం జూప తె
ల్లం గీ ర్తింప ధనుర్గకళానిపుణలీలాఖేలతఁ జూపెదన్. 87

దుర్యోధనుఁడు శల్యుని సేనానాయకుంగాఁ జేయుట.

వ. అని పలికిన నీసుతుండు ప్రీతుండై కనకకలశంబుల సరస్వతీజలంబులు దె
ప్పించి శాస్త్రోక్తప్రకారంబునఁ దగురాజులుం దానును సేనామధ్యంబున
భద్రవిధానోపేతంబు గా నమ్మద్రవిభు నభిషేకించి బలాధిపత్యపట్టబంధంబు
నిర్వర్తించిన శంఖభేరీప్రముఖమంగళతూర్యరవంబులు సెలంగ సైనికసింహ
నాదంబు లుల్లసిల్ల నప్పు డాశల్యు నుద్దేశించి దీవనలం బొగడ్తల నఖిలజనం
బులును ముఖరు లయి రిట్లు సంతసిల్లి సపరివారంబుగాఁ గురుభూమీశ్వ
రుండు విశ్రామంబు నొందె నట్టియెడ మున్ను సమరజయంబునం బ్రమోదభరి
తుం డగుచు నిజశిబిరంబునకుం జనినపాండవాగ్రజుండు బంధుమిత్రపరిజనంబు
లఁ దమతమవిడిదలకుం బోవం బనుపక యుచితప్రదేశంబునఁ బేరోలగం బుండి
మనవారివలనివిశేషంబు లరయఁ జారులం బనిచినవాఁ డై వారలు మగిడి
వచ్చునంతకు నే మేని వినోదంబులం బ్రొద్దు వుచ్చి యక్కడియుత్సాహంబు
తెఱుం గంతయు విని యచ్యుతునాననం బాలోకించి యి ట్లనియె. 88

చ. కురుపతి మద్రరాజుఁ దనకుఁ బలముఖ్యునిఁగా నొనర్చి సం
గరమున కుత్సహించె నధికప్రమదంబున వారిసేనయుం
బెర మయి పేర్చి యున్న యది దీనికి నెయ్యది సేయువార మీ
వరయుము కార్యవృత్తి హృదయంబునఁ బాండవరక్షణోత్సకా. 89

---

1 జూపినను నా. 2 లెటోర్తు రా.

వ. నీ వెట్లు నిశ్చయించి పలికె దట్ల చేయుదు ననిన నమ్మహీకాంతునకు మురాం
తకుం డిట్లనియె. 90

సీ. శల్యు నెఱుంగుదు శౌర్యధైర్యంబు లగ్గల మాతనికి బాహుబలఘనుండు
గాంగేయకుంభజకర్ణుల మిగిలెడుఁ గాదేని సముఁ డగుఁ గాని [1]యసదు
గాఁ దలంపఁగరాదు కౌరవపతి మాన్యుఁ జేయుట నధికవిజృంభణంబుఁ
జూపు భీమునకు నర్జునునకు [2]నెనయంగ రాదు సాత్యకి కోర్వరాదు పార్ష
తే. తునకుఁ దత్సోదరులను మార్కొని పెనంగి, బ్రదుకరాదు నీవీట నాబల్లిదునకు
నెదురురథికునిఁ గాన ననేకహేతి, నిపుణశార్దూలవిక్రమ నీవు దక్క. 91

క. ఒరు లయినఁ బెక్కు [3]దినములఁ, బొరిగొను నీబలము నెల్లఁ బొరివోవ నతం
డరిభంజన నీవైనం, బరమోత్సాహమున నెల్లి పడ వై తతనిన్. 92

ఆ. అతఁడు మేనమామ యనుకృప దక్కుము, రాజధర్మమును బురస్కరించి
యతులవిక్రమక్రియాపాటవంబున, నవ్విరోధినామ మడఁప వలయు. 93

క. గాంగేయుని గుంభజుఁ గ,ర్ణుం గడచితి మింక నుద్ధురుం డగుమద్రే
శుం గూల్పు మంతతోడఁ దె,గుం గురుపతిపని జయంబు గొనుము కడంకన్. 94

వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె. 95

ఆ. అనఘ నీవు చెప్పినట్టులు సేసెద, మున్ను పలికినాఁడ నన్న రేంద్ర
కడిమి నాకుఁ బొలు గాఁ బూని యుద్యోగ,వేళయందు నెల్ల వినుచు నుండ.

వ. సదనంబునకుం జని సుఖనిద్ర సేయు మని పలికి పద్మనాభునిఁ దనతమ్ము
లను ధృష్టద్యుమ్ను శిఖండిసాత్యకిప్రముఖులను దక్కటిపరిజనంబులను నిజమం
దిరంబులకుం బోవం బనిచి వీతశల్యం బైనమాతంగంబుచందంబున శయ్యాత
లంబు నేరె బలం బంతయు నత్యంతసంతుష్టం బై విశ్రాంతి నొందె నారాత్రి
యే నిట వచ్చి నీకుఁ గర్ణువృత్తాంతంబు సెప్పి నీవు వనుప మగిడి చని తెల
తెల వేగునప్పుడు కౌరవసేనాసన్నివేశంబు సేరితి నాసమయంబున. 97

క. కురుపతి పడవాళ్లం దగు, దొరలకడకు సత్వరముగ దురమునకు భటో
త్కరము ననువ్వు సేయుటకై, బరవసము దలిర్పఁ బనిచెఁ బార్థివముఖ్యా. 98

వ. పనిచిన నెల్లవారు నుల్లంబుల నుత్సాహంబు లుల్లసిల్లఁ దమతమచతురంగం
బులకు సవరణలు సంఘటింపం దొడంగినఁ దూర్యంబులు సెలంగ నొండొ
రులఁ బిలుచునెలుంగులు నింగి ముట్ట రథనేమిగజపదతురంగఖురపుటభటచరణ
సంఘట్టితం బనుధరణీతలం బద్రవ బహుళం బగునులివు చంద్రోదయసమయ
ఘూర్ణమానం బగుమహార్ణవంబునినదంబు ననుకరించె నట్లాయింత బై శల్య
శకునికృపకృతవర్మాశ్వత్థామలును దక్కునుం గలయోధవరులును నొక్కెడ ననుం
జసహితుం డై యున్నమనుజపతిసన్నిధిఁ గూడి యతండు వినఁ దమలో నిట్లనిరి.

---

1 యసుదు. 2 జెనయంగ. 3 విధముల.

క. ఒకఁ డొకఁడ పాండవులఁ దాఁకక సైన్యోపేతగాఢగతి నందఱు నొ
కొ్కకతల గాఁ దలపడి వా,రికడంక యుడుపఁగవలయుఁ గ్రీడయ పోలెన్.
వ. మన మొకళ్లొకళ్లకుఁ బ్రా పగుచు నేపారి పోరినం జుల్కన గెల్పుగొన వచ్చు
ని త్తెఱంగు మనకు సమయంబు సుండీ యట్లు గాక యొంటి పెనంగెడి
వాఁడును బెనఁగెడివానిఁ గని కూడుకొనినవాఁడును బంచవిధపాపంబుల
నొందఁ గలవాఁ డని యొండొరులకుం జెప్పికొని కదలి యుద్ధామసామర్థ్యం
బున నమ్మద్రపతి ముంగలి య్యె నడవం జను నప్పుడు. 101

కారవసైన్యంబు యుద్ధసన్నద్ధం బై వెడలుట.

సీ. చంచరీకావళిఝంకృతు[1]ల్ గల్పించు కర్ణ ఝళంఝళాకలనములును
ధరణీపరాగసంతానంబు గబళించు కరశీకరచ్ఛటాస్ఫురణములును
ఘంటికాటంకృతికాంతి సంభావించు నిర్భరబృంహితనిస్వనములు
నంబరభాగంబు నల్పంబు గావించు నున్నతగాత్రసముద్ధతులును
తే. ఘోరభీషణరేఖలు భూరిమదభ,రాభిరామయానంబులు నాహవోచి
తోగ్రకల్పనాభంగులు నుల్లసిల్లఁ, గరులు ధాత్రితలంబు గ్రక్కదల నడచె.
చ. గతిబహుతాలసత్తురవిఘట్టితమేదిని జీవితేశక
ల్పితనఖరేఖలం జెలువు పెంపు వహించుపురంధ్రీ బోల ను
ద్ధతముఖబంధురాంగలలితంబులు నూర్జితకింకిణీఝణ
త్కృతిపటుహేషలుం దగ నుదీర్ణము లై నడచెం దురంగముల్. 103
సీ. మీఁదినయుబ్బున [2]మీఁదికిఁ గాళ్లులు సాఁచురథ్యంబుల చటులతయును
లలి బెండ్లికినిఁ బోవుచెలువున విలసిల్లు సూతజనంబు విస్ఫార్జితంబు
జతనంబుమేలిమిఁ జారుఘోరము లగు నవయవంబులవిభవాతిశయము
బిరుదుల నుద్భటస్ఫురణంబు లై క్రాలుకేతనంబులసముద్యోతితంబు
తే. సొంపు మిగులంగ జోదుల యంపపొదుల, దీప్తులును లేతనవ్వులదీధితులును
[3]హరిరశ్మ్యులుఁ గీడ్బెర నగుచు వెలుఁగఁ, దేరు లరిగె నుద్ధామతఁ గౌరవేంద్ర.
చ. కడఁకయు లావునుం గరఁగి గట్టిగఁ గూర్చి యొనర్చినట్టిపే
రొడళ్లులఁ దాల్మియుం గడిమియుం గలయం బరికించి యందు నే
ర్పిడుకొని గాఢభంగి రచియించినచందము నెమ్మనంబులం
గడుఁ జెలు వొంద నుబ్బి వడిఁ గాల్బల మేఁగెఁ గరం బుదగ్రతన్. 105
వ. ఇట్లు కురుబలంబు సమరతలంబు చేరం బోవునంతం బొండవబలంబును జను
దెంచె ననిన విని యాంబికేయుండు సంజయున కి ట్లనియె. 106
తే. సురనదీసుతుఁచావును గురునిచావుఁ, గర్ణుచావును వినినవాకర్ణములకు
శల్యుచావు దుర్యోధనుచావుఁ జెప్పి, యధికతరముగ సంతోష మావహింపు.

---

1 లల్పించు. 2 మింటికి. 3 హరరశ్మ్.

క. అమ్మద్రవిభుని ధర్మజుఁ, డెమ్మెయిఁ బరిమార్చెఁ గౌరవేంద్రుని భీముం
డెమ్మెయిఁ గీటడఁచె రణం, బెమ్మెయిఁ బరిపాటిఁ జెల్లె నేర్పడఁ జెపుమా. 108

వ. అనుటయు సంజయుం డమ్మనుజపతి కిట్లను వగచుకొలంది కడచనియె ధీరుండ
వై వార్త లవధరింపుము. 109

క. గంగాసుతగురుకర్ణుల, సంగరమునఁ బొండుసుతులు సంపుట గన్నా
రం గనియు నీతనయు లా,సం గూరిరి వారిఁ జంపు శల్యుం డనుచున్. 110

వ. దుర్యోధనుండు దిక్కు- మాలి యుండియు నడియాసంజేసి తన్ను సంపన్ననిం
గాఁ దలంచుచు. 111

చ. అనుజులుఁ దాను శల్యునిఁ బ్రయాతిశయంబునఁ జేరఁ బోవ నా
యన మును కర్ణుఁ డర్జునశరాహతిఁ గూలిన నుబ్బి భీముఁ డా
ర్చిన నడ లొంది తల్లడిలుచిత్తము లూఁటఁ బొంద వారలం
గనుఁగొని పల్కులఁ శ్రుతిసుఖం బొనరించె నుదగ్రమూర్తి యై. 112

వ. ఇట్లు సమరోత్సాహసమగ్రుం డయినమద్రపతి సర్వతోభద్రవ్యూహంబు
వన్నించె నందు ముఖంబున మద్రపతి గర్ణపుత్రప్రముఖపరివృతుం డై
తాను నిలిచె వలపట శకయవనసమేతుం డై కృపాచార్యుండును దాఁపటఁ
ద్రిగర్తసహితుం డై కృతవర్మయు వెనుకఁ గాంభోజసహాయుం డై యశ్వ
త్థామయు నడుమఁ గురువీరపరిరక్షితుం డయి కౌరవేశ్వరుండును నతనిముం
దటఁ గరిఘటాగ్రభాగవర్తి యై బహుహయచతురంగంబులతోడ శకునియు నిలుచు
నట్లుగా నొనర్చి వేర్చి యురవణించె నంతకమున్ను పాండవులు మూఁడు
మొగంబులుగా మోహరించిరి ధృష్టద్యుమ్నశిఖండిసాత్యకు లగ్రేసరులు గా
భీమార్జును లగ్రజునగ్రభాగంబున శోభిల్లి సీతారూపవిద్యోతితం బైనశల్య
కేతనంబు సూచి త్రోచి నడచి రనిన విని ధృతరాష్ట్రుం డప్పటికి మనకుఁ
బొండవులకుం గలసేనాంగంబులకొలంది యెఱింగింపు మనవుడు సంజయుం
డాజనపతి కిట్లను మనకుఁ బదునొకండువేలు రథంబులును బదివేలు నేడు
నూఱు గజంబులును రెండులక్షలుహయంబులును మూఁడుకోట్లు పదాతు
లును వారికి నాఱువేలు రథంబులును మూఁడువే లేనుంగులును లక్షగుఱ్ఱంబు
లును గోటికాల్బలంబులును గలిగియుండె నయ్యొడ్డనంబు లొండొంటి గెలుచు
నగ్గలిక డగ్గఱియె నట్టియెడ. 113

ఉ. ఒండొరులక్ జయించుమతి నుద్భటలీలలఁ జాల నొప్పి య
ప్పాండవకౌరవుల్ పెనఁగుభంగిఁ గనుంగొనువేడ్క నొక్కొ క్కయా
తండు మహాద్రి నెక్కొ ననఁ దద్దయుఁ జెన్నగుబింబకాంతి న
ర్కుం డభిరామముఁ డై పొడుపుఁగొండపయిక్ వెలుఁ గొందెఁ జూడఁగన్. 114

చ. అరసి యనాగతం బెఱుఁగునట్టిమనంబులు గల్గుపాండుభూ

వరసుతబంధుమి త్రకురువర్గసుహృజ్జనకోటు ల త్తఱిం
బొరసె నతిప్రమోదమును భూరివిషాదము నాఁగ నంబుజో
త్కరము వికాస మయ్యెఁ గుముదంబులు మ్లానత మొందె నెంతయున్. 115

సీ. కుంజరనికురుంబకుంభస్థలీసంగసిందూరరుచులతోఁ జెలిమి చేసి
కేతనవ్రాతసంకీలితమాణిక్యరశ్ములఁ గెడ విహారంబు సలిపి
సైనికనికరవక్షస్థలపరిల్లి ప్తకాశ్మీర[1]దీప్తులఁ గౌఁగిలించి
దండనాథోత్కరచండభావోద్వృత్తచక్షుర్ప్రభలుఁ దారు సరస మూడి
తే. యంశుజాలంబు లుభయసైన్యంబులందుఁ
బరఁగి బహువిధశస్త్రాస్త్రకిరణతతుల
బెరసి [2]పరభాగలక్ష్మి దీపించి మెఱయ
బాల్యరమణీయుఁ డగుచిత్రభానుఁ డొప్పె. 116

ఈ పరు పాండవుల పదునెనిమిదవనాఁటియుద్ధప్రారంభము. ఈ

వ. ఇట్లు పూర్వసంధ్యాసమయంబునఁ దారొక్కని భేరీప్రముఖతూర్యనిస్వనంబులు
నింగి వొంగం జెలంగ. 117

క. ఒండొంటిఁ దాఁకి హేతులు, మండఁగఁ దచ్ఛూర్ణతతులు మహీ రాలఁగ ను
ద్దండతఁ గలయం బెరసెను, రెండు మొనలుఁ గ్రూరతరపరిస్ఫురణము లై. 118

వ. ఇ ట్లైయంగునఁ దలపడి. 119

క. అరదంబులు నరదంబులఁ, గరులు గరుల హరులు హరులఁ గాల్వురు మఱి గా
ల్వురఁ దాఁకి [3]పెనఁగొఁ గడుభీ,కరభంగులు మెచ్చుదేర గగనచరులకున్. 120

చ. పెనుపును నాకసం బవియుబ్బంహితముల్ దము నుగ్రగర్జిత
స్వనములతోడిమేఘములచందము గా నొనరింప మోఁదియో
ధనికర మేయుసాయకవితానము భీషణవృష్టి గా రయం
బునఁ బయికొన్న యేనుఁగులపోరునఁ దేరులు దేలె నెత్తుటన్. 121

తే. కరులగమి వొడివి [4]రథముల్ గాలుకొనఁగ, నీక మరలి నఘోటకానీకములను
బిరుదుమగలమొత్తములను బిండిపీఁచు, సేయుబలితంపు నేర్పు లచ్చెరువుఁ బెనుప.

క. పటురయమున నాశ్వికు లొ, క్కటఁ బెక్కం డ్రొక్క రథనికరములు ఱుడిసి
త్రుటితాకృతులు గ విహరిం, చుట యొక్కఁడు వేఱ్ఱి సేయ సురగణమునకున్.

క. పలువురనొక్కఁడు నొక్కనిఁ, బలుపురుఁ డెగటార్చుటయును బలుదెఱఁగులమూఁ
కలు పలుదెఱఁగులఁదలపడి, బొలియించుట పొలియుటయును బొరిగొన్నముగన్.

క. చలమునఁ బోక పెనఁగుకా, ల్బలముపయిం దురగమును నిభంబులు నరదం
బులుఁ గూడి కవిసి యింతిం, తలు దునియలు సేత యనుచిత్రక్రౌర్యముగాన్.

క. తెల్లనిసవరణ మెఱయ స, ముల్లసితము లగుతురంగములమొత్తము చం

---

1 దీధితుల్. 2 ప్రాగ్భాగలక్ష్మి. 3 పెనంగెడుభీక... మెచ్చుదేర. 4 రథికుల్.

చల్లలితపటీములు శో,భిల్లుగతుల నొప్పునంచపిండుం బోలన్. 126

వ. అయ్యిరువాఁగును బేరు వాడునప్పుడు. 127

క. గుణనినదము రణనేమి,క్వణనంబుం దురగఖురరవముఁ గరిఘుంటా
రణనమును హేతిసంఘ,ర్షణనాదముఁ దూర్య ఘోషసంపదఁ గడచెన్. 128

సీ. నెత్తుటఁ దోఁగియు నిగిడి పో రెడువీరు లలరిన నడ[1]మోదుగులవిధంబు
గ్రక్కునఁ దెగిపడి కదలెడుబాహుదండములు మహాభుజంగములభంగి
యవని రక్తాక్తంబు లై యున్న [2]యట్టిబల్ దలలు గెందామరకొలనిపగిది
దఱచుగా నెఱి దప్ప నొఱగినగజములు గులిశభగ్నాచలకులమునట్లు
తే. దునిసి తొఱఁగినజోదులతొడలు సామ
జములకరములు నొండొంటిచందములు గ
నుంగొనఁగ వింత లగుటను సంగరాంగ
ణంబు రమణీయమును భీషణంబు నయ్యె. 129

తే. ఏమి చెప్పుదు [3]రౌద్రంపుఁబసకమందుఁ
దఱచుమెదళ్లులు తొంపులు నుఱుము లైన
యెమ్ము లిసుకయు సితచామరమ్ము లంచ
లయ్యె రుధిరంపుటేఱుల కప్ప డధిప. 130

క. విను మయ్యేఱులలో వా,హనము లె యోడలుగఁ జూడ నక్కజ మగును
క్కున నుద్దామవిహారం, బొనరించిరి వీరయోధు లుర్వీనాథా. 131

వ. ఇవ్విధంబునం బోరు ఘోరం బై చెల్లుచుండ నుల్లసితవిక్రమవిజృంభితు
లగుభీమపార్థులు నలిరేఁగి నారాచప్రముఖనానావిశిఖంబుల మనమొనఁ
గనుపు గొట్టిన నది బెగ డొంది మగిడిన నమ్మేటిమగ లుబ్బి పౌండ్ర దేవదత్తం
బుల నొత్తుటయు ధృష్టద్యుమ్నుండును శిఖండియుఁ గొంతేయాగ్రజు మున్నిడి
కొని తఱుమఁ దోడన కవలును గడంగి రట్లాటోపదీపితు లైనపాండవేయుల
యురవడికి నో టఱి నీబలంబు హాహాకారంబులతోఁ బలుదెసలఁ బఱవం దొ
డంగినం గనుంగొని శల్యుండు సారథి కిట్లనియె. 132

ఉ. అల్లదె కంటె పాండుతనయాగ్రణితేరు సితాశ్వయుక్త మై
తెల్లనియొల్లి నొప్పినది తీవ్రత మార్కొని యాసృపాలుశో
భిల్లుట మాన్పఁగా వలయు భీషణభంగి రథంబు వోవ ని
మ్మెల్లజనంబు నాకడిమి యేర్పడ నేఁ డెఱుఁగంగఁ జేసెదన్. 133

ఆ. సురలనైన గెలుతు దురమున విను నాకుఁ,బాండుపుత్రు లెదురె భండనమున
నేర్పుబలుపుఁ జూపి నిన్ను మెప్పింతు నా,చేతిబరువు సూడు సూతవర్య. 134

వ. అనుటయు వాఁడు పాండవబలంబుల కెదురు గా నరదంబు సముచితరయం

---

1 మ్రోదువుల. 2 ఱట్టువుల్ దలలు. 3 రౌద్రంపుసెసక.

బున నడప నమ్మద్రపతి సముద్రసముద్రేకంబుచందం బైనయాసైన్యంబు సరభసత్వంబు చెలియలికట్టయుం బోలి యుడుపుట యచ్చెరు వై యుండె నట్లు శౌర్యధైర్యంబుల నుల్లసిల్లుశల్యం జూచి మనమూఁకలును మగుడ నిగిడిన సంగ్రామంబు భీమం బయ్యె నందు నకులుండును గర్ణపుత్రుం డగుచిత్ర సేనుండును దలపడి యొండొరువులకుఁ గృతాస్త్రత్వంబును సమరవిశారదత్వం బును జూపుచుం బెనంగునెడ నాసూతపుత్రుండు. 135

కర్ణకొడుకులు చిత్రసేనసత్యసేనసుశర్మలు నకులునిచేతఁ జచ్చుట.

చ. నకులునిచాపదండము ఘనప్రదరంబునఁ దున్మి భాస్వరాం
బకములు మూఁడు దీవ్రగతి ఫాలతలంబున నాటి త్రుంచె ఘో
టకములఁ గేతనం బిలఁ బడఁ విదళించి వధించె సూతు ఖే
టకమును ఖడ్గముం గొని కడంగఁ బయిం బరఁగించె భల్లముల్. 136

క. ఆనిశితభల్లములు దన, మేనికి రాకుండఁ బలుక మెఱయ జడియుచుఁ
వే నిగిడి కదిసె మాద్రీ, సూనుం 1డాసూతసూతిసూనునరదమున్. 137

తే. కదిసి మీఁదికి లంఘించి మద మెలర్ప, గళము దునిమిన నమ్మస్తకంబు డొల్లఁ
గర్ణపూరకిరీటసంకలితవివిధ, రత్నరోచులు మెఱయ ధరాతలమున. 138

వ. ఇట్లు చిత్రసేనుండు వడినం గనుంగొని కౌంతేయసైనికు లార్చినం బేర్చినశోక రోషంబులు మనంబుల ముప్పిరి గొన వానిసోదరులు సత్యసేనుండును సుశర్ముండును నప్పాండుపుత్రునిపైఁ గవిసిన నతండు వేఱొక్కతేరెక్కి బలువిల్లెత్తి దండధరప్రచండమూర్తియై మారొక్కనిన నబ్బిరుదుమగ లయ్యరదంబు భల్లంబుల నటికం దొడంగిన నుటక చిటునవ్వు నవ్వి. 139

చ. కడువడి సత్యసేనుతురగంబులఁ గూల్చి శరాసనంబుఁ జ
క్కడిచిన నొండుతేరికి రయంబు మెయిం జని యన్యచాప మె
క్కిడుటయు నక్కుమారునిశితేషుయుగంబున నొంచి నొంచెఁ గ
వ్వడియనుజన్ముఁ డుగ్రుఁ డయి వానిసహోదరు రెండుతూపులన్. 140

తే. అతనిధను వాసుశర్ముఁ డుద్ధతి దలిర్పఁ
ద్రుంచుటయు నొండువింట బల్దూపు లొడలఁ
బటపి వానిశిరంబును నటికి సత్య
సేనువిలు ద్రుంచె నాపాండుసూనుఁ డధిప. 141

శా. ఆరాధేయతనూజుఁ డన్యధను వుగ్రాకారుఁ డై యొత్తి దు
ర్వారప్రక్రియ నేసె నావిశిఖముల్ వారించి యాతం డతి
క్రూరస్ఫారశరత్రయం బతనివక్షోభిత్తిఁ గీలించి వే
నారాచంబులు రెండు దమ్మునిమెయిన్ నాఁటుఁ గడున్ బెట్టుగన్. 142

క. 2వా రలిగి యొక్కయుమ్మడి, సారథిఁ దెగటార్చి యార్చి చాపము దునియం

---

1 డాసూతసూనుసుతునరదంబున్. 2 వారిరువురు నొక్కుమ్మడి.

దేరు వికలము గ మేను విదారితముగ నేసి రత్యుదగ్రస్ఫురణన్. 143

వ. ఇవ్విధంబున. 144

మ. విరథుండుఁ వినికృత్తచాపుఁడు శరావిద్ధుండు నై మేదినీ
వర నీపుత్రుఁడు చంచదుగ్రతరజిహ్వం బైనచండాహి నాఁ
గర మాభీలతఁ బొల్చుశక్తిఁ గొని యల్కఁ సత్వరుం డయ్యె సు
స్థిరసంరంభత సత్యసేనుఁ బడవైచెం జూప అగ్గింపఁగన్. 145

ఆ. అన్న పాటు సూచి యనుజుఁ డుల్లంబున, నడలు కనలుఁ గదుర నంపవానఁ
గప్పె నకులు నంతఁగాంచి భీముకుమారుఁ, డెయిదె నతనియరద మెక్కె నతఁడు.

వ. ఇట్లు ద్రౌపదేయుం డగుశ్రుతసోమునియరదం బెక్కి బలువిల్లు గొని యక్కు మారుండును దోడుపడ నాసుశర్మని బటుశరపరంపరలం బొదివినఁ బొలి వోక యతండు. 147

తే. వాఁడితూపులు నకులుమై మూఁడు నాఁటి
యిరువదింటఁ దత్పుత్రునియురము నొంప
నర్ధచంద్రబాణాహతి నవ్విరోధి
శిరము దునిమె నప్పాండుభూవరసుతుండు. 148

శా. మాద్రీపుత్రునిచేతఁ గర్ణసుతు లీమాడ్కిం బడం జూచి వీ
రోద్రేకం బెడలంగ నీసుతుబలం బొక్కుమ్మడిఁ విచ్చిన
న్మద్రాధీశుఁడు సింహనాదము రణన్మోర్వీసముల్లాసముఁ
రౌద్రప్రక్రమసూచకంబులు గ సంరంభస్ఫురన్మూర్తి యై. 149

తే. హస్తతల మెత్తి నిలునిలు మని యదల్చఁ,బోకతిరిగి యమ్మూకలు పోరి కమరెఁ
బొండవేయులమొనలు నుద్దండవృత్తి, నురవణించిన సంగర ముగ్ర మయ్యె.

చ. అడరి ధనంజయాదు లగునక్కడివీరులు విక్రమింప ని
క్కడ భవదీయనందనముఖప్రభవోద్భటయోధవర్గము
ల్వడిఁ దఱుమంగ నప్పుడు బలద్వయముఁ విశిఖాగ్ని వేర్చి యొ
క్కుడయినభీతి నొందె రణఘోరత భూవర యేమి సెప్పుదున్. 151

వ. ఇట్లు మథితం బయ్యెను బౌరుషంబుపెంపున నిరువాఁగును వేగంబు గుందక వింతచందంబునం బేర్చుక్రందు గగనచరులకుఁ గన్నులపండువు గా బృంహిత ధ్వనులను ఘంటానినదంబులను నేమినిస్వనంబులను గేతుకింకిణీక్వణనంబులను రింఖారవంబులను హేషాఘోషంబులను భుజాస్ఫాలనంబులను సింహనాదం బులను దిక్తటభేదనం బొనర్ప నద్భుతోత్సాహంబున నాహవక్రీడ సలుపు చుండఁ బుండరీకాక్షరథీతు లగు పాండుపుత్రులబలశౌర్యసంపదలసొంపునం బెంపొదవు ధృష్టద్యుమ్న శిఖండిసాత్యకిప్రముఖు లైనదండిమగలు గూడికొని

తఱుమ దారుణనైపుణంబున బాహాటోపంబు సూపినఁ గార్చిచ్చు గవిసినం
గలంగు మృగకులంబుకైవడిం గౌరవసైన్యంబు భైన్యంబు నొందిన. 152

క. పెనురొంపిలోపలను బ్రుం,గినధేనువు నెత్తుపోలికిని శల్యుం డ
మ్మొనఁ దనభుజబలమునఁ గలఁ,గనియట్లుగ నిలిపె శౌర్యగర్వము మెఱయన్.

వ. నిలిపి పేర్చినసమయంబున మనదిక్కున నుల్కాపాతప్రముఖంబు లగుదుర్నిమి
త్తంబులు వొడమిన నీకొడుకులు గూడికొని చేయం గలసైనికులం గూర్చికొని
తిరం బయి పెనంగి రట్లు పెనంగునెడఁ గడంగి తలకడచి మిగిలి మద్రపతి
మార్గణాసారంబు వరఁగించుచుఁ బొండవాగ్రజునగ్రభాగంబున నున్నభీమ
సేనసాత్యకిధృష్టద్యుమ్నశిఖండిద్రౌపదేయమాద్రేయులఁ దాఁకి పదిపదిప్రద
రంబుల నొప్పించి కదిసి యన్నరపతికిని బదితూపుల వేఁడిమి సూపి మల
సినఁ బొంచాలప్రభద్రకబలంబు లాజెట్టిబిరుదుచుట్టు ముట్టిన. 154

ఉ. వాలి యతండు బాహువిభవం బలరించినఁ బేర్చి రౌద్రతం
గూలుగజంబులుం గెడయుగుట్టిపుతండముఁ ద్రెళ్లుతేరులుం
గీ లెడలించినట్ల పడుకేతువితానము నుగ్గునూచ మై
రాలుపదాతివర్గములు రక్తపుఁటేఱులుఁ బ్రేవుప్రోవులున్. 155

వ. మఱియును. 156

క. ఏరూపు లయిన రూపఱు, ఘోరాశనులట్ల శల్యక్రూరాస్త్రంబుల్
కౌరవులు వొంగఁ బొండుకు,మారులసేనపయిఁ దొరిఁగె మనుజాధీశా. 157

వ. అట్లు దొరుఁగుదారుణమార్గణాసారంబున వెగడుపడి యాబలంబు పాండ
వాగ్రజువెనుక కొదిఁగిన నమ్మహీపతి పురికొలిపికొని శల్యు మార్కొని నిశిత
విశిఖవర్షంబునం బొదివిన నమ్మద్రవిభుండు క్రూరనారాచం బతనిమే నుచ్చి
వో నేయ నాధర్మనందననుకుఁ దలకడచి యే డమ్ముల నవ్వడముడియు సహా
దేవుం డయిదుతూపులను నకులుండు నవశరంబులను ప్రతివింధ్యాదిద్రౌపదే
యులు బహుబాణపరంపరలను నవ్వీరు నేయ నప్పుడు కృపాచార్యుండును
కృతవర్మయు శకునియుఁ దత్సుతుం డులూకుండును నీకొడుకులుం గవిసిరి గురు
పుత్రుండు మందహాసంబుతో నమందగతి వచ్చి వారిఁ గూడికొనినెయి నక్కడి
సైనికులును రభసంబున నారథికవరులఁ దాఁకి రట్టియెడ. 158

క. కృపుఁడును ధృష్టద్యుమ్నుఁడు, నుపమాతీతాతిఘోరయుద్ధంబున బా
హుపటుత్వమ్ములు సూపి ర,ధిప యొండొరులకు [1]సమత్వదీప్తాకృతు లై. 159

క. ఒకని నొకనిఁ బదిపదిసా,యకముల నొప్పించె వీరు లగుపాండుకుమా
చకు లేవుర నంతట ద్రో,ణకుమారుఁడు మోము చిఱుతనగవుగ నొప్పన్. 160

ఆ. వాయుతనయు [2]బుశ్యవర్ణాశ్వముల మద్ర,పతి ధరిత్రిఁ గూల్చె నతఁడు దేరు

---

1 సమగ్రదీప్తా. 2 చిత్రవర్ణా.

డిగ్గి నిజగదాపటిష్ఠతఁ జూపెఁ గౌ,రవ్యసైన్యమునకు రాజముఖ్య. 161
క. అనిలజునియశ్వములఁ గూ,ల్చినయప్పుడు శల్యునిం గలితనము మెఱయం
దనయంపవెల్లి చే ముం,చె నకులుతమ్ముండు నీదుసేన దలంకన్. 162
తే. అతనిహయములు నమ్మద్రపతిశరములఁ
బడిన నప్పాండవునిఁ దలకడచి బలము
పొదివె నయోధ్యముఖ్యుఁ దత్పుత్రుఁ డపుడు
గదిసె నాసహదేవుపైఁ గడిమి మెఱయ. 163
చ. కవిసిన దట్టకెం పడరుకన్నులతోడఁ గృపాణపాణి యై
యవనికి దాఁటి యాతనిశరావలి ద్రుంచుచుఁ గిట్టి తేరిపై
కి వడిఁ జలంబుమై నరిగి కేళియపోలె శిరంబు ద్రుంచి పో
యె వెసఁ బొగడ్త కెక్క ధరణీశ్వర యొండురథంబుమీఁదికిన్. 164
వ. ఇవ్విధంబున. 165
క. సుతుఁ డీల్గిన మద్రమహీ,పతి శోకక్రోధవేగభరితాత్మకుఁ డై
శితశరపరంపరల ను,ద్ధతిఁ బొండవసైనికులమదం బడఁగించెన్. 166

శల్యభీమసేనులగదాయుద్ధము.

క. ఉరవడి రథికజనంబులఁ, దెరలిచి యేపారుతనదు తేరు మెఱయ ను
ద్ధురగతిఁ గౌంతేయాగ్రజు, నరదమునకుఁ గవిసె వాలురమ్ములు నిగుడన్. 167
సీ. కనుఁగొని భీముండు గన్నులనిప్పులు రాల శుండాలకీలాలరంజి
తంబును రిపుసైన్యదైన్యప్రదంబును నాత్మీయవాహినీహర్షకరము
నై శతధారామహాభుజగశ్రీభూధరశృంగసమత నుదగ్ర మగుచు
నెనిమిదియంచుల నెసఁగుమెఱుంగుల దారుణం బగుగదాదండ ముగ్ర
తే. రేఖ సారించి రౌద్ర ముద్రేక మందఁ, గదిసి మద్రాధిపునితురంగములఁ జదియ
[1]మోఁదె నాతండు దోమరమునఁ దదీయ, విపులవక్షంబు భేదించె నృపవరేణ్య.
క. ఉరమున నాటినఘనతో,మరమును డాచేతఁ బెఱికి మారుతి మద్రే
శ్వరుసూతు వైచె దానన, ధరణిని బోరగిలఁబడ నుదగ్రస్ఫురణన్. 169
మ. విరథుం డై పొలివోని[2]దర్పమున నవ్వీరుండు ఘోరంపుము
ద్గరముం గేల నమర్చి తేరు డిగి దుర్దాంతాకృతిన్ వజ్రభా
సురశక్రుండును దండచండయముఁడున్ శూలోగ్రఫాలాక్షుఁడున్
సరి సేయం దగువారు గాఁగఁ బొలిచెన్ సంస్తుత్యసంరంభతన్. 170
వ. ఇ ట్లవష్టంభవిజృంభితుం డైనయాసేనాధిపతిం జూచి యేచి భీముఁ డుద్దామర
భసంబున నతనికి సమ్ముఖంబు గా నడరినఁ బణవాదివాద్యనిర్భరనినదంబులు
నెలంగె నప్పు డయ్యిరువాఁగు నిరువుర నేనికపోరు చూచువిధంబునఁ గనుఁ

---

1 మోఁద. 2 బీరమున నవ్వీరుండు.

గొనుచు గదారణంబునకు శల్యుండు దక్క మారుతి మార్కొనఁ జాలుమేటి మగలు నివ్వడముడి వెలి గా నిమ్మద్రపతిమీఁదఁ గవియునట్టిజెట్టిబిరుదులుం గలరే యనుచు నచ్చెరు వొందు చుండ. 171

ఆ. మండలప్రచారమహితాకృతులు గర్జ,నలుగఁ బొలిచి మాఱుమలసి యంకె లెసఁగఁ బోరి కమరి యే పారువృషభయు,గంబునట్లు వారు గనిసి రధిప. 172

చ. మదమున నిమ్మెయిం గదిసి మద్రవిభుండును భీమసేనుఁడుఁ గదలమెఱుంగు లాకసము గ్రమ్మఁగ నుద్భటభంగిఁ ద్రిప్పి చె ట్టిదముగ వ్రేయ నిప్పులు వడిం దొరఁగించె సమగ్రవిస్మయ [1]ప్రదరవభంగు లై యవి పరస్పరఘోరవిఘట్టనంబునన్. 173

వ. ఇట్లు దొడఁగి. 174

క. ధిక్కారంబులు చరణద,భక్కారంబులును మెఱయ బలువు వెరవు పే రుక్కును నెక్కుడు వేగము, నక్కజములు గా నుదీర్ణు లై పోరునెడన్. 175

చ. వెరపున నంగముల్ నుసులవ్రేటులు వమ్ముగఁ [2]దాఁకినప్డు ది క్కరిరదనప్రహారములఁ గంపము నొందకయుండుమేదినీ ధరములఁ బోల్పఁ బట్టగునుదగ్గపునూర్తుల కిద్ద ఱందు ని ష్ఠురరభసంబు శౌర్యము పటుత్వము ద్రాసునఁ బెట్టిన ట్లగున్. 176

వ. ఒక్కొక్కమా ఱుబ్బున. 177

క. ఎనిమిదియడుగులకొలఁదిని, వెనువెనుకకుఁ బోయి నిగిడి వేగంబునఁ గి [3]ట్టినతగళులకైవడిఁ దాఁ,కునగంబులభంగి దోఁచుఁ గురుకులముఖ్యా. 178

వ. ఇత్తెఱంగునఁ బెనంగి నెత్తుట జొత్తిల్లినయంగంబులు పుష్పితకింశుకంబులఁ బోలఁ బరిశ్రమంబు నొందియుఁ బొలివోవనిదర్పంబున. 179

అ గదాయుద్ధమున మూర్ఛితుఁ డైనశల్యునిఁ గృపుఁడు తొలంగం గొనిపోవుట.

క. ఇరువురును సందు సూడక, వెర వెడలినయాగ్రహాముల వ్రేసినగద లొం డొరులమెడలకెలఁకుల బ, ల్లరములు దాఁకుటయు వా రిలం బడి రధిపా.180

వ. ఇవ్విధంబున నమ్మహావీరులు మూర్ఛిల్లుటయు నుభయసైన్యజనంబులును హాహాకారముఖరు లై రట్టియెడఁ గృపాచార్యుండు శల్యుకడకుఁ దనరథంబు రయంబునం బఱపించి. 181

క. పడియును గద విడువనియ,క్కడిఁదిగఁగని గ్రుచ్చి యొత్తి గారవమున నం దిడి తొలఁగం గొనిపోయెను, వడముడి దెప్పిఱేయి నంత వసుధాధీశా. 182

వ. తెప్పిఱి లేచి చూచి నేద దేఱనియమ్మద్రపతిం బేరుకొని యుద్దండగదాదండ మండితం బైనకరంబునం బిలిచె నయ్యుద్ధతి సహింపఁజాలక సింహనాదంబుతోడ

---

1 ప్రదరవిభంగు లై. 2 దాఁక నప్పుడు, గరి. 3 ట్టినయెడఁ దగరులు వడిఁ దాఁ,

దూర్యస్వనంబులు సెలంగఁ గురుభూవరుముందరిసైనికులు రభసంబుగా నతఁ
డునుఁ గూడికొని తఱుమఁ గవిసినం గౌంతేయాగ్రజున్నగ్రభాగంబున రథికులు
చేకితానపురస్సరు లై యూర్పులు నింగి ముట్ట నయ్యనిలతనయుఁ దలకడచి
వారిం దలపడి వెనంగి రప్పుడు. 183

శా. ఆకౌరవ్యవిభుండు వజ్రకఠినం బై యొప్పుప్రాసంబు దీ
ప్తాకారోజ్జ్వలవృత్తి నెత్తి నిజసైన్యం బుబ్బునం గ్రాలఁ గే
లీకల్పంబు గ మింట నంటమెఱుఁగు ల్నిండఁ బ్రదీప్తక్రమ
శ్రీకాంతుం డగుచేకితానుఁ బడవైచెం జూప అగ్గింపఁగన్. 184

వ. ఇట్లు చేకితానుండు వీతాసుం డైనం గని కౌంతేయులు గోపాటోపంబున
సైన్యోపేతగతిం గడంగి కౌరవసైన్యంబుపైఁ బటుబాణంబులు గురియుచు
నడరిన శల్యుండు ధర్మపుత్రుని దుర్యోధనుండు ధృష్టద్యుమ్ను నమ్మహీపతి
పనుప నశ్వత్థామత్రిగర్తులు మూఁడువేలరథంబులవారు వివ్వచ్చుని మహో
త్సాహంబున మార్కొనిరి తక్కటియోధులు సేనయు నవ్విరోధివరూథిని
గలయం బెరయుటయు నక్కజం బయ్యె నప్పుడు పెందూళి యొగసి చూడ్కులు
నిగుడ కున్నను సైనికుల సింహానాదంబులు సెలంగం జేయుటయు బిరుదులు
ప్రకటించుటయు బోధకంబుగాఁ బోరిన బోరనఁ దొరఁగుశోణితం బారేణువు
నడంచినఁ బ్రియం బంది యిరువాఁగును వ్రేయుండు పొడువుం డనునెలుం
గులు నింగి ముట్టఁ బెనంగు నట్టియెడ. 185

చ. బరవస మొప్ప మద్రపతి పాండవముఖ్యునిమీఁదఁ గాండముల్
గురిసిన నాన్యపాలుఁడు నకుంఠితుఁ డై పదునాల్గుతూపు ల
న్నరపతిమేనఁ గ్రుచ్చి యొలనవ్వున నొప్పిన నమ్మహీశుపే
రురమున నాఁటె నారథికుఁ డొక్కసముజ్జ్వలబాణ మేడ్తెఱన్. 186

వ. నాటినం గనలి యమ్మనుజేంద్రుండు చంద్రసేనుం డనుతదీయచక్రరక్షకుం దుని
మి నవనాథాచంబులు సారథిమేన నిగిడించె. 187

ఆ. అపుడు శినివరుండు ననిలపుత్రుఁడుఁ జేది,బలము శల్యుఁ దీవ్రభంగిఁ బొదువ
నాతఁ డాధనంజయాగ్రణిఁ బటుతర, పంచమార్గణముల నొంచె నధిప. 188

క. వినుఁ మిరువదియేడమ్ముల, శినిసనుమనియు బ్బడంచెఁ జేదిరథికులం
దునిమెం దీవ్రశరోత్కర,మున నిరువదియేవురక్ సముద్భటభంగిన్. 189

క. కవలు తనమీఁద రయమున, గవిసిన నిశితతరసాయకములను మార్వి
రవము సెలంగఁగ వారల, యవయవముల నినిచె నతఁ డహంకృతి మెఱయన్.

చ. కనుఁగొని ధర్మసూతి భుజగర్వ మెలర్పఁగ బెట్టు గిట్టి శ
ల్యునిమెయిఁ దీవ్రమార్గణసముత్కరముం బరఁగించి కేతువుం

దునిచిన నాతఁ డాపతికిఁ దూపులవేఁడిమి సూపి వాయుసూ
నునిఁ గవలఁ శినిప్రవరు నొంచె వడిం బదియేసి యమ్ములన్. 191
ఉ. నొంచి మదించి ఖేచర[1]మనోహరుఁ డై వడి ధర్మపుత్రు స్రు
క్కించి మహోగ్ర[2]బాణపరికీలితదేహునిఁ జేసె దానఁ గో
పించి శితాస్త్రములఁ గవలు భీముఁడు సాత్యకియుం గడంక గు
ప్పించిన వానిఁ ద్రుంచి శరపీడితదేహులఁ జేసె వారలన్. 192
వ. చేసి యొండొకభాసితధ్వజం బెత్తించి మెఱసిన. 193
సీ. భీముఁ డాతనిమెయి బెడిదంపునారసం బడరించి వెండియు నట్టి వేడు
వఱపె సాత్యకి శతబాణంబు లతనిపై బెట్టసె మూర్ఛిల్లి యొట్టి యొదు
తీవ్రాస్త్రముల సహదేవుండు పదునాలు గమ్ముల నవ్వీరునంగకములఁ
బరఁగించి రమ్మద్రపతి భీమసేనాదు లైనయన్నలువుర నతిరయమున
తే. వరుస డెబ్బదిమూఁటను నిరువదేను, వాఁడితూపుల నేనింట మూఁడుమార్గ
ణములఁ బీడితులుగఁ జేసి నఱకె భల్ల,నిహతి సహదేవుచాపంబు నృపవరేణ్య. 194
శా. ఆమాద్రీసుతుఁ డన్యచాపధరుఁ డై యత్యుగ్రబాణంబులఁ
మామా యొక్కఁడఁ బోయె దంచు వెస నమ్మద్రేశు నేయంగ ను
ద్దామోదగ్రత భీమసాత్యకులు శాతప్రస్ఫురన్మార్గణ
స్తోమంబుల్ గురియంగ ధర్మసుతుఁడుం దూపుల్ మెయిం [3]గ్రువ్వఁగన్. 195
చ. కనయఁగ నెత్తురుల్ దొరఁగఁ గైరికనిర్ఝరజాలరంజితా
చలమును బోలి పొల్పెసఁగి శల్యుఁడు వారల నస్త్రపంచకం
బుల వెస నొంచి త్రుంచెఁ గురుభూవర ధర్మజుచాప [4]మమ్ముతో
బలమును శౌర్యముఁ సురలు ప్రస్తుతి సేయ మహోగ్రమూర్తి యై. 196
ఉ. వేఱొకచాప మెత్తి పృథివీవర ధర్మతనూజుఁ డింతలోఁ
దీఱఁగఁ జేయుదుం బగ యతిప్రకటంబు గ నంచు సూతుమై
దూఱఁ దురంగమాంగములు దూఁటులు వోవఁగ శల్యునెమ్ములఁ
గీఱి సిడంబు గాఁడఁ బరఁగించె సముజ్జ్వలచండకాండముల్. 197
వ. ఇవ్విధంబున విజృంభించిన. 198
క. కోపించి యతఁడు దర్పా,టోప ముదగ్రముగ దశపటుప్రదరము లా
భూపాలుమేనఁ జొనిపిన, భూపాలక యాతఁ డొల్లఁబోవ్రుటయు వెసన్. 199

ఆ ధర్మరాజు శల్యునిబాణంబులచేత మూర్ఛితుం డగుట.

క. శై నేయుఁ డడరి యుజ్జ్వల,నానావిశిఖముల మద్రనరపతిఁ బొదువం
దా నలిగి విల్లు దునియలు, గా నొకభల్లమున నేసె గరోద్ధతుఁ డై. 200
క. ఆరథికవరుని నకులుని, మారుతి సహదేవు మూఁడుమార్గణముల నే
పారఁగ బలుపారఁగ రయ, మారఁగ నొప్పించె నమ్మహాభుజుఁ డధిపా. 201

---

1 మనోగతుఁ డై. 2 బాణచయకీలిత. 3 గప్పఁగఁ. 4 మప్పుడా.

వ. అంతం దెలిసి యక్కౌంతేయాగ్రజుండు మద్రపతి ముద్దరంబున నేయ నవ్వీరో
ధిపై సాత్యకి దోమరంబును వృకోదరుండు భల్లంబును నకులుండు శక్తియు సహా
దేవుండు గదయును బ్రయోగించిన నయోధవరుండు వాని నన్నింటిని మింట
మెఱుంగు లడరువెడఁదయమ్ములు వరఁగించి త్రుంచి యార్చినం బేర్చినరోషం
బున నాకృష్ణానుజుండు సారథి మూఁడువాఁడితూపుల నవ్వీరోధి రెండుబాణం
బుల బెట్టినఁ గ్రోధదీప్తుం డై ప్రచండకాండంబుల నయ్యోవురను స్రుక్కిం
చిన నీపుత్రుం డతనిచేతఁ బొండుపుత్రులు పొలియుదు రని తలంచె నట్లు
భాసమానుం డైననసేనాపతిం గని భీమసేనుండు సహింపక తెంపున బెట్టు గిట్టిన.

క. శినిమనుమఁడు గవలును దో,డన యురవడి నడరి పొదుపుటయు నగ్గలికం
బెనఁగె నతం డానలువుర, కనలుఁ గడంకయును సరకు గాఁ గొన కధిపా. 203

వ. ఇట్లు పెనంగు చుండఁ బొండవాగ్రజుండు మున్ను దనచేతఁ జచ్చినచంద్ర
సేనుతోడివాని ద్యుమత్సేనుఁ దల ద్రెవ్వ నేసినఁ జక్రరక్షకహీనుం డయ్యును
బొలివోనికనలున శల్యుండు సటలు వెఱికినం గోపించుసింగంబుచందం బై
సమీరణసుతాదు లగుజోదులనలువురయంగంబులఁ దురంగనికరశరీరసారథి
నికాయసహితంబుగా బహువిధవిశిఖంబులు వరఁగించి నెత్తురులు దొరఁగిం
చినం గని యాధర్మనందనుండు విషాదంబు నొంది నిజాంతర్గతంబున. 204

క. హరివచనంబు లసత్యతఁ, బొరయఁగ నేర్చు నొకొ మద్రభూపతిబాహు
స్ఫురణము భీమాదిరథిక, వరు లోర్వనియట్లు గాఁగ వ్రాలెడిఁ దోడ్తోన్. 205

వ. అని తలపోసి తనబలంబునకుఁ జేయి వీచినఁ దోయధివీచివితానవిలాసంబు
చందంబునఁ జతురంగంబులు శల్యుపైఁ గవిసిన నాధైర్యధౌరేయుండు సుందర
నగంబులీలఁ గైకొని వారలం గలంచి పాంచాలపుత్రప్రభృతియోధప్రకరంబు
లను బొండవాగ్రజునిం బరమసాంద్రతీవ్రశరాంధకారంబునఁ గప్పి సింహ
నాదంబు సేసిన. 206

క. దివిజగరుడఖచరాదులు, వివిధవచనరచన లెసఁగ వినుతించిరి శా
త్రవభీకరుఁ డగునమ్మద్ర విభునిరణవిహరణములు ధరణీనాథా. 207

వ. ఆసమయంబున. 208

తే. గురుసుతుఁడు పెనుబ్రాపుగా నరునిఁబొందివి,యధిపసంశప్తకులువివిధాస్త్రతతులఁ
గప్పి రతఁ డందఱను జండకాండవిదళి,తాంగులుగఁజేసె దోర్లీల యతిశయిల్ల.

చ. తెరలక వారు పైపయి నుదీర్ణసముద్ధతిఁ గ్రమ్మి వాజులక్
హరిని సిడంబుపైఁ గదియ నాతఁడు నేడ్పడ బాణవర్షముం
గురిసిరి కౌరవేంద్రు మొనకుం బ్రమదం బగుఘోరభంగి న
ప్పురుషపరాక్రమస్ఫురణ పార్థివసత్తమ కాన మెయ్యెడన్. 210

వ. ఇట్లు సవ్యసాచికిఁ జేయార్పఁ కాకుండ దర్పంబు సూపిన నాభూవరకుమార

వర్యుండు వీరాగ్రహావేశంబున విజృంభించి భల్లార్ధచంద్రక్షురికాముఖనా
రాచప్రముఖవిశిఖపరంపరలు వరఁగింప నవి యాసైనికులరథ్యంబులం గూల్చి
యుఁ గేతనంబులు ద్రుంచియుఁ బౌణంబులు నఱికియు బాణాసనంబులు విఱి
చియు సూతుల గీటడంచియు నరదంబులఁ జెక్కియు మైమఱుఫులు పొళ్లు సేసి
యుఁ జామరంబులు దునిమియు నాతపత్రంబులు రూపుమాపియు నెత్తురు లురి
లించియుఁ గండలు దొరిఁగించియు నెమ్ములు వగిలించియుఁ గాళ్లు ద్రుంచియుఁ
జేతులు దునిమియు ప్రయ్యలుగా వక్షంబులు సీఱియు మర్మంబులఁ జొచ్చియు
మకుటంబులు డుల్చియుఁ దలలు రాల్చియుఁ బ్రాణంబులు పీల్చియు రౌద్రం
బావహించిన లయకాలరుద్రునిసంక్రీడనంబుచందంబు దోఁచె నప్పుడు రథిక
వరసహస్రద్వితయంబు దెగటారె నవ్వాఁడిమగండు వేరడవి దహించుదావ
పావకునిచందంబున వెలిం గెఁ దదీయతేజోమహిమ సహింపక యుద్దామగతి
నశ్వత్థామ గదిసి యక్కవ్వడిం దొడరి దురం బొనర్చె నందు. 211

సీ. అతఁడు పండ్రెండువాలమ్ము లాబీభత్సుమెయిఁ గ్రుచ్చి కృష్ణునిమేనియందుఁ
బదివాఁడితూపులు వఱపిన మదిలోన నగ్గించి యవ్వీరుఁ డలఁతినగవు
తోడ రథ్యముల సూతునిఁ గూల్చి యాతనితనువున నెఱి తెగగొనక నాఁటు
మూఁడుమార్గణములు ముసలంబు పరిఘంబు నాతఁడు నిగిడింప నదియు నదియు

తే. నన్నరుఁడు దోడుతోడ నైదాఱునిశిత
కాండములఁ ద్రుంచి పటుసాయకత్రయంబు
సోనిపె నవ్విప్రుమేన మార్కొనియె నపుడు
గడఁగి యప్పార్థ సంశప్తకవ్రజంబు. 212

వ. ఇత్తెఱంగున. 213

అశ్వత్థామ సురథుఁ డను పాంచాలకుమారుం డశ్వత్థామచేఁ జచ్చుట.

క. సురథుఁడు గురుసుతుపైఁ దన, యరదము వఱపించి యేయ నప్పాంచాలో
త్తరు నొకనారసమునకును, నెర సేసె నతండు గినుక యొసకం బెసఁగన్. 214

వ ఇత్తెఱంగున. 215

ఆ. సురథుఁ గూల్చి యతనియరదంబుపైకి ను,ద్ధురత నరిగి గురుసుతుండు చండ
కాండసమితి నిగుడ గాండివిఁ దాఁకి సం,శప్తకులకు సంతసం బొనర్చె. 216

వ. అయ్యవసరంబున. 217

క. కురుపతి ధృష్టద్యుమ్నుని, యురవడి గద నిలువరించి యుద్ధతి మెఱయ
శరపంచకమున నొంచెను, బరఁగించెను మఱియు నవతిబాణము లొడలన్. 218

తే. అతఁడు డెబ్బదియమ్ముల నతని నొంప, నన్న రేం ద్రుండుఁ జేడ్పడ ననుజసమితి
బలయుతంబుగ నడరి యబ్బలియుమీఁదఁ, గురిసి రస్త్రశస్త్రంబులు నరవరేణ్య.

క. ఆపాంచాలోత్తముఁ డు,ద్దీపితకోపుఁ డయి వారిఁ దీవ్రతరశరా

టోపంబునఁ గలఁచె రయం, బేపారఁగ నాత్మ సేన కేఁడ్తెఱ మెఱయన్. 220

చ. కృపకృతవర్మలం గడిమిఁ గిట్టి శిఖండిప్రభద్రకుల్ మహో
గ్రపువడి దోడ్పడంగ భుజగర్వము సూపిన నాబలాఢ్యులుం
గుపితమనస్కులై బలుపుఁగోలలఁ బేర్చినలాఘ చేవ క
య్యపువెర వేపు దాల్మి సరి నచ్చెరుపాటున ముంచెఁ జూపఱన్. 221

వ. అప్పుడు శల్యుండు యుధిష్ఠిరభీమనేననకులసహదేవసాత్యకిప్రముఖులపైఁ బటు
బాణంబులు గుప్పించి కొప్పించిన. 222

క. నకులుఁడు రభసంబున సా,యకదశక మతనియురంబునందుఁ జొనుప స
భ్రుకుటి యగుచు నయ్యల్లునిఁ,ద్రికాండముల నొంచి యతఁడు దీపించె నృపా.

క. తక్కటినలువురు వొదివిన, నొక్కొకనిశరీరమున మహోగ్రాస్త్రంబుల్
పెక్కులు వెసఁ బఱపి మదం, బెక్కి నకులుధనువు దునిమె నిషుసహితముగన్.

వ. ఇట్లు శల్యుండు విజృంభించినఁ గోపించి. 225

మ. నకులుం డొండొకచాప మెత్తి పటుబాణశ్రేణిఁ బర్వింపఁ గీ
చకవిధ్వంసి నిగిడ్చె షష్టిశరముల్ శైనేయుఁ డుద్దీప్తసా
యకముల్ దొమ్మిది యేయ ధర్మసుతుఁ డీరైదమ్ము లమ్మద్రనా
యకుపై నన్నియుఁ బిన్నతమ్ముఁడును దోడై నాట నాఱుం గడున్. 226

తే. అతఁడు వెస నవసప్తతి[1]శితశిలీము,ఖముల సాత్యకి నొంచి మార్గణముతోడ
ధనువు ద్రుంచి రథ్యమ్ములధరణిఁ గూల్చి, పదిపదుల్ బలుఁదూపులు వఱపె మేన.

క. ఇవ్విధమున శినివీరుని, క్రొవ్వు చెఱచి పాండుపుత్రకులబాణంబుల్
నివ్వటిలనీక నలువుర, నవ్వీరుఁడు నొవ్వ నేసె నద్భుతభంగిన్. 228

ఉ. పాండవు లట్లు మద్రపతిబాణములం దెరలంగఁ జూచి తా
నొండొకతేరికిం జని సముద్ధతి సాత్యకి దాఁకె నాతనిం
జండతరప్రచారణవిశారదుఁ డై వెస వారు గూడి యు
ద్దండత సూపి రక్కజపుదర్వ మెలర్పఁ బెనంగె నాతఁడున్. 229

ఉ. వీవురతోడ నట్లొకఁడ యేచి పెనంగుటఁ గౌరవేంద్ర యో
ధావళి చూచి కూడికొని యారథికోత్తముగాఢవిక్రమ
శ్రీవిలసిల్ల నంపపెనుఁజీఁకటి యాకస మెల్లఁ గప్పఁగాఁ
జేవయు లావుఁ జూపుటయుఁ జేడ్పడి రాప్రతివీరు లందఱున్. 230

వ. సేనయు నొక్కుమ్మడి నద్దిక్కు గతివిసినం గని కృష్ణార్జునులు నిజసైన్యంబు సమ
స్తంబు నేకముఖంబు నేసి మారొక్కని రాసమయంబునఁ గిరీటి కృపకృతవర్మ
లను సహదేవుండు సౌబలుని ద్రౌపదేయులు గొందఱురాజులను శిఖండి యశ్వ

---

1 శితశరములఁ, గడిమి సాత్యకి.

త్థామను భీమసేనుండు సుయోధనునిఁ దాఁకఁ బొండవాగ్రజుండు దనకు నకు
లుండు బొసట గా శల్యు నిలువరించెఁ దక్కునుం గలయోధులుం దక్కటి
సైనికులుం దలపడి క్రమంబున నెల్లబలంబులును గలయం బెరసె నిట్లు నూ
ల్కొని యంతకంతకు రణబు సమ్మర్దదారుణం బయ్యె నత్తఱి నమ్మద్రపతి
రౌద్రంబు మూపు దాల్చిన తెఱంగునం బొంగి పాంచాలయాదవాదిరథికవరుల
కును బొండుకుమారులకును వారింప గొలఁది గాక రథచిత్రగతుల మెఱయ
నెక్కడఁ జూచినం దానయై నానావిధవిశిఖవితానంబుల నంబరభాగంబు సం
పిహితంబునేసిన మధ్యందినగతం బయ్యును మార్తాండబింబంబు దోఁపక
యుండె నట్టియెడ. 231

సీ. కరులఁ ద్రుంచెడువేళ గిరులఁ దున్నాడుసం
క్రందనుఁడైవడి గానవచ్చు
నరదముల్ దెరలించునప్పుడు పఱి మొగుల్
విరియించుబలుగాడ్పువిధము మెఱయు
హయములఁ జెండాడ నరుగుచోట్లను లేళ్ల
గమిఁ గిట్టుకోల్పులికరణి యొలయు
భటులకు నరుగుచోఁ బసలేనిపెనుఁ గాన
దరికొనుచిచ్చుచందంబు గలుగుఁ

తే. గసి మసంగినయంతకుకరణి యంత్య
కాలరుద్రునిదర్ప మకాండమృత్యు
ముఖము నుగ్రభావము దోఁచు మొనయు వీర
సమితిఁ దెగటార్చునప్పు డాశల్యునందు. 232

వ. ఇట్లు విజృంభించి యత్యద్భుతవిక్రమంబున నుల్లసిల్లునమ్మద్రమహీపతి నుభయ
సైన్యంబులజనంబులు ప్రశంసించి రంత కంతకు నగ్గలం బగునగ్గలికఁ జెలంగి
యతండు భల్లాదికాండపరంపరలు పటురయంబునఁ బరఁగించుపరమాభీల
భంగికి నోహటించి ధర్మజుమోహారంబు దెరలి మరలి పఱువం దొడంగిన
నన్నరవరుం డదల్చి కరతలం బెత్తి నిలునిలు మని నివారింప నిలువ దయ్యె
నయ్యధిష్ఠిరుండు పౌరుషంబు పెంపునఁ దెంపు సేసి మామా యని పే రెలుం
గెత్తి యాశల్యుని దాఁకి దర్పంబు సూపినం జూచి మగుడ నిగిడి సేన పోరికిం
బురికొనియె నప్పుడు పాండవాగ్రజుండు దమ్ములను దొరను దనపాలికిఁ బిలు
వం బంచి వారలతో నిట్లనియె. 233

చ. అమరనదీసుతాదు లగునక్కడివీరుల మీర లందఱుం
గ్రమమునఁ బిల్కమార్చి భుజగర్వము సూపితి రేను శత్రుసై
న్యమథనకల్య శల్యుఁ దెగటార్చెద నా కిది కృత్య మీసము
ద్యమ మనివార్య మై నెగడునట్టి తెఱంగు వినుండు చెప్పెదన్. 234

వ. నా తేరికి నకులుఁడును సాత్యకియు వలపటను సహదేవుండును ధృష్టద్యుమ్నుం
డును డాపటను గావలి యై రా వలయు వెనుకం గదిసి వివ్వచ్చుండును ముందటి
కెలన మొనసి వడముడియును నడచునది యింత యేమిటి కన వలదు
న న్నొండె నతం డతని నొండె నేను సమయించుట యవశ్యంబు[1]ను గలుగం
జూచితి నిట్లు తెంపు చేసి యమ్మద్రపతి మారొక్కనునాకు దుర్దమప్రయత్నంబు
కర్తవ్యంబు కృపకృతవర్మాశ్వత్థామసౌబలసుయోధను లయోధ్యముఖ్య రథీం
పం జేయుపరాక్రమంబునకు మీరు ప్రతివిక్రమం బొచరించుచుండ నుదీర్ణం
బగుమదీయబాహుపాటవంబున నమ్మేటిమగని గీటడఁగించువాఁడ నని పలికిన
నారథికవరులును దక్కునగలవార లమ్మానవపతిపూనికి నగ్గించి యతనిరథంబు
సవిశేషకల్పితంబు నేసి యతండు సెప్పినతెఱంగున సన్నద్ధు లై సముద్ధతిం
దేజరిల్లుటయుఁ దత్సైన్యం బుత్సాహదీప్తం బై కడంగినఁ గరిఘుంటారవంబు
లును రథనేమినిస్వనంబులును దురంగకింకిణీక్వణనంబులును సుభటసింహనాదం
బులును నిస్సాణాదితూర్యనినదంబులును బెరసి యంబరంబు పిక్కటిల్లఁ జేసె
నివ్విధంబున యుధిష్ఠిరుం డుద్భటుం డై యురవడించిన. 235

శల్యధర్మనందనులద్వంద్వయుద్ధము.

క. కురువిభుఁడు దనదు[2] మొనలకు, బరవస మొప్పంగ మద్రపతి మును శౌర్యో
ద్ధురుఁ డయి కడఁగ నడరి య,వ్వీరాధిని దాఁకె ధరణి వడవడ వడఁకన్. 236

వ. అట్టియెడ 237

క. పులులు దలపడినయబ్బును, బలుపును దోఁపంగ మద్రపతిధర్మసుతుల్
తలపడి యొండొరువులపై, నలఘుప్రదరములు వఱపి రధికరయమునన్. 238

వ. వారి నాలోకించి యుభయసైన్యంబులు విజృంభించి సంరంభంబునం గలయం
బెరసినఁ గ్రందుకయ్యం బయ్యె నందు. 239

ఉ. నీతనయుండు సింహకమనీయతరం బగుభీమునుల్లస
త్కేతన మర్ధచంద్రశరతీవ్రహతిన్ మణికింకిణీనినా
దాతిశయంబుతోడఁ బడునట్లుగ నేసి శరాసనంబు బల్
వాతిశరంబునం దునిమె వారివరూథిని యే పడంగఁగన్. 240

చ. అతఁడు ప్రదీప్తకోపముఖుఁ డై పటుశక్తి నురంబు వైచినం
బతి యరదంబుపైఁ బడియె బ ల్వగుమూర్ఛ మునింగి యప్పు డా
యతథను వెత్తి సూతుతల యక్కురుఘుస్మరుఁ డేసె డొల్ల వే
గ తొలఁగ నీడ్చెఁ దేరు దురగంబులు మూఁక గలంగి సొం పఱన్. 241

క. కని యశ్వత్థామయుఁ గృపుఁడును గృతవర్ముఁడును నెక్కుడుబరవసమునన్
మనసేనకుఁ దలమిగిలిన, మనుజేశ్వర కవిసెఁ గ్రీడి మద మెలరారన్. 242

---

1 విచారించితి. 2 మొనతును, బరవస మ్మెసఁగంగ.

క. అమ్ముఖమున సమరము రౌ,ద్రమ్ము పెనిచె మద్రవిభునిఁ దలకడచి యనీ
కమ్ము బహులాస్త్రశస్త్రచ,యమ్ముల ధర్మజునిఁ బొదివె నత్యుగ్రము గన్. 243
వ. పొదివిన నయ్యుధిష్ఠిరుండు. 244
చ. అరదము చిత్రసంచరణ మక్కఁజ మై విలసిల్లఁ దేరులుం
గరులును ఘోటకంబులును గాల్బలముం దనచేతఁ గూలఁగా
బొరలఁగ మేదినిం దునియ ప్రోవులు గా గుధిరంపురోంపి బ్రుం
గ రణవిహారముం జలిపెఁ గౌరవనాథ యనేకభంగులన్. 245
క. నరులు [1]మృదు వితఁ డనంగాఁ, బరఁగుయుధిష్ఠిరుఁడు-శత్రుబలముల కతిని
ష్ఠురుఁ [2]డయ్యె నపుడు సుర ల,చ్చెరు వందిరి చూచి ద్రోణుశిక్షఁ బొగడుచున్.
క. మునుము బయ లైన నలిఁ జే,ర్చినయమ్మనుజేంద్రు మీఁద శితవిశిఖము లే
పున నిగిడించుచు శల్యుఁడు, దనరుభుజాబలముతోడఁ దఱిమెం బెలుచన్. 247
క. అవ్వీరునివాలంపఱు, క్రొవ్వు నడఁచి తనదునంపకోల లడరఁగా
నవ్వసుధాధిపుఁ [3]డల్లని, న వ్వోలయఁగ మాఱుకొనె ఘృణారహితుం డై.
వ. ఇవ్విధంబున మారొక్కని ధర్మజమద్రపతులు నిజశంఖంబులు ఘూరించిరి భేరీ
ప్రముఖతూర్యస్వనంబులు నింగి వొంగార జెలంగె నయ్యిరువురు నొండొరువు
లపైఁ జండకాండపరంపరలు వరఁగించి తనువులనెత్తురు లురిలించి పూచినబూ
రువులపొలుపు దాల్చి రట్టియెడఁ గనుంగొనుజనంబులు. 249
చ. వెరవును లావుఁ జేవయును వీరల కారయ నొక్కరూప దు
స్తరభుజశక్తి ధర్మజుఁడు శల్యునిరూ పడఁగించి యివ్వసుం
ధర గాను నొక్కొ నేఁ డితనిఁ చా సమయించి సమస్తమేదినీ
శ్వరుఁడు గఁ జేయ నోపు నొకొ శల్యుఁడు గౌరవరాజనందనున్. 250
వ. అని సందేహడోలాయమానమానసు లై రప్పుడు 251
తే. మద్రపతి ధర్మజునివిల్లు రౌద్ర మెసఁగఁ
ద్రుంచి నూఱమ్ము లేసి యుద్ధురతఁ బేర్చె
నతఁడు వేఱొక్కధను వెత్తి యతనిధనువుఁ
దునిమి వెస నేసె మున్నూఱు తూపు లధిప. 252

ఆ విరథుఁ డయినశల్యుని నశ్వత్థాము దనరథముపై నిడుకొని పోవుట.

ఉ. తోడనె తేరివాహములఁ ద్రుంచి మదంబున సూతుప్రాణముల్
క్రీడయపోలెఁ బుచ్చికొని కేతువుఁ గూల్చిన నేన విచ్చేఁ జే
యాడక యున్నశల్యుని రయంబున నాత్మరథస్థుఁ జేసి పె
న్గీడునఁ బొంద కుండఁ దొలఁగించెను ద్రోణసుతుండు భూవరా. 253
వ. ఇట్లు శల్యుండు సమరవైకల్యంబు నొందుటయు ధర్మనందనుం డార్చి పేర్చి

---

1 మృదుఁ డితఁ. 2 డని సుర లచ్చెరువం, దిరి ద్రోణునిశిక్ష సన్నుతించుచు నధిపా. 3 డెట్టని, నవ్వో.

తద్బలంబు: దఱిమె నంత నమ్మద్రపతి యొండురథంబు గల్పించుకొని కడంగి యాకౌంతేయాగ్రజుపైఁ గంకపత్త్రంబులు నిగిడించుచు నిగిడినం గని యద్దెసఁ జేయఁ గలసైనికోత్తములు సరభసంబున నయోధ్యవరు నెదుర్కొని రప్పుడతండు సాత్యకిఁ బదిసాయకంబులను భీమసేననకులసహదేవుల శరత్రయంబులను స్రుక్కించి యొక్కుడుమదంబునం బొదలినయంగంబులతోనలి రేఁగి మఱియు నప్పుడు పొగడం దగి యుండె నాకర్ణింపుము. 254

సీ. కమలాకరమ లీలఁ గలఁచి యూడెడుగంధదంతావళము సముద్దండతయును
దరమిడి మృగసముత్కరము ఘోరంబు గా వధియించుకంఠీరవంబునేపు
నీరసారణ్యంబు నిర్ఝాటోపతఁ గాల్చుదావాగ్నియుగ్రక్రమంబు
ప్రకటవిక్రాంతిఁ బురత్రయంబును సమయించుఫాలాక్షుని యేడ్తెఱియును
ఆ [1]బోల్పఁ బట్టు లయ్యె భుజగర్వశౌర్యప్ర, తాపదుర్దమప్రకోపములకు
మద్రవిభుఁడు గోలుమసఁగి శాత్రవసైన్య, హనన కేళి సలుపునవసరమున. 255

వ. ధర్మనందనుం దల మిగిలినచతురంగంబుల నివ్విధంబున వినిహితంబులు సేసి యమ్మహీపతిపైఁ గవిసినం గని కవలును శైనేయుండును భీమసేనుండును దోడ నడువ నతం డమ్మేటిమగని మారొక్కని పటుమార్గణంబు లురంబున నించి నొంచె నప్పుడు కురువిభుండు వనుప మనసైనికులు దల మిగిలి శల్యునికిఁ బ్రాపయి యప్పవనతనయప్రభృతులతోడఁ బెనంగి రతం డాపాండవాగ్రజు మేనఁ జండకాండసప్తకంబు నినిచిన నజ్జననాథుండు నవనిశితనారాచంబు లవ్వీరునంగంబుల నాటించె నిట్లు దలపడి కోలుపులులపోలికఁ బేరేనుంగులతెఱంగున బలుసింగంబులచందంబునం బోరి యొండొరుల నొప్పించి రప్పుడు.

సీ. శల్యుండు బలునారసము పాండవాగ్రజునురమున నాట నత్యుగ్రదీప్త
ఘోరనారాచ మాకుంతీసుతుం డేయ నతఁడు మూర్ఛిల్లిన నలరె [2]నధిపుఁ
డమ్మద్రపతి తేఱి యలుకఁ గెంపారెడుకనుఁగవతోఁ జండకాండ మొకట
నయ్యధిష్ఠిరు నొంప నాతండు పసిఁడిమై మఱు వాఱుతూపుల నఱికి వైచి
తే. వాలురమ్ములు దొమ్మిది వక్షమున ని
గుడ్ప నయోధ్యవరుఁ డతిక్రూరభల్ల
యుగళఖండితచాపుఁ జేయుడును నొండు
ధనువు గొని యవ్విభుండు దత్తనువు సించె. 257

క. బాసట యై భీముఁడు పె, ల్లేసెను మద్రపతి నాతఁ డిరువురతోడం
జేసెం గయ్యము గృపును, ద్భాసితవిక్రమముతోడుపాటు గలుగఁగన్. 258

వ. అట్టియెడఁ గంకటాంతరంబు ధరియించి కడంగి. 259

ఆ. మద్రవిభుఁడు ధర్మమారుతసుతుల మై, మఱువు లుఱక నఱికి మార్గణములు

---

1 బోల్పఁ బట్టుగాఁగ. 2 నధిప, యమ్మద్ర.

దొమ్మిదింట రెంటఁ దూఁటులు సేసె దో,ర్దండములు ప్రదీప్తదర్పుఁ డగుచు.

క. ఆలో ధర్మజుసారథిఁ, గూలఁగఁ గృష్ణుఁ డేయ మద్రకుంజరుఁడు భుజా
లీల మెఱయంగ హయము, ల్మాలుగు నొకవ్రేల్మిడిని నిలం బడవై చెన్. 261

వ. ఇవ్విధంబున విరథుం డై యమ్మహీకాంతుం డంతర్గతంబున. 262

క. గెలువుము శల్యుని నీ వని, పలికి ముకుందుండు నన్నుఁ బనిచినవాఁ డ
ప్పలుకులకు నసత్యత్వ్వము, గలుగఁగ నేర్చు నొకొ దైవఘటనబలమునన్. 263

వ. అని శంకించియుఁ గొంకుపోవక యజ్జగన్నాథువచనంబునకు నన్యథాత్వ్వం బేల
గలుగునని యద్దేవునిం దలంచి యామాట యమోఘంబు గావలయు నని ప్రా
ర్థించి వెండియు. 264

చ. స్ఫురితషడర్ధనేత్రునిఁ ద్రిశూలసముజ్జ్వలు నిర్గుణు[1] గుణా
దరసముపాత్తమూర్తిఁ గలితప్రభవస్థితిసంహృతిక్రియా
నిరతివివర్తితత్రిభువనీమహనీయుని దైత్యమర్ది న
ప్పురుషవరుం జతుర్భుజు విభుత్వమహోన్నతు నాశ్రయించెదన్. 265

తే. భండనము సేయునరునగ్రభాగమునఁ బ్ర,చండశూలోగ్రహస్తుఁడై శత్రుకోటి
గీటడంచుచు నేఁ జూడఁ గేలి సలుపు, దేవు జయసిద్ధికై సన్నుతింతు భక్తి. 266

వ. అనుచుఁ బురుషోత్తమునిఁ జిత్తమున నిలిపి యున్నతం బైనపూర్వకాయంబు
తో మందప్రకారంబున మార్గణంబు లమ్మద్రపతిదెస నిగిడింప నతఁ డది చెండు
వడుట గాఁ దలంచి తటీమి యటీముటీశరంబులు గురియుటయు నప్పుడు. 267

చ. పవనసుతుండు విల్ నటికి బాణయుగంబున మేను నొంచి శా
త్రవులు దలంక నారథికురథ్యములఁ ధరఁ గూల్చి సూతుకం
ఠవిదళనం బొనర్చి ప్రకటస్ఫురణంబునఁ గంకటంబు భ
ల్లవితతి ఘోరసంహతి నిలం బడ నేసె రయం బెలర్పఁగన్. 268

వ. ఇవ్విధంబున. 269

క. విరథుండు నచాపుఁడు వ,ర్మరహితగాత్రుండు నైనమద్రవిభుఁడు భా
సురఖడ్గచర్మశోభిత,కరుఁ డై తేరు డిగి కన్నుఁగవఁ గెంపారన్. 270

మ. జపుచందంబున నేచి ధర్మసుతుపై సంరంభదుర్ధాంతద
ర్పమునఁ వే కవియంగఁ జండబలదుర్వారుండు భీముండు ద్రుం
చె మదం బారఁగ వాలునఁ బలకయుఁ శీఘ్రత్వసందీప్తుఁ డై
తమది క్కార్పులుఁ దూర్యనాదములు నత్యంతంబు శోభిల్లఁగన్. 271

వ. అమ్మద్రపతి నేర్పును జేవయుం గలపరిజనంబులు చేర్పఁ గంకటగదాదండం
బులు ధరియించి యుధిష్ఠిరుమీఁద నురవడి నడరె నప్పు డప్పాండవాగ్ర
జునకు బాసట యై సాత్యకిధృష్టద్యుమ్నశిఖండిద్రౌపదేయమాద్రేయు లేయు

---

1 దైత్యమర్దనుం, బురుషవరుం.

సాయకంబులు సరకుగొనక గదం జిత్రంబు గా జడియుచు వడముడివిక్రమం
బునఁ దవులంబడక నిగిడె నశ్వసూతరహితం బగురథంబుపై నున్నయన్న
రేంద్రుండు తనదెసకు సింహచంక్రమణత్వసుందరుం డై వచ్చునవ్వీరు నాలో
కించి సక్రోధం బైనయవష్టంభంబున నుద్దీపితుం డై. 274

క. ఇతని సమయింప నయ్య,చ్యుతుఁడు ననుం బనిచె నాకు నొనరించినపా
లితఁ డని తలంచి మొగ ము,గ్రత నొందఁగ శక్తిమీఁదఁ గనుదోయొలయన్.

వ. హృషీకేశు నుద్దేశించి. 272

ఉ. నీ దెస నాదుచిత్తమున నెక్కొని యుండెడుభక్తి భద్రసం
పాదిని గావు టచ్చెరువె భక్తజనాభిమతప్రదానవి
ద్యాదయితత్వ మేర్పడ జయం బొడఁగూర్పుము దేవ సంశ్రితాం
హోదళనంబు నీకు వ్రత ముల్లను నాపయి నిల్పు మిత్తఱిన్. 275

వ అని హృదయంబునఁ బ్రార్థించి యప్పార్థివోత్తముండు. 276

ఉ. అచ్చపుభక్తికిఁ మదిఁ బ్రియంబున నొందినఫాలలోచనుం
డిచ్చినప్రీతియోగమున నెక్కుడుభక్తియు నావహిల్లఁగా
నిచ్చలు గంధపుష్పముల నిష్ఠమెయిం బరిశోభితార్చనం
బిచ్చుచుఁ దాను గొల్వ నుతి కెక్కినయమ్మహనీయశక్తికిన్. 277

మ. ప్రణతుం డై రభసోదయాభినవదర్పస్ఫూర్తి [1]శోభిల్లుచు
న్మణిదండద్యుతిమంజరీస్ఫురణము న్సంశోభిఘుంటాపటు
క్వణనంబుఁ రిపునై నికప్రకరదృక్కర్ణవ్యథం జేయ భీ
షణరేఖం [2]బగుదానిఁ బుచ్చుకొని చంచన్మృష్టిదృష్ట్యుద్ధతిన్. 278

వ. అభిరామభీమాకారుం డై. 279

తే. నెరయుకినుకఁ బెన్వెడఁద యై నిప్పు లురులు
కన్నుఁగవ శల్యుఁ జూచిన నున్నయునికి
నతఁడు నీఱు గాకుండుట యరిది యయ్యె
మాకుఁ జూడంగ నప్పుడు మనుజనాథ. 280

వ. ఇట్లు రౌద్రోద్రేకంబునఁ బురత్రయదాహదోహలి యగుశూలాయుధులీల
దోఁప దుర్నిరీక్షుం డై. 281

ఉ. ఘోరతరప్రకార మగుకుంచితబాహువిలాస మొప్ప వి
స్తారము వింత యౌనురము సారతరంబుగఁ జూచి వజ్రధా
రాచుచిసన్నిభప్రచురరశ్మిలు పర్వఁగ బిట్టు వైచె న
ద్దారుణశక్తి నవ్విభుఁ డుదాత్తసమిత్కృతికల్యశల్యునిన్. 282

తే. అట్లు పాండుభూపాలకు నగ్రసుతుఁడు, మద్రనాథుని వైచినరౌద్ర మెసఁగఁ

---

1 శోభిల్లుచు, స్ఫణిరత్నద్యుతిమంజరీస్ఫురణముల్. 2 బగుపాణిఁ.

గంకటముదూఱి వటుంబు గడచి వెన్ను, వెడలిచని యమ్మహాశ్క్తి పుడమిఁజొచ్చె.

ధర్మరాజు శక్తి ప్రయోగించి శల్యునిం జంపుట.

వ. ఇట్లు శక్తి బెడిదంపుటురవడి నుచ్చిపోయిన. 284

చ. క్షతమున ముక్కునం జెవులఁ గన్నుల నొలెఁడుర క్త మంగ మా
పుతముగఁ జేయఁగా నతఁడు బోరగిలం బడియెఁ ధరం గర
ద్వితయము సాఁచి ధర్మజునిదిక్కు శిరంబుగ వజ్రదారుణా
హతిఁ బడు భూరిభూధరమహత్తగశృంగముభంగి భూవరా. 285

ఆ. భూమిమీఁద నిట్లు బోరగిలం బడి, మద్రనాథుఁ డొప్పె మానవేంద్ర
లేమయురమునందు లీలమై వ్రాలిన, ప్రాణనాథుఁ [1]బోల్పఁ బట్టు గాఁగ. 286

ఆ. ధర్మసంగరమున ధర్మజుచేఁ జచ్చి, పొలిచెఁ జూడ మద్రభూవిభుండు
విధియుతంబు గాఁగ వేలిచి విడిచిన, నాఁటి యున్నయగ్ని ననుకరించి. 287

మ కని శల్యానుజుఁ డేచి ధర్మసుతు నుగ్రస్ఫూర్తి శోభిల్లఁ దాఁ
కిన నాభూపతి చిత్రచాపధరుఁ డై కేళీసమప్రక్రియ
ధనువుం గేతువుఁ ద్రుంచి తోడన సముద్యద్దీప్తభల్లాహతిం
దునిమెం గుండలకాంత మైనశిరమున్ దుర్దాంతదర్పంబునన్. 288

వ. ఇట్లు శల్యుండు సోదరసహితంబు గాఁ బడినఁ బొండవన్నైన్యంబు జనంబులు వృత్రవధం బొనరించుపాకశాసనుఁ బ్రశంసించుబృందారకు లట్ల ధర్మనందను నగ్గించి రమ్మొగ్గరంబునం దూర్యనినదంబులు సింహానాదంబులుఁ జెలంగఁ గలంగి కురుసేన విఱిగి పఱచినం బోనీక పొదువుం డనుచు సాత్యకి వెనుకొనుటయుఁ గనుంగొని కృతవర్ముండు మారొకనియె నయ్యాదవసింహుల రణంబు దారుణం బయ్యె నందు. 289

సీ. కృతవర్మ సాత్యకి నతిశితశరదశకమున నొంచి తురంగము[2]లయుబ్బ
నుడిపి విల్లునుముటయును నొండువింట నబ్బలియుఁ డాతనిమేనఁ బదిమెఱుంగు
టమ్ములు వఱపి రథ్యమ్ముల నరదంబు సూతుని నఱికినఁ జూచి కృపుఁడు
దనతేరిపైఁ బెట్టుకొని తోలఁగంచె నవ్వీరుపోరికి మూఁక వెఱచి పఱచెఁ

తే. గడఁగి వెనుకొన్న పాండవోత్కరమునొకఁడ, నిలువరించె నుద్దండుఁ డై నీతనూజుఁ
డంత వేఱొక్కతే రెక్కి యరుగుదెంచి, తాఁకె హార్దిక్యుఁ డరిసేన తల్లడిల్ల.

వ. ఇ ట్లెదిర్చి పేర్చినయలుకఁ బొరిడవాగ్రజుండు కృతవర్మనిఘోటకంబులను గీ టడంగించినఁ గురునందనుం డాహ్వాదికనందనుని నిజస్యందనంబున నిడుకొని యవ్వలికిం గొనిపోయె నప్పుడు కృపాచార్యుండు గదిసిన నయ్యుధిష్ఠిరుం డాఅ మ్ము లెమ్ములం గీలింప నతండు పదాఱుతూపుల నాభూపాలునిఁ దదీయతురంగం బుల నేసె సాసమయంబున. 291

---

1 దలఁపఁ. 2 యుబ్బ, డంచి విల్ వెపఁ ద్రుంచుటయు.

తే. భద్రకరి నెక్కి చామరప్రకరవీజ
నములు ధవళాతపత్రవిభ్రమసమృద్ధి
యతిశయిల్ల సైన్యోత్సాహ మావహిల్లఁ
బొలిచె నెంతయు భవదీయపుత్రుఁ డధిప. 292

శల్యుచుట్టంబు లొక్కపెట్ట ధర్మరాజుం జుట్టు ముట్టుట.

ఉ. అమ్మనుజేంద్రుముందటికి నార్పులతోఁ జనుదెంచి శల్యుచు
ట్టమ్ములు సత్వరమ్ముగఁ గడంగి యనేకులు వీరయోధు లు
గ్రమ్ముగ వీఁకఁ దేరులు పొగడ్తకు నెక్కఁగ దీప్త మైనకో
పమ్మున నేచి పాండవులపై నడరం గని పేరెలుంగునన్. 293

వ. అన్నరనాథుండు. 294

తే. మీర లేర్పడ వడిఁదలమిగిలిచనఁగ, వలదు నామ్రోల బలుపారి నిలువుఁడనియె
వారు నిలువక పాండవబలము చేవ, దఱుగఁ జొచ్చి యుధిష్ఠిరుఁ డాఁకి రధిప.

వ. ఇట్లు చలంబున నన్విభుం దలపడి వివిధాస్త్రంబుల నొప్పించినఁ గవ్వడియును
వడమముడియుఁ గవలును ద్రౌపదికొడుకు లేవురును గోవిందుతమ్ముండును ధృష్ట
ద్యుమ్నుండును శిఖండియును జండరయంబున నుద్దండచతురంగసమేతు లై
యారథికులఁ బొదువ్రుటయును వారు వీరోద్రేకంబున సైన్యసాగరంబున
నున్మదమకరప్రకరంబులవిధంబున విహరించి రట్లు పాండవసేనాసంక్షోభ
సంపాదు లగునాజోదులయాటోపంబు విలోకించి గాంధారపతి గాంధారేయు
నాలోకించి. 296

తే. మద్రవిభువారినమ్మెయిమార్తురాఁగి,కొనఁగ మనకు నుపేక్షింపఁజనునె యనుడు
నతఁడు నామాట వినక వారరిగి రేమి,సేయువారము చెప్పు మాచిత్య మనియె.

వ. అని నన్ను నాపరివారంబును రక్షింపను దగ వెఱంగింపను నర్హుండ వీవ
కావె యనుమాట లాడిన నతండు ప్రీతుం డై బలపరిపాలనంబును గర్జంబు
నెప్పుటయును దనపనిఁగా మనంబునం బూని యవి దోఁచునట్టియుచితవచనం
బుల నవ్వసుమతీపతికిఁ బ్రియం బొపాదించి. 298

చ. వినుము నరేంద్ర సైనికులు విక్రమలీల నరాతిసేన సొ
చ్చినఁ బతి గావ కున్న నుపజీవులు మెత్తురె యన్నఁ గాతుఁ గా
కని బహుతూర్యనాదములు నార్పులునుం జెలఁగంగఁ ద్రోచి య
జ్జనపతి వీఁకమై నడరె సైన్యయుతంబుగ సత్వరంబుగన్. 299

క. అంత ధనంజయకిమ్మా, రాంతకముఖయోధవరమహాస్త్రప్రకరం
బంతకుకడ కనిచెఁ బరి,శ్రాంతం బగుమద్రనాథురథికచయంబున్. 300

వ. ఇవ్విధంబున, 301

మ. అరులం గీటడఁగించి పాండుసుతసైన్యం బుబ్బి పైఁ గ్రమ్మినం
గురుభూనాయకుసేన నొచ్చి కలయం గూలెఁ ధర్మ గుంపు లై
తిరుగం బాఱఁగ జొచ్చె విచ్చె మగలఁ దిగ్భ్రాంతి వాటిల్ల స
త్వరతఁ నల్లడఁ బాఱె సవ్యిభుఁడు గర్వం బేది వెల్వొల్లఁగన్. 302

క. మనవారి కపుడు భీష్ముని, చనుటయు గోదండగురునిసమయుటయును గ
ర్ణునిపొలియుటయును గ్రొత్తె, మనమున [1]వెనుఁబాటు గదిరె మనుజాధీశా. 303

వ. అప్పు డద్దిక్కుజనంబులు. 304

చ. ధరణకి నింక నాయకుఁడు [2]ధర్మతనూజుఁడు నేఁ డవశ్యముం
గురుపతి గూలు నెవ్వగలకుం గుదు రయ్యెడు నాంబికేయుఁ డు
ద్ధురు లగుపాండునందనుల దుర్దమభంగి యొఱింగి ధర్మత
త్పరులకు గెల్పు బ్రాఁతె హరిభక్తులఁ బొందవె భూరిసంపదల్. 305

వ. అని రట్టియొడ నీకొడుకు నిజసారథిం జూచి మనబలం బాహవంబున కోహాటిం
చి పాఱెడు నిత్తఱి నేను బరవసంబు సేసినఁ గాని నిలువ దవ్విధంబునకు రథం
బనువై యుండఁ జేసి చేరఁ దెమ్మనిన వాఁడట్ల చేయ నతం డేనుంగు డిగ్గి
రథం బెక్కి యొక్కుడుమగఁటిమిం బొంగునంగంబులతో సైనికుల కడ్డంబు
సని యొలుం గెతి. 306

ఉ. ఎక్కుడఁ బోవ వచ్చు గిరు లేనియుఁ గాననభూము లైనఁ దో
నెక్కియుఁ జొచ్చియుం బగతు రేడ్డెఱఁ గిట్టి చలంబునం దలల్
ద్రొక్కుక తిక్క రట్లయిన దుర్గతి వాటిలుఁ బోక నిల్చి పే
రుక్కునఁ బోరినఁ సుగతి [3]యొందెను సంపద యొందెఁ జొప్పడున్. 307

వ. అట్లుం గాక. 308

క. పాండవబల మల్పం బై, యుండం గృష్ణుఁడు ధనంజయుండును డప్పిం
బెండువడఁగఁ గని మనకును, గం డడఁగఁగ నేల గెలుపు గైకొన వచ్చున్.

వ. అని పలికి కరతలం బొత్తి నిలు నిలు మనిన నబ్బలం బతని నగ్గించుచు మరలె
నమ్మేటిమగండు ముంగలి యయి నిలిచి పొంగారం గవియుకొంతేయసేనా
సముద్రంబునకుఁ జెలియలికట్ట యయ్యె నయ్యవసరంబునందు మునుకొని
వడిం దఱుమువడముడిం బొదివి మనపదాతిప్రకరంబు దర్పంబున నార్పులు
బొబ్బలుం జెలంగ బహువిధశస్త్రాస్త్రంబులు వరఁగించిరం బెరిఁగినమదాతి
రేకంబున గదాదండంబు ధరియించి ఘోరాకారుం డగుచుఁ దేరు డిగ్గి
వేరడవిఁ గూల్చుపెనుగాలికైవడి నతం డేకవింశతిసహస్రసంఖ్యసుభటుల నేల
పాలు సేసె నప్పుడు. 310

క కరిహయరథబృందం బు,ద్ధురత నడరెఁ బొండునృపసుతులమూఁకలపై

---

1 వెనుఁబాటు. 2 ధర్మసుతుం డగు నేఁ. 3 యొందె భయంబును నొందెఁ.

నరుఁ డబ్బలంబునకు నిష్ఠురగాండివము క్తశరపటుత్వము సూపెన్. 311

క. నకులసహాదేవులును సా,త్యకియును రభసమున వాలురమ్ములు నిగుడన్
శకునిపయిఁ గవిసి రతఁడును, బ్రకటస్ఫురణంబునం దిరం బై పోరెన్. 312

చ. సమదగజాధిరూఢుఁ డయి సాల్వుఁడు పాండవసేనఁ జొచ్చి ఘో
టములఁ గలంచుచున్ గజఘటల్ విరియించుచుఁ గాల్బలంబుఁ జి
త్రముగ వధించుచున్ రథకదంబములన్ సమయించుచున్ మహో
గ్రముగఁ జరించువిస్ఫురణఁ గన్గొని కోపసముద్భటాకృతిన్. 313

అ ధృష్టద్యుమ్న సాత్యకులచేత సాల్వుఁ డేనుంగుతోడఁ బీనుంగై పడుట. అ

వ. ధృష్టద్యుమ్నుం డెదురొక్కినన నతనిఁ ద్రొక్కించువాఁ డై యవ్వీరుండు వార
ణపతిఁ [1]గొల్పిన నతండు. 314

మ. పటునారాచచయంబు కుంభయుగళీభాగంబునన్ బెట్టు నా
టుటయుం గ్రొవ్వతి పాఱె నగ్గజము సాటోపంబుగాఁ గ్రమ్మతీం
చుటకున్ సాల్వుని మెచ్చుఁ గన్గొనుజనస్తోమంబు కోపోద్ధతో
ద్భటవేగంబున వచ్చి పట్టినది యాపాంచాలుతే రుగ్ర మై. 315

క. ఆతఁడు గద చేతం గొని, భీతి గదురుమనముతోడఁ బృథ్వికి దాఁటన్
సూతాశ్వసమేతంబుగ, నాతే రయ్యేనుఁ గెత్తె నాకసమునకున్. 316

ఆ. ఎత్తి త్రిప్పి యూడి యిలతోడ వ్రేసి పా,దములఁ జదుపఁ జూచి దారుణాస్త్ర
తతులు నిగుడఁ బవనతనయశిఖండిసా,త్యకులు సాల్వుఁ దాఁకి రతిరయమున.

క. అతఁ డందఱి బాణంబులు, వితథంబులు సేసి యస్త్రవిద్యాపారీ
ణత సూపె నవ్విధం బ,ద్భుతము [2]నినిచె గగనచరతతులచిత్తములన్. 318

వ. అప్పుడు. 319

తే. [3]అజ్ఞపాటించి మదివెఱ యుజ్జగించి,రయము మెఱయ నప్పాంచాలరాజసుతుఁడు
గదిసి యెగసి కుంభస్థలిగదఁ బగుల్పఁ, గొండ గూలిన ట్లక్కరి గూలె నధిప.

క. ఆలోనన శినివరుఁడు వి,శాలాస్త్రప్రదరనిహతి సాల్వునిశిర మా
భీలముగఁ ద్రుంప నాతఁడు, గూలిన మనమూఁక విచ్చెఁ గురువంశనిధీ. 321

ఉ. వాలి యెలుంగు సూపి కృతవర్ముఁడు సైన్యము నిల్వరించి యు
న్మీలితవిక్రముం డగుడు మేమెయి నాతనిఁ దాఁకె నస్త్రవి
ద్యాలసితుండు సాత్యకి యుదగ్రత వారలు పోర వారిదో
ర్లీలలు సూచి రోటువడి రెండుబలంబులయోధవీరులున్. 322

వ. ఇట్లు పెనంగు చుండి. 323

క. కృతవర్మ నొంచె నెనిమిది, శితశరముల శినివరుండు శినివరుచాపం
బతఁడు దునిమె బలువిలుగొని, యతనిహయంబులను సూతు నాతఁడు గూల్చెన్.

---

1 డీగొలిపిన నతండు. 2 బెనిచె. 3 లజ్జ...వెఱ యుజ్జగించి.

మ. విరథుం డై యభిమానశూలమున నవ్వీరుండు శై నేయు వై
చి రయం బార నతండు భల్లమునఁ ద్రుంచెం బెక్కుతుండంబు లై
తోరుఁగం జూచి విషాది రై నిజరథస్థుం జేసి తద్బాణగో
చరతాదుర్దశ [1]కావృథోద్యమునఁ గృపాచార్యుండు దప్పించినన్. 325

క. మనసేన విటేగె నృప నీ, తనయుం డొక్కరుఁ డుదగ్రతరముగఁ గుంతీ
తనయుల నద్దెసఁ గలయో,ధనికాయముఁ బొదివె బాణధారలఁ బెలుచన్. 326

మ. పతి యిమ్మై సముదీర్ణవిక్రమకళాపారీణుఁ డై విద్విష
చ్చతురంగంబులయందు నొక్కటియు విస్ఫారోల్లసన్మార్గణా
హతికిం దప్పక యుండునట్లుగ సమగ్రాశ్చర్యసంపాదకో
ద్ధతబాహావిభవంబు సూపె సురబృందస్తోత్ర పా[2]త్రోద్ధతిన్. 327

వ. అప్పుడు రెండువీళ్ల నతనిపాటి[3]మేటిమగలు లే రనుబుద్ధి నాకుం బొడమెఁ బదం
పడి పాండవులు జేయఁగలవారలును నవ్వీరుం బొదివిన నతం డందఱి కన్ని
రూపులై ధర్మసుతుని శతశరంబులను భీమసేను డెబ్బదిసాయకంబులను సహా
దేవుని నైదింటను నకులు నఱువదినాల్గింటను ధృష్టద్యుమ్నుని సప్తమార్గణం
బులను ద్రౌపదేయుల నైదైదుతూపులను సాత్యకి మూఁడుకాండంబుల
నొప్పించి సహాదేవుధనువు దునిమిన నక్కుమారుండు వేఱొక్కవిలు గొని
చలంబున నక్కురువిభుం గదిసినఁ దక్కటిరథికులుం గూడికొని యొక్కొక్క
రుండు పెక్కమ్ములు పైఁ గురియఁ గేలిచందంబున వాని నన్నింటి వారించుచుఁ
దత్తనువుల శోణితంబు పూరించుచు నాజెట్టిబోదు బెట్టిదుం డై పెనంగ మన
యోధులుం బురికొని యద్దొరల మార్కొనిరి మనసైన్యంబు దైన్యంబు విడిచి
మరలి వారిబలంబులఁ దలపడియె నట్టియెడ. 328

క. భీముఁడు గురుతనయుఁడు ను,ద్దామభుజావీర్యశౌర్యధైర్యములు జన
స్తోమము లగ్గింపఁగ సం,గ్రామ మొనర్చిరి నితాంతగాఢస్ఫూర్తిన్. 329

చ. పరుషపరాక్రమస్ఫురణఁ బొండవముఖ్యునివాజులం జతు
శ్శరహతిఁ గూల్చె సౌబలుఁడు సత్వరుఁ డై సహదేవుఁ డమ్మహీ
శ్వరుఁ దనతేరిమీఁద నిడి సంగరమధ్యము వాపె నాతఁ డొం
డరదముమీఁదికిం జని రయంబున నయ్యరిఁ దాఁకె నుద్ధతిన్. 330

క. శరములఁ బొదివిన నాతఁడు, దిర మై యేయంగ రణము దివిజగరుడఖే
చరసిద్ధప్రకరాద్భుత, కర్ప్రకారమున నొప్పెఁ గౌరవనాథా. 331

సీ. శకునినందనుఁడును నకులుండు నొండొగులకుఁ జండబాహుబలంబు సూపి
రతులశౌర్యమున సాత్యకికృతవర్మలు పోరిరి విలు ద్రుంచి కారవేంద్రుఁ
డేసె ధృష్టద్యుమ్ను నేచి యొండొకవింట నతని నాతఁడు నొంప నక్కజంపుఁ

---

1 నావృతోద్యముఁ. 2 త్రస్థినిన్. 3 మేటివిలుకాఁడు లేఁడని నాకుఁ దోఁచెఁ బదంపడి.

గయ్య మయ్యిరువుర కయ్యె ద్రౌపదిపుత్రు లేవురు పతిఁ గిట్టి యింద్రియములు
తే. బాలిశునిఁ జిక్కువటిచినపగిదిఁ దలరఁ, జేయ నతఁ డీడఁబోవక సాయకములు
పెక్కు రయమున నిగిడించి యక్కుమార,వితతిఁ గలఁపఁ దత్సంగర మతిశయిల్లె.
వ. మతియు ననేకు లనేకులం బొదివి పోరాడ నంతకంతకుఁ బేర్చినయగ్గలికమొగ్గ
రంబులు రెండును గలయం బెరసినం బేర్చినపెందూళి భానుబింబంబు గప్పి
యప్పుడు దొరుఁగునరతురంగమాతంగరుధిరధారల నడంగిన నధికం బైనసం
గరంబునకుం గడంగిన కౌంతేయులయురవడికి నోహటించి మన మోహరంబు
దొరలు మరలిన మరల నీక నీకొడుకు పురికొలుపుకొని తటిమినం గనలి ధర్మ
సుతుండు. 333
తే. మూఁడునారాచములఁ గృపు వాఁడి చెఱచి
వాలి కృతవర్మహయముల నాలుగింటఁ
గూల్పఁ ద్రనతేరిపై నిడి గురుసుతుండు
దొలఁగ గొంపోయె నవ్విరథుని నృపాల. 334
చ. కురుపతి చూచి చిత్తమునఁ గోపము పెంపెసలార నేడునూ
ఱిరదము లాతనిం బొదువునట్లుగఁ బంచిన నొక్కపెట్ట బం
ధురతరవారివాహములు తోయజబాంధవుఁ గప్పుచాడ్పు దో
ప రయముమ్మో గడంగి యవి పైకొని యవ్విభుతోఁ బెనంగఁగన్. 335
క. కనుఁగొని శిఖండిముఖయో, ధనికాయం బడరి యారథప్రకరంబుల్
సునిశితశరప్రకరములఁ, దునుమాడెఁ రౌద్రరసము దొలకాడంగన్. 336
వ. ఆసమయంబున మనదెస నుల్కాపాతశర్కరావర్షాదు లగునుత్పాతంబులు గలి
గె వానికి శంకింపక శకుని గడంగి యోధవరులతోఁ మీరు కొల్తల సేయుం డేను
[1]బెడమొట్టునఁ దాఁకి ధర్మనందనాదులను సమయించెద నంచు సముద్ధతిం గదిసె
నప్పుడు మద్రేశబలపురస్సరం బైనయమ్మోహరంబు రభసంబునం దటిమి
పాండవసేనాసంరంభంబున కోర్వక తిరిగిన నాసుబలసూనుండు ప్రబలతురం
గదశసహస్రంబులతోఁ వేగంబు మెఱయ వైరిసేనవెనుకఁ గిట్టి యేను గలుగ
మీకు భయం బేల యని యక్కారవసైనికులం బేరుకొని యదల్చి యార్చిన
నాశకుంతేయవాహిని కలంగిన ధర్మనందనుండు సహదేవు నాలోకించి.

శకునిసహదేవు లాశ్వికసహాయు లై ఘోరంబుగాఁ బోరుట.

ఆ. వేగ తాఁకు మైదువేలగుట్టంబులు, ద్రౌపదీతనూజతతియు నీవు
శకుని ననుడు నతఁడు సంరంభజృంభి యై, యట్ల చేయ ఘోరమయ్యెఁ బోరు.
వ. అట్టియెడ. 339
సీ. లీలఁ గట్టియతోడఁ గూలంగ వైచియు డొంకెనపోటులఁ బొంక మడఁచి
పడఁద్రోచి[2]యును వాలఁ గడికండములుగ వ్రేసియుఁ గరతాంబులఁ జీరి చెఱచి

1 బెడమొట్టునఁ. 2 వాలునఁ గడికండలుగను వ్రేసియుఁ.

గీటడంగించియుఁ గిట్టి యొండొరుఁబట్టికొని మల్లుచందంబు ననికిఁ జొచ్చి
నేలకు వంచియుఁ గేలిమై [1]గళముపై నెక్కియుఁ బెక్కండ్రు రొక్కమొగిన
ఆ. యెక్కుటయు సహించి యుక్కునఁ బెనఁగియు, నుఱక వివిధగతుల నుబ్బిచెలఁగి
బొమ్మలాడినట్లు [2]పోరి యార్చావుతు, లధిప నెరయ మెఱసి రందు •నిందు. 340
వ. మఱియు ననేకప్రకారంబుల భండనంబు సేసిరి పదంపడి యమ్మహాద్రికుమారుని
వీరోద్రేకంబునకు నోహటించి గాంధారీసోదరుం డాఱువేలతురంగంబులతో
డం దిరిగె నతండును ద్రిసహస్రహయశేషసేనాసమేతుం డై యన్నకడ కరిగె
నాసౌబలుండును జుట్టి వచ్చి ధృష్టద్యుమ్ను నిమొనపైఁ బడిన నతండు సైన్య
సముద్దండసంరంభం బెసంగ విక్రమాటోపంబు సూపినయపుడు పంచసహ
స్రత్రిశతహయంబులు వడిన రౌద్రంబు రూపు దాల్చిన ట్లాయుధఖండనాస్థి
భంజనశబ్దశ్రవణంబునను రక్తమాంసమేదోస్థిమ స్తిష్కమజ్జాసమ్మేళనదారుణ
రణతలదర్శనంబునను దదీయవిస్రగంధాఘ్రాణంబునను యోధులు వీతచేత
స్కు లై రి తెగినతల యొకచేతను నెత్తుటజొ త్తిల్లినకరవాలం బొకకరంబునను
బట్టుకొని యట్టలాడినట్లు పెనంగి యాశకుని హతావశిష్టంబు లైనశతాశ్వం
బులతోడఁ దొలంగి యచ్చటిజనంబులతోఁ గురుపతి యొచ్చట నున్నవాఁ
డనిన వార లిట్లనిరి. 341
ఉ. అల్లదె కంఱు పూర్ణశశియట్లు కడుం జెలువొందెఁ జూడఁ బే
రెల్లి రథప్రతాన మదె యేపున సంగరకేలిఁ జాల శో
భిల్లెడు నయ్యెడ రిపువిభీషణవిక్రమణప్రకారగా
ర్భోల్లసనుండు భూపతిమహోన్నతి నొప్పెడుఁ బొమ్ము చెచ్చెరన్. 342
వ. అనిన విని తల యెత్తి చూచి తత్ప్రదేశంబున కరిగి యద్ధరణీశుం గని యతని
కిట్లనియె. 343
క. పొలియించితి నే గుఱ్ఱం,బులఁ దేరుల కుతికి యింక భూరిరయమునఁ
బొలియింప వలయుఁ బ్రాణం,బులు డాఁచిన వశమె పాండుపుత్రుల గెలువన్.
వ. రథంబులు గజంబులు దెగినం గాని కాలుబలంబుల సమయించుట పని గా దని
న నమ్మాటకు సైనికులు సంతసం బంది బరవసంబు సేయ నమ్మహీనాయకుండు
సముత్సాహదోహళి యై తఱిమిన మూఁకలు కడంక నొలర్చ దర్పస్ఫురితం
బు లగుచు నురవణించినం గని గాండీవి గోవిందున కిట్లనియె. 345
క. మొనసి చనుదెంచుదుర్యో,ధనసేనాసముదయంబుఁ దఱియ నురవడిం
జననిమ్ము మనరథము నా, సునిశితబాణముల సమయఁ జూచెద దీనిన్. 346

◄ దుర్యోధనుమూర్ఖత్వం బుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట ►

వ. అనుచు నమ్మొన యాలోకించి నిరూపించి. 347
క. పెనఁకువ నొండత్రెవ్వక పదు, నెనిమిదిదివసములు సెల్లె నేఁ బెనఁగంగా

---

1 దళముపై. 2 పొలియు సారావుతు.

వనధిం బోలెడుకురుబల, మనఘా కనుఁగొనఁగ గోష్పదాకృతి యయ్యెన్. 348

ఆ. దైవ మిట్లు గలఁచునే వీరి మదిమది, నుండి ఘోర మైన యుద్ధమునకుఁ
దొడఁగ వలయునట్టితొడరువు కావించి, కొనిరి చీకురాజుకొడుకు లేచి. 349

చ. అమరనదీసుతుండు వడినప్పుడు వీరలబుద్ధి సంధికా
ర్యమునకుఁ జొచ్చు నింక నని యాత్మఁ దలంచితి నమ్మహాత్ముఁడు
న్ననుచితవాక్యవృత్తిఁ గురునాయకుఁ దేర్పఁగఁ జూచెఁ జిత్తదో
షమహిమ నద్దురాత్ముఁడు ప్రశాంతత నొందఁడ యెన్నిభంగులన్. 350

క. గంగాతనయుఁడు దెగినను, సంగరమున కుత్సహింపఁ జనునే తమకుఁ
వెంగలు లని యప్పుడు దెలి,యంగా నెఱిఁగితి సుయోధనాదులఁ గృష్ణా. 351

ఉ. దంతియుఁ దాను నాజి భగదత్తుఁడు గూలఁగఁ జూచి సింధుభూ
కాంతునిచావు దెల్లముగఁ గన్గొని యాతనిఁ గావఁ బూని య
ట్లంతలు రాజు లెల్ల సమయం గని ద్రోణునిపాటు గాంచి యా
వంతయు నాత్మలోనఁ దెలియండు సుయోధనుఁ డెంతమూర్ఖుఁడో. 352

క. తనయనుజు లకట దుశ్శా,సనుఁడును లోనైనవారు సమసినచందం
బును బంధుసహితముగఁ గ,ర్ణుని గీటడఁచినవిధంబునుం జూడఁ డొకో. 353

క. అది యెల్ల నేల చెప్పఁగఁ, దుది శల్యునిపాటు గనియుఁ దోఁప దితఁడు బ
ల్లిదుఁ డని ధర్మజుదెసఁ దలఁ, పిది కురుపతి బుద్ధికొలఁది యేటికి వగవన్. 354

క. క్షోణీరాజ్యార్థము దన, ప్రాణము గలుగంగ నీఁడు రారాజు జగ
త్త్రాణపరాయణకరణధు,రీణుం డగుపాండుసుతగరిష్ఠున కెట్లున్. 355

వ. కావునఁ గొఱంతయును దీర్పవలసియున్న దనిన విష్ణుండు జిష్ణున కిట్లనియె.

ఉ. అక్కడ సంధికిం జనినయప్పుడు నవ్విదురుండు కృష్ణ నీ
విక్కడ కేల వచ్చితి విహీనవివేకుఁడు [1]దుర్మదాంధ్యముం
దక్కునె సంగరంబ యుచితం బగుకృత్యమిగాక యిమ్మెయి
న్నుక్కున నూర్పు గల్గఁ గుజనుండు సుయోధనుఁ డుర్వి యిచ్చునే. 357

వ. అని బోధించె నదియునుం గాక దుర్యోధనుండు జనియించినప్పుడు మును లి
ప్పాపాత్ముండు నిఖిలక్షత్రియక్షయహేతువగు నని యాదేశించిరి గాదే యనిన
నర్జునుం డతని కిట్లనియె. 358

తే. అమ్మహాత్ములు సెప్పినయట్ల యయ్యె, నున్న వారలఁ బొలియించి తన్ను విడిచి
కాని విడువండు ధృతరాష్ట్రసూనుఁ డుర్వి, ధర్మసూనున కిది నిశ్చితంబు గృష్ణ.

క. దుర్బల మగునమ్మాఁకను, దుర్బల మెసఁగంగ నిపుడ త్రుంచెద [2]నాదు
ర్నిర్బంధపరుఁడు దన దగు, దౌర్బల్యము గనుచు మదము దక్కఁ గనుఁగొనన్.

వ. భయంబున రథంబు గడపు మనుడు నుత్తుంగమాతంగమహీరుహాశోభితంబును

---

1 దుర్మదాంధతన్. 2 నేనా,నిర్బంధ.

సాంద్రస్యందనగుల్మ గహనంబును బహుళహాయకతోకీర్ణంబును సముద్భటసుభ
టలతాలసితంబును నైనసుయోధనుసేనా కాననంబునందు మూధవమహావా
యువు ధనంజయదారుణానలంబు దరికొల్పిన. 361

క. ఆకృష్ణవర్త్మ డుజ్జ్వల, భీకరశరగ్రజిహ్వ లడరఁ బేర్చిన నధిక
వ్యాకులత నొండె రోదసి, నాకౌకస్సమితి మెచ్చునం బొదలంగన్. 362

వ. ఇట్లు దారుణరణవిహరణంబు సలిపి సవ్యసాచి యాసైన్యంబు నిపతితవిఘటిత
భ్రాంతపలాయితంబు నేసినఁ దెరలక నిలిచి కురుపతి కరతలం బెత్తి నిలు నిలు
మని యెలుంగు సూపిన నది మగుడఁ బురికొని నిగిడి నేమినినదఘుంటాక్వణన
కింకిణీనిక్వాణంబులు సెలంగఁ బొండవబలంబుఁ దాఁకిన ధృష్టద్యుమ్నశిఖండి
శతానీకు లయ్యనీకంబు ననేకవిధసాయకనికాయంబులం గప్పి రప్పుడు ధృష్ట
ద్యుమ్ననరదంబుచక్కటికి సంరంభంబున. 363

ఉ. భూపతి మించి యాద్రుపదభూపతనూజునురంబు నిర్భరా
టోపత యుల్లసిల్లఁగఁ బటుప్రదరంబుల నొంప నాతఁ డు
ద్దీపితకోపుఁ డై హరులు ద్రెళ్ళఁగ సారథి డొల్ల నేయఁగా
నే పటి తేరు డిగ్గి యతఁ డెక్కి హయోత్తముఁ గౌరవేశ్వరా. 364

వ. ఎక్కి కొండొక తొలంగి మాతంగఘటలం బురికొల్పిన నవి పురందరనందను
నరదంబుఁ బొదివిన నవ్వీరుండు హోరనారాచధారల నవ్వారణంబులపైఁ
గురియం గని గదాహస్తుం డై యరదంబు డిగ్గి యనిలపుత్రుండు గవిసినఁ
దుండంబు లనిసియు దంతంబులు దునిసియుఁ గుంభంబులు వగిలియుఁ
బ్రక్కలు చదిసియు వెన్నులు విఱిగియు నగ్గజంబు లొఱలుచు నెత్తురులు
గ్రక్కుచుఁ దెరలుచు సుడివడుచుండ వెండియుం బైపైనురవణించుకరులంగనుం
గొని ధర్మజనకులసహాదేవులును ధృష్టద్యుమ్నాదియోధులు నద్దిక్కు తటిమి
రట్టియొడ నశ్వత్థామకృతవర్మకృపాచార్యులు దుర్యోధనుఁ దేరిగములలోనం
గానక కలనం బడియెనో యని యనుమానించుచు నచ్చటిమానవపతులం
గురుపతి యెచ్చటనున్నవాఁ డని యడిగినఁ గొందఱు శకునిదెసఁ [1]దొలంగె
ననఁ దక్కటివా రతని వెదకనేల బ్రదికియుండె నేనియుఁ గనికొందము పాండ
వులమీఁద నుతీకి [2]పొడుతము గాక యనిన విని యట్ల చేయ నారథికత్రయం
బును దదనీకంబును వెడలి సౌబలుఁ డున్నచక్కటికిం జనియె నిట్లు దిక్కుమా
లినయ మ్మొనచుట్టు ముట్టి. 365

దుర్విషహాప్రభృతికురుకుమారులు భీమునిచేఁ జచ్చుట.

క పాంచాలకుమారాదు లు, దంచితభుజబలము మెఱయ నమ్ములవెల్లిం
ముంచిరి నిజకరిహారిరథ, సంచయసంరంభ మెసఁగ జగతీనాథా. 366

---

1 గలంగె. 2 పోట్లాడుదము.

వ. అప్పుడేను ధృష్టద్యుమ్ననిబారి కొకభంగిఁ దొలంగి తప్పియు నద్దెస నుద్దామ
గతి చతుశ్శతస్యందనములతో నడరుసాత్యకిచేతఁ బట్టువడితి నట్టియెడ వడముడి
కుంజరప్రకరభంజనవిహరణపారీణతం బేర్చి యార్చినం జూచి నీకొడుకులు
దుర్విషహదుష్ప్రదర్శనప్రముఖులు శితవిశిఖంబులు గురియుచుం గవిసి య
బ్బలుమగనిం బొదివిన నతండు రథం బెక్కి యెక్కుడుమదంబున భల్లనారా
చాదిబాణంబులఁ బ్రాణంబులు గొనినం గనుంగొని హతశేషం బైనభవదీయ
బలంబు గ్రోధశోకావేశంబున నవ్వీరుఁ జుట్టుముట్టిన నాజెట్టిజోదు పంచశత
రథంబులును దంతిశతసప్తకంబును దురంగాష్టశతంబును బదాతిదశసహస్రం
బును దనసాయకసముదయంబులవేగంబున సమయునట్లుగా సంక్రీడనంబు
సూపినం దక్కటివారు దేఱిచూడనుం జాల కంతంత నిలువ భవత్కుమార
మారణం బప్రతిహతం బై చెల్లుటకు నుల్లంబు వికసిల్ల శిష్టైకసోదరుం డైన
సుయోధనునిఁ దెగినవానినకాఁ గొని తన్ను నప్పుడు కృతార్థునిఁగాఁ దలంచు
చు మల్లచఱచినం గించిదవశిష్టం బైనయాకౌరవసైన్యంబు వెగ డంది యీచ్చ
వడియె నయ్యవసరంబున గుబ్బిపుఁదండంబులతో సుదర్శనుండును దాను నున్న
సుయోధను నాలోకించి గోపాలదేవుండు దేవేంద్రపుత్రున కిట్లనియె. 367

సీ. అరు లడంగిరి యుధిష్ఠిరుఁ డాది యగుభవదాప్తులు నీపరిపాలనమున
నుల్లసిల్లిరి సంజయునిబాడుదల వట్టికొని వచ్చి సాత్యకి వినుతి కెక్కె
నెలమి ధృష్టద్యుమ్నుఁ డెంతయు నొప్పె నిప్పుడ కూడి తలుము మీప్రోవుగట్టి
నిలిచినహాయములం బొలియింపవలయు నిందున్నాఁడు చూచితే యొడ్డుచక్కఁ
తే. గా నమర్చుచుఁ జూడుఁగలయదెసల,బొరినిగుడ్చుచు ధృతరాష్ట్రపుత్రుఁడల్ల
వాఁడె తెల్లనిగొడుగుతో వాఁడి దక్కి, నివుఱు గప్పిన [1]నొప్పుఱు నిప్పువోలె.

క. ఇతనిని భవదీయోజ్జ్వల, శితనారాచప్రసారశీఘ్రిభీలో
ద్ధతి గతజీవితుఁ జేయుము, గృతకృత్యుఁడ వగుదు జగము గీర్తింపంగన్. 369

క. వినుము ధృతరాష్ట్రనందను, లనిలతనయుచేతఁ బొలిసి రందఱు నిం కొ
క్కనుజుండు నితండును ని, ల్చినవా రయ్యిరువు రిపుడు చెల్లెద రెట్లున్. 370

వ. అనిన విని సవ్యసాచి సవినయంబుగా నయ్యంబుజాతు వీక్షించి. 371

చ. అమరనదీతనూభవుని నస్త్రకళాగురుఁ గర్ణునిఁ మహా
సమరమునం దనేకబలసంఘములఁ బలవన్నృపాలవ
ర్గములను మద్రరాజు దుదిగాఁ దెగటార్చె భవత్ప్రసాదది
వ్యమహిమ యింక నల్పతరవైరిసమూహము దాని కడ్డమే. 372

వ. ఇన్నూఱురథంబులు నూఱేనుంగులు రెండువేలకాలుమానిసియు సొఱబుని
తోడియేనూఱుగుఱ్ఱంబులు నింతియ కాదె యీనేన యిది కృపాశ్వత్థామకృత

---

1 నొప్పెడు నిప్పువోలె.

వర్మలు గలసి నిలుప నిలిచినయది యేను దటీమి యటుముట కలిగెనే నింత వట్టును బరిమార్చెద నిమ్మూఁక పడియును బాఁటియుం దనచుట్టు బయ లైన సుయోధనుం డెట్లయ్యెడినో యటు సూడుము మార్కొనియెనేని మదీయ మార్గణాగ్నికి నాహుతి నేసి కపటద్యూతంబున నపహృతంబు లైనసకలధనం బులు నలుఁగుమొన మరల్చినవాఁడ నై పాండవాగ్రజునిచింతవంత యంతయుఁ బుచ్చివైచెద నేఁ డెల్లపనులు సక్క నయ్యెడుఁ గరిపురపురంధ్రీజనులు తమ పతులుఁ బుత్రులుం బొలియుట విని పాండవు లుద్దండబాహువీర్యశౌర్య సమగ్రు లని యెఱింగెదరుగాక యనుటయు నన్నరుమాటకు మెచ్చుచు నతండు.

చ. అరదము గౌరవేంద్రుదెసకై నడపంగఁ గెలంకులం గడం
గిరి నకులానుజన్ముఁడును గీచకవైరియుఁ గౌరవేశ్వరుం
బొరిగొన నుత్సహించి వడి భూవర వారి కెదిర్చె సౌబలుం
డరిబలముం దదీయరథికావలియుఁ బినుతింప నుగ్రుఁ డై. 374

వ. తక్కటివారు నుక్కెక్కి పురికొని రాశకునియు సుశర్ముండును సవ్యసాచిని సుద
ర్శనుండు సమీరనందనుని నీయగ్రనందనుండు సహదేవునిం దలపడి రట్టియెడ.

క. వడముడిఁ దలమిగిలి రయం, బడరఁగ సహదేవుఁ డత్యుదగ్రత మెఱయం
దొడరి భవత్సుతు మార్కొని, నిడుదవెడఁదతూపు లేసి నెత్తిఁ దూలించెన్.

ఉ. కట్టియ వైచె నెన్నెదురు గాఁడ భవత్తనయుండు మాద్రిలేఁ
బట్టి నతండు సోలియును బాహిరపోవక తేఱి యావిభుం
గిట్టి నిశాతబాణచయకీలితదేహుని జేసె రావుతుల్
కట్టుపకాసు లై నరునిఁ గప్పిరి శక్తులఁ దోమరంబులన్. 377

వ. గాంధారదేశీయు లగునాశ్వికు లట్లు పొదివిన నొదవినకినుకఁ గ్రూరభల్లంబుల
శిరంబులు ధరం దొరిఁగించినఁ ద్రిగర్తస్యందనసందోహం బడరి గోవిందపురం
దరపుత్రులపైఁ బటుప్రదరపరంపరలు వరఁగించి విజృంభించిన నవ్విజయుండు.

సీ. సత్యకర్మునితల చారుకుండలపరిస్ఫురితత్వ మొందుచు ధరణి డొల్ల
నేసి మృగంబుపై కెరఁగుసింగమపోలెఁ గిట్టి సత్యేషుని గీటడంచి
బహుదినసంచితప్రకటకోపానలజ్వాలలు సాకారలీలఁ బర్వ
తేఱుగున నరుణదృగ్ద్వి ప్తిజాలంబు సుశర్మపై నిగిడించి సాయకత్ర

తే. యం బొడలనాటుటయుఁ దద్రథంబులోకి, పెట్టుఁగవిసిననన్నిటిఁ బిలుకుమార్చి
రథ్యములఁగూల్చి యతనియురంబు ఘోర,భల్లమున వ్రచ్చి నిర్జితప్రాణుఁ జేసె.

వ. ఇవ్విధంబునఁ ద్రిగర్తపతిం బ్రేతపతిపాలి కనిచి మనదెసజనంబులు ఖేదంబుం
దమవారు మోదంబు నొంద నతనినందనుల నేడ్వురఁ నెనమండ్ర ముప్ప
దుండ్ర మూఁమూఁడుగోలలం దలలు నఱికెఁ దత్సైన్యశేషంబు బారి
సమరె భీమసేనుబారిం బడినసుదర్శనుండు ధదీయశరజాలంబుల నదర్శనగతుం

డై పదంపడి తచ్ఛరవిఖండితకంఠుం డైనఁ గోపంబు దీపింప వగ మిగుల నక్కుమారుమూఁక యమ్మారుతసుతుఁ జుట్టు ముట్టిన నతండు బెట్టిదంబు లగు తూపుల నది రూ పడంగున ట్లేపున విహరింపఁ గనుంగొని సహింపక మహీపతి ముందటిబలంబు బరవసంబునం గవిసిన నక్కొంతేయసైన్యంబును సరభసం బున నెదిర్చి పేర్చినసమయంబున సౌబలుండును సహదేవుం డాఁకినం దత్సుతుం డులూకుండు బాసట రై యడరె వడముడియుఁ బిన్నతమ్మునికి బాసట యయ్యె నాశకుని మాద్రీతనయునిఁ బ్రదీప్తభల్లత్రయంబున నొప్పించి పదినారాచం బు లతనిమేన గుప్పించినం గోపించుచు నయ్యిరువురు సాయకనికాయంబు నిగిడించిన నాగాంధారరాజు మొగ్గరంబునఁ గత్తళంబులు గరవాలంబులు పల్యాణంబులు మోరలు గంఠంబులు చరణంబులు గరంబులు శిరంబులు దునియలై తోరిఁగిన ధాత్రి చిత్రాకారం బై యుండె నిట్లు దనతురగసముద యంబు సమయుటయుఁ జలం బెడపక నీమఱంది యన్నకులానుజుం గిట్టి. 380

క. పెనుగడఁత దొడ్డయత్తళ, మునవైచిన నతఁడు మూర్ఛమునిఁగి రథముమీఁ
దన పడినఁ గనలి యప్పా, వని పొదివెను గౌరవేంద్రవాహినిఁ గడఁకన్. 381

వ. పొదివినయవ్వీరునారాచంబులతాఁకున. 382

క. అది గొంత పుడమిఁ బడ ను, న్నది పాఱినఁ గని యదల్చి యవనీశుఁడు బె
ట్టిదముగ నెలుంగు సూపెను, మద మారఁగ నబ్బలంబు మగుడువిధమునన్.

వ. ఇవ్విధంబున 1దొర యతీమి తతీమి యమ్మొన కుత్సాహంబుగాఁ జటుల వాహం బగురథం బెక్కి శకునిఁ గూడుకొని కవిసిన. 384

తే. పాండవులసైన్యమును సముద్దండలీల, మాఱుకొనె నంతలో మూర్ఛదేఱి నకులు
తమ్ముఁ డమ్మామపైఁ బదియమ్ము లొక్క, పెట్టఁ గ్రుచ్చి యాతనివిలు బెట్టుద్రుంచె.

ఉలూకుఁడు సహదేవుచేత మృతుం డగుట.

సీ. ఆసౌబలుండు శరాసనాంతరదీప్తుఁ డగుటయు నకులుఁడు ననిలసుతుఁడు
దాఁకిన వారి నతండు పెక్కమ్ముల నొప్పింప నతనితనూజుఁ డనిల
సుతసహదేవుల సునిశితశరవర్షమునఁ గప్ప నయ్యులూకుని ననేక
సాయకంబుల నొంచి శకునిమై నటువదియమ్ములు నాటించి యనుచరులను

తే. బెగడు పఱిచె నాభీముండు బెట్టులూకుఁ
డడరి యన్నకులానుజు నంపవెల్లి
ముంప నతఁ డేచి పటుభల్లమున శిరంబు
ద్రుంచె నన్నలయెడలు సంతోష మొంద. 386

క. తనయుఁడు వడ శకుని కనుం, గొని శోకం బాత్మ నారఁ గూరఁగ నశ్రుల్
కనుఁగొనలయందు నినిచె, న్మనుజేశ్వర విదురుభాషణంబులుఁ దలఁచెన్. 387

---

1 యొయిది మగిడి తఱుమ నమ్మొన.

వ. అట్లడలుచు నిట్టూర్పు నిగుడ సహదేవుపై నడరి మూఁడునారాచంబులు నిగిడించిన. 388

చ. అవి వెసఁ ద్రుంచి యాతనిశరాసనముం దునుమాడి నక్కుమా
రవరుఁ డతం డనిందితపరాక్రముఁ డై పటుఖడ్గయష్టిదీ
ప్తవిపులముద్గరంబున విభాసితశక్తిని వైవఁ దోడుతో
నవియు ననేకబాణముల నాసృపసూనుఁడు నుగ్గు సేసినన్. 389

క. కనుఁగొని పార్శ్వచరులు విచ్చిన శకునియుఁ బాఱ నుల్లసిల్లిరి కుంతీ
తనయులు దదీయసేనా,జను లార్చిరి కురువిభుఁడు విషాదము నొందెన్. 390

వ. ఇట్లు పాఱిన. 391

చ. అరదము సత్వరంబుగ శరావళి పెల్లుగఁ బర్వఁ బాండవా
వరజుఁడు పోవ నీక పొదువఁ వడిఁ బింగలివారు పోరికిం
బురికొని త్రోచినఁ బబలపుత్రుఁడు దత్తురగవ్రజంబుతో
బరవస మెప్పఁగా నతనిపైఁ గవిసెం గృతనిశ్చయాత్ముఁ డై. 392

వ. కవిసినం గని గుణంబు సారించి శరాసారం బడరించి యాసహదేవుం డిట్లనియె.

చ. తలఁకుట యొప్పునే నృపతిధర్మము నూఁది యొదిర్చి మేమెయిఁ
నిలుచుట యొప్పుఁ గాక మహనీయుల ధర్మతనూభవాదులం
బలికితి వీవు జూదపునెపంబునఁ దత్పల మండె దిప్డు మా
చలము బలంబు నేర్పడియెఁ జచ్చిరి మాయవివేకు లందఱున్. 394

వ. మమ్ము నపహసించినవారిలోఁ గుమకులదాహకుం డొక్కరుండ తక్కి నద్దురా
త్ముండు సూచుచుండ భవదీయశిరంబుఁ దాలఫలంబు లగుడంబునం బడవైచు
పగిదిఁ బటుభల్లంబున డొల్ల నేసెద మామా పాఱక నిలువుమీ యని యట్లు
బహుభంగులం బలికి యతం డేయుసాయకంబుల వారించి దశమార్గణంబులు
మేనఁ జొనిపి. 395

క. తురగములు సిడము గొడుగును, శరాసనముఁ దునిమి యార్వ సాహసమున ని
ష్ఠురశక్తిఁ బూన్చె నాతని, యురఃస్థలము వైవ శకుని యుర్వీనాథా. 396

మ. సహదేవుం డడి శాతభల్లమున నుత్సాహోగ్రుఁ డై త్రుంచి దు
స్సహభల్లద్వితయంబునం గరయుగస్వీకృచ్ఛిదాకేళి స
ల్పి హసద్వక్త్రవిలాస మొప్పెసఁగ నాభీలద్యుతిస్ఫారభ
ల్లహతిం గంఠము ద్రుంప మస్తకము డొల్లఁ డొల్లె మేన్ మహిన్. 397

వ. ఇట్లు కౌరవులదుర్నయంబునకు మూలం బగుశకునిఁ దెగటార్చి పేర్చి యార్చిన
యనుజన్ము నాలోకించి ధర్మతనయప్రముఖులు పరమప్రమోదభరితాంతఃకరణు
లై నిజశంఖంబులు పూరింప శౌరియుఁ బాంచజన్యరావంబున రోదసి నింప
సుయోధనుసేన చెదర బెదరక నిల్చి యాసౌబలుసైన్యంబు సహదేవునిపై ననే

కాస్త్రశస్త్రంబులు గురియుచుఁ గవిసినం గవ్వడియు వడముడియు నవి యన్ని
యు మోఘుంబు లగునట్లుచేసి యమ్మూఁక బడలువడ నేసి యుల్లాసభాసితు
లైనం గని జనపతి శోకాక్రాంతమతి యై హతశేషు లైననిజసైనికులం బురి
కొల్పిన వారలు రక్షకరహితు లయ్యాను దెంపుపెంపున శంకింపక యాసవ్య
సాచిం బొదివి తదస్త్రశిఖాసందోహంబున మ్రగ్గిపోయి రక్కురురాజు దనచు
ట్టును బయ లగుటఁ గలయం జూచి కట్టెదురఁ జెలంగునాకౌంతేయులం గనుం
గొని తొలంగి పోవం దలంచె ననుటయు నాంబికేయుండు సంజయుదిక్కు
మొగంబై. 398

శా. అట్లు మనసైన్యములు దెగటారినపుడు, కుంతికొడుకులలో బల మెంత గలిగె
నకట నాకొడు కెట్టివాఁడయ్యెఁ జెపుమ, యనుడు నతఁడిట్టు లనియె నమ్మనుజపతికి.

వ. అట్టియెడ రెండువేలురథంబు లేడునూఱుగజంబు లై దువేలుగుఱ్ఱంబులు పది
వేలు కాలుమానిసియుఁ దానును ధృష్టద్యుమ్నుండు సంగరాంగణంబున
మెఱసి యుండె. 400

క. పలపలనిమూఁకలోఁ గాల్, నిలువక గుఱ్ఱంబు డిగ్గి నీకొడుకు గదా
కలితభుజుం డై యొక్కఁడుఁ, దొలఁగి చనియె నేమి చెప్పుదుం గురునాథా.

వ. అని ధృతరాష్ట్రునకు సంజయుండు దుర్యోధనుపలాయనం బెఱింగించె నని
చెప్పిన విని యటమీఁదివృత్తాంతం బె ట్లయ్యె నని యడుగుటయును. 402

ఉ. [1]సంగవిదూరతాకలితశాంతరసస్ఫుటరోహదిద్ధబో
ధాంగసమాశ్రితాపదుదయజ్వలనప్రశమప్రవర్తకా
పాంగమరీచిరూపవితతామృతవీచివిహార వాసవో
త్సంగతలోపలాల్యపద[2]సంసృతివారణ దైత్యదారణా. 403

క. ఆశ్చర్యకరణకరుణా, నిశ్చలశుచిహృదయభావనీయవిహరణా
పశ్చిమనాడీసరణ పు,రశ్చరణధ్యేయ భక్తరమణవిధేయా. 404

మాలిని. ప్రణవమయగరిష్ఠోపాయ సంవేద్యభూమా
భణనమననదూరస్ఫారవిస్తారసీమా
[3]గుణవిభవనిరాసా కుంఠితోల్లాసధామా
గణనరహితలీలా కల్పనిత్యాభిరామా. 405

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమదాంధ్రమహాభారతంబున శల్యపర్వంబు
నందుఁ బ్రథమాశ్వాసము.

---

1 సంగవిదూరతా...రసస్ఫుట (కోపయిద్ధ) బోమదిగ్ధబో, ధాంగ. 2 సంశ్రితతారణ
3 గుణభననినిరాసా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శల్యపర్వము, ద్వితీయాశ్వాసము.



కరణనిపుణపదప
ద్ధా కేవలసత్త్వసద్మమాయాభ్యవధూ
త్యేకాయనగమ్యా మధు
రాకృతి[1]సర్వత్వరమ్య హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు నిజపుత్రుండు పరా
జయంబు నొందుట యాకర్ణించి యాంబికేయుండు. 2

క. మద మడఁగి యొక్కరుండును, దగ చేకొని రాజరాజు కాల్నడ నెట వో
మదిఁ దలఁచి తొలఁగెనొకో యా,పద లిట్టివి కలవె మనుజపతులకు నెందున్. 3

వ. అనంతరవర్తనంబు తెఱుం గెఱిఁగింపు మనుటయు నజ్జననాథునకు సంజయుం
డిట్లనియె. 4

సీ. ఏకాదశాక్షౌహిణీశుఁ డై పెంపునఁ బొంపిరివోవునప్పుడమిఱేఁడు
వెనుక నొక్కరుఁడును జన లేక యేకాకి యై పోయె నచటికి ననతిదూర
మై యుత్తరము ముట్టినట్టితూర్పున నొక్కమడు వున్న దానిలో నడఁగియుండు
వాఁడుగా నట్లు లవ్వలనికిఁ జని చని విదురునిమాటలు మదిఁ దలంచి

ఆ. యధిక మతిన్నృపాలు ననుజుఁడు సెప్పె న, ట్లకట దానిఁ గొనన యనుచు శోక
తప్తచిత్తుఁ డయ్యె దైవ మెవ్వరి నెట్లు, చేయఁ జాల దేమి సెప్పఁ గలదు. 5

వ. అట్టియెడ సుడిసి చిక్కిన మూఁకలు వీఁకమై నెదిర్చినం బొదివి నిరవశేషంబుగా
సమయించి కృష్ణసారథికంబును ధవళహయంబును గపికేతనంబును నగునుజ్జ్వల
స్యందనంబున నప్పురందరనందనుండు బంధుమిత్రాభినందితుం డై యొప్పె
నప్పుడు పొలికలన నీబలం బఖిలంబును బెనుగాలిం బడినపేరడవిపగిదిం
గానంబడు చుండె నందుఁ గృపాశ్వత్థామకృతవర్మలు మువ్వురు బ్రదికి పోయి

---

1 సర్వత్ర రమ్యః

రాసమయంబున ధృష్టద్యుమ్నుండు నన్నుఁ గనుంగొని నగుచు సాత్యకి నుద్దేశించి. 6

తే. వీని నేటికిఁ బట్టితి వీఁడు బ్రదికి, [1]యిచట వర్తించి మనకు నెగ్గేమి సేయు
నప్రయోజన మిది విడు మనిన నేల, విడుతు నీద్రోహితల దెగ నడుతు ననుచు.

వ. అశ్వత్థామనేయుండు వాలువెట్టికి [2]వ్రేయం జూచునంతఁ గృష్ణద్వైపాయనుండు సన్నిధిచేసి యతని వారించి సంజయుం జంపుట యనుచితంబు ముందల విడువు మని యానతిచ్చిన నతండును వినతుం డై యట్ల కాక యని పలికి నన్ను విడిచెఁ గృష్ణద్వైపాయనుండు మదీయాననం బాలోకించి బ్రదికిపోయి తెక్క డనైనం బో మ్మనుటయు నమ్మునీంద్రు వీడ్కొంటి నంత నతఁ డంతర్ధానంబు సేసె నేను దత్పదేశంబు వాసి నీసుతుండు సనినచక్కటికిఁ గ్రోశమాత్రంబు వోయి ద్వైపాయనం బనం బ్రసిద్ధం బైనయమ్మడువుసమీపంబున. 8

తే. అతనిఁ గాంచితి నతఁ డశ్రు లడర నడలు
చూడ్క నామోము చక్కఁగాఁ జూడ కోర
వోవఁ జూచుచు దీనతఁ బొంది యునికి
గని మనంబున శోకంబు గదుర నేను. 9

వ. ఒక్కింతనేపు పలుకు వెలువరింపఁ జాలక యూరకుండి యెట్టకేల కెలుంగు దెచ్చుకొని పారాశర్యప్రసాదంబున బ్రదికినతెఱంగు సెప్పిన నమ్మహీకాంతుండును గొంతప్రొద్దు నిశ్చేష్టితుం డై యుండి పదంపడి నాదెసఁ జూచి మన దెస బ్రదికినవారు గలరే యనినఁ గృపాచార్యాదిరథికత్రయంబును బేరుకొని వారలు బ్రతికిపోయిరి త కొ్కరుండును బ్రదుకుట లే దని యెఱిఁగించిన నిట్టూర్పు నిగిడించుచు నామూఁపుపైఁ జే యిడి యన్నరనాథుండు నన్ను నీకడ కనుపం దలంచి నాతో ని ట్లనియె. 10

తే. మాఱుమాటాడి లేకుండ మడిసి రెల్ల, వారు నీదెసఁ బాండుభూవరతనూజు
లాప్తులుం దామ నున్న వా రాహవమునఁ, బడకతోలఁగితిఁ బోటులఁబడియు నేను. 12

వ. అని. 12

క. కౌంతేయులబారిం బడ, నింతియ సిరి చాలు రాజ్య మెల్లను దారై
పొంత ననుఁ బెట్టుకొని యొక, కొంత యొసఁగి రేని నట్టికూ డేమిటికిన్. 13

క. అనుజులఁ దనుజుల మత్పరి, జనులను సమయించి వారు సమరోల్లాసం
బున మెఱయఁ జూడ నేర్తునె, జననాథున కింతవట్టు సంజయ చెపుమా. 14

దుర్యోధనుఁడు ద్వైపాయనం బనుమడుఁగున డాఁగియుండుట.

క. ఇమ్మడువులోన డాఁగెద, నిమ్ముల నెచ్చటికి నైన నేఁగెదఁ దగువృ
త్తమ్మునఁ దొలఁగి నిలిచి మఱి, యొమ్మెయి నేనియును దీర్తు నేఁ బగయ సుమీ.

---

1 యొచట వర్తించు. 2 తెగవ్రేయం జూనినఁ గృష్ణ.

వ. అని చెప్పి యమ్మహువు సొచ్చి మాయావిశేషంబున జలంబులు శరీరంబు సోక కుండ సంస్తంభనంబు సేసికొని యుండె నంత రథ్యంబులు పరిశ్రాంతి నొంది తూఁగాడ నస్త్రశస్త్రాదిక్షతంబు లగునవయవంబులతోడ రాజదర్శనవిషణ్ణు లగుచుఁ గ్ష్మపకృతవర్మాశ్వత్థామ లచ్చట మెలంగి డబ్బాటు గా నన్నుం గని సంజయా బ్రదికితే యని పలికి కురుపతి ప్రాణంబులం గలఁడే యని యడిగిన నజ్జననాథుఁ డొక్కండును బాఱు తెంచి నీరిలో డాఁగియున్న తెఱం గెఱిఁగించి యాహ్రదంబు సూపి యే మిరువురము నొండొరులతోనాడినమాటలు దేటపడం జెప్పిన వార లత్యంతవిషాదంబు నొంది. 16

చ. నరవరుఁ డేము సంగరమునం బడ కున్క యొఱుంగఁ డక్కటా
బరవస మేది వచ్చెఁ బిదపఁ వినియుఁ మముఁ గూర్చికోలు దు
స్తర మనుబుద్ధి నిప్పటికి శత్రులక న్మోఱఁగం దలంచి యీ
వెరవున డాఁగె సర్వపృథివీపతి దుర్దశ నిట్లు పొందునే. 17

వ. అవ్విభుండు వెనుఁ బ్రాపై నిలిచిన నేము పగతురతోడం బెనంగం జాలుదు మనుసమయంబున విజయవిజృంభితు లగుపాండవులు సబలంబుగా నచ్చేరువ నడ తెంచిన నారథికులు దా రచ్చోట నిలుచుట కార్యంబు గా దని తలంచి నను గృపాచార్యరథంబుమీఁద నిడికొని మనశిబిరంబున కరిగి రందు. 18

చ కలగొనఁ బాఱుచుఁ సతులు గన్నుల నశ్రుజలంబు లొల్క నీఁ
పులపయి [1]పెన్నెఱుల్ విరియఁ బొడ్డఁగ లాలలు రోదనధ్వనుల్
సెలఁగఁగ మోములుం దలలుఁ జేతులుఁ గెంపుగ మోఁదికొంచు భ
ర్తల సహజన్ములఁ సుతుల దండ్రులఁ బేరొక్కని యార్తి నొందుచున్. 19

వ. హతశేషు లైనపతాకాతపత్రచామరభృదాదిజనంబులవలన సకలజనసంక్షయంబు వినుచు నేలం బడి పొరలుచు లేచు చునికి యత్యంతకరుణం బై యుండె నప్పుడు మాన్యవనితాజనంబులకావలివారునుం గడంగి వారలం దగినవాహనంబులపై నిడికొని యిక్కడకు వచ్చిరి తక్కినభీతజనంబులు పలు దెసలం బాఱి రట్టియొడ నీకొడుకు యుయుత్సుండు శోకసంతప్తచిత్తుం డై. 20

శా. గంగానందనుఁ డాది గాఁగఁ గురుసంఘం బెల్ల సంగ్రామథా
త్రిం గూలెం బతి యొక్కరుండు పటుకౌంతేయప్రతాపంబుపే
ర్మిం గీడ్వాటున కోర్చి పాఱె విధి నామేఁ బ్రాణముల్ నిల్పె నా
కుం గాంతాజనులం దగంగఁ బురికిం గొం చేఁగు టర్హం బగున్. 21

వ. ఏకాదశాక్షౌహిణీభర్త మన్నించుమానవతులు గాసి యగుదు రే యని మనంబునం దలపోసి రథంబు డిగి యత్తెఱంగు శౌరికి నజాతశత్రునకు నెఱిఁగించిన నప్పాండవాగ్రజుండు పరమకృపాపరుండు గావునఁ బ్రీతుం డై శౌరి యానయం బాలోకించి యది మేల కాదె యని పలికి యతం డనుమతి నేయ

1 వేనలులో.

నవై శ్యాపుత్రుఁ బరిరంభణంబు నేసి లెస్స తలంపు తలంచి తని సంభావించి వీడుకొలిపిన నతండు రథారూఢుం డై రథ్యంబులఁ ద్వరితగతి నడపి భూపతి ప్రేయసీజనంబుల కథ్యఁ లగువృద్ధకంచుకులం గలసి వారును దానును వారల నుచితప్రకారంబులఁ దేర్చి పురంబు ప్రవేశించునప్పు డెదుర విదురుం గాంచి. 22

చ. అతఁ డడుగంగ శల్యసుబలాత్మజులుం బల మంతయుఁ రణ
క్షితిఁ బడు టేర్పడం బలికి చెప్పె దురంగము డిగ్గి మేదినీ
పతి యొకరుండు పాఱుటయుఁ బొండవముఖ్యుఁడు ప్రీతిఁ బంపఁగా
నతివల నిల్లు సేర్చుటకు నై యిట రాకయు మానవేశ్వరా. 23

వ. అనిన విని యతండు శోకవ్యాకులుం డగుచు నవైశ్యాపుత్రుం బొగడి కాలో
చితకృత్యం బాచరించి లెస్సచేసి తని పలికి మఱియు ని ట్లనియె. 24

తే. ఎప్పుడును సంజయుఁడు వచ్చి యెఱుఁగఁ జెప్పుఁ
బతికి సమరవిశేషంబు లతఁడు నేఁటి
తెఱఁగు చెప్పెడిఁ గాక యే తెంచి మున్న
మనము వినిపింపఁగాఁ దగ దనఘు దీని. 25

వ. ఒండుముఖంబున నివ్వార్త నగరు సొరకుండునట్లు గా సంవిధానంబు సేయ
వలయు నీవు దుర్యోధనుప్రియాజనంబులను ద్రవ్యకులను దోడ్కొని భవ
దీయమందిరంబునకుం జనుము తక్కటివారి నంతంత నడఁకువతో నిలువ
నియమింపవలయు నని పలికి తాను యుయుత్సుండును సావధానప్రయ
త్నంబున నవ్విధానంబు సంఘటించి నీతస్తుండు పెద్దమొగసాలం జాలునూ
నునులం గావలివెట్టి యభ్యంతరంబు ప్రవేశించి యుండె నక్కడఁ గౌరవసేనా
సన్నివేశం బత్యంతవిరళజనం బయ్యె మున్ను మాతంగతురంగసుభటబృంహి
తహేషితభాషణంబులవలన శబ్దాంతరంబు గర్ణగోచరంబు గానియట్టియాశబ్ది
రంబు నిశ్శబ్దం బయి యుండె ననిన విని యాంబికేయుం డి ట్లనియె. 26

క. సూతసుత యిట్లు పగతుర, చేత మనబలంబు రాజసింహులు బంధు
వ్రాతమ్మును సమసినఁ దుది, నే తెఱఁగున నడచితిరి నరేంద్రుఁడు మీరున్. 27

వ. అనుటయు నమ్మహీకాంతునకు సంజయుం డి ట్లనియె నంత నయ్యెడకుఁ
గౌంతేయులు సైన్యంబును దారును సుయోధనాన్వేషణపరు లయి రయం
బున నరుగుదెంచుకలకలంబు వీఁ తెంచిన. 28

క. కృతవర్మయుఁ గృపుఁడును గురు, సుతుఁడును గనుఁగొనుచు నొండుచోటికిఁ జనిర
ట్లతిరభసంబునఁ గుంతీ, సుతు లచటికి వచ్చి నీదుసుతుఁ బలుగడలన్. 29

వ. అన్వేషించి కానమికి విషాదంబు నొందుచు మరలి చనిరి చనునప్పు డజాత
శత్రుండు నీపుత్రునగరిలోనిజనంబులఁ గృపతోడం గనుంగొని వెలువకుండు

డని పలికి చనియె నట్లు వారు నిజశిబిరంబునకుం జనుటయు మనయోధవరులు నేను మనంబున నడలు గధుర నమ్మడువుకడకుం బోయితిమి కృపాదు లగు మువ్వురు దమరాక యెఱింగించి యమ్మనుజపతి కి ట్లనిరి 30

అ కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం గని సంభాషించుట. ఆ

క. లెమ్ము కురునాథ కడఁగుము, మమ్ముం గొని పాండుపుత్రమథనమునకు సై
న్య మ్మదియును నీచేతఁ గృశిం మ్మయ్యెడుఁ జుమ్ము వలదు శంకింపంగన్. 31

వ. అట్లు కాక గెలిచి భూమి యేలుట యొండెఁ జచ్చి నాలోకసుఖం బనుభ
వించుట యొండెం గాని నీయట్టివాని కిట్టితెఱంగు కర్తవ్యంబు గా దని పలి
కిన విని యవ్విభుండు వారల కి ట్లనియె. 32

చ. తనువు ఘనాస్త్రశస్త్రములతాఁకున నొప్పిని డప్పి వుబ్బె నా
మనము వశంబు గా కెడలె మాటలచందము సూడ మీరు డ
స్సినయటు లున్న వార లనుజీవులు లేరు తొలంగి నేఁటిమా
త్ర నిలువుఁ డెల్లి పైకొని యరాతుల గెల్తము లావు వచ్చినన్. 33

వ. అనవుడు నగ్గురునందనుండు. 34

ఉ. ఏ లనుమాన మేను సమయించెద వైరము నేఁటికోడఁ బొం
చాలుర నెల్లఁ దీవ్రశరజాలములం బొలియించి కాని భూ
పాలక పుచ్చుఁ గత్తళము పాటిగఁ బట్టుము నాదుమాట లీ
య్యాలితనంబు వాపెదఁ బ్రియం బొనరించెద నీకుఁ దండ్రికిన్. 35

వ. అనియె నప్పు డనిలసుతునివేఁటకాఱులు మాంసభారంబులతోడఁ బరిశ్రాంతు
లై జలపానార్థం బమ్మడువునకు వచ్చి రంతకమున్ను ధర్మనందనుం డొక్క-
బోయం బొడఁగని దుర్యోధనుండు దొలఁగెం జెట్టుచేమల నడంగి యుండునో
మీరు మెలంగునెడల నరయ వలయు ననిన వాఁడును వృకోదరునిమృగయుల
లోనివాఁ డగుటఁ దమవారికి నెదురు వోయి యమ్మాటతెఱం గెఱిఁగించు
టంజేసి యప్పని మనంబులం దున్నట్టియాబోయ లట్లు కెలన నేమరి సల్లాపం
బులు నేయు చున్న యన్నరనాథునియారథికవరులవచనంబులు విని పూర్వా
భ్యాసంబువలన నయ్యస్త్రప్రత్యస్త్రులపరిపాటి దేటపడిన నన్నీటిలో నీకొడుకు
డాఁగి యుంట నిశ్చయించి తమలో మెల్లన యి ట్లనిరి. 36

క. ఈరథికులు తను నిమ్మెయిఁ, బోరికిఁ దలుమంగఁ దాను బురికొన కిచటం
గౌరవపతి డాఁగినగతి, బోరనఁ జని చెప్పవలయు భూనాథునకున్. 37

తే. అతఁడు పసదన మొసఁగు మారుతతనయుని
మున్ను గని మెచ్చు వడయుద మన్న రేంద్ర
నతఁడ కాన్పించు మనల రయమునఁ బోవ
వలయు మాంసభారంబులు వలదు లెండు. 38

వ. అని మోపులు డిగవిడిచి వెసం బాఱి రయ్యవసరంబునఁ బాండునందనులు నీనందను వెదక ననేకచారులం బొలికలనికేలంకులకుం బుచ్చి యాతండు తమ

నాబోయలు భీమునిపణిహారులఁ
చ్చి యతనిం గాంచి యమ్మడువున
39

న నతండు గడుఁబ్రియమున న
ుగఁ గొలఁదిగా కుండంగన్. 40

నా దురోధనుండు ద్వైపాయన
యులు నిజశరీరంబు సోఁక కుండు
తేఁగి వచ్చి రని యతనికి విన్న వించి
లెఱిఁగించిన నతండు పరమహర్షం
సదనంబు లిచ్చి తక్కినతమ్ములకును
మిత్రపరిజనంబులును దోడన చను
41

ల నేల గ్రక్కదల శంఖ
ఁగంగ వచ్చె నద్దెసకు నధిప. 42

లకించి యంతకమున్ను రణోత్సా
మగ్గురుపుత్రకృపకృతవర్మ లతనితో
43

ాద్ధతీ వీరె వ
ంబు పోరాటకుం
న నే ముండి చె
నేతెంతుమో. 44

, నిప్పు డనికి నుత్సహింప కెచటి
రండు పగలు సనిన రాత్రి యగుడు.
ుదరు వోదురుగాక యిచ్చేరువఁ బో
ంగలే రట్లు గాక యెటింగిరేనియు
స్తంభితాంభోదుర్గంబున నిర్భయుండ
బులతోడ నారథికజనంబులు వోవం

బతి జలంబులు శిలాసదృశంబులు గాఁ బరిస్తంభించె నేనును బాండుసూనుల చారు లెల్లకడల మెలంగుటంజేసి రాజు నప్పుడు వెలువరించుట కర్జంబు గా దనియు నతనితోయ స్తంభనవైదగ్ధ్యం బెఱుంగుట నొలసినయూఁటను ముం దటియట్ల వారలతోడం జని చని చిత్తంబు గలంగినం జనం జాలక యరదంబు

డిగ్గి యచ్చట నొక్కయెడ వొడిగి నిలిచెద నని వారలకుం జెప్పి యమ్మడువు నటుత నొక్కపఱపు గలపొదయీఱమిం దూఱి పొంచియుండితి వారలు దూరంబు సని యొక్కవిపులవటంబుపొంత విశ్రాంతి నొంది సీనందనువలనికిం జనిన హృదయంబులతోఁ దదీయకార్యచింతాభరంబు పట్టుకొనఁ దదనుబంధసంభాషణంబులు నేయు చుండి రక్కడ. 46

క. కలకల నవ్వుచుఁ బెలుచం, బలుకుచుఁ దమకెలఁకులందుఁ బొంచాలకుమా
రులు సనుదేరఁగఁ బొండుసు, తులు వచ్చిరి సంతసంబుతో మడువునకున్. 47

వ. ఇట్లు వచ్చి ధర్మతనయుండు [1]భవత్తనయమాయాస్తంభితం బైనయాజలాశయంబు నిరూపించి తత్ప్రతీకారం బెఱింగించి యచ్యుతునితో నల్లన నిట్లనియె.

క. చోర రాదు మనుజులకు నె, వ్వరికిని నిజ్జలము కౌరవక్షితిపతి ని
ర్భరమాయాసంరక్షా, [2]భరితం బై కాన వీతభయుఁ డాతండున్. 49

ధర్మరాజు మడుగున డాఁగియున్నదుర్యోధనుని దూఱినాడుట.

క. అని వెండియు నాపతి గురు, జననాథుగుఱించి పలుకు శక్రుఁడు దో డై
చనుదెంచెనేని పో వ,చ్చునె నాచేఁ దప్పి యిందుఁ జొచ్చినఁ దనకున్. 50

వ. అనిన విని యచ్యుతుం డతనికి నల్పస్వరంబున నిట్లనియె. 51

ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయప్రభంగులె మందు గాక ని
ర్మాయత నుల్లసిల్లెడుపరాక్రమలీలలు గొల్చు నెట్లు దై
తేయులు దొల్లి మాయల నతిప్రబలాత్మకు లైనఁ దద్వధో
పాయములఁ జయింపరె నృపాలక విష్ణుఁడు నింద్రుఁడుం దగన్. 52

వ. హిరణ్యకశిపువృత్రవధప్రకారంబులు వినమె రావణుండు హోమాదిపూర్వక్రియావిభూతంబునఁ గాదె రాముచేత నిర్జింపంబడె నరకాసురు నేను బరిమార్చినతెఱం గెఱుంగవే వీఁ డగపడునట్టివిధంబు సూచికొ మ్మనిన విని యప్పాండవాగ్రజుండు జలాంతర్గతుం డై యున్నభవన్నందను నుద్దేశించి యి ట్లనియె. 53

చ. ఇటు తగునే సుయోధన మహీవలయంబున నిట్టిదైన్య మె
చ్చటి వినఁ జూడఁ గల్గెనె యసంఖ్యులు రాజులు నీకుఁ గాఁగఁ జ
చ్చటియును బంధుమిత్రులు విశుద్ధచరిత్రులు పోర నట్లు త్రుం
గుటయును జూచి తేమిటికిఁ గ్రుంకితి నీళ్లకు జావు దప్పునే. 54

ఉ. శూరుఁడ వంద్రు నిఁక మడువు సొచ్చుట శౌర్యము చొప్పె మాన మే
యూరికిఁ బోయె నాజి నృపు లోడుదురే నృపుఁ డన్నమాత్రయే
కౌరవవంశజాతుఁడవు గట్టపుఁజచ్చుట దెచ్చుకొంటి నీ
పేరును బెంపు మాలి యరిబృందము నవ్వఁగ నిట్లు సేయుదే. 55

---

1 భవత్తనయమాయాస్తంభి. 2 పరిణత మై; పరీత మై.

తే. క్షత్రధర్మంబు విడిచినఁ గలదె యిహముఁ
బరముఁ బేరోలగంబునఁ బలుకుపలుకు
లెల్ల మఱచితె విను మవి పొల్లు లైనఁ
గష్టపాటు గాకును తేల గావ వచ్చు. 56

చ. కొడుకులు దమ్ములుం గలన ఘోరపుఁజావులు సావఁ జూచి యొ
ట్లొడఁబడె నీదుబుద్ధి యొడ లోముట కై నిను రాజరాజ యి
మ్మడువున కీడ్చి తెచ్చె విధి మానము ప్రాణముకంటెఁ జాల నె
క్కుడగుట నెప్పఁగా ఎనవొకో కడునీచతఁ బొంది తక్కటా. 57

శా. అంభోగర్భము సొచ్చి పాండుసుతబాహాగర్వదుర్వారసం
రంభం బోర్వక డాఁగి [1]యుండె నటె రా రా జిస్నిరో చచ్చుచో
గాంభీర్యంబును ధైర్యముఁ విడిచి దోర్గర్వంబు బెం డయ్యె నే
శుంభన్మానము దూలెఁ గా కని జనస్తోమంబు నిందింపదే. 58

తే. కర్ణశకునిదుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ,దలఁచి వారలఁగొనిమమ్ముఁగెలుచువాఁడ
వై మనంబున శంకింప కట్లు కీడు, చేసి తాపూఁపు దప్పిన గాసి యైతి. 59

వ. నీకొలంది గంటి మగపడితి వింక నెందుఁ బోవచ్చు నని మఱియు ని ట్లనియె. 60

మ. భయవముం బాయఁగఁ ద్రోచి వీరగుణముం బాటించి సంగ్రామని
శ్చయబుద్ధిం బలకొల్పి పౌరుషము మై మీఁ జా వొండె గెల్వొండెఁ గా
క యధీరత్వము నాకు నీడె యని వీఁకం బేర్చి వే తాఁకు మెం
తయుఁ బే రయ్యెడు రమ్ము లె మ్మొదిఁగినఁ దైన్యమ్ము వచ్చుం జుమీ. 61

చ. అని మము నోర్చినం బృథివి యంతయు నేలఁగ వచ్చు లేక చ
చ్చిన సురసద్మసౌఖ్యములు చేకుఱు రెండుదెఱంగులందు నొ
ప్పనియఱి లేదు డాఁగ నగుఁబాటును ప్రాణముచేటుఁ దెచ్చుకో
విను మము నీ వెదుర్వఁ దగు వేయువిధంబులఁ జాటి చెప్పెదన్. 62

వ. తెంపు చేసి మాఁమీఁద నుఱుకుట నీకు ఘాత నిర్మించినపరమధర్మంబు పురు
షుండ వై తేని దీని ననుష్ఠింపు మనిన విని యవ్వసుమతీశునకు సుయోధనుం
డి ట్లనియె. 63

ధర్మజాన ధుర్యోధనుఁడు సీరిలోన యుండి ఉత్తరం బిచ్చుట.

సీ. నరుఁడు ప్రాణభయంబుఁ బొరయుట యరు దయ్య
వినుము తెల్లంబుగా మనుజనాథ
రథవాహసారథిరహితుండ నగుటను
[2]బాణాది హేతిసంపదలు లేమిఁ
బరివారశూన్యత వాటిల్లుటను బంధు
మిత్రసహాయు[3]లు మిడి యడంగఁ

---

1 బోయెనటె. 2 బాణాదిమహితసం. 3 లమ్మెయి నడంగ.

జచ్చుటఁ బోటుల నొచ్చి మేనును డప్పి
గూరి చి త్తంబును బోరి కెలయ

తే. కునికిఁ జేసియుఁ దొలఁగితి నొడిఁగి నేద, దేర్చుకొని రణమునకు నుదీర్ణవృ త్తి
వచ్చువాఁడను నీవు మీవారు విశ్ర,మింపుఁ డంతకు మఁతీరండు సొంపు సూప.

వ. అని పలికినఁ బాండవాగ్రజుండు. 65

క. ఇందాఁక విశ్రమించితి, మిందు నినుం దడవి కంటి మిప్పు డిచట నీ
కుం దేఱె డప్పి కురుపతి, నందన ర మ్మింక రణమునకు నాయిత మ్మై. 66

వ. అనుటయు. 67

తే. ఎవ్వరికిఁ గాఁగ రాజ్యంబు నెల్లభోగ,ములును గోరుదు రక్కుమారులును నాదు
తమ్ములును లేరు తురగరథద్విప ప్ర,హీన యయ్యె నీమ్రోణియు నేల పెనఁగ.

చ. ద్రుపదతనూజులఁ గెలిచి దోర్బలసంపద నుల్లసిల్లి మి
మ్మపజితదర్పహీను లగునట్లుగఁ జేసి సమస్తభూపతి
త్వపదము గంటి నేనియు [1]వృథారభసం బది యింపు గాదు క
ర్ణుపడుట భీష్ము లేమిని గురుండు మృతుం డగుటఁ ధరాధిపా. 69

క. తనవారుఁ దానుఁ గూడఁగ, ననుభవసుఖ మందఁడేని యది రాజ్యమె రా
జునకు భవత్పరిజనములు, ననుజస్నులు బ్రదికి రేలు మఖిలధరిత్రిన్. 70

క. ఏ నింక సమర మెల్ల మ,హీనాయక నీక యుర్వి నిచ్చితి శాంతిం
గానకుఁ జని వల్కలపరి,ధానుఁడ నై తప మొనర్చెదను మునులకడన్. 71

ఆ. ఓడి వచ్చినాఁడ నుద్ధతి నా కేల, యుడుకు మాని నీవ యుర్వి యేలు
గుజ్జనములును నేనుఁగులు లేనిబయలు నీ, తలనె కట్టికొనుము ధర్మతనయ. 72

చ. అన విని యన్న రేశ్వరుఁడు హాసముతో నతనింగుఱించి యి
ట్లనుఁ దనుజానుజన్మసుహృదా ప్తసహాయులు సన్నఁ గాదె శ
ల్యునిఁ గొని మమ్ము గెల్చి సకలోర్వియు నేలుట కుత్సహించి తీ
పనువుట లేల మాను మిది పాటిగఁ బట్టుము లెమ్ము పోరికిన్. 73

సీ. నీయాగి నేను భూనాయకుఁ డగు టొల్ల రాజకోటికిఁ బరిగ్రహము సనునె
నిను ననిం దెగటార్చి నేలఁ బాలించెద ననుఁ నోర్చితేని పెంపున సుఖింపు
మేమిటివాఁడ వై యిచ్చితి పుడమి నీ కనియెడుమాట యిట్లాడె డిపుడు
నీవు ధరిత్రి యీనేర్చినఁ గురుకులంబునకు నిట్లాఅడిఁ బోవ నేల
తే. శాంతి నొందుటకై ధర్మ [2]సంవిభాగ,కరణ మొనరింప వచ్చినకమలనాభు
వాక్యవృత్తిఁ బాటింపక వాఁడిసూది, మోపినంతైన నుర్వి యీనోప నంటి.

క. ఏమువిధంబునఁ బొరలియు, భూమి కురునృపాల నీకుఁ బుచ్చుకొనఁగ రా

---

1 వృథారభసంబున సుబ్బు లేదు. 2 సంవిధాన.

కీమెయి దైన్యపడితి నా, కేమార్గము వట్టి యిచ్చె దేర్పడఁ జెపుమా. 75
క. అరులకు సిరి యిచ్చెద ననుఁ, వెరవిడియుం గలఁడె దీని విడువుము నాకున్
ధర యిచ్చి తేనియును నినుఁ, బొరిగొన కే విడువ నటమి పోరుట యొప్పున్.
క. నాచే నీప్రాణంబులు, నీచే నాజీవితంబు నిజ మున్నవి యి
న్నీచత యవకార్యము రా,జోచితకర్మకృతనిశ్చయుఁడ వగుము నృపా. 77
వ. అనివెండియు నిట్లను జతుగృహంబు దహింంచితి పాములం గఱపించితి నీటం
ద్రోయించితి విషాన్నంబు వెట్టించితి వెన్ని కపటోపాయంబులు సేసినను నీచేతఁ
జెడక యునికి యొఱుంగవే యింక నట్ల యమ్మాయలం బ్రయోజనంబు లేదు.
క. లే లెమ్ము బిరుద వై ర, మ్మాలమునకు నీవు నెఱుఁగు దవ్విధము కడుఁ
[1]మే లొందు తెరవు లే దిం, కేల యొదిఁగి కష్టపడ నరేశ్వర చెపుమా. 79
వ. అని యివ్విధంబున నమ్మనుజేంద్రుండు మఱియుం బలుకఁ బెఱవారు నట్ల పలి
కి రనిన విని ధృతరాష్ట్రుండు.
తే. ఇట్లుజంకింపఁబడి మఱియేమి నేసె, నాతనూజుండు [2]మున్న నెన్నఁడును జంకఁ
బడినవాఁడుగాఁడక్కటపుడమినాల్గు, నెఱఁగులును వెఱఁదనపంపు సేయ బ్రదికె. 81
క. పరిజనహీనత దీనతఁ, బొరసినయొడ ముట్టుకొని రిపుప్రకరము ని
ష్ఠురవాక్యమ్ముల నమ్మెయిఁ, బరితాపము నేయ నేమిభంగి నిలిచెనో. 82
వ. అనుటయు సంజయుం డమ్మనుజపతి కిట్లనియె నట్లు ధర్మతనయుండును
దమ్ములుఁ గొడుకులును ద్రుపదపుత్రులును బొదువుకొని పలుకుపలుకులకుఁ
జిత్తం బుత్తలపడ నానసంబు పల్లటిల్లఁ గరంబులు విదిర్చి దురం బొనర్చువాఁ
డై యప్పాండవాగ్రజున కిట్లనియె. 83
సీ. మీ రేవురును బరివారబాంధవమిత్రసహితుల రఖిలాస్త్రశస్త్రవంతు
లరు కరిస్యందనతురగసమేతుల రే నొకరుండ విహీనసహాచ
రత్వంబు విగతాయుధత్వంబు వాహనహీనత నొందితి నేవిధమున
ననియొనర్పఁగ వచ్చు నది గాక పోటుల డస్సితిఁ గడు మీకు డప్పి లేదు
తే. వరుసఁ దగ నొక్కఁడొక్కఁడ వచ్చి పోరుఁ
డిపుడ వెడలి మిమ్మందఱి నెల్లచెలులఁ
జుట్టముల మూపుమాపెదఁ జుట్టుముట్టి
పలువు [3]రొక్కనితోఁ బోరఁ బొడి యగునె. 84
వ. అట్లు మీరు సాలరేని. 85
ఉ. తమ్ముల నిన్నుఁ గేశవునితమ్ముని ద్రౌపదియన్నదమ్ములం
గ్రమ్మన గీ టడంచెద నొకండన యే నిదె వచ్చి బాహుద
ర్పమ్ముల నిర్జవారమును భానుఁడు దోఁచి సముజ్జ్వలాత్మ తే
జమ్మున రూపుమాపుక్రియ సజ్జత నిల్వము సుస్థిరుండ వై. 86

1 మే లొందు తెఱఁగు నీకించేల. 2 ముందరెన్నఁడును. 3 రొకనితోఁ బెనఁగంగఁ బొడి.

తే. వినుము నీకుఁ గృష్ణునకును వెఱచి కాదు, ముంప రేనట్లు లాడుట యొందుఁ జెల్లు
సమరధర్మంబు తెఱఁగు దెల్లముగ నెల్ల, వారలకుఁ దెల్పుటకుఁగాని వసుమతీశ.

వ. నేఁడు మిమ్మందఱి సమయించి భీష్మద్రోణకర్ణభగదత్తబాహ్లికజయద్రథశకుని శల్యాదు లగుబంధుమిత్రసహాయులఋణంబు దీర్చెద నని పలికినం బాండవాగ్రజుం డిట్లనియె. 88

చ. సమరముపాడి నీ వెఱఁగి శత్రుల గెల్వఁగ నుత్సహించు టొ
ప్పు మనుజనాథ యొక్కఁడును బూని మహాద్భుతబాహుసంపదన్
మము వడిఁ దాఁకెదం బిలుకుమా ర్చెద నంట యుదాత్త మైనధై
ర్యమహిమ గాదె యి ట్లనినయంతన యే నటు లేల చేసెదన్. 89

చ. వలసినయస్త్రశస్త్రములు వాహనముం గొను మొక్కరుండ నిఁ
గలన జయించువాఁ డతనిగర్వము నీ వడఁగించితేని యీ
యిల సకలంబు గైకొని వహింపుము రాజ్యవిభూతి వాఁడు నిఁ
దలపడి పోరుఁ జుట్టలును దక్కటివారలు నిల్చి చూడఁగన్. 90

వ. అనిన విని భవన్నందనుండు ధర్మనందనున కిట్లనియె. 91

చ. అరదము లెక్కి ఘోరవివిధాస్త్రచయంబుల మున్ను పోరమే
నరవర క్రొత్తచందమురణంబు కరంబు ప్రియంబు సేయు ని
ష్ఠురగదలం బదాతు లయి శూరతయున్ మహనీయధీరతా
స్మరణమునుం బొగడ్త వడఁ బోరుట మే లని నిశ్చయించితిన్. 92

తే. వింతకూరలు గుడుపున వేఱ్ఱి సేయు
భంగి సంగ్రామమున నూత్నభంగు లెడఁదఁ
గౌతుకము సేయుఁ గావున గద ధరించి
నిను సహోదరులను యోధులను జయింతు. 93

చ. అనుటయుఁ బొంగి ధర్మసుతుఁ డాతనితో గద నొక్కరుండ నేఁ
గొనియెద నీదుప్రాణము లకుంఠితబాహువిలాసభాస నై
యనవుడుఁ బుట్టలోపలిమహాభుజగేంద్రుఁడు రోఁజునట్లు రో
జె నధిప యవ్విభుండు దనచిత్తము నప్పలుకుల్ గలంచినన్. 94

దుర్యోధనుఁడు గదామండితుం డై హ్రదంబు వెడలివచ్చుట.

వ. అట్లు నిశ్వాసంబు నిగుడ నొడలు పొంగఁ బటుకశాభూతంబునం గెరలుశూక లాశ్వంబుచందంబునఁ గెరలి జలస్తంభం బుడిపికొని మడువు సంక్షోభింప నప హసితశిలాసారోదారంబును గనకపట్టికామండితంబును నైనగదాదండంబు విప్పు లాంసపీఠంబున నమర్చుకొని వెడలె నట్లు సంరంభవిజృంభితుం డై. 95

తే. గదయుఁ దానును రుచిరశృంగమునఁ బొల్చు
పర్వతము గ్రేణి సేయునీపట్టిఁ జూచి

కాలదండంబు చేకొని లీలఁ బొల్చు
జమునిఁ గా మదిఁ దలఁచిరి జనము లెల్ల. 96
వ. అతనిఁ గనుంగొని పాంచాలురును బొండవులును. 97
తే. చిఱుతనగవుతో నొండొరుచేతు లప్ప
ళించి నిర్భరసంతోషలీల నొప్పి
రమ్మహీనాథుఁ డయ్యుపహాస మెఱిఁగి
బొమలు ముడివడఁ గనుఁగవఁ బొడమఁ గెంపు. 98
వ. కోపావేశంబు నొంది యుద్వృత్తతారకంబుల వారల నెల్ల నాలోకించి. 99
క. ఈ గతి వే లార్చెద బా,హాగర్వము మెఱయ మిమ్ము నందఱను మహీ
భాగమునఁ గూల్చి నెఱపెద, నాగదబలు పెట్టు లైన నగుఁ డందాఁకన్. 100
తే. అనుచుఁ బోటులఁ దొరుఁగురక్తాంబుధార
లంగమెల్లను గప్పిన నప్పు డొప్పెఁ
గావిసెలయేఱు లెల్లెడఁ గలయఁ బర్వఁ
బొలుచుకులపర్వతంబుచాడ్పున నతండు 101
వ. అట్లు ఘోరాకారుం డై నిలిచి నీకొడుకు పాండురాజుకొడుకులు బంధుమిత్ర
పరివారసమేతంబుగా నడరి యొక్కపెట్ట తన్నుం బొదువుదు రని శంకించి
పాండవాగ్రజుదెసఁ గనుంగొని. 102
ఉ. రం డిట యొక్కఁ డొక్కఁడ దురం బొనరింపఁగ మీరు పల్వు రొ
క్కండను నేను హేతిహతకాయత డస్సినవాఁడ నన్న నా
తం డభిమన్యు బాలుని నధర్మతఁ బ్రౌఢు లనేకయోధు లొ
క్కం డన కెట్లు చంపి రటు గాఁ గొను మిబ్బివరంబు నావుడున్. 103
వ. నిరుత్తరుం డై యున్నభవత్తనయున కాధర్మతనయుం డి ట్లనియె. 104
క. ఏ నట్లు సూపి చెప్పితిఁ, గాని యది రణంబుపాడి గామి యొఱుఁగుదుఁ గా
రా నీను నీదుపయి మ,త్సైనికులను వెఱవ కాయితము గమ్ము నృపా. 105
క. తల సక్క ముడిచికొని ద్రిం, డలవడ బంధించి పోరి కమరి నిలువు నీ
వలచిన యట్టివ యిచ్చెద, నలఘుశిరస్త్రాణకంకటాదులు నెమ్మిన్. 106
వ. మఱియు నొక్కతెఱంగు నీమనంబున మెచ్చును నచ్చెరువును నెలకొనం బలి
కెద నాకర్ణింపుము. 107
తే. ఏఱికొనుమీవునొకనిమాయేవురందు, వాఁడు నీతోడఁదగఁబోరువాఁడువానిఁ
జంపి మహి యేలు వానిచేఁజిక్కి త్రిదివ,సౌఖ్యమొందుము చేసితి సమయమేను. 108
వ. అని పలికి యుజ్జ్వలవివిధవర్మంబు లాతనిముందటం బెట్టించి. 109
క. విను జీవముతో నిన్నుం, జననిచ్చుట యొండు దక్క సమరంబునఁ గో
రినయది నీ కొసఁగెద నిం,తన చెడియొనె యకట యన్నదమ్ములకూర్మిల్. 110

వ. అనిన విని నీతనయుం డట్లు. కాక నీవు నా కలిగెదవే యని కనకచిత్రితంబు లగుశిరస్త్రాణకంకటంబులు గైకొని ధరియించి కాంచనాచలంబు ననుకరించుచు గద చేత నమర్చి పాండవాగ్రజుం గనుంగొని. 111

సీ. కవలలో నొకఁ డొండె గాండివి యొండె వృకోదరుఁ డొండె నీవొండెఁ జేత
గద గొని యొక్కటికయ్యంబునకుఁ బూని యేర్పడ నిలిచిన నీక్షణంబ
సమయంగఁజూచెదఁ గ్రమమున మీ రెల్ల నొకఁడొక్కఁ డేతేరఁ బ్రకటబాహా
దర్పంబు వొగ డొంద ధరఁ గూల వ్రేయుచు వచ్చెద మటీయు నీవారిలోన
తే. నలిగి యెవ్వఁడు దాఁకిన నట్ల నాదు
గదకు నెర సేసి పేర్చెదఁ గడు గదాఘ
ణంబు నాతోడఁ జేయ మన్మథహరుండు
గడఁగ లేఁడు మీ కెందుఁ బోఁ గలదు నేఁడు. 112

వ. ఇవ్విధంబున దుర్యోధనుం డుద్ధతుం డై మటీయుం బెద్దయెలుంగునఁ బలుకుచుండ నతండు విన కుండఁ బద్మనాభుండు పాండవాగ్రజున కిట్లనియె. 113

చ. ఇతఁడు గదాఘణంబునకు నీకొలఁదిన్ నినుఁ బిల్చినఁ మరు
త్పతిసుతుఁ గోరినం జిటుతతమ్ములలో నొకనిన్ వరించినన్
మతి నెడి రొక్కొ వీర లనుమాటకుఁ బాత్రము గాదె సాహసం
బుతటేయె మేదినీశ యిది బుద్ధి దొఱంగి తనుగ్రహంబునన్. 114

చ. ఒకరునిఁ జంపి తేని సకలోర్వియుఁ గైకొను మంట నీవు మూ
ర్ఖకునికి మాయజూదమున సంపద లెల్లఁ ద్రయోదశాబ్దభో
గ్యకృతి నగుర్చి యొడ్డినటు లైనది పండెపుఁగయ్య మయ్యొ శ
త్రుకులము నెల్ల దుగిఖపడి త్రుంచుట దాఁ దుదిఁ బండె మాడనే. 115

చ. నరవర యొక్కొ కొక్కటి పెనంగఁగ భీమునిఁ నైనఁ బన్నఁ గా
దరయఁగ భీముకంటె గదయందలికౌశల మెక్కొ డీమహీ
శ్వరునకు భీము మేన బలసంపద మిక్కిలి దానఁ బోవునే
వెరవునఁ గోలుపోఁడె భుజవీర్యము పోరుల నెందుఁ జూడమే. 116

వ అనిన విని మహాబలనందనుండు వసుదేవనందనున కిట్లనియె 117

➡ శ్రీకృష్ణుఁడు భీము నగ్గించి దుర్యోధనుతోడిగదాయుద్ధమునకుఁ బనుచుట. ⬅

మ. గద నాచేతికి వచ్చినప్పుడు మహోగ్రక్రీడమై లోకము
ల్పదునాల్గుక సమయింతుఁ బొ మ్మనుసముల్లాసంబు న న్నొందు దు
ర్మదసంరంభ[1]వికత్థనుం డయినకౌరవ్యాధముం డెట్లు నా
కైదు రై ప్రాణముతోడఁ బోవు నృపు నిట్లే లొత్తె దీమాత్రకున్. 118

తే. వానిగద[2]భారమునకు నొవ్వకయు నాదు, పటుగదాదండ ముద్దండబాహుదర్ప

---

1 వికర్తనుం; వితర్కనుం. 2 భార మనుమాట వలదు నాదు.

లీల విలసిల్ల వ్రేయుదు నేలఁ గూల, సంతసముతోడి మెచ్చు వుట్టింతు నీకు.

వ. అనుటయు నచ్యుతుండు ప్రియం బెసంగ నాకిమ్మీరమర్దనుమొగంబునఁ జూడ్కి నిలిపి. 120

మ. బకవిధ్వంసన మాచరించితి హిడింబ ప్రాణముల్ గొంటి కీ
చకనిర్మూలనకేలి సల్పితి జరాసంధాంగకస్వైరభం
జకలీలన్ విలసిల్లి తీ వని మనుష్యస్మార్తిమాత్రంబులే
యొకమర్త్యుం డెదు రెట్టు నీకు మదిలో నూహింప కి ట్లాడితిన్. 121

క. కాళింగాదిక్షోణీ,పాలుర నున్మదమహాద్విపప్రకరములన్
నేల నిడి కాలఁ జమరితి, వాలినకురునృపకుమారవర్గంబులతోన్. 122

వ. అని పలికి కురుపతిదెసఁ గటాక్షవీక్షణంబు నిగుడ వెండియు. 123

తే. వాలిదుశ్శాసనునిఱొమ్ము వ్రయ్యఁ జీరి, నీవు నెత్తురు ద్రావంగ నిన్ను నతఁడు
సూచుచుండియు వెఱిసొచ్చి స్రుక్కఁగాక, కవియఁజాలెనె నీపయిఁ బవనతనయ.

చ. అగపడి కచ్చువెట్టి యితఁ డాడినమాటల కిచ్చ బల్లిదుం
డుగఁ గొని యేను బల్వారుఁ గడుఁబడి నీతనిఁ జంపకుండ నే
మిగ సమయంబు సేసి తిది మేలొకొ యంటి నృపాలుతోడ నీ
మగఁటిమిచందముల్ దలఁచి మారుతనందన యూఱడిల్లితిన్. 125

చ. తులువతనంబునఁ సభకు ద్రౌవది ముందల వట్టి యీడ్చి య
ట్లలఁపఁగఁ జూచి నీవు దగ నాడిన రెండు దెఱంగులందుఁ బెం
పొలయఁగ దుస్సనేనుపని యొక్కటి దీర్చితి తీర్పు మింక బా
హులకసి వోవ వీనిపనియుం ద్వరితక్రమవిక్రమంబునన్. 126

తే. పరజయము నొంది కట్టుము పట్ట మఖిల,ధరణిరాజ్యంబునకు ధర్మతనయుఁ బ్రీతి
బంధులకు నెల్లఁ గన్నులపండువగుచు, నీవుఁ దమ్ములు సుఖవృత్తి నెలవుకొనుఁడు.

వ. అని మఱియును. 128

చ. బరవస మొప్ప నీవు గదపండువు సేయఁ దలంచి తాఁకినం
గురుపతి నిర్జితుం డగుటకుం బవనాత్మజ యేను బూఁట పో
టరితన మెల్లఁ జూపుము కడంగుము నీ వని యేలిమాటమై
నరవర ధర్మసూనుఁడు వినన్ విజయం బొసఁగెన్ మఱియిందికిన్. 129

వ. ఇవ్విధంబున వృకోదరునకు జయప్రదంబులగుమాటలాడి దుర్యోధనుండు దండి
మగండు శ్రమంబునుం జాలఁగలఁడు నీవతిప్రయత్నంబునఁ బెనంగవలయుఁజుమ్మీ
యనిపలికె నప్పుడు సాత్యకి యాసమీరనందను నగ్గించెఁ బొంచాలురుఁదక్కునుం
గలుగుధరణీశులు నబ్బలుమగనిఁ బ్రశంసించి రతం డగ్రజునాననం బాలోకించి.

చ. వినుము నరేంద్ర యేను బలవిక్రమముల్ వొగడొంద నిక్కుల
ఘ్నునిపయి నామనంబు నతికోపము పార్థుఁడు ఖాండవంబునం

దనలము పర్వఁ జేసినటు లగ్గలిక నిగిడించెద గదం
గొనియెదఁ బ్రాణముల్ మహి యకుంఠితశా స్తి గ నేలు మంతయున్. 131

ఆ. మహితకీ ర్తి పుష్పమాలికఁ బూన్చెద, నిన్నుఁ జీకు రాజు నేఁడు వనరుఁ
గాక శకునిబుద్ధికతమునఁ దమ కింత, పుట్టి నని తనూజుపాలియు నెఱిఁగి. 132

వ. అని పలికి సన్నాహంబు శోభిల్లు చుండ గదాదండంబుఁ గేల నమర్చి వృత్రున కభిముఖుం డగువాసవ్రుండునుంబోలె దుర్యోధనుదిక్కు మొగం బై నిరూక్ష హం బైనశుండాలంబుచందంబున నున్నయన్నరపతిఁ గనుంగొని తమయన్న యుఁ దమ్ములు నెమ్మనంబుల సంతసిల్లఁ దాను సమరోల్లాసభాసితుం డగుచు నతని కి ట్లనియె. 133

ఉ. ఇ ట్టిది క్రూరకర్మ మని యించుక కొంకక లక్ష్యింటఁ జి
చ్చొట్టితి మాయజూదమున నుత్తము ధర్మజుఁ [1]దూలఁ బుచ్చి తా
చుట్టలుఁ బెద్దలుం జెలులుఁ జూడఁగ ద్రౌవది భంగపెట్టి తి
ట్టట్టన కింకఁ దత్ఫలము లన్నిటి నొందుము చేరి తగ్గ మై. 133

సీ. గాంగేయకుంభజకర్ణశల్యాదులు నీకుఁ గాఁ బెనఁగి యనేకబంధు
మిత్రులు మడిసిరి ధాత్రీపతులఁ దోడు తెచ్చితి పలువుర జచ్చి రంత
వట్టువారును దోడఁబుట్టువు లెల్లను గూలి రంతటికిని మూల మైన
శకుని గీటడఁగె నింకొకరుఁడ వీ వున్న వాఁడవు విను నిన్ను నేఁడు నాదు

తే. గదకు నెరసేసి లోకంబు కల్మషంబు, లేను బాపెద నీరజ్జు, లేల నాకుఁ
జక్కనై రమ్ము మద్భుజా స్తంభశుంభ, దుగ్రకేళికిఁ బాత్ర మై యోట దక్కి.

చ. అనుడు నెదిర్చి నీతనయుఁ డాతని కి ట్లను నేల రి త్తగ
ర్జనములు గానవే పటుభుజాకలితోగ్రగదాసముద్భట్ట
నను నిటు రమ్ము సూపుము రణంబున నీదుబలంబుఁ జేవయ్ట
మన మిటు చేరి నిల్చి వెడమాటల నాడుచు నున్క యొప్పునే. 136

క. వినుము గదారణమున ననుఁ, జెనయఁగ వాసవున కైనఁ జెల్లదు [2]నీ వీ
యనిఁ బొడి దప్ప కుండఁగఁ, బెనఁగుము ప్రాణంబుతోడఁ బ్రిదిలెదు భీమా.

వ. అనిన విని పాంచాలురుం దక్కినజనపాలురుం బ్రశంసించి మత్తమాతంగంబుఁ దలశబ్దంబుల నుబ్బం జేయునోజ రారాజుఁ బ్రహర్షంబు నొందించిరి గజ బృంహితంబులు హయహేషితంబులును జెలంగె నాయుధంబు లెక్కుడుమె ఱుంగులఁ బొలిచెఁ దదనంతరంబ యెల్లవారును నెడగలుగఁ గూర్చుండి రమ్ము హావీరులు దలపడువారై వీరోద్రేకంబునం జేసి యతిలోకం బగునవష్టంభం బున విజృంభించి యిండొరుల నవలోకించి రట్టియెడ. 138

---

1 గోలుపుచ్చి. 2 నీవే, యనిపాడి ; నీవే, యెనపాడి.

భీమదుర్యోధనులగదాయుద్ధము సూడ బలరాముఁడు వచ్చుట.

సీ. యదుకులదీపకుం డగురాముఁ డవ్వార్త యంతకమును విని యక్కుమారు
లాత్మశిష్యులు గాన నాహవ మిూక్షింపఁ దీవ్రయానమున నేతెంచి దృష్టి
గోచరుం డగుటయుఁ గురునాథ తగ నెల్లవారు నెదుర్కొని గారవమునఁ
బ్రణమిల్లిన నతండు ప్రత్యభివందన మాచరింపంగ ధర్మాత్మజుండు

తే. సమ్మదంబునఁ బరిరంభణమ్ము సేసె, నరుఁడుఁ గవలును ద్రౌపదీనందనులును
వందనం బొనరించిరి వారి నాతఁ, డవ్వారిభంగి భాషణముల నాదరించె. 139

క. హరియును సాత్యకియు వినయ, భరితాంతఃకరణు లగుచుఁ బ్రణతు లయిన న
య్యిరువురను గ్రుచ్చి బెరయం, బరిరంభణ మాచరించెఁ బరమప్రీతిన్. 140

వ. ఇత్తెఱంగున నెల్లవారలు నాబలదేవునిఁ గాంచి కుశలసంప్రశ్నంబు సేసి
రయ్యాదవపుంగవుండు సదుత్తరం బిచ్చి యేను బోయి పెక్కుదినంబు లయ్యె
నని యుగ్గడించి మిమ్ము నిందఱను జూచుటకును నాశిష్యులగదాయుద్ధం బను
సంధించుటకును వచ్చితి ననియె నమ్మరుత్సుతుండును భవత్సుతుండును గదలు
నేతులన యుండ నతనిఁ జేరి భక్తిం బ్రణామంబు లాచరించిన నతం డాదరిం
చె నంతఁ గౌంతేయాగ్రజుండు రౌహిణేయుతో నన్నదమ్ములయిరువురయొక్కటి
పోరు సూడ మని పలికి వా రట్లు ద్వంద్వయుద్ధంబునకు సన్నద్ధులైనతెఱుం గెఱిం
గించిన నతండు లెస్స కాక యని యనుమతి సేసె నని సంజయుండు ధృతరాష్ట్ర
నకు రామునాగమనంబు సెప్పె ననిన విని తదీయప్రవర్తనశ్రవణకుతూహలా
యత్తచిత్తుం డైనజనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 141

తే. ఉభయవాహినిసంగరోద్యోగసమయ
మున హలాయుధుఁ డేతెంచి మురహరుండు
పాండురాజసూనులయెడఁ బక్షపాతి
యని విరాటాదిబంధులు వినఁగఁ బలికి. 142

క. హరి యెఱుఁగనిచక్కటియును, బురుషార్థము నా కెఱుంగఁ బోలునె యీని
ష్ఠురత వినఁ జూడఁ జాలక, సరస్వతీతీర్థమునకుఁ జనియెడుబుద్ధిన్. 143

వ. మీ కెఱిఁగించి పో వచ్చితిఁ బోయి వచ్చెదనని వాసుదేవధర్మజు లొడఁబడి
యనుపఁ జనియె ననివిని బలదేవుండు తీర్థయాత్ర నిర్వర్తించినతెఱంగును
భీమసుయోధనులగదాయుద్ధంబు చెల్లినభంగియు నతనికాలోన నచటి కేఁగు
దేర సమకూఁతీనవిధంబును వివరించి చెప్పు మనిన జనమేజయునకు వైశంపా
యనుం డిట్లనియె. 144

సీ. వినుము నరేంద్ర యవ్విధమునఁ జని యమ్మహాత్ముండు గోసువర్ణాదు లైన
దానార్హబహుపదార్థంబులు దనయగ్నిహోత్రంబు దెచ్చుట కుచితజనులఁ
బుచ్చి నసేకవిప్రుల నాప్తసచివుల వలయురథద్విపాశ్వములగముల

రావించెఁ దండులప్రముఖభోజనసాధనములు సంపన్నహృద్యములు గాఁగఁ
ఆ. దేరఁ బనిచె నిట్లు తీర్థయాత్రాసంవి, ధాన మాచరించి మాననీయ
మగుసరస్వతీమహాంభోధిసంగమ,స్థానమునకుఁ జనియె సవినయముగ. 145

వ. అది ప్రభాసం బనుపేరం బరఁగు నట్లందులకుఁ జని తీర్థసేవనం బనుష్ఠించి యంతనుండియుఁ బథిశ్రాంతిప్రయాణంబుల సరస్వతిచేరువ నడచి తదీయసకలతీర్థంబు లాడుచు నన్నపానంబుల నాసనశయనయానంబులను ధేనుకనకగత్నాంబరాభరణాదిద్రవ్యంబులను విప్రుల నతిప్రీతులఁ జేయుచు బాలవృద్ధవనితావికలాంగదుర్బలప్రాయులఁ బరిశ్రాంతు లైనయెడలం దడవికొని యథేష్టప్రకారంబుల శరీరస్థితి నడపింపఁ దగువారి నియోగించి మఱియు ననేకధర్మంబు లాచరించుచుఁ గురుక్షేత్రంబునకు వచ్చె ననుటయు జనమేజయుం డాతీర్థవిశేషంబులు వివరించి చెప్ప మనుడు వైశంపాయనుం డిట్లనియె. 146

క. మును చనియెఁ బ్రభాసమునకు, ననిచెప్పితి నతని నది మహత్తరతీర్థ
మ్ము నరేంద్ర యందుఁ జంద్రుఁడు, [1]దనయక్ష్మం దీర్చుకొని గతవ్యథుఁ డయ్యెన్.

ప్రభాసతీర్థప్రభావవర్ణనము.

వ. అత్తెఱుం గెఱిఁగించెద దక్షకన్యకల నశ్వినీన్యాదు లగుసప్తవింశతిసంఖ్యలఁ జంద్రుండు వివాహం బయ్యె నందు రోహిణి రూపాతిశయవతి యగుటఁ జేసి తదాసక్తుం డైనఁ దక్కటివారు వగ నొంది తండ్రికడకుం జని చంద్రుని యన్యాయం బెఱిఁగించిన నాప్రజాపతి చంద్రునితోఁ నుగ్గడించి యది చాల నధర్మం బింక నిట్లు సేసి తేని శపింతుఁ జుమ్మీ సముఁడవై వర్తింపు మనుటయు నమ్మాటదెస ననాదరంబు సేసి యతండు వెండియుఁ దొంటియట్లు వర్తించిన నెఱిఁగి యమ్మహాత్ముండు గోపించి [2]యయుఁదెవులు గొను మని శాపం బిచ్చిన నయోషధినాథుండు నానాఁటికిఁ గృశుం డయ్యె నట్లా తెవులుచేత నతండు పోఁడిమి మాలిన నోషధులు పసచెడియె దానఁ బ్రజలు డయ్యం జొచ్చి రది చంద్రకార్శ్యహేతుకం బగుట యనుసంధించి. 148

క. దేవత లమృతాంశునితో, నీ వేటికిఁ గృశుఁడ వైతి నిక్కము చెపుమా
నావుడుఁ దనతెఱుఁ గేర్పడఁ, గా వారికి నతఁడు నెప్పెఁ గౌరవముఖ్యా. 149

క. విని వార లతనిఁ దోడ్కొని, చని ప్రార్థించుటయుఁ దగఁ బ్రసన్నుం డైయి
ట్లను దక్షుఁ డఖిలభార్యా,జనులయెడఁ నడవవలయు శశి సమవృత్తిన్. 150

వ. అట్లు నడచుచు సరస్వతీజలనిధిసంగమకలితం బైనతీర్థంబుజలంబుల నిమగ్నుం డై వృద్ధిఁ బొందు వరుసన పదియేనుపదియేనుదినంబులు సంక్షయంబును బ్రవర్ధనంబు నొందఁ గలవాఁ డని చెప్పి వెండియు 151

క. అమవస నమవస నాతీ,ర్థమునఁ గృతస్నానుఁ డై సుధాకరుఁడు ప్రవృ

---

1 దనుక్షయము. 2 యఱుఁగుదెవులు.

ద్ధిమహితతనుఁ డగు నని యతఁ, డమరుల వీడ్కొల్పి యామృగాంకునితోడన్.

వ. వనితలకు విప్రులకు నవమానంబు సేయకుమీ యని పలికి వీడ్కొలిపె నట్లు శాపమోక్షంబు గని చంద్రుం డాతీర్థంబునకుఁ జని [1]తదీయజలస్నానంబున నాప్యాయితశరీరుం డై లోకప్రభాసుం డయ్యె నది గారణంబుగా నాతీర్థం బు ప్రభాసం బనుపేరం బ్రసిద్ధి నొందె నం దుండి యారోహిణీనందనుం డరి గి చమసోద్భేదనం బనుతీర్థంబున నొకరాత్రి వసియించి యుదపానంబునకుం బోయె దానివిశేషం బాకర్ణింపుము. 153

క. త్రితుఁ డనఁగా ద్వితుఁ డన నేకతుఁ డనఁగఁ దపస్విసుతులు గల రావిప్ర
త్రితయము భూపాలురకును, గ్రతుదీక్ష లొనర్చి ధేనుగణముం బడసెన్. 154

వ. వడసి యొక్కట నేతెంచునెడ నయ్యేకతద్వితులు నిజభ్రాత యగుత్రితుని వంచించి తా రాగోవులఁ దొలంగ నడిచి కొనిపోవువారుగాఁ బాపబుద్ధి కుత్స హించి రాసమయంబునఁ దెరువున నొక్కవృకం బున్నఁ దద్భయంబునం దొలంగం బోయి ప్రమాదంబునఁ ద్రితుండు పూతం బడిన నయ్యిరువురు నత ని నుపేక్షించి ధేనువులం గొనిపోయి రమ్మునికుమారుండు నిర్జలం బైనయయ్యు దపానంబున నుండి సోమపానంబు సేసినం గాని యీదురితంబు వాయ దని తలంచి యజ్ఞసాధనంబునకుఁ బ్రతివిధులు సంకల్పరూపంబున సంపాదించికొని క్రతు వొనరించిన దేవతలు సన్నిధి సేసి హవిర్భాగంబులు గైకొనిరి సరస్వతీ జలంబు తత్కూపంబున నుద్గతం బై యాసవనపతి నుద్ధరించె నయ్యమరులు వరం బడుగు మనిన నమ్మహాద్విజుండు. 155

తే. వినుఁ డుపస్పర్శ మిందుఁ జేసినయతండు
వడయువాఁడు మహితసోమపానఫలము
వరము నా కిది యనుటయు వార లట్టు
లవుట సంప్రీతిమై నిచ్చి దివికిఁ జనిరి. 156

వ. అట్టియయ్యుదపానంబును సేవించి వినశనంబునకుఁ జనియెఁ దత్తీర్థంబు హీన జాతులకుఁ బొడసూపక నశించుఁ గావున వినశనం బనం బరఁగె మఱియు భూమికంబునకుఁ బోయె నది యప్సరోగీతనృత్యవిహారభూమి యగుట భూమి కం బనఁ బ్రసిద్ధం బయ్యెఁ బదంపడి గంధర్వతీర్థంబునకు నేఁగె నది విశ్వావసు ప్రభృతిగంధర్వతపస్సిద్ధిస్థానం బం దుండి గర్గస్రోతంబునకుఁ జనియె నందు గర్గుండు సన్మునిసేవితుం డై చిరకాలంబు వసించె నచ్చోటు గదలి యాబల భద్రుండు. 157

ఆ. వినుము శంఖతీర్థమునకు నైసర్గిక,మునకు నాగధన్వమునకు వరుసఁ
జనియె నాగధన్వ మనునది వాసుకి, స్థాన మచటఁ దొల్లి సకలసురులు. 158

---

1 తదీయజలంబుల స్నాతుండై భూతశరీరంబుగ లోకప్రభాసుం డయ్యె.

వ. నాగేంద్రత్వమునకు వాసుకి నభిషేకించి రందుండి యానీలాంబరుండు నైమి శంబున కరిగె నయ్యెడం దొల్లి [1]సరస్వతి యనునేఱు దూరంబై యుండ నైమిశారణ్యవాసు లగుమునులు గ్రతువు సేయం దొడంగిన నాసరస్వతి వారల సంభావించుటకు మలంగి ప్రాతీనకతంబునం దటసమీపం బయ్యె నవ్వే షంబు విని విస్మితుం డగుచు నాహలాయుధుం డాతీర్థంబుఁ గొనియాడి స ప్త సారస్వతంబునకుం బోయె నచ్చట మంకణుం డనుమహాముని వసించుఁ దొల్లి నలినభవుసత్రంబున నైమిశారణ్యమునులయాగంబున గయుని క్రతువున నుద్దాలకునధ్వరంబున వసిష్ఠుస ప్తతంతువున గురునిసవనంబున వెండియు నొక మఱి యాపరమేష్ఠియజ్ఞంబున హిమవత్పుష్కరాదు లైనతత్తత్పుణ్యదేశంబు లకు సుప్రభయుఁ గనకాక్షియు విశాలయు సురతస్వయు నోఘుమాలయు సువేణియు విమలోదకయు ననునామంబుల నారీవేషయు క్త లై సరస్వతి చని యజమానసకలదేవమునిసంభావన వడసె నట్టిసప్తాకారంబుల నాసంయమియా శ్రమంబునఁ బ్రవర్తించుట నది స ప్తసారస్వతం బనం బరఁగె నమ్మంకణునిచరి తంబులు మఱియునుం గల వాశ్చర్యకరంబులు వినుము. 159

మంకణమహాముని మాహాత్మ్యాభివర్ణనము.

సీ. అతఁడు సరస్వతి నవగాహనము సేయు చుండి యాచేరువ నోర్తు తడుపు
గట్టక నీళ్లాడఁగాఁ జూడఁ దనదుశుక్లము నిర్గమించిన ఘటసురతీ
తను సేయ స ప్తభేదము లొంది యది సత్పురుషు లైరి వారు మరుద్గణంబు
నకు సంజననకారణం బైరి విను మొక్కనాఁ డత్తపస్వి వ్రేల్నాటి దర్భ

ఆ. గంటిఁ గూరయసరు గాతీన నర్తించె, నతఁడు తపముసిద్ధి కాత్మఁ బొంగి
జగము లెల్ల దాన సంక్షోభ మొందె ని,ర్జరులు భీతిఁ జనిరి శంభుఁ గాన. 160

వ కని యంతయు నెఱిఁగించిన నద్దేవోత్తముం డాభూదేవోత్తముపాలి కరిగి యిది యెంతటివిశేషంబు దపంబు లిట్టివే నర్తించుట మాను మని పలికి తన యంగుటంబు వ్రేలం గీతీన నందు భస్మంబు గాతీన నాసంయమి సిగ్గు వడి దండప్రణామంబు సేసి. 161

ఆ. దైవ మెల్లఁ దలఁప నీవ సమస్తజ,గంబులకును నేడుగడయు నీవ
కర్మఫలదుఁడవును గర్మప్రదుండవు, నీవ కరుణ నన్నుఁ గావు మభన. 162

వ. అని వెండియు ననేకప్రకారంబులం బ్రశంసించినం బ్రసన్నుం డై పశుపతి యతనికిఁ దపఃప్రభావం బక్షీణంబు గా వరం బిచ్చి చనియె నమ్మహాముని నృత్యంబు మానిన జగంబులసంక్షోభంబు శాంతం బయ్యె నట్టియమ్మహా త్ముని నివాసం బైనస ప్తసారస్వతంబుననుండి యాసీరి యశానంబునకుం బోయె వినుము తొల్లి రఘురాముని చేతఁ జచ్చినమహోదరుం డనునసురతలపునుక

---

1 యయ్యేటికి దూరం బై యుండునైమి.

యొక్కతపస్వికాలఁ దగిలి పుచ్చ రా కున్న నతండు వేదనం బొందుచుండఁ గని యార్యులు సరస్వతి నాశనం బనుతీర్థంబు శుక్రుండు దపంబుసేసినచో టందుఁ బొమ్ము నీదురితంబు వాయు ననిన మహోదరనామధేయుం డగు నా సంయమి యచ్చటికిం జనినఁ గపాలంబు ముక్తం బయ్యె దానంజేసి యది కపాల మోచనం బనం బరఁగు నచ్చోటు వదలి పృథూదకంబునకుం జనియెఁ దదీయ విశేషంబు వినుము గాధి యనుమహారాజుకొడుకు విశ్వామిత్రుం డనునతండు.

ఆ. తండ్రియట్ల సకలధాత్రీశుఁ డై యుండి, దనుజమథనమునకు దండు వెడలి
యరుగునెడ వసిష్ఠునాశ్రమంబునపొంత, విడియఁ బరిజనములు వినయ మెడలి.

వ. అందు దుర్నయంబు లాచరించిన నమ్ముని కోపించి నిజహోమధేనువు నాలో కించి నీబలంబు పనుపు మనిన నది దనమాహాత్మ్యంబున నచట నావహిం ల్లినఘోరాకారు లగువీరులఁ బనుప వార లారాజువరూథిని మడియించిన శేషించినజనంబులు పలుగడలం బాఱి రట్లు దురవస్థం బొందునాసేనం జూచి యగ్గాధినందనుం డెల్లశక్తులకంటె దపశ్శక్తి యొక్కఁ డగుట యెఱింగి యాపృ థూదకంబునఁ దపంబు సేయుచుండ దానికి దేవపతి విఘ్నంబు సేయ మఱియు నియమనిష్ఠుం డై బ్రహ్మచేత బ్రాహ్మణ్యంబును బడసె న త్తీర్థంబుననుండి బల భద్రుండు బకాశ్రమంబున కరిగె నయ్యెడ బకుం డనుమునీంద్రుండు తొల్లి.

క. ధృతరాష్ట్రుం డనుధరణీ, పతి దన్ను నధగ్గికరించి పలికినఁ గోపా
న్వితుఁ డై హోమ మొనర్చెను, ఘృతనరమాంసముల నతనికిం గీ డొదవన్.

ఆ. నఱుకఁబడినయడవి తెఱఁగున నతనిరా,ష్ట్రంబు సకలజంతుసముదయములు
నుదియ విన్ననయ్య నులికి యాభూపతి, యత్తపస్విపాలి కరుగుదెంచి. 167

వ. దండప్రణామం బాచరించి పెక్కుభంగులఁ దేల్చి మున్ను ధేనునిమిత్తం బగుదుర్భషణంబుల నింత పుట్టుటం జేసి యాసంయమికి ననేకధేనువుల నొసంగి దురితోపశాంతి యొనర్చె నట్టిబకాశ్రమంబుననుండి రేవతీరమ ణుండు యయాతంబునకుం బోయె నందు యయాతియజ్ఞంబున భోజనసమ యంబున ఘృతదుగ్ధాదులయందు విఘ్నం డెయ్యది గోరిన నది యెల్ల సరస్వతి సంపూర్ణమనోరథంబు గా నొసంగుచు వచ్చె నయ్యెడ గదలి వసిష్ఠావగా హంబునకు వచ్చేఁ దత్పరిదేశంబు దొల్లి విశ్వామిత్రునాశ్రమం బతండు వసి ష్ఠునెడఁ దపోవిషయమత్సరంబునఁ గుపితుం డై. 168

సీ. అతని వధించుటకై సరస్వతి మదిఁ దలఁచిన నానది తత్క్షణంబ
సౌమ్యవేషంబునఁ జనుదెంచి నిభృత యై వనియేమి యనిన నమ్ముని వసిష్ఠుఁ
గొనిరమ్ము నాకడ కని పంచేఁ బంచిన హార లిద్దఱుతపోవైభవంబు
నకు భయ మందుచు నరనాథ యరిగి వసిష్ఠున కప్పని సెప్పేఁ దెలియ

తే. నాతఁ డవ్వాహినికి నిట్టు లనియె నన్ను, నీవు గొనిపోక తక్కిన నీకు శాప

మిచ్చు నగ్గాధిసుతుఁడు దదిచ్ఛ సలుపు, మించుకేనియుఁ గొంకక యెప్పుడైన.

వ. అని యనుజ్ఞ యిచ్చిన సరస్వతి యత్తపస్వి తనచేరువ నొకప్పుడు జపయుక్తుం డై యుండం గూలాపహారణంబు సేసి వఱుత నమ్మహాత్ముం గొనిపోయిన నతం డాంగిరసమంత్రంబుల నత్తరుగిణిం బ్రణుతించె నదియు సంప్రీత యగుచు నమ్ముని విశ్వామిత్రునకు సన్నిహితుం జేసిన నతని నగ్గాధిసూనుండు వధియింప సాధనం బన్వేషించునాలోన వంచించి యాప్రవాహం బవ్వసిష్ఠుఁ దొలంగించినఁ గోపించి విశ్వామిత్రుండు శోణితవాహిని వగు మని శపించిన నొక్కసంవత్సరం బత్తటిని దైత్యసేవిత యై యుండె నత్తీర్థంబునకుఁ గొందఱుమును లేతెంచి యాదురవస్థ యాలోకించి. 170

తే. అమ్మహానది నడిగి వా రత్తెఱంగు, దెలిసి నిజయత్న బలమునఁ దీర్చఁ దీర్థ
మట్టిదురవస్థ వారలు నాత్మ బ్రీతి, యూనఁ జలిపిరి పావనస్నానవిధులు. 171

వ. అప్పుడు గొందఱు బ్రహ్మరాక్షసు లమ్మునులకుఁ బ్రణమిల్లి తమచేసినవిప్రద్వేషగురుజనావమానదుష్టాన్నభక్షణంబు లగుపాతకంబులు వేఱువేఱ యుపన్యసించి యే మియ్యెడ వసియించి యున్నవారము మాకు నిష్కృతి యనుగ్రహింపవలయు ననుటయు వార లాపనికి సరస్వతిం బ్రార్థించిన నమ్మహానది యరుణానదివలన నట్టితెఱం గగు టెఱుంగుం గావున నిగూఢంబుగా నమణం దనలోనికిఁ దెచ్చి దీన మజ్జనంబు సేయుఁ డని యనుమతి సేసిన. 172

ఆ. అజ్జలమునఁ గ్రుంకి యా బ్రహ్మరాక్షసుల్, తనువు లచట విడిచి ధర్మపరుల
గతికిఁ బోయి రట్టు లతిగూఢ మై యున్న, యరుణ తెఱఁ గెఱిఁగి యమరపతియు. 173

వ. తాను సఖ్యంబు సేసి నమ్మించి నముచిఁ జంపినపాపంబు తదీయస్నానంబునం బాపికొనియె నట్టిపుణ్యస్థానంబునుండి యత్తాలధ్వజుండు సోమతీర్థంబునకుం జనియె నది సోముండు రాజసూయంబు చేసినచో టయ్యెడ ననిమిషులు షణ్ముఖునకు నిర్జరసేనాధిపత్యంబునకు నభిషేకంబు సేసి రతండు తారకాదులైనయసురులం దెగటార్చె నతనిజననాదివృత్తాంతంబు కౌరవవంశజాతుండ వగునీకు వినఁ దగుఁ జెప్పెద నాకర్ణింపుము. 174

కుమారస్వామి ప్రభావాభివర్ణనము.

ఆ. హరుఁడు దనదువీర్య మగ్నియం దిడిన వ, హింపఁజాల కజుని కెఱుఁగఁజెప్పి
యతఁడు వనుప దాని నగ్ని గంగాగర్భ, భూతముగ నొనర్చె భూపవర్య. 175

వ. తేజోమయం బైనయాగర్భంబు గంగ హిమవన్నగంబుమీఁద సముత్సృష్టంబు సేసినఁ గనకమయం బైనశరస్తంబంబున నగ్నిసన్నిభుం డగుకుమారుం డై యొప్పె నయ్యెడ మెలంగుకృత్తిక లక్కుమారుం గని పుత్రార్థిను లై యందఱు నొక్కపెట్టు వీఁడు మాకొడు కని పలుకుచుఁ గరతలంబుల నెత్త నప్పుడయ్యారువ్వుఱచన్నులుం జేపిన నద్దారకుండు చంద్రనిభఁబు లైనయాననంబు

లాఱు దాల్చి స ప్తమాతృ స్తన్యపానం బొచరించిన విస్మయప్రమోదభరిత లై వారలాశీర్వు నెప్పటియెడన యునిచి ర ట్లయ్యగ్ని భవుండు గాంగేయుం డును శరజన్ముండును గా ర్తికేయుండును నయ్యో నయ్యోడకు బృహస్పతి యే తెంచి జాతక ర్మాద్యనుష్ఠానంబుల నిర్వ ర్తించి పోయెఁ దత్ప్రదేశంబు దనమహీను భావంబున జాతరూపమయం బై యుండు. 176

క. విను మక్కు మారుఁ డు త్తమ, మనఁ దగియెడుతపము దనవిహారముగా వ
ర్ధన మొందె ధా త్రి ధా త్రిగ, ధనుర్వాగమమును శ్రుతులును దనుఁ గొలువంగన్.

వ. ఒక్కనాఁ డక్కు మారుం జూచువేడుక శివుండు శై లకన్యకయుం దానుఁ బ్రకృష్టబలపరా క్రమంబులు నానాప్రకారవదనశరీరంబులు గలుగుప్రమథ గణంబు గొలువ నయ్యోడకుఁ జనుదెంచె నప్పుడు బ్రహ్మావిష్ణులును నింద్రాది దిక్పాలురును రుద్రాదిత్యమరుద్వసుప్రభృతిసకలసురులును గరుడగంధర్వ కిన్నరకింపురుషసిద్ధవిద్యాధరయక్షాదిదివ్యులును మునులును మఱియుఁ బితృ దేవతలును ననుచరసమేతు లై యే తెంచిరి మూ ర్తిమంతంబు లై యోషధి సరిత్సముద్రపర్వతంబులు నరుదెంచె నిట్లు నిజదర్శనకౌతుకంబున వచ్చిన యమ్మహాసమూహంబున కభిముఖుం డై యోగబలాన్వితుం డగునబ్బాలుండు దా నన్నీలగ్రీవుండు నిరీక్షించి యంతర్గతంబున. 178

తే. ఉమయు నగ్నియు గంగయు నుండ నన్ను, గారవంబున నధికునిఁగాఁ దలంచి
చక్కనాపాలి కే తెంచునొక్కొ వీఁడు, సంభృతస్నేహభ క్తివిస్రంభుఁ డగుచు.

క. అనుచుండఁగ నమ్మువ్వురు, తనతనచి త్తమున నట్ల తలఁపఁగ నది యె
ల్లను దివ్యబోధమునఁ గని, కొని యబ్బాలుండు యోగకుశలత వెలయన్.

వ. మూ ర్తిచతుష్టయంబు దాల్చి యన్నలువురయొద్దకు నేకకాలంబున జనినం గని యెల్లవారు నద్భుతమగ్నమానసు లై రక్కు మారుండు పదంపడి యొక్క రుం డై పొలిచి నిలిచె నప్పుడు. 181

చ. హరుఁడును గంగయుఁ శిఖియు నంబికయుం బ్రణిపాతపూర్వని
ర్భరవినయంబుతోడఁ దగఁ బద్మజుఁ జేరి మహాత్మ యిక్కు మా
రురుచిరమూ ర్తికిఁ గుణగురుత్వవిభూతికి నీడు గాఁగ ని
మ్మరసి యుదా త్త మైనపద మన్న నతండు ప్రియం బెలర్పఁగన్. 182

వ. దేవహితపరుం డగుటంజేసి చి త్తంబునఁ దలపోసి వీఁడు దేవసేనకుం బతి యగుం గాక యని నిశ్చయించి వారల వీక్షించి యవ్విధ మెల్లవారును వినం దెలియఁ బలికి శక్రవరుణాదు లగుమేటివేల్పుల నబ్బాలునకుం జూపి వీరునీకు రక్షణీయు లని యప్పగించె నయ్యమరవరు లక్కు మారు నభిషేకంబు సేయుద మని వారి జాసనుం బురస్కరించుకొని యెల్లవారును దోడన యరుగుదేర సరస్వతీసమీ పంబునకుం జని సకలరత్నమయం బైనదివ్యపీఠంబు హిమవంతుండు వెట్ట నం

దాభూతపతిపుత్రునిచి బృహస్పతిహోమకార్యంబు నిర్వర్తింప సీశానవిష్ణువిధి
కౌశికులు లోనుగా నమరముఖ్యలభిషేకద్రవ్యంబులు సారస్వతజలపూర్ణమణి
కనకకలశంబులు ధరియించి గంధర్వోప్సరోగణంబులు సంగీతమంగళం బాచరింప
మహాముని ప్రకరపుణ్యాహఘోషంబులు సెలంగ నుమాశ్రీసరస్వతీశచీప్రము
ఖ లైనపుణ్యాంగనలు దీవనలతో నేసలొలుక నభిషేకించి సమ్మోదంబున సేనా
ధిపత్యంబునకుం బట్టంబు గట్టి తొలి తత్ప్రదేశంబున దేవతలు జలాధిపత్యంబు
నకు వరుణు నభిషిక్తుంజేసి రవ్వరుణాభిషేకంబుకంటెఁ గుమారాభిషేకం బొ
ప్పె నప్పావకసంభవునకుఁ గామదమనకమలభవశార్ఙ్గిశతమఖప్రముఖు లగుస
కలప్రభువులు దమతమయనుచరులయందు రూపగుణబలపరాక్రమాధికు లైన
వారి నేతి భీమఘంటాకర్ణసంక్రమదండధరసహితు లగుననేకవీరుల నొసంగి
వారల బెరసి వర్తించుటకుఁ దగినసేనాంగసముదయంబు నమ్మహితాత్మునకు
మూలబలంబుగా నొనర్చి రబ్బలంబులఁ జిత్రాభరణవర్మాయుధధరులును వివి
ధప్రకారాకారులు నగుగజకర్ణనికుంభకుముదాదు లైనసైనికులు మెఱసి యు
ల్లసిల్లి రమ్మూఁకలతో శత్రుభయంకరంబు లగుచు మాతృకాగణంబులు ప్రభా
సినీవిశాలాక్షీపాలితాపురస్సరంబు లై పొలిచె నట్టియెడ. 183

సీ. శంకరుఁ డుదితభాస్కరనిభధ్వజమును వాసవుఁ డసురవిధ్వంసకరణ
పరిణతశక్తియు హరి బలవర్ధని యగువనమాలయు నగజ యెపుడు
మాయనివెలిపట్టుదోయిని గంగ యుజ్జ్వలసుధామయకమండలువు గురుఁడు
దీప్తదండము వైనతేయుండు మహితమయూరంబు వరుణుం డుదారరూప
తే. మైనతామ్రచూడంబును నర్థవిభుఁడు, దర్పితచ్ఛాగమును శతదళభవుండు
లసితకృష్ణాజినంబును నసమసమర,జయము నొసఁగిరి ప్రీతి నాషణ్ముఖునకు. 184

వ. ఇట్లు సిద్ధస్వరూపదీపితుం డైనయతని నాపోవక చూచుచు శంకరుండు
వీని కీవిభవంబునకు ననాయాసంబున నమరవిరోధినాశంబు గావించుటకు వల
యు నని తలంచి భూతమయం బగుమహాసైన్యంబు సమర్పించె నప్పు డింద్రాది
బృందారకులు నిజబలసందోహంబులతో నాబర్హివాహనుఁ బరివేష్టించిరి శం
ఖభేరీపణవగోముఖప్రముఖతూర్యంబులు దిక్కులు పిక్కటిల్లఁ జెలంగె నట్లు
మహతి యగుదేవసేనకుఁ బతి యై యమ్మహాసేనుండు సురముఖ్యులఁ జూచి
మీ కెవ్వరినేనియుం జంపను జెఱుపను వలసియున్నది యట్టిబల్లిదంపుఁబగఱిం
బరిమార్చెదనని వరం బిచ్చిన వారలు బహుప్రమోదంబు నొందిరి సేన
యార్చినఁ ద్రిలోకంబులు నాదమయంబు లయ్యె నవ్విధంబున విశాఖుని
నుత్తమపదస్థునిఁ గావించి విరించి వైకుంఠశ్రీకంఠులు నిజేచ్ఛఁ జనిరి పదంపడి
యగ్గురవుండు దేవతలు దారకాసురునివలన నలంగి యునికి యెఱింగి. 185

క. బలయుతముగ నడచిన న,బ్బలియుండు ననేకదైత్యబలములతో న

గ్గలిక నెదురు నడచెను ద,ద్బలయుగమున కక్కజంపుభండన మయ్యెన్. 186

కుమారస్వామి తారకాసురుం జంపి దేవతలకు ముదంబు నేయుట.

వ. అట్టియెడ. 187

క. తనదోరలుఁ దాను దారక, దనుజేంద్రుఁడు గార్తికేయుఁ డాఁకిన నమృతా
శనగణసమ్మదసంపా,దనుఁ డగుచును శక్తి యతఁడు ధరియించె నృపా. 188

వ. అమ్మహనీయసాధనంబున ననేకకోటిశక్తు లుద్భవించి నానాదానవప్రకరంబుల బడలువడం జేసి యుల్కాసహస్రంబుల పిడుగులతండంబుల మ్రోఁతచందం బున విరావం బొవహిల్ల నది ప్రయోగించి యమ్మహాత్ముండు మహిషత్రిపాద భృతోదరు లనుదనుజసేనాపతులం బొలియింప నిలింపసైన్యంబులు సంరం భంబున దైత్యబలంబులం దెగటార్చె నక్కుమారుండు ప్రయోగింప నాశక్తి పగతురం బిలుకుమార్చి క్రమ్మఱఁ గరతలంబునకు వచ్చు చుండె నత్తారకుం డట్లు దమవారు సమసిన సక్రోధుం డై యగ్గుహునిఁ గిట్టి బెట్టిదం బగునతనిశక్త్యస్త్రంబులతాఁకునం బడియె నిట్లు జయంబు సేకొని యక్కార్తికేయుం డు వెలింగె విబుధులు ప్రమోదంబు నొందిరి పదంపడి. 189

క. బలికొడుకు బాణుఁ డనియెడు, బలవదసురవల్లభుండు బాధించు నమ
ర్త్యులఁ గ్రౌంచపర్వతాశ్రయ,బలిష్ఠుఁ డయి జగము లెల్ల భయముం బొందన్. 191

వ. దాని విని యమ్మహాసేనుండు.

మ. కడిమిం బోయి మహోగ్రశక్తినిహతిం గ్రౌంచంబు భేదించి యొ
క్కుడుగర్వంబున వచ్చి మార్కొనిన రక్షోనాథుఁ దత్సైన్యముం
గడువేగంబున రూపుమాపి మునిసంఘంబుల్ ప్రశంసింపఁ బె
ల్లడరఁగ నిర్జరదుందుభిధ్వనులు పుష్పాసార మొప్పారఁగన్. 192

వ. త్రిభువనానందకరుం డై విజయవిభవాతిశయంబున నొప్పె ని ట్లఖిలలోక సంభావనీయం బగుషణ్ముఖచరితంబు లాకర్ణించి కృతార్థుండవై తి కౌరవాన్వ యపావనయాబలదేవువృత్తాంతంబుకొఱంత వినుమతం డత్తీర్థంబునఁ బ్రతి ష్ఠితుం డైనకుమారునకుఁ బ్రదక్షిణప్రణామంబు లాచరించి యందలిపెద్దలు కుమారాభిషేకంబు సెప్పఁజెవులపండువు సేసి. 193

ఆ. అగ్నితీర్థమునకు నరిగె నయ్యెడఁ దొల్లి, యగ్ని డాఁగియున్న నమరు లచటి
కేఁగుదెంచి కాంచి రిద్ధశమీగర్భ, లీనుఁ డైనయతని మానవేంద్ర. 194

వ. భృగుశాపంబునం బ్రాపించుసర్వభక్షకత్వంబునకుఁ జాలక దొలంగినయగ్ని దేవు నట్లు గని బ్రహ్మాదిదేవత లమ్మునివచనం బమోఘుంబు గావున నీవు సర్వ భక్షణుం డయ్యు మాలో నగ్రపూజ్యుండ వని యొడంబఱిచి నిజస్థానంబుల కుం జనునప్పు డత్తీర్థంబు పరమపావనఁ బని తజ్జలంబులఁ గృతస్నాను లై రి

యందుండి యాసీరి కాబేరతీర్థంబునకుం జనియె నది కుబేరుండు దపంబు సేసి ధనాధిపత్యంబు మొద లైనవరంబుల్లు వడసినచో టయ్యెడ గదలి యతండు.

ప్రభావతి యనుమునికన్యకమహిమాఖివర్ణనము.

సీ. బదరిపాచననామ పరమతీర్థమునకుఁ జనియె భరద్వాజతనయ తొల్లి
యచటఁ బ్రభావతి యనునది యింద్రుండు పతిగాఁగఁ గోరి తపంబు సేయ
సతఁడు వసిష్ఠునాకృతి దాల్చి వచ్చిన నయ్యింతి యర్ఘ్యపాద్యాదు-లిచ్చి
భక్తితోఁ జేరి మత్ప్రాణ శక్రున కిచ్చు దాన నప్పానిక మానఁ గాని
తే. వలయుపనిఁ బంపుఁ డన్న నవ్వాలయ నమ్మ
హత్తుఁ డది యట్ల యగుఁ గాని యతివ వీనిఁ
బక్వములు సేయు మని కొన్ని బదరిఫలము
లానితంబినిచే నిచ్చి యవ్వల నుండ. 196

వ. అదియును గృతస్నానయుఁ గలితధౌతపరిధానయు నై ప్రాయి నగ్ని రాఁజఁ బెట్టి యాఫలంబులు జలంబులతోడఁ గూడ నెక్కించి వండుచుండ నవి పాకం బునకు రాకయుండ వెండియుఁ దనసవరించినకాష్ఠంబులు గ్రమంబున నిడి యనలంబు ప్రబలంబు సేయఁ గాష్ఠంబులు సమనేఁ గాని యారేఁగుఁబండ్లు రియ వయ్యెఁ గాష్ఠంబులు గలయెడకుం బోయి తెచ్చునంత కగ్ని యాతెనేని దుష్పాకం బగు నని యామగువ తనకా లింధనంబుగా నిడి పాకంబు సేయఁ గనుంగొని పాకశాసనుం డచ్చెరు వొంది ప్రత్యక్షుం బై శుభాంగి నీదునిష్ఠా తిశయంబునకు మెచ్చితి భవదభిమతం బిచ్చితి నీతనుఖ విడిచి త్రిదివమ్మునకు రమ్ము సర్వపాపహరం బై యీతీర్థంబు లోకత్రయప్రఖ్యాతం బయ్యెడు మని యె నమ్మహాభాగయు నానుమనోవిభునకు మనోరమ యై వెలసె నట్టిబదరిపా చనంబుననుండి. 197

ఆ. ఇంద్రతీర్థమునకు నేఁగె నాబలభద్రుఁ, డచట నూఱు క్రతువు లాచరించి
యనిమిషేశ్వరుండు గనియె శతక్రతుఁ, డనుప్రసిద్ధితోడ నతులపదము. 198

వ. అచ్చోటు గదలి హలాయుధుండు రామతీర్థంబునకుం బోయెఁ బలుమాఱు రాజుల నెల్లను బొరిగొని పరశురాముం డతృప్తుం డై ప్రాయశ్చిత్తంబుగా నయ్యెడఁ గశ్యపునుపదర్శనంబున రాజసూయంబులు నశ్వమేధంబులు వాజపే యంబులు ననేకంబు లొనర్చి యమ్మునీంద్రునకు దక్షిణ సమస్తక్షోణియు నొ సంగె నందుండి యయ్యేకకుండలుండు యామునంబునకుం జనియె నది వరు ణుండు రాజసూయంబులు సేసినప ట్టయ్యభ్వరంబునవసానంబున దేవాసురు లకు సకలభూతసంక్షయకరం బగుచున్న సంగరంబు ప్రవర్తించె 199

ఆ. అచటు గదలి యాతఁ డాదిత్యతీర్థసం, సేవనమున కరిగె ద్వీవిశాల
యందుఁ గ్రతు వొనర్చి యాదిత్యుఁ డుజ్జ్వల, జ్యోతిషాధిపత్యశోభి యయ్యె.

వ. ద్వైపాయనుండును శుకుండును గృష్ణుండును జైమినియు మఱియును దేవలజై
గీషవ్యాదు లగునైష్ఠికు లనేకు లయ్యెడ నద్భుతయోగసిద్ధిం బొందిరి. 201

తే. అచటనుండి సారస్వత మనువసిష్ఠ, తీర్థమున కేఁగె నాబలదేవుఁ డధిప
యందుఁ దొల్లి నిష్ఠాతిశయంబుమై ద,ధీచి యనునుని నియమంబు లాచరించె.

వ. ఆనియమాచరణంబునకు నింద్రుండు శంకించి తదిష్ణుకరణంబునకు నలంబుస
యనునప్సరోవనితం బుత్తేంచినఁ దదీయదర్శనంబున నమ్మునివీర్యంబు స్ఖలించిన
దాని సరస్వతి గర్భంబుగా ధరియించి పుత్రుం గాంచి తపస్వీజనగోష్ఠి నున్న
యత్తపోధనుకడకుఁ దెచ్చి వీఁడు నీకొడుకు భవత్తేజంబు వృథ వోనీక యేను
వహించి కాంచితి వీనిం గైకొను మనిన నతండు వాని నెత్తికొని యాలింగనం
బును మూర్ధఘ్రాణంబును జేసి యాసరిద్వర నాలోకించి నీవు బ్రహ్మసరస్సున
జనియించితి పుణ్యనదులయందు మేటి వని సంస్తుతించి నీజలంబులం దర్ప
ణంబు నేసిన విశ్వేదేవతలుఁ బితరులు గంధర్వులుఁ దృప్తు లౌదు రని యను
గ్రహించి యిక్కుమారుండు నీపేర సారస్వతుం డనంబరఁగుఁ బదంపడి పండ్రె
ండ్లనావృష్టి యైన నయ్యాపదఁ బొంద కుండఁ బెక్కుండ్రమునుల రక్షించి
వేదాధ్యయనంబులు నేయించు నని చెప్పి యొప్పగించిన సరస్వతి ప్రీత యై
తనయుం గొని చనియె నాకాలంబున. 203

క. అమరులకు నసురులకుఁ గల,హము గలిగిన బలవిరోధి యాయుధనికురుం
బము సవరించుమహోద్యో,గమునఁ బ్రవర్తించె వీరకౌతుక మలరన్. 204

వ. అట్లుద్యోగించి. 205

చ. జగములు నెందునుం బడయఁ జాల కతండు దధీచియస్థులం
దగియెడునాయుధంబు లగుఁ దత్పరతం జని వేఁడ నాతఁ డి
చ్చు గురుతరాక్షయోజ్జ్వలయశోనిరతుం డని పంపఁగా నిలిం
పగణము వోయి వేఁడిన నృపాలక యిచ్చె నతండు ప్రీతితోన్. 206

వ. ఇచ్చి యతం డవ్యయలోకంబున కరిగె నమరవరుండును దదస్థుల వజ్రా
యుధంబు నొనర్చి పేర్చె నంత నాసారస్వతుండు ద్వాదశవార్షికం బగున
నావృష్టిదురితంబునఁ దన్నుం జేరి పిన్న యనక విద్యావిశేషకలితం బైనగౌర
వంబున శిష్యత్వంబు భజియించినయట్టివదివేవురు మునుల సరస్వతీప్రభావ
జనితం బగునన్నంబున రక్షించుచు వేదంబుఁ జదివించె నాసారస్వతతీర్థంబున
నుండి యాసంకర్షణుండు వృద్ధకన్యాశ్రమంబునకుం బోయె నయ్యెడ గర్గవంశ
వర్యుం డగుఖని యనుతపోధనుండు. 207

తే. పరమతపమున నొకకన్యఁ బడసి పెంచి, దివమునకు నేఁగె నది తపస్నిరతఁ బూని
పతి వరింపంగ నొల్లక బ్రహ్మచర్య, మున వెలింగి యయ్యాశ్రమమున వసించె.

వ. పదంపడి యత్యంతవృద్ధ యై పరలోకగమనంబు గోరె నప్పుడు యదృచ్ఛాసన్ని

హితుం డైననారదుం డక్కన్యక కిట్లనియె. 209

క. వినుపాణిగ్రహణము సే,యనివనితకుఁ బుణ్యలోక మప్రాప్యము గా
వున నేయుపాయమున నై,ననుఁ దగియెడువరు వరింపు నలినదళాక్షీ. 210

ఆ. అనిన నిజతపంబునర్థంబు లంచంబు, గాఁగ నిచ్చి యదియు గాలవాత్మ
జుని వరించె నతఁడు సుదతితో సమయంబు, పలికికొనియె ధరణిపాలవర్య. 211

వ. సమయంబు నేకరాత్రసహవాససమ్మతికలితం బట్లు పాణిగ్రహణసంస్కారవతి
యై యావృద్ధకన్యక వైపయోగంబున నారాత్రి మనోహరయౌవనయుఁ బర
మానులేపనమాల్యాంబరభూషణాభిరామయు నయ్యె నమ్మునియుఁ బ్రీతుండై
యన్నాతిసంగతి నన్నిసి గడపెఁ బ్రభాతంబున నన్నితంబిని యతని కిట్లనియె. 212

తే. ఒక్కరేయి నీపాల నాయునికి గాఁగఁ, బలికికొన్నార మది నెల్లె నలఘుచరిత
పోయి వచ్చెద ననిదివంబునకుఁ బోవ, నుత్సహించె నమ్మునిమది నుమ్మలింప. 213

వ. ఇట్లుత్సహించి యిత్తీరంబున దేవఋషిపితృతర్పణపరుం డై యొక్కనాఁ డుప
వసించినవాఁడు పంచాశద్వత్సరపరిపూరణీయం బగునైష్ఠికబ్రహ్మచర్యఫలంబు
వడయువాఁ డని పలికి తనువు విడిచి దివంబున కరిగెఁ గురువంశోత్తమా య
య్యెడ నారేవతీపతి శల్యుండు రణంబునఁ బాండవులచేత నిహతుండగుట విని
వగచుచు నచ్చటికిఁ జేరువ యగుశమంతపంచకంబునకుం జని యందులమునులఁ
గురుక్షేత్రవిశేషంబు లడిగిన వార లతనికి నది ప్రజాపతియుత్తరవేది యనియు
ను సమస్తదేవతలు నందు వరిష్ఠంబు లగుసత్రంబు లాచరించి రనియును దానిఁ
గురుం డనురాజు దున్నుటంజేసి దానికిఁ గురుక్షేత్రం బనునామంబు గలిగె న
నియు నెఱిఁగించిన నయ్యేకకుండలుం డాభూమీశ్వరుఁ డేమిప్రయోజనంబు
నకు దున్నె ననుటయు నాతపోధను లిట్లనిరి. 214

◄ కురుక్షేత్రప్రభావాభివర్ణనము. ►

సీ. ఇందుఁ బుట్టినజను లెల్లను దుదిఁ ద్రిదివంబున కరుగంగ వలయు నని మ
నంబునఁ గోరి యన్నరపతి దున్నంగ నింద్రుఁడు సనుదెంచి యేల యిచటఁ
దునియెద వనిన నమ్మనుజాధిపతి తనకోర్కి సెప్పిన గేలిగొనుచుఁ జనియెఁ
బలుమఱు నద్దేవపతి వచ్చి వెండియు నుల్లసమాడుచు నుండు [1]నతని

ఆ. నతఁడు నిష్ఠ గుంద కనిశంబు దున్నంగ, వరముఁ బ్రీతి నొసఁగువాఁడు గాఁగ
నమరు లెఱుఁగ నిశ్చయము సేసి యాశక్రు, డచటి కేగుదెంచి యతనితోడ.

వ. ఈపుణ్యక్షేత్రంబున నిరాహారు లై దేహంబు విడిచినవారలకును నిందు సమ
రంబు సేసి సమ్యక్ప్రకారంబున మృతిఁ బొందినసమస్తజంతువులకును సురలోక
ప్రాప్తి గలిగెడు మని వల్కి [2]నిజస్థానంబునకుం జనియె నట్లు చను చుండి
యాశతమఖుఁడు సుభావనాతిశయంబున.

---

1 నతఁడుఁ, దనదునిష్ఠ. 2 దివికిం జనియె.

క. గాలిఁ గురుక్షేత్రంబున, ధూలి తనువ్వుఁ జెంది నరునిదుష్కర్మములం
దోలి యతనికి ధరిత్రిం, దూలి [1]మధురలీల మై నతులగతి యొసఁగున్. 217

వ. అని నిర్దేశించినఁ గురునృపాలుండును గృతకృత్యుం డై సంతోషించె ననిచెప్పుటయు నా ప్రలంబవైరి ప్రమోదభరితుం డగుచు మెలంగి యశ్వత్థమధూకామ్రబిల్వాదిభూరుహోపశోభితం బైననిజపూర్వాశ్రమంబుఁ గనుంగొనియది యొవ్వరియాశ్రమం బని యడిగిన నమ్మును లియ్యెడఁ దొల్లి విష్ణుదేవుండు దపంబుసేసినచోటు మఱియు శాండిల్యప్రభృతు లిందు యోగసిద్ధిం బొందిరని నవిని యయ్యాశ్రమంబుఁ గొనియాడి తత్పదేశంబున బహిఃపరివారంబునెల్ల వీడుకొల్పి యొక్కపుణ్యాచలం బెక్కి దానితటంబున సమస్థలంబున మునిజనసహితంబుగ నాసీనుం డయ్యె నాసమయంబున నిచ్చటికి జటాముండలకలితుండును గుశచీరచ్ఛాయాసుందరుండును గలహప్రియుండును నగునారదుండు హేమదండంబును మణికమండలువును గచ్ఛపవీణయుం బొలుపుమిగుల నేతెంచిన నెల్లవారలుం బ్రత్యుత్థానప్రణామంబు లాచరించి సుఖోపవిష్టుం జేసి పరివేష్టించి రాదేవమునిం గొల్చియుండి యబ్బలదేవుండు. 218

క. కురువృత్తాంతం బడిగినఁ, గర మేర్పడఁ జెప్పె నతఁడు గాంగేయుండున్
గురుఁడును గర్ణుఁడు శల్యుఁడు, వరుస ననిం దెగుట కౌరవక్షితినాథా. 219

వ. మఱియును మృతు లైననృపకుమారాదియోధవీరులం జెప్పి పదునెనిమిదివసంబులఁ జెల్లినసంగరంబు తెఱంగును సంక్షేపరూపంబునఁ దెలియఁ బలికి దుర్యోధనసైన్యం బంతయు సమయుటయు నందుఁ గృపాశ్వత్థామకృతవర్మలు బ్రదికిపోవుటయు నన్నరపాలుఁ డోడి పాఱి దైపాయనహ్రదంబు సొచ్చి జలంబుల సంస్తంభించి డాఁగుటయు నది పాండవు లెఱింగి సపరివారంబుగఁ జనుదెంచి యమ్మడువ్వుఁ జుట్టుముట్టి బెట్టిదంపుమాట లాడుటయు దానం గనలి యమ్మనుజవరుండు మడువు వెడలి వచ్చుటయు నెఱింగించి బిరుదుమగ లగుపగతురు పెక్కండ్రు పొదివికొని యుండం గురుపతియు నుక్కు దక్కక యున్నవాఁ డద్దండితనంబుఁ జూచిన మెత్తు వీ వని యుగ్గడించి. 220

చ. అతనికి భీమసేనునకు నాహవ మయ్యెడు నొంటిమై మహా
ద్భుతబలశౌర్య[2]ధైర్యములఁ బొల్చుభవత్ప్రియశిష్యులక్ సుశీతులఁ గనుంగొనం దలఁపు చిత్తమునక్ మొలతెంచునేనిఁ బొమ్మతులగదాకృతోజ్జ్వలవిహార ముదారనిరూఢి నొప్పెడున్. 221

వ. అనిన విని యమ్మునీంద్రునిం దక్కటిమునులను వీడ్కొని యచలంబు డిగ్గి యభ్యంతరపరిజనంబుల నిజపురంబున కనిచి యన్నీలాంబరుం డరదంబు సమీపంబునకుఁ జని సరస్వతి నాలోకించి.

---

1 యమరలీలమై 2 ధుర్యులనఁ,

చ. అరయఁగ మేటిపుణ్యనదులందు సరస్వతి సౌఖ్యసంపదల్
నరులకుఁ గల్గు నిజ్జగమునం బరలోకమునందు నీసరి
ద్వర నొకనాఁడు సేరినను వాసవముఖ్యసమస్తదేవతా
వరులును నిందు మేల్ వడయవత్తురు సంస్మృతి సాలు సిద్ధికిన్. 223

తే. అనుచుఁ బలుమాఱు చూచుచు నధికభక్తి
మోడ్పుఁగేలు శిరంబున మోపికొనుచుఁ
బుణ్యతమనిజమూర్తి హిమోర్వి మెఱయ
నమ్మురారాతిపూర్వజుఁ డరద మెక్కి. 224

వ. అతిత్వరితగమనంబున ద్వైపాయనహ్రదంబునకుఁ జనుదెంచె నయ్యెడ. 225

తే. ధర్మపుత్రాదులును సుయోధనుఁడు నతని
గన్నతెఱఁ గాంబికేయుండు విన్నతెఱఁగు
నధిప మును చెప్పినాఁడ న ట్లన్న రేంద్ర
కుంజరుఁడు విని యి ట్లను సంజయునకు. 226

పాండవమురోధనులు ద్వైపాయనహ్రదంబు విడిచి పొలికలనికిఁ బోవుట.

క. బలభద్రుఁడు సనుదెంచిన, నలఘుగదాస్ఫురితభుజసహాయత్వసము
జ్జ్వలుఁ డగుమత్పుత్రునకుం, దెలివి మిగులకున్నె రణము తెఱఁ గెట్లయ్యెన్.

క. అనుటయు నతఁ డి ట్లను న,జ్జనపతికి హలాయుధుండు సనుదెంచిన నె
మ్మనము దెలివొందెమూఁపులు, దనరె మొగం బలరె నీదుతనయున కధిపా.

వ. ఇట్లు ప్రీతుం డై యాతండు ధర్మనందనుం జూచి శమంతపంచకంబు ప్రజా
పతియుత్తరవేది యనఁ బ్రసిద్ధం బైనపుణ్యస్థలం బయ్యెడం బ్రథనంబున నిధ
నంబు నొందినవారికి సద్గతి యగుట ధ్రువం బని విందు మెప్పటిపొలికలనికిం
బోవుద మనిన నతం డాద్వైపాయనహ్రదం బాసీమలోనిది గామి యెఱుంగుం
గావున నమ్మాట కియ్యకొని తదభిముఖుండై పోవ నాదురోధనుండును గదా
కలనంబున నంసపీఠంబు పొలుపార మత్తగజేంద్రయానంబున నమరప్రస్తు
యమానుం డగుచుఁ జన శంఖభేరీప్రముఖతూర్యస్వనంబులు నెలంగె నిట్లు
పాండవపరివృతుం డై యచటికి నికొడుకు నడచి యమర్షసముజ్జ్వలుం డై.

క. నిలిచిన సకలజనులు నెడ, గలసి బలసి నిలిచి రపుడు గదయుఁ బసిఁడిగ
త్తళము మెఱయ నతనియెదురఁ, జెలువొందె బకారి హేమశిఖరియుఁబోలెన్.

చ కనుఁగొని దర్పనుంధరము గా నతఁ డి ట్లనుఁ బాండవాగ్రజ
న్మునకు వడిం బెనంగఁగ ననుం బవనాత్మజుఁ జూచు వేడ్క ని
జ్జనతతి యంతకంత కిటు సందడి గాఁ దనయిచ్చఁ గ్రమ్ముదెం
చునొ యుపవేశనిశ్చలతఁ జూచిన మే లఖిలప్రియంబుగన్. 231

వ. అని భూపాలుర నెల్ల నాలోకించినం బాంచాలాదు లగునయ్యందఱును ధర్మ
నందనుండు గూర్చుండ నియోగించి బలదేవవాసుదేవసహితంబుగఁ దాను
నాసీనుం డయ్యె నమ్మహీనాథమండలఁబున సితప్రభుం డైనయన్నీలాంబరుండు

తారకామధ్యవర్తి యై మెఱయుమృగాంకు ననుకరించె నట్టియొడ భీమసేనుండు
ను దుర్యోధనుండును. 232

సీ. ఆభీలగర్జనశోభితదేహు లై యుద్భటవృషములయొప్పుఁ దాల్చి
రోషమహావిషభీషణవదను లై చండోరగంబులచంద మొంది
మదసముజ్జృంభితమండితాకారు లై భద్రద్విపంబులపగిదిఁ బొల్చి
చారుగదాశృంగసందీప్తమూర్తు లై మహితపర్వతములమాడ్కి మెఱసి
ఆ. వాసుదేవయుగము వరుణద్వయంబు వై,శ్రవణయుగ్మకంబు రామయమము
వోలె దర్శనీయలీల వహించి యం,భోధియుగళ మనఁగఁ బొంగు మిగిలి. 233

వ. ఒండొరులం జూచుచుఁ బరస్పరహృదయవిదారణంబు లగు
దారుణభాషణంబు లెసఁగ శుంభదవష్టంభంబునం బొలిచి నిలిచి రనిన విని
యాంబికేయుండు. 234

క. తనుఁ బదునొకఁ డక్షౌహిణు, లనూనవిభవమునఁ గొలువ నఖిలనృపులుఁ బం
చినపని సేయ నెగడునా,తనయుం డేకాకియుం బదాతియు నయ్యెన్. 235

తే. సకలధరణికి నాథుఁ డై సంపదలకు, నెల్ల భాజన మగుకారవేంద్రుఁ డనద
తనము దోఁపంగ గదఁ జేతఁ గొని వినిశ్చ,యమునఁబోరికి నమరెనే యక్కటకట. 236

వ. ఏమనం గలదు సంజయా దైవంబ నేర్చుం గాక యని పనివి యూరకుండె
ని ట్లున్న యవ్మానవపతికి సూతసూనుం డిట్లనియె. 237

క. నీసుతుఁడు సమరవిజయో,ల్లాసంబున నంగకంబులం బొం గారం
గా సుస్వరమున నాకుం,తీసూనునిఁ బిలిచె నుద్ధతిం రణములకున్. 238

వ. అయ్యవసరంబున. 239

క. ఉర్వీవలయము వడఁకెను, బర్వము గాకయును రాహు భానునిఁ బట్టుం
బర్వతము లురిలె వఱిళలు, సర్వదిశల నఱచె నభము శర్కర గురిసెన్. 240

వ. మఱియు నిర్ఘాతపాతప్రభృతిమహోత్పాతంబులు గలిగె వాని నెల్ల నను
సంధించి గంధవహానందనుండు గాంధారీనందనుం జూపి ధర్మనందనున కి
ట్లనియె. 241

సీ. అశ్రమంబున గెల్వ నగు నాకుఁ జూపటు గొనియాడఁ బోరాడి కూల్చి తొడలు
పొడిసేసి యిన్నిచుఁ బొలియింతు మద్గదాదండసముద్దండతావిభూతి
యవధరింపుము వీనియాయువు దెగటాతె నిక్కులపాంసను నిట్టు లేను
గదిసియుఁ గ్రమ్మఱఁ గరిపురంబునకుఁ బోనిత్తునే ధృతరాష్ట్రుఁ డింక వగలఁ
ఆ. బొగులువాఁడు గాక పోడిమిఁ బోనుండు, వాఁడె వీఁడు మనల వాలి పఱుపఁ
దొల్లి పడినపాటు లెల్ల వెలారింతు, నధిప నీమనమున హర్ష మెసఁగ. 242

వ. అని పలికి దుర్యోధనాభిముఖుం డై. 243

క. నెఱి మాలి వీరి నీతఁడు, పఱిచినపాటులకుఁ దగినఫల మగు నని యి

త్తెఱఁగునకు నియ్యకొని చూ,పటు వొగడఁగ నిన్ను నిపుడ పడవైచుటకున్.
తే. అమరి యున్నాఁడ నాబారి కగ్గ మైతి, పడుదుగా కింక నీకు నెక్కుడకుఁ బోవ
పచ్చు ననవుడు నిది యేల పెచ్చుపెరుఁగి, యూల మెడనేసి యనిలజ ప్రేలె దిట్లు.
వ. అని కురువిభుండు వెండియు ని ట్లనియె. 246
క. పలుకుల వెఱపించెద వా, కొలఁదియె దుర్యోధనుం డచుంబితబాహా
బలుఁ డిదె యవలీల నినుం, బొలియించెడిఁ బలుకు లుడిగి పోకాదు ధృతిన్.
శా. ప్యూహాభావము సూచి-న [1]న్నసదుగా నూహించెదో భీమ మ -
ద్బాహాచండిమసారదుర్గమగదాదండంబు దృష్యద్భవ -
ద్దేహోల్లాసము నెట్టు దీనదశకుం దేనోపునో చూడుమీ
యూహా పుట్టెడు లాఁతిచూపటికు హాహా పుట్టు మీవారికిన్. 248
ఉ. నా కెదురై పినాకియుఁ బినాకము వట్టక యుద్ధతిఁ గదా
భీకరవృత్తి చూపుటకుఁ బేర్చిన నెక్కుడు వేర్చి చీరికిం
గైకొన కే పడంచి భుజగర్వసమున్నతి నిర్వహింతు నీ
కేకడ డాఁగ వచ్చు గద నేనని సేయుటకుం గడంగినన్. 249
వ. అని మఱియును. 250
క. గడఁ గయ్య మెన్నఁడొకొ చే,యుదు భీమునితోడ ననుచు నుల్లంబునఁ గో
రుదు నెప్పుడు నిప్పుడు నా, కది యొదవెఁ విధికృతిం గృతార్థుఁడ నైతిన్. 251
వ. నీ విట చక్క నయి రమ్ము. 252
చ. అన విని యెల్లవారు భవదాత్మజు మెచ్చి నుతించి రయ్యశో
ధనుఁ డరివీరు లట్లు ప్రథితంబుగఁ దఁ బొగడం బ్రమోది యై
వినుచుఁ బ్రవర్ధితం బయినవీరగుణంబున నుల్లసిల్లె నా
తనిపయి భీముఁ డుద్యతగదాస్ఫురణ నడచెఁ నరేశ్వరా. 253
వ. అప్పుడు కుంజరబృంహితంబులును హయహేషలునుం జెలంగె నిట్లు తనమీఁద
నడచువడముడిం జూచి నీకొడు కదల్చుచు గదాసముల్లాసంబు భాసమానం
బుగ వీఁక నెదుర్కొని తాఁకిన. 254

భీమసేనదుర్యోధనులగదాయుద్ధము.

సీ. చండగదాపరస్పరఘట్టనంబుల మింటఁ బెల్లడరెడుమంటగములఁ
బరమఘోరము లగుపదతాడనంబుల నొలయువసుంధరాచలనములను
నుద్భటక్రోధసముద్రేకములఁ జూడ్కు లఁ దుల్లసిల్లెడునరుణరుచుల
దారుణధ్వను లగుతర్జనలీలలఁ బరఁగుపర్వతగుహాప్రతిరవముల
తే. ననిమిషులదృష్టు లిటుమిట్లు గొనఁగ భుజగ
పతియుఁ గూర్మంబు సంకటపడఁగఁ దరణి

---

1 న్నసదుగా,

కిరణములు వెల్కఁ బొఱి దిక్కరులు బెదర
నొప్పె నత్తోలితాకు మహోగ్ర మగుచు. 255

వ. ఇట్లు తలపడి మండలప్రచారవిధప్రకారంబులం బుడమికిం జిత్రగదాసారణ బహుభంగుల నింగికిం గ్రొత్తయొ ప్పొలయం దమలావ్రను వేగంబును నేర్పును దర్పంబును జూపఱకు వెఱఁగుఁ బుట్టింప నంతకంతకు నెక్కు డగు మదంబులం బొదలెడు బాహుదండంబుల బలనైపుణంబు లగ్గింపం బేర్చుబీ రంబుల నొండొరులసంరంభంబుల సరకుగొనక యక్కురుపాండవపుంగవులు జంభవాసవులచందంబునం బెనంగినం బలుదెఱంగు లైనగదాప్రహతులం దునియలుఁ బఱియలుఁ దుమ్ములై సీసకంబులు కత్తళంబులు ధరాతలంబు నం దొఱంగె నట్టియెడ. 256

మ. ఒకది క్కుద్ధతిఁ బూన్చి యొండుదెస వ్రేయుఁ మేను వంచించి వ్రే తకుఁ దప్పఁ వడివ్రేయు నొడ్డనమునం దప్పించి వేగంబు గుం దక నొప్పించుఁ జలం బెలర్పఁగ గదాదండంబు దూలించుఁ బాం డుకుమారుం డుఱి కట్లు కౌరవవిభుండుం గేలి సల్పుం దగన్. 257

వ. మఱియును శిక్షావిశేషంబులు వెలయ నుల్లసిల్లి. 258

మ. గదతోడఁ గద చుట్టి రాఁ దిగుచుచుఁ గం డొప్ప లంఘించి మా
ఱుదెసల్ గైకొనుచుం గడంగి పలుమాఱుం దాఁకుచుం బాయుచుం
బదబాహాకటిమధ్యవక్షముల సంభావ్యత్వరాచిత్రతో
న్మదనానాగతరేఖలఁ మెఱయు భీమత్వత్సుతుల్ దీప్తు లై. 259

ఉ. తప్పినయప్డ వ్రేటు దముఁ దాఁకినయప్పు డనేకభంగు లై
యొప్పులు బల్పులుఁ మెఱయ నుల్లములఁ సకలాంగకంబులం
[1]గప్పఁ దలిర్చుకోపములఁ గ్రమ్మెడురక్తములఁ సురవ్రజం
బప్పటి కప్డ వింత యగునచ్చెరు వొందఁగఁ బోరి రేపునన్. 260

వ. అసమయంబున. 261

సీ. వితతవీరాగ్రహావేశాదిదర్పితచిత్తు లై యొండొరు నొత్తరించు
నుగ్రమహోద్ధతి నుద్భటాటోపతీవ్రము లగుసమరవిభ్రమము లంగ
సంగతంబులు గాఁగ జయవాంఛ నాత్మరక్షణములవలనినైపుణము లెడలు
టయు ననర్గళనిరూఢప్రహారంబు లందంద [2]బెట్టిరువురయందు సూడు
తే. పడఁగఁ దాఁకిన శోణితప్రసరణంబు, నిరతిశయ మైన వెడ సోలి నిలిచి గదలు
వామకరములనూఁదియు వారు మగుడఁ, బోరి కెలయుట నిర్భరాద్భుతముసేసె. 262

వ. ఇట్లు ధైర్యధురోత్సాహంబులం బొదలి. 263

శా. రౌద్రోల్లాసము మూర్తిసంకలనఘోరం బై పొరిం బేర్చె నా

---

1 గప్పు దలిర్చు. 2 బెట్టిరువురు సందు సూడు.

నుద్రిక్తం బగునూత్నరక్తమున మగ్నోన్మగ్నతం బొల్చి త
ర్జద్రూపోగ్రగదాయుగంబు విసరత్సంధ్యాంబుదద్వంద్వభా
స్వద్రేఖాలలితంబు చెన్నువడసెఁ వారిద్ధఱుం బోరఁగన్. 264

క. సుర లచ్చెరువును మెచ్చును, బిరికొనుచిత్తములతోడఁ బెద్దయుఁ బ్రొద్ద
య్యిరువుర గెలుపోటమి తెఱుఁ, గరసి నిరూపింప నేరఁ రెవరి నరేంద్రా. 265

తే. అప్పు డప్పుడ తలపడినట్టు లప్పు, డేచి విలసిల్లు మేనులయొల్లిచెలువు
గలయఁ బూచిననడ మ్రోదువులఁదలంపఁ,బట్టుగా నొప్పె నధిప నీపట్టిదోయి.

వ. ఇవ్విధంబున నొండొరులకు వట్రపడక యమ్మేటిమగలు సాటోపసంరంభం
బులం బెనంగి రందు గాంధారీనందనుండు వలపలించి చుట్టుకొని రా నది
సరకుసేయక బకవైరి దాపలించి తిరిగినం బెరిఁగినయీరసంబున నుల్లసి
తుం డై యాభూవల్లభుం డతనిబరియెముక లగల వ్రేసిన నవ్వీరుం డక్కో-
రవపతికరంబుతో నగ్గద బీఱువోవ వ్రేయం బాయక మగుడం బూన్చి
సారించినం దోరంపుమొఱుంగు లెసంగం జెలంగుశబ్దంబులు నింగి ముట్ట బె
ట్టిదంబు గఁ దా వెరవునం దిరిగి యుద్ధరణీశుండు శిరస్తాడనంబు సేసెఁ జేసినం
గాంతేయుండు గంపింపమి యక్కజం బై యుండె నంత నగ్గలం బగునలుక
నవ్వాడముడి పుడమిఁ దోనివెడఁదయురం బుపలక్షించి లాఘవ ఘోరంబుగ
గదాదండంబు ద్రిప్పి వైవ నాతం డది మేనినుసులునం దప్పింప నది యిల
చలింపం బడిన నన్నుసులు తెఱపిన యుఱికి యద్భుతవేగుం డగునవ్వాయు
పుత్రుండు గద పుచ్చుకొని తిరుగుసందున దుర్యోధనుండు తదీయవక్షఃస్థలం
బు దారుణప్రహారంబున నొప్పించిన నతండు పాండవపాంచాలురచిత్తంబులు
దూలసోలియు నాలోనన తెలివొంది బలవిక్రమంబులు మెఱయ నమ్మేదినీపతి
పార్శ్వభాగంబు బెట్టడిచిన మ్రోఁకరిలంబడియును వీఁక చెడక యెగసి య
జ్జగతిపతి తన్ను నగుచు నార్చుపగతురు సిగ్గువడ నగ్గలికసొంపు పొంపిరివోవఁ
బవనతనయుఫాలకర్ణమధ్యప్రదేశంబు పటుప్రహతిం బగిల్చిన నొల్లంబోయి శీ
ఘ్రంబునం దేఱి యమ్మహాబలనందనుండు గండతలంబునం దొరుఁగునెత్తు రను
మదంబున మత్తకరి ననుకరించుచుఁ దుండంబుచందంబునం జెలు వొందుగద
యల్లార్చి పేర్చి వ్రేటుగొనిన మెడకెలను దాఁకి నీకొడుకు మహోపవనపతితం
బగుసాలంబుపోలికిం గూలినం గని ధర్మపుత్రప్రముఖులు ప్రమోదంబు నొం
దిరి గ్రక్కున లేచి కాలాకారుం డై ధాత్రీనాథుఁడు చిత్రభ్రమణంబుల
వెగడుపఱిచి పలువ్రేటుల నొప్పించినం గిమ్మీరవైరి వసుధం ద్రెళ్లుటయు నది
సాపుగాఁ గొని యక్కురుసింహుండు సింహానాదంబు సేయ నవ్వాయుసుతుండు
సావమి యొఱిఁగి యాభూపతివెనంగుభంగియుఁ గనుంగొని మెచ్చి సురప్రకరం
బులు పుష్పవర్షంబు గురియం బరులకు భయం బొలసె నంతం దెలిసి భీమ

నుం డుద్వృత్తలోచనుం డై వీరావష్టంభంబునం బొలిచె నప్పుడు సాత్యకి ధృష్టద్యుమ్ననకులసహదేవు లే మేమి యని సుయోధను సంగ్రామంబునకుం బిలిచిన విని యావృకోదరుండు వారల వల దని వారించి విగతఖేదుం డగుచు నాకేళుండు నముచిం దాఁకిన తెఱంగున రారాజుం దలపడి బహుచిత్రగతు లం జరింపం జూచి సవ్యసాచి జనార్దనున కిట్లనియె. 267

—శ్రీకృష్ణుఁ డర్జునుతో భీమదుర్యోధనులతారతమ్యంబు చెప్పుట.—

క. భీమని సుయోధనునిసం, గ్రామంబు తెఱంగుఁ జూడఁ గా నెవ్వరియం
[1]దేమే నధికతఁ దోఁచెడి, నీమది నున్నట్లు చెప్పు నీరజనాభా. 268

చ. అన విని శౌరి యిట్లనియె నర్జునతోడ గురూపదేశసం
జనితసమన్వయంబు సదృశంబ తలంపఁగ నిద్దఱందుఁ బా
వనిమెయి లావు పెద్ద కురువల్లభుఁ డారయఁ గౌశలంబు పెం
పున నధికుండు దత్పరతఁ బూని [2]శ్రమం బధికంబు సేయుటన్. 269

ఆ. లావు [3]గలిగి మొక్కలమ్మునఁ గీచకా, రాతి సొచ్చి ధార్తరాష్ట్రు వెరవు
వలన నొచ్చుచున్న వాఁడు గావున ధర్మ, సంగరమున నరిది జయము గొనుట.

వ. అన్యాయంబునం జంపువాఁ డింతియ మాయలు గలపగఱి మాయాప్రకా
రంబులం బరివార్చుటయ తగు నింద్రనివృత్రవధవ్యాపారంబు వినమె
జూదంబునప్పు డనిలసుతుండు సుయోధనుతోడలు విఱుగ నడుచువాఁడ నని
ప్రతిన వట్టినవాఁ డది యట్లుండె గదాయుద్ధంబు నాభికి దిగువ యైనశరీర
భాగంబు నొప్పించుట ధర్మంబుగా దది యయుండుమాఁ [4]గండడఁచి మఱి పరిభవ
రూపంబుగ నూరుభంగంబుసేసి ప్రతిజ్ఞ నెఱపువాఁ డిది తలంపునం బెట్టక
పెనంగెనేని ధర్మనందనునకు వైన్యంబు దెచ్చు నట్లగుటఁ బూనికిపేర నూరు
లు భంజించి వధియించుట తప్ప నొం డుపాయంబు లేదు ధర్మనందనునివలన
మనకు భయం బావహిల్లె నెట్లనిన భీష్మద్రోణప్రముఖబలవదరాతులం బొలియిం
చుటంజేసి జయంబును యశంబునుం జేకుఱి యున్నయెడ నవి సందిగ్ధంబు లై
నయట్లు గా నొకని జయించి సామ్రాజ్యంబు గొను మని దుర్యోధనుతోడం
బలికి యతనితోడ గదాసమరంబునకు భీమసేనుం జొనిపె నింతనిర్బుద్ధి యగునె
హతబంధుమిత్రపరివారుం డై రాజ్యంబునం దాస విడిచి మడువు సొచ్చిన
వాని వెదకి వెలార్చి యొక్కటికయ్యంబునకుఁ బిలుతురే పదుమూఁడుపత్సరం
బులు మత్సరాధికుం డగునగ్గాంధారేయుండు భీము జయించుట కయిగడ
[5]పరిశ్రమం బొచరించె నూర్ధ్వతిర్యగ్గతిసముల్లాసంబున మెఱయుచున్నవాఁ డీ
భీమునకుం బెద్దకాలం బేని శ్రమంబు లే దిమ్మహాభాగుండు ధర్మంబు దొఱంగి

---

1 దేమెయి నధికతఁ దోఁచెను. 2 శ్రవం. 3 గలిమి. 4 గదసారించి పరిభవ. 5 పరిశ్రవం.

యైన నిక్కులపాంసనునిం బిలుకుమార్వ కున్న నింక నించుకసేపునకుఁ దాన తె
గుఁ దెగిన మీకు నెల్ల నిప్పాపాత్ముండు రాజగుట కోర్వవచ్చునే యనుటయు.

క. విని క్రీడి యప్పుడు మారుత,తనయుఁడు దనుఁ జూడ నూరుతలము కరతలం
బున నప్పళించె నతఁడును, గనికొనియెను సన్న యగుటఁ గౌరవముఖ్యా. 272

వ. కనికొని యధర్మం బైన నూరుభంగంబు సేయు మని కృష్ణానుమతి
జ్ఞుండు వనిచె నాకు నొండుమెయి నెట్లునుం బగతుపాటు లేక తక్కినే
నవ్విధం బాచరింతున కాక యని మనంబున నిశ్చయించి వివిధగతులఁ జరి
యింపం గురుపతియు బాహుచిత్రప్రచారంబుల నుల్లసిల్లఁ దత్సంగ్రామం
బామిషార్థిగరుడద్వయసమరంబున దర్శనీయం బై యుండె నట్టియెడ. 273

ఆ. పాండురాజసుతుఁడు పటుతరోల్లాసి యై, వైచుటయును ధరణివల్లభుండు
[1]తొలఁగ దాఁటె రయముదలకొనిగదఁబుచ్చి,కొనియె నాబకాంతకుండు నుటికి.

దుర్యోధనుఁడు భీముగదాదండమునఁ దొడలు విఱిగి పడుట.

క. ఆలోనం గురుధరణీ,పాలుఁ [2]డడరి వ్రేయుటయును బవనసుతునిమై
సోలె నది గానఁ డాపతి, కేలీవిభ్రమము దోఁపఁ గ్రేళ్లుటికె నృపా. 275

చ. ఉటికినఁ దేటి పై కుటికి యుగ్రత భీముఁడు వ్రేయ నవ్విభుం
డుటిక మహాద్భుతస్ఫురణ నూర్ధ్వపరిభ్రమణంబు సేసినం
దెటిపి యతండు గాంచి సముదీర్ణరయంబున వైచెఁ బెన్దొడల్
విటిగి నగాగ్ర ముద్భటపవిత్రహతిం బడుచాడ్పునం బడన్. 276

వ. అప్పుడు మహోల్కాపాతంబులును బొంసుమాంసరక్తవర్షంబులును వికృ
తంబు లగుకరితురగబృంహిత హేషా ఘోషంబులును మఱియు ననేకోత్పా
తంబులును గలిగిన నట్లు కౌరవపతి వడుటకు నుబ్బునం బొదలినపాంచాలురుం
బాండవులు నుద్విగ్నచిత్తు లైరి వియత్తలం బంతయు నొక్క మ్రోఁతగా
నగ్గదాయుద్ధవిశేషంబు లగ్గించుచు సురగరుడఖచరాదులు నిజస్థానంబు
లకుం జని రిట్లు తనగదతాఁకునఁ దొడలు విటిగి సింగంబుచేతం గూలిన
గంధశుండాలంబుచందంబునం బడి యున్ననీకొడుకుం జేరం జని భీమసేనుండు.

తే. ఏకవస్త్రఁ బొంచాలి నట్లీడ్చి తేరఁ
బనిచి సభలోనఁ బఱిచినపాపఫలము
ననుభవింపుము దుష్టాత్మ యనుచు వామ
చరణమున బెట్టిదము గాఁగ శిరము దన్నె. 278

వ. తన్ని యలుక మలుగక యతనియాననం బాలోకించి. 279

క. పసు లని యార్చుచు మము ను,ల్లస మాడినధర్మహీనులను నృపధర్మం
బెసఁగఁగ [3]నే మిదె యిప్పుడు, పసు లని యా ర్చెదము మగుడ బంధుద్రోహీ.

---

1 తొలఁగ దాఁటె రయము దళుకొత్త గద. 2 డు గదవ్రే. 3 నే మిచ్చట నిఁక, పసు లని.

క. వినుమేను [1]కల్లసారెలు, గొని కపటపునెత్తమాడుకుశలతఁ గాదో
ప్పనివారు నే పడంచుట, ఘనబాహుస్ఫీరకేళిఁ గాని దురాత్మా. 281

వ. అని పలికి పెలుచ నవ్వి ధర్మనందనగోవిందపాంచాలప్రకరపార్థసాత్యకినకుల
సహదేవుల నాలోకించి. 282

ఆ. శంక లేక కడఁగి సభ కట్లు పాంచాలి, నంట రానిదాని నొంటిచీర
తోన యున్నసాధ్వి వేనలి వట్టి యీఁడ్పించి నతనిఁ జూడుఁ డంచుఁ బొదలి. 283

వ. పాంచాలి నేసినతపంబు పెంపున నీశోభనంబు సమకూఁతె ననిన విని వారు
ప్రమోదంబు నొంద మిక్కిలి సంతసంబునం దేలి యక్కురుఘుస్మరుండు
నర్తించుచెన్ను దోఁపఁ జెలంగి. 284

చ. మును మము గొడ్డువోయి రని ముష్కరతం జెడనాడినట్టిదు
ర్జనుల ననిం గడంగి ధృతరాష్ట్రతనూజుల బంధువర్గమి
త్రనికరసైన్యకోటిసహితంబుగఁ గీటడఁగింపఁ గంటి మిం
క నమరలోక మైన నరకం బయినఁ సరి నూకు నారయన్. 285

క. అని గదఁ జేకొని నృపనీ,తనయునిమెడ వట్టి యదిమి తల గ్రమ్మఱఁ ద
న్నినఁ గని మును దన్నుట నె,మ్మన మెరియుతదగ్రజుం డమర్షముతోడన్. 286

వ. హర్షావేశలఘుచారిత్రుం డగునమ్మారుతపుత్రున కిట్లనియె. 287

చ. తల యది యేల తన్నెద వధర్మము నొందుట కాత్మ రోయఁగా
వలవదె రాజరా జనుజవర్గముఁ దక్కినబంధుకోటియుం
గలపరివారముం దెగిన గౌరవ మేదకఁ బోరి సంగర
స్థలమునఁ బడ్డ నీతులువచందముచేత జనంబు మెచ్చునే. 288

క. మును లోకము ధర్మపరుం, డనఁ బరఁగినవాఁడ విట్టు లనుచితకృత్యం
బునకుఁ జనఁ దగునె దీనం, గనియెడుఫల మేమి దూష్యగర్వం బేలా. 289

వ. అని దూతి దుర్యోధనుం జూచి బాష్పాకులలోచనుం డై. 290

సీ. విధి ప్రతికూలుఁ డై వేరంబు పుట్టించి మాకు నీవును మేము నీకు నలిగి
యితరేతరద్రోహమతిఁ దెగి యింతలు సేయుట గావించె నీ యధర్మ
పరతయు లోభంబు బాల్యంబు మదమును నిన్ను నింతకు దెచ్చె నీకతమున
నాకు బాంధవకులనాశంబు వాటిల్లె ధృతరాష్ట్రకోడండ్రు తీవ్రశోక
తే. కారి యయినవైధవ్యంబు కారణముగ
నన్ను నిందింతు రనువచనములు మొదలు
గాఁగ బహువిలాపంబులఁ గరుణ మీవ
ల్లి దురపిల్లె నుల్లంబు దల్లడిల్ల. 291

వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె. 292

---

1 కల్లసాళ్లం.

చ. అనిలసుతుం డధర్మమున నమ్మెయిఁ గౌరవమేదినీశ్వరుం
దనయెదురఁ వధింపఁగ గదాసమరాఖిలధర్మవేది నాఁ
జనినహలాయుధుండు గని సంజయ యే మని పల్కె నంత వాఁ
డనుజులకుఁ మఱందులకు నట్టియెడ న్మోగమోడ నేర్చునే. 293

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మనుజేంద్రున కప్డు రోహిణీ
తనయుఁడు కోపవేగమునఁ దామ్రముఖుం డయి లేచి బాహు లే
త్తి నృపతులార చూచితిరె తెల్లముగా బకవైరివిక్రమం
బున తెఱఁ గిట్టివాని మనభూములఁ గంటిమె యెన్నఁ డేనియున్. 294

వ. గదాయుద్ధంబున నాభికి దిగువ యగుశరీరభాగంబు నొప్పించుట ధర్మంబు గా
దనుశాస్త్రోక్తి వినమె వీఁడు విచ్చలవిడిఁ దెంపు నేసె నని పలుకునమ్మహాత్ముని
మనంబున రోషానలంబు సముత్థితం బగుటయు నప్పుడు. 295

క. నిజరథముమీఁదిహలమును, భుజశిఖరమునం దమర్చి భూమి యద్రువ వా
యుజుదెసకు నడచె సుభ్భట, గజరిపుచంక్రమణరేఖ గతియం దొలయన్. 296

శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు చేయుట.

వ. దానికిం బవమానసూనుండు సోదరభుజబలనిజబలంబు లేకముఖత్వంబున
నెప్పుడుం గలుగుమనోబలంబువలనం జలింప కుండె నట్టియెడ వేగంబ విన
యవనతుం డగుచు నచ్యుతుం డడ్డంబు సొచ్చి దీర్ఘవృత్తపీనంబు లగుబాహు
వుల హలాయుధుఁ బట్టి కైలాసశైలంబు గదిసినయంజనమహీధరంబుమాడ్కి-
నొప్పి యనూనస్వరంబున నతని కి ట్లనియె. 297

క. తనవృద్ధియు మిత్రునివ,ర్ధనమును దత్సుఖసమృద్ధి ప్రబలుటయును శ
త్రునిదెస నిన్నియుఁ దెడుటయు, ననుషడ్విధములను దన్ను నతిశుభ మొందున్.

వ. ఏతత్ప్రకారంబు విపరీతం బగుట యొప్ప దట్లు గావున మిత్రునకుం గీడు వాటిల్లి
నెడ నేర్పు గలుగునేని మైత్రిపరుం డయినపౌరుషశాలి యది శమింపం జేయు
సత్యపరాక్రము లగుపాండవులు మనకుఁ బరమమిత్రులు విశేషించి మన
మేన త్తకొడుకు లనీతిపరులచేతం బరిభవింపంబడినవారు గావున వీరల కభ్యుద
యంబు గలిగించుట నీకుం గర్తవ్యంబు. 299

తే. ప్రతిన నెఱపుట నృపులకుఁ బరమధర్మ
మగుట మనమునఁ జర్చింపు మనిలసుతుఁడు
గద సుయోధనుతొడలు భగ్నములు సేయు
వాఁడు గా సభఁ బూనినవాఁడు గాఁడె. 300

వ. అట్లు గాక మైత్రేయమహాముని శాపంబున దుర్యోధనుతొడలు భీమసేనుగదా
ఘాతంబున భగ్నంబులు గాఁగలయవి య్యై యుండె నిప్పు డట్లయ్యెం గావున

దీన దోషంబు దోఁపదు క్రోధం బుపసంహరింపుము కుంతీనందనులయభివృద్ధి
మనకు సమృద్ధిఁ జేయు ననిన నతనికి హలాయుధుం డి ట్లనియె. 301

తే. ఓపి ధర్మార్థకామంబు లొకటి నొకటి, నాశ మొందింప కుండంగ నడపవలయుఁ
గాక ధర్మంబు సెడ నర్థకామములను,గోరుపురుషుండు నిందకుఁ గుదురుగాఁడె.

క. మునిశాపంబును బ్రతినయు, ననిచెప్పితి గలుగుఁ గాక యని విను ధర్మం
బునవానికి నెఱపక యి, ట్లనిలసుతుఁడు గలఁచె గాదె యన్నెఱి యొల్లన్. 303

చ. అన విని కృష్ణుఁ డిట్టు లను నాతనికిఁ నిను నిజ్జగంబు ధ
ర్మనిరతమానసుండు మృదురత్వనిరూఢుఁడు రోషదూరుఁ డం
చనిశము సంస్తుతించును మహోత్త యడంపుము క్రోధ మీతఁడుం
దనదుప్రతిజ్ఞ కై రిపు గదాహతుఁ జేసె నధర్మ మే లగున్. 304

వ. అదియును నిలిచి మార్కొన్నయప్పుడును నడచు నెడనుగాదు పొడవెగసి పైకు
తీకినఁ దన్నుం గాచికొనుటయుం బ్రతిన నెఱపుటయును గారణముగా దొర
కొనిన నాభికి దిగువ గదా యని యుడిగి చూవ వచ్చునే గద నూరుభంగంబు
సేయుదు ననుభీమసేనుపూనికి పదుమూఁడువత్సరంబులేని [1]వేఁచినయది
యక్కులపాంసనుం డేల తలంప కుండె మఱచెనేనిం జెడుఁ గాక మన కేమి
కలియుగంబుచొరవ యాసన్నం బయ్యె నివ్విధంబులు ధర్మంబు లై చెల్ల
కుండునే యట్లుం గాక పుట్టినంతనుండియుం గపటంబున నపకారంబులు సేయు
చున్నవీనిఁ గపటప్రకారంబునఁ బడవైచుట ధర్మహాని యై తోఁపదు వీఁడు
పాండవయాదవవంశవర్ధనుం డగుసుభద్రానందనుం దెగటార్చినతెఱం గెఱుం
గమే యనిన నాబలదేవుండు బలుమొగంబుతో నిట్టిచెనఁటిగెలుపు గెలిచిన
భీముండు వొగడు వడయుం గాక రణధర్మంబు దప్పక పెనంగినట్టిధర్మాత్ముం
డైనదురోధనున కుత్తమలోకం బయ్యెడు మనుచు నతనికిం జెప్పి రథాధి
రూఢుం డై పాండవేయపాంచాలయదుప్రవరులు చిన్నంబోవ నిజపురంబున
కరిగెఁ దదనంతరంబ వాసుదేవుండు ధర్మపుత్రు నాలోకించునెడ నతండు
దీనాననంబుతోడ మానసంబు విషాదంబు నొంద నూర కున్న నారాయణుం
డతని కి ట్లనియె. 305

ఆ. బంధునాశకుండు పాపాత్ముఁ డీసుయో,ధనుఁడు వీని సమరధరణిఁ గూల్చి
శిరము దన్నె భీముఁ డరయంగ నది యధ,ర్మంబె నీకు నేల మఱుఁగఁ జెపుమ.

వ. తలఁ దన్నువాఁడ ననుప్రతిజ్ఞయుఁ గీచకాశాతికిం గలదు గాదె యనిన విని
కుంతీనందనుండు దేవకీనందనున కి ట్లనియె. 307

క. కురుకులము పొలియుటకు మది, యెఱియంగా నున్ననాకు నితఁ డీరాజ్ఞ
శిర ముఱిక తన్ని యిమ్మెయిఁ, బరిభవ మొందింప వగపు పాటిల కున్నే. 308

---

1 వూఁచినయది.

తే. ఇతఁడు వఱిచినపాటులు హృదయకీలి,తంబు లై భీమసేనుండు తగవు మాలె
నేమి సేయంగవచ్చుఁ బోనిమ్ము పుణ్య,పాపచింత యిం కేటికిఁ బద్మనాభ. 309

వ. అనుటయు నట్లు కాక దీని నింత గొనియాడ నేల యని యతండు భీమసేనపక్ష
పాతంబున నతనిచింత గీటునంబుచ్చె వివ్వచ్చుండు నెఱియం బ్రియం బందని
డెందంబుతోఁ గీడు మే లాడక యూర కుండె నమాయతి మోదం బెసఁగ
మోడ్పుఁగేలు ఫాలతలంబున మోపికొనుచు నుత్పల్లంబు లగులోచనంబుల
నొప్పి నిజాగ్రజుం జేరఁ జని యి ట్లనియె. 310

చ. పరిభవకారి యైనకులపాంసనుఁ డాహవభూమిఁ గూలేఁ ద
త్పరమతి వైరముం బెనిచి పాపవినిశ్చయకారకత్వని
ష్ఠురు లగుదుస్సనేనుఁడును సూతసుతుండును సౌబలుండుఁ ద్రుం
గి రితనికంటె మున్ను మహీకిం బతి వీవ భరింపు మున్నతిన్. 311

వ. అనిన విని ధర్మతనయుం డతని కి ట్లనియె. 312

క. హరితలఁపు గూడఁ గురుపతిఁ, బరిమార్చితి ప్రతినతోడఁ బగ దీర్చితి నీ
కరయంగ దైవబలవి, స్ఫురితభుజాబలము లింత చొప్పడి యున్నే. 313

వ. అని సంభావించె ననిన విని యాంబికేయుండు సంజయు నుద్దేశించి. 314

తే. అట్లు వడియున్నయక్కౌరవాధినాథుఁ, జూచి పాండుతనూజులు సోమకులును
నేమి సేసిరి నా కది యెఱుఁగఁ జెప్పు, మనుడు నతఁ డిట్టులనియె నవ్వసుజపతికి.

వ. దేవా యేమి సెప్పుదుఁ బొండవులును బొంచాలురుం దక్కటిభూపతులునుం
గృష్ణసహితంబు గా నుబ్బునం బొంగి చీరలు వీచువారును విండులు విసరు
వారును గుణధ్వని సేయువారును శంఖంబు లొత్తువారును భేరీపణవాదులు
మ్రోయించువారును బెలుచ నార్చువారును నయి పేర్చినం బృథివికి వ్రేఁ
గగున ట్లుండె నిత్తెఱంగునం జెలంగి మారుతిసూరెలం జేరి యి ట్లనిరి. 316

మ. గదనే ర్పెక్కుడు గల్గుదర్పమునుఁ డీకౌరవ్యరాజన్యుఁ డు
న్మదలీలం బయి నట్లు బి ట్టుతికిన న్వించించి పో కిట్లు నే
యుదె నీవాటునఁ బెన్దొడల్ విఱిగి వీఁ డుర్విం బడెఁ మాకు నొ
ప్పు దలిర్పం బులకాంకురంబు లెసఁగం బో విప్పుడుం జూడుమీ. 317

ఆ. పరులచేతఁ గాని పని యైనవృత్రవ,ధంబుఁ బోనియరివధంబు నిర్వ
హించి యున్ననిన్ను నే మింద్రుఁ గొనియాడు, నమరులట్ల పొగడెదము సెలంగి.

క. అవమానంబులు సేసిన, యవినీతుల దుస్సనేనుఁ డాదిగఁ గలవా
రి వధించి యడుగు పగతుని, యవుదల నిడి తింతవార లవనిం గలరే. 319

వ. అని మఱియు ననేకప్రకారంబులం బ్రశంసించిరి భీముచేసినగదాసమర
ధర్మవిరోధంబు లాఁతిరాజులమనంబుల నుండునో యని శంకించి కృష్ణుం
డెల్లరాజులం గలయం గనుంగొని యి ట్లనియె. 320

ఉ. చక్కటి లేనియాలమునఁ జంపె ననఁ వల దీదురాత్మకుం
డక్కటికంబు లేక సతి నంతలు సేసిననుం గృపారతిం
దక్కక తండ్రిపా లడిగె ధర్మజుఁ డన్నెటి నేయఁ డయ్యె వీఁ
డుక్కిరుఁ డిట్టిచావునకు యుక్తుఁ డగుం దలపోసి చూడఁగన్. 321

క. విదురాదులు సెప్పఁగ ను,న్నదుఁ డై యీఁడయ్యెఁ దగినమాత్రయు భూసం
పద వీఁడు పాండవుల కిది, యది యగునె బకారి ప్రతిన కగ్గం బైనన్. 322

ఆ. నేలఁ గూలి ప్రాను వోలె ని ట్లున్నయి, ప్పాపకర్ము గుఱిచి పాడి తెఱఁగు
తేటవడఁగ మాట లాట దా నేల మీ, రెక్కుఁ డరదముల మహీశులార.

వ. అని యిట్లు పుండరీకాక్షుండు దన్ను నాక్షేపించుట యాకర్ణించి కౌరవేశ్వ
రుండు గోపాయత్తచిత్తుం డై పిఱుందు మోవ లేచి చేతుల భూతలం బూఁది
కొని బొమముడితోడిచూడ్కి యతనిపయిం బఱపె నప్పు డపరభాగంబు
విఱుగ వ్రేటు వడి యలిగి తలయెత్తి చూచుమహానాగంబుచందంబు దోఁచె
నట్లు ప్రాణాంతకరణం బైనవేదనాభరంబు దలంపక కూర్చుండి ము న్నాకృ
ష్ణుండు జిష్ణుతోడ సంభాషించుటయు నతం డూరుతలంబుఁ గరపుటంబున
నప్పళించుటయు వెడవెడ గనుటం జేసి భీమువాటునం దొడలు విఱిగి పడినప్పు
డప్పటిబుడిబుడిమాటలు నాసన్నయు దీనికిం గాకేమి యని యూహించి చేయు
నది లేక యవుడు గఱచుచున్నవాఁ డగుట నగ్గోపాలదేవుతో ని ట్లనిరి. 324

తొడలు విఱిగిపడినదుర్యోధనుఁడు కృష్ణు నాక్షేపించుట.

సీ కంసదాసునిపుత్ర కావున నీదురాచారంబుఁ గృపయు లజ్జయును లేక
ప్రేలెదు నీవు సెప్పినఁ బార్థుచేసినసన్న గైకొని గదాసంగరంబు
పాడి దొఱంగి యిప్పాపకర్ముఁడు వైచెఁ గాక చక్కటితోడికయ్య మైన
లీల మిమ్మందఱి నేలపాలుగఁ జేయనే శిఖండి గడంగి యేసె ననఁగ

తే. నర్జునుఁడు శాంతనవుఁ గూల్చునట్లు చేసి
తస్త్రగురుచావునకుఁ బొండవాగ్రజన్మ
బొంకు మని పంచి తరదంబు పుడమిఁ గ్రుంగఁ
గర్ణుఁ జంపించి తే మనఁ గలదు నిన్ను. 325

క. భూరిశ్రవుఁ డొక్కనితోఁ, బోరఁగ నేయించి తట్లు పొడిచించకటి నం
హోరహితు సైంధవుని నరు, బారిపఱిచి తిట్టినీకుఁ బల్కులు సనునే. 326

క. నను భీష్ము గురుని సూతసు,తుని భూరిశ్రవు జయద్రథుం జక్కటి ద
ప్పనియనిఁ గొల్పుచ్చుఁగ వ,చ్చునె నీకుం గపటశూర సుచరితదూరా. 327

వ. అనిన విని యచ్యుతుం డతని నవలోకించి నీవు భీముని బాలునిఁ బాములం
గఱపించియు విషం బిడియు నీటం ద్రోచియుం బలుమూఁకలుం జంపఁ దెగితివి
గొంతియుఁ గొడుకు లేవురును నిద్రించుసమయంబున జతుగృహంబు దహించి

తివి ధర్మోత్తరచిత్రుం డగునజాతశత్రుసంపదలఁ గపటద్యూతంబున నప
హరించి తంతఁ దనివిం బోక యాజ్ఞసేని నేకవస్త్ర రజస్వలం గొలువు
లోపల భంగపెట్టి తాప్రొద్ద నిన్ను నిట్టిదురవస్థకుఁ దేరం దగి యుండ
నట్లు పోయి సమయంబు నడపి నీచేసినసకలదుష్కృతంబులు సహించిన
యిప్పాండవాగ్రజుండు వనుప నేను బుడమిపా లడుగ వచ్చిన నీ నేరవైతి నీనే
రమి ని ష్టైతి భవదీయం బగులోభంబునం బాపనిశ్చయంబున మదంబున
శాంతచిత్తు లగుశాంతనవద్రోణులకుం బ్రాణహాని వాటిల్లె వినుము ద్రుప
దునితపోయజ్ఞప్రభావంబుల నదియ పనిగా జనియించినశిఖండిధృష్టద్యుమ్ను
లాభీష్మగురులమరణంబులకుం గారణంబులు గాక తక్కుదురే పెక్కండ్ర
తోడం బోరి డస్సినసాత్యకిం జంపువాఁ డైనభూరిశ్రవుం జంప కుందుమే
యనేకప్రౌఢయోధు లొక్కరుని బాలు సౌభద్రం బొదివి చంపినం
బూనినపూనిక నిఖిలోపాయంబుల నెఱుపక పుణ్యాత్మ యైనపాంచాలి నర
ణ్యంబునం బరిభవించినపాపాత్ముని సైంధవుని బ్రదికి పో విడిచి యర్జునుం
డగ్నిం బ్రవేశించునే యిన్నీతిపరులచరిత్రంబులు నిర్మలంబులు ఘోషయాత్ర
నిన్ను గంధర్వులు పట్టుకొని పోవునప్పుడు నీవా రెల్లం బాఱిన నర్జునుండు
నిన్ను విడిపించుట యెఱుంగవే గాంగేయకుంభజకర్ణాశ్వత్థామకృపు లుద్దామ
సమగ్రసైన్యంబులతోడ నడవ నీవు విరటునిగోవులం బట్టికొని పోవుచోట
మీ రందఱుఁ దనసమ్మోహనాస్త్రంబున మూర్ఛితు లైన సమయంబున
నర్జునుండు నిన్నుం గాచుట యెఱుంగ రాదె నీ వాపాదించిన పాపంబుల కెల్ల
మూలం బైనకర్ణునరదంబు ధరణిం గ్రుంగినఁ గవ్వడి వాని నేయ కేల కాచి
కొని యుండు నుండె నేనియు భూసురశాపంబున నశ్త్రినరథంబునకు నిష్కృతి
గలుగునే కావున నన్నీచు సమయించుట సముచితంబు యుధిష్ఠిరుండు శౌల్యం
బెగటార్చినతెఱం గొప్పు నొప్ప దని యుగ్గడింపక మేలు సేసితి పాండునందనులు
పుట్టినంతనుండి నేఁడు దుదిగా నీయెడ ధర్మవిరోధం బాచరింపరు కురుకులంబు
నకు గుద్దలి గొని దుర్ధ్యూతంబు నీవ తోడరితి దాన నింతలు వుట్టెఁ బవనతన
యుండు వట్టినప్రతిన యెఱుంగవె గద నూరుభంగంబు సేయుదు నని పలికి
పిడికిటం బొడుచునే యవియెల్లను వృథాజల్పంబు లూరకుండు మనుటయు నజ్జన
నాథుండు జనార్దనున కిట్లనియె. 328

చ. చదివితి నెల్లవేదములు జన్నము లొప్పఁగ జేసితిఁ గామా
స్పద మగువృత్తిఁ బొల్చి నరపాలకు లెల్లను గొల్వఁ గంటి దు
ర్మదరిపుగాఢగర్వపరిమర్దనకేళి యొనర్చితిం దగం
దుది నని మిత్రబాంధవులతోఁ ద్రిదివంబున కేఁగు టొప్పదే. 329

వ. నీకుం జూడ నెట్టివాఁడ నైనను నా కేమి మీరింకఁ బశ్చాత్తాపదుఃఖితు లగుచు నుందురు గాక యనియె నప్పు డతనిపైఁ బుష్పవర్షంబులు గురిసె దేవదుందు భులు మొరసె దిశలు దెలివొందె మృదుసమీరణంబు సుగంధి యై వీతెంచె నంతయు ననుసంధించి యక్కొంతేయులు దారు ధర్మంబు దొఱంగి గాంగేయ ద్రోణకర్ణశల్యదుర్యోధనాదుల వధించుట యత్తఱిం గ్రొత్త యై తోఁచినఁ జిత్తంబుల వగయు లజ్జయు మిగులం బొడమి మొగంబులఁ దోఁప విన్నన్నై యున్నం జూచి వెన్నుండు తత్సమీపంబునకుం జని వారలతో ని ట్లనియె.

సీ. గాంగేయగురుకర్ణకౌరవపతులఁ జక్కఁటి యనిఁ బరిమార్పఁ గాన మైతి
మని మీరు వగవకుఁ డద్దొర లుగ్రాస్త్రవేదులు ప్రస్ఫుటవిక్రమమున
నడరి వారల గెల్చు టరిది గావున నేను బహువిధోపాయముల్ వన్ని యిట్లు
దీర్చితిఁ గాక యత్తీవ్రపరాక్రము లలఁతులఁ బోదురే యట్లుఁ గాక
తే. వారి విధి యివ్విధమునఁ జావంగఁ జేసె, దైవఘటనలు దప్పింప మీవశంబె
సురలు దనుజుల గెల్చినచొప్పు లిట్ల, సంతసపుసమయంబున వంత లేల. 331

పాండవులు కృష్ణసాత్యకులతోఁ గౌరవశిబిరంబునకుం బోవుట.

వ. కృతకృత్యుల మైతిమి ప్రొద్దునుం జాల వ్రాలె సేనయు సైనికవరులును విశ్ర మింప వలయు బోదము లెం డనినఁ బాండవులు దెలివొందఁ బొంచాలురు నుం దక్కినభూపాలురునుం బ్రమోదంబు నొంది రప్పుడు కృష్ణుండు పాంచజ న్యంబు పూరించిన నర్జునుండు దేవదత్తంబును యుధిష్ఠిరుం డనంతవిజయం బును భీమసేనుండు పౌండ్రంబును నకులసహదేవులు సుఘోషమణిపుష్పకం బులును బూరించిరి సకలరథికోత్తములును దమతమశంఖంబు లొత్తిరి భేరీపణ వాదితూర్యంబులు మ్రోసె నాసముత్థితనినాదంబులు నింగి నిండె నిఖిలజనం బులుం బొండవేయులం బొగడునులివు దిక్కుల దీటుకొనియె ని ట్లుబ్బునం జెలం గుచు వార లందఱు నచ్చోటు గదలిరి కౌంతేయులుఁ గౌరవశిబిరంబునకుం జనిన సాత్యకి యనుగమనంబు సేసె ధృష్టద్యుమ్నప్రముఖు లైనద్రుపదజ్ఞాతు లును ద్రౌపదేయులునుం దక్కినధరణీశులును దమవిడిదలలం గాని విశ్రమంబు నకు వెరవు గా దని తలంచి తా రందుఁ బోయి నాఁటిరాత్రి నిలిచి రేపకడ గరి పురప్రయాణంబున కొదవం జనుచెంచువారుగా విన్నవించి ధర్మతనయు నను మతి వడసి సైన్యసమేతంబుగాఁ బోయి రట్లు వార లటు వోవ నప్పాండునం దనులు సని సంగీతప్రవర్తకసంఘంబులు విరిసి చనిన రిత్త యై యున్నరంగస్థలం బుచందంబునం బొడరి యున్నయాశిబిరంబుఁ బ్రవేశించి నీనందనునగరు సొచ్చిన నచ్చట నున్నపరిచారకులును దత్సహవాసులును మణికనకాదివస్తు సంచయాధ్యక్షులును నయ్యుధిష్ఠిరుం గాంచి యాదరణంబు వడసి రక్కుంతీ నందనులు రథంబులు డిగ్గునవసరంబున వాసుదేవుండు వాసవి నాలోకించి. 332

క. కవదొనలును గాండీవము, నవల నిడం బనుపు ముంద రరదము డిగు మే
[1]న విడప డిగియెద శుభకర, మవు నివ్విధ మట్లు సేయు మనుడు నతండున్.
తే. ధనువు తూణీరయుగళంబుఁ గొనుచు రథము
డిగుడు శౌరి పగ్గంబుల నొగల ముడిచి
డిగియెఁ గేతనకపియు భూతగణయుతము
గాఁ దొలంగె నత్తేరు తత్క్షణమ మండె. 334

అగ్నిదత్తం బైన యర్జునురథంబు గాలిపోవుట.

క. తురగంబులతోఁ గూడఁగ, నరదము సకలంబు నుజ్జ్వలానలశిఖలం
జురచురఁ బోయినఁ గని య,న్నరుఁ డచ్చెరువంది కృష్ణునకు నభిముఖుఁ డై. 335
వ. వినయంబుతోడ మోడ్పుఁగేలు ఫాలతలంబునఁ గదియించి వినతుం డై దేవా
యిట్టియాశ్చర్యంబుం గలదె యీరథంబు దగ్ధం బగుటకుఁ గారణం బేమి
నాకు వినం దగునేని యానతి మ్మనిన మురారాతి యతని కి ట్లనియె. 336
క. గురుకర్ణులయస్త్రాగ్నుల, నెరిసినయది మున్ను దీని నిటు గా కుండం
భరపడి రక్షించితి సం,గరము దెగినఁ దొలఁగి యిపుడు గాల విడిచితిన్. 337
వ. అని చెప్పి యప్పు డద్భుతరసమగ్ను లగు చున్నతక్కటిపాండవులం గనుం
గొని యలరుమొగంబున నలంతినవ్వు కాంతి దళుకొత్తఁ గొంతేయాగ్రజుం
గౌఁగిలించికొని యే నుపప్లావ్యంబునకు వచ్చి నిన్నుఁ గనిన నీవు నాకు మధు
పర్కం బిచ్చి వివ్వచ్చుఁ జూపి వీఁడు నీకు రక్షణీయుండు సుమీ యని యప్ప
గించి తేనును నియ్యకొంటి నట్ల నాసఖుండును సురక్షితుం డై వీరక్షయకరం
బగుమహాసంగరంబు భవద్బ్భనుజకులసహాదేవసహితంబుగ ని స్తరించి జయంబు
గైకొనియె నిట మీఁదం జేయ వలయుకార్యంబులు నడపు మనవుడు నతం
డచ్యుతున కి ట్లనియె. 338
తే. ద్రోణకర్ణదివ్యాస్త్రముల్ క్రూరభంగిఁ, గవియునప్పుడు మము నీవు గావకున్న
బ్రదుకు నెంతద వ్యధికశుభంబులకు భ,వత్ప్రసాదంబు గని కాదె వాసుదేవ. 339
వ. అని వెండియు. 340
క. మునిపతి కృష్ణద్వైపా,యనుఁడు ప్రబోధించె నన్ను నచ్యుతుఁ డేది
క్కడ నుండు నెమ్మి నాది,క్కడనకు జయము గల్గు ననియకుంఠితకరుణన్. 341
వ. అనుటయు మాధవుం డమ్మనుజేంద్రున కి ట్లనియె. 342
క. మనకుం గౌరవులకుఁ బదు, నెనిమిది యక్షౌహిణులు మహీశ్వర కల వ
ప్పెనుమొన లన్నిటిలో న,ర్జునునకుఁ బాటి యని యొక్కరునిఁ బేరొక్కనుమా.
తే. ఈశ్వరుఁడు క్రీడి కస్త్రంబు లిచ్చుచోట, మత్సముండవు గమ్మని వత్సలత్వ
గౌరవంబునఁ బల్కి నిక్కముగ నంత,వాఁడు గాఁడె నీతమ్ముఁడు వసుమతీశ.

---

1 ను విడప.

చ. కరుణ జనించి శాత్రవుల గాండివి సంపఁగ నొల్లఁ డయ్యె నేఁ
బరువడిఁ దెల్పి య్తైక్యపరిభావనిరూఢము గాఁగఁ జేసినం
దిర మయి పోరికిం గృతమతిఁ మఱి చొచ్చి సరిత్సుతాదుల
వెరవున గీ టడంచెఁ దనవిక్రమ మెందుఁ బ్రసిద్ధి కెక్కఁగన్. 345

క. అచ్చెరువు సంపుటకుఁ దన, యిచ్చఁ జొరక కేలి సలిపె నిన్నాళ్లును వి
వ్వచ్చుఁడు హిత మేఁ జెప్పినఁ, బొచ్చెము లే కంతరంగమున నిల్పెఁ దగన్.

క. ఏ నుపదేశించితి ననఁ, గా నొకపెం పెంచినాఁడు గాని తలంపఁ
మానవనాథ సురేశ్వర, సూనుఁడు నాయట్టివాఁడ చు మ్మేపనికిన్. 347

క. నిమిషార్ధంబునఁ బ్రై లో,క్యమును సురాసురయుతంబు గా నోర్చుం గో
పము పొడమినఁ గవ్వడి క,య్యమునం గురుబలము గెలుచు టరుదే తలఁపన్.

వ. అని పలికి నిట్లు సల్లాపసౌఖ్యం బనుభవించి వాహనమోచనం బొచరించిరి తతనంతరంబ కౌంతేయులు గమనీయాభరణంబులుం గనకరాసులును రత్న సంచయంబులు మొదలుగా మహానీయవస్తువిస్తారంబునం బ్రస్తుతిపాత్రం బైన నీపుత్రభాండాగారంబుఁ జేకొని నాఁడు పొలిగలనికిం బోవక యున్నరథరథ్య మాతంగతురంగంబులం జూచికొని దాసదాసీకుబ్జవామనగణంబులం గై కొని యధికప్రమదసమదచేష్టితంబుల నుల్లసిల్లిరి కొండొకనేపునకు శౌరి వార లతో ని ట్లనియె. 349

ఆ. వీడు పాడు గాన విశ్రాంతి కియ్యెడ, మనము మసలవద్దు మంగళార్థ
ముగ శుచిప్రదేశమున కేఁగి యచ్చోట, నుచితవర్తనముల నుండవలయు.

క. అని చెప్పి పాండునృపనం,దనులం దనతమ్మునిఁ ముదం బెసఁగఁగఁ దో
డ్కొని పోయెను వసుదేవుని, తనయుఁడు శిబిరంబు వెడలి ధరణీనాథా. 351

వ. ఇట్లు వోవునప్పుడు శౌరిసారథి యైనదారుకుండు మున్నెప్పుడును విడిదలం దమ తేరు నశ్వంబులనుం [1]బరికించి యుండెడువాఁడు బోయలు నీకొడుకు మడు వున డాఁగినయునికిఁ జెప్పిన నయ్యెడకు వచ్చుకౌంతేయులతో వీ డెల్ల నొక్క తలగా వెడలి వేడుకఁ జూడఁ జనుదేరఁ దాను నయ్యరదంబున శైబ్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబులం బూన్చికొని వచ్చుటంజేసి తా నప్పుడు కౌరవ శిబిరంబునకుఁ దోడన యరుగుదెంచెం గావున నొదవి సుకల్పితస్యందనుం డై యద్ధామోదరుదృష్టిపథంబు నిల్చి ధర్మనందనుండును దమ్ములును సాత్యకి యును సముచితవాహనంబులు దెప్పించుకొని యారోహణంబు సేయ నన్నా రాయణుండు నిజరథారూఢుం డై యత్తెఱంగునం బోయి. 352

తే. ఓఘవతి యనఁ బరఁగినయొక్కపుణ్య,తటిని చేరువఁ గల్గిన దానితీర

---

1 బరికల్పించి; బూన్చికొని.

భూమియం దర్భా మగుతలమున వసించి, రమ్మహాత్ములు చి త్తంబు లలర నధిప.

వ. అని యిట్లు సంజయుండు ధృతరాష్ట్రునకుఁ బాండవులవిజయంబు తెఱంగుఁ జె
ప్పె నని వైశంపాయనుండు. 354

క. జనమేజయునకు ని ట్లను, విను మప్పుడు ధర్మసుతుఁడు విష్ణునివదనం
బునఁ జూడ్కి నిలిపి కరిపుర,మునకుం బోవలయు నీకుఁ బురుషార్థనిధీ. 355

వ. అని ప్రార్థించె ననుటయు నమ్మనుజపతి యమ్మహీసురవరున కి ట్లనియె. 356

చ. అని ధృతరాష్ట్ర నందనుల నందఱి గీ టడఁగించి వేఁడి యా
యనకడ కచ్యుతుం బనుపునంతటి కార్యనిశేష మేమి గ
ల్లెనొ మునినాథ యానృపతికిఁ మది నాకు వినంగ వేడ్క పు
ట్టినయది యత్తెఱంగు ప్రకటింపు పరిస్ఫుటవాక్యసంపదన్. 357

వ. అనవుడు నాసంయమి యి ట్లనియె 358

ఉ. కౌరవముఖ్య ధర్మగతి గానితెఱంగునఁ గ్రీడి పంపఁగా
మారుతి గూల్చె న ట్లగుట మాన్యచరిత్రుఁడు ధర్మసూతి గాం
ధారి శపించు దీని విని త మ్మని యాత్మఁ దలంచి యిమ్మెయిం
గూరినభీతి నవ్వనితకుం దగుభంగి శమం బొనర్పఁగన్. 359

శ్రీకృష్ణుఁడు గాంధారి నూఱడింపఁ గరిపురంబునకుఁ బోవుట.

వ పనిచెం గాని ధృతరాష్ట్రు నుద్దేశించి కా దట యచ్యుతుం డరిగి యప్పటి కుచి
తం బగువిధంబునఁ గార్యంబు నడపె నాకర్ణింపు మట్లు దన్నుఁ బ్రార్థించిన న
ప్పురుషో త్తముండు పనితెఱం గడిగి బాండవాగ్రజుండు నెప్ప విని రథారూ
ఢుం డై యతిరయంబునఁ గరినగరంబున కరిగి మొగసాల నిలిచి యాంబికేయు
నకుఁ దనరాక యెఱిఁగించి పుచ్చి తగం జొచ్చి యంతకమున్న గాంధారీద్వితీ
యుం డై కొడుకులదెస వగలం బొగులు చున్నయమ్మహీకాంతునివలనికారు
ణ్యంబున నతనికడకుం జనుదెంచి యున్న కృష్ణద్వైపాయనమహాముని గని వి
నయసంభ్రమంబులు దలకొనఁ దత్పాదంబునకుఁ బ్రణమిల్లి యక్కురురాజు
నకు గాంధారరాజనందనకు నమస్కరించి కులపతిసన్నిధి యగుట నిలాతలం
బునం గనుఁగొన్న యజ్జననాథుసమీపంబున నాసీనుం డై. 360

ఆ. అన్నరేంద్రుపాణి యల్లన తనకరాబ్జమునఁ గీలుకొల్పి బహుళబాష్ప
కలితవదనుఁ డగుచు గళమున నెలుఁ గురి,యాడ వగచి యమ్ముగాంతకుండు.

వ. తత్ప్రదేశంబున నున్నకనకకలశజలంబుల ముఖప్రక్షాళనంబు సేసి యెలుంగు
నూలుకొనం జేసి యి ట్లనియె. 362

చ. అకట కులం బకారణము యంతయు నాశము నొందె నిట్టిదా
నికిఁ జొరనొల్ల రైరి మహనీయచరిత్రులు నాఁడు పాండవు
ల్సకలము నీ వెఱుంగుదు చలంబును నీసును దక్కి నన్ను సం

ధికి నిట రా నొనర్చుట మదిం దలపోయు మ దెట్టిశాంతియో. 363

వ. అని యంత నిలువక. 364

క. గెలువరె జూదము లెందును, గలదే తలఁ బట్టి పుణ్యకాంతఁ గొలువులో
పలి కీడ్చి తెచ్చి వలువల, నొలుచుట యే వానఁగ వచ్చు నుర్వీనాథా. 365

క. దానికి నొచ్చినమనముల,తో నడవికిఁ బోయి బహుళదుఃఖంబుల న
ట్లూని విరాటుపురిం బడఁ, గానియిడుమ వడియు వారు గనలర కంఠే. 366

ఉ. ఏవుర కుండ నొక్కొకటి యి మ్మని యూళులు వేఁడి కాన రై
రే వల దన్న నీకొడుకు లెమ్మెయి మానర లోభగర్వముల్
నీవును నట్ల కాక మహనీయమతుల్ విదురాదిబాంధవుల్
వేవురు నెప్పరే యధిప వింటె తగం బలు కొక్కఁ డేనియున్. 367

క. కాలోపహతమనస్కుఁడు, మేలు తెరువు వట్టు నెట్లు మెయికొని యది యిం
కేల తలపోయ నుడుపం, జాలుదురే నరులు దైవసంపాదితముల్. 368

వ. అని వెండియు నిట్లనియె బాండవులు గల్మషాయత్తచిత్తులు గామియు మీరు
నెఱి లేమియు విచారింపు మేను మ్రొక్కి వేఁడికొనియెద వారలదెసఁ గోపంబు
లేకుండ వలయు నట్లుం గాక నీకును గాంధారికిని వలయుపరలోకక్రియాకలా
పంబులు వారియంద నిలిచెం గావున వారికి శుభంబు గోరుట లెస్స మీ
చిత్తంబు నొప్పించితి నని యెప్పాట దురపిల్లెడునో ధర్మజు తెఱం గెఱిఁగెదు
గాక యని పల్కి గాంధారరాజనందన నుద్దేశించి. 369

ఉ. నీ కెన వచ్చురాజరమణిక్ ధర నెందును గంటి మే నృపా
నీకము వించు నుండ సుతునిం దగుపల్కుల సంత యొత్తుదే
నా కది [1]సిక్కెఁ జిత్తమున నాఁటిప్రియం బగుచుండు నిప్పుడున్
లోకవిరుద్ధవృత్తిచపలుం [2]డతఁ డి మ్మెఱుఁగండ యేమియున్. 370

క. నీమాటకు దుర్యోధనుఁ, డామెయిఁ దాఁ ద్రుళ్లి పడక యవ్వఁ గా కని నాఁ
డే మేనిఁ గొంతయక్కట, భూమి యొసఁగె నేని యింత వుట్టదు సుమ్మీ. 371

వ. కీడు వుట్టునని నీవు నెప్పితి చెప్పినమాటయుం దలకూడెఁ బాండవులవలనం దప్పు
లే దని యెఱుంగుదు గాదె వారల కలుగ కుండునది నీ వలిగి చూచినం
ద్రిలోకంబులు భస్మీభూతంబు లగునట్టితపఃప్రభావంబునం బ్రసిద్ధవు గావున
నిన్నుం బ్రార్థించెద నని పల్కిన నద్దేవి యది యంతయు నీచెప్పినట్టిద యని
వెండియు. 372

చ. విపులవిషాదతాపమున వేదన నొందుమదీయబుద్ధికుం
దపగత మయ్యె నీదువచనామృతసేచనఁ జేసి యిట్టిచో
నపరిమితప్రభావ విను మంధుఁడు దీనుఁడు వృద్ధు నైనయీ

---

1 చిక్కఁ...నెప్పుడున్. 2 డెఱుఁగం డవివేకగర్వి యై.

నృపు నరయంగఁ బాండవులు నీవును [1]యుక్తులు గారె యెమ్మెయిన్. 373

వ. అని పయిచీరచెఱంగు మొగంబున - నదిమికొని యేడ్చినఁ గృష్ణుండు వివిధ వాక్యంబుల నద్దేవిం దేర్చి ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబుగాఁ బలికె నట్టియెడ నశ్వత్థామయుత్సాహం బమ్మహాత్మునకు హృద్గయగోచరం బగుటయు దిగ్గన లేచి పారాశర్యచరణంబులకు వినతుం డై యవ్విభునకుం బ్రణమిల్లి యతనితో ని ట్లనియె. 374

క. గురుసుతుఁడు పాండవులకుం, గర మల్గును వారిఁ బొదువఁ గా నతఁ డిప్రా
ద్దురవడిఁ గదియును బోయెద, దురపిల్లకుమయ్య మది విభూతకళంకా. 375

చ. అన విని రాజు దేవులు మురారికి ని ట్లని రెంతయున్ భయం
బునఁ జనుమయ్య పాండునృపపుత్రుల నెమ్మెయి నైనఁ గాచికోల్
వినుతి గదయ్య నీకు నిను వేయివిధంబుల నాశ్రయించు టె
ల్లను ఫల మొందఁ జేయఁగఁ దలంచుట పెంపు సుమయ్య కేశవా. 376

శ్రీకృష్ణుండు కరిపురంబుననుండి పాండవులయొద్దకు వచ్చుట.

వ. పొమ్ము పునర్దర్శన మయ్యెడు మని పీడొక్కల్పిన వాసుదేవుండు వెడలెం దద నంతరంబ వేదవ్యాసమునీశ్వరుండు వారలతో మీకు శోకోపశమనంబుగ నిప్పుడు శౌరి సెప్పినవచనంబు లాదరణీయంబులు సుండీ యని యుపదేశించి వెండియు వలయువాక్యంబుల వారికి నాశ్వాసంబు గావించి యంతర్ధానంబు సేసి నిత్తెఱంగు గోవిందుండు కృతకృత్యుం డై వెలువడి యరదం బెక్కి యతిత్వరితగతి నోఘవతీతీరంబున కరిగి పాండవులం గని తాను ధృతరాష్ట్ర సన్నిధి గాంధారిం గనుటయు వారలకు దుర్యోధనుండు దెగియె నని నెట్టనం జెప్పక [2]బెరసుంబల్కులుగా నయ్యాంబికేయుని యుపేక్షనుం గొడుకుల నీడు నం దత్కలంబునకు సంక్షయంబు వాటిల్లుట యుగ్గడించుటయు నాసందునఁ బాండవులవలనఁ బాపంబు లేమి దెల్పుటయును నారాజును దేవులును వారిం గోపింపకుండఁ బ్రార్థించుటయు నుపచారవచనంబులచందంబున వార లావృద్ధు లకు నిస్తారకు లని పలుకుటయు విశేషించి గాంధారికి నుచితభాషణంబుల నత్యంతోపశాంతి గలిగించుటయు నప్పలుకు లన్నింటను దుది నయ్యిరువురు దనచేసినది సామాన్యంబున ననుష్ఠించిన యాపత్సమయసమాగమంబుగాఁ గొనినమాత్రయ కాని యెఱుం డెటుంగక యునికియు నగ్గాంధారరాజనం దన దనకు మగని నప్పగించుటయు నెఱింగించి యంతక మున్న వచ్చి యావిచి త్రవీర్యపుత్రకడం బాశాశర్యం డున్నవాఁ డమ్మహాత్ముం డే నిట వచ్చినపిదప నాదంపతులకు నాయెనర్చినయుపదేశంబు దృఢం బగునట్టిమాట లాడ నోపు ననియు నతనియునికి యట్లు గాఁ దనపోయినపని సఫలం బగుటయుఁ బాండు

---

1 నుక్తులు గారె. 2 బరుసపుంబల్కులు గా.

నందనులకుం దెలియఁ జెప్పెనని వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

క. వినుమోఘవతీతీరం,బున కమ్మెయిఁ బొండురాజపుత్రులు ప్రీతిం
జనినతెఱఁగు సంజయుచే, విని ధృతరాష్ట్రుండు శోకవిహ్వలుఁ డగుచున్. 378

వ. అతని కిట్లనియె 379

ఆ. తొడలు విఱిగి నేలఁబడియుండఁ దలదన్ని, నట్టిభీమసేనుఁ డగ్రజుండు
ననుజచయముఁ దాను నరిగినపిమ్మట, [1]నెట్టు లయ్యె నమ్మహీశ్వరుండు. 380

వ. అని యడిగిన నమ్మానవపతికి నాసూతసూనుం డిట్లను నేను బొదలోనుండి యుధిష్ఠిరుండు యుద్ధసమయంబును నిశ్చయించిన నీకొడుకు పొలిగలనికి నడచునప్పుడు వెడలి పాండవపరిజనంబులం గలసి వారు నన్ను డాసినదృష్టిం గనుంగొన నక్కురుపతికిం బొడసూపక చని గదారణం బనుసంధించి యునికిం జేసి యక్కొంతేయు లరిగినయనంతరంబ యమ్మహీకాంతునికడకుం బొగులుచుఁ బోయితిఁ బోయిన నతండు ధూళి పొదివినవదనంబుపై నెఱసినవెండ్రుకలు వాయం ద్రోచికొని నామొగంబుఁ జూచి ధర్మనందను నిందించుచు నవుడుగఱచి కన్నీరు గ్రమ్మ నిట్టూర్పు నిగిడించి. 381

తే. నేల నాలుగు సెఱఁగులు నేలి భీష్మ, గురుకృపాదులపైఁ గార్యభరము నిల్పి
యున్న వానికిఁ దుది నిట్టు లుండవలసెఁ, గాలసంప్రాప్త మేరికిఁ గడప వచ్చు. 382

క. ననుఁ బదునొకఁ డక్షౌహిణు, లనూనవిభవమునఁ గొల్వ నఖిలనృపులు పం
చినపని నేసి మెలఁగి ర, ట్లునికి గనిననీవ యిట్టులునికియుఁ గంటే. 383

ఆ. వాయునందనుఁడు గదాయుద్ధధర్మంబు, నుజ్జగించి నింద కోర్చి యిట్లు
సేసె నిత్తెఱంగు సెప్పుమీ సంజయ, మనకు నిపుడు గల్గుజనుల కెల్ల. 384

చ. అనిమిషవాహినీతనయు నస్త్రకళాగురు సౌమదత్తిఁ గ
ర్ణుని రణధర్మహీనతకు రోయక చంపినభంగులుఁ మరు
త్తనయుఁడు నేఁడు సేసినవిధంబును లోకులు పాండురాజనం
దనతతిఁ బ్రువ్వఁ దిట్టరె వృథావిజయం బిది యెంత యొప్పెడున్. 385

క. అనిలజుఁడుఁబోలెఁ గపటపు, టనువునఁ బగవారి నోర్చి హర్షంబునఁ దే
లునె తూలపోనిమగఁటిమి, దనకుఁ గలుగునట్టికీర్తితత్పరుఁ డెందున్. 386

చ. మతియు నొకండు వింఱు పవమానతనూజునిచెయ్యిఁ బెన్దొడల్
విఱిగి ధరిత్రిఁ బడ్డయెడ వేగమె వచ్చి శిరంబుఁ దన్నె నే
డ్తొఱ గలయప్డు శత్రు నవధీరితుఁ జేయుట యొప్పుఁ గాక యే
పఱినఁ బరాభవించిన జనావళి నవ్వదే నొవ్వదె మదిన్. 387

క. మనరాజును దేవులు భం,డనముతగవు నేర్పరించుటకు నేర్తురు భీ
మునిచేసినయది సంజయ, వినిపింపుము వారలకు సవిస్తరముగన్. 388

---

1 నమ్మహీశుఁ డెట్టు లయ్యెఁ బొపుమ.

వ. మఱియును. 389

మ. చెలులం జుట్టలఁ ద్రోచి యర్థిజనులఁ శ్రీమంతులఁ జేసి వి
ప్రుల భవ్యస్థితి మన్ని యాగములు పేరుం బెంపు శోభిల్లని
ట్లలపుం దాన్యాగము దానముఁ నడపి నిష్ఠం బెక్కఁ సెల్లించి యు
జ్జ్వలతేజంబున నిద్ధభూతి భుజగర్వస్ఫూర్తిఁ బొల్చారితిన్. 390

క. పగవారి నాశ్రయింపక, చుగఁటిమియును బ్రాభవంబు మానము నెగ్గదుం
బొగడొంద నుల్లసిల్లితిఁ, దెగునంతకు లక్ష్మిఁతోఁ బ్రదీప్తుఁడ నైతిన్. 391

క. సమరము శమంతపంచక, సమీపమున ధర్మవృత్తిఁ జలుపఁగ నత్యు
త్తమలోకము సమకూఁ తెను, విమలాత్ముఁడ నైతి నొండువేయును నేలా. 392

తే. ఎదిరి పెనఁగంగఁ జాలక నిదురవోవ, నొంచుతెఱఁగున విషము వెట్టించుపగిది
నింటఁ జిచ్చిడుచాడ్పున నిట్లు నేసి, పడయుదురుగాక రాజ్య మప్పాండుసుతులు. 393

వ. అని యంత నిలువక. 394

ఆ. పాపకర్మ లయినపాండుతనూజులు, సమరధర్మ మెడలి జయము గొనుట
గురుసుతునకుఁ గృపునకుం గృతవర్మకుఁ, దేటపఱుపు నాదుమాట గాఁగ. 395

క. దేవవ్రతగురుకర్ణుల, దేవసములఁ బొడి దొఱఁగి దెగటార్చుటయుఁ
నీవు దలఁపించి వారల, తో వెండియు నిట్టు లనుము దుర్జనమూరా. 396

ఆ. కపటధర్మకంచుకంబున వెలసిరి, గాని సత్యపురుషకారపరులు
గారు పాండుసుతులు వారల నమ్మంగఁ, గాదు నేత గుండెకాయ యిడిన. 397

వ. ఇది నామాట గాఁ జెప్పు మని పలికె నప్పు డచ్చేరువపల్లెలవారు దన్నుం జూ
డవచ్చిన నజ్జనంబులఁ గలయం గనుంగొని గాంగేయుండును గుంభసంభవుం
డును మొద లైనబంధుమిత్రులను లక్ష్మణుండు లోనుఁగాఁ గలకుమారులను
బేరుకొని వారు మున్ను సనుటం జెప్పి వారు సనినలోకంబ తనకుఁ బొట్లుట
యుగ్గడించి తనదేవులును దుస్సలయు నాదిగాఁ గలయబలలు దాను లేనిపిమ్మ
టఁ బొందుదురవస్థలు వాక్రుచ్చి పనివిన విని వారలు గన్నీ రొలుక నుమ్మలి
కంబు గారునుల్లంబులతోఁ జని రందుఁ గొంద అశ్వత్థామప్రముఖరథికత్రయం
బయ్యెడ మెలంగుట యెఱింగి వారలకు రాజరాజువార్త సెప్పిన వారలు సత్వ
రంబున నచ్చటి కరుగుదెంచి యరదంబులు డిగ్గి 398

కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనుం జేరి విలపించుట.

సీ. కడు బెట్టిడిం బగుగాలిచేఁ గూలిన మహనీయసాలభూరుహమునుపోల్కఁ
బ్రబలకిరాతమార్గణములఁ ద్రెగ్గిన రాజితవన్యవారణముమాడ్కిఁ
గలయంతవాయుసఖస్ఫురణంబున నివిరి పోయినమహార్ణవముకరణిఁ
గాలపర్యయమునఁ దూలి మేదినిమీఁదఁ బడినపూర్ణేందుబింబంబుపగిది

తే. [1]దుఃస్థుఁ డై యుండియును నొప్పు దొరుఁగకున్న
యన్న రేశ్వరుఁ గనుఁగొని యడలునెడల
తోడ మేనులు డూలఁగఁ దొట్రువడుచుఁ
జేరి యాతనిచుట్టు నాసీను లైరి. 399

వ. ఆసీను లైనయెడ నగ్గురుసుతుండు. 400

ఉ. అక్కట గొప్పఁ బల్వీరు ధరాధిపతుల్ గొలువంగ నుండునీ
వొక్కరుఁ డున్న వాఁడవు మహోన్నతపీఠ మలంకరించునిఁ
దెక్కలిఁ దాఁకి థాత యిలఁ ద్రెళ్లెడునట్లుగఁ జేసె నీబలం
[2]బెక్కడఁ బోయె సైన్యపతు లేలొకొ యిక్కడ రారు భూవరా. 401

తే. కడలుకొనఁ జుట్టుఁ బల్టెడుగొడుగు లెవ్వి, యొసక మెసఁగంగ సీవురు లేల పట్ట
రంగమున నాననంబున నవనిఘూళి, గదిరె జలక మే లాడవు కౌరవేంద్ర. 402

చ. అనిమిషవాహినీతనయుఁ డస్త్రగురుండును నీకు నెప్పుడుం
గనువెలుఁ గై చరింతురు వికర్ణుఁడుఁ గర్ణుఁడు దుస్సనేనుఁడుఁ
నిను నొకయప్డు బాయ రవినీతు లొకో నృప వార లెల్ల నె
మ్మనమున శంక లేక యొకమాటును నిక్కడఁ జేర రెవ్వరున్. 403

క. నీయొడఁ జంచల యయ్యెను, శ్రీ యెవ్వరి నచలవృత్తిఁ జెందెడు విధి య
ట్లై యున్న వారి నిట్టులు, సేయఁడె యే నింక నేమి సేయుదు నధిపా. 404

తే. అని విలాపంబు సేసిన విని విభుండు, గన్నుఁగవ నశ్రులురులంగఁ గరపుటములఁ
దుడిచికొనుచు డగ్గుత్తికదొడరునెలుఁగు, నెట్టకేలకు నూలొక్కల్పి యిట్టులనియె.

క. మనుజులకు నిట్టిచందము, మును థాత సృజించినది ప్రమోదము ఖేదం
బును వచ్చును బర్యాయం,బున దీని నెఱుంగవలదె పురుషుం డనఘా. 406

వ. అని యారథికవరుల నాలోకించి. 407

సీ. పయిపయి నెంత లాపదలు వచ్చిన నైన నుత్సాహ మెడలక యుద్ధ మరులు
సేడ్పడునట్లుగాఁ జేసెడిబంధులు మిత్రులు సోదరుల్ పుత్ర లట్లు
బలసమేతంబుగా భండనంబునఁ ద్రుంగ నొక్కఁడు నిల్చుట యొప్పు నెట్లు
మద్బాహువీర్యంబు మహితథైర్యంబును దలమున్క లైన సధర్మవృత్తి

తే. సంగరము సేయఁ జాలక శత్రు లిట్లు
నొంప సద్గతి వడయుట సొంపు గాదె
యదియుఁ గాక విద్విషులచే నాఁడఁ బడక
యుండ మిముఁ గాంచునమ్మేలు నొదవె నాకు. 408

చ. వినుఁడు మహానుభావుఁ డగువిష్ణు నెఱింగి యెఱింగి యే మిముం

---

1 ధరణిఁ బడి యుం...దఱుగకున్న. 2 బెక్కడవోయె.

గొని వెఱ పేది కా దె పగకుం దలకొంటి జయంబు గోరి మీ
రును బలశౌర్యసంపదనురూపముగా బొగ డ్రొందుభంగులం
బెనఁగితి రేమి సేయుదురు బెట్టిదుఁ డై విధి తప్పఁ జూచినన్. 409

వ. వగవ కుండుం డని యేఁ బొదలోనం బొంచి యున్నది మొదలుగ గదాయు
ద్ధంబుపాడి విడిచి వడముడి పుడమిఁజేసిం బడవైచి తలదన్నుట తుదిగా నైనవృ
త్తాంతం బెల్ల నప్పు డారథికవరులకుఁ దేటపడం బలికిన విని పాండవులదెస
నీసును రోసంబు నెత్తి గురునందనుం డరుణాననుం డగుచు నవ్వుడు గఱచి
కఠినాక్షరకలితంబు గా నక్కోరవేశ్వరున కిట్లనియె. 410

ఉ. పాండవు లట్లు మజ్జనకుఁ బాపవిధిం దెగఁ జూచినప్పుడుం
జండతరప్రకోపము నసహ్యశుశోకము నిట్లు చిత్త మొం
డొండఁ గలంప వే నిపుడ యొక్కఁడుఁ దక్కక యుండ వారి ను
ద్దండమదస్త్రవహ్నిఁ బరిదగ్ధులఁ జేయక యొట్టు లుండుదున్. 411

తే. వినుము సత్యంబు వల్కెద మనుజనాథ
యడరి యందఱిఁ బొంచాలు రాది గాఁగఁ
గలుగుబాంధవమిత్రసంఘములతోడఁ
గూడ నేఁ డిదె కృష్ణుండు సూడఁ ద్రుంతు. 412

వ. పనుపు మనిన హృష్టుం డై యజ్జనపతి గృపాచార్యుం గనుంగొని యొక్క
కలశంబున జలంబు నినిచికొని ర మ్మనుటయు నమ్మహీసురవరుండు దమ్ముం
జూడ వచ్చి యచ్చట నున్నసమీపాశ్రమమునికుమారులం బ్రార్థించి యొక్క
కలశంబు దెప్పించి దానిం దోయపూర్ణంబుఁ గావించి తెచ్చిన. 413

చ. అతనికి నెమ్మి నిట్లనియె నమ్మనుజేంద్రుఁడు నీవు వేగ మం
చితముగ ద్రోణపుత్రు నభిషిక్తునిఁ జేయుము ప్రీతి మచ్చమూ
పతియుఁగ భూసురుండు నృపుపంపునఁ గయ్యమునేఁత లోకవి
శ్రుత మగుధర్మ మట్లగుటఁ జూవె యొనర్చెద నవ్విశేషమున్. 414

వ. అనవుడు నతండు సంప్రీతుం డై యగ్గురునందనునకు సేనాధిపత్యాభిషేకం
బొచరించిన. 415

ఉ. ఆరథికోత్తముం డధికహర్షముఁ బొందుచు నమ్మహీశ్వరున్
గారవ మొప్పఁ గ్రుచ్చి యితరేఁగిటఁ జేర్చి యుదాత్తసింహనా
దారవ ముల్లసిల్లఁగఁ బ్రియంబు మెయిం గృపయాదవోత్తముల్
సేరి కెలంకులం జనఁగఁ జెచ్చెర నేఁగె నుదగ్రమూర్తి యై. 416

వ. ఇట్లశ్వత్థామకృపకృతవర్మలును మహోద్యోగంబున. 417

క. అరినిరవశేషనిరసన, పరమానందప్రచరితపాండవపుత్రో
త్కరబాంధవనికరపరి, స్ఫురణాఢ్యతదీయశిబిరమున కభిముఖు లై. 418

వ. చని రని యట్లు ధృతరాష్ట్రునకు సంజయుం డశ్వత్థామోత్సాహంబు తెఱం
గెఱింగించె నని వైశంపాయనుండు సెప్పిన విని జనమేజయుం డటమీఁదివృ
త్తాంతం బెఱింగింపు మని యడుగుటయు. 419

మ. శ్రుతివాక్యార్థమయప్రభావమునిసంస్తుత్యానుభావా శచీ
పతిముఖ్యానిమిషాభివాద్య [1]నిరసద్భావైకవేద్యా మహో
న్నత హేతుత్వవిరాణమానచరణా నమ్రాపదుత్తారణా
సతతోన్నిద్ర[2]విధైకభక్తసులభా సంవిత్ప్రభావల్లభా. 420

క. సితనీలాదికవర్ణా, హితవైకృతదూరమానసేజ్యాధారా
శతదళభవసత్యవతీ, [3]సుతాదిబుధమతిలతాప్రసూనాకారా. 421

మాలిని. భరితవికసనాంతగ[4]పద్మనిశ్రేణికాసం
చరణపరిణతత్వశ్లాఘనీయక్రమోద్య
న్నరుదుపగమలీలామథ్యమానేందుబింబ
క్షురదమృతవికారోత్సారణానందరూపా. 422

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున శల్యపర్వంబునందు
సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి శల్యపర్వము

సమాప్తము.

---

1 నిరవంభావైకవేద్యా. 2 విభేకభక్తి. 3 సుతవిబుధమతిప్రసూనసుగుణాధారా, 4 పద్మ
నిశ్రేణికా.

శ్రీ

గణేశశారదాగురుభ్యోన్నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము, ప్రథమాశ్వాసము.



మతొక్కస్తుభరత్నో
ద్దామారుణరశ్మిభూతిధవళమరిచి
స్తోమపరభాగరమ్యమ
హా[1]మహితస్ఫురితవక్ష హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. సంజయునిచేత గురుసుతోత్సాహ మట్లు
వినినధృతరాష్ట్రు డిట్లను వీరవర్యుఁ
డనఁగఁ జాలునశ్వత్థామయును సహాయ
రథికులును విక్రమించినక్రమము నెపుమ. 3

వ. అనుటయు నమ్మానవపతి కాసూతసూనుం డిట్లను నవిద్ధంబునఁ గురుపతి యశ్వత్థామ కభిషేకంబు సేయించిన నాకృపాచార్యుండును గృతవర్మయు గురుపుత్రునుత్సాహంబున కుపోద్బలకం బగునుద్యోగంబునం బొదలి రమ్ము ద్వారు మహీపాలుండు పాండవులం బరిమార్చుటకుం బనిచిన నట్లు పూని దత్ప్రణంబు ముట్టి పడమట నున్న పాండవశిబిరంబున కభిముఖులై చని రత్తెఱంగున నవ్వీటికెలని కనతిదూరంబుగాఁ జని యారథికవరు లాలించి. 4

ఉ. అందలివార లెల్లను జయంబునఁ బొంగుచుఁ బేరెలుంగు లం
దంద చెలంగఁ గాఁ బలుక నార్వఁగ నొత్తిలి నవ్వి నాకసం
బందినయట్టిమ్రోఁత విని యక్కడ వోవఁగ నుల్కి రప్డు ద
మ్ముం దడవక వడిఁ వెడలు మూఁకలుమ్రోయుటగాఁ దలంచుచున్. 5

వ. ఉలికి యట వోవు టుడిగి యెచ్చటి కేనియుం దొలంగి నిలిచి మఱి కర్ణంబుఁ జూచికొనువా రై యారథికవరులు మగిడి తూర్పుదెస కొంతద వ్వరిగి రనిన

---

1 మహిమస్ఫురిత.

నమ్మాటలు వెడవెడ వినుచుం దనకుం బొటిల్లినదురవస్థ చింతించుచు నాంబి
కేయుం డిట్లనియెు. 6

సీ. సంజయ కురురాజు సమయునే యిట్లు భీమునిచేత బలశౌర్యముల నజయ్యుఁ
డని నమ్మియుండితిఁ దనయులు నూర్వురు మడియుట వినియు నామనము పెక్కు
పఱీయ్యలై పోవనిభంగఁ జూడఁగ జాత నొనరించినది గాఁగ నోపు నింక
నడియరితనమున నప్పాండవుల నాశ్రయింపఁగఁ జాల నే నెక్కడేనిఁ

ఆ. బోదుఁ గాక యట్టిభూపాలుతండ్రి నై, ప్రాభవమునఁ బేర్చి పరమదైన్య
వృత్తి కోర్వఁ దగునె విన వశమే మాట, లామరుత్తనూజుఁ డాడ నాకు. 7

వ. అని పలికి యశ్వత్థామప్రభృతు లేమి సేసి రనుటయు నజ్జనపతికి సంజయుం డి
ట్లనియెు. 8

క. ఇమ్మెయి నారథికవరులు, గ్రమ్మఱి చని యడవి సొచ్చి కని రొకమడు వం
దిమ్ముల సూతిజనులు ర,థ్యమ్ముల నీళ్లకును దిగువ నప్పుడు దారున్. 9

వ. రథంబులు డిగ్గి యంబుపానంబు సేసి యామ్రోఁతదెస నాలించు చుండిరి. 10

తే. అంతఁ బశ్చిమధరణీధరాగ్రపశ్చి, మంబునకుఁ బోయె మార్తాండమండలంబు
సాంధ్యసమయకృత్యంబులు సలిపి రపుడు, రథికవర్యులు మువ్వురు రాజముఖ్య. 11

వ. సలిపి వా రొక్కవటవిటపిసమీపంబున నాసీను లై రాసమయంబున. 12

తే. వారిముఖమండలములతో వారిజములు
మొగిడె శోకతమంబుతో నిగిడెఁ దివిర
పటలి బహువిచారములతోఁ బరఁగఁ బొల్చె
భూతబేతాళగణములు భూపవర్య. 13

క. కలుగు గురుసుతున కెట్లుం, గలహాం బని చూడ నమరగణ మధికకుతూ
హలమున వచ్చెనొ యనఁ జు,క్కలు దోఁచెఁ గగనవీథిఁ గౌరవనాథా. 14

వ. ఇట్లు రాత్రియగుట దివాచరంబు లైనజంతువు లుపశాంతవర్తనంబు లయ్యె
రాత్రిచరంబు లైనవి సంచరింపం దొడంగె నప్పు డమ్మువ్వురు నెవ్వగలఁ
గూరినమనంబులతోఁ గురుబలం బకారణంబ పోలియుట యుగ్గడించి తత్సం
బంధ కలితంబు లైనభాషణంబులు చెల్లుచుండ నుండి డప్పి గఱి కొండొక
నేపునకు మహీతలంబున మేనులు వైచి వందురుచుండి రందుఁ గృపకృతవర్మ్ములు
నిద్రవొందిరి గురునందనుండు క్రోధాతిశయంబునం జేసి నిదురవోవక వటవిట
పంబు గలయం గనుంగొనువాఁడు తదీయశాఖోపశాఖల నానాకాకంబులు నిలీ
నంబులై నిద్రించుచుండ నాలోకించె నయ్యవసరంబున. 15

సీ. మిడుఁగుఱుగములు గ్రమ్మినయట్లు నిగిడెడు రోచులు గలమిడిగ్రుడ్లు దనర
మెఱుఁగారుకెంజాయ మెఱసినయెఱుకల మోపున నెసఁగుపెఱమ్రోఁతతోడఁ

[1]గాళులభీషణాకారత వేళ్లతో లీలమై నెగసినశైల మనఁగఁ
గరము గ్రమగు మొగ మిరు దెసమురియించి యామిషంబులయిక్కలరసికొనుచు
తే. నచటిబయ లెల్లఁ దానయ్యె యజ్ఞజంపుఁ
జందమును ఘోర మైననిస్వనముఁ జండ
గతియు భూతవితానస్ఫీకరముగా ను
లూక మొక్కటి వచ్చె భూలోకనాథ. 16

అశ్వత్థామ యేలూకంబు కాకంబులఁ జంపుట నాలోకించుట.

వ. వచ్చి యవ్విటపివిటపంబు నూఁది యక్కాకంబుల నాలోకించి యంగంబుల యుద్భటత్వం బుడిపికొని గమనంబు తిన్నఁదనంబు దలకొనఁ జొచ్చి వాని నాక్రమించి. 17

ఉ. కొన్నిటికంఠముల్ నులుపుఁ గొన్నిటికాళులు ద్రుంచు నుగ్రతం
గొన్నిటిపక్షముల్ నఱకుఁ గొన్నిటిపొట్టలు వ్రచ్చు లీలమైఁ
గొన్నిటి నప్పళించుకొని కోలెముకల్ నుఱుమాడు నిట్టుల
య్యన్నిటి నయ్యలూకము భయం బెసఁగఁ వధియించె భూవరా. 18

వ. ఇవ్విధంబున నిద్రావివశంబు లైనయవ్వాయసంబుల వివిధంబు లగువధంబుల గీటడఁగించి యాకౌశికంబు శత్రువులం బొదివి సమయించినమేటిమగని మాడ్కి మోదంబు నొందినం గని యగ్గురునందనుం డాచందం బొనర్చుటకు డెందంబున నుత్సాహంబు వొడమి పొంగి తనలోన 19

తే. ఇవ్విహంగమ ముపదేశ మిచ్చె నాకు, నిద్రవోవంగ శత్రుల నిగ్రహింతు
నింతలె స్సగునే ముందటేమి తెఱఁగు, గానన్నెతిని నాసూనుకార్యమునకు. 20

వ. అని వెండియు. 21

ఉ. పాండునరేంద్రనందనుల బాంధవపుత్రయుతంబు గాఁగ ను
ద్దండత నే వధింతు ననిదర్ప మెలర్పఁగఁ గౌరవాధినా
థుండు వినంగఁ బల్కితిని దుర్దమదోర్బలు లమ్మహాత్మకుల్
గండున బెట్టు పైఁ బడుట కార్యము గాదు దలంచి చూడఁగన్. 22

క. అరవాయి గొనక బెట్టుగఁ, బరిగొని యక్కడిఁదిమగలపై నడరుట యు
ద్ధురగతి నగ్నిజ్వాలో, త్కరముపయిఁ బిడుత యుఱుకుకరణియ కాదే. 23

వ. పాండవులం బరిమార్చుపని నేఁడ చేయక మఱి చేసిన రాజు నిర్గతప్రాణుండైన నాకెలసం బెవ్వరి కెక్కడుఁ జక్కటిత్రోడిబవరంబున నబ్బలుమగల గెలువరా దని యిట్లురియాడునాచిత్తంబుచింతాపరంపర వాయ నీపక్షివిచేష్టితంబు లోచనగోచరంబయ్యెఁ బగతురఁ దెగటార్చునెడ నన్యాయం బనక యుపాయం బెయ్యది దొరకొనిన దాన నుత్సహింపవలయుట శాస్త్రసిద్ధంబ కాదే యిట్లనిన.

---

1 గాలవిభీషణాకారత వేళ్లతో నెగసినతుంగశైలేంద్ర మనఁగ.

తే. ఎత్తినప్పుడు విడియుచో నిఱికటంపుఁ, దెరువునందు నడపు నెడి తిరుగఁబడిన
యట్టియెడ నిద్రవోయెడునవసరమున, శాత్రవుల బెట్టు సైఁబడి చంపవలయు.

వ. అనునీతివాక్యంబులు విందు నంగీకృతక్షత్రధర్ముం డగువానికి నిట్టివి కర్త
వ్యంబు లట్లుఁ గాక పాండవేయులు పితామహగురు లైనభీష్మద్రోణులఁ దెగ
టార్చునెడం జక్కటి గలతెఱంగున సంగరంబు చేసిరె యంగరాజును రారా
జును బరిమార్చినభంగులఁ దలంపం గూడునె కావునఁ గల్మషోపాయు లగుకౌం
తేయుల నిద్రాసమయంబున గొబ్బున నిగ్రహించుట నీతియ కాని నింద్యంబు
గాదని నిశ్చయించె నట్లు క్రూరవ్యవసాయుం డగునగ్గురుసుతుండు దనమామను
గృతవర్మను మేలుకొల్పి యిట్టిసమయంబున నిద్రించితి మని లజ్జించు చున్న
యారథికవరులతోఁ ని ట్లనియె. 26

సీ. మొగదప్పితిమి రణమున మన మకట మువ్వురము రారాజు నొక్కరునిఁ బొండు
తనయులు దమవారుఁ దారును బెక్కండ్రు గూడి చుట్టును ముట్టి గుల్లపఱచి
రేకాదశాక్షౌహిణీశ్వరుఁ డట్లొంటిమెయిఁ జిక్కఁ బోరుచుండియును బొడి
దప్పఁ డవ్విభుని నధర్మవిక్రమమునఁ బాపాత్మకుం డగుబకవిరోధి

ఆ. గూల్చె నంతఁ బోక కురుదేశరాజ్యాభిషిక్తు మైనయతనిశిరము దన్నెఁ
బరిభవంబు నొంచెఁ బ్రాణాంతకరవేద, నాతిశయముకంటె నన్న రేంద్ర. 27

క. లావును వెరవును గలుగుమ, హావీరు లనేకు లట్టు లన్నిదినము లా
[1]భూవిభునకై పెనఁగి జయ, మీ వలఁతులు గాక పోయి రే మన వచ్చున్.

ఆ. ఎవ్వ రెంతఁ జేసి రేనియు విధి యొండు, దలఁప [2]నాఫలంబు దలఁగ కేల
యుండు నిట్లు గాఁగ నున్నది గాకేమి, యెసకమెసఁగుకౌరవేంద్రుమనుపు. 29

వ. అని పలుమాట లాడి మీమాది కలంగకున్న దేని యీమహావ్యసనంబునకుఁ గర్త
వ్యం బెద్ది చెప్పవలయు ననినఁ గృపాచార్యుండు ధనురాచార్యనందనుమొగం
బు గనుంగొని నీవ్ర చెప్పఁ దలఁచినయంతవట్టునుం జెప్పి కార్యం బడిగితేని
నాకుఁ దోఁచినదానిం జెప్పెద విను మని యి ట్లనియె. 30

కృపాచార్యుఁ డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱింగించుట.

సీ. ప్రారంభముల కెల్లఁ బౌరుషమ్మును దైవమును సాధనమ్ములు వినుము వాని
లోన నొక్కటిచేతఁ గానేర దనఘ తత్ఫలసిద్ధు లెట్లన్నఁ దఱిచు వాన
కారుపొలంబునఁ గల్గెనేనియుఁ గొల్చు గావింప నేర్చునే యేవిధమున
వల నేర్పడఁగ దున్నఁ బొలములో నైనవర్షంబు లే కున్న ధాన్యంబు లగునె

ఆ. కాఁపు లావు వెరవు గల్గి కర్మనము సే,యంగ వృష్టి దగినయట్లు గలుగ
ఫలము గల్గునట్లు పౌరుషంబునకు దై,వంబుతోడుపాటు వలయు నెందు. 31

వ. అదియునుం గాక. 32

క. తగుపని కుద్యోగించుచుఁ, దగవెఱిఁగెడుహితుల కనుపతంబుగఁ జేయక

---

1 భూవిభుకై ... జయం, బేవలఁతులఁ గనఁ బోయి. 2 దత్ఫలంబు దలఁగకేల.

జగతీసురవర కార్యము, లగు వారికిఁ గలుగు విధిసహాయత్వంబున్. 33

క. ధర్మము దప్పక నయగతిఁ, గర్మాచరణంబు నడపఁగా [1]ఫలసిద్ధిన్
నిర్మలయశ మగుఁ దప్పినఁ, బేర్మి నెడదె నిందరా నభేదోక్తాహా 34

ఉ. నీతి దొఱంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినం
బ్రీతిగ సిద్ధిఁ బొందినను భీతి[2]యుఁ గుత్సయుఁ బుట్టు భూజను
ల్వేతురు చేటు నేతలు ఫలింపక తక్కిన మున్న వచ్చు న
త్యాతురతాస్పదంబు లగునాపద లిద్ధవివేకవైభవా. 35

ఉ. క్రోధము లోభముఁ భయముఁ గహారినచిత్తముతోడ దుష్క్రియా
సాధనవృత్తి దుర్జనుఁడు సజ్జను లాఁగఁగఁ జేయుకార్యముల్
బాధలఁ బెట్టకున్నె సిరి పాయఁగఁ జేయక యున్నె వానిఁ దీ
వ్రాధినితాంతదుఃఖహృదయత్వము దేరక యున్నె వానికిన్. 36

చ. వినుము కురుక్షితీశుఁడు వివేకవిదూరుఁడు క్రోధలోభముల్
మనమునఁ బేర్చినఁ దురభిమానమునఁ హితు లెంత చెప్పిన
న్వినక బహుప్రకారముల నిందకు నోర్చి పరాభవించె స
జ్జను లగుపాండుపుత్రుల నసత్పథవృత్తికిఁ జేటు దప్పునే. 37

వ. అని పలికి యతండు మీమది గలఁగకయున్న దేని కర్తవ్యంబుఁ జెప్పవలయు ననియడిగినమాట లుగ్గడించి. 38

క. జగ మెఱుఁగఁగ దుశ్శీలుం, డగుభూనాథుండు వోయినట్టులె పోఁగాఁ
దెగడుం జేటుఁ గలిగి వగ, మిగులను మది గలఁగఁ దే యమిత్రధ్వంసీ. 39

వ. అది యట్లుండె మన కిప్పు డిది కర్తవ్యం బని నిశ్చయింప మనమేమి నేర్తుము తగవు లెఱుం గెఱిఁగించెద నాకర్ణింపుము. 40

క. మన మందఱమును ధృతరా,ష్ట్రునికడకుం బోయి కార్యసూత్ర మతనిచే
వినవలయు నాతఁ డెయ్యది, గని పలికిన నదియ మనకుఁ గర్తవ్య మగున్. 41

వ. అమ్మహీకాంతుండు. 42

క. తానును గాంధారియు నె,ద్దానిం గార్యంబు గాఁగఁ దలఁచి పనిచినఁ
దానికిఁ గా దన వలవదు, పూని యనుష్ఠింత మదియ పొగ డొందించున్. 43

వ. వారలకడ విదురుండు నుండు నమ్మువ్వురు విచారించి చెప్పినకార్యంబునకు నింద గలుగ దట్లుం గాక యెట్లు పొరలినను దైవోపహతంబు లగుకార్యంబులు సిద్ధిఁ బొందునె యడిచిపడ వలవదు విచారించుకొంద మనవుడు శోకదందహ్యమానమానసుం డగుచు నగ్గురుపుత్రుండు కృతవర్మను నతని నాలోకించి. 44

అశ్వత్థామ కృపాచార్యకృతవర్మలతోఁ దనభూమిక స్థిరీకరించుట. లు

సీ. వెర విట్టి తెఱఁ గిది-వెంగలితన మని యెల్లవాఁడును దనయెఱిఁగినట్టి

---

1 ఫలసిద్ధుల్. 2 బాగుప్పయుఁ బుట్టు. ... చేయఁ జేతలు.

తెఱఁగున నిజకార్య[1]దృష్టియ కయికొను నొరులనేర్పులు పట్టి నొల్లఁ డాత్మ
బుద్ధియ మే లని పొగడు నన్యులచిత్తవృత్తుల నిందించు వివిధగతులఁ
జెందెడునాత్మీయచేతగ్రవర్తన మరయఁడు దాన బాల్యమునఁ దలఁచు
ఆ. తలఁపు గీడు చేసి యెలప్రాయమున నొండు, తలఁపునందుఁ బట్టుకొలుపుఁబ్రీతి
ముదిమి వచ్చినతఱి నదియును విడిచి య,న్యంబు లైననేర్పు లాచరించు. 45
క. ఆపదఁ బడి యొక్కఁడు స,ద్వ్యాపారము గాఁగఁ జూచి [2]దాని నడపు శ్రీ
ప్రాపించిన నరుఁ డొండొక, చూపున వర్తించు నది విశుద్ధపదముగన్. 46
క. తగు నని మరణాదులకై, తెగువదెసఁ మానవుండు దృఢనిశ్చయతం
దగిలినయది పరమహితం,బుగ వదలక నపుడు నన్యబుద్ధులు గొనవిన్. 47
వ. మీ రెఱుంగనియది లేదు నాకుం దోఁచినకర్జంబు మన కందఱికిను శోక
నాశం బగునట్టిది దాని వినుండు చెప్పెదఁ బ్రజాపతి ప్రజల సృజించి
విప్రునకు దమంబును క్షత్రియునకుఁ దేజంబును వైశ్యునకు దక్షత్వంబును
శూద్రునకుఁ ద్రివర్ణానుకూలతయు వలయుగుణంబులుగా విధించెం గావున
శాంతుండు గానివిప్రుండును దేజస్వి గానిరాజును దక్షుండు గానివైశ్యుండును
ద్రివర్ణానుకూలుండు గానిశూద్రుండును నిందం బడుదు రది యట్లుండె నేనును
విప్రకులంబునందు జనపూజితం బైనవంశంబునందు జనియించి భాగ్యహీనత
వలన రాజోచితధర్మం బనుష్ఠించితి నడుమ నానిష్ఠ వదలి విప్రధర్మంబు
మహనీయం బైన నది యాచరించువాఁడ నగుట నామదికిం జూడ మే లైయుండ
దదియుం గాక. 48
తే. మేటివిల్లును దివ్యాస్త్రకోటియును ధ,రించి మెఱయంగ నాజి వధించెఁ దండ్రి
నొకఁడువాఁడునురూపుతోనుండునట్టె,యొట్లుతలయెత్తిమెలఁగుదు నేనుజెప్పుఁడ.
క. వాఁడు మొదలు గాఁ బగతుర, వాఁడి గలుగుతూపుగములవలను మెఱసి యే
నేఁడు వధింతును నెవ్వఁగ, వేఁడిమిఁ బడఁజాల కొక్క వెరవు దలఁచితిన్. 50
క. లే దింకం బగ యని ధను, రాదులదెస వాహనములయందును సంత్య
క్తాదరు లై పగతురు నేఁ, డాదమఱిచి నిద్రవోదు రది తఱి పొడువన్. 51
ఆ. ఓడిపోయి డప్పి నూని గట్టును జెట్టుఁ, జేరి యొదిఁగి యున్న వారి గాఁగ
[3]మనలఁ దలఁతు రరులు మనముల నావంత, శంక లేదు సంతసంబు ఘనము 52
చ. మదమునఁ దేలి యేమఱినమూర్ఖుర డాడిగఁ బోయి బెట్టు ము
ట్టెద శరజాలసత్వరపటిష్ఠతఁ బల్వురఁ ద్రుంతుఁ గొందఱిం
జదుపుదు నుల్లసత్పరిఘసంహాననంబునఁ గొన్ని కంఠముల్
చిదుముదు నేల రక్తపరిషిక్తము గాఁ గరవాలలీలలన్. 53
తే. గెలుపునూఁటఁ [4]నొదవునగ్గలపునిద్రఁ

---

1 దృష్టిఁ గనుంగొను. 2 దాన నపుడు. 3 దలఁతు రరులు నాదుతలఁపున నావంత. 4 నగ్గల మొదవునిద్ర.

బీనుఁగులుఁబోలె నున్న యాభిరుదుమగలఁ
జంపి పీనుంగుఁ బెంట గావింపవలయు
శిబిర మెల్లను భూతములో సెలఁగుచుండ. 54

వ. అని వెండియు. 55

క. కరిహాయనరశవముల భ,గ్నరథంబుల నెరసి ద్రుపదనందనగాత్రో
త్కరము పడి యుండఁ జూడక, పరిభవతాపోపశాంతి వడయఁగ నగునే. 56

శా. ధృష్టద్యుమ్ను ని ముట్టి పట్టుదు మదోద్రేకం బడంగింతు ను
త్కృష్టాస్త్రంబులఁ జంప నల్క పశుభంగిం జంపినం గానిపో
దిష్టావాప్తి యనంగ నా కిదియె భూయిష్ఠంబు గొంతేయుల్ల
గట్టుసై్వరవిథాభియోగమృతులం గావింతు నుగ్రాకృతిన్. 57

క. అలిగినపినాకిచందం, బలవడ శిబిరంబుఁ జొచ్చి యందఱఁ బగఱిం
బొలియింతును శుద్ధుఁడఁ గా, వలదే జనకునకు నాదువల నేర్పడఁగన్. 58

క. పాండవులం బొంచాలురఁ, జండభుజావిభవ మెసఁగ సమయించి కృతా
ర్థుండ నయి పెంపుఁ దేజము, గండును దక్కొండు లేదు కార్యము దలఁపన్. 59

వ. అనవుడుఁ గృపాచార్యుం డిట్లనియె. 60

సీ. పటీచినవారికిఁ బగ మాఱు [1]పఱుపంగ నుత్సహించుట కడునొప్పు గాదె
దైవయోగంబునఁ దగినయుద్యోగంబు నీమానసంబున నెలవుకొనియె
మాకు నీపూన్కి సమ్మత మేము దీనికి నీతోడివారము నీవు డస్సి
యున్న వాఁడవు నిద్రయును లేక యున్న [2]నీ వెడగరపడియె దీ యడవిలోన

ఆ. నెమ్మి డప్పిదేఱ నిద్రించి వేగినఁ, దెలివితోడ నత్యుదీర్ణవృత్తిఁ
గడఁగి యేము దోడ నడతేర నడరిన, నరిగణంబు గెలుతు వశ్రమమున. 61

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుశునుఁ డశ్వత్థామ పైఁ బోవ మ
ద్ధురలీలం గృతవర్మయుం గృపుఁడు నుద్యోగస్ఫురన్మూర్తు లై
వెరవుం జేవయుఁ జూపి తో నడవ దోర్వీర్యోద్ధతిఁ మార్కొన
న్నరయోధావళి గాదు దేవతతికి న్రా దెమ్మెయిం జూడఁగన్. 62

వ. అని మఱియును. 63

చ. విను కృతవర్మ దివ్యశరవేది బలాఢ్యుఁడు శౌర్యశాలి యే
నును సమరోద్యమంబునకు నూలొక్కనఁ జాలుట నీ వెఱుంగు ది
ట్లని-గణుతింప రాదు గురునట్టిడ యీతఁ డనంగవచ్చు ని
న్ననఘచరిత్ర యిట్టిరథికావలి వైరుల నెట్లుఁ జేయదే. 64

వ. కావునఁ గోదండంబు నెక్కుడించి కంకటం బూడ్చి నిద్రింపు మేము నిద్రాగమ
నంబున జడుల మై యున్న వారము ప్రభాతం బగుటయు నెల్లవారలకు నుల్లంబు

---

1 పఱుపంగ. 2 ది, వేగిరపడియెద వేల యింత.

దెలివొందు. నప్పుడు గడంగి యోధులం బొదివి పేరువాడి పొలియింతము మనము పాంచాలసహితంబుగా బొండవులం దెగటార్చుటయొండె వారిచేతం దెగుటయొండె నయ్యెడుం గాక రిత్త మరలుదుమే యనిన మామకు నశ్వత్థా మ యి ట్లనియె. 65

1తే.అలుక యొత్తినవానికి నర్థచింత,కునకు నాతురునకుఁ గామగోచరాత్తు
నికిని వచ్చునే వినుఁ నిద్ర నీవు నెఱుఁగు, దెఱఁగియుండి యి ట్లేటికి నేఁప నన్ను. 66

క. ఎన్నఁబడి జను లెఱఁగిన, యిన్నాలుగు తెఱఁగులందు నెయ్యది యైనఁ
గన్ను మొగుడ నీదఁటు నా, కిన్నియుఁ గలుగంగ నిద్ర యేటికి వచ్చున్. 67

చ. గురుదెసవంత నాతురతఁ గనూరెద వైరిఁ దలంచి కోపసం
భరితుఁడ నయ్యెద సమరభంగినిరూపణచింత నొందెదం
గురుపతికిం బ్రియం బెసఁగఁ గోరుట నుత్తలపాటు సెందెదం
బురుషవరేణ్య యే నిదుర వోవఁగ నెమ్మెయి నేర్తుఁ జెప్పుమా. 68

శా. సారాచారనిరూఢుఁ డైనధనురాచార్యున్ వధింపంగఁ గ
న్నారం జూచితి వీవుఁ దత్పరిభవం బట్లుండె భగ్నోరుఁ డై
రారా జెంతయు దీనవృత్తిఁ జెవులారం బల్కఁగా విన్న యే
నీరే యూరక నిద్రవోదునఁటె యిట్లేలంటి వీరోత్తమా. 69

ఆ. మనము వినఁగ రాజు పనివినభంగ కే, క్రూరచిత్తుఁ డైనఁ గుందకున్నె
కరుణ లేక యున్నపురుషున కేనిఁ గన్నిరు దొరుఁగకుండునే మహత్మ. 70

చ. అతఁడు మదీయసఖ్యపరుఁ డక్కట యేఁ గసుగంద కుండ నా
క్షితిపతి యిమ్మెయిం బరులచేతఁ బరాభవ మొందె దానిఁ జూ
చితి మును లోకు లవ్విభునిచేటును బొండుతనూజకోటియు
న్నతియును జెప్ప వింటి నది నామది సూఁడెడు నిద్ర వచ్చునే. 71

వ. అదియునుంగాక. 72

ఉ. కవ్వడియుక్క ముకుందుఁడును గావలిగా భయ మేది యున్నవీ
డెవ్వరి కైన ముట్టుకొని యే నని పేర్చి జయింప వచ్చునే
యొవ్విధి నైననుం బగఅయే పడఁగించుట పౌరుషంబ యే
నొవ్వక గెల్తు రాత్రి మెయి నూల్కొని తాఁకితినేని మాతులా. 73

ఆ. ఇట్లు నిశ్చయించి యొసకంపుఁగడఁకతో, నున్న వాఁడ నిట్టినన్ను మాన్ప
రామి యెఱుఁగ కంటి రారాజుమన్నన, వమ్ము చేసి మరలవచ్చు నెట్లు. 74

క. సమయింతుఁ బొదివి సౌప్తిక, సమయంబున నెల్లభంగిఁ జతురంగసమే
తము గాఁగఁ బొండునృపసుత, సముదయమును ద్రుపదభూపసంతానంబున్.

వ. సమయించి మతి విశ్రమించియు నిద్రించియు సుఖించెద నీవు నిద్రవేరు సెప్పి

---

1 "ఆ. అలుకవొడమువాని కర్థచింతునకును, నాతురునకు మన్మథార్తునకును, నిద్రవచ్చు నెట్లునీవును దీనిని, నెఱిఁగి యుండి యేటి కేఁప నన్ను."

యుదోగంబు మాన్పి మఱల్పఁ జూచెద విది తగ వగునే యనిన గురునంద
నునకు గౌతముం డి ట్లనియె. 76

అశ్వత్థామకు కృపాచార్యుఁడు నిద్రాసక్తులఁ జంపఁ దగ దని యశ్వత్థామకు హితవు చెప్పుట.

చ. అలుక మనంబునం గదిరి నాతఁడు దాను నెఱుంగఁ డొడ్డఁజేఁ
చెలియఁడు కార్యతంత్రములు ధీమహితుం డగువాని సైనను
జెలులును జుట్టలుం దగిలి చెప్పఁగఁ జొప్పడుఁగాక తక్కునిం
ర్మ్మల మగుసీతితంత్రము చిరం బయి చిత్తమునందు నిల్చునే. 77

క. మతి నెప్పుడుఁ దా ధర్మ్మస్థితి నూహించుచును హితులు సెప్పెడివెర వు
ద్ధతి దక్కి యాచరించుచు, జితేంద్రియత గలిగి నడవఁ జెందు శుభంబుల్.

తే. దుష్పథంబులఁ జొరనీక తొలఁగఁ దివుతు
రా ప్రజనములు దగ వశ్యు లయినవార
లందుఁ బుణ్యంబు దొలఁగనియతఁడు దొలఁగు
దొలఁగ నేరఁడు భాగ్యంబు దొలఁగువాఁడు. 79

క. మతిమంతు లైనవారికి, హితు లగువెరవుగలవార లెఱిఁగింతురు దు
స్థితి గాకుండఁగఁ గార్యము, గతి [1]యొత్తియుఁ దప్పులిడియుఁ గడవఁబలికియున్.

క. నాపలుకువట్టి యాగ్రహ, దీపితుఁ డగు టుడిగి మదికిఁ దిన్నదనము నీ
వాపాదింపుము సలమును, గోపముఁ గ్రౌర్యంబు విడువు గుణరత్ననిధీ. 81

వ. అ ట్లైనం బశ్చాత్తాపంబునం బడవు నిద్రించినవానిని నాయుధంబులు విడిచిన
వానిని వాహనవైకల్యంబు నొందినవానిని శరణుసొచ్చినవానిని దలవీడిన
వానిని వధియించుట ధర్మంబుగా దీసమయంబున సమస్తసైన్యంబును బాండ
వపాంచాలురు నిద్రవోవుదురు నిదుర సావునట్టిదకాదె పీనుంగులుంబోలెఁ బడి
యున్నవారిం బొడిచి పాపంబు గట్టుకొని నరకంబునఁ బడుట మేలె మహాస్త్రవి
దు లగురథికముఖ్యులయందు మేటియసం బరఁగి యింతకు మున్నేమిటం గల్మష
ము లేనినీయట్టివాని కిట్టిదుష్కర్మంబు గర్హ్యం బగునే యిది మడుఁగుఁజీర
యందు మసిదాఁకిన ట్లయ్యెడు సూర్యసంకాశుండ వగునీవు సూర్యోదయసమ
యంబునఁ [2]బ్రకాశప్రకారం బైనపరాక్రమంబున కుపక్రమింపు మనవుడు
నశ్వత్థామ గృపాచార్యున కి ట్లనియె. 82

సీ. నీచెప్పినది యెల్ల నిజము శాసింపంగఁ దగువాఁడ వై హితం బగుదెఱంగు
నా కెఱిఁగించితి నీ కేను జెప్పెద నేర్పఱ వినుమయ్య నెల్లనృపులు
గనుఁగొనుచుండ మజ్జనకుని సన్న ద్ధస్తోస్త్రుని నట్లు పాంచాలరాజ
సుతుఁడు ధృష్టద్యుమ్నుఁ డతిపాతకం బని కొంకక తల పట్టుకొని వధించె

ఆ. భీష్ము నాశిఖండిపేరఁ గృత్రిమసమ,రమున నర్జునుండు సమయఁజూచె
నరద మర్విఁ గ్రుంగ యనువు దప్పిన డిగ్గి; యెత్తుచుండఁ గర్ణు నేసె నరుఁడు.

ఆ. చేయి నరుఁడు దునుమఁ బ్రాయోపవేశప్ర,వృత్తిమైఁ బ్రశాంతచిత్తుఁ డైన

---

1 యెంతయు నొత్తి నొడివి కడవఁ. 2 ప్రకాశం బైనప్రకారంబున.

చ. పుణ్యపురుషు నట్టిభూరిశ్రవునిఁ గృష్ణు, ననుజుఁ డట్లు సంపె నాగ్రహమున.
పలువురు గూడి కౌరవనృపాలకు నొక్కరుఁ జుట్టుముట్టి వి
చ్చలవిడిఁ బాపకర్మ మనుశంక యొకించుకయేని లేక యూ
రులు గద నుగ్గు సేయఁగ మరుత్సుతునిం బురికొల్పి రిన్నిభం
గుల మును వారె కాదె చెడఁగ్రొచ్చిరి సంగరధర్మనేతువున్. 85

వ. వారి నెట్లు నిందింపవు మమ్ము నెట్లు వారించెద వాలింపుము. 86

ఆ. తొడలు విఱిగి నేలఁ బడియుండి ననుఁ గని, మానవేంద్రుఁ డట్లు దీనవృత్తి
నాడెఁ గొన్ని మాట లవి యంతరంగంబు, నందుఁ జిక్కఁ కినుక యలఁత సేసె.

వ. వాని వెలార్పవలయు మజ్జనకహాననసంతుష్టుం డగుధృష్టద్యుమ్నుండు లో
నైనయప్పాపాత్ములఁ బాపంబు తెరువున రూపుమాపెద దీనంజేసి కీటజన్మంబు
పాటిల్లినను మేల కాని యీకడంక మాన నేర నన్ను వారింప నెవ్వరివశం బగు
నని దిగ్గన లేచి యగ్గురుతనయుండు రథం బెక్కినం గనుంగొని యగ్గౌతముండు
ను గృతవర్ముండు. 88

ఆ. ఏకనిశ్చయమున నిట యేఁగుదెంచితి, మనఘు నీవు నేము నధిపుపనికి
నిట్టిమమ్ము వేఱు పెట్టి యొక్కటికార్య, మాచరించువాఁడ వగుట దగునె. 89

చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మహితాత్ముల కే నవశ్యముం
జని ద్రుపదాత్మజుం బొడివి చంపెద దుర్గతిఁ బోవుచావుగా
ఘనభుజశక్తిశౌర్యము నకంపితధైర్యమునుఁ వెలుంగ మీ
రును దెలివొంది [1]కూడికొన రూఢికి నెక్కుద మెల్లభంగులన్. 90

ఆ. ఒండుతలఁపు లుడిగి రం డని పోవ నా, రథికవరులు గడగి రథము లెక్కి
మొనసి చనిరి వారు మువ్వురు నగ్నిత్ర,యంబుఁ బోలి యొప్పి యప్పు డధిప. 91

వ. అట్లు చని నిద్రావివశం బైనపాండవశిబిరంబు డగ్గఱి రనిన విని ధృతరాష్ట్రుండు
సంజయున కిట్లనియె. 92

ఆ. రాజు గూల్చి జయముఁ దేజంబుఁ బొందిన, యత్యుదగ్రవిభవు లైనయరుల
శిబిర మాక్రమింపఁ జిత్తంబులందుఁ దెం, పొదవి మువ్వు రట్లు గదియు టరిది.

వ. వారు చేసినవిధంబు వివరింపు మనిన నాసూతసుతుండు విచిత్రవీర్యనందనున
కిట్లనియె నట్లు శిబిరద్వారప్రదేశంబునకు నడచి సహాయులం గడచి యశ్వత్థామ
యుద్దామరభసంబునం జన నుత్సహించె నట్టియెడ. 94

అశ్వత్థామకు శివుఁడు భూతాకృతి యై లోఁచుట.

సీ. క్షతితశోణిత మగుశార్దూలచర్మంబు పరిధానకరణి విభాసితముగ
నురగాత్మకము లైనయుపవీతములు హారములు నంగదంబులు పొలుపుమిగుల
వివృతవిశాలాస్యవివరంబు నిశితదంష్ట్రానికరంబు ఘోరంబు గాఁగ
భాసురకాంతివికాసంబు లగులోచనంబులు బహుసహస్రంబు లొప్ప

---

1 వచ్చినను... నెక్కుద మెల్లభంగులన్.

తే. నుగ్రమును సుందరంబును నుజ్జ్వలంబు, నై మహాకార మద్భుత మావహింప
భూత మొక్కటి భీషణస్ఫుర ణ మెసఁక, మెసగ నగ్గురుపుత్రుకఁ బ్టిదుర నిలిచె.

క. విను మాభూతం బిట్టిది, యని కలరూ పేర్పఁజీంప నమరులకు వశం
బె నరేంద్ర తదాకృతి గనుఁగొనిన భేదిల్లవలయుఁ గొండకు నైనన్. 96

వ. ఇ ట్లతనియగ్రభాగంబున నావిర్భూతం బైనయమ్మహాభూతంబు నాస్యకుహరం
బున నాసికావివరంబులఁ జెవులఁ గన్నుల నన్నింట మంటలు వెడలి మింట
నడరఁ దదీయతనుతేజోమరీచిసంఘంబుల శంఖచక్రగదాహస్తులై హృషీకేశు
లనేకులు వెడలి రి ట్లఖిలభూతభయంకరం బగునమ్మహాభూతంబు నాలోకించి
యవ్వీరవరుండు. 97

చ. హృదయమునం గలంక యొకయించుకయేనియు లేక వీరసం
పద యలరంగ భల్లముఖబాణతతుల్ నిగిడింపఁ బెద్దగా
వదనము విచ్చి భూత మనివార్యవిధంబునఁ ద్రావె బాడబం
బుదధిజలంబు ద్రాగెడుమహోగ్రసముద్ధతి వాని నన్నిటిన్. 98

చ. అతులశరంబు లట్లు వృథ యైనఁ గనుంగొని ద్రాణి రశ్మిమం
డితమహనీయశక్తి నిగిడించిన భూతముఁ దాఁకి యంత్యకా
లతిమిరవైరిమండలవిలగ్నమహోల్కయుఁ బోలెఁ బిన్నపి
న్నతునియ లై యడఁగె నరనాథ యతండు విషాద మందఁగన్. 99

చ. అలఘుతరాత్మసారుఁ డగునగ్గురుపుత్రుఁడు ఘోరఖడ్గముల్
బిలగతసర్పముం దిగిచి భీషణరేఖ నటించుభంగి న
గ్గలపురయంబునం బెటికి గాఢవిముక్తము గాఁగ వైచినం
బొలుపతి పోయె దూదిక్రియ భూతశరీరసమూగమంబునన్. 100

తే. సరభసంబుగఁ దోమరసమితిఁ జక్ర,వితతిఁ బరఁగించి పేర్చె నవ్వీరవర్యుఁ
డదియు నదియును దోడ్తోడ నల్ల నగుచు, మ్రింగె నమ్మహాభూతంబు మేదినీశ.

క. అలిగి యతండు నితాంతో,జ్జ్వలగద వైచుటయు నదియు సత్వరలీల
జలచర మామిషముం గొను, పొలుపు నెఱయ మెఱయ మ్రింగె భూతం బధిపా.

ఆ. ఇవ్విధమున సకలహేతులు వమ్మయి, పోవ నతివిషణ్ణబుద్ధి యగుచు
నట్టు నిట్టుఁ జూచు నతనికి బహుజనా,ర్దనులు దోఁచి రంబరమున నెల్ల. 103

ఉ. భీకరవిష్ణురూపములు పెక్కిటు లొక్కటుఁ దోఁప తీవ్రతా
పాకులమానసుం డగుచు నగ్గురుసూనుఁడు దుర్మదంబునం
జేకొన నైతి నట్లు కృపు చెప్పినసత్యహితోపదేశముల్
నా కిది పెద్దయే యని మనంబున ని ట్లని పల్కె వెండియున్. 104

ఆ. మహితశాస్త్రకలితమార్గంబు విడిచి ని,జేచ్ఛఁ బగఱి గెలువ నెవ్వఁ డరుగు
వాని నయ్యధర్మవర్తనక్రౌర్యము, దొవ్విధమునఁ జెఱుచు నింత నిజము. 105

సీ. గోవు బ్రాహ్మణు బాలకుని వృద్ధు నంధుని సఖుఁ దోడఁబుట్టువు జడుఁ బ్రమత్తు
మత్తుని గురుసి చిన్నత్తుని సుప్తుని [1]నంగన భీతుని నస్త్రశస్త్ర
నిహతి నొప్పించుట విహితంబు గా దని యార్యులు సెప్పుదు రట్టిధర్మ
మార్గంబు దొఱఁగి దుర్మంత్రంబుమ్రోఁ బగ యడఁగింపఁ గడఁగిన నసురవృత్తిఁ
ఆ. జేట కాక కార్యసిద్ధి గా నేర్చునే, పెద్ద యొత్తికొనిన భీతి మగుడఁ
బడుట కష్టసరణి బలిమి దయ్యముతోడఁ, జెల్ల దింక నేమి సేయువాఁడ. 106
ఉ. అక్రమవృత్తి గీడు తెరు వై ఫలియింపదె ద్రోణసూతి దు
ర్విక్రమనింద కర్హుఁడె సవిస్మయ మైనమనంబు భూతవృ
త్తిక్రమవేది గాదు గణుతింపఁగ నేమియొ యిమ్మహాద్భుత
ప్రక్రియ కాదికారణము పాపనిరూఢుఁడు నీతిఁ గాంచునే. 107
వ. అని పెక్కుభంగుల వగచి పల్లటిల్లినచిత్తంబుఁ బట్టుకొల్పి యిట్లని నిశ్చయించె.
శా. భావం బేకముఖంబుఁ జేసికొని యాపద్వ్యాంతభానున్ మహా
దేవుం బర్వతకన్యకాప్రియు దయార్ద్రీభూతచేతస్కు లో
కావిర్భావవివర్ధనాలయకృతివ్యాపారపారంగతున్
దేవేంద్రప్రముఖామరార్చితుని భక్తిప్రౌఢతం గొల్చెదన్. 109
ఆ. అఖిలదేవతామయాత్ముఁ డద్దేవుఁ డ, ట్లగుట నిఖలదైవికాపదుదయ
నిరసనం బొనర్చు నియతి నప్పరమేశుఁ, గొలిచి యిపుడ కీడు దొలఁగఁ ద్రోతు.
వ. అని యిట్లు నిశ్చయించి నియతుం డై రథంబు డిగ్గి ధరణీతలంబునం గూర్చుండి
భావంబున భూతనాథు నెలకొలిపి యక్కుంభసంభవుండు. 111

అశ్వత్థామ శివున కాత్మోపహారం బొసంగ నిశ్చయించుట.

సీ. స్థాణు నుగ్రుని శివు శర్వు నీశానుని భద్రప్రదుని శంభు రుద్రు గిరిశు
నవ్యయు శ్రీకంఠ హరుఁ బరమేశ్వరుఁ బురహరు నజుని శంకరుఁ త్రినేత్రు
బహురూపు విశ్వరూపత్వసంవ్యాప్తుని నంబికాహృదయేశు నమరవంద్యు
గణనాథు విభు శూలఖట్వాంగధరు జటామండలాలంకృతమౌళి నభవు
ఆ. నాశ్రయించి యతని కాత్మోపహార మ, ర్పించువాఁడఁ గాక పెక్కుతలఁపు
లేల నాకు [2]నమ్మహేశ్వరేశ్వరుఁ డట్టి, గతి యొనర్చె నది సుఖంబ కాదె. 112
వ. అని తలంచి భూతకృత్యం బైనపరాక్రమప్రతిబంధరూపం బుగ్గడించి. 113
క. ఏ నీయాపదఁ గడచిన, నానాభూతోపహారనవార్చన సీ
శానునిఁ బ్రీతుం జేసెదఁ, బూని ప్రమథగణము నన్నుఁ బొగడునటులుగన్.
చ. అని హృదయంబునం బలుకునమ్మహనీయచరిత్రముందటం
గనకపువేది దోఁచె నధికద్యుతిజాలము లుల్లసిల్ల నం
దనలము విస్ఫురత్పటుశిఖావలి నొప్పి వెలింగె దానికిఁ

---

1 నంగనాభిరతుని. 2 నమ్మహేశుఁడు దా నెద్దిగతి.

న్మనము దలిర్ప నిశ్చయమునం దెలివొందె నతండు నెంతయున్. 115

వ. అప్పుడు ప్రదీప్తవదనులుఁ బ్రజ్వలితనేత్రులు నేకపాదులుఁ గరితురంగసింహ సూకరాననసమానముఖులును దీర్ఘదంష్ట్రాకరాళాస్యులును మఱియు ననేక ప్రకారంబు లగువక్త్రంబులం బొలుచువారును వక్రాంగులు దీర్ఘదేహులు హ్రస్వశరీరులు నతిస్థూలకాయులుఁ గృశమూర్తులుఁ జింగళగాత్రులు నీలతనులు మఱి నానావర్ణంబులు గలుగువారును [1]బంచశిఖులును జటాధారులును గపాలధరులును మఱియు బహ్వంగికంబు లైనమాళితలంబులం బొలుపొందువారును లోనుగా వివిధవిశేషకృతస్వరూపు లగుననసంఖ్యాతప్రమథులు చిత్రాంబరమాల్యాంగరాగంబులు రత్నకనకమయభుజగాస్థిమాలాభూషణంబులును ధనుస్థూణకృపాణముసలముద్గరపరశుభిండివాల స్థూలప్రభృతిస్థిరప్రహరణంబులు మెఱయ మృదంగపణవడమరుఘుంటాగోముఖాదితూర్యంబులు మొరయ విస్ఫురద్ధ్వజపతాకాకుంచికలు శోభిల్లఁ బొడుచు నాడుచు నార్చుచు బొబ్బలిడుచు నవ్వుడు గఱచుచుఁ ద్రుళ్లుచు గురువులు వాఱుచుఁ గరటిబృంహితంబులుఁ గంఠీరవగర్జితంబులు శంఖరవంబులు భేరీధ్వనులుం బోనియెలుంగులు నెలంగ బెట్టిదంబు లగుపలుదెఱంగులపలుకు లెసంగ బ్రహ్మద్వేషు లగువారిమాంసరుధిరంబులఁ బూర్ణంబు లగుకపాలంబులు గరతలంబులం గొని యాభీలంబు లగుభక్షణపానంబు లాచరించుచు సోమపానశమదమతపోబ్రహ్మచర్యప్రముఖంబు లగుతమవిశిష్టకర్మంబులకు భవుండు విస్మయంబు నొందుంగాని యష్టగుణం బగునైశ్వర్యంబు నొందియుఁ దారు విస్మితులు గానియట్టిమహానుభావు లద్దేవునకు గౌరికి గజముఖషణ్ముఖులకంటె నర్మిలికిం బట్టగుభవ్యులు దివ్యజనస్తవ్యు లయ్యస్త్రగురుతనూభవు లెం పెఱుంగుటకు సాత్త్వికవ్యాపారఘోరత్వంబుఁ గనుంగొని వినోదించుటకు వచ్చి యతనిచిత్తంబునకు బెదరు పుట్టించువారై భీషణాకారంబుల నుల్లసిల్లిన నాధైర్యధుర్యుండు. 116

మ. వెఱ పావంతయు లేక వారిఁ గలయఁ వీక్షించి నెమ్మోమునం
జిఱునవ్వుఁ దుదిఁ దెంపుసొంపు వెలయం జెల్వంబు రెట్టింప నం
దఱుఁ గీర్తింప రథంబువిూఁదిఘనకోదండంబు చే నంది చి
చ్చుఱుకం జేరె నుదాత్తభంగి మహనీయోత్సాహసందీప్తుఁ డై. 117

ఆ. ఇవ్విధమునఁ జేరి యవ్వేదిలోపల, భాసమానుఁ డైనపావకునకు
దేహ మొక్కయాహుతిగఁ జేయుటకుఁ దగు, నంత లేక యులికి నతఁడు సూచి. 118

క. తనయురదమువిూఁదం గల, ధనుర్విశానము లసత్ప్రిదరజాలములం
గొనివచ్చి వేదియం దిం,ధనములుగాఁ బేర్చి తెంపు దలకొనుమదితోన్. 119

వ. పేర్చి యప్పరమేశ్వరు నుద్దేశించి. 120

క. తెఱఁ గెట్టిదియో నామది, నెఱుఁగ మదాత్మోపహార మిచ్చెద నీకుం

---

1 బంచశిరస్కులును.

గఱికంఠ వరము నాకుఁ బ,గఱిఁ బరిమార్పంగ శక్తి గలుగుటయ చుమీ.

వ. అని ప్రార్థించి. 122

క. ఆంగిరసకులజనిత మీ, యంగము శిఖియందు దీని నాహుతిగాఁ జే
యం గంటి భవద్భక్తి ను,సంగతమతితోఁ గృతార్థజన్ముఁడ నైతిన్. 123

క. అని పలుకుచుఁ బరమేశ్వరు, మనమున నిడి యూర్ధ్వబాహుమహితాకారుం
డును ఘనసమాధి యగుచుఁ, బిను ముతికెను గురుసుతుండు వేదికపైకిన్. 125

ఆ. ఉతికి ముంటలోన నుల్లంబు తెలి వొక, యింతయేనిఁ గుంద కిద్ధమూర్తిఁ
దేజరిల్ల నున్న ధీరవర్యునకుఁ బ్ర,త్యక్షు మయ్యె శివుఁడు దయ దలిర్ప. 126

ఆశ్వత్థామకు శివుఁడు ప్రత్యక్షంబై ఖడ్గం బొసంగుట.

వ. ఇ ట్లెదుర నిల్చినభక్తవత్సలుం డగుభవానీవిభుండు దరహసితముఖుం డగుచు
దివ్యావలోకనామృతంబు వెల్లిగొల్పిన నవ్వేదియందుఁ గమలాకరంబులో ను
న్నచందంబునఁ బ్రమోదంబు నొంది యున్నయన్నరోత్తమునకు నారాయణ
ప్రియుం డి ట్లనియె. 127

క. ఇమ్మెయి నీ దగుసత్కర్మము విశేషమునఁజేసి మానస మత్యం
తమ్ము ప్రియమందె నీకు వ,ర మ్మొసఁగఁగ వచ్చితిఁ ధరాసురవర్యా. 128

వ. అనవుడు. 129

తే. తనువు పులకలప్రోవు గా మనము గాఢ
సంభృతానందముగ శరాచార్యసుతుఁడు
విततసంభ్రముఁ డై వేది వెడలి సాఁగి
మ్రొక్కి లేచి ఫాలంబున మొగిచెఁ గేలు. 130

వ. అప్పుడు. 131

చ. అతనిమొగంబుమీఁద నొలయఁ మధురం బగుచూడ్కి పార్వతీ
పతి మృదురీతి నిట్టు లను భవ్యము లైనతపంబు సత్యము
ద్ధృతియును శౌచముం గలిగి నిశ్చలభక్తి యొనర్చుఁ గృష్ణుఁ డ
ప్రతిమసపర్య నాకు ననురక్తుఁడ నేనును నమ్మురారికిన్. 132

క. అతనికి సన్తానము సే,యుతలంపున భూతరూపయుక్తుఁడ నై వ
చ్చితి నినుఁ బొంచాలురపై, నతిస్ఫురణఁ బోవ నీక యడ్డం బైతిన్. 133

తే. తెల్లముగ నీదుచిత్తంబు తెఱఁగు గెఱుంగ, వలసి నే ని ట్లనేకమాయలు పొనర్చి
యస్త్రశస్త్రనిరాసంబు నాచరించి, కేలి సలిపితి వేయును నేల చెపుమ. 134

వ. కృష్ణసన్తానంబును గృతం బయ్యెఁ బొంచాలురకుఁ గాలంబు డగ్గఱి నేఁడు
దెగుదురు నీవు నాయనుగ్రహంబు వడసి తని యొక్కమహనీయఖడ్గం బవ్విప్ర
నిచేతి కిచ్చుచు నతం డెఱుంగ కుండఁ దేజోరూపంబున నతనితనువున నావేశిం
చె నిట్లు రుద్రుం డొలసినయగ్గురునందనుం డమందహర్షమయమూర్తి యై

యతులప్రభ నొప్పె మున్ను భూతంబుచేత నపహృతంబు లైనయస్త్రశస్త్రం
బులును బిదప వేదియం దిడినయాయుధంబులు నమ్మహావీరునితేరిపైఁ బూర్వ
ప్రకారంబున నుండె నప్పుడు ప్రమథగణంబు లదృష్టాకారంబు లైయమ్మహాత్మునిఁ
బరమాత్మఁ గొలుచుచందంబున బలసి రా రథారూఢుం డై పాండవశిబిరం
బునకు నాతండు నడవఁ దోడన కృపకృతవర్మలు నడచు రనిన విని ధృతరాష్ట్రుం
డు సంజయున కి ట నియె. 134

చ. అతఁ డటు లేపునం జనఁగ నాకృపుఁడుం గృతవర్మ యుఁ మహా
న్నతవరలాభగర్వితమనస్కుఁడు ద్రోణసుతుండు వోవఁగా
నితనిక్రియ [1]బలోద్ధతి సహిష్ణుత గల్గునె యొడ్డ కంచు సం
భృతభయచిత్తవృత్తు లయి పెంపఱఁ బోరు గదా పితేండికిన్. 135

వ. మఱియును. 136

మ. పటువేగంబున ముట్టి ద్రోణసుతుఁ డప్పాంచాలలోకంబుఁ ద
క్కటిభూపాలుర ద్రౌపదీతనయవర్గంబుఁ భుజాఖేలనో
ద్భటఖడ్గోల్లసనంబుపాల్పఱిచి తద్ధాత్రీతలం బెల్ల నె
త్తుట జొత్తిల్లఁగఁ జేసెనే రిపుచమూదుర్వారఘోరాకృతిన్. 137

క. పాండవశిబిరముఁ జొచ్చి య,ఖండితపౌరుషము వెలయఁగాఁ గలశోజపు
త్రుం డది యంతయు మత్పు,త్రుం డరిగెడితెరువునం దరుగఁ జేసెఁ గదే. 138

వ. సమరప్రకారం బంతయు సవిస్తరంబుగా నెఱిఁగింపు మనుటయు నతం డి
ట్లనియె. 139

తే. ఇవ్విధంబున గురుసుతుఁ డేపు మిగిలి,చనఁగఁగృపుఁ డునుగృతవర్మయును దలిర్చ్చి
కడఁక నతనితో నడచిరి గాని వారి,వలన నించుకయును నరవాయి లేదు.140

వ. ఇట్లు తనకెలంకుల నడచునవ్వీరుల నాలోకించి యాచార్యసుతుండు సంతో
షించి. 141

ఉ. మీరును దెంపు సొంపెసఁగ మిక్కిలి బీరము లావు చూపఁగాఁ
గోరి కడంగి పైఁబడుటకుం దగి యుండదు వీడు మీబలో
దారతప్రాపునం జని యుదగ్రభుజావిభవంబు పెంపు సొం
పారఁగ నవ్వీరోధినిచయంబు సమస్తము నేన త్రుంచెదన్. 142

వ. అని యిట్లు వారి నగ్గించి వాకిట నిలిపి మహనీయబాణబాణాసనంబులు వహిం
చిసు ప్రసుప్తసకలజనం బైనయాశిబిరంబుఁ జొచ్చి తాను మున్న గతాగతజనం
బులవలనఁ బ్రసంగాధీనతం జేసి యవ్విడిదలతెఱంగును నిట్టిట్టివి వారిసన్నివేశం
బు లిచ్చ టిచ్చట నని సాభిజ్ఞానంబుగా విని యునికికతంబున నరసికొని పోవ
నేర్చి తొలుత ధృష్టద్యుమ్నుసదనంబునకు నరిగి బాణబాణాసనసహితం బై
యున్న రథంబు డిగి రుద్రు నుద్దేశించి మానసంబున.

---

1 బరోద్ధతి.

క. ధూనితి నిష్ఠమెయి న్నిను, నానాభూతోపహారనవ్యార్చన నీ
కే నొనరించెద నది యీ, శానా కైకొనుము సుప్రసన్నుఁడ వగుమీ. 144

వ. అనుచు నరిగి. 145

తే. అచటిజనములు పగలింటి యాహవమున, శ్రమముబొందియు నిశ్శేషశత్రునాశ
నమున నూఱటఁజేసియు నమితనిద్ర, నొంది యత్యంతవివశులైయుండ నతఁడు.

వ మందగతిం బ్రవేశించి యన్వేషించి. 147

చ. తెరయును మేలుకట్లుఁ దగు దీవియలుం జెలు వొంద మేటిచ
ప్పరమునఁ జాలహృద్య మగుపాన్పున నూఱడి నిద్రవోవున
గ్గురువధకారి గాంచి కడుఁ గ్రోధము మోదము సందడింప సు
స్థిరతఁ బదప్రహారమునఁ [1]దెల్పెఁ దృణీకరణాభిరాముఁ డై. 148

వ. తెలిపినఁ గను విచ్చి తన్నుం జూచి యెటోఁగియుఁ గలంగక రణదుర్మదుం డైన
యాద్రుపదనందనుఁడు దిగ్గన లేచినం దనచేతివిల్లు విడిచి యతనితలఁ బట్టు
కొని పెడ మఱలఁ దిగిచి యబ్బలియుండు. 149

ఉ. నేలపయిం బడం దిగిచి నిష్ఠురభంగి నురస్థలంబు మ్రోఁ
కాల నొగిల్చి యేపున మొగం బతిదారుణముష్టి నొంచె ని
ద్రాలసవృత్తి నంగములయందు బలంబును బుద్ధినేర్పునుం
జాలనియవ్విరోధి వివశత్వముఁ బొందఁగఁ జేసె వ్రేల్మిడిన్. 150

వ. ఇవ్విధంబున నతనిచేత ధృష్టద్యుమ్నుండు. 151

చ. వివశత భీతిఁ బొంది కడువిహ్వలుఁ డై తనుఁ జూడ ద్రోణసం
భవుఁడు వెసఁ శరాసనము వాపి గుణంబు తదీయకంఠమున్
దవులఁగఁ జేర్చి వాగురవిధం బొడఁగూర్చి మనంబు విక్రమో
త్సవమున నుబ్బఁగాఁ బశువుఁ జంపెడుచాడ్పునఁ జంపువేడుకన్. 152

వ. ఉరంబును మెడయు నిరుగాలం ద్రొక్కినఁ ద్రోచియు ధైన్యంబు దోఁప
గొళ్ళ గీఱియు నిస్తరింప లేక యెలుంగు వెడల కున్న నెట్టకేలకు మాట వెడ
వెడ యెలుంగ వచ్చు తెఱంగునఁ బొంచాలవరుం డమ్మహీసురవరున కిట్లనియె.

క. గురుపుత్ర శస్త్రనిహతిం, బొరిపుచ్చుము తడయ నేల పుణ్యాగతికిఁ జె
చ్చెరఁ బోవునట్లు సేయుట, పరికింపఁగ మేల కాదె పగతుర కైనన్. 154

వ. అనిన విని యశ్వత్థామ యతనిమొగంబు చూచి. 155

క. వినుము గురుద్రోహికిఁ గ,ల్గునె యుత్తమగతి నితాంతకుత్సితభంగిం
దునిమితివి నీవు గురు నే,నును దుర్విధకరణమున నినుం దెగఁజూతున్. 156

ఆ. అనుచుఁ బెలుచ నొంప నచ్చటిజనములు
గలఁగి యపుడు మేలుకాంచి చూచి

---

1 దెల్పెను ద్రౌణి రణాభిరాముఁ డై.

భ యము దో ఁప ఁ గడి ఁది బలు గా ము గా ఁ దమ
యుల్లము ల ఁ దలం చి యొ ది ఁగి యుం డ. 157

అశ్వత్థామ నిద్రాపరవశుం డగుధృష్టద్యుమ్నుం జంపుట.

ఉ. కా లను గే లనుం జదిపి గంధకరిం దెగటార్చు సింహమ్ము
బో లుచు ఁ బేర్చి యా ద్రుపదభూపసుతుఁ సమయించె వేదన
ఓ ల ఁగ రో ఁజ ఁగా బ్ధిమఱుం బొరలంబడి లాల గ్రక్క న
వ్వా లుమగండు వాక్పరిభవంబు ఁ దలంచుచు ఁ [1]గ్రౌర్యధుర్య్యుఁ డై. 158

క. ధృష్టద్యుమ్ను ని ని ట్లని, కష్టవిధిప్రాప్తమరణు ఁ గావించి మహా
వష్టంభోజ్జ్వలుఁడును సం,హృష్టాత్ముఁడు నగుచు వింట నిడియె గుణంబున్.

వ. ఇట్లు సజ్యం బయినచాపంబు ముష్టి నమర్చి యాచార్యనందనుండు. 160

ఆ. చప్పరంబు వెడలి చనుదెంచి [2]యల్లని, నగవు నెఱయ సూతుమొగమునందుఁ
జూడ్క వొలయ రత్నసుందరం బగునిజ, స్యందనంబుపైకిఁ జనియె నధిప. 161

మ. అరదం బిమ్మెయి నెక్కి. యుబ్బి శిబిరం బాప్రొద్ద నిశ్శేషతం
బొరయం జేయుకుతూహలంబు మది నుప్పొంగ లసన్నేమిని
ష్ఠురనాదంబు ప్రమోదమున్ బెనుప రక్షోభూతచిత్తంబులం
బరవీరావలియిండ్లకందువ లెడం [3]బాటించుచుం బోయినన్. 162

తే. పీనుఁ గై యున్న పాంచాలసూనుఁ జూచి, రక్షకులును దదీయపురంధ్రులును స
మగ్రశోకాంధకారనిమగ్నచిత్త, వృత్తులై యేడ్చి రెలుఁగులు మిన్ను ముట్ట.

క. ఆకలకలమున మేల్కని, యా కెలఁకులయిండ్లరాజు లది యేమనుచున్
వే కదియం గని యాజను, లాకులరవ మెసఁగ నిట్టు లనిరి నరేంద్రా. 164

క. రక్కసుఁడో మానిసియో, నిక్క మెఱుంగము వధించె నృపసూనుని వీఁ
డొక్కరుఁ డుదగ్రుఁ డై రథ, మెక్కి యరిగెడుఁ దురాత్ము నెయిదుఁడు కడఁకన్.

వ. అనిన విని యన్నరపతులు తల లెత్తి చూచి పోనీక పొదువుం డనుచు సపరి
వారంబుగా నడరి యశ్వత్థామం బొదివిన నుద్దామప్రకారంబునం దిరిగి
మూఁపులు పెరుఁగ నొనయంబు సారించి. 166

మ. ఖరనారాచపరంపరావిహరణక్రౌర్యంబునఁ ఖాతని
ష్ఠురభల్లప్రవిసారదారుణతరక్షోణీశులం దబ్బలో
త్కరముం గేలియవోలె గీటడఁచె దోర్గర్వం బఖర్వంబుగా
వెరపుం జేవయు భూతములో వొగడ నవ్వీరుండు ధీరోద్ధతిన్. 167

వ. తదనంతరంబ యుత్తమూజునిలోఁగిలి చొచ్చి కృపాణపాణి యై యరదంబు డిగ్గి
యరసికొని యతనియభ్యంతరమందిరంబుఁ బ్రవేశించి. 168

సీ. అలికిడి మేల్కనునతఁ ధృష్టద్యుమ్ను బట్టినక్రియఁ దలపట్టి యాడ్చి

---

1 శౌర్యధుర్య్యఁ. 2 యెట్టని. 3 భావించుచుం.

యాతనిఁ జంపినయట్టులు పశుమరణాతికౌతుకమున నవనిఁ బెట్టి
చంప నచ్చేరువఁ జప్పరంబున శయనించు యుధామన్యుఁ డెతేఁగి కడఁగి
చనుదెంచి రాక్షసుఁ డని తలంచియుఁ గొంకు పెట్టక పెనుగద బెట్టు వ్రేయ
ఆ వ్రేటు వడి చలింప కాటోపదీపితుఁ, డగుచు గుతనూజుఁ డక్కుమారు
నగ్రజస్తుఁ బోలె నుగ్రత వధియించెఁ, గాని ఖడ్గలీల గలుగదయ్యె. 169

వ. ఇట్లు ద్రుపదపుత్త్రుల నొక్కుమ్మడి నిరువుర గీటడంచి యబ్బలుముగండు. 170

శా. కాలాకారతఁ బేర్చి దోర్లసితఖడ్గస్ఫారసాంద్రప్రభా
జాలం బొప్పఁగ నిట్లు సొచ్చి లఘుసంచారంబు శోభిల్లఁ బొం
చాలవ్రాతముఁ గ్రీడమై దునిమె రక్షశ్రేణి మాంసంబుఁ గీ
లాలంబుం గబళించి త్రావి మదలీలాలోలతం గ్రాలఁగన్. 171

వ. అట్టియెడ. 172

శా. నిద్రాసక్తునిఁ గొంతమేల్కనినవానిఁ సుప్రబుద్ధాత్తుఁ డై
యుద్రేకంబును శౌర్యసారమును బాహాల్లాసముం జూపఁ జం
చద్రేఖం దిర మైనవానిఁ దను నుత్సాహోగ్రతం దాఁకి యు
న్నిద్రస్థైర్యరసముద్ధతిఁ మెఱయువానిం దున్మె నేకాకృతిన్. 173

వ. మఱియు నతండు. 174

అశ్వత్థామ కరితురంగంబులపై తుటికి నటికుట.

స్రగ్ధర. తుండంబుల్ నుగ్గునుగ్గై తొరుఁగఁగఁగ జులుకం ద్రుంచుఁ గుంభస్థలంబు
ల్ఖండించున్ మౌక్తికంబుల్లలయఁగఁ జెదరం గాయముల్ ప్రేవుఁబ్రోవుల్
చండంబుల్ సాంద్రరక్తస్రవమున బెరయన్ జాల్వడన్ వ్రేయు నిమ్మై
కుండాలశ్రేణి మాయించుచు వెలిఁగి హయస్తోమశాలాగతుం డై. 175

ఉ. కొన్నిటిపాదముల్ నటుకుఁ గొన్నిటిమోరలు సెక్కు లీలమ్మెఁ
గొన్నిటికంఠముల్ దునుముఁ గొన్నిటివీఁపులు వ్రచ్చు నుబ్బునం
గొన్నిటిసర్వగాత్రములు క్రూరవిచేష్టితవిభ్రమంబు దో
పన్నుఁ బ్రమాదముఁ బ్రౌఢబలభాసితభూరిభుజానిహారుఁ డై. 176

వ. ఇబ్భంగిఁ బీనుంగు పెంట లైనపాంచాలురవిడిదల వెడలి విజయోద్దామముండగున
శ్వత్థామ చల్లడము దట్టి మొదలయినపరికరంబులు పాటించియున్న గనపలోఁగిల్లి
కుం జని తొలుత దొరలం దునుముచుఁ బరిజనమాతంగతురంగమండలంబుల
మట్టి విదళనవినోదంబులు సలుపుచు నొక్కొక్కయెడ మార్తురు మేల్కొని
పన్ని మారొక్కొనిన మారి మసంగినట్లు మృత్యుదేవత గెరలినచాడ్పున జముండు
నలిరేఁగినకరణిఁ గనుపుగొట్టి కాలుకాలం బెనంగినపీనుంగులను గనకరత్న
వలయంబులఁ జెలువందుచేతులను దునిసిపడినకరికరంబులతో సరసమాడు
చెలువునం జలనంబు నొందుచరణంబులను నావ్రలించుతలలను వేదండదంత

ఖండంబులను ఘోటకముఖలేశంబులను రథావయవశకలంబులను మడువులు గట్టునెత్తురులను గుప్పలు గొనుకండలను బెనంగొనుప్రేవులను బెనుతిట్ట లగు నెమ్ములను మూర్తిమంతంబు లయినట్టియద్భుతంబునకు భయానకంబునకు బీభత్సంబునకు నన్నేల నెల వగునట్లుగాఁ జేయుచుఁ జెలంగి చెలంగి మలంగి మలంగి తనకరవాలలీలలు భూతబేతాళంబులకుఁ బ్రీతిఁ బెనుపఁ జతురంగంబులం బాతి నను బీఱువోయినను దెరలినను గలంగినను ద్రొలంగినను దటిమినను నటిమినను గిట్టినను మట్టినను దాను వానిం బొదివి పొలియించుచు బలువిడియు నుబ్బును వెరవును బరుసఁదనంబు నొక్కచందంబునఁ జెల్లు నం దొక్కటి నైనను దక్కనీక యంతకంతకు నెక్కుడగుకోపంబున నాటోపంబుదీపింప వాదరఁజిక్కనయెముక తునుకలు గోఁదాడలకైవడి గలిగి రుధిరానులేపనంబున నాభీలం బగుననిపట్టిక ఘోరాకారయైనరాక్షసి పగతుర గీటడంగించుటకుఁదనకుఁ దోడువచ్చిన తెఱం గున మెఱయఁ జేదిసైన్యసన్నివేశంబు లోనుగాఁగలపలుచోట్ల గమలాకరంబు సొచ్చినఘునలులాయంబు రేఖయుఁగేవినంబుఁ దటిసినమ త్తకుండాలంబుపోల్కి యును గాంతారంబు దరికొనుదావపావకువిధంబును దోఁప విహరించుచు వల యుతటి రథం బెక్కుచుఁ బాదచారి యై విక్రమించుచు వెరవు దొరకొనినయ ప్పుడు డిగ్గుచు నగ్గలికమై బెరయఁ బెనంగి పగతురర క్కంబున సిక్తంబైనశరీరంబు దారుణప్రకారంబున నుల్లసిల్లఁ దన్ను సకలజనులు దానవుం డని తలంపఁ బెం పారుభీషణోద్ధతిఁ బ్రవర్తిల్లుపరాక్రమక్రీడ నతిశయిల్లి రాజమందిరంబు సొర నప్పళించుచుఁ దద్ద్వారంబున కభిముఖుం డై యరిగె నట్టియొడ. 177

సీ. కలయంగ వీడు మేల్కని యమ్మహావీరుఁ డొక్కఁడ మెలఁగుటయును నతండు
దొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచి తద్బంధుసంతతి గీటడఁచి యోధదంతితురగ
చయముల నెల్లను సమయంగఁ జూచుచు రాకయుఁ గర్ణపరంపరావ
గతమున సన్నాహగాఢమై యొక్కడెక్కుడ యని నడఁగి శిఖండి ద్రౌప

తే. దేయులను దానుఁ బన్ని యుద్వృత్తశౌర్య
[1]మానతుంగప్రభద్రకమాత్స్యకతతులుఁ
దోడ బలువిడిఁ దఱుమంగ ద్రోణతనయు
మొట్టి శస్త్రాస్త్రచయముల ముంచుటయును. 178

వ. వారల నేర్పడ నాలోకించి. 179

ఉ. అగ్గురునందనుండు హరిణావలిఁ గాంచి కుభృత్తటంబు వే
డిగ్గుమృగేంద్రుచాడ్పునఁ గడిందిమగంటిమి యుల్లసిల్లఁగా
డిగ్గి రథంబు చోద్యపువడిం [2]గలయ్య బెరసెం గరంబులం
దగ్గల మైనఖేటకము నద్భుతఖడ్గముఁ దేజరిల్లఁగన్. 180

---

1 తంగి ద్రుపదప్రభద్రకబలవితతులు. 2 గవిసెం గినుకం.

మహాస్రగ్ధర. చతురంగచ్ఛేదకేళీసరభసకలనాశ్చర్యధారేయనానా
గతులం దన్నెల్ల వారుం గడిఁదియసుర నాఁగా నతిక్రూరచేష్టో
ద్ధతి యొప్పం జొచ్చి సైన్యాస్త్రముల నతనియస్త్రంబులం ద్రుంచి వీఁకం
బ్రతివింధ్యుం గిట్టి రెండై పడఁగఁ దునిమెఁ దద్భాసమానాంగయష్టిన్. 181

వ. ఇవ్విధంబున ధర్మతనయనందనుని సడుము దెగ నడిచి యార్చి పేర్చిన. 182

మహాస్రగ్ధర. అతిశోకక్రోధవేగవ్యథితహృదయుఁ డై యశ్వసాదిత్వవీరో
ద్ధతిఁ బ్రౌఢస్ఫూర్తి సెలొ్వందఁగ సబళముఁ దద్ధాత్రముం జొప్పొఁ బూఁచె
న్నుగ్రితసోముం డల్లఁ బట్టె న్గురుసుతుఁ డదియుఁ[1]స్రుక్కఁ చెన్నార నల్క
న్నృతఖడ్గుం డైనఁ జేయు న్నిరముఁ దురగము న్వ్రేల్మిడిం ద్రుంచి వైచెన్. 183

వ. ఇవ్విధంబునఁ జిత్రవధంబునకు గోచరుండై నకీచకాంతకతనయుం గనుంగొని. 184

మహాస్రగ్ధర. నినుఁ గూడఁ వీఁడె వచ్చెఁ నృపుఁ డనుచు శతానీకుఁ డాభీలచక్ర
బున నశ్వత్థామవక్షంబునను రుధిరముం బొంగఁగాఁ జేయ నప్పా
టున నీడంబోక బల్వేటున నిలఁబడ నాటోపముం జూపి యంతం
దనివో కాదుర్జయుం డాతనిశిరమును దద్ధాత్రముం బూపె లీలన్. 185

వ. ఇట్లు నకులసూనుండు సమసిన. 186

మహాస్రగ్ధర. శ్రుతసేనుం డప్పు కోపస్ఫురదరుణమరీచుల్ దలిర్పంగఁ జక్రు
ద్విగ్నతయం[2]బుం గెంపునం బొందినచెలువము సందీప్తఘోరంబుగా బె
ట్టతనిం జంచద్గదఁ ద్రేయఁగ నుఱక తదాస్యచ్ఛిదాస్ఫారకేళీ
చతురుండై యక్కుమారుఁ జమునకడ కనిచెం జండదోర్దర్ప మొప్పన్. 187

వ. ఇత్తెఱంగున వికృతాననుం డై పడి మృతుం డైనసహదేవసుతుం జూచి రోషం
బునం బేర్చి. 188

మహాస్రగ్ధర. విత్తజ్యానాద మాశావితతి నినిచి దోర్వీర్య మేపార బాణ
ప్రతతిం దన్నింప వీఁకం బలక జడియుచుఁ బల్విడిం బేర్చి చంచ
ద్గతిఁ గ్రీడం దంతిహేలాదళనరతమృగేంద్ర[3]స్ఫురన్మూర్తి దోఁపఁ
శ్రుతకీర్తిం గిట్టి కంఠత్రుటనవిలసనారూఢి నవ్వీరుఁ డొప్పెన్. 189

వ. ఇట్లు ద్రౌపదీతనయపంచకంబు పంచత్వంబు నొందినఁ గ్రోధాతిరేకంబునఁ బ్ర
భద్రకులును శాంతనహాంతకుండును ధృష్టద్యుమ్నాంతకుఁ జుట్టు ముట్టి. 190

చ. శరములఁ దోమరంబులను జక్రములఁ వెసఁ గప్పి బెట్టు ము
ద్గరకరవాలకుంతముఖదారుణహేతుల నొంప నాతఁ డు
ద్ధురగతులం బ్రభద్రకులఁ ద్రుంచుచుఁ గేళి యొనర్పఁ గా శిఖం
డి రుచిరమార్గణంబు భ్రుకుటిస్థలి నొంచె సముద్భటోష్ణతిన్. 191

---

1 స్రుగ్గఁగా జేయ. 2 బుగ్రంబునం బొంది. 3 క్రమస్ఫూర్తి దోఁపఁ.

అశ్వత్థామ శిఖండిం బొదివి చంపుట.

క. గురుసుతుఁడు క్రోధమయ మగు, బరవసమున నప్పు డాద్రుపదనందనుమే
నిరువతీయ గాఁగ నేసెను, [1]శిరము నుదగ్రతఁ గృపాణశిక్షఁ మెఱయఁగన్.192

వ. ఇవ్విధంబున దొరలు దెగిచను బాంచాలప్రభద్రకమత్స్యసైన్యశేషంబులు
వోక పెనంగిన నతండు మాతంగవితానవిదళనం బప్పుడు సలిపినకంఠీరవంబు
తనమీఁద హరిణకులంబు గవిసిన నెట్టి దగు నట్టివాఁ డగుచుఁ బేర్చి యార్చె
న త్తెఱంగుతుములంబునఁ బొడగానమిఁ బాండునందనులు కృష్ణసాత్యకులును
నాశిబిరమున లేక యునికియెఱింగె నప్పుడు గనుంగొనుజనంబులకు నితం డశ్వ
త్థామ యనుబుద్ధి వొడమె నది యెట్లనినఁ గురుపాండవులు భండనంబుఁ జేయం
దొడంగినయది మొదలుగా రాత్రు లచ్చటిజనులు నీలతనువును రక్తాస్యనయ
నయు రక్తాంబరధరయు రక్తమాల్యానులేపనయు నగులేమ యొక్కఁతి దమవీటి
వారు నిద్రపోవుచుండఁ దలలు వీడ మేనులు వికృతంబులై వ్రేలం బాశంబులఁ
గరితురగసహితంబుగా బంధించి ఘోరసంరంభంబునం దెచ్చి తెచ్చి యశ్వ
త్థామయగ్రభాగంబునం బెట్టు నుగ్రభావంబున నతండు దునుముచు నార్చు
చునికిఁ గలలుగాంతు రట్లగుటంజేసి నిద్రాసక్తులం జంపుటయు నవ్విధంబునా
ర్పును నేర్పడ ననుసంధించి యక్కలలఫలంబు గాకేమి యని తలంచి చొచ్చి
పోటునకు నయ్యరాతి రాత్రిమై వచ్చుట నిశ్చయించి యశ్వత్థామఁగా నెఱింగి
రవ్వీరుండు మెఱుంగు మెఱచినట్లు వివిధగతులఁ జరించినం జెండాడినం జూచియు
సీడంబోక రణక్రీడ సల్పిన నబ్బలుమగండు సముద్దండబాహుదండవిలాసుండై.

మహాస్రగ్ధర. తలలక్ హస్తములం బాదములఁ దనువులం దత్పదేశంబుఁ గప్పుం
దొలఁగించుక్ వానిఁ గ్రొన్నెత్తురు వఱపి హయస్తోమదంతిప్రతానం
బుల మేదోమాంసఖండంబుల దనుజమహాభోజనం బొవహించు
[2]న్మలఁగం బాఱుం జెలంగు న్మలి నెసఁగు జయోన్మత్తుఁ డై మానవేంద్రా.194

తే. అట్లు విహరించి హతశేషు లైనజనులు
పాఱఁ గనుఁగొని రథ మెక్కి పటురయమున
వారి వెనుకొని మెఱుఁగువాలారుతూపు
గములు వరఁగించి యందఱ సమయఁ జూచి. 195

క. [3]ఆకలన నట్లు సేసి మ,హాకులజనతతులు గాఁగ నన్యస్థలులుక్
భీకరరథగతుల నుద, గ్రాకృతి యై మెఱసి యమ్ము లడరింపంగన్. 196

వ. ఇ ట్లెసఁగుబహుళకోలాహలంబున హయంబులు నిభంబులుఁ గట్లు దెంచుకొని
కల్పయంబోతెఁ బాఱుటయు గోడిగలక్కె దంతపాతకలహాంబులం గెరలుగుండ్ల
క్రందునను నొండొంటిమదగంధంబులు సహింపక మార్కొని పోరాడు

---

1 శిరంబు మున్నుగఁ. 2 న్మలిఁ బాడుక్ చీల నవ్వు న్మలి. 3 ఆకదన మట్లు.

సామజంబులసమ్మర్దంబునను గాళ్లు దునిసియుఁ జేతులు నలిసియు నురంబు లవిసియు వెన్నులు విఱిగియుఁ బ్రక్కలు నొగిలియుఁ దలలు పగిలియుఁ జూఁపకట్టువడి చదిసియుఁ గ్రంతల నిఱికటుంపుఁజోట్ల మానవకోట్లు పీనుంగుతిట్ట లగుచుండఁ బలకయు వాలునుం గొని యవ్వాలుమగండు వేడుకం దేరు డిగ్గి యగ్గజంబులను ఘోటకంబులను బొదివి పాటవాటోపం బొప్ప విపాటనవినోదంబు సలిపె నప్పుడు గొందఱు నెఱియ మేల్కానని భ్రమను భయంబునను బొదంబులు గుఱవడఁ బాఱ లేక నెల వెడలినయెలుంగుల నస్తవ్యస్తప్రమాట లాడఁ గొందఱు జనకసహోదరాదు లగుబంధువులఁ బేరుపేరం బిలుచుచుం దిరిగి కనుదిరిగి తమవారు గానివారలచెట్టలు వట్టుకొని చనఁ గొందఱు కైదువులు గొని కదిసి నిదురకన్నులం బొదువుచెలులను జుట్టంబులను బగఱి యని సమయింపఁ గొంద ఱెదురుగాఁ జనుదెంచినవా రిది యేమి యని యడుగ నశ్వత్థామ సొచ్చి పొడుచుచున్నవాఁ డనిన వా సుదేవార్జునులు శిబిరంబున లేమి నప్పాపాత్ముని కిట్లు సేయ వచ్చెం గాక వారున్నఁ దన్ను గాసి సేయరే యని పలుకఁ గొందఱు బీభత్సుం డిట్టిపరాక్రమంబు సేసినం జూచి మనంబున రోయ కుండునే యతం డెన్నఁడేనియు వాహనవికలుఁడైనవానినిఁ జేత నాయుధంబులు లేనివానిని దల వీడినవానిని వెఱచినవానిని వెఱఁగుపడినవానిని నిద్రించువానిని నొంచు నే యనియర్జును నగ్గింప నయ్యందఱు నగ్గురునందనుండు గురుతరం బయినకురురాజుపరిభవంబు లప్పటప్పటికిఁ దలంపఁ బెంపారుదారుణక్రూరత్వంబునఁ గోలుమసంగి యించుకయరవాయి గొనక చెండియుం ద్రుంచియుం జించియుఁ దుమగమడుగుఁ జొచ్చినమాతంగంబుపగిది బడలువడం జేసె నాసమయంబున. 197

సీ. ఆయోధవరుబారి కగ్గంబు గాక దవ్వుల భీతిఁ దలలచీరలును వీడఁ
బాదంబు లట దొట్రువడఁ బాఱి కొందఱు మానవాధీశులు సైనికులును
విడిదల వాకిట వెడలుచోఁ గృపకృతవర్మలఁ గని వణువట్లు వట్టు
పెదవులు దడుపుచు సదయతఁ గావరే యనుచు మ్రొక్కఁగ నమ్మహాత్ములపుడు
తే. రాక్షసావేశసంభృతక్రౌర్య లగుట, నధిప యాత్మీయమానుషహాని దలఁప
లేక వారలఁ బొదివి యనేకభల్ల,దారితులఁ జేసి రందఱుఁ దరతరంబ. 198

క. ధరణి నెఱి దప్ప నొఱగిన, కరిహయనరచయము లొఱలఁ గాఁ గరుణము భూ
వర యిరసె శిబిరమునఁ దన, కరయఁగఁ జేరుగడ లేమి నది వృథ యయ్యెన్. 199

వ. అట్టియెడ. 200

మహాస్రగ్ధర. దనుజవ్రాతంబు కాంతాతతియును బ్రజలుం దారు నానావిధోగ్ర
ధ్వను లాకాశావకీర్ణత్వమహిమఁ బొరయం దంష్ట్ర లత్యంతఘోర
త్వనిరూఢిం బొంద నార్చుం దఱచుగ నగు నుత్తారసల్లాపముల్ సే
యు నలిం గ్రందారఁ బైపై నురవడిఁ గవియుఁ హుంకృతాభీలభంగిన్. 201

వ. ఇవ్విధంబున వివిధవికారాననంబులు బహుభంగికకరపాదంబులు గలుగునపరి మితక్రవ్యాదులు గవిసి మేదోమాంసమస్తిష్కమజ్జంబు లానుచుం జవి యైన వానిఁ బుత్రమిత్రకళత్రాదుల కొసంగుచు-నన్యకోటి బెరసినయెడఁ ద్రోద్రో పులాడి యవియుఁ గైకొనుచుం గీలాలపానంబున మత్తిల్లి నృత్యంబులుసేయుచు మఱియు ననేకప్రకారంబుల విహారంబు సలుపుచు నుల్లసిల్లిరి పదంపడి యఱి బీనుఁగు లొఱలుటయును దానవగణంబుకలకలంబును డిందువడియె నప్పుడు జగంబులు గొని కాలినకాలాగ్నియుంబోలెఁ బాండవశిబిరంబు నిరవశేషం బుగా సమయించి శమియించి చాపాచార్యనందనుండు మేనెత్తుట జొత్తిల్లి మో హాంధ్యంబుతోఁ గలసి యునికింజేసి సాంద్రతరరక్తసిక్తంబు లైనబాహుఖ డ్గంబు లేకద్రవ్యంబుచందంబు నొంద మరలి తాను బ్రవేశించుతఱి నెట్లుండె నట్ల నిశ్శబ్దం బైనయవ్విడిదల వెడలుచుండఁ దెలతెల వేగె నిట్లు ప్రతిన నెఱపి కృపకృతవర్మపాలికిం జనుదెంచి వారలతోఁ నిట్లనియె. 202

అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృపకృతవర్మలఁ గూడికొనుట.

సీ. సకలపాంచాలురు సమసిరి పాంచాలికొడుకు లందఱు జమునకడకుఁ జనిరి
చేదిమాత్స్యప్రభద్రాదిబలంబులు నిరవశేషంబుగా నేలఁ గలిసె
మాటలు పెక్కేల మానిసి గుఱ్ఱి మేనుం గనుపే రెల్లఁ ద్రుంగెఁ బాండు
భూవరనందను లేవురుఁ గృష్ణుఁడు సాత్యకియును నెందుఁ జనిరొ కాని

తే. తండ్రియును నేలినాతఁడు దైన్యపడిన, దాని కరులపై వచ్చి యీశానువరము
గాంచి మీరలుపెనుఁ బ్రోపుగాఁగవీడు, దటియటకునెంతదగునంతపటుపఁగంటి.

వ. అని చెప్పిన వినుచు మున్ను రాఁకుసావేశంబునంజేసి నీచపరాక్రమంబు లాచ రించి తదనంతరంబ తెలిసి యారథికవరులు వగం బొగులుచున్నవారు గావున నగ్గురునందను నగ్గింపం దలంపక యూరకుండి తమమనోవిక్రియ యతం డెఱుం గకమున్న తలలు వంచుకొని తగుతెఱంగునఁ బొగడిన నతండు.

తే. పాండుతనయులు నాచేతఁ బట్టువడుట, తెగుటగలిగిన ననుఁ గొంతపొగడఁదగును
జలమునై రిత్తవాండ్రను జంపుటరయ, మీరు గొనియాడునంతటిపౌరుషంబె.

వ. అనిన విని వారలు ధృష్టద్యుమ్నప్రముఖపాంచాలురను ద్రౌపదేయులను బేరుకొని వారివారిబలంబులను మాత్స్యానీకప్రభృతిసైన్యంబులను నొక్కరూపేనియుఁ ద్రిక్కకుండ నొక్కరుండవ రెండుజాములలో నేలం గలి పితి కచం బచ్చెరువు గాదె యని యతనిం గొఁగిలించుకొని రనుటయు సంజయు నకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 206

క. కురుపతికి-జయము గోరెడు, గురుపుత్రుఁడు మున్న యేలొకో యిటు తఱికిం
[1]జొరక యెడమడిసినను మఱి, వెరవుం జేవయును జూప వేడుకవడియెన్. 207

---

1 బొరయక మడిసినచో మఱి.

వ. అనిన యమ్మహీపతి కతండిట్లనియె. 208

ఉ. పాండునృపాలనందనులబాహుబలంబున కోడి యాతఁడు
దండతఁ గుంది యుండి వసుధావరునూరులు నుగ్గుసేసి భీ
ముండు దదుత్తమాంగము సముద్ధతిఁ దన్నిన దాన శోకముం
జండతరప్రకోపము నసహ్యపువేదన సేయ నత్తఱిన్. 209

ఆ. గురునిచావు తెఱఁగు క్రొత్తయై మనమున, నావహిల్లుటయు మహాగ్రహమున
బాసయిచ్చి రాజుపనుపును బడసి యు,దగ్రవృత్తి నరిగి యట్లు సేసె. 210

ఉ. తా వెసఁ బోవునప్డు బలదర్పసమగ్రులు పాండుపుత్ర్ర ల
చ్చో వసియింపకున్కిఁ దన[1]చూచినకార్య మతం డొనర్చె దే
వావలికైన నత్తెఱఁగు నాక్రమలీలలు నెల్ల నేర్చునే
భూవర వార లున్న విధిపోకలఁ బోవుట గాక యంతయున్. 211

వ. అని చెప్పి వినుమట్లు కృపకృతవర్మలచేత సంభావితుండై కుంభసంభవసంభ
వుండు వారలతో మన మిఁక మనుజపతికడకుఁ దడయక పోవలయుఁ బుణ్యం
బున మనము వోవునంతకుం బ్రాణంబులు గలిగియుండెనేని యిత్తెఱం గెఱిం
గింత మనుటయు హార లట్ల కాక యని యచ్చోటు గదలి యమ్మువ్వురును భూ
వల్లభసల్లాపకుతూహలంబున రయంబునం జనుదెంచి. 212

అశ్వత్థామాదిరథికత్రయంబు దుర్యోధనుం గనుంగొనుట.

తే. రక్తసంసిక్తమైనధరాతలమున, నార్తిఁ బొరలుచు నూర్పు లందంద సంద
డింప జీవంబు వెడల నుంకింపఁ జేష్ట,లొయ్యనొయ్యన యడఁగంగ నున్నయధిపు. 213

మహాస్రగ్ధర. కని శోకం బాత్మలం దగ్గలముగ రథముల్ గ్రక్కునఁ డిగ్గి భూమిఁ
ధనువుల్ వో వైచి బాష్పోద్గమము వొదువువక్త్రంబులఁ విప్రలాపం
బును దైన్యం బొవహిల్లం బొరలుచుఁ బొరి నాభూవిభుఁ శాంతదృష్టిం
గనుఁగొంచుం జేరి కేలంగముపయి నిడుచుం గౌఁగిటం జేర్చికొంచున్. 214

చ. పురపురఁ బొక్కి యానృపతిపుంగవుచుట్టును నుండి యక్కటా
ధరణి సమస్తముఁ భవదుదారమహోజ్జ్వకు లోను సేసి యి
ప్పురుసున నీవు దీనతకు భాజన మైతి విధాత కెందు దు
ష్కర మగుకార్యముం గలదె కౌరవనాయక మమ్మెఱుంగుదే. 215

క అన నప్పలుకులు వెడవెడ, విని యావిభుఁ డల్లఁ గన్ను విచ్చిన వదనం
బునఁ జూడ్కి నిలిపి కలశజ, తనయుం డిట్లనియె గద్గదగళుం డగుచున్. 216

చ. అమితబలంబు దర్పమును నద్భుత[2]ధీరతయున్ గదాపరి
శ్రమముఁ బొగడ్త కెక్కుకినుఁ జక్కనెదుర్చుట గాక పోరఁ దం
ధ్రము గని యొక్కఁ డుద్ధతి గదం దెగటార్చుట గల్గె నట్టి యిం

---

1 భారత మాతఁ డొనర్చెఁ గాక దే. 2 విక్రమముక్.

క మగల కెట్టివారలకుఁ గల్గ దపాయము దైవ మల్గినన్. 217

చ. దురమునఁ బెంపుఁ జేవయును దుర్దమలీల వెలుంగుచుండ సు
స్థిరత శమంతపంచకవిశిష్టతలంబునఁ బోరి సద్గతిఁ
బొరసెదు నీకు నై వగపు పుట్టదు బంధులు రాజు దేవులుం
దిరియుదు రింక వారి దగుదీనత కోర్వక యుమ్మలించెదన్. 218

ఉ. సీరి యనారతంబుఁ దనశిష్యులలోపల నెల్ల నిన్ను దు
ర్వారపరాక్రమాఢ్యుఁ డని వర్ణన సేయుట గేలి చేసి యా
మారుతికిఁ జయం బొసఁగె మాలవిధాత్రుఁడు వానిఁగెల్పుకో
లేరికి సమ్మతం బగునె యిట్టిది దీనను బెంపు గల్గునే. 219

చ. కురువర నీమగంటిమియుఁ గోల్తలయుఁ బలమును జలంబు దు
స్తరగతిఁ బేర్చి భీమునకుఁ జావక పోవఁగ రానియట్టి దై
నరు బెదరించి కేశవుమనంబు గలంచి యధర్మవృత్తికిం
జొరుఁ డని పంచె దీని దివిజుల్ గని రిం కిట వేయు నేటికిన్. 220

ఉ. ధర్మము మాని యూరులు గదం బొడి నేసినయంతఁ బోక దు
ష్కర్ముఁడు వాయుజుం డెడమకాల శిరం బటు దన్నుఁ జూచి యా
ధర్మసుతుండు శాస్తిఁ దగ దానికిఁ జేయఁడ యాతఁ [1]డెప్పు నం
తర్మదదుష్టుఁ డీగెలుపు దైన్యము సేయదె కీర్తి మాయదే. 221

క. కౌరవనాయక నీదుగ, దారణగౌరవము సకలధరణీజనచే
తోరంజన మై నిర్మల, సారయశోధనము నీకు సంపాదించెన్. 222

వ. అని పలికి తనమానుషంబు తెఱంగూహించి. 223

చ. కుడువఁగఁ గట్ట బంధులకుఁ గోటివిధంబులఁ బెట్ట జన్నము
ల్నడుప ననేకధర్మవిధులం బొగ డొందఁగఁ జాలునట్టియొ
క్కుఁడుసిరి యిచ్చి పేర్మి నొకకొండగ మన్నినవీవు సావఁగా
నొడ లిటు లోమితిం గురుకులోత్తమ యే నొకనేవకుండనే. 224

వ. అని తన్ను దాన నిందించుకొనుచు మఱియు. 225

ఉ. న్యాయము దప్పకుండఁగ రణం బొనరించి దివంబు గైకొనం
బోయెద వందు రాఁ దగినపుణ్యము సేయుట లేదు గాని మా
చేయు మనంబునుం దనియఁ జెందఁగఁ బడ్డవిరోధివర్గముల్
నీయెడ కిం పొనర్పఁగ గణింపఁగ భాగ్యము గల్గె భూవరా. 226

ఆ. పుణ్యలోకమునకుఁ బోయినయప్పుడు, ద్రోణుఁ గాంచి నీకు ద్రోహి యైన
జనవినింద్యచరితుఁ జంపె ధృష్టద్యుమ్ను, నసఘు నీతనూజుఁ డనుము తొలుత.

వ. అని నామాఱుగా నమస్కరించి కౌఁగిలించికొనుము మఱియు వలయుసల్లాపం

---

1 డెప్పుడున్, ధర్మతురుష్కుఁ డీగెలుపు.

బులు సేయుము బాహ్లికసోమదత్తభూరిశ్రవస్సైంధవప్రముఖభవదీయబాం
ధవజనంబులతో నాచేసిన కుశలప్రశ్నంబుగా సంభావింపు మది య ట్లుండె
రేయింటి తెఱం గెఱింగించెద. 228

సీ అమృతంబునింపు కర్ణములకు నొసఁగెడుమాట లాకర్ణింపు మనుజనాథ
శాత్రవశిబిరంబు సౌప్తికవేళఁ బ్రవేశించి నీచుఁ గిల్బిషమయాత్ముఁ
దొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచితిఁ బశుమరణంబుగాఁ దదనంతరంబ కవిసి
వానిబంధుల నెల్ల వరుస గీటడఁగించి ద్రౌపదీసుతుల నందఱను బొదివి
తే. మిడుకమిడుకంగఁజంపి యప్పుడమియెల్లఁ,దునియ పెంటగఁ గరివాజిమనుజతతుల
నెల్ల నతికితిఁ బాండవులేవురును ము,రారియును సాత్యకియును నాబారిఁ బడరు. 229
వ. అని చెప్పి. 230

ఉ. ఏ మటు పోక శౌరి మది నేర్పడ ముఁ గని డాఁగురించెనో
యేమిటి కెందుఁ బోయిరో నరేంద్ర యెఱుంగను ధర్మదూష్యసం
గ్రామవిధంబులం జయము గల్గియు వారికి దక్క దయ్యె వా
రే మయి రేమి మాకెలస మెక్కి నెఱుంగుము మమ్ము మువ్వురన్. 231
వ. అని కలిపికొని పలికి కృపకృతవర్మలవలనుం జూపి. 232

క. వీరిపెనుబ్రాపు వడసినఁ, గౌరవకులనాథ యేన కా దరయంగాఁ
జీరికిఁ బోవనివారును, వైరుల సమయంగఁ జేయ వలఁతుల కారే. 233
వ. అనిన నమ్మాటలు మనఁగప్రియంబు లై నాలుకకు లా విచ్చిన నాభూవరుం డమ్మ
హీసురవరున కి ట్లనియె. 234
క. నీవును నీయోధవరులు, నావైరులఁ బఱిచినంత యాచార్యుండున్
దేవవ్రతుండుఁ బఱిచిరె, భావింపఁగ దుష్కరంపుఁబని యిది యనఘా. 235
ఆ. కర్ణు మనము పెద్దగాఁ గొనియాడుదు, మతనికంటె శల్యుఁ డధికుఁ డందు
రతఁడు నతఁడు నిట్టియాక్రమంబున నాకుఁ, బ్రియము సేయఁజాలిరే మహాత్మ.
వ. అని యమ్మువ్వురమొగంబులు గలయం గనుంగొని మీరు కృతకృత్యులరసు
ఖుల లై యుండుఁడు పునర్దర్శనంబు త్రిదివంబున నయ్యెడుఁ గాక వగలు మా
ని పొం డని పల్కి ప్రాణంబులు విడిచిన వార లవ్వసుమతీపతిఁ గొఁగిలించుకొని
వలగొని వచ్చి మరలి మరలి చూచుచు నరదంబు లెక్కి యరిగి రంత నుదయ
గిరిశిఖరంబు ఖరకరుండు వచ్చె నేను నిత్తెఱంగు నీ కెఱిఁగింప వచ్చితి నా
హవప్రకారం బంతయు నీకు వినిపించుటకు నాఁడు మునీశ్వరుండు నన్నుఁ బనిచి
యెసంగినదివ్యదర్శనత్వంబు నీకొడుకుతోడిద యయ్యె నని యిట్లు సంజయుం
డు ధృతరాష్ట్రునకు నశ్వత్థామాదిరథికత్రయవ్యాపారకథనపూర్వకంబుగా దు
ర్యోధనులోకాంతరగమనంబు సెప్పె ననిన విని యటమీఁదఁ బొండునందను
లెవ్విధంబునం బ్రవర్తించి రని యడుగుటయు. 237

మహాస్రగ్ధర. పరమజ్ఞేయస్వభావా భవభయహరణప్రౌఢనామానుభావా
కరఖేలచ్చక్రశూలా కలుషహృదయసాంగత్యవైముఖ్యశీలా -
కరుణాయత్తాంతరంగా కమలభవమనేగకంజసంవాసభృంగా
దురితధ్వాంతప్రదీపాతులనిరసనసంస్తుత్యనిర్భాసరూపా. 238

క. పరిణామగమ్య నిగమా, పరనిష్ఠాసంపదచలభావనరమ్యా
నిరుపమసౌందర్య తప,శ్చరణనిరతహృదయకమలసముదితసూర్యా. 239

మాలిని చరణయుగళకాంతిస్ఫారలీలానిరూఢా
దరసుఖమయయుక్తా ధర్మశీలానురక్తా
సురసముదయరక్తా సువ్రతాసంగహేలా
కరమహిమకటాక్షా గాఢసర్వానుపేక్షా. 240

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున సౌప్తికపర్వంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యోన్నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సౌప్తికపర్వము, ద్వితీయాశ్వాసము.



శాశ్వతత్వకరణక
లాశాలిదయాదినిర్మలజ్ఞానమయా
నాశోత్పత్తిరహిత శు
ద్ధాశయసంభజనమహిత హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సూర్యోదయం బైన యాసమయంబున సమీరనందనాదిసోదరులును శౌరిసాత్యకులుం బరివేష్టింప నున్నధర్మతనయుసాలికిఁ బజ యెంచి ధృష్టద్యుమ్ననిసారథి సాష్టాంగదండప్రణా మంబు జేసి కరకమలంబులు మొగిడ్చి. 2

సీ. నరవర మనవీడు నడిరేయి కృతవర్మయును గృపాచార్యుండుఁ దనకుఁ దోడు గా వచ్చి జనులు నిద్రావివశాత్ము లై యుండ నశ్వత్థామ యొకఁడు సొచ్చి తొలుత ధృష్టద్యుమ్నుఁ ద్రుంచి తత్సోదరతనయాదిపాంచాలతతుల ముట్టి యన్యాయవిధిని నింద్యం బైనవిక్రమలీలాతిశయమున నేలఁ గలిపి

ఆ. చేదిబలము నెల్లఁ జెండి మాత్స్యప్రభద్రకులు మేలుకాంచి ద్రౌపదేయు లను శిఖండిఁ గూర్చికొని తన్నుఁ దాఁకిన, బెట్టు చంపె నంతవట్టువారి. 3

వ. మఱియును. 4

స్రగ్ధర. వీ డెల్లం దల్లడిల్లన్ వివిధగతులమై విక్రమోల్లాస మొందం
గ్రీడాకల్పంబుగా నాకృతిఁ గని ప్రజ శంకించి దైత్యుం డనం జెం
డాడెన్ శీర్షవ్రజంబుల్ హరులగముల వేఁటాడె నేనుంగులం దు
న్నాడెం గొత్తేయహేలాభ్యసనలసితబాహార్గళాభీషణుం డై. 5

తే. అడవి దరమిడి నఱుకంగ నందుఁ గలవి
హంగమంబులు గలగొన నఱచు తెఱఁగు

దోఁచె నాతఁడు యోధులఁ దునుమఁ గలఁగి
యన్యజనము లాక్రందించునప్పు డధిప. 6
క. అఱచినఁ బఱచిన వ్రేళ్ళులు, గఱచిన నెతఁ డించుకయును గరుణింపక యం
దఱ నుఱుముసేసె గుంపుల, కుఱికి యుఱికి ఖడ్గదారుణోల్లసనములన్. 7
వ. ఆసమయంబున. 8
మహాస్రగ్ధర. కృపుఁడున్ హార్దిక్యుఁడున్ వాకిటనిలిచి భయాతీ ప్తయోధవ్రజంబున్
నృపులున్ వే నిర్గమింప స్వీవిధశరముల న్మేదినిం గూల్చుచున్ ఘో
రపుసంరంభంబు దుర్వారముగఁ గెరలి రౌద్రంబురూపంబు దాల్పం
గుపితక్రవ్యాదులో నాఁ గుచరితనిరతిం గ్రూరతాధుర్య లైనన్ 9
వ. తత్ప్రదేశంబు నవ్వీటిలోనుంబోలెఁ బీనుంగుపెంట యయ్యె నట్లు శిబిరంబునం
గలకరితురగనరనికరంబులు నిశ్శేషత్వంబు నొందె నాయుశ్శేషంబుకతంబు
నం గృతవర్మచేతం బట్టువడి యతండు మందల విడువ నిట వచ్చితి నని చెప్పి
నం బొండవాగ్రజుండు.
తే. శోకవేగసంతప్తుఁ డై సొలసి వ్రాల, సంభ్రమమ్మునఁ బట్టిరి సాత్యకియును
గవలు భీమసేనుండును గరతలముల, నుమ్మలికము నెమ్మనములఁ గ్రమ్ముదేర. 11
వ. కొండొకసేపునకు మూర్ఛ దేఱి యన్నరపాలుం డెలుంగు రాల్పడ నిట్లనియె.

ధర్మరాజు తనపుత్రు లశ్వత్థామచే జచ్చుట విని పలవించుట.

సీ. ఎట్టివారలకైన నెఱుఁగంగ నగునె [1]కార్యంబులగతు లుపాయంబు బలుపు
వెలయంగ నట్లు శత్రుల బంధుమిత్రపుత్రామాత్యయుతముగ నాహవమున
నందఱ నేఁ దెగటార్చినవాఁడ నై విజయంబు నేకొని విభవ మెసఁగ
నిట యేఁగుదెంచితి నట బంధుమిత్రపుత్రామాత్యయుతముగ నస్మదీయ
తే. బలము నెల్లను ముట్టి శత్రులు నితాంత, ఘోరముగఁ దెగటార్చిరి కుత్సితంపు
విధమువాటిల్లె నస్థిరవిజయమునఁ బ, [2]రాజయమ యాడు నింక ధరాజనంబు.
స్రగ్ధర. బాణజ్యాలానితాంతప్రసరణముల శుంభద్దివిషత్సైన్యశ్రేణీకాంతారముల్ చూర్ణితములు గఁ బటుక్రీడమైఁ దేజరిల్లెన్
ద్రోణాచార్యాగ్ని వేడిం దొడరక మెఱసెన్ దోర్విలాసంబు వైరుల్
ప్రాణంబుల్ [3]నాఁచికోల్ దప్పదు తుది విధి యబ్బాలురం ద్రెళ్లగావైచెన్. 14
మహాస్రగ్ధర. శరదంష్ట్రాభీషణం బై చటులరిపుమృగసై న్యవిధ్వంసలీలా
స్ఫురణన్ శోభిల్లురాథాసుతుఁ డనుపులివిస్ఫూర్జితంబున్ సహింపన్
వెరవున్ దర్పంబుఁ గల్గెన్ వికలరిపులచే వీటిఁబోయెం గుమారో
త్కర మిం కేమందు నాపత్పరికలన ప్రమాదంబునం గాక యున్నే. 15
స్రగ్ధర. ఖాతాస్త్రస్ఫారవీచీసముదయరభసాశ్చర్యసంపాది హేలా

---

1 కార్యములమేలును నపాయంబు బలిమి. 2 రాజయము సమమండ్రు ధరాజనములు.
3 దోఁచికోల్; దాఁచికోల్.

స్మితం బై క్రమ్ముదేర బెదరక కలఁచెఁ భీష్మవారాశిఁ దుచ్ఛా
రాతివ్యాపారదుర్వారతఁ దెగియెఁ గుమారవ్రజం బక్కటా ని
[1]ద్రాతంద్రావ్యాప్తి నక్రూరతఁ బొరసి భుజాప్రౌఢి వమ్మయ్యెఁ జుమ్మీ. 16

ఆ. అధికబలము గెల్చి యవనీపతులు గొంద, అతినిహీనరిపులయాక్రమమున
మడిసి రకట జలధివెడలి సన్నపుఁ గ్రయ్య, మునిఁగి రూపడంగుజనులమాడ్కి.

చ. జనకుఁడు లేమికిం గడువిషాదము నొందెడికృష్ణ యిమ్మెయిం
దనయులు భ్రాతలుం దెగుట దా విని మూర్ఛ మునుంగునెమ్మనం
బును నవశంపుమేను నయి భూస్థలిఁ ద్రెళ్లక యున్నె తేఱెనే
నిని బటుశోకవేగమున నిర్భరవేదనఁ జెంద కుండునే. 18

క. ము న్నిట్టితెఱఁగుశోకం, బెన్నఁడు దా ననుభవించి యెఱుఁగ దకట నేఁ
డన్నెలఁత యలఁత పెల్లున, నెన్నియవస్థలకు వచ్చి యె ట్లయ్యెడినో. 19

వ. అని వగలం బొగిలి పాంచాలి రావింపం దలంచి తనపనుపున నవ్వోలంది ద్రుపద
విరాటులు చచ్చినమఱునాఁడు తదీయపత్నులకు శోకాపనోదంబు సేయుటకై
సుభద్రయు నుత్తరయును దోనరుగ విడిదలనుండి విరాటుపురంబున కరిగి
ద్రుపదుండును గొడుకులు నవ్వీటికి వచ్చునాఁడు దోడన వచ్చి కోడండ్రును
దానును నంచ యున్నయాద్రుపదుపత్నిం గాంచి పదంపడి సుభద్ర యర్జును న
నుమతి వడసి ద్వారవతికింబోవ నమ్మత్స్యపురంబున నునికిం జేసి యన్నరనాథుండు
నకులుం గనుంగొని యతిత్వరితగమనంబునకుం దగురథంబునం జటులంబు
లైనరథ్యంబులం బూన్చికొని యుపప్లావ్యంబునకుం జని ద్రుపదనందనను దక్కు
ను మనదెసం గలుగునంగనలను ద్రుపదమత్స్యపతిపటుంబుభామలను దోడ్కొని
యవ్వీడిదలకుం జనుదెమ్మని చెప్పి యేము నయ్యెడకుం జనుదెంచెద మనుటయు
నతండు తదుక్తప్రకారంబునం జనియె నజ్జనవల్లభుండు తక్కటితమ్ములును దామో
దరసాత్యకులును నడలుచుఁ దన్నుం బొదివికొని చనఁ గౌరవశిబిరంబునం గల
జనంబులు గొల్చి వోవ నేడ్చుచు నిజశిబిరంబునకుం బోయి తత్ప్రదేశంబున. 20

మహాస్రగ్ధర. స్ఫురదశ్వత్థామచంచద్భుజలసదసివిస్ఫూర్జితక్రూరధారా
పరికృత్తావ్యక్తగాత్రప్రకరుల సఖులన్ బంధులం బుత్రులం దాఁ
గరణం బుప్పొంగ నార్తిం గనుఁగొని వికలాంగత్వముం బొంది మూర్ఛా
పరతంత్రుం డై ధరిత్రిం బడినఁ బడిరి తద్భ్రాతలుం గేశవుండున్. 21

వ. ఇట్లు పడి సాత్యకిప్రయత్నంబున నందఱుం దెలిసిరి ధర్మనందనుండు వెడవెడ
దెలిసియు మగుడ నిగుడునడలున మనంబు మునుంగ వెగడొంది నందనుల
తనువులమీఁద వదనంబు బాష్పాంబుధారాక్రాంతంబుగాఁ బ్రకటాక్రందనంబు
సేయుచుఁ బలవించు చుండెఁ గృష్ణార్జునులు సముచితభాషణంబుల బోధించి

---

1 ద్రాతంత్రవ్యాప్తి.

రి తక్కటివారును దగుమాటల నుపచరించిరి కొండొకనేపునకు నవిభుండు రోదనంబు దక్కఁ. 22

తే. పుత్రులకు బాంధవులకును మిత్రతతికి
నగ్నికార్యంబు వొగులుచు నాచరించి
యొక్కచోట నాసీనుఁ డై యుండె ద్రుపద
తనయ వచ్చుట వార్చి నెమ్మనము దలర. 23

వ. అద్దేవియు నకులునిచేత నుపప్లావ్యంబున సుతసోదరమరణప్రకారంబు వినుటంజేసి. 24

క. అలఁత గదిరి నో రెండఁగఁ, బలవించుచుఁ దోడుతోడ బాష్పజలం బ
గ్గల మై క్రమ్మఁగ సొలయుచుఁ, దెలియుచు నాతనికి నడలు దీపింపంగన్. 25

వ. అరుగుదెంచి యంతంత నవనీకాంతుఁ గాంచి యధికశోకాక్రాంత యై యార్తిం గూరి యాక్రందనంబు సేయ నమ్మహీపుత్రుం డొయ్యన యయ్యంగన నరదంబు డించె నుచితవాహనంబుల నెక్కి తోడన వచ్చినవనితాజనంబు లవతరణంబు సేసి వనట వందురుచుఁ బరివేష్టించి రప్పు డావధూరత్నంబు. 26

క. పెనుమంచునఁ జెలు వేదిన, వనజంబునుబోలె నశ్రువారిపరీతా
ననము చెలువెడలఁ గొడుకులఁ, బనుపుచుఁ జరణములు తొట్రువడ దీనగతిన్. 27

వ. కొన్నియడుగులు వచ్చి వసుధాతలంబున వ్రాలిన వేగంబ వాయునందనుం డా ద్రుపదనందనఁ గ్రుచ్చి యెత్తి ధర్మసూనుసమీపంబునకుఁ దెచ్చిన నమ్మగువ మగుడ నిలం బడి యమ్మహీపతియాననం బాలోకించి యెలుంగు రాలుపడ ధైవమానుషంబులు సుసంగతంబు లై యుండుటయు నతనికి సామ్రాజ్యంబు చొప్పడుటయు నుగ్గడించి. 28

చ. కలిమికి నొప్పు గాఁగ బలఁగం బయి నీకడ నాతనూభవుల్
మెలఁగఁగఁ జూడఁ గానన యమేయభుజాబలశాలి విక్రమో
జ్జ్వలుఁడు సుభద్రపట్టియును వమ్మయి పోయి ననూనభోగముల్
గలిగెనయేనియున్ మఱవఁగా వశమే మన కాకుమారులన్. 29

వ. అని యప్పు డశ్వత్థామోద్ధామరణకరణస్మరణంబు దనచిత్తం బుత్తలపెట్టఁ గోపంబు దీపింప నాసీన యై. 30

క. భూరమణ గాఢనిద్రం, గూరిససమయమున ముట్టికొని నాసుతులం
గ్రూరతఁ జెగటార్చెను బా, పారంభుఁడు గురుతనూజుఁ డక్రమలీలన్. 31

క. అది యాఁటనిపెనుఁజి చ్చై, మదిఁ గాల్పఁ దొడంగె దీని మాన్ప నుపాయం
బు దలంప నొండు లే ద, య్యదయుని ముట్టుకొని నామ మడఁచుట దక్కన్.

క. వాయుసుతుఁ బనిచి నేఁ డటు, సేయింపక తక్కితేనిఁ జెప్పెద విను మేఁ
బ్రాయోపవేశమున నీ, కాయ మువేక్షింతుఁ జిమ్ము కౌరవనాథా. 33

వ అనుటయు నమ్మనుజపతి యమ్మానిని కిట్లనియె. 34

క. క్షితిపతితనయులు పోర, నృతిఁ బొందుట తగున కాదె నీసోదరులుఁ
సుతులు నతిపుణ్యపురుషో,చితసుగతులు గనిరి వగలఁ జేడ్పడ నేలా. 35

వ. మనస్వినివైననీ కుపశమించుట గర్తవ్యంబు శోకంబు దక్కు మశ్వత్థామ యొనర్చినపరాభవంబునఁ బుట్టినయలుక వాని సమయింపక పో దని చెప్పుటయ కాదు నాతలంపును నిట్ల వాఁడడవిం గలసినవాఁడు గానోపు సమయించుట నీ కెట్లొయింగ నగుఁ జెప్ప మనిన నప్పాలఁతి యప్పాపాత్మునకు సహజం బైనశిరో మణి గలదు దానిం దెచ్చి యిచ్చిన జూచి జీవంబుతో నుండెద నని తలంచితి నని పరుషాక్షరంబుగాఁ బలికి యప్పవమానతనయుఁ దనపాణితలంబున సంస్పర్శించి.

ఆ. క్షత్రధర్మ మాత్మఁ గైకొని రయమున, నరిగి పాపకర్ముఁ డై నకుంభ
జన్మతనయు ముట్టి చంపుము నామది, కనలు నడలు నుడిపి కావు నన్ను. 37

వ. వెండియు. 38

ద్రౌపది యశ్వత్థామం బరిభవింప భీమసేను నియోగించుట.

సీ. జతుగృహదాహావసరమునఁ జేసినసముదీర్ణతరపౌరుషంబుతోడ
నత్యుగ్రుఁ డగుహిడింబాసురువచ్చినచోటఁ గైకొన్ననిష్ఠురతతోడ
యక్షులు పొదివిన యపుడు వాటించినయాభీలదోర్బలవ్యాప్తితోడ
సమధికబలుఁడు గీచకునియేఁచినయెడఁ బూనినవిక్రమస్ఫూర్తితోడఁ

ఆ. గూడ నిన్ను జనులు గొనియాడునట్లుగఁ, జనుము నీదుబలముఁ జలము మెఱయ
గీటడంపు మనల గెలిచితి నని గర్వ,మునఁ దనర్చుద్రోణతనయు నెట్లు. 39

వ. అనిన విని యగ్గురుపుత్రుదెసం బొడమినయమర్షంబున మేను వొంగఁ బవమాన సూనుండు ద్రుపదనందనతో ధర్మనందనుం డాడినమాట లశ్వత్థామపైఁ బోవుట కనుమతిగా నంతరంగంబున నంగీకరించి. 40

మహాస్రగ్ధర. కనకప్రస్ఫీతరత్నోత్కరపరివిసరత్కాంతిరాజన్నిజస్యం
దనముం బన్నంగ నత్యాదరమున నకులుం దా నియోగించె నాతం
డును దీప్తోత్సాహుఁ డై గండున సబలరయాటోపరథ్యాదిసత్సా
ధనయోగం బొప్ప సారథ్యమునకు నమరెం దన్మనోవృత్తియుక్తిన్. 41

వ. ఇట్లు సహదేవపూర్వజుం దనకు సారథిం జేసికొని సమీరనందనుండు కోదండ గదాదండాదిహేతిసంపన్నుం బైనయారథం బెక్కి శిబిరంబు వేగంబ వెడలి గురు తనయాదియోధులయరదంబులచొప్పువట్టికొని యతిత్వరితగతిం జని కురుక్షేత్ర సంచారిజనంబులం గని యశ్వత్థామ యెక్కడ మెలంగెనో యెఱుఁగుదురే యని యడిగిన వార లతండు కృపకృతవర్మలతోడం గరినగరంబు దెసకు నరిగి చుగిడి భాగీరథీతీరంబున కరుగుదెంచి యయ్యెడ నయ్యిరువురుం బాసి యొక్కవలని కరుగం దానును గృష్ణద్వైపాయనమహాముని యాశ్రమంబునకై తొలఁగి

తత్ప్రదేశంబున వసింపుం చె. నని చెప్పుటయు నద్దికుక్ తేరు నడప నియోగించి
నట్టియెడ ధర్మ నందనునకు వసుదేవనందనుం డి ట్లనియె. 42

చ. అనిలసుతుండు శోకమును నల్క-యుఁ జిత్తమునం గరంబు వే
ర్చిన గురుపుత్రు ముట్టికొనఁ-జెచ్చెరఁ బోయెడు నీతఁ డొంటి యా
తనిపయిఁ బోవ భూరమణ తప్పదె కార్యము పెద్దగూర్తు వీ
వనుజులలోన నాతనికి నందఱుఁ బోవుట మేలు పోరికిన్. 43

వ. వినుము సకలపృథివియు దహింపఁ జాలునట్టి బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రం
బశ్వత్థామకు ద్రోణుం డిచ్చెఁ బ్రయాతిశయంబున వివ్వచ్చునకు నొసంగె నశ్వ
త్థామ వివ్వచ్చుతోడిమత్సరంబునఁ దదీయబలనైపుణంబునకు నసహ్యంబు
పడుఁ బదంపడి యెఱింగి పాండవులపై వీఁడు దీనిం బ్రయోగింపకుండవలయునని
తలంచి యమ్మహనీయసాధనంబు మనుష్యులపైఁ బ్రయోగించుకొలఁది గాకునికి
యుం గలదు గావున సర్వధర్మవిదుం డైనయగ్గురుం డొక్కనాఁ డస్త్రవిషయ
సంభాషణసమయంబున నతనితోఁ ని ట్లనియె. 44

క. మనుజులపై బ్రహ్మశిరం, బనున స్త్రం బేసితేని నశుభం బొలయ్
విను మెన్ని యాపదలు వ,చ్చిన నపరోపాయములన చెఱుపుము పుత్రా. 45

వ. అని చెప్పి మనోగతం బవశం బై నాలుకకు వచ్చిన వీఁ డెట్లును సజ్జనులవృత్తం
బునఁ బ్రవర్తిల్లెడునే యని యతండు విన నుగ్గడించె దానికి నశ్వత్థామ విషా
దంబునఁ గుందియుండుఁ గాని యగ్గురునిచెప్పినట్లు సదుపదేశకరణనిష్ఠుండు గాఁ
డతనికి దురభిమానంబును గలదు వినుము చెప్పెదఁ జిరజీవిత్వంబును భర్గవర
ప్రసాదజనకకారణంబును గలిగి యుండు ననియును దివ్యాస్త్రశస్త్రవిద్యారహ
స్యంబునకు మూలం బైనయగస్త్యచేత ద్రోణుండు వడసినబ్రహ్మశిరోనామ
కంబు దనకుం గల దనియును దత్ప్రభావంబు దేవమనుజదనుజలోకంబులు
భస్మీభూతంబులు సేయు నని యుండుం గావున మున్ను మీరు వనవాసుల రై
యున్నతఱిఁ దాను మాపురంబునకు వచ్చి యాదవకుమారులతోడివినోదంబు
లం దగిలి యుండి యొక్కనాఁ డే నొంటిమై నుండ నాకడకుం జనుదెంచి
నగుచు ని ట్లనియె. 46

తే. వినుము మగస్త్యుఁడు మాతండ్రి వినుతతపము
పేర్మి కెంతయు నాత్మలోఁ బ్రీతిఁ బొంగి
బ్రహ్మశిర మనుదివ్యాస్త్రరత్న మొసఁగె
నగ్గురుండు నా కిచ్చె నత్యాదరమున. 47

వ. ఆదివ్యాస్త్రంబు నీ కిచ్చెద నీవు నాకుఁ బ్రక్రం బొసంగ వలయు ననిపలికిన నే
నద్దురభిమాని నాయెడఁ బరమస్పర్ధ గలిగి యట్లగుట యొఱింగియు నొం

డనక యతనికి మదీయచక్రధనుర్గదాఖడ్గంబులు సూపి వీనిలోన నీకు [1]ధరింపఁ
బ్రయోగింప శక్యం బైనదాని ధరింపు మని చెప్పి నీవు నీయస్త్రంబు నాకు
నీవలవదు మిత్రునికోరినయది యిచ్చుచుండి దానికి మాఱుగా నొకటి పుచ్చు
కొనుట పురుషార్థంబు తెరువే యనుటయు నతండు సుదర్శనంబు వరియించినఁ
బుచ్చుకొమ్మంటి నస్మాటకు ముదితుం డగుచు నమ్మూఢుండు దనవామకరం
బునఁ జక్రం బవలంబించి యొత్తం జాలక దక్షిణపాణిం బట్టి యొట్లును గదలఁ
దివియ శక్తుండుగాక యుభయహస్తంబులను లావు నేసి తివిసినను నది కదల
కుండె నాతండు డస్సి నిలిచి విషణ్ణుండై యున్న సతని నాలోకించి యి ట్లంటి.

తే. అధికనిష్ఠమై బ్రహ్మచర్యవ్రతంబు
తోడ రుక్మిణీయుతముగాఁ దుహినశైల
తటమునందుఁ బండ్రెండువత్సరము లుగ్ర
తప మొనర్చి యిమ్మహితసాధనము వడసి. 47

వ. దివిజదానవగంధర్వాదిసమస్తభూతంబులు నాతోడి యొత్తు రాకుండెడునట్టిదో
ర్వీర్యంబునవెలసి వర్తిల్లుదు నట్టిది దీనిమహత్త్వంబు నన్నీచక్రం బింతకమున్ను
బలభద్రప్రద్యుమ్న సాంబాదియాదవశ్రేష్ఠు లెవ్వరునడుగరు గాండీవి శ్వేతాశ్వక
పిధ్వజంబులు దపోబలంబునఁ బడసి యొక్కటికయ్యంబున రుద్రుమెప్పించి పాశు
పతంబు గొనియెఁ బ్రాణంబులకంటె నే నతనికిం గూర్తు నద్దేవసమునకు నొసం
గఁ దగనిది యొద్దియు లే దట్టియర్జునుండును దీని నడిగెనే భరతవంశాచార్యపు
త్రుండవు సకలజనమాన్యుండవు నీ వి ట్లెఱుఁగక యడుగుదె దీని నెవ్వరితోడ
రణంబుసేయఁ దలంచి యడిగి తనిన నగ్గురునందనుం డి ట్లనియె. 48

చ. సకలజనప్రసిద్ధ మగుచక్రము నీ వొసఁగంగ నిప్డు వు
చ్చికొని భవత్పదాంబురుహసేవ పదంపడి చేసి యైనఁ బో
రికి నిను నియ్యకొల్పి మదిఁ బ్రీతి యెలర్పఁ బెనంగి నీకు నో
డక విలసిల్లి యొల్లఁ బొగడం బెనుపొందఁగఁ గోరి వేఁడితిన్. 49

వ. ఈచక్రంబు నీక ధరియింపం దగియుండు గాక నా కిది లేకున్న నేమి యగు
నెట్లును నీతోడ సంగరంబు సేయం గలవాఁడ ననియె నేను నవ్వుచు నట్ల కాక
యని ద్రోణాచార్యపుత్రత్వబహుమానంబున మాననీయరథ్యంబులు నభిరామ
రత్నాంబరాభరణంబులు నిచ్చి పుచ్చినం జనియె నట్టిమహాహంకారంబునకుఁ
గారణంబైనబ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబున నవ్యాహతసంరంభుండును
నసదృశపరాక్రమారంభుండును క్రూరదర్శనుండును నగుననశ్వత్థామచేత భీముండు
బాధితుండు గాకుండ వలయు నని పలికి పద్మనాభుండు సాత్యకిసహాచేవులం

---

1 ధరింప శక్యం బైనవి ధరియింపు.

జూచి మీరు శిబిరంబున నిలువుం డని నియోగించి. 50

ధర్మజధనంజయకృష్ణు లశ్వత్థామమోదికిఁ బోవుట.

సీ. ప్రద్యోతితానేకరత్నశోభితమును సంభృతాయుధవరిష్ఠంబు నైన
మాన్యరథమ్మున సైన్యసుగ్రీవంబులను మేఘపుష్పవలాహకములఁ
బూన్పించి యాభీలభుజగారికేతనం బెత్తించి వే నొగ లెక్కుటయును
గాండీవధరణోద్భటుండును దూణీరయుగళసన్నాహసమున్నద్ధుండు

ఆ. నై ధనంజయుఁడు రథారోహణము సేసె, నగ్రజుండు-నెక్కె- ననికి నమరి
యొప్పి రమ్యురారియును వారు నప్పుడు, బలహరుండు నశ్వినులును బోలె. 51

వ. ఇట్లు సన్నద్ధం బైనయారథంబు భాసురప్రతోదంబు పుచ్చుకొని యద్దామోదరుండు వఱుప నయ్యుత్తమరథ్యంబులరయాతిశయంబున సమీరనందనస్యందనంబు గొండొకసేపునకుం గనుఁడె నప్పుడు భాగీరథీతీరంబునఁ గ్రోధాయత్తచిత్తుండగుచు నశ్వత్థామ యున్నయెడ రోయుచుఁ బోవునప్పావని నమ్మువ్వురు వారించి రట్లు వారించిన నిలువక వారిముందటం జని యతండు సూడిక-యట నిగిడించి. 52

చ. సలిలసమీపదేశమున సంయమిసంఘము గొల్వఁగా నము
జ్జ్వలమహనీయమూర్తి యగుసాత్యవతేయుఁడు తారకాగణం
బులనడుమం బ్రదీప్తుఁ డగుపూర్ణసుధాంశునియట్లు లుండ న
వ్వలనికిఁ బోక భక్తి నభివాదనముల్ మదిలోనఁ జేయుచున్. 54

వ. కెలంకులు గలయం బరికించి యొక్కెడ. 54

ఆ. మేన భసిత మలఁది మాననీయతపఃప్రభ,యుక్తి నాదరించి యున్నద్రోణ
తనయుఁ గాంచి చాపదండంబు సజ్యంబు, సేసి మహితశరము చేఁ నమర్చి. 55

వ. భ్రుకుటితవికటఫాలభాగుం డై. 56

తే. ఓరి ధాత్రీసురాధమ క్రూరకర్మ, కపటధార్మిక యత్యంతకల్మషాభి
యుక్తిఁ బోయినరేయి మహోగ్రవృత్తిఁ, దగిలి తెంతవేగిరమునఁ దపసి వైతి.

వ. ఇట్టు లొదిఁగినఁ జూవు దప్పునే లేలెమ్ము తపమ్ము సాలు రణమ్మునకు రమ్మని కతి
నాక్షరంబులుగాఁ బలికె నటు వలుకునాభీమసేనుం గనుంగొని యతనివెనుకఁ
గదియ నడచినసవ్యసాచిధర్మజులం జూచి సవ్యథం బగునంతఃకరణంబుతో
నగ్గురుసందనుండు వారలదివ్యాస్త్రవేదిత్వం బూహించి దుస్సహంబగునమ్మహా
దురితంబునకుఁ దలంకి బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబు దలంచి యొక్క-యిషీకంబు వుచ్చికొని యం దయ్యస్త్రంబు నావహించి యపాండవం బయ్యెడు
మని దారుణభాషణంబులతోడ రోషప్రదీప్తుం డగుచుఁ బ్రయోగించిన. 58

---

1 దుదారతారకంబులనడుమం.....సుధాకరుఁ బోలియుండ.

స్రగ్ధర. ఆదివ్యాస్త్రంబునం దుద్యత మయి ఘనఘోరాగ్ని యర్చిర్వితానం
బేదిక్కుఁ దాన యై పె ల్లెసఁగుచు భువనం బెల్ల భస్మంబుగా నా
పాదింపం బేర్చుమాడ్కిఁ బరఁగి పెరిఁగినం బార్థునిం జూచి తద్భా
హాదర్పజ్ఞానముద్రావ్యపగతభయుఁ డై యంబుజాతాండు వల్కున్. 59

వ. అర్జున యర్జున యిది బ్రహ్మశిరోనామకం బనుదివ్యాస్త్రంబు దీని నొం డస్త్రం
బు ప్రతిహతంబుఁ జేయం జాలదు బ్రహ్మశిరంబు నీవునుం బ్రయోగించి దీని
నుడిపి నిన్నును నీసోదరులను గాచికొనుము సత్వరుండవు గమ్ము. 60

క. అనవుడు నవ్వీరుఁడు స,య్యన నరదము డిగ్గి నియతుఁ డై ధనురాచా
ర్యుని సంస్మరించి చాపము, గొని మంత్రముతోడ శరము గుణమునఁ గూర్చెన్.

అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రంబు లొండొంటిం దాఁకుట.

వ. కూర్చి తొలుత గురునందనునకుం గీడు వొందకుండ వలయు నని ప్రార్థించి పదం
పడి నాకును సోదరులకును శుభం బయ్యెడు మని పలికి యస్త్రదేవతలకు నమ
స్కరించి యస్త్ర మస్త్రంబునన శమియించుఁ గావుత మని శివంబుఁ జింతించు
చుం బ్రయోగించిన నాదివ్యాస్త్రంబు కల్పాంతజ్వలనంబునుంబోలె నాభీలజ్వా
లామాలాకరాళం బై యుప్పరం బెల్లను దనమయంబుగా నిగిడి యశ్వత్థామా
స్త్రంబు గ్రమ్మఱఁంప నుత్సహించిన నది క్రమ్మఱిక పెరిఁగి [1]సముద్దామథామం
బగుటయు నయ్యస్త్రద్వితయంబునాటోపంబున. 62

మహాస్రగ్ధర. జలధుల్ ఘూర్ణిల్లె నుల్కాశతములువడియెం జండభానుండు మాసెం
గులశైలంబుల్ వడంకెం గురిసె నురవడిఁ ఘోరపాషాణధారా
వలి నాకాశంబు ధాత్రీవలయముఁ దిరిగెఁ వజ్రనిర్ఘోష మెందుం
జెలఁగం జొచ్చెఁ జనం బచ్చెరువును భయముం జెంది నిశ్చేష్ట మయ్యెన్. 63

వ. ధర్మాత్ముం డగునారదుం డప్పుడు సాత్యవతేయునకు సన్నిహితుం డయ్యె నతం
డును భరతకులోద్వహుం డగునప్పారాశర్యుండును గూడి యిట్లు జగద్భయం
కరప్రక్రమోద్ధాము లగునయ్యర్జునాశ్వత్థామల నుపశమింపం జేయుటకై
నడుమ నిలిచి యయ్యిరువురు నాకర్ణింప ని ట్లనిరి. 64

క. పలువురు మహాస్త్రవిత్తము, లలఘుభుజావీర్యశౌర్య లవనిఁ జనిరి వా
రలు దీనిఁ బ్రయోగించుట, గలిగెనె మానవులపై నకల్మషులారా. 65

వ. అనిన విని సవ్యసాచి దివ్యాస్త్రజ్వలాకలాపమధ్యంబున నిస్సంభ్రము లై యు
న్న సర్వధర్మరక్షణసర్వలోకహితాచరణపరిణతు లగునప్పరమమునులు గనుం
గొని తత్కాలోచితానుష్ఠానంబు నూహించి యమ్మహాత్ములతో ని ట్లనియె. 66

తే. అస్త్ర మస్త్రముతో శాంత మగుటఁ గోరి
సొలవ [2]కిట్లు ప్రయోగింపవలసెఁ గాని

---

1 యుద్దామం బగుటయు. 2 కిట్లేను సేయంగవలసెఁ.

యొండుదలఁపునఁ గా దది యుడుపవలయు
నేని యుడిపెదఁ బరమమునీంద్రుల్లార. 67

క. ఏను మదస్త్రం బుడుపం, గా నీపాపాత్ముఁ డస్త్రఘనదహానమునం
దా నేర్చు నందఱను మీ, మానసములఁ దలఁప వలయు మానేమంబుల్. 68

తే. అనుచుఁ జయ్యన యస్త్రవిద్యాప్రవీణ, మానసుం డగునరుఁ డయ్యహీనరూప
సాధనము నశ్రమంబున సంహరించె, మెచ్చి యమ్మహాముని లెదఁ బిచ్చలింప.

చ. తపమును బ్రహ్మచర్యమును దానము సత్యము గల్గుసాసురా
ధిపతనయుండు దక్క సముదీర్ణముగా నిగిడించి యమ్మహో
గ్రపుమహితాస్త్ర మొండ్లకును రాదు మగుడ్పఁగ నట్టిభంగి భూ
మిపతుల కాదు దేవతలు మేకొనఁ జాలరు కౌరవేశ్వరా. 70

వ. బ్రహ్మశిరోనామకం బగునమ్మహాస్త్రంబు దలంచి బ్రహ్మతేజోమయం బగుటం
జేసి యిట్లు ప్రయోగించి వారింప శక్యంబు గాకుండు వారించి రేని వారించిన
వారిన తలద్రించు గురుభక్తియు వ్రతయుక్తియు నెక్కుడు గలుగుట నక్కొ
రవశ్రేష్ఠుండు నివారణపటిష్ఠుం డయ్యె నవ్విధంబునఁ గవ్వడి యాదుర్నివార
సాధనంబు వారించుట నాలోకించి యమ్మునీశ్వరు లమ్మాహాత్మ్యం బూహించి
రశ్వత్థామనిజాస్త్రసంహారంబు సేయం జూచి యది శక్యంబు గాకుండుటయు
దీనమానసుం డగుచు మాననీయోపాయుం డగుసాత్యవతేయున కిట్లనిరి.

తే. చంపెఁ గురువిభు నాకు లజ్జాకరముగ, భీముఁ డదియు నధర్మసంగ్రామవృత్తి
నంతఁ బోవక వచ్చి ప్రాణాపహార, మాచరింపఁగఁ బూని న న్నాక్రమించె.

చ. పరిభవజాతరోషమునఁ బ్రాణభయంబునఁ జేసి యిమ్మహా
శరము వివేకవర్జితవిచారుఁడ నై యిటు లేసితిఁ మునీ
శ్వర యిది పాండుభూపసుతవర్గము[1]నంతటి నేర్చుఁ గాని యె
ప్పరుసున మాన దివ్విధము పాపము యేనియు దాని కోర్చితిన్. 73

వ. అనిన విని యమ్మునిపతి యతనియాననంబునఁ జూడ్కి నిలిపి మీతండ్రి యిప్పాం
డవమధ్యమునకు వాత్సల్యంబున నీయస్త్రం బొసంగె నీయోధవరుండు నీకుఁ
గీడు దలంపఁడు భవదస్త్రం బుపశమించుటకు నైన నిజాస్త్రంబు ప్రయోగించె
మేము వలవ దన్న నుపసంహరించె నిట్లస్త్రవిద్యావైదగ్ధ్యంబునసడిసన్న కవ్వడి
వధింప నీకు వశం బగునే నీయస్త్రం బితనియస్త్రంబుచేత నివారితం బయ్యెడు
నది యట్లుండె విను మమ్మహాస్త్రంబు మనుష్యవిషయంబుగాఁ బ్రయోగించు
వానికి నశుభం బగు నొకనిచేతఁ బ్రయోగింపఁబడి యన్యునస్త్రం బుపశమించె
నేని యద్దేశంబునకుఁ బండ్రెండేం డ్లనావృష్టిదురితం బగుం గావునఁ బొండవు

---

1 సంతతి నేర్చుఁ.

లను నిన్నును నిద్దేశంబును రక్షించుటకుం జెప్పితి మెప్పాట నయిన దీని నుపసం హరింపవలయుఁ దపంబునకుఁ జొచ్చినవాఁడవు రోషంబునకుఁ దొలంగి సుఖవి గమ్ము ధర్మంబున జయంబుఁ గొన నొల్లనియిప్పార్థుండును బ్రీతుం డై చన వలయు భవదీయశిరోమణి యీతని కిమ్మట్లయిన నితండ కాఁడు పాండవు లంద ఱును నీ దగుజీవనంబు నపహరించినంతయ సంతసిల్లుదు రిది సమీచీనం బయిన సంధిప్రకారం బిట్లు సేయుట మే లనుటయు నుమ్మలికంబుతో నగ్గురునందనుండు పరాశరనందనున కిట్లనియె. 74

సీ. పాండునందనులకుఁ బ్రాఁతె రత్నంబులు కౌరవనాథుభండార మెల్లఁ
గైకొన్నవారు నాగభయంబుఁ దస్కరభయమును దానవభయము దేవ
భయమును బొరయవు బాధింప దాఁకలి తృష నిద్ర రోగంబు దీనికతన
నిట్టిరత్నము వీరి కీఁ జాలుదునె మునినాయక నీవచనం బలంఘ్య
ఆ. మగుట దీని నీకు నర్పించితిని మదస్త్రంబు పాండవేయరాగపాత్ర
గర్భములకు హానిఁ గావించి సంతృప్తిఁ, బొంది తాఁ బ్రశాంతిఁ బొందుఁగాత. 75

క. అన విని కృష్ణద్వైపా,యనుఁ డట్లులు సేయు మొంటి కాస పడకుమీ
యని పలుక నప్పలుకునం, గనియెను దనపలుకు తప్పుగా నతఁడు మదిన్. 76

వ. కని పాండవేయరాగపాత్రగర్భంబు లని తత్సంతానసంజాతగర్భంబుల నెల్ల నుగ్గ డించినవాఁడనయితి నది పారాశర్యుండు పాండవేయభార్యాగర్భంబులన పేరు కొనుటగాఁ జేసి యొంటి కాస పడకుమీ యనియె దీని నెఱిఁగినవాఁడఁ గానేల యిది యనుమతిగా భావించి సకలగర్భవిధ్వంసనంబు గావించెదం గాక యని నిశ్చయించి యమ్మునీంద్రునితో నట్ల చేయువాఁడ నని పలికె వారలసంవాద ప్రకారంబు హృషీకేశుం డెఱిఁగి వీఁడు సంయమివరుమాట గీటునం బుచ్చి తన వలసినట్లు నేయువాఁ డయ్యె నిప్పాపాత్మునుపక్రమంబునకు నడ్డపడి చూచెదఁ గాకున్నఁ దుది నాచేయు తెఱం గున్నదియ కాదె యని వితర్కించె నప్పు డశ్వ త్థామచేతోవృత్తి సాత్యవతేయుం డెఱిఁగియుం గృష్ణుం డెఱుంగుటయు నతం డతనితో సల్లాపంబు సేయం దలంచుటయుఁ గనుంగొని యూర కుండె. 77

శ్రీకృష్ణుఁ డుత్తరగర్భంబు దగ్ధంబు గాకుండఁ జేయ నిశ్చయించుట.

క. వనజాతుఁడు ద్రౌణికి ని, ట్లనుఁ దనిమితి పాండుపౌత్ర లందఱిఁ బాపం
బునఁ బోయితి గర్భంబులఁ, దనిమెద వం దొకటియైనఁ దొలఁగింపఁ దగున్. 78

క. ఏ నొక్కనిఁ బాండవసం,తానార్థము గాఁగ నిత్తు ధర్మముల మహా
దానంబులఁ గ్రతువుల జన,తానందితుఁ డగుచుఁ బెంపుఁ దలకొనుఁ గానిన్. 79

తే. అట్టిగర్భంబు నిలుపు తక్కన్ని గర్భ
ములును భవదస్త్రమున దగ్ధములుగఁ జేయు

మనుడు సంరంభజృంభితుఁ డగుచు ద్రోణ
తనయుఁ డి ట్లను నమ్మురాంతకునితోడ. 80

వ. పటుపాతంబున నీ విట్లు పలికిన నే న ట్లల చేయుదు మదస్త్రంబునకు లక్ష్యం బులుగా గర్భంబు లొండు గలుగు లేకుండు నదియట్లుండె విరాటనందన యగు నుత్తరగర్భంబు రక్షించెద ననిచూచె దప్పనికిఁ - బూనితేనియు నాయస్త్రం బున నవశ్యం బదియును విధ్వంసంబు గావింతు ననిపలికిన బద్మనాభుండు.

క. అనఘుఁ డభిమన్యతేజల, బనూన మై మాత్స్యపుత్రియం దున్నది నీ
తనుముట గలిగిననుం ద, త్తనయున కే నాయు విచ్చెదను దీర్ఘముగన్. 82

క. అనిన విని నగుచుఁ గుంభజ,తనయుం డి ట్లనియె నస్త్రదగ్ధుని బ్రతికిం
చిన మేల కాదె నీవి,న్ననువు నెఱింగెదము కాక నరసఖ దీనన్. 83

వ. అని పలికి పరమాదరణీయు లగుసాత్యవతేయదేవకీనందనులవాక్యంబు లాద రింపక పాండవసంతానసకలగర్భవిషయంబుగా నస్త్రప్రమోచనంబు సేసిన నుపలక్షించి వాసుదేవుం డతనితో నిట్లనుఁ ద్రికాలవేది యగునొక్కబ్రాహ్మ ణుం డుపప్లావ్యంబునకు వచ్చి యుత్తరను జూచి నీపుణ్యంబునఁ బ్రాణంబులు పరిక్షీణంబు లైనపుత్రుండు జనియింపం గలవాఁ డది కారణంబుగా భవదీయ గర్భస్థునకుఁ బరిక్షిన్నామధేయం బగు ననిపలికె నమ్మహాత్మునివచనం బన్యథంబు గానేరదు [1]భవత్కృత్యం బకృతసమంబ యబ్బాలకుండు పాండవవంశకరుం డగు ననిచెప్పి తనచిత్తంబున రోషం బావహిల్లుటయు బాలఘాతి వగునీకు నశ నంబు దుర్లభం బై సహాయరహితుండ వై దుర్గంధరక్తంబున సంగంబు దిగ్ధం బగుచుండ మూఁడువేలేండ్లు దిరుగుము నాచేత రక్షితుండై యక్కుమారుండు గృపాచార్యవలన ధనుర్వేదవిదుం డై సర్వశస్త్రాస్త్రంబులు వడసి బహుసంవ త్సరంబులు వసుధఁ బాలింపంగలవాఁడు వానికి జనమేజయుం డనుమహారాజు ప్రభవించి నీవు సూచుచుండ నుజ్జ్వలుం డై ప్రవర్తించు మదీయంబు లగుతప స్సత్యంబులమహానీయప్రభావంబులు సూడు మని యూడె నప్పుడు కృష్ణద్వై పాయనుండు గురునందనున కిట్లనియె. 84

తే. బ్రాహ్మణుఁడ వయ్యు నిట్లు క్రూరతకు రోయ, కస్మదీయవాక్యంబుల నాదరంబు
సేయ కీపాపకర్మంబు సేసినాఁడ, వచ్యుతుఁడు వల్కినట్టుల యగుము నీవు. 85

వ. అని యిట్లు శపియించి నీచకర్ముండ పొ మ్మనిన విని యశ్వత్థామ యమ్మహాత్ముని యానసం బాలోకించి మునీంద్రా నీవు మనుజులలోన యుండువాఁడ వని ప్రతి శాపం బిచ్చి నీకడన యేను వర్తిల్లఁగలవాఁడ నీవును శౌరియు సత్యవాదు లగు దురుగాక యని తనశిరోమణి పాండవుల కిచ్చి తపోవనంబునకుం జనియెఁ బాండ వులును గృష్ణుండును నమ్మునీంద్రునకు నమస్కరించి వీడ్కొని యతిత్వరిత

---

1 భవత్కృతసమయం బబ్బాలకునిం బొంద దతండు పాండవ.

గతి నరుగుదెంచి. 86

క. అరదములు డిగ్గి వగలం, బరితాపముఁ బొందుచున్న పాంచాలిం గాం
చిరి తమచేతోవృత్తులఁ, గరుణము మగుడంగఁ బొడమఁ గౌరవనాథా. 87

వ. అట్లు గాంచి యక్కాంతచుట్టు నాసీను లై రప్పు డగ్రజుండు వనుపఁ బవన
తనయుం డమ్మణి యద్దేవికి సమర్పించి. 88

భీమసేనుఁ డశ్వత్థామశిరోరత్నంబు ద్రౌపది కిచ్చుట.

క. పగతుపని సక్కనయ్యెఁ, బగ మానుము రాజధర్మవైశిష్ట్యము పెం
పుగ నాదరింపు నీతా,ల్మి గదా భూపాలునుమ్మలికముం బౌచున్. 89

చ. జనపతి పంపఁ గేశవుఁడు సంధికిఁ బోయెడునప్పు డీవు నె
ప్పినగరువంపురాజసపు బెట్టిదపుందగుమాట లెల్ల నె
మ్మనమున నెక్కొనఁ నిలుపుమా వగవం బని యేమి సంగరం
బునఁ బగవారు పేర్చి పొరిపుచ్చక పువ్వులకోల సాఁతురే. 90

క. వినుము ధృతరాష్ట్రవంశం,బున మగపీఁచంబు నెల్లఁ బొలియించితిఁ గృ
ష్ణునికారుణ్యము జిష్ణుని, పెనుఁ బ్రాపును గలుగ నేను విగతభయుండ నై. 91

ఉ. క్రావితి దుస్ససేనురుధిరం బుర ముగ్రతఁ జీఁకి వ్రచ్చి క్రీ
డావిధి వానియగ్రజుతొడల్ వడి నుగ్గుగఁ జేసి యార్చి యా
భూవరుమౌళిఁ దన్నితి నృపుల్ గని సంతస మంద నింత హ
ర్షావసరంబు శోకసమయంబుగఁ జేయుట నీకు నర్హమే. 92

క. గురుతనయుఁ డగుటఁ బ్రాణము, హరియింపఁగఁ జొరక విజయుఁ డశ్వత్థామం
బరిభూతుఁ జేసి యాయుధ, పరిగ్రహముతోడ [1]లజ్జఁ బాయంజేసెన్. 93

వ. చూడామణి గోలుపోవుటంజేసి యాకుంభసంభవసంభవుకీర్తిశరీరంబు వడియె
ముతకికిఁబొంది యున్న దింతియ యిటువైరంబు [2]పేరు లేకుండఁ దీర్చుట యె
వ్వరికిం జను నేమియుం గీడాడఁ దెఱపి లేక ధర్మతనయుండు నిర్మలకీర్తికి భా
జనంబై యుల్లసిల్లెడు నూఱడిల్లుము. 94

తే. అనినఁ గొండొక తెలివొందునాననంబు,తోడ నుత్థిత యైనయాతోయజాక్షీ
ప్రభలు పర్వంగ నొప్పునాపద్మరాగ,రత్న మఱచేత నిడికొని రాజుఁ జూచి. 95

వ భీమసేను నుద్దేశించి. 96

ఉ. నామన మార దీనిఁ [3]గని నందముఁ బొందితి నింత సాలు నా
కీమహనీయరత్నము వహింపఁగ నర్హుఁ డితండ యంచు నా
భూమిపుచేతఁ బెట్టుటయు భూవర యాతఁడు ద్రౌణి గౌరవ
శ్రీ మది భక్తిఁ బెంపఁగ ధరించె శిరంబున దానిఁ బ్రీతుఁ డై. 97

---

1 మణియుఁ. 2 పేరులేకుండ, 3 గనినప్పుడె సంతస మయ్యెఁ జాలు నా.

వ. ఇవ్విధంబున. 98

తే. విలసితం బగునమ్మణి చెలువు మిగుల
[1]మాలియందు ధరించి యమ్మనుజనాథుఁ
డుదయరాగనితాంతసముజ్జ్వలేందు
బింబమునఁ బొల్చుపూర్వశైలంబు వోలె. 99

వ. ఇత్తెఱంగునం బాండవాగ్రజుండు పాంచాలికిఁ బ్రియం బాచరించి తత్పరిభృతి
కాంతలును సహదేవప్రముఖపురుషులును వినఁ బవనతనయుం డశ్వత్థామఁ
బొడఁగనుట మొదలై గురునందనుండు చూడామణి యిచ్చుట తుది యైన
వృత్తాంతం బంతయుఁ జెప్ప నాభూవల్లభుండు లోనుగా నెల్లవారును నపత్య
బాధకం బైనయాబ్రహ్మశిరంబుప్రభావం బూహించి కృష్ణునిప్రతివిధానంబు
గలుగుట నూఱడిల్లియు నెట్లగునో యనుశంక నుండి రత్తఱి నుత్తరకుం
దక్కఁ బాండవేయవంశవధూజనంబులకు గర్భంబులు లేక యుండె నయ్యస్త్రో
త్తమం బవ్వీరాటపుత్త్రియుదరంబున నున్నపిండంబు బాధితంబు సేయుట గనుం
గొని యప్పుండరీకాక్షుండు ద్రౌణితో సల్లాపంబు సేయునవసరంబున నయ్య
స్త్రం[2]భూతవేదన లేకుండఁ దనచిత్తవృత్తిన యుడిపెంగాన నవ్విశేషం బయ్య
భిమన్యువల్లభయాదిగా నెవ్వరు నెఱుంగ రది య ట్లుండెఁ బుత్త్రులదెస వగ
దొఱఁగకున్న యాధర్మనందనుండు దేవకీనందనున కిట్లనియె. 100

చ. బలమున శౌర్యసంపద నభంగపరాక్రములైనద్రౌపదే
యుల నొకరుండ ముట్టికొని యుద్భటవిక్రమ ముల్లసిల్ల దు
ర్బలుల వధించుచాడ్పునఁ గృపాణకళాలలితంబు లొప్ప వి
చ్చలవిడిఁ ద్రుంచె నట్టి గురుసంభవుఁ డంతకు నెట్టు సాలెనో. 101

శా. ఉద్యోగస్ఫురితుం డజయ్యభుజవీర్యుం డిద్ధవిక్రాంతస్థ
పదోద్యోగప్రథితుండు శక్రసుతసంభావ్యక్రమోద్యద్ధను
ర్విద్యావైభవశాలి సంగరకళావిస్తారసంవేది ధృ
ష్టద్యుమ్నుం డతఁ డోర్వకున్కి యొటు లశ్వత్థామయుద్రేకమున్. 102

క. తక్కును గలపాంచాలుర, నొక్కఁడ శిబిరంబు సొచ్చి యుక్కు దలిర్పం
బెక్కండ్రఁ దునిమెనటె యిది, యక్కజ మగు నేమికతన నధికుం డయ్యెన్.

వ. అనిన నమ్మహీకాంతునకు మురాంతకుం డిట్లనియె. 104

ధర్మరాజునకుఁ గృష్ణుఁడు శివప్రభావంబు చెప్పుట.

చ. హరుఁ [3]బరమేశ్వరేశ్వరుఁ గృపాతిశయార్ద్రు నమేయమూర్తి శం
కరు నచలైకభక్తిరసగమ్యుని నవ్యయు నిందుమౌళిఁ ద
త్పరమతి నాశ్రయించి యనపాయబలోద్భటశౌర్యసంపదఁ

---

1 మాళి ధరియించి పొల్చె నమ్మను. 2 జాత. 3 బరమేశునీశ్వరుగృపాతిశయాదరమూర్తిరుద్రు శం.

గురుతనయుండు గాంచి యధికుం డగుటం బగదీర్చె నమ్మెయిన్. 105

చ. శివుఁడు ప్రసన్నుఁ డైన నటి చేయునె యెవ్వరి కైన రాజపుం
గవ యమరత్వ మైన బలఘుస్మరు గెల్వఁగ నోపునట్టిద
ర్పవిభవ మైన నిచ్చుఁ బరిపంథు లనేకుల నొక్కఁడుండు బా
హువిలసనంబు ఘోరముగ నోర్వఁగఁ జాలుట యీగి చోద్యమే. 106

ఉ. తెల్లమి గాఁగ నేను శివదేవు నెఱుంగుదు భూతసంచయం
బెల్ల జనింప నిల్వఁగ లయింపఁగఁ జేయు నతండె యవ్విభుం
డుల్లమునం దలంప భువనోత్కరవిశ్వవిధానయుక్తి వ
ర్తిల్లుచు నుండు భక్తికి విధేయుఁ డమేయుఁడు కౌరవేశ్వరా. 107

వ. అమ్మహాదేవునిదివ్యలీలలు నెప్పెద నాకర్ణింపుము. 108

సీ. భూతసంచయసృష్టి బుద్ధిఁ దలంచి యప్పరమేశుఁ గానఁగ బ్రహ్మ యరిగి
[1]తనదుమనోవృత్తి దగ నెఱింగించిన నమ్మహాత్ముండు తదభిమతంబు
గావింపఁ బూని తపోవిభవం బేమిపనులకు నైన ను బ్రథమసాధ
నం బని యూహించి యంబుసమ్భార్జితనిజమూర్తి యై తపోనిష్ఠ నుండె

తే. నావిరించియు నద్దేవదేవు రాక, [2]బహుసహస్రవర్షంబులు వార్చియుండి
నిజతపఃప్రభావంబున నిపుణచిత్తు, దక్షుఁ డనువాని సృజియించె ధరణినాథ. 109

వ. ఇట్లు సృజియించి యవ్విరించి యతని నాలోకించి ప్రజల సృజియింపు మని పంచిన నతండు పెద్దవా రొండ్లు లేరై రేనియు సృజియించెద ననిన నప్పరమేష్ఠి పరమేశ్వరుండు జలనిమగ్నుండై యున్న వాఁ డేనునిన్ను నియోగించెద నింక సృజియించు పెద్ద లెవ్వరును లేరు సృజియింతువుగాక యనవుడు నమ్మహాత్ముండు దేవాసురమనుష్యతిర్యగాత్మకభూతంబుల సృజియించిన నాఁకొని యవి దక్షప్రజాపతి భక్షింపం గవిసిన. 110

ఆ. అతఁడు బ్రహ్మపాలి కతిరయంబునఁ బాఱి, భూతతతులు నన్నుఁ బొదువకుండ
నాఁగవలయు వాని కాహారములు గల్పి,తములు సేయవలయుఁ దగ మహాత్మ. 111

వ. అనిన విని యాజగత్కర్త యోషధులును ఫలమూలాదిభక్ష్యసంపదుపకారంబులుగా వృక్షలతాగుల్మంబులును గల్పించి యాభూతంబులకు వాని నాహారంబులుగా సమర్పించి మఱియును బలిష్ఠభూతంబులకు దుర్బలభూతంబులు భక్ష్యం బగుం గాక యనియు నాదేశించె నంత నాభూతంబులు ప్రీతంబు లై చని తత్ప్రకారంబున వృద్ధినొంది సంతానరూపంబున సమృద్ధంబు లగుచు నుండెఁ బెద్దకాలంబునకు బాలేందుధరుండు జలంబులు వెడలి వచ్చి భూతకోట్ల నాలోకించి కోపించి నిజలింగంబుఁ బుచ్చి నేల నిడినం గని యానీరజాసనుండు భవునిం బ్రశమనవాక్యంబుల ననునయించుచుఁ జేర నరిగి లింగంబు నిశ్చలచేసి తనుటయు నద్దేవుండు. 112

---

1 తనమనోవృత్తంబు. 2 బహుసహస్రాబ్దముల కోర్చి భక్తినుండి.

క. భూతంబుల సృజియించుట, కై తోయములందు మునిఁగి యత్యుగ్రతపః
స్ఫీతుఁడ నై వచ్చితి నొరు, చేత సృజన మగుట నిట్లు నేసితి దీనిన్. 113

వ. భూతంబుల సృజియించుటకుం గాక లింగంబు 1దన కేల యని పలికి సంరంభ
విజృంభితుం డగుచు మాల్యవంతంబునకుఁ జని మహాతపంబు సేయుచుండ. 114

క. ఆసమయంబున లింగము, భాసురగతిఁ జూడ నొప్పె బ్రహ్మాదులకుం
జేసిరి పూజలు వారలు, వాసవముఖ్యామరాదివర్గముఁ దారున్. 115

వ. అంతం బెద్దకాలంబునకు. 116

క. సుర లోకమహాధ్వర మ్మా,చరింపఁగఁ దలంచి ద్రవ్యసంపద మిగులం
దొరకొల్పి భాగయోగ్యా,మరుల నిరూపించి యతిసమాహితమతులై. 117

వ. తొడంగి యనుష్ఠానప్రపంచప్రవర్తకు లగు చుండిరిగాని రుద్రునిమహానుభావం
బెఱుంగమిం జేసి యయోగ్యమూర్తికి భాగకల్పనం బొనర్పరై రి దాని నెఱిఁగి.

రుద్రుఁడు దేవతలు సేయుయజ్ఞంబు నేయుట.

సీ. అతులతపోమయం బయి యద్భుతావహం బయిన దైర్ఘ్యంబున నతిశయిల్లి
బాలార్కసన్నిభప్రభఁ దేజరిల్లెడునట్లుగా నొక్కశరాసనంబు
సృజియించి దానికి శింజినీప్రముఖంబు లగునంగకములు యజ్ఞాంగకల్పి
తములు గావించి యుద్దామకోపానలజ్వాలలు సాకారలీల నిగుడఁ
ఆ. గేలియం దమర్చి కృత్తివాసుఁడు సుర,శ్రేణి క్రతువు నియతిఁ జేయునెడకు
నరుగుదెంచె సత్వరాభీలహేలావి,కాసభాసి యగుచుఁ గౌరవేంద్ర. 119

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె భూ
ధరముల్ వెల్లగిలెన్ దిశావలయ ముత్కంపంబు నొందెన్ దివా
కరచంద్రాగ్నులదీప్తి మాసె సురలోకం బాకులం బయ్యె న
ప్పరమేశుం డటు తా మరుత్కృతుపరిభ్రంశార్థి యై వచ్చినన్. 120

చ. అనిమిషసంఘమెల్లను భయంబునఁ జేష్టలు దక్కి యధ్వరం
బు నడప నేర్పు లేది కురుభూవర చిత్రగతప్రకార మ
య్యె నడరి యేసె నాక్రతువు నీశుఁడు డెందము గాఁడఁ బాతి పో
యె నది మృగంబుచందము వహించి హుతాశనసంయుతంబుగన్. 121

వ. ఇవ్విధంబున యజ్ఞం 2బపక్రాంతం బగుటయు నిర్జరులు 3నిశ్చేతను లై రందు
సవిత్రునిబాహువులును బూషునిదంతంబులును భగునిలోచనంబులును త్రిలో
చనుండు గోదండాగ్రంబునఁ దునియను డొల్లను బగులను బొడిచె నప్పుడు
దలరి దివిజులు యజ్ఞాంగంబులతోడం గూడఁ బలుగడలం బాఱం దొడంగిన.

క. ఆదేవుఁడు వారందఱు, నేదిక్కులఁ బోవ కుండ నెయిది భయం బా
పాదించుచు నలి నాఁగెం, గోదండముఁ దారి సాఁచి గుమురులు గొనఁగన్. 123

---

1 దక్కెల. 2 బు ప్రశాంతం. 3 నిశ్చేష్టితులై రందు.

తే. ఏయ నొల్లక యమరుల నివ్విధమునఁ
బొదివికొని యీశ్వరుఁడు దూల పుచ్చ వార
లొక్కమొగి వింటిగొనయంబు పెక్కుదునియ
లయ్యెడుమ యనవుడు నది యట్ల యయ్యె. 124

వ. ఆలోన. 125

క. సుర లాక్రతువ్రుం దారును, శరణం బనుపలుకుతోడఁ జరణానతు లై
కరుణకుఁ బాత్రము లగుటయు, శరణాగతవత్సలుఁడుఁ బ్రసన్నతఁ బొందెన్. 126

వ. ఇట్లు ప్రసన్నుం డై. 127

తే. ఆత్మకోపంబు పుచ్చి జలాశయమున, వైచి బాలేందుధరుఁడు దేవతల నాద
రమున వీక్షించె నమ్మహోగ్రంపురోష, మనలరూప మై యిగిరించె నజ్జలముల. 128

వ. ఇ ట్లైఅంగునఁ గృపాయత్తచిత్తుం డై సర్వేశ్వరేశ్వరుండు సవితృనకుఁ బూషునకు భగునకుఁ గరంబులును దంతంబులును నయనంబులును నొసంగి యజ్ఞం బెప్పటియట్ల ప్రవర్తిల్ల ననుగ్రహార్ద్రిభావంబునం బనిచిన. 129

క. అమరులు భక్తిం గ్రతుభా,గము నప్పరమేశ్వరునకుఁ గల్పించి రతం
డు మనంబున ప్రీతుం డై, సమాహితుం డయ్యె జగము సంతోషించెన్. 130

వ. అట్టివి యద్దేవదేవునిదివ్యలీల లతండు కోపించిన భువనంబు లస్వాస్థ్యంబును బ్రసన్నుండైన సుఖిత్వంబును గను నాభూతనాథుండు గురుసుతునకు సన్నిహితుండయ్యెఁ గావున నయోధ్యవరుం డొక్కరుండ శిబిరంబు ప్రవేశించి యిత్తెఱంగుపరాక్రమం బాచరించెఁ గాని యివ్విశేషం బారథికవరునిశక్తి నైనడిగా దది చిత్తంబున నిడం బనిలేదు భీష్మద్రోణకర్ణశల్యాదు లైనమహావీరులం బోరఁ బరిమార్ప దొరకొనుటకును దర్పదుర్దము లైనధృతరాష్ట్రనందనాగ్రేసరు లైన దుశ్శాసనదుర్యోధనులఁ జలంబు నెరయ వక్షోరక్తపానంబున నూరుభంజనంబునం బరిమార్చుటం జేసి ప్రతిజ్ఞాపూరణాచరణశోభనంబు నొంద సంభావించుటకును గారణం బైనభవదీయదైవమానుషయోగంబునకుఁ బరమానందంబు నొందు మని యిట్లు గోవిందుండు ధర్మనందనునకు నాశ్వాసం బొనరించె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు. 131

స్రగ్ధర. సాయంప్రాతర్హుతప్రజ్వలితహుతవహాసై్వరనిర్ధూతజాడ్య
స్నాయచ్ఛేతఃప్రసాదప్రసృమరవిమలప్రౌఢబోధానుమోదీ
మాయావ్యాపారదూరా మఖతతిహృతినిర్మాణసంపాద్యమానా
శ్రేయోరాజత్త్రిలోకాశ్రితజనదురితక్షేపలీలావిలాసా. 132

క. సురనికరానందకరా, సురారికాంతావిలాసశోభాపహరా
కరుణాసక్త మనస్కా, సరిద్వరాబర్హిబర్హచారుశిరస్కా. 133

---

1 దాస్యదవిమలతర...వ్యాహారనూరా.

మాలిని. అకలుషహృదయాభివ్యక్తసరోవ్యపయుక్తా
సకలనిగమవేద్యా స్వాస్థ్యవిద్యోపపాద్యా
ప్రకృతివికృతిభావప్రాప్త సాంఖ్యప్రదీప్తా
సుకృతమయవిలాసా సుస్థిరానందభాసా. 134

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తికనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున సౌప్తికపర్వంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి సౌప్తికపర్వము

స మా ప్త ము

శ్రీ

గణేశశారదాగురుభ్యోన్నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

స్త్రీపర్వము, ప్రథమాశ్వాసము.

సాంగత్యవిధాయివి
కాసోల్లాసితకటాక్ష కరుణామయమూ
ర్తి సారబోధభరిత
వ్యాసాదిమనోనివాస హరిహరనాథా. 1

క. దేవా జనమేజయజగ,తీవరుఁడు గుతూహలము మదిఁ మొలతేరం
గా వైశంపాయనవద, నావేశితదృగ్విలాసుఁ డై యిట్లనియెన్. 2

వ. తనసుతుండును సైన్యంబును బొండుసుతులచేత నట్లగుట సంజయువలన విని
ధృతరాష్ట్రుం డెబ్భంగి వర్తించె నశ్వత్థామకృపకృతవర్మ లారాత్రి తమచేసిన
పరాక్రమంబు తెఱంగు దుర్యోధనున కెఱిఁగించి పోయి రని వింటిఁ బదంపడి
కరినగరంబుదెస కరిగి మగిడి రనియు నాకర్ణించితి వార లట యెవ్వలనికిం జని
రేల మగిడి రశ్వత్థామ కృష్ణద్వైపాయనాశ్రమంబునకుం బోవం దక్కినయిరు
వురు నెక్కడ వోయి రవ్విధంబున విజయంబు నొందినధర్మనందనుం డేమి
యాచరించె నంతయుం బరిపాటిం దేటపడం జెప్పుమనిన నమ్మునివరుం డిట్లనియె.

తరల. ధరణినాయక యట్లు పుత్రశతంబు వైరికులంబుచే
నిరవశేషత నొందుటఁ మహనీయగౌరవహీనతం
బొరసి కొమ్ములు దున్న మ్రోడ్పడుభూరుహంబును బోలె ని
ర్భరవిపద్వికలాత్ముఁ డై ధృతరాష్ట్రుఁ డుల్లము వెమ్మఁగన్. 4

వ. చింతాభరంబున నూరక యున్నం జూచి సంజయుం డతనిఁ గిట్లనియె. 5

ఆ. నీకు నితరులట్ల శోకింపఁ దగునె యె,వ్వరిఁ దలంచి యింక వనరువాఁడ
వీవు శోకమునకు నెయ్యది తుది యిది, వలవ దుడుగు వినుము వసుమతీశ. 6

వ. పదునెనిమిదియక్షౌహిణులు సమసెఁ బితామహాపితృభ్రాతృపుత్రపౌత్రసఖసు
హృత్సహాయులుం డెగి రందు వగపునకుం బని గానివారలు గలరే యేది

కొలందిగా వగచె దందఱకు నగ్నికార్యంబు నిర్వర్తింపను దగినవారలకుం
దిలోదకప్రదానంబులు సేయను వలయుఁ బొలిగలనికిఁ వేఁచేయు మనుటయు.

క. విపులార్తిఁ గూరి మనుజా,ధిప యాభూవల్లభుండు ధృతి లేమిం జం
డపవనపతితం బగుపా,దపంబుచందంబు దోఁప ధరణిం బడియెన్. 8

వ. పడి యుండి తల దోర్చికొనుచు నిట్లనియె. 9

వసంతతిలకావృత్తము. హాపుత్రవర్గ మిటు లాఱడిఁ బోవ దీప్త
వ్యాపార మేది మది వందుచు దీనవృత్తిం
బ్రాపించి యన్యులకృపం బరికింప నిం కే
నోపక భవం బెడలి యుండఁగ జీవితోడన్. 10

క. ఎఱకలు విఱిగినగరుడుని, తెఱఁగునఁ దేజంబు సెడినదినకరుగతి నం
దఱు బంధులు దెగి విభవం, బఱి వెలువెలఁబోఁయు చునికి యది బ్రదుకగునే.

సీ. సంధికిఁ గృష్ణుండు సనుదెంచి పెక్కుభంగులఁ జెప్ప భీష్ముండు గుంభజుండు
నట్లు హితార్థు లై యంతలంతలు మాట లాడిరి జామదగ్న్యుఁ డై న
మునివరు లవ్విధంబున నొ త్తి చెప్పి రాబుద్ధులన్నియును దుర్బుద్ధి నగుటఁ
బాటింప నైతి లోభమునఁ బొండునృపాలుపాలు తత్సుతులకుఁ బంచి [1]యీని
తే. నాకతంబునఁ బొలిసిరి నందనులును
జెలులుఁ జుట్టంబులును సహాయులును ధైర్య
మెట్లు కలుగు వైదికముల కెట్లు మనసు
గొలుపుఁ బ్రాణంబుతో నెట్లు నిలువ వచ్చు. 12

క. నాకీడు దలఁప నేరక, [2]శ్రీకి నెడపి పాడి యింతసేయక పుత్రా
నీకసుహృద్బాంధవులం, బోకార్చితి బ్రదుకు టింకఁ బొసఁగునె చెపుమా. 13

వ. దైవంబు దుఃఖభాజనత్వం బొనర్చుటం బూర్వజన్మాచరితం బైనసుకృతంబు
లేమి గాన నయ్యెడు వయఃపరిణామంబునఁ బంచభూతక్షయంబును దుర్వినయ
పరిపాకంబున సకలబంధునాశంబును సమయసంప్రాప్తంబు లయ్యె నింక బ్రహ్మ
పదప్రాప్తియ తగునది యై యున్నది యది యాచరించుట సంశితవ్రతపరాయణు
లైనపాండుసుతులు చూతురు గాక యనిన విని యజ్జనపతిశోకంబు శాంతంబు
సేయుటకు సంజయుం డిట్లనియె. 14

క. శ్రుతులును శాస్త్రములు బహు, శ్రుతులవలన వింటి శాంతి చొప్పడి వలదే
మృతికి నృపు లడలుదురె ధీ,యుతు లీవిధమునకు రోయ కుండుదురె నృపా.

వ. తొల్లి సృంజయుండు పుత్రశోకార్తుం డైన నమరమునిసత్తముం డగునారదుం
డుపన్యసించినయితిహాసం బభిమన్యుమరణశోకసంతప్తుం డైనధర్మతనయునకుం

---

1 యీన. 2 శ్రీకి నడపి పాడి; శ్రీక్రైప్రగుపాడి.

బరాశరతనయుండు సెప్పినచొప్పునన యేనును జెప్ప నాకర్ణించితి గాదె యట్లు
ను గాక సుహృజ్జనంబు లుపదేశించినమాటలు విన నైతి నని నీవ చెప్పె దుమ్ము
లింపం బని యేమి నీకును నీకొడుకునకు మంత్రులు దుశ్శాసనుండును గర్ణం
డును శకునియు నటె యేమి సెప్పఁ గల దవధరింపుము. 16

ఆ. కొఱుత నుఱుకుఁగాసి కొడు కెన్నఁడును గార్య,తంత్ర మునకుఁ జొరఁడు దానినీవు
మాన్పనొల్ల వతనిమగఁటిమియును లావు, నచ్చి లోభ మెదఁ బెనంగొనంగ.

క. ఆర్యులు ఎఱితోఁ దగియెడు, కార్య మనుష్ఠింతు రట్లు గా కప్పని మా
త్సర్యమునఁ దిగిచి పట్టె య,నార్యులు దుదిఁ దూర వగతు రాపద లైనన్. 18

ఆ. జున్ను డెప్పరంపుఁజో ట్టైనచటి నున్నఁ, జూచి విఱుగఁబడుటఁ జూడ కాత్మ
దీపుఁ గోరి యుఱుకుతిండికాఁడును బోలె, నయితి వగచు టింక ననుచితంబు.

క. వగచినఁ బోయినకార్యము, మగుడునె వగవంగ లోకమాన్యుం డగునే
వగ పుణ్యగతికి మూలమె, వగ పెల్లవిధముల నుడుగవలయు నరేంద్రా. 20

మత్తకోకిల. తాన చుట్టుఁ దగిల్చి యగ్ని యుదగ్రతం దరికొన్నఁ దా
పానుభూతికి నోర్వఁ జాలక యప్రయోజనవాక్యసం
తానశోషితవక్త్రుఁ డై యతిదైన్య మొందెడువానియ
ట్లైననీదువిలాప మన్యుల [1]కాడఁ బట్టగు భూవరా. 21

ఆ. నీవుఁ గొడుకుఁ బలుకునిష్ఠురవచనంబు, లనుసమీరగతుల నతిశయిల్లు
పార్థరోషవహ్ని పాల్పడి రధిప నీ,వార లెల్ల నింక వగవఁ దగునె. 22

వ. అని యనేకభంగులం బలికిన సంజయుపలుకులకుం జెవియొడ్డి ధైర్యంబు చిక్కఁ
బట్టి యంకిలి దేఱినయవ్విభు నాలోకించి యేల నేలం బడి పొరలెదు లెమ్మని
పలికి విదురుం డిట్లనియె. 23

విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు చేయుట.

క. పెరుగుట స్రగ్గఁగ [2]రుచులం, బొరయుట యరుచంబు గాఁగఁ బుట్టుట సావం
బెరయుట పాయఁ బదార్థో,త్కరములనైజ మది యెట్లు దప్పింప నగున్. 24

సీ. చిరుదుల నైనను బితికివాండ్రను నైనఁ జంపుచోఁ గడపఁడు జముఁడు నేర్పు
లావును మర్త్యునిచావు మాన్పఁగ లేవు రణ మొనర్చినఁ గాని రాదె మరణ
మెయ్యది యవధి యిందెల్లవారును దెగు వార కా కది గడవంగ వశము
గా దింత యుమ్మలికం బేల యట్లును గాక నీసుతులు సంగ్రామకేళి

తే. సలిపి యింద్రుని కతిథు లై చనిరి యజ్ఞ, దానవిద్యాతపోలబ్ధమాననీయ
గతులు సమరానివర్తనమృతులయరుగు, నట్టిగతులకుఁ బొటిగావండ్రు బుధులు.

వ. కావున వారికి వగవంబని లేదది [3]యట్లుండె సంసారంబున మాతృపితృసోదరదార
పుత్రసహస్రంబు లనుభవగోచరంబు లయ్యె నం దెవ్వరికి వగచెదవని వెండియు.

---

1 కాటవ ట్టగు. 2 చవులం. 3 యెట్లంటేని.

తే. యౌవనంబును రూపంబు జీవితంబు, ద్రవ్యసంచయములు ననిత్యములు గావె
వీనిహానికి వగ పవివేక మగుట, బండితులు వగఁ గూరరు-పౌరవేంద్ర. 27

వ. పాండిత్యసంపన్నుండ వగునీవు బంధుజీవహానికి వగవం దగునె వగవ కూర కు
నికి మే లాకర్ణింపుము. 28

ఇంద్రవజ్ర. చింతాపరత్వంబునఁ జెందు దుగ్ధా
క్రాంతత్వ ముర్వీశ్వర కానఁ గీడుం
[1]జింతింపఁ డార్యాత్ముఁ డచింతనుం డై
యంతగపరీతాపము నార్పఁ జాలున్. 29

క. ప్రియవస్తు వెడలుటయు న, ప్రియంబు వాటిల్లుటయుఁ బరిజ్ఞానవిని
శ్చయహీను లైనయల్పా, శయులకు దుఃఖంబుఁ జేయు జగతీనాథా. 30

వ. పండితుల నవి గలంపం జాల వనిన విని ధృతరాష్ట్రుం డతనిదిక్కు మొగంబు
గాఁగఁ గూర్చుండి నీసుభాషితంబులకతంబున శోకంబు డిందు పడియెఁ బండి
తులు ప్రియాప్రియవస్తువియోగసంయోగంబులవలన జనించుమానసదుఃఖం
బుల నేమిటంజేసి పొరయ కుండుదు రది యెప్పు డనుటయు నమ్మనుజపతి కతం
డి ట్లనియె. 31

క. ఈలోకము నిస్సారం, బాలోకింపంగ ననఁటియట్టుల యని తా
లోలతఁ బొందనిపురుషుం, డేలా నెవ్వగలఁ జెందనిచ్చు మనంబున్. 32

తే. అరయవచ్చినఁ దనమేను నెరవ తనకు, నొండురూపులు దక్కక యునికియరుదె
యనుతలంపు ధ్రువంబుగ నలవరించి, బుధజనంబులు శోకంబుఁ బొరయ రధిప.

సీ. ఒకయింటనుండి వేఱొకయింటి కరిగిన విధమును వస్త్రంబు విడిచి యొండు
వస్త్రంబు గట్టినవడువును నైయుండు నొడలు దొఱఁగి యొండొక్కయొడలు
గైకొంట నృప విను కడవకు సారెపై నమర మృత్తిక యిడునపుడు విరియు
టయు వెరవారఁ బట్టఁగ రాక చెడుటయు వానియొత్తెడునెడ వ్రయ్యటయును

తే. నెత్తి యొకచోట డించిన నెడలుటయును
నెండి యవియుటయును నావ మిడినఁ బగిలి
పోవుటయు వాడుజనులచేఁ బొలియుటయును
గలుగుగతి మేని కెటును గలుగుఁ జేటు. 34

వ. అది యెట్లంజేసి గర్భధానవేళయందును బిండావస్థయందును బ్రసూతిమా
త్రంబున బాల్యంబునను యౌవనంబునం బ్రౌఢత్వసమయంబునను వార్ధకంబు
నం గర్త్రానురూపం బగునాశంబు శరీరంబునకు సంప్రాప్తం బగు నిది కొలంది యని
యెఱుంగ రా దట్లగుటం దమతమసుకృతదుష్కృతంబుల తెరువులఁ బోయిన నీ
తనయాదులవలనిపగలం బొగఁలం బ్రయోజనంబు లేదు ప్రాజ్ఞులు వివేకంబున సం

---

1 జింతింప కార్యుండు విచింతనుం డై.

సారంబు దుఃఖబహుళం బని యెఱింగి తద్రూపగహనంబు గడచి శాశ్వతసు
ఖంబుఁ బడయుదు రనిన విని యాంబికేయుండు సంసారదుఃఖబహుళతయును ద
ద్గహనత్వంబును నెఱింగింపు మనుటయు నవ్విభునకు విదురుం డి ట్లనియె. 35

తే కలసి శుక్ల శోణితములు కరుడుగట్టి, విను మమేధ్యమధ్యమునఁ బ్రవృద్ధిఁ బొంది
కాలవశత నప్పిండ మంగంబు లెల్లఁ, గలిగి శిశు వయి మారుతగతి యెలర్ప. 36

క. వెడలునెడ గాఢపీడం, బడి సుడివడి యోని నొత్తువడి యొకభంగిన్
వెడలఁగ గ్రహభూతము ల,ప్పుడు దొడఁగి యనేకదురితములు గల్పించున్. 37

వ ఇట్లు జనియించి మనుజుండు. 38

క. బాలత్వంబున నవివే,కాలోలత శుచియు నశుచి యైనదియు సమం
బై లీల జుగుప్సితవిధి, శీలత నొందంగ దుర్విచేష్టలఁ దిరుగున్. 39

క. యౌవనమున విషయపర,త్వావేశము దుఃఖకారియై యలఁపఁగ నా
నావిధదుర్వినయములకుఁ, దావల మై మెలఁగు నిందితప్రక్రియలన్. 40

మత్తకోకిల. వృద్ధుఁ డైనతఱిన్ బలంబును వీఁకయుం దఱుగంగ దు
ర్బుద్ధి వాటిల మ్రగ్గి యింద్రియముల్ విశక్తతఁ బొంద దో
షోద్ధతిన్ రుజ లుద్భవింపఁగ నొండురూ పగుపాశసం
బద్ధుఁ జేసి జముండు దివ్వఁగఁ బాయు సబ్భవముం దుదిన్. 41

వ. కావున సంసారంబు దుఃఖబహుళం బగుట విస్పష్టం బది యట్లుండె లోభక్రో
ధమదోన్మత్తు లై దుర్మతు లింద రమింతు రిందలిసుఖలేశంబున కై యొండొ
రులం జెఱుపను జంపను జొచ్చి ధర్మపథంబు దప్పి యమకింకరులచేతం బడు
దు రిత్తెఱంగు బుధులవలనఁ దెలియ విని విమలస్వాంతులు సన్మార్గంబున వ ర్తి
ల్లి నిత్యానందస్వరూపు లగుదురు దీనిగహనత్వంబు పెద్దలచేత వినినతెఱంగు
నెఱపెద నాకర్ణింపు. 42

విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగహనంబుతెఱం గెఱిఁగించుట.

తరువోజ. అతిదుర్గ మగునరణ్యప్రదేశమున [1]నవనీసురుం డొకఁ డరుగుచునుండ
మితిలేని ఘోరంపుమృగములు శరభమృగపతిప్రముఖముల్ మిక్కిలిభయము
మతి గావహించుచు మార్గంబునందు మల్లడిగొనుడు నున్మార్గయానమున
ధృతి దూలఁ జన నవి తిరిగె [2]వెన్వెనుకఁ దెక్కలికాఱు దోఁతెంచి రాతనికి. 44

వ. అట్టియెడ. 44

తోటకము. గరుపాఱఁగ మేను ప్రకంపమునం
బొరిఁ దొట్రు వడం బదముల్ దొలఁగం
జొర నెచ్చోటు లేమి నసువ్యయభీ
భర మొందినఁ జేడ్పడుభావముతోన్. 45

---

1 నవనీశ యొకనరుఁ డరుగు. 2 వెన్వెంటఁ దెక్కలికాండ్రుఁ దోఁతెంచి.

తే. దెసలు గలయంగఁ జూచుచు దిక్కు దనకు
నెవ్వారును లేమి వెగడందు నెంతదవ్వు
సనిన నడవికిఁ గడ లేమియును మృగవ్ర
జంబు పొదువుటయును గొండలంబు సేయు. 46

వ. అప్పు డాభీషణారణ్యంబున నేదిక్కు సూచినను దటుచుగా నొడ్డినయురులు దోఁచె ఘోరాకార యగునొక్కయువిద యతనిం గౌఁగిలించుకొనియెఁ బం చశిరంబులును నగనిభంబులు నగునాగంబు లనేకంబు లవ్వనంబునం గ్రందు కొనం దిరుగుచుండెఁ దత్ప్రదేశంబున నొక్కయుదవాసంబు వల్లీవితానంబు చేత సంవృతం బై మిాఁదఁ దృణంబులు వరఁగి నిగూఢం బై యున్న నప్పురు షుం డానూతం బడి యొక్కబలుదీఁగం దవిలి తలక్రిందై వ్రేలుచుఁ గొమ్మను న్న పనసపంటిచందంబున నుండె న ట్లయ్యవస్థ నొందియు నక్కూపంబులో నొక్కభీమభుజంగంబు నాలుకలు గ్రోయ నాఱుదలలును బండ్రెండు క్ష్మాల్లును గృష్ణశబలవర్ణంబును గలమహాగజం బానూతిదరి నున్నతరువుఁ జేరం జనుదేర నందు శాఖోపశాఖల నానావర్ణంబు లగుమధుకరంబులు మధుసంచయనం బాచరించి వర్తింప సితాసితంబు లగుమూషికంబు లమ్మహీరుహాంబుమూలంబు నఱుకుచుండ. 47

ఉత్సాహవృత్తము. ధరణినాథ వినుము మధువుధార లెల్లప్రొద్దునుం
దొరుఁగుచుండ నతఁడు వాని దోహలమున నానుచుం
బొరయఁ డెప్పుఁ దృప్తి [1]వగలప్రోక యైనయట్టిదు
స్తరపుటున్కి కొల్లఁబాటుఁ దన్కఁ డించు కేనియున్. 48

వ. ఇట్లున్న యతనికి నాబహువ్యాళంబులం దెక్కలికాఱులయురులవలనను నయ్య గ్రకామినీకారణంబుననుం బంచశిరస్కంబు లగుసామజంబుల సందడి నాకూ పంబులో నున్నయద్దారుణదర్వీకరంబుకతంబుననును నూతిదరిం జరించునగ్గజంబు ఘోరత్వంబునం జేసియు మూషికంబులతరుపతనహేతుభావంబుననును నాచంచల చంచరీకంబులకారించుటనుం జేతోవృత్తంబు వికలతాయత్తం బై యుండ నతండు జీవితాశయు విడువం డనిన విని విదురునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

క. మనమునఁ గృప పుట్టెడు న, ట్లనయముఁ గీ డైనయునికి కాతం డెమ్మో
గనియెను విడుమర దానిన్, విన వలతుం జెప్పవే వివేకనిరూఢా. 50

కవిరాజవిరాజితము. అనవుడు ని ట్లను నన్నరపాలున కాతఁడు మోక్షము నర్థి జగ
జ్జనులకుఁ బుట్టుట సన్మతిఁ గోరి విశారదు లాదరసంభృతు లై
యనఘ సుదుస్తర మైనభవంబున కచ్చగునీయితిహాసము బో
ధనగ్రహనీయవిధంబునఁ జెప్పి రుదాత్తగుణాశ్రయతామహితా. 51

వ. కావున నేతత్స్వరూపం బభివ్యక్తంబుగా వివరింప వలసి యుండు వినుము

---

1 గీడు ప్రోక.

చెప్పెద నాదుర్గంబు సంసారగహనంబు వాలుమృగంబులుఁ దెక్కలికా ఱురులు రోగంబులు వామిని జర పంచశిరస్కూంబు లగుగజంబు లింద్రియప్రపంచంబు లాకూపంబున నున్న నాగం బంతకుండు తీఁగ జీవితాశ కూపంబునుపాంతంబున నున్న యవనీరుహం బాయువు దానిదెస నడచుసామజంబు సంవత్సరంబు తదీయశిరంబు లాఱును ఋతువులు తత్పాదంబులు పండ్రెండు మాసంబులు తరుమూలంబు నఱుకునెలుక లహోరాత్రంబులు మధుకరంబులు కామంబులు మధుధారలు కామరసంబులు మధుసంచయనం బాయువు వానివలన మానవు లాసక్తు లగుదు రిట్టిసంసారచక్రంబు పరివర్తనంబు బుధు లెఱుంగుదురు వారు దీనిపాశంబులు ద్రెంపంజాలుదు రనిన విని యాంబికేయుండు విదురున కిట్లనియె. 52

క. హిత ముపదేశించితి వీ, వతినిర్మలచిత్తవృత్తి వగుట సుజనసం
స్తుతగుణ యింకను జెప్పుము, ధృతికారకవచనపద్ధతిఁ విశదముగన్. 53

వ. అనుటయు విదురుం డవ్విభున కిట్లనియె. 54

కవిరాజవిరాజితము. అనయము లోలతమై విషయప్రచయం బనుదుస్తరపంకమునఁ
మునుఁగుచుఁ దేలుచు నుండఁగఁ గాలము ముట్టి రుజఁ జర నెవ్వగ పై
గొన దొరకొల్పి క్రమంబున నంగము క్రొవ్వును జెల్వును బాపి ప్రయో
జనరహితంబుగఁ జేసి యపాత్రప్రజా వొనరించుఁ గురుప్రవరా. 55

వ. అని మఱియును. 56

క. తేరు శరీరము దానికి, సారథి సత్త్వంబు, తురగచయ మింద్రియముల్,
దారుణతరుబుద్ధివ్యా,[1]పారము లొనరంగ గనపవర్గము, లధిపా. 57

క. నరవర యేర్పడ విను మ,త్తురగంబులపటురయంబుతో [2]ననుసరతం
దిరుగుపురుషుండు సంసృతిఁ, బరువడి భ్రమియించు నవశభావవ్యాప్తిన్. 58

క. వానిఁ దమయిచ్ఛ నెందుం, బోనీ కుండంగ నాఁగుపురుషుఁడు సంసా
రానేకదుఃఖభాజన, తానిరసనమునకు నేర్చు ధరణీనాథా. 59

క. యమునియధీనం బిది దుఃఖముల ననేకములఁ జేయఁగా నోపు నృపో
త్తమ యీరథ మది యడఁతురు, విమలవివేకౌషధమున విను మార్యజనుల్.

వ. ఆపవర్గంబులు శీలం బనువెరవుతో నలవరించి తద్రథవేగం బార్యు లుడుపుదురు వారలు జననమరణాదులవలనిభయంబు నుజ్జగించి పరమసుఖంబు నొందుదు రింతయు నెఱింగి శాంతి నొంది పుత్రాదిజ్ఞాతులకు నార్థ్యహైహికంబులు సేయించి సుఖివి గమ్మనిన విని యమ్మాట లన్నియుం బోవిడిచి తుదిం జెవి సూఁడినట్టి దయినఁ బుత్రపరలోకక్రియావిషయంబగుమాటకు శోకంబతిశయిల్ల మూర్ఛిల్లె నట్టిసమయంబునం గృష్ణద్వైపాయనమునీంద్రుఁ డయ్యెడకు విజయంచేసిన

---

1 పారంబులు దనరు జనుపవర్గ. 2 ఘను గఱుకం.

విదురసంజయాదులు సంభ్రమంబున నెదురువచ్చి ప్రణతులై ధృతరాష్ట్రునకు శిశిరజలసేచనలలితవ్యజనవీజనంబుల నాచరించిన నతండు నేదచేయుటయు నతని కమ్మహాత్మునిరాక యెఱింగించిన నమ్మహీపతి యతనికి దండనమస్కారంబు నేసి గద్గదిక నెలుంగు రాలుపడ నిట్లనియె. 61

దోధకవృత్తము. మానుషజన్మము మాన్యవివేకా
మానసదుఃఖసమాజము నెల్లం
దాన ఘటించుచు దైన్యము దెచ్చుం
గాన భవం బిది గాల్పనె తండ్రీ. 62

మంజుభాషిణీవృత్తము. ధన మంతయుం బోలియ దారుణంబుగాఁ
దనయవ్రజంబు దెగ దైన్య మూరఁగాఁ
దనబంధు లందఱు మృతంబుఁ బొంద నె
వ్వని నైన శోక మనువహ్ని గాల్పదే. 63

ఉపజాతివృత్తము. మునీంద్ర నిర్భాగ్యత ముట్టి చావుం
గా నేర దయ్యెం గడుగట్టిచిత్తం
బనూనమూర్ఛం దెగటాటయుం దా
రా నేర్చె నిమ్మేనికిఁ గ్రమ్మఱంగన్. 64

కృష్ణద్వైపాయనముని ధృతరాష్ట్రునకు దుఃఖోపశమంబు నేయుట.

వ. ఇంక నేమి నేయువాఁడ నని పలికి యూర కున్న యన్నరనాథునకు మునినాథుం డిట్లనియె. 65

ఉత్సాహవృత్తము. నీవు ధర్మభంగి నెఱుఁగనేర్తు నీతికౌశలం
బావహిల్లు నీదుమనమునందుఁ గాన నేను శో
కావిలత్వ ముడుపఁ బూని యరుగుదెంచితిఁ సుతా
భావజనితదుఃఖవార్ధిపార మెయ్దు;పుత్రకా. 66

క. భూతము లనిత్యములు నీ, వీతెరు [1]వెప్పుడును విందహీనధృతిఁ నీ
చేతోగతి నలవఱపుము, భూతానిత్యత్వ మదియ పుచ్చును వగలన్. 67

ఆ. అరయ జీవలోక మధ్రువ మన నరు, నొడలి బ్రదుకుఁ జావుఁ గడవ దనఁగ
వినియు నెల్లఁ గనియు వీతవివేకతఁ, బుత్రమరణమునకుఁ బొగుల నగునె. 68

వ. అదియునుంగాక. 69

సీ. నీ వెఱుంగకయుండఁగా వచ్చెనే వైరబంధంబు కౌరవపాండవులకు
నీపుత్రకుండు దీనికిఁ గారణం బిది విధినిర్మితం బైనవిధము సువ్వో
కౌరవజాతిసంక్షయ మవశ్యంబుగాఁ గలయది యై చెల్లెఁ గాక క్రొత్త
యైనదియే బంధు లాత్మవిహారతత్పరత మై సద్గతిఁ బడసినారు

---

1 వెప్పుడును విడుమహీనధృతిమెయిం, జేతోగతి.

ఆ. వారి కేల యింతవగవ నట్లును గాక, విమలబుద్ధి యైనవిదురుఁ డిట్టు
లగుట యెఱిఁగి బుద్ధి తగఁ జెప్పె నీకు జూ,దంబుసమయమునన దాని వినవ.

[1]దోధకవృత్తము. దేవకృతంబులు ధీరులకైన
భూవర మాన్పఁగఁ బోలునె యెట్లుం
గావున శోకము గాఁకీయ దల్లం
గా వలదే తుది గౌరవ మొప్పన్. 71

వ. దేవతలకుం గృత్యం బయినదానిఁ దత్ప్రత్యక్షంబున వింటి నది నీకు మేలు గోరి చెప్పెద నాకర్ణింపు మే నశ్రమంబున నెం దయినఁ జరింతు నొక్క నాఁడు దేవసభకుం బోయితి నందుఁ బురందరప్రముఖబృందారకులను నార దాదిమునిబృందములనుం గాంచి సుఖగోష్ఠి నున్నసమయంబున భూదేవి యచ్చటికి వచ్చి యవ్విబుధులతో ని ట్లనియె. 72

క. మీరలు బ్రహ్మసభను మ,ద్భారము మాన్పుటకు నలిని బనిఁ బూనితి రె
క్కారణమునఁ దడసితి రొకొ, యేరూపునఁ దలుఁగుదాన నేను భరంబున్. 73

వ. అనిన విని సర్వలోకనమస్కృతుం డగునారాయణుండు నవ్వుచు నవ్వెలంది కి ట్లనియె. 74

తే. వినుము ధృతరాష్ట్రుఁ డనురాజు తనుజశతముఁ
బడయు దుర్యోధనుం డనఁ బరఁగు పెద్ద
కొడుకు నీభార మంతయు నుడుపు నతఁడు
తడయ కయ్యెడు నది వగఁ దక్కు మబల. 75

వ. ఎ ట్లనిన. 76

క. వానిం జంపను గావం, బూని సకలరాజలోకమును నీసుమెయిన్
సేనాసముదయములుసుం, దానుఁ గురుక్షేత్రసమరదారుణతఁ దెగున్. 77

వ. సోదరసముదయసహితంబుగా నతండును మృతుం డగు దానం జేసి భవదీయ భారంబు వాయు నిశ్చింతంబునం జనుము భూతధారణం బాచరింపుము పొ మ్మని పలికి యద్దేవిని వీడుకొలిపెఁ బదంపడి సకలప్రజాసంహారకారణం బై కల్యం శంబున దుర్యోధనుండు జనియించె నక్కుమారుండు. 78

తే. ఒరులయున్నతి సయిరింపనోపఁ డధిక, బలుఁడు క్రోధి శూరత్వసంపన్నబుద్ధి
బుద్ధి సెప్పిన వినియెడుప్రౌఢ గాఁడు, [2]గాన వైరంబు విడువఁడు కౌరవేంద్ర.

క. తమ్ముఁడు శకునియుఁ గర్ణుఁడు, నమ్మానవపతికిఁ దగినయనుచరు లతనిన్
సమ్మదమునఁ గలసిననృపు, లమ్మెయి వారలు వినాశమగు టే లుడుగున్. 80

తోదకవృత్తము. తమతమతప్పులఁ దా రెరియంగా

---

1 రుగ్వతీవృత్తము. దేవకృతంబుల్ ధీరులకైన, భూవర మాన్పంబోలునె యెట్లుం' గావున నీశోకంబు దొఱంగం, గావలదే నీగౌరవమొప్పన్. 2 కండగరువంబు.

విమలమతీ యిటు వీరికి నై శో
కమున దహింపఁగఁ గాదు మనంబున్
సముచిత మిత్తఱి శాంతము సుమ్మా. 81

వ. అని చెప్పిన నవ్విభుండు దనకుం బొండవాగ్రజుం డవమానం బొచరించు ననుశంక నూని యునికి యమ్మహామునిదివ్యబోధంబునం దేటపడి యుండుం గావున నత్తాపసోత్తముండు వెండియు ని ట్లనియె. 82

క. పాండవులవలనికీ డొ,కొ్కండును లే దధిప నీదుకొడుకులు ధరణీ
మండల మంతయు మ్రింగిరి, పాండునృపతిభాగమునకుఁ బొపిరి వారిన్. 83

వ. దానంజేసి యిట్లు సకలకౌరవ్యులకు నఖిలభూపతులకు నిఖిలప్రజలకును బొలియ వలసె నిది యంతయు మున్న యెఱుంగుదుఁ గావున.

ఉత్సాహావృత్తము. వినుము నారదుండు దీని వినఁగఁ జెప్పె ధర్మనం
దనుఁ కతనిమనము కరుణ దవిలి యున్కి హింసకుఁ
గొనకొనంగఁ జొరమి నతఁడు కురుకులంబుతోడిపొం
దునక పడఁడె జగము మెచ్చుఁ దొడఁగి పెక్కుభంగులన్. 85

తే. ఏను నతనికిఁ జెప్పితిం గాన నాతఁ, డధికయత్నంబు నేసెఁ దా నంతవడియు
వైర మెమ్మెయి మాన్పంగనేరఁ డయ్యె, నియతిఁ దప్పింప నేరికి నేర నగునె. 86

క. ఏ నిది యంతయు నెఱుఁగుదుఁ, గాన వృథాశోకవహ్నిఁ గాలమికిని నీ
మానసమునఁ గృప కలిమికిఁ, గా నొడివితి దేవగుహ్యగతియుఁ దెలిపితిన్. 87

భుజంగప్రయాతవృత్తము. వినీతుండ వై ధర్మవేదిత్వబుద్ధిం
దన రొ్పందునీ విట్లు దైన్యాతిరేకం
బునం బొంది శోకాగ్నిఁ బొక్కంగఁ గుంతీ
తనూజాగ్రజుం డాత్మఁ దాఁ గుంద కున్నే. 88

క. డెందము తిర్యగ్యోనుల, యందును గరుణాసమగ్రమై యుండు భవ
న్నందనుఁ డజాతశత్రున, కుం దచ్చరితంబు నీవుఁ గొంత యెఱుఁగవే. 89

మానినీవృత్తము. కావున నీదెస నాతనికిఁ బ్రతికూలత్వము గల్గదు భక్తిమెయిం
దా వినయం బెనయం గొనియాడుట దప్పదు కాంచెద వాతనిపైఁ
నీవును నెయ్యమునఁ గారుణికత్వము నెక్కొనఁ దమ్ములు నవ్విభుఁడు
న్నేవురఁ బెట్టుగ సంతతికల్మియ నీమది నిల్పుము పెం పొలయన్. 90

తే. దైవకృతము నాపంపు చిత్తమునఁ బెట్టి
పుత్రశోకంబు విడు పాండుపుత్రు లధిప
తగరె నినుఁ గొనియాడి పుత్రత్వవృత్తిఁ
బరఁగ నది కీర్తిధర్మసంపాది గాదె. 91

వ. వనట యనియెడునగ్ని నెఱుక యనియెడునీట నార్పుము ప్రాణంబులు ధరి
యింపుము సముచితవృత్తిఁ జరియింపు మనిన విని చింతా క్రాంతుండై కొండొక
సే పూరకుండి ధృతరాష్ట్రుండు తేజోధనుం డగునత్తాపసో త్తమున కిట్లనియె
క. మును శోకానలతాపం,బునఁ బొగులుట నొం డెఱుంగఁ బోలక దుర్గఖం
బున మునుఁగ వలసె నీదువ,చనములు విని మునివరేణ్య శాంతుఁడ నైతిన్.
క. ధరియించెదఁ బ్రాణము మది, నెరియక యుండంగ శోక మేఁ దొఱఁగెద ని
ర్భరబాంధవంబు నొందెదఁ, బురుషో త్తము లైనపాండుపుత్త్రకులదెసన్. 94
వ. అనుటయు సమ్మహాత్ముం డట్లగుట మే లని పలికి యంతర్ధానంబుఁ జేసె నిట్లు
ప్రబోధితుం డై యాంబికేయుండు గొండొకప్రా ద్ధూరకుండి సంజయుం బేరు
కొని పయనం బాయితంబు సేయు మనిచెప్పి విదురుతో నీవు గాంధారిని గుంతి
నిం దక్కుఁగలకౌరవవధూవర్గంబును దోడ్కొని రావలయు మనము పొలిగలని
కిం బోవుచున్నవార మని యెఱిఁగించి వెలువరింపు మనిన నయ్యిరువురు నట్లు
చేసిన 95

ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగాఁ బొలికలనికిం బోవుట.

క. ఆరం గూరినశోకము, భారంబున మేను దూలఁ బరవశగతి గాం
ధారి చనుదెంచె నవ్వసు,ధారమణునికడకు జనవితానము వొగులన్. 96
వ. కుంతీప్రముఖం బైనకురువృద్ధనారీజనంబును బరివారవనితాజనసహితంబుగాఁ
దరతరంబ యరుగుదెంచె నట్టియెడ. 97
సీ. చేతులు నడుదలనేర్చు టుత్కటశోక మాకారములు దాల్చినట్టు లుండ
విరిసినవేనలుల్ వెన్నులఁ బ్రక్కల నెఱసి చూపఱుదృష్టి నీఱు సేయ
నందంద దొరఁగెడు నశ్రుజలంబుల పెంపున మోములు ముంపఁబడఁగ
నేమియుఁ దొడవులు లేమిఁ బొడమియున్న యంగంబులందు దైన్యంబు నెరయ
తే. బతుల నన్నలఁ దమ్ముల సుతుల హితులఁ, బేరుకొని వాతు లెండంగఁ బ్రేముడించి
పనవుపలుకులు వినువారి వనటఁ దేల్పఁ, గురుకుమారనారీజనకోటి వచ్చె. 98
క. చెలు లైనఁ జూడఁ బయ్యెద, దొలఁగుటకును సిగ్గు వడువధూజనతతి య
త్తలయెదుర నేకవస్త్రం,బులతో నంగమును వికృతిఁ బొందఁగ నడచెన్. 99
క. కొండొకవగపున కేనియు, నొండొరువులఁ దెల్పునట్టి యువిదలు చిత్తం
బొండొండ వనట మునుఁగఁగ, నొం డెవ్వరుఁ [1]దెలుపలేక యుండి రవశలై 100
వ. అట్టియెడఁ బురంబున నచ్చ టచ్చట. 101
తే. విపులహార్మ్యతలంబులు వెడలునట్టి
వెలఁదిమొత్తముల్ వొల్చె బల్వేఁటకాఱు
పతులఁ జంపిన గిరిగుహాప్రతతి వెడలఁ

---

1 దళఁపలేక.

బాఱుసింగంపుఁ బెంట్లకుఁ బాటి యగుచు. 102

క. ము న్నెన్నఁడు నెవ్వరికిం, గన్ను లెదుర్ బడనియట్టికాంతలు జను లె
ల్ల న్నిలిచి చూడ వెడలిరి, కన్నులు గవుర్ సుహృన్నికాయంబులకున్. 103

వ. అప్పుడు నురువీరంగారంబులయందు హాహాకారంబు లెసంగె నిట్లు వనితాజ
నవ్రాతం బేతెంచి ధృతరాష్ట్రసూరెల నాక్రందనధ్వనులు సెలంగ నిలిచె విదు
రుండు డగ్గుత్తికపడుచు నయ్యువిదల నూరార్చుచుఁ దగువారల నుచితవాహ
నంబులపై నిడియె నద్ధరణీనాథుండు నిజయోగ్యయానంబునఁ జనఁ దోడన
యాతప్తుండును గాంధారీప్రభృతులం దోడుకొని సంజయసహితంబుగాఁ జని
యెఁ బిన్నలు పెద్ద లనక సకల పౌరలోకంబునకు శోకం బావహిల్లినం బెల్లైన
రోదనప్రణాదంబుల దిక్కులు పిక్కటిల్లెఁ బ్రళయకాలజ్వలనజ్వాలలం బొదు
వంబడు జంతువు లాక్రోశించుచందంబు దోఁచెఁ బురిఁ గలవైశ్యశూద్రశిల్పి
కర్మారతక్షకౌరకస్వర్ణకారకరజకాదు లమ్మహీపతి బలసి చని రివ్విధంబునం
గ్రోశమాత్రంబు చని రాసమయంబున. 104

సీ. ఆచార్యసుతుఁడుఁ గృపాచార్యుఁడును గృతవర్మయు నెదురుగా వచ్చి రథము
లంతంత డిగ్గి శోకార్తి నంగంబులు దూల బాష్పంబులు దొరుఁగుచుండఁ
గా ధృతరాష్ట్రునిఁ గాంచి గద్గదకంఠు లగుచు నాతని కిట్టు లనిరి నీదు
తనయుండు భుజబలదర్పంబు దుర్వారశౌర్యంబు మెఱయంగ సంగరంబు

తే. సేసి యింద్రాదిసురల మెచ్చించి వారి, కతిథి యై చని పరమసుఖానుభవము
దగిలె నేము ముప్పిరమును దక్క నమ్మహీశుతోడన సైన్యంబు లెల్లఁ జనియె.

వ. అనినఁ దదనంతరంబ. 106

కృపాచార్యుఁడు గాంధారి నూరార్చినప్రకారము.

తే. తనుజశోకార్తయైనగాంధారిఁ జూచి, యడలు తనదుచిత్తంబున నతిశయిల్ల
నలఁతఁ దేర్పంగఁ దలఁచి తా నల్లఁజేరి, యమ్మహాదేవితోడ నిట్లనియెఁ గృపుఁడు.

మణిమూలావృత్తము. భవదీయసూను లరిసైన్యపఙ్క్తిఁగొని కాల్చి రెల్లఁ బొగడఁ
వివిధాస్త్రశస్త్రమయసాంద్రవృష్టిఁ దెగటాఁతి పెంపు మిగులఁ
దివి కేఁగి యందు మహనీయతేజ మెసఁగంగ హృద్య[1]బలభి
ద్భవసౌఖ్యసంపదలు గాంచి సంతోషమునఁ దేలి రేల వగవన్. 108

స్వాగతవృత్తము. అం దొకండును రణావనిభీతిం, బొందకేటులను బోటుల డప్పిం
బొంది యైనఁ బొలివోవఁడ దానం, బొంది రూర్ధ్వగతిఁ బుణ్యచరిత్రా. 109

వసమయూరవృత్తము. పోర నొడ లస్త్రపరిపూతముగ ధీరో
దారతఁ బితృందికిఁ బదం బిడక దృప్త
వైరితతి నొంచి తెగువా రగుట మే లు

ర్వీరమణకోటి కని వేదములు సెప్పున్. 110

క. దానాద్యు త్తమకర్మవి,థానంబులఁ బడయుగతు లుదా త్తరణమునం
జా నేర్చువానిచనియెడు, మానితగతిఁ బోల వంద్రు మహనీయాత్ములో. 111

వ. కావునం గురుకుమారులమరణంబు సంభావనీయం బది దా న ట్లుండెఁ బాం
డుకుమారులు గెలిచిరి [1]మని సంతసింప లే దది యె టనిన. 112

నర్కటవృ త్తము. వినుము మరు త్తనూభవుఁడు వి శ్రుతధర్మగతిం
జనక కురుక్షితీశ్వరునిఁ జంపె గదాసమరం
బున నది యే మెఱుంగ చని పోయినరేయి గడుం
గనలున ముట్టి ముప్పురముఁ గ్రౌర్య ముదగ్రముగన్. 113

వ. పాండవశిబిరంబున. 114

బంధురవృ. సకలరథములను నఖిలగజములుఁ సర్వాహయంబులతో బెరయ్
శకలములుగ భటనికరమఖిలముం జావఁగ ద్రౌపదిపుత్రులలో
నొకఁడును బ్రదుకక పొడిపొడియుఁగ నయ్యుర్వికి వారలమామలమ
స్తకములు కడమ వడక వడి బలిగా సంతస మందఁ బిశాచతతుల్. 115

వ. సమరంబు సేసితి మ ట్లగుట నప్పాండవులవిజయంబు వితథం బయ్యె నిట
యేము సేయం దలంచినదాని నెఱుంగించెద నాకర్ణింపు మే మట్టిసమయం
బున వార లాశిబిరంబున లేమిం జేసి యాభంగిపరాక్రమం బాచరింప నోపి
తిమి గాని యమ్మహాబలుల మార్కొన శక్తులము గా మవ్వీరు లట్లు దమతన
యులు మా తెగువం దెగటాఱుట విని శోకక్రోధాక్రాంతంబు లగునంతరంగం
బులతో మమ్ము వెనుకొనుట దప్పదు వారలబారికిం దప్పి పో వలయుం బోయె
ద మది తలం పనుజ్ఞ యిమ్ము నీవు నుమ్మలింప కుండు మనిపలికి ధృతరాష్ట్రు నుద్దేశిం
చి దేవా ధర్మపుత్రాదులబారిం బడక తొలంగుట భీతు లగుమాకుం గర్తవ్యం
బై యున్నయది మీచేత ననుజ్ఞాతులమ నీ వింక దైవకృతం బలంఘనీయం
బగుటఁ దలంచి వగ పుడుగు మని యచ్చట నాకృపకృతవర్మాశ్వత్థామ లారా
జునకును నద్దేవికిం బ్రదక్షిణంబు గా వచ్చి మరలి మరలి వారలం జూచుచుఁ
దేరు లెక్కి భయంబున రయంబున నరదంబులు దోలుకొని గంగాతీరంబున క
రిగి యచ్చట నన్యోన్యామంత్రణంబుసేసి పాసి రందుఁ గృపాచార్యుఁడు గరిపురి
కేతెంచెఁ గృతవర్మ నిజపురంబునకుఁ జనియె నశ్వత్థామ కృష్ణద్వైపాయనా
శ్రమంబు నాశ్రయించి గ్రక్కునం దపసి యయ్యెఁ దదనంతరంబ ధర్మజభీ
మార్జునులు దాడిమైవచ్చి యతని ముట్టుకొని రావృత్తాంతం బంతయు నీవిన్న
యదియ తరువాతికథసెప్పెద విను మవ్విధంబునఁ గృపప్రముఖరథికులు మువ్వ
రుం దన్ను విడిచి చనిన నాంబికేయుండు గ్రొత్త యైననెవ్వగపెల్లున జిత్తంబు
విషాదవేదనాయత్తం బగుచుండ నెడనెడ నిలుచుచుఁ జనుచుండె నక్కడ న

1 మను సంతసంబు లే దది.

య్యజాతశత్రుండు గురునందనుశిరోరత్నంబు దెచ్చి యిచ్చి యట్లు పాంచాలి
నూ రార్చి యున్నంత నట వోయినజనంబులవలన వైచిత్రపీర్యుండు పొలిగల
నికి వచ్చుచున్న వాఁ డని విని తదభిగమనోన్ముఖుం డై. 116

ధర్మరాజు గమ్ములతోడ ధృతరాష్ట్రు నొద్దకుఁ బోవుట.

తే. తనయు లందఱుఁ బొలియుట వినినయడలు
మానసంబు దహింప నమ్మనుజవిభుఁడు
వొగులుచును వచ్చె ననుతలపోఁతఁ జేసి
యుల్ల మక్కటికమున జొ త్తిల్లుచుండ. 117

క. వదనమున విన్నఁదనముం, గదురఁగ హరిఁ జూచి రాజుఁ గాన వలయు నా
కది యొట్లు నుడుగ వచ్చునె, కదలుం డని పలికి చనియెఁ గలనివలనికిన్. 118

ద్రుతవిలంబితవృత్తము. చనఁగ నాతఁడు సాత్యకి వాయునం
దనుఁడు గాండివి దమ్ములు సూరెల్ల
జనిరి ద్రౌపది సంభృతశోక యై
చనియెఁ జుట్టపుఁజానలు సుట్టరాన్. 119

వ. ఇట్లు మాత్స్యపాంచాలభీమలు నరిగిరి తోలునాఁడు దుర్యోధనుండు మన్నిం
చుమానవతులం గరినగరంబునకుం గొని చని యాత్రి యందు నిలిచి ధృత
రాష్ట్రుం బొడగానక రేపకడ మగిడి వచ్చి యున్నయయుత్సుండును నమ్మాన
వపతితోన చనియె నట్లు ధర్మసూనుండు సని సమరతలంబు దఱియునంతకు
నయ్యెడకు నాంబికేయుండు సనుదెంచె నతనినుందటివలనివనిభాజనంబు ల
క్కాంతేయాగ్రజుం గనుంగొని కరంబు లెత్తి యేడ్చుచు నెదురొక్కని. 120

సీ. ధర్మవేదిత్వ మీధరణీశ్వరునకు నెక్కడియది కృప యొందుఁగలదు తలఁపఁ
దండ్రుల మామలఁ దాతలఁ గొడుకులఁ దోడఁబుట్టువులను ద్రుంచివైచెఁ
గ్రూరత మెఱయంగ గురుజనంబులఁ గూల్చె సఖులసంబంధులఁ జంపె నదయుఁ
డని పల్కుదురు కొంద అప్పార్థుఁ జేరి గాంగేయుని ద్రోణునిఁ గెడయఁబొదువఁ
ఆ బనుప నెట్లు నేర్చి తని పల్కుదురు గొంద
అకట సింధురాజు ననుజమగనిఁ
దునిమి తేటిరాజ్య మని పల్కుదురు గొంద
అతఁడు మోము వాంచి యరుగు చుండ. 121

వ. మఱియుం గొందఱు. 122

క. ఇంగఱుఁ జంపితి ననియు,బ్బం దీఱద ద్రుపదతనయపట్టుల నభిమ
న్యుం దెగటార్చితి మఱఁదుల, నందఱ మ్రింగితి విభూతి యన నీ కెద్దీ. 123

వ. అని పలుకుదు రిట్లు బహుప్రకారంబులం బలుకుచుండం బలుకు వెలువరింపక

పుత్రశోకార్తుఁ డగునప్పాండు రాజపుత్రుండు పుత్రశోకార్తిం బొగులు విచిత్ర
వీర్యపుత్రకడకుం జని తత్పార్శ్వవర్తులచేత నావేదితుం డగుచు నాభూవల్లభు
పాదంబులకుం బ్రణతుం డగుటయు. 124

శుద్ధవిరాటివృత్తము. ఉల్లం బప్రియ మొందఁ గ్రొత్త సం
ధిల్లఁ నెవ్వగ దీనవక్త్రుఁ డై
యొల్లంబోవుచు నుచ్చె నవ్విభుం
డల్లం గౌఁగిట నాసృపాలకున్. 125

వ. ఇవ్విధంబున నాలింగనంబు నేసి సాంత్వవచనంబుల నుపచరించుఁ దదనం
తరంబ భీమార్జుననకులసహదేవులు సేరిన నతనియొద్దివారు వారిం బేరు వేర
నెఱింగించిన. 126

తే. భీముఁ డనుమాట విని యతిభీమ మైన
యలుక యనువహ్ని యవ్వీరుఁ డనువనంబు
దరికొనంగ నుంకింప నధర్మవిధికి
నాయితం బగునయ్యాంబికేయుఁ జూచి. 127

క. మన సెఱిఁగి హృషీకేశుఁడు, దనమనమున నిద్దురాత్మతలఁ బొప్పు దిసీ
యనుచుం బవనజు నద్దెసఁ, జన కుండఁగఁ బట్టి వీతసంభ్రమలీలన్. 128

వ. ధృతరాష్ట్రుం డిట్టివాఁడు గాఁగలవాఁ డని తొల్లి యెఱింగి త్రికాలవేది యైన
కృష్ణుం డయోమయంబుగా భీమప్రతిరూపంబు సేయించి సంగ్రహించి నిగూ
ఢప్రకారంబునం దత్పరిదేశంబునకుఁ దెప్పించినవాఁడు గావున గ్రక్కున నయ్యా
నుపరూపజ్జగతీశ్వరుం జేర నిలిపె నిలిపిన నది భీమసేనుండ కాఁ దలంచి. 129

క. కోపం బుత్కటమై యా, రూపము నిరుగేలఁ బట్టి [1]రూఢత ఘోరా
టోపం బెసక మెసఁగ నా, భూపతి వెసఁ గౌఁగిలించి పొలు పఱి విఱిచెన్.

లయవిభాతి. పెరుఁగఁగ నిజాంగములు సరభసపరిస్ఫురణ
మరుదుగ జనావలులు నిరుపమవిధం బి
న్నరపతిబలం బనఁగఁ గరయుగముతో లవియ.
నురము సదియం బెలుచఁ దొరుఁగఁగఁ జొరిఁ నె
త్తురులు ముఖరంధ్రములఁ బరవశత మానసము
బొరయుటకుఁ జొచ్చియును సరి గొనఁగఁ గంటిఁ
[2]వరసుతున కిప్పు డనుపరమపదవిఁ మగుడఁ
గురునృపతి యాప్రతిమఁ బొరి నిటులు పుచ్చెన్. 131

వ. ఇత్తెఱంగున దశసహస్రసామజసమానబలుం డగునయ్యంధనృపతి గంధవహానం
దనప్రతిరూపంబు భగ్నంబు సేసి పెంపున నెడఁద నిర్భరహర్షంబు నొందియు

---

1 క్రూరత. 2 వరసుతుల కిప్పు డగుఁ బరమ మగువిం దనుఁదుఁ గురునృపతి.

మెఱమెచ్చున కై భీమునిం బేర్కొని హాహాకారంబు లెసంగ రోదనంబు సేసిన
జిఱునవ్వునం దనవదనకమలం బొప్పం గమలనాభం డతని కిట్లనియె. 132

తే. అడల నేటికి నీచేతఁ బడఁడు భీముఁ, డిపుడు భంజింపఁబడినది యినుపరూపు
వినుము నీకోప మెఱిఁగియ వెనుక కతనిఁ, దిగిచి యేను నీముందట దీని నిడితి. 133

క. బలమున నీతో దొరయఁగ, నిల నెవ్వఁడు గలఁడు నీమహితభుజశౌఖల్
తలఁపఁగ బ్రళయాంతకుదం, ష్ట్రలు వీనిం దగిలి వశమె చా కుండంగన్. 134

వ. కావున. 135

ఉపేంద్రవజ్రావృత్తము. మరుత్తనూజుం బొరిమాన్పఁ జూచుం
బరిస్ఫురత్కోపనిబద్ధుఁ డై యి
ద్ధరావిభుం డం చిదితల్ల నే సం
స్మరించి [1]యీకోపు నమర్చికొంటిన్. 136

తే. తనయశోకాతురుండ వై ధర్మ మెడలి, యనిలసుతుఁ దెగటార్చెద నని తలంచి
[2]తట్టిపని నీదుచే నేల యగు విధాత్మ, లీలఁ బరికింప నేరక జేల వైతి. 137

వ. అదియునుం గాక. 138

క. విను మొకని నేల భవదను, జునిపుత్రుల నెల్లఁ జంపఁ జొప్పడినను నీ
తనయులు మగుడఁగ వత్తురె, యనయము పాపంబు సేసి తాఁబడిఁబోవన్. 139

ప్రగ్వినీవృత్తము. ఏము నీపుత్రుచే నెన్నియేఁ భంగుల
వేమఱుం బాటు నీవెంట భావించుచున్
సామసంపాది వై సైఁపు మాతప్పులన్
ధీమహత్త్వంబు సంధిల్లు నీ కిమ్మెయిన్. 140

వ. అని చెప్పె నప్పుడు ధృతరాష్ట్రపరిచారకు లతనియవయవంబులరుధిరంబు ప్రక్షా
ళనంబున నపనయింపం దలంచి జలంబులు దెచ్చి యొఱంగించిన నజ్జనపతి య
ప్పని యాచరించె నప్పుండరికాతుండు వెండియు నవ్విభున కిట్లనియె. 141

సీ. జగతీశ వేదముల్ సదివితి శాస్త్రముల్ వింటి వర్తిల్లితి వృద్ధగోష్ఠి
నఖిలపురాణపర్యాలోచనము సేసి తెల్లధర్మంబులు నెఱుఁగు దిట్లు
నీతప్పు దలఁపక నెవ్వగఁ బొందెదు కనలేద వేను శంతనుసుతుండు
గురుఁడును విదురుండుఁ గూర్కొని కూర్కొని చెవులఁ బోయమె సవిశేషకార్య

తే. వచనములు సంజయుఁడు పెక్కువరుస లుభయ
బలవిభంబులు దెలియఁగఁ బలుకఁ డెట్లు
నీకు నాబుద్ధు లన్నియు నెమ్మనమునఁ
జేర్పఁ బోలవ యిం కేమి సేయ వచ్చు. 142

క. భీమార్జునులరణసము, ద్ధామత్వం బెఱిఁగి యొఱిఁగి తగునే తొడరం

---

1 యీరూపు. 2 తట్టిపని యేల నీచేత నగ్గ.

గా మనుజుల కవ్వీరుల, నేమనఁ గల దింక నేల యీచందంబుల్. 143

క. తనమేలుఁ గీడుఁ దా మదిఁ, గనుచు హితులు సెప్పుబుద్ధిఁ గైకొని శుభముం
గొనకొని నడపుపతికి వ, చ్చునె పశ్చాత్తాప మెట్టిచోట నరేంద్రా. 144

ప్రణవవృత్తము నీయుల్లం బొకనియతిం గార్య్యం
బాయత్తంబుగ ననుసంధింపం
జేయం జాలవు చెడు తెర్వ్యం బోఁ
బాయంద్రోవవు బలిమిం బుత్రున్. 145

తే. ద్యూతమున [1]గెల్పునెపమున నుతికి పుణ్య
కాంతఁ దల వట్టికొని సభాభ్యంతరమున
కీడ్చి [2]వలువ లొలుచుటయు నెఱిఁగి సుతులఁ
జంపె నని భీముఁ జంపఁ దలంప నగునె. 146

వ. నీయవినీతియుం గొడుకులదుశ్చరిత్రంబునుం దలంచి శోకరోషంబులు విడిచి
శాంతుండ వై యుండు మనిన నుపేంద్రునకు నన్న రేంద్రుం డిట్లనియె. 147

జలధరవృత్తము. నీపలు కెల్ల నిక్కమ యనింద్యగుణా
యీపురుషార్థహాని సుతు లీల్గుటకుం
దాపముఁ బొంది తాల్మి దిగఁద్రావి మహా
కోపుఁడ నైనఁ బాటిలెఁ దగుం గినియన్. 148

క. తెలిసితి నీమాటలఁ బు, త్రులదెస నెవ్వగల నెల్లఁ దొఱఁగి యనుజపు
త్రుల నాకుఁ బ్రియ మొనర్పం, గలవారుగ నడచువాఁడఁ గంసారాతీ. 149

వ. అనుటయు నమ్మహాత్ముండు భీమార్జుననకులసహదేవులం గానిపించినఁ గ్రమం
బున నమ్మానవపతి వారలం గౌఁగిలించుకొని దీవించె నప్పు డాశ్రితవత్సలుం
డగుశ్రీవత్సలాంఛనుండు యుయుత్సునకుఁ దదీయసందర్శనంబు సముచితప్ర
కారంబున నడపె నట్లు గాంచినవణిక్కన్యాజాతునెడం బొడమినవాత్స
ల్యంబున వైచిత్రవీర్య్యం డతనిఁ దిగిచికొని యక్కునం జేర్చికొనియెఁ దదనం
తరంబ యద్ధరణీవిభుండు ధర్మపుత్రప్రభృతు లగునయ్యేవుర నుద్దేశించి మీరు
గాంధారిం గనుం డని పంచిన నప్పాండవేయులు పద్మనాభపురస్సరం
బుగాఁ జని వినయంబున వినతు లైన నద్దేవి దీవింప నొల్లక యుల్లంబు
నిజతనూజులమరణంబునకుం దాపంబు నొంద శాపం బిచ్చునది యై యజాతశ
త్రు నుద్దేశించిన నత్తెఱఁగు సకలప్రాణిచిత్తవృత్తంబులు దనదివ్యబోధంబునం
దేటపడం గనియెడువాఁడును మనోజవుండును సర్వలోకసంపూజ్యుండును నగు
సత్యవతీసూనుం డెఱింగి తత్క్షణంబ సన్ని హితుం డయ్యె నఖిలజనంబు లభివం
దనంబుసేయం గైకొనుచు నక్కోడలిం జేరి యోహో శపింపకు శమింపు

---

1 గెల్పు నేపున. 2 వలువుల నొలుచుట యెఱిఁగి.

మని పలికి మఱియు ని ట్లనియె. 150

ధర్మజుని శపింపఁ బూనినగాంధారిని వ్యాసుఁ డూరార్చుట.

సీ. పాండవేయాగ్రజుపై నల్క మానుము రాజసం బేల యీరాజు ధర్మ
పరుఁడు నీ వించుక పాటించి వినవమ్మ చెప్పెదఁ గౌరవశ్రేష్ఠుఁ డనికి
జనుచుండి తలి దీవన యిము జయముగా నాకని పలికిన నాకుమారు
ఁ్రోడ నీపేర్మికి నీడుగాఁ 1గొడుక యెక్కడనుండు ధర్మ మక్కడకు జయము
ఆ. నేరు ననవె భూరిఘోరయుద్ధంబున, గెలుపు గొనిరి గాన తలఁప ధర్మ
పరుల కాఁగవలయుఁ బొండుతనూజు ల,సూయ లేనిబుద్ధిఁ జూడు మెట్లు. 151

మేదినీవృత్తము. వినుమిటు లేటికిం జనినవృత్త మూఁది యల్లఁ
జనము నుతించు నీదుగురుసారధీరబుద్ధిఁ
నిను నతిశాంతచిత్త యని నిక్క మేనుఁ గందుఁ
మనమున నిట్టినీకగునె మత్సరంబు వత్సా. 152

వ. ధర్మంబు పరిగ్రహించి నీకొడుకు లగుపాండవులదెస రోషంబు నిగ్రహింపు
మనిన గంధవతీనందనునకు గాంధారరాజనందన యి ట్లనియె. 153

సీ. ఏ నసూయాగ్రస్థఁ గాను వీరలఁ జెడఁ దలఁతునె యెట్టు లుమ్మలికఁ జేసి
కలఁగితిఁ గాక యిక్కొంతేయవర్ణంబు గొంతి కె ట్లట్ల నాకును భరింప
వలదె దుర్యోధనుతులువతనంబున శకునియుఁ గర్ణ దుశ్శాసనులును
దుష్టాత్ము లగుటను ద్రుంగెఁ గౌరవకుల మడరి పాండవులు గయ్యంబుపాడిఁ
తే. జంపి రందఱి నది మది నొంపఁజాల, దచ్యుతుఁడుసూడఁ గురుపతి ననిలసుతుఁడు
దగునె గదపోర నాభికి దిగువ నొంచి, చంప నత్తెఱఁ గుల్లంబు నొంప కున్నె.
క. విడుతురె శూరులు రణమునఁ, బడునట్టియవస్థ తమకుఁ బొటిల్లినను
బుడమి సమస్తజనంబులు, నడపెడు తెఱఁ గలుక తప్పునకు రాకున్నే. 155

వ. అనిన భీముండు భీతికంపితుండగుచు గాంధారికి వినతుండై వినయంబున నిట్లనియె.

భీముఁడు గాంధారికిఁ గోపోపశమంబుగా నుత్తరంబు లిచ్చుట.

సీ. తలపోసి చూడంగ ధర్మ మయ్యె నధర్మ మయ్యె నే బ్రాణభయంబుకతన
నట్లు నేసితిఁ గృపయార సైరింపుము నీదుపుత్రుఁడు లావు నేర్పుఁ గలఁడు
గావున 2నమ్మెయిఁగాని యోర్వంగ రా దది యట్లులుండె ధర్మాత్మజునకుఁ
బాడితో వచ్చెనే పరిభవం బతనిచే ద్రౌపది యేకవస్త్రయు రజస్వ
ఆ. లయునుగా దె యప్పుడు నయమాలి కొలువున, కీడ్చి తేరఁబంచి యేమియనియె
నతఁడు వినవె యూరు లప్పుణ్యకాంతకుఁ, జూపు టెఱుఁగవే విశుద్ధచరిత. 157

వ. తత్క్షాలోద్దీపితం బైనకోపంబున నెసంగుమనస్సంతాపంబు దాల్మి దహిం
చినఁ దదూరుభంగంబు గదాదండంబునం జేయం గలవాఁడ నని యప్పేరో

---

1 నెక్కడ గలుగును ధర్మ మక్కడకు. 2 నమ్మిన.

లగంబునఁ బ్రతిన వట్టితి నుత్తమక్షత్రధర్మజ్ఞులు ప్రతిజ్ఞాహాని నిందింతురు గాన పూనిక నెఱపితి విను మాసభలో నప్పుడ తొడలు పొడిసేసి యతనిం దెగఁ జూడఁ దగియుండ నజాతశత్రునాజ్ఞ మిగుల రామింజేసి యమ్మహాత్ము చేసినసమయంబు దప్పింపక యవ్విధంబున విపినంబున కరిగి యనేకదుఃఖంబు లం బడి మగిడి వచ్చి యజ్ఞసపతి సంధి గోరి శౌరిం గౌరవసభకుం బుత్తెంచు టకుం దగుమాట లాడునవసరంబున నేనును. 158

తే. అన్నదమ్ముల మై యుండి యకట మనల
నొరులు దల లెత్తి చూడ నొండొరులతోడఁ
బెనఁగ నేటికి [1]నీ సేల పెద్దవారి
బుద్ధి విని పంచి కుడుచుట పోల [2]దొక్కొ. 159

వ. అని నీకొడుకునకుం జెప్పి పుత్తెంచితి దానను శాంతిం బొందక యద్దురాచా రుండు చలంబున వైరంబుఁ బెనిచె న ట్లగుట నవశ్యంబును ధర్మరాజునకు రాజ్యంబు సేకొనుటయు నాకుఁ బ్రతిజ్ఞ దీర్చుటయుం గర్తవ్యంబు లయ్యెం గావున నేమిభంగినైనం బగ దీర్పవలసె నీవును సునిచార వింతయు విచారింపు మనవుడు నద్దేవి యతని కిట్లనియె. 160

క. ఆచావు సావఁ దగు న, న్నీచునకుఁ వానివలన నిక్కం బరయఁ
నీచెప్పినయన్నియుఁ గల, వాచెల్లియుఁ దగవ నీకు నది య ట్లుండెన్. 161

తే. వైరి ననిఁ జంపుదురు గాక వ్రచ్చి నెత్తు
రెత్తికొని క్రోలుక్రూరాత్ము లెచట నైన
నెన్నఁ డేనియుఁ గలిగిరే యీవు దక్క
నది వృకోదర వృకవిధ మసురభంగి. 162

వ. అనవుడు ననిలపుత్రుండు సుబలరాజపుత్రి కి ట్లనియె. 163

జలధరవృత్తము. ఆసభలోని కట్లు ద్రుపదాత్మజఁ దాఁ
[3]గాసిగ నీడ్చి వల్వాలువఁ గాఁ గినుకం
జేసినబాస్కై పెదవిఁ జేర్చితి దు
శ్శాసనుశోణితం బిది నిజం బరయన్. 164

వ. అదియునుం గాక విను మతని నేఁ బొదివినప్పుడు. 165

క్రౌంచపదవృ. కౌరవసేనావీరులు లావుం గడిమియుఁ జలమును గడఁక యెలర్వఁ
ధీరతసొంపుం గ్రూరతపెంపుం దెగువయు నెఱపఁగఁ దెరలక వీఁకఁ
బోరనఁ ద్రోవంగా రభసం బేపును గలితనమును బొలుపు వహింపఁ
వారు భయంబుం గూరుటకుం గా వలసెను రుధిరము వదనము సేర్పన్. 166

వ. ఆరెండుపనులకై యట్లు ద్రావుట గా నటించితిం గాని 167

---

1 నీసేలఁ బెద్ద. 2 దొండు. 3 బైసిగ యీడ్చి వల్వ లొలుపం గినుకం.

తే. అన్యజనములశోణిత మైనఁ ద్రావు, ఁటధికపాతక మని విందు ననుజుర క్త
మాన నే నంత వెట్టినే యంతపాప, కర్ముఁడనే తల్లి యంత నిష్కరుణమతినె.
వ. అనుటయు. 169
తే. అంధులకు నూఁతకోలగా నకట యొకని, నైన నిలుపక నూర్వార నదయవృ త్తి
మ్రింగి తం దెవ్వఁ డేనియు మీకు నెగ్గు, లాచరింపనివాఁడు లేఁడయ్యెనయ్య.
క. ఒక్కరుని నీవు సంపక, తక్కిన నంతటనె ప్రతిన దప్పనె విభవం
బెక్కఁగ మీాయన్న నతం, డెక్కటి రాజ్యంబు సేయ నీఁడె కుమాగా. 171
వ. అని పలికి ధర్మనందనుదెస మనసు నిగుడం బుత్రపౌత్రవధసంపీడితస్వాంత
యగునగ్గాంధారి క్రోధపరుషాక్షరంబుల నమ్మహారా జెచట నున్నవాఁ డనిన
నాభూపతి భయకంపితగాత్రుం డగుచుం జేతులు మొగిచి సవినయంబుగా
మె త్తనిమాటల నిదె వచ్చితి దేవీ యేను బాండవాగ్రజుండననుచుంజేరంబోయి.
క. నీపుత్రులఁ జంపించిన, పాపాత్మునిఁ గ్రూరచిత్తుఁ బరివాదార్హా
శాపంబునఁ బొలియింపుము, భూపాలకవల్లభాభిపూజితచరణా. 173
క. ధరణిం గలరాజులకుం, బరివారమ్మునకుఁ జావు పాటిల్లుటకై
పరుషత గైకొన్నయుధి, ష్ఠిరు దారుణదండకలితుఁ జేయం దగదే. 174
వ. తక్కోకిల. జీవ మేటికి రాజ్య మేటికిఁ [1]జెల్లుఁ జుట్టుల బిడ్డలం
జావఁ జూచిసయట్టిద్రోహికి సర్వభోగము లేటికిఁ
నాచ్చుడుఁ మటుమూట లాడఁగ నాలు కాడక యుండి య
ద్దేవి యూర్పు నిగిడ్చె నుష్ణము దీర్ఘముం బరుషంబుగన్. 175
వ. ఇట్లాధృతరాష్ట్రమహిషి యతనియుచితవచనంబులు విని యూరకయుండె నతం
డంజలిపుటంబు ఫాలంబున మోపి యానతుం డయ్యఁ బట్టావృతనయన యగు
నప్పతివ్రతదృష్టి పట్టంబునంచుసందునం జని యజ్జనపతిపదనఖంబులం జెందిన
నవి గందినం జూచి సవ్యసాచి జనార్దనువెనుకకుం జనియె సమీారసుతుండును
మా ద్రీసుతులునుం దిరుగుడువడి రప్పుడు గాంధారరాజనందన క్రోధంబు దక్కి
ధర్మపుత్రాదులదెస మాతృభావం బలవడ సాంత్వనస్వరంబునం గుంతీసుందర్మ
నంబు సేయరన్నా యని పలికిన నప్పురుషసత్తములు చిత్తంబులకలంక డిందు
వడ నందలు నొక్కటఁ గుంతి యున్న దెసకుఁ జన నక్కాంతిభోజనందన వారిం
గలయం గనుంగొని. 176

అ పాండవులు కుంతీదేవికడకు గాంధారిపంపునం బోవుట. ఆ

- అంబురుహావృత్తము పెద్దయుఁగాలము వారలఁ జూడఁగఁ బ్రేముడించుచు దుర్భరా
పద్దశ [2]నొందుట నమ్మహితాత్మలపట్టు లందలుఁ ద్రుంగుటం
దద్దయు శోకమునం బొరి నశ్రులధార లొల్క వగర్పుతో

---

1 జెలఁగఁ. 2 నుండుట.

నద్దురవస్థ తెఱంగు గనుంగొని యంతకం బెను నార్తు లై. 177

వ. చరణంబులు డొక్కల్లం జని తచ్చరణంబులమీఁద వ్రాలి. 178

తే. ఏడ్వ నందఱిపైఁ జేతు లిడుచుఁ బెలుచ, నేడ్చి యద్దేవి వారల నెత్తి వేఱు
వేఱు మేనులు నివురుచు వివిధదారు,ణా స్త్రశస్త్రవ్రణప్రచయములు గాంచి. 179

క. అచ్చోటు లంటి చూఁచుచు, వెచ్చనియూర్పులు నిగుడ్చు వేఁగుచుఁ బొగులుం
గ్రుచ్చి కవుంగిటఁ జేర్చును, వచ్చితిరే నృపకుమారవరులార యనున్. 180

సీ. ఆసమయంబున నప్పాండుభూపాలపత్నికి శోకాగ్ని ప్రజ్వరిల్లఁ
దత్సమీపమునకు ద్రౌపది విన్ననిమోముపైఁ గన్నీరు ముసుఁగు వడఁగఁ
బదముల నట డొక్కుపాటు వాటిల్లంగ దైన్య మాకారంబు దాల్చినట్టి
తెఱఁగునఁ జనుదెంచి దేవి సౌభద్రుఁ డైననీమనుమ లెం దరిగి రెంత
తే. యేనిఁ గాలంబు నినుఁ జూడ రిప్పు డిచటి, కేల రా రంచు నడుగులమ్రోలనేల
వ్రాలె వికలాంగి యై తెంచి వైవ నెండ, దాఁకి 1వందినతీఁగచందంబు దోఁప. 181

వ. ఇట్లు మేదినింబడి రోదనంబు సేయునయ్యుగ్మలిమీఁద నొఱగి తానును బెద్ద
యెలుంగున నేడ్చి గ్రుచ్చి యెత్తి యక్కునం జేర్చి యూరార్చి యత్తన్వియుం
దనయులుం దోడన చనుదేరఁ గుంతి గాంధారికడకుం జనియె నప్పుడు ద్రౌపది
యాధృతరాష్ట్రపత్ని పాదంబులకు మ్రొక్కి యడలున వెక్కుచున్న నద్దేవి
యమ్ముద్దియ నుద్దేశించి. 182

మత్తకోకిల. పుత్రి యిట్లగునమ్మ శోకముఁ బొంది కుందుచు నున్న నీ
గాత్ర మొండొకకీడు పాటిలి కందుఁ బొండుతనూభవుల్
పుత్రవర్గము గన్న చో నెద భూరితాపముఁ బొందుడుం
బౌత్రహీనతఁ బడ్డగొంతికిఁ బాయ నేర్చునె నెవ్వగల్. 183

క. నిను నే ని ట్టూరార్చెద, ననుఁ నీ వూరార్వ వలదె నానీతెఱఁగుల్
వినుమొక్కరూప మన కే,మనఁ గలదు విధాత క్రూరుఁ డై పఱుపంగన్. 184

ప్రహరణకలితవృత్తము. ఇది యిటు లగు ట క్లైఱేఁగి పలికె నా
విదురుఁడు సభఁ గోవిదులు వొగడఁగా
నది వినియును నే నడఁపన దురితం
బొదవెఁ 2గలఁక నే టొలయ కుడుగునే. 185

వ. ఇట్లనియెదం గాక నాచేతఁ బోవునే యెవ్వరు నేమి సేయుదురు కాలవశంబున
నవశ్యభావి యైనది యయ్యె ననుశమింపు మని పలికె నని యిట్లు పాండవులు
ధృతరాష్ట్రుని గాంధారిని ననునయించినతెఱం గెఱిఁగించిన నాభంగి నుపశ
మిత క్రోధ యైనగాంధారరాజనందన పదంపడి యెవ్విధంబున వర్తించె ధర్మ
తనయుననంతరవర్తనం బెప్పాటఁ జెల్లె నని యడుగుటయును. 186

---

1 వ్రందిన. 2 నకట నే టొలయ.

శిఖరిణీవృత్తము. తపస్స్వాధ్యాయాదిక్షపితమలచిత్తప్రకలితా
విపజ్జాలజ్వాలావిరమణసుధావృష్టిలలితా
జపాపుష్పశ్రీరచ్ఛవికిరణసంసర్జనధురా
సపర్యానిర్వాహప్రచురకలనైర్యమధురా. 187

క. సాత్యవతేయాదిమహా, మత్యవగమ్యప్రకారమధురవిలాసా
సత్యాశ్వానంతత్వని, రత్యయశుభసారమయసమగ్రవికాసా. 188

మాలిని. సదసదనభిషిక్తా సంభృతానందభక్తా
విదళితదురితాలీ విశ్వనిర్వాహశాలీ
మదవదసురభేదీ మానసానుప్రమోదీ
వదనజనితనిప్రా వైభవానందదీప్రా. 189

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజితకవనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున స్త్రీపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

గణేశ శారదాగురుభ్యోన్నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

స్త్రీపర్వము, ద్వితీయాశ్వాసము.

మత్కీర్తిమదత్యభి
రామాకృతిసద్గుణాభిరతిమత్పుణ్య
గ్రామాకృతి[1]మత్సంప
త్ప్యామోదితభక్తలోక హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు పాంచాలి నూఱడం బలికినయనంతరంబ పతివ్రతాశిరోమణియు మహాభాగయు సత్యవచనయు నగునయ్యాంబికేయుభార్యకుం బారాశర్యమునీంద్రవరప్రదానంబునం బ్రాప్తం బై తాత్కాలికం బయినదివ్యదృష్టివిభవంబున నిజవ్రతహాని లేనితెఱంగున సంగరతలం బఖిలంబును నధికవిస్తారదూరప్రాప్తం బయ్యు నాలోకనగోచరం బగుటయు. 2

మణిగణనికరము. గొడుగులపతియలు గుఱుకులు గొనుట్ట
సిడములతునియలు సెదరి యునికిఁ బెం
[2]దడిగలుఁ బడగలు దఱిచు మురియ లై
పుడమిఁ గలయుటకుఁ బొగు లొలయ మదిన్. 3

క. నుఱు మైనకాల్బలంబులు, నఱివఱి లయి యున్న యట్టియరదంబులుఁ బెం
దఱి చగుసూతాంగకములు, నొఱగిన రథ్యములగములు నుల్ల మలంపన్. 4

లయగ్రాహి. రావృతులతుండములు మావఁతులనుగ్గుఁ దుర
గావలిశవంబులు గజావయవరాశీ
భావభయదస్థలులుఁ బ్రేవులును గండలును
స్రోవు లయి పెన్నెదడుపై విరిసి రక్త
స్రావమునఁ బెల్లయిన శవమునఁ జూడఁ గడు
నేవ మగుపట్ల మృతభావగతు లయ్యెన్

---

1 నుత్సవవ, ర్త్యామోదిత. 2 దడఁబడి పడగలు,

జీవములఁ బాయరొకొ నా వికచవక్త్రముల
తో వఱలురాజులు మనోవికృతి సేయన్. 5

లయగ్రాహి. హారరుచుల్ హృదయహారితరమార్తు లగు
వారు హరినీలమణిభారవిలసత్కే
యూరబహులాంశుచయచారుతరరేఖు లగు
వారు నవవజ్రరుచిగ్రోరుఘృణిమతోక్
టీరరమణీయు లగువారు గరుడాశ్మమయ
భూరికటకద్యుతివిహారపరిశోభా
స్ఫారు లగువారలును బోరఁ బడి నెత్తురులఁ
గూరుటఁ గరం బెడఁద కారటము సేయన్. 6

లయగ్రాహి. అస్థులును విండ్లుఁ బరిఘస్థులును దోమరచ
యస్థులును గుంతనికరస్థులుఁ గనత్ఖ
డ్గస్థులు నహీనముసలస్థులును జక్రనివ
హాస్థులును లోనగునసస్థితమహోగ్ర
స్త్రస్థులును గండలును నెస్థులుఁ గపాలములు
సస్థిళితరూపశకలస్థు లయి సంగ్రా
మ స్థతులదారుణవిధ స్థగుటఁ దెల్పు టధి
క స్థగుకలంక హృదయస్థున కొనర్పన్. 7

లయగ్రాహి. కుత్తుకలబంటి యగునెత్తురులు దోయిళుల
నెత్తి చవి గ్రోలుచును జిత్తములు దృప్తిఁ
జొత్తిలి నితాంతమదమత్తములుగాఁ జటుల
నృత్తములు సేయుచుఁ జలత్తనువికారో
ద్వృత్తపటుహాసముల రిత్త లగుదుర్వచన
వృత్తులను నొండొరుల నెత్తికొని మాంసం
బత్తి తినుటఁ వికటవృత్తు లగురాక్షసుల
మొత్తము పరిక్షుభితచిత్తత యొనర్పన్. 8

సీ. ప్రేవులు గండలుపెటికి పేటాడి యంగదఁ గొని మెడళ్ళు లగల్చికొనుచు
రాగిలి రక్తంబు ద్రావుచు లోచనగుళికల నొలిచి మ్రింగుచును గుండె
కాయ లాదటమెయిఁ గబళించుచును గ్రొవ్వి చెమలిచినములుచు నెముకయూట
-చవి గొని యానుచుఁ జావకయున్న రూపులు సచ్చుటకుఁగాఁగఁ బెలుచఁ దన్ని
తే. కొనిన వెఱఁ బాయఁ బాఱుచుఁ జెనకి తొడరి
కాటు లాడుచు నున్న సృగాలములును

గాకములు రాపులుఁగులును గ్రద్దలును నృ
కంబులును మానసము వికలంబు సేయ. 9

వ. అగ్గాంధారరాజనందన కలను గలయంగనుంగొనియెఁ దదవసరంబున సాత్యవతే
యుండు కౌంతేయుల రావించి బంధుశవంబులకుఁ [1]గాలోచితాచారసహితం
బుగా నగ్నిసంస్కారంబు సేయుం డని పనిచి యంతర్ధానంబు నేసె వారు ధృత
రాష్ట్రుం బొదివికొని వాసుదేవపురస్సరు లయి యప్పనికిం జనుచుఁ గౌరవ
కాంతలఁ దత్ప్రదేశంబునకు నడపించిన నప్పడఁతులు పతులును సుతులును
సోదరులును బౌత్రులును మిత్రులును గుణపంబులై పడియున్నఁ జూచి చెయ్యోది
మేదినినొఱగువారును వావిడిచి యఱచువారును బురపురంబొక్కువారును బడి
పొరలుచుఁ బొగులువారును వేనలులు వీడి వెన్నుల విరియం దిరుగువారును
బలవించువారును బేరొక్కని యగ్గించువారును మ్రొగ్గుపడువారును మోమునుం
దలలును మోఁదుకొనువారును నై రప్పు డాదుర్యోధనజనని జనార్దనుం
బేరొక్కని చేరం బిలిచి పరమశోకార్త యగుచు నతని కిట్లనియె. 10

గాంధారి పొలికలను చూచి కృష్ణునితోఁ జెప్పి దుఃఖించుట.

సీ. చూడుము ధృతరాష్ట్రకోడండ్రఁ గన్నార నీరెకన్నీరు పై వెల్లిగొనఁగ
దీనతఁ బొందెడునాననంబుల విప్రలాపంబు లైనసల్లాపములను
నడలు చొండొరులకు నన్నలఁ దమ్ముల రూపించి వేర్వేఱఁ జూపుటయును
బొరిమొగంబులు సూచి పురపురఁబొక్కుచుఁ దలలల్లఁదూలంగ నిలుచుటలును
తే. గలిగి [2]యలిగెడువారికన్నులకుఁ బండు,వగుచు నున్నారు కాకులు మగలతనువు
లెక్కియున్నను చేష్టలు దక్కి కొంద, అడువఁ జేయూడ కున్న వా రంబుజాక్ష.

మానిని. కూలియుఁ గాంతి యిగుర్వఁగఁ దేజము గుందక వహ్నులు గ్రూరశిఖా
జాల మడంగియుఁ జాయ వెలింగెడుచందము నొందిరి శల్యుఁడుఁ బాం
చాలుఁడుఁ గర్ణుఁడుఁ జాపగురుండును శాంతనవుండు నిజంబున కీ
బాలుఁడు వీరిప్రభం గడచెం గుణభద్రునిఁ గంటె సుభద్రసుతున్. 12

ఆ. ప్రభువు లంతనంత రాజిల్ల నెడనెడ, వీరయోధతతులు వెలుఁగుచుండ
గ్రహచయమునఁ దారకప్రకరంబునఁ, బొలుచుగగనతలముఁ బోలెఁ గలను. 13

సీ. అర్జునభీష్మచాపాచార్యభీమకర్ణాదులమహితదివ్యాస్త్రవితతు
లాడిన నొండొకకీడు రా నేరమి వీతవికార మై వీరయోధ
చారుశరీరసంచయ ముండఁగా దీనిఁ గంకశివాగృధ్రకాకకులము
లాదిగాఁ గలుగు క్రవ్యాదముల్ పీకుపీఁ కాడుట నెంగిలి యయ్యె నకట
తే. హంసతూలికాతల్పములందుఁ బొందు
భోగిజనములమృదుగాత్రములు ముకుంద

---

1 కాలోచితోపచారంబుగా. 2 యల్లెడ.

కంఱెఁ బరుసనిధరణిభాగమునఁ గూలి
యున్న యవి సూచువారలయ్యల్ల ముడుక. 14

క. చెవిని సొగియించువీణా,రవమును గానంబు వేణు రావము నితో
త్సవముగ వినురాజులకడ, 1శివారుతము చెలఁగు చునికి చిత్త మలంచెన్. 15

తే. సారచందనహృద్యకస్తూరికాది, 2లేపనాలిప్త మొండెడు భూపవర్య
లకట శోణితపంకదిగ్ధాంగు లగుట, గనుట కోర్వ రాదయ్యెడుఁ గమలనాభ.

క. వనితలు మేలపుమెయి మేలు,పునఁ దిగిచిం నొప్పుహారములు మొదలగుప్ర
న్ననితొడవులు గ్రద్దలు దివి,య నరేంద్రులు గొంద అనికి యచ్యుత కంఱె.

క. ప్రాణంబులు విడిచియును గృ,పాణాదులు విడువ కున్న భటు లారయ స
ప్రాణులపోలెం బ్రథన,క్షోణికిఁ దొడ వగుచు నున్కి చూడుము కృష్ణా. 18

క. సూరెలను వందిజను లిం, పారఁగ నుతియింప నొప్పునట్టిమహీశుల్
నారీజనములు సుట్టుం, జేరి పనువ్రుచుండ నునికిసేసె నలంతన్. 19

తే. కూరు మొన పెట్టినట్టులు గొంద అుజ్జ్వ
లాయుధములు గంకటములు వమగ నున్నఁ
జూచి చావనివా గని చూడు చేర
నరుగ కున్నవి కంకగృధ్రాదు లనికి. 20

వ. ఇది యంతయు నీచే సాధితం బైనకార్యం బని పలికి వెండియు. 21

సీ. అట్టలకడ నుత్తమాంగముల్ గానక యలమట నలుగడ లరయువారుఁ
దలలు చేతులఁ గొని తనువు లత్తలమునఁ దఱచు పీనుఁగులలోఁ దడవువారు
శిరములు మేనులఁ జేర్చి భావించి నిజాస్యముల్ వ్రేసికొం చఱచువారు
తునియలుపెకైక్కినఁ బనివడిగూర్చి రూపులుగనుంగొని మూర్ఛమునుఁగువారు

తే. నైనకారవసాంచాల మానినీజ,నముల నచ్యుత చూడుము నాథజనక
పుత్రసోదరశవముల పొంత కేఁగి, పెక్కుదురవస్థ లొందెద రక్క టకట. 22

తే అవయవములు రూపఱఁగఁ గ్రవ్యాదభక్షి
తంబు లై యున్కఁ గొన్నిశవంబు లువిద
లెంత సూచియు నవి గొంద జెఱుఁగఁజాల
రయ్యెదరు సూడు తమబంధు లగుటఁ గృష్ణ. 23

క. ఇట్టివి యెల్లను గనుఁగొను, కట్టిఁడితన మొందునట్లుగా నేమొకొ తొ
ల్పుట్టువునం జేసితి నీ, చుట్టల నిటు సూడకుండఁ జొప్పడ దయ్యెన్. 24

క. అని పలుకునపుడు దుర్యో,ధనునికళేబరము దృగ్గతం బగుటయు న
వ్వనితే యిలఁ ద్రెళ్లి వ్రఱికిన, యనఁటిక్రియ మూర్ఛఁ జిత్త మవశం బైనన్.

---

1 శివారుతము లెసఁగుచునికి. 2 లేపనాలిప్త మొండెదు.

గాంధారి దుర్యోధనునికళేబరంబు చూచి పలవించుట.

వ. ఇట్లు మూర్ఛిల్లి కొండొకసేపునకుం దెలిసి గాంధారి పరిచారిక లూఁదికొని పోవ నప్పుత్రశవంబుకడకుఁ బోయి. 26

తరల. విపులవక్షముమీఁద నశ్రులు వెల్లిగొల్పుచు వ్రాలి యో
నృపతికుంజర కౌరవేశ్వర నేల నిమ్మెయి నీయుదా
త్తపుశరీరముఁ బొందఁ బాడియె తల్లి వచ్చిన భక్తితో
నుపచరింపక లాఁతి వై యిటు లూరకుండుట యుక్తమే. 27

వ. అని మఱియు ననేకప్రకారంబులం బలవించుచు హాహాకారంబు లెసంగ రోదనంబు చేసి యాసుబలనందన తనసమీపంబునకుఁ జనుదెంచియున్నయుపేంద్రున కిట్లనియె. 28

మంగళమహాశ్రీవృత్తము.

ఈతఁడు రణంబునకు నెత్తి చనుచుండియును నెంతయును భక్తిఁ గని నాకుం
బ్రీతియొసఁగం బలికి ప్రేమ మొలయం బొగడి పెద్దయు వినీతినిరతుం డై
చేతులు మొగిడ్చి జయసిద్ధియుఁగ దీవన విశిష్టదయ నిమ్మనిన ధర్మం
బేతల ననూన మగునిద్ధజయ మాతలకు నెట్లయిన సిద్ధ మగు నంటిన్. 29

వ. ఇట్లన నేల యంటేని. 30

మానినీవృత్తము. జూదమునప్పుడు సర్వజనంబులు చూచి భయంపడి యిప్పని యి
మ్మేదిని నేనలకుం గురుకోటికి మృత్యువు గాని నిజం బలఁతిం
బో దని యూడరె యమ్మెయి నాదగుబుద్ధికిఁ దోఁచినసత్యము దా
మోదర పాటిలదే కొడుకంచుఁ బ్రియోక్తులు వల్కిన బెంపు సెడున్. 31

వ. వినుము దీవనకుం జొరక మధ్యస్థపుమాట లాడుటయ కాదు మఱి నే నప్పు
డతనితోడ. 32

తే. ఆహవంబునయందు నీ వోహటించి, పోవ సడి వచ్చు సడికంటెఁ జావు మేలు-
శ్స్త్రజీవితఁ బరలోకసౌఖ్య మనుభవింపు మమరత్వసంపద వెలయు మంటి.

క. అని చెప్పి యుంటి నాచె,ప్పినయట్లులు సేసి యితఁడు వేరును బెంపుం
గని యుండఁగ నిట్లడలున, మునుఁగు టరయఁ గడుపుశోకమున బెంపుసుమీ.

ఆ. అరివిమర్ది యితనికై వగ పేటికిఁ, బుణ్యలోకమునకుఁ బోయె ననుచు
నుండ నోపెనేని నుల్లంబు ధృతరాష్ట్ర, దిక్కులేమిఁ దలఁచి పొక్కుకున్నె. 35

వ. అని వెండియు. 36

సరసిజవృ. శ్రీరమ్యత్వం బారఁగఁ బెంపూర్జితముగ మణివిరచితమకుటములుం
దారుం జూడఁ సారవిభూతిఁ ధరణిపు లనిమిషధవనిభు లగుచుఁ
భూరిప్రీతిఁ సూరులఁ గొల్వఁ భువనవినుత మగుపాలుపు వెలయ ము
న్నీరా జుండుఁ దారుణదైవం బిటువఱిచునె తుది నితనిఁ గటకటా. 37

తే. కనకబహురత్నమయపీఠమున మృగాక్షు, లాలవట్టంబు లిడఁ జెలు వమరునట్టి
కౌరవేంద్రుండు పెనునేలఁ గంకపక్షు, పవనహతుఁ డయ్యెఁ జూచితె పద్మనాభ.
క. ఈరాజు భీమసేనును, దారోగ్రపరాక్రమమున ధరణి నొఱిగి దు
ర్వారమదవారణము కం,ఠీరవముహారమునఁ బడినగతిఁ బొలిచెన్. 39
క. విదురుఁడుఁ దండ్రియుఁ దనకుం, బదివేలవిధములఁ జెప్పఁ బాటింపఁడు దు
ర్మదమునఁ దగియెడుబుద్ధులు, విధి మూఁడినమర్త్యఁ డేల వినునుచితోక్తుల్.
క. పదునొకఁ డక్షౌహిణు లే, 1పొదవఁగ నలిఁ గొలువ నొప్పు నుర్వీశ్వరుఁడే
తుది నిష్పరివారుం డై, గదఁ జేకొని యెంటి పోరి కలనిం బడియెన్. 41
తే. ధరణిగజఘోటకములొప్ప థార్తరాష్ట్రు, లెల్ల బొలుపారఁగాఁగంటి నిప్పు డిట్టి
నాశ మొందినఁ బాడఱే నలిననాభ, యది పరాధీనముగఁ జూచునట్టిదయ్యె. 42
వ. అని దుర్యోధనవల్లభ 2నిరీక్షించి మాధవు నుద్దేశించి యి ట్లనియె. 43
ఆ. కొడుకుచావుకంటెఁ గోడలియడలునఁ, బెరిఁగి శోకవహ్ని దరికొనంగ
నంతరంగ మిప్పు డగ్గల మెరియంగఁ, దొడఁగె దీని కేదితుది యుపేంద్ర. 44
సీ. చూడు మిమ్ముద్దియసుతుఁ జూచి వదన మల్లార్చుచుఁ బ్రాణేశునాసనంబు
పైఁ జూడ్కి యడరించి పాణితలంబున నందంద నెత్తమొగ మడిచికొనుచు
మరలఁ బుత్రునిదెస కరిగినమనసు పేరడలున మునుఁగంగ నతనిచెన్ను
మోమునఁ దనమోము మోపి మూర్ఛిల్లుచుఁ దెలిసివల్లభునురఃస్థలము గ్రుమ్ము
తే. నుడుకుఁగన్నీరఁ దడియంగ నొఱగుచును వి
చేష్ట యై యూర కుండుచుఁ జెలులతోడఁ
దిరిగి పోగులంగ వేనలి విరియ మేన
నవ్వులఁ దిరుగుచు నున్నది యక్కటకట. 45
వ. అని వెండియు. 46
సీ. ఈసుమధ్యమ యిమ్మహీశ్వరుబాహుతలంబున లలితోపలాలనంబు
నొంది రాగిల్లెడునుల్లంబుతో నుండు సంకిట నిమ్ముగ నెట్లు సూడ
వచ్చుఁ గనుంగొన వశము గా దిది యిట్టికొడుకును మనుమండుఁ బుడమి నిట్లు
పడియుండఁ జూచెడుపాపజాతికి నిప్పు డవియక నిగ్గడి యైనయినుప
తే. గుండియకుఁ జేటు పా టింకఁ బుండరీక,నయన యొన్నఁడు లేమి నిర్ణయముగా దె
యింత కోర్చెడునట్టివా రెన్నఁడేని, నుర్వి నెందేనిగలుగుదురొక్కొ యెరులు.
క. జనసిద్ధము భార్యయు నే మైన, నేమి వేదములు బొంకునకుఁ జొరమి నిజం
బని పుణ్యలోక మగు నని, తనకార్యము సూచె నిట్లు తగునె యితనికిన్. 48
వ. అని యనేకభంగుల విలాపంబు నేసి తక్కటితనయులదెస నాలోకించి విష్ణు
దేవునితో ని ట్లనియె. 49

---

1 పొదవఁబొదువ దొప్పునట్టియుర్వీ. 2 యగు భానుమతి.

భాస్కరవిలసితవృ. కౌరవన్యపతితనూజశతంబుం గంచె పవనసుతుపటుభుజలీలా
ఘోరతఁ దడఁబడ మేదినిమీఁదం గూలె వికటముఖకరచరణత్వం
బేరి కయినఁ గనుఁగొన్న విషాదం బెంతయు మది నొలయఁగఁ బ్రియకాంతల్
చేరి విలపనము ద్దయు నార్తిం జేయఁగ నునికి వనట [1]తిరిఁ బెట్టన్. 49

తే. చందనార్ద్రకుట్టిమములఁ జరణతలము, [2]లొందుటకు నేవగించునయ్యవిదలిపుదు
నెత్తురుల తేవ మెక్కిన నేలఁ బొరలు, చున్న వా రేమి సెప్పుదు నుడుకుపేర్మి. 50

క. బాలలుఁ దరుణులుఁ బ్రౌఢలుఁ, దూలెడువికలాంగతములతో డెందములఁ
వాలినవిరహానలముల, పాలై వందురెద రొక్కభంగిన యకటా. 51

క. బలదర్పధైర్యశౌర్యో,జ్జ్వలు లగుధృతరాష్ట్రసుతుల సతులకు ని ట్లా
కులతమయి వనట పెల్లునఁ, దలరవలసె దిక్కుమాలి థ్థైవనుచెయిదిన్. 52

క నిజభూషణాతపత్ర, ధ్వజకంకటఖండవేష్టితము లైనకురు
వ్రజగాత్రశకలములు వా,రిజనాభ కనుంగొనంగ రెట్టించె వగల్. 53

క. జననియుఁ దండ్రియుఁ [3]దొలుబా, మునఁ జేసినపాపకర్మమునఁ గాక సుయో
ధనుఁడు మొద లయిననూర్వుర, ననఘుఁడు ధర్మజుఁడు నామమడఁపఁగఁ దగునే.

గాంధారి దుశ్శాసనునికళేబరంబు చూచి విలపించుట.

సీ. అచ్యుత వీఁడె మహాభీలభుజుఁ డగు భీముగదాహతి భూమిఁ గూలి
యాతనిచేత సర్వాంగంబులందును గలుగు క్రొన్నెత్తురు కాంతిఁ ద్రావఁ
బడి మతి తెగటూరి పడియున్న వాఁడు దుశ్శాసనుఁ డీతండు సభకు ద్రుపద
పుత్రి నీడిచి తెచ్చి పొలువతనమ్మునఁ బతులసన్నిధిఁ గురుకీర్తివిభునకుఁ

తే. గర్ణునకుఁ జిత్తసంప్రీతి గాఁగఁ దూల,పుచ్చెఁ బెక్కువిధంబుల నొచ్చి యామ్మ
గాకీ యప్పుడు మారుతి యంతరంగ, మేర్పఁ దలఁపించుదానన యింత వుట్టె.

క. ఆసభ నమ్మెయి నీదు,శ్శాసనుఁ డప్పాండుపుత్రసతిఁ గ్రూరాత్ముం
డై [4]సంక లేక పెద్దయుఁ, గాసిం బెట్టంగ నెతిఁగి కలఁగినమదితోన్. 56

వ. ఏను దుర్యోధనునితో ని ట్లంటి. 57

తరువోజ. [5]హరిచేత రక్షిత యైనపాంచాలి కగునయ్య యిమ్మెయి నత్యంతనీచ
పరిభవదుఃఖంబుపాల్ సేత మీఁదు పరికింప కున్నఁ గీడ్వాటిల్ల కున్నె
యరికంజకుంజరుఁ డగుభీముఁ బల్కు లనుబరిగోలల నలఁచుట మేలె
వెరవిడి వేవేగ విడువుము గారవింపు మీవంశపవిత్ర నోపుత్ర. 58

క. క్రూరాత్ముఁడు నీచుఁడు గాం,ధారవిభునిఁ దొఱఁగు పాండుతనయులఁ బుణ్య
స్ఫారంభులఁ గూడి మనుము, కౌరవకులమెల్ల బ్రదుకఁగాఁ బొగ డొందన్. 59

క. అని యెన్నిభంగులను జె,ప్పినఁ దా నప్పలుకు లెల్లఁ బెడచెవులం బె

---

1 యిగిరించెన్. 2 నోవ్వటకు. 3 బ్రియలును, మును నేసిన. 4 సంకటపడఁ బెద్ద. 5 ఆర యక సభలోన నత్తోయజాక్షి నమ్మెయి దయమాలి యత్యంత.

ట్టె నుదగ్రుఁడు దగుకార్యము, గనునె వశం బగునె దైవగతిఁ దప్పింపన్. 60

తే. నాఁటిమాట లుల్లంబున నాటియుండ, నొప్పుతోఁ దతి వేచి-నేఁ డివ్విధమునఁ
బటిచె భీముండునొప్పింపఁబడినత్రాఁచు, పామపగసాటి తెగటార్చుభంగిఁ గృష్ణ.

క. తగుఁ బగ దీర్చుట యిమ్మో, దగ వగునే నెత్తు రెత్తి త్రావుట భీముం
డు గడుఁ ఘోరము సెసెను, మగల కతిరుద్రవృత్తఘూ పొగ డొసఁగున్.

తరల. కరములుం జరణంబులుఁ 1విరి గల్గి సాఁగి వికీర్ణ మై
యురము నిర్భరవైకృతంబుగ నుర్విఁ ద్రెళ్లి సుతుండు గే
సరినఖంబుల ప్రవ్వఁబడ్డగజంబుచాడ్పున నుండఁగాఁ
గరుణ మాత్మకు నింత మిక్కిలి గాక యున్నె జనార్దనా. 63

సీ. వీఁడె వికర్ణుండు వాఁడిమెఱుంగు మేఘుంబులగములమధ్యంబునందుఁ
దేజరిల్లెడుమూఁడ్కి రాజిలుచున్న వాఁ డతిసాంద్రహస్తికాయములలోనఁ
గార్ముకజ్యాకిణాంకిత మై యున్నయిబ్బాలునిముంజేయి బాలగృధ్ర,
మోపదు కబళించియును జంచుపుటమునఁ జీకంగఁ జూచితే శౌరి యతని

తే. రమణి పొరిఁబొరిఁ గన్నీరు గ్రమ్మ జుట్టు, మెలఁగి కాకుల గ్రద్దలఁ దొలఁగనడుచు
చున్నయది పాసి యవివోవకున్న నిట్లు, సూతురే తల్లు లెందును సుతుల నకట.

క. మారుతసందనునుగ్రపు, నారాచము లొడల నాటినం జచ్చియు న
వ్వీరకుమారుం డుజ్జ్వల, చారుత్వముఁ బొంయ కున్న చందముఁ గంటే. 65

క. అని మొన నెవ్వరికిని మా, ర్కొన రానిఘనుండు దుర్ముఖుఁడు భీమునిచే
వినిపాతితుఁ డై భూరజ, మున బ్రుంగుడువడ్డవాఁడు మురహర కంటే. 66

తే. నక్కతోఁడెలు వీనియాసనము సగము, దిన్న యవి యట్టులయ్యెనున్న యొప్పు
దొరసి సక్తమినాఁటిచందురునిఁ 2బోలె, చూడు భావించి దీపితశూరనంత. 67

మత్తకోకిల. శూరసేనుఁడు భీమసేననిషూదితుం డయి చుట్టు నం
భోరుహానన లార్తి మూర్తతఁ బొందిన ట్లతిమూఢుఁ హో
హారవంబులతోడఁ గ్రుమ్మర నల్లవాఁడె వికారితా
కారుఁ డై పడియున్న వాఁడు వృకంబుఁ బక్షులు జించినన్. 68

సీ. అంగంబు కోమల మంతరంగంబు చాతుర్యనిరూఢంబు శౌర్యఘనుఁడు
వీఁడె గోవింద వివింశతి యీతండు సొబగుండు మెలఁతలు సుట్టు నెపుడు
నప్సరోగణ మమరాధిపుఁ గొలిచెడు చాడ్పునఁ బొయక సమ్మదంబు
చిగురొత్త నుండుదు రగరుకపూరికాచందనాద్యనులేపశాలి యిపుడు

తే. గ్రద్దలును గాకులును జుట్టుఁ గదిసియుండఁ, దఱచునెత్తుటఁ దోఁగినతనుప్రదాను
నున్న వాఁడు గానాకర్ణనోత్సుకుండు, నక్క లఱచెడుచేరువ నక్కటకట. 69

తే. కనకపుంఖశరావృతగాత్రుఁ డైన

---

1 బరి. 2 బోలి.

దుష్పరిహరుఁడు చచ్చి యుండియుఁ దోయజాక్ష
వికచనవకర్ణి కారసంవేష్టనంబు
గలుగుశైలంబు లెఱుఁగునఁ బొలిచెఁ జూడు. 70

గాంధారి యభిమన్యుకళేబరంబు గనుంగొని ప్రలాపించుట.

వ. అని మఱియు ని ట్లనియె. 71

లయవిభాతి. అరయ నిది పెద్ద యని పరులమొనఁ జిత్తమున
సరకుగొన కుగ్ర మగుబరవస మెలర్పం
ద్వరితగతిఁ జొచ్చి కురువరుఁడు దలరం గవిసి
కరితతులుఁ దేరులనికరములుఁ దురంగో
త్కరములును గాల్బలము [1]నెరపులునుఁ గీటడఁగ
శరగురుఁడుఁ గర్ణుఁడును గురుసుతుఁడు మద్రే
శ్వరుఁడుఁ గృపుఁడుం [2]బగవఁ బరఁగి దివిజుల్ వొగడ
ధరఁ బడి ముకుంద మననరతనయుఁ డొప్పెన్. 72

ఆ. పాడి మాలి తన్నుఁ బలువురు పొదివినఁ, బోరి తద్ద డప్పిఁ గూరి నిదుర
పోయెనొకొ సుభద్ర పుత్రుండు మృతుఁడైనఁ, జెలువ మింతయేల కలుగ నేర్చు.

సీ. ఉత్తర యిక్కుమారోత్తమునురమున వ్రాలి మోమునఁ దనవదనకమల
మందంద నేర్చుచున్నది మున్ను గన్నంత మెలఁగంగ నేరక చెలులమాటు
గొను సిగ్గు పెంపున వనట ని ట్లయ్యె నిప్పుడు మాటిమాటికిఁ బొలఁతి ప్రియునిఁ
గనుఁగొని బిగియూరఁ గౌఁగిలించుచు శిర మూరుతలంబున నునిచి పాణి
తే. పల్లవంబున నానన మల్లనల్ల, దొడయుచును నిన్నుఁ జూచుచుఁ దోడుతోడఁ
బొడమునిపెల్లునఁ గన్నీరు దుడిచికొనుచు, నలఁతపెనువెల్లిఁ దేలెడునంబుజాక్షి.

వ. వింటె యవ్వనితవిలాపంబు. 75

సీ. భద్ర చారిత్ర సుభద్రను నిర్జరప్రతిమాను లగుపాండురాజసుతులఁ
బాసి యెం దరిగితి పార్థునిపట్టి నచ్యుతునియల్లుని సమరోర్విఁ జెనసి
పరిమార్వఁ [4]జాలి రెవ్వరు పెక్కుభంగుల మాటలాడఁగ మఱుమాట లేల
యాడవు నాతోడ నస్త్రగురుండుఁ దత్తనయుండుఁ గృపుఁడు రాధాసుతుండుఁ
తే. బాడిమానసులండ్రు నిన్బాలు నొకనిఁ, బొదివి రిస్సిరొ పెక్కండ్రు ప్రోడలిదియు
మగఁటిమిఁయొ క్రించుపనికిట్లు దెగినయప్పు, డుల్లములువారలకునెట్టులుండెనొక్కో.

క. పాండవులును బొంచాలురు, దండిమగలు వారు సూడఁ దలఁకక నిన్నున్
భండనమునఁ బడ వైవఁగ, గండు గలుగు టద్భుతంబు గాదె తలంపన్. 77

క. తనలేనిచోటఁ బలువురు, నినుఁ జుట్టును ముట్టి యొక్కనిం జేరి వధిం
చినవంచనకు ధనంజయు, మున మెచ్చియి నురియునొకొ మన్మథమూర్తీ. 78

---

1 నరవరులుఁ గీడ్వడఁగ. 2 బఱువఁ. 3 పెల్లగు కన్నీరు. 4 జాల రెవ్వరుఁ బెక్కు.

తరల. అరుల నెల్లను గెల్చి మేదిని యంతయుం గొని తేజమ్ము
సిరియుఁ బెంపును గీర్తియుఁ విలసిల్లఁగా మనుఁచుండియుం .
బురుషసింహులు పాండుభూవరపుత్రు లక్కట మోదముం
బొరయ నేర్తురె నిన్నుఁ గోల్పడిపోయి పుష్కరలోచనా. 79

క. నీమూర్తియందుఁ బ్రాణము, లేమిఁ దెలిసి యుండఁ జంచలింపక జీవం
బేమికతంబునఁ గలిగియొ, నామేను దొఱంగి పోదు నాథ యెఱుంగన్. 80

సీ. దేవలోకంబున నీవిప్పు డెవ్వతఁ దీపారుపలుకులఁ దేర్చి కురులు
పుడుకుచుఁ దగ నన్ను పోలె లోలాత్మఁగాఁ జేయుచున్నాఁడవు చెలువు నేర్పు
మెఱయంగ నచ్చెరతెఱవలమనములు గలఁచి యాడుదు గాక యలఁతిఁ బోదె
యంగనాగోష్ఠి నున్నపుడు నానడవడి బుద్ధిఁ దలంతె ని న్నొబ్బందఁ గాంచి
ఆ. యాఱునెలలు వోయె నంతియ యింతియ, కాని లేదె తొంటిమేనఁ జేసి
నట్టి మేలు మోహనాకార యభిమన్యు, వీర నిర్వికార వినుతసార. 81

వ. అను చున్నది యిట్లు విలవింప విరాటనందనం దదీయజననీప్రముఖబాంధవ
స్త్రీజనంబు లచ్చటు వాయం దిగిచి పొగులుచుం గొనిపోయిరి వారలం గనుం
గొనుము. 82

కవిరాజవిరాజితము. గురునిశరంబులు దాఁకిన మేదినిఁ గూలి విరాటుఁడు పేరిన నె
త్తురుల మునింగిన మేనును దానును ధూళి సమీరుఁడు మోముపయిం
బొరిఁబొరిఁ జల్లఁగ నున్కి గనుంగొని పొడ్మఁగ నశ్రులు హా యనుచుం
బురపురఁ బొక్కెద లెమ్మెయిఁ జోపినఁ బోవక మూఁగెడుఁ బటీతతుల్. 83

క. అకటకట యుత్తరుఁడు గొం,డొకకాంభోజుండునుం గడుఁ బొలుఁడు వా
లికకైదువు లాడిన నే,ల కొఱగి యొప్పి రభిమన్యులక్ష్మణులక్రియన్. 84

సీ. పాండుపుత్రులభుజాబలమున కులుకక యెవ్వీరుప్రాపున నెదురు నడచె
దుర్యోధనుఁడుగొంతితొలుచూలికెవ్వఁడు హృదయశల్యంబయినిదుర సెలుచు
నట్టికర్ణుండు మదాంధసింధురము బలోద్ధతద్విరదమహోగ్రవిక్ర
మమునఁ గీటడఁగినమాడ్కి నర్జునుబలుగడిమిచేఁ దెగటార్వఁబడియొ వీని
ఆ. బాహువిలసనమునఁ బడిన మహాయోధ, వరు లనేకు లితఁ డవార్యరోష
దూషితుండు పరుషభాషణశీలుండు, స్థైర్యధనుఁడు దాన శౌర్యశాలి. 85

వ. విను మవీరోత్తముండు. 86

క. పిఱుఁదగు గురుధరణీపతి, నఱిచేతం బ్రాణములు ఘనారాతిబలం
బుఱనితెగువ ముందటఁ బెఱ్ఱొఱలుట చిత్తమునఁ బెట్టికొని విహరించెన్. 87

తే. ప్రతనిచుట్టును గలకలమెసఁగ రోదనంబు సేయుపత్నినివహంబులోనఁ
గంటె వృషసేనుతల్లి-యగ్గలపుటడలు, మూర్తి యైనతెఱంగున నార్తిఁ దూలె.

వ. ఈరమణీరత్నంబు ధరణీతలంబునం బొరలుచు. 89

తే. పరశురాముని శాపంబు బాణశక్తి, గ్రాఁప బ్రాహ్మణశాపంబు రథము సిక్కు
వఱుప గాండీవధరుచేతి మెఱుఁగుటమ్ము, మన్ని గొనియెనె యోఁకర్ణ మగలరాజ.
వ. అని మఱియుం బలుదెఱంగులం బలవించి యుత్థిత యై యాలోకించి. 91
తే. కాకులును గ్రద్దలును దిన్నఁ [1]గడును ద్రెస్సి
యపరపక్షచతుర్దశి చుమృతకరుని
కరణి నొప్పెడుకర్ణు మొగంబుమీఁద
వనిత యందంద మోపెడుఁ దన మొగంబు. 92

ఉత్సాహవృత్తము. వాఁడిమగఁడు నిద్ర పోవు వాలుమృగముఁ బోలె నై
వీఁడె బాహ్లికుండు వృష్ణివీర చూడు చచ్చియుం
బోఁడి దొఱఁగ కున్న యట్టిపొల్పునఁ వెలింగె వె
న్నీఁ డితండు [2]బలము లెన్ని యేనిఁ బెల్లు ద్రోచినన్. 93
తే. మేనఁ బ్రాణము వాసినమీఁద మొగము
బొఱసి యుండునె యెందు నిత్తెఱఁగుకాంతి
తోడఁ బున్న మనాఁటిచందురునిచంద
మమరెఁ జూడు మిక్కురువృద్ధు నాననంబు. 94

గాంధారి సైంధవునికళేబరము చూచి వాపోవుట.

సీ. పల్కుతప్పని నెఱిపంగఁ దలంచి యుత్సాహంబు వాటించి సవ్యసాచి
దుర్యోధనుండును దొరలు ననేకసైన్యంబులు నంతంత నడ్డపడఁగఁ
దెరలిచి వడి మెడద్రెవ్వ నేసినఁ బడి యున్నాఁడు సైంధవుఁ డుఱక ద్రుపద
తనయఁగాననమునఁ గొనిచన్ననాఁడ తాఁ దెగినాఁడు గాఁడె కౌంతేయు లపుడు
తే. దయ దలిర్పంగ దుస్సలఁ దలఁచి యలుక, గ్రాఁచి మందల విడిచిరిగాక దైవ
కృతము దప్పింప రాకున్కికతన నిపుడు, వారు విడిచి రిమ్ముద్దియ వలనికరుణ.
తే. హృదయమున వగ లేనుయట్టిట్టు నట్టుఁ, దిరుగుచున్నది దుస్సల వరునిశిరముఁ
గాన కీకూఁతు నిమ్మెయిఁ గనుటకంఱుఁ, దలఁప నెక్కుడుదుగిఖంబుగలదె కృష్ణ.
వ. నాఁటిరాత్రి యరులు చేసికొనినప్రతిజ్ఞ వేగులవారిచేత దుస్సల విని సైంధ
వునికి బుద్ధి చెప్పిన తెఱంగు లవి వినుము. 97

సీ. విజయుప్రతిజ్ఞకుఁ ద్రిజగంబులోపల నడ్డంబు లేదు సు మ్మధికుఁ డంటిఁ
గురురాజుసైన్యంబుబిరుదుసమ్మకుమంటి గురుఁడు పార్థునకు మాఱొక్కఁడంటి
నరు డాయ నొకనిశైనను బుద్ధిగొన దంటి సమరంబు నీకు నసాధ్య మంటి
ధర్మపుత్రుఁడు నిన్ను దయఁగాచుఁ బో మ్మంటి నామాట వినఁగదె నాథ యంటి
ఆ. రాజతిలక రాజరాజకంఠీరవ, రాజరత్న దివసరాజతేజ
రాజరాజ యనుచు రాజన్య సైంధవ, రాజుఁ బనువుచుండె నాజిలోన. 98
తే. తోడఁబుట్టువు విధవ యై తొలఁగి యునికి

---

1 గడమద్రెస్సి. 2 రిపుబలంబు లెన్నియేనిఁ ద్రోచినన్.

కోర్చి చలమునఁ బతిఁ దెగటార్చి సంత
సించితిరె తండ్రులార మీరంచుఁ బొండు
పుత్రకుల దూఱుచున్నది పోలఁతి వింటె. 99

ఉత్సాహావృత్తము. తనయుఁ గాచుపనికిఁ బూని ధర్మపుత్రవాయునం
దనులుఁ గవలుఁ జేయఁ గలుగు దండిమగలు సేనలం
గొని వడిం గడంగ సరకు గొనక నిల్చి యొక్కఁడుం
బెనఁగి యూఁగె సైంధవుండు బిరుదు దక్కుఁడుం గదే. 100

తే. తప్పు సైంధవుపైఁ బెట్టఁ దగునొ తగదొ
పార్థప్రతినకు నొక్కండ పాత్ర మయ్యెఁ
దాన యందఱి నాఁగుట తప్పు గాదె
యదియ సౌభద్రమృతి హేతు వగుట లేదె. 101

తే. బోరగిలఁ బడ్డవాఁడు గపోల మొకటి
పుడమి మోచినయది మోము పొలుపు సెడదు
వీఁడె చూచితె శల్యుండు వెడలి యున్న
జిహ్వ దినియెడు వాయసశ్రేణి కృష్ణ. 102

క. ఇట్టపునె మాద్రితోడం, [1]బుట్టి నటక యితని ధర్మపుత్రునకుఁ గడుం
బెట్టిదుఁ డై చంపవలసెఁ, జుట్టపుఁదన మేల రాజసుతులకుఁ గలుగున్. 103

క. సెల్లుఁడు యసుతనయునితో, నెల్లగుణంబులను జాల నెనయుదు ననితా
నుల్లమున నిశ్చయించుం, జెల్లం బో పోరఁ బగఱిచే ని ట్లయ్యెన్. 104

వ. అమ్మహీవిభుండు. 105

భుజంగప్రయాతము. కురుక్షోణినాథుండు గోరంగ మైత్రిన్
ధురం దాల్చి తా నేర్పుతో సారథిత్వం
బరిశ్రేణిసంత్రాసి యై పూని కర్ణుం
బరిక్షోభితుం జేసె భాషాస్త్రపఙ్క్తిన్. 106

ఆ. అధిక పంక పతిత మై యున్న యూఁబోతుఁ, బొదివి యున్న మొదవుకదుపువోలె
నున్న వారు సూడు సువిదలు సైన్య మా,స్యముల నెలవుకొనఁగ శల్యు బలసి.

మత్తకోకిల. చూచితే భగదత్తు నీతఁడు శూరతామహిమన్ సరున్
వీచిసన్నిభబాణపఙ్క్తుల [2]వెట్టఁ జేసె మహేంద్రుతో
నేచి పోరుబలుండువోలె సహింప కీతని నిట్లు గాఁ
జూచి తాతనిమీఁదినెయ్యమునొంపునన్ మురమర్దనా. 108

క. ప్రలఁగులును మెకంబులునుం, దొలిచి తినిన [3]నెలవు దప్పి తొలఁగియుఁ గంటే
తల నున్నకనకచామ్మము, పొలుపు దెగంబాయ దీనృపుం గమలాప్తుఁ. 109

---

1 బుట్టుననక. 2 వేఁడిఁ జేసి. 3 జెలువు నెలవు దొంకియుఁ.

గాంధారి శరతల్పగతుం డగుభీష్మునుద్దేశించి శోకించుట.

సీ. బలశౌర్యములఁ దనపాటిగా నెందును మానవు నొరుఁ జూప లేనియట్టి
శంతనుపుత్రుఁడే శత్రులబాహుదర్పంబున రణభూమిఁ బడియెఁ దన్ను
వాలాయమును గెల్వ వచ్చునే చంపికొం డని పాండుసుతులపై నగ్గలంపుఁ
గరుణ మర్మము సెప్పఁగాక యెమ్మెయి నైన నతినిష్ఠ యెప్పుడు నతనియందుఁ
ఆ. గలదు గాదె తండ్రి కార్యంబునకుఁ గాఁగ, రాజ్య ముడిగి పూనె బ్రహ్మచర్య
మితనిఁ బెప్పి చెప్ప నితరుండు పౌరుష, కలితసంభవుండు గలఁడె కృష్ణ 110

క. కురువంశ మెడల వచ్చినఁ, బరమోపాయమున మగుడఁ బడసెఁ గడిసెం
గురునికరముతోడన యి,ప్పురుషుఁడు పురుషార్థసారభూషణుఁడు గదే. 111

క. దేవుఁడు గా కితఁడు నరుఁడు, నా వచ్చునె నిష్ఠ పెంపునం బ్రాణంబుల్
తా వలసినపుడ విడువం, గా వేడుక నునిచినాఁడు గాదె తనువునన్. 112

ఆ. తీవ్రబాణజాల దీప్తులు పరఁగించి, పాండుతనయసైన్యబహుళతమము
లీలఁ బడిదినములు నోలి వినోదించి, యకట భీష్మభానుఁ డస్తమించె. 113

క. శరవణమునందుఁ బొలుపుం, బొరసినగాంగేయుతోడఁ బోల్పఁగ ననుఁ వై
శరతల్పంబునఁ దేజో, భరితుఁడు గాంగేయుఁ డొప్పెఁ బంకజనాభా. 114

తే. అర్జునుఁడు వెట్టె నీతని కంపపాన్పుఁ, నకుఁ దగంగ నిశాతబాణముల మూఁట
నలవరించినతలగడ యస్త్రజనిత, వారిఁ దృప్తునిఁ జేసె నవీరవరుఁడు. 115

క. వీరశయనమున గంగకు,మారుఁడు కల్పక్రియమున మార్తాండుఁడు సం
చార మెడలి ధరఁ బడి యొ, ప్పారెడుచందమున వెలిఁగె నంబురుహాక్షా. 116

క. దేవవ్రతుండు గీర్వా,ణావాసంబునకుఁ జనినయట కురునికరం
బేవాని నడిగి తెలియు నొ,కో విశ్రుతధర్మసంప్రయోగవిధంబుల్. 117

సీ. పగవారిమొన లనుపల్లెరులం గాల్చి మడిసేఁ గుంభజుఁ డనియెడుదవాగ్ని
యొన్నియస్త్రము లింద్రుఁ డెఱుఁగు ననన్నింటను బరిణతుం డీతండు భార్గవునకు
నె ట్లట్ల సువిధేయ మిమ్మహాత్మునకు ధనుర్వేద మితనికి సర్వవేద
ములుఁ బరిచితము లియ్యలఘుతేజునిశిక్షఁ గాదె పార్థుఁడు గార్తకమున మేటి
ఆ. యయ్యెఁ దక్కఁ గౌరవాన్వయజాతులు, సాత్యకియును నివ్వికాలబుద్ధి
నాశ్రయించుటను మహాస్త్రవిత్తము లైరి, యోధు లింతవార లుర్విఁ గలరె. 118

క. వివిధమహాస్త్రంబులు గా,లవశతఁ జెడెఁ గాక శౌర్యలంపటు నియ్యా
ధవరునిఁ బగవారికిఁ జే,ర వశం బగు నెట్లు సంగరంబునఁ గృష్ణా. 119

తే. గురుని మున్నిడుకొని కాదె కురుకుమారు, లనికిఁ బిలిచిరి ధర్మపుత్రాదులయిన
వాలుమగల నట్లంతటివాఁడుఁ బగఱు, నఱికివై చినఁ బడియున్న తెఱఁగు గంటె.

తోటకము. సతతంబును శిష్యులు సద్వినయా

---

1 బల్కాననముఁ గాల్చి.

న్వితు లై ప్రణమిల్లెదు వీరిపద
ద్వితయంబు గచుం జెడఁ దిన్నవి సూ
చితె నక్కలు దైవముచెయ్దుఁ గటా. 121

ఆ. ద్రుపదతనయుఁ డట్టి ద్రోణునితలఁ గోయు, వాఁడు విధికి నెట్టివారి నెట్టి
తెఱఁగు నేయ రాదు దీనికి నే మను, వార మిది యసంభవంబు గాదె. 122

సీ. కృపునితోఁబుట్టువు కృపి తనభర్తద్రోణాచార్యపాల దైన్యంబు [1]విపుల
వేణియు మొగమునవెంట ముసుంగు వడంగ రాల్పడినయెలుంగుతోడఁ
బలవించి పలవించి బహుశిష్య లయ్యతిరథవర్య నస్త్రశస్త్రములు రథము
నవయవంబులును జితాకలనంబు సేయుచు సామగానసంయుక్తవదను

ఆ లగుట సూచి సామ మతికరుణంబుగాఁ, దాను బాఁడఁ జొచ్చె మానితాగ్ని
సొద నమర్చి యవ్విశుద్ధాత్తు నొండొక, యగ్నివోలెఁ బెట్టి రందుఁ గృష్ణ. 123

క. కృపి మున్నుగ శిష్యులు సొద, యపసవ్యముగాఁగఁ దిరిగి యరిగిరి శోకా
ర్తపుటొడళులతో గంగకు, నపగతశరవిద్య యయ్యె నవని కటకటా. 124

ఆ. సోమదత్తసుతునిఁ జూడుము సాత్యకి, చూపయ్యభంగి శిరముఁ దునుమ నొఱిగి
యున్న వాఁడు గ్రద్ద లొలిచి తినంగ నిఁ, సుకృతపరుని నిట్లు సూడ వలసె. 125

వ. సోమదత్తుండు పుత్రశోకాయత్తచిత్తుండై యుండి తన్ను సాత్యకి గవిసినప్పుడు
తనకొడుకునెడ నతండు సేసినయధర్మం బుగ్గడించి గర్హించినవిధంబు మృతుం
డైనను మొగంబునం దోఁచుచున్నది భూరిశ్రవుతల్లి యది [2]యతనిని వల్లభుని
బొరింబొరిం గనుంగొనుచు గద్గదకంఠంబుతో నాసోమదత్తు నుద్దేశించి. 126

సీ. ఓరాజ కల్పక్షయోపమానం బగుకౌరవజాతిసంక్షయము చూడ
కున్నాఁడ వధికదానోజ్జ్వలు బహుమహాధ్వరకర్త భూరిశ్రవసుఁడు నీదు
గారాబుపట్టి సంక్రందననందను దుర్విక్రమంబునఁ దునుమఁబడిన
బాహువు సాత్యకి పాపకర్మంబున సంఛిన్న మైనమస్తకము నై మ

ఆ. హీతలమునఁ బడియె నిష్పుణ్యసంతతి, దిక్కు సూడ వేల యొక్కమాటు
కొడుకుచుట్టు నేర్చుకోడండ్ర యలమట, యరయ విట్లు దగునె యధిప నీకు.

క. వీ రేవు రొంటిచీరలుఁ, దారును విరిదలలతోడఁ దద్దయు నడలుం
గూరి పలవించెదరు నిను, సారసికలభీతిరుతులచందము దోఁపన్. 128

ఆ. ఆలమునకు వెడలునప్పు డిచ్చితి నీదు, పసిఁడిగొడుగు సుతుఁడు లసితవిభవుఁ
డగుట కది నివృత్త మై పడి యున్నది, యక్కమారురథమునందుఁ జూడు.

క. అని పనువుచున్నయది య, వ్వనితను గోడండ్ర జూడ వశమే ఘనుఁ డ
ర్జునుఁ డిట్టినీచకర్మం, బున కెట్టులు సొచ్చెనో కుపురుషుఁడపోలెన్. 130

కవిరాజవిరాజితము. వినుమది సాత్యకి చచ్చుట కోర్వక వీరవరుం డగుపార్థుఁడు నే

---

1 గదుర, వేణియు. 2 యతని వల్లభలం..

సినతగ వైనను నయ్యె నతం డటు చే నఱుక ముని యైనమహా
త్మునిఁ గని యబ్బుచు సాత్యకి యే మని త్రుంచె శిరంబు కడుఁగి జగం
బున నొరు లింత నికృష్టపుఁగర్మముపొంతను బోదురె చక్రధరా. 131

క. ఇక్కురువరునాండ్రురలో, నొక్కత యతిరమ్యమూ ర్తి యుత్సంగమునం
దక్కర మిడికొని పసివెడు, నెక్కుడువగ నూని యదె మహీధర కంటే. 132

సీ. మెలుపారఁగాఁ బట్టి మొలనూలిమణులు గదల్చుచుఁ దిగుచుచుఁ దగులొనర్చుఁ
జనుఁగవమీఁది కల్లన వచ్చి లలితవిమర్దనంబున లజ్జ మరలఁ ద్రోచు
నాభి యూరులు జఘనము మె త్తమె త్తసయొ త్తి ముదంబున నుల్ల [1]మూన్చు
ననయంబుఁ దిన్ననియనువున గనయంబు ప్రిదులంగ మెలఁగి సొ క్కొదవఁజేయు
ఆ. నిక్కరంబు నెయ్య మెక్కింప నేరంగఁ, దగిలి [2]సంతతంబుఁ దలఁచునట్టి
భంగి మెఱయ గీడువఱుపంగఁ గొనియాడ, వలఁతి నీఱు సేయవలసె దీని. 133

ఆ. ఒరునితోడఁ బోర హరి సూడ సి గ్గతి, యే సె విజయుఁ డతనియేటు సభల
నమ్ముకుందుఁ [3]డెట్టు లగ్గించు నట్టివి,వ్వచ్చుఁ డేమిభంగి మెచ్చుఁ దన్ను. 134

వ. అని యిట్లు విలాపంబు జేసి యూర కున్న దిన్నాతిం దక్కటియొలనాగ లేలిన
దానిఁ బోలెఁ బొదివికొని యున్న వా రాలోకింపుము. 135

గాంధారి శకునిక శేబరంబు గాంచి యతనిచేత లుగ్గడించి శోకించుట.

సీ. మేనల్లుఁ డగునకులానుజు నేటులఁ బడియుండి శకునులపాలు వడ్డి
శకునిఁ జూచితె మురసంహర యితఁడు మాయాజాలములకు నాఁ డోజ సకల
మాయలు నీచేత మడిసె దుర్ద్యూతంబు నొనరించి రాజ్యంబు గొనియె ధర్మ
తనయునిచే నిప్డు దనచెయ్ది ఫలియించె నని యనుజూదంబునందుఁ బ్రాణ
ఆ. మోటుపడియె నెత్తమాటకు నీతండు, గఱచు ఱెల్ల గురునికాయనాశ
మునకు నయ్యె నీనృపుఁడ కాఁడె పాండునం, దనులతోడివైరమునకుఁ గర్త.
క. హిత మొనరించెద నంచుఁ, ధృతరాష్ట్రతనూభవునకుఁ దెక్కలికాఁ డై
మృతియొనరించెం దానును, మృతుఁ డయ్యెను భ్రాతృపుత్రమిత్రయుతముగన్.
మత్తకోకిల. వార లస్త్రహతాంగు లై యనవద్యలోకము గాంచి రీ
వైరకర్తయు నట్లు గాంచెను వారి నల్పవిచారులం
బోరి కెత్తెడునట్లుగాఁ దగఁ బొంది వెఱ్ఱులఁ జేసె నీ
క్రూరుఁ డందును నన్నదమ్ములకుఁ విరోధము నేయఁడే. 138

క. రుచిరాంగదు నస్త్రనిచయ, నిచితాంగకునిం గళింగనృపుఁ గంటి సమి
ద్విచరణవిహరణమున నితఁ, డచలితధృతి యగుట యొఱుఁగ నయ్యెడుఁ గృష్ణా.
ఆ. ఇతని చుట్టునున్న యెలనాగ లడలునఁ, గూరి వందియమును ముకుంద యొప్పా

1 మాన్చు. 2 సంతసంబు. 3 డట్టు లగ్గించునట్టె విన్న.

వాయ కున్న వారు బలితంపువడఁ బడ్డ, పుష్పదామకములపొలుపు దోఁప. 140
ఉత్సాహవృ త్తము. మానినీజనంబు నేరి మగధనాథుఁ డగుజయ-
త్సేనుచుట్టు నేడ్వ నధికదీననాదములకు నా
మానసంబు సాంద్రకరుణమయతఁ బొందె మోహనం
బైనయిట్టియేడ్పు లెందు నంబుజాక్షు వింటిమే. 141
సీ. కోసలనాథుండు భాసురమూ ర్తి బృహద్బలుచుట్టుఁ బ్రియాంగనాజ
నంబులు సేరి కంపంబుతోడఁ జెమర్చు కరముల నభిమన్యుకరవిముక్త
శరములఁ బెఱుకుచు బొరిమూర్ఛఁ బొరయుచు నప్పటికప్పటి కతనిముఖముఁ
దేతి చూచుచు విధిఁ దిట్టుచు శోకాగ్ని నుల్లంబు లెరియంగ నున్న వారు
ఆ. తునిమి వైవ నెండఁ దనికినఁ బెద్దయు, వంది చూడ్కి దిగువ వలను కలిమి
దొఱఁగ కున్న యట్టితోయజంబులచంద, మయ్యోఁ జూడ వీరియాననములు. 142
వ. ద్రోణబాణపరపీడితప్రాణు లై పడియున్న వారు ధృష్టద్యుమ్ననందనులు. 143
మత్తకోకిల. అంగదంబులుఁ గంకణంబులు హారవల్లులు నాదిగా
నంగకంబులభూషణంబులు హారికాంతి వెలుంగఁగా
సంగరాంగణభూమికిం దమచారుభావ మలంక్రియా
సంగతిం గలిగింప నొప్పిరి శౌరి చూచిన వీరలన్. 144
నర్కటము. త్వరితరథాశ్వమారుత[1]గతస్ఫురితాకృతి ధ్వై
శరబహుళార్చిరుద్ధమవిశాలతఁ బొల్చుధను
ర్ధరుఁ డనుచిచ్చుపై శలభకోటిగతిం బడి మ్రం
దిరిఁ గనుఁగొంచె యేవుర నుదీర్ణులఁ గేకయులన్. 145
క. పంచాననంబుచేతం, బంచత్వముఁ బొంది యున్న బంధురకరిఁ బో
లించుటకుం దగి యొప్పెం, బొంచాలుఁడు ద్రోణుకడిమిఁ బడి కంసారీ. 146
శ. ద్రుపదనృపాలునిధవళా,తపత్ర మస్త్రంబు లెచ్చోటు దాఁకక జిగి యా
రిపొలిచె శారదచంద్రుం, డుపమాపాత్రంబు గాఁగ నుర్వి యనుదివిన్. 147
తే. వల్లభులును గోడండ్రు నీవసుమతీశ్వ,రునకు నగ్నిసంస్కారంబు నొనరఁ జేసి
యుమ్మలికమునఁ దద్దయు వెమ్మునంత,రంగములతోడ నరిగిరి గంగఁ దెసకు. 148
క. ద్రోణుఁడు దలరం దలపడి, బాణకళావేది చేదిపతి యుజ్జ్వలత
ద్బాణహతిఁ గూలి సమర, క్షోణిపరిష్కార మగుచు శోభిల్లెఁ గడున్. 149
తే. తలయుఁ గాళ్ళుఁ దమయూరుతలములందు
బెట్టికొని వీనిభార్యలు బెట్టిదంపు
టడలుతోఁకునఁ [2]గడు బెగ డారఁ గూరు
నుల్లములతోడఁ బలవించు చున్న వారు. 150

---

1 జవస్ఫురి. 2 బలు వెగ డార; గడు చగ నార.

క. మానవనాథు లనేకులు, వీనిభుజావిక్రమంబువేఁడిఁ బడిరి నీ
మేనమఱఁది శిశుపాలుని, సూనుం డీధృష్టకేతుఁ జూచితె కృష్ణా. 151

ఉత్సాహవృత్తము. అతనినందనుఁడు సుకేతుఁ డల్లవాఁడె ద్రోణపా
తితుఁడు వీనిఁ జూడఁగా మదిక్ సుయోధనుండుఁ ద
త్సుతుఁడుఁ దోఁచు చున్న వారు శోకవహ్ని తాప మూ
ర్జితము గాఁగ బంధుజనులచిత్త మెంత గుందునో. 152

తే. అల్లవారె యవంతీశ లధికబాహు, బలులు విందానువిందులు బహుళభూష
ణోజ్జ్వలులు పడియున్న వా రుగ్రవాయు, పతితకుసుమితనవసాలభంగి దోఁప. 153

వ. అని చూపి యి ట్లనియె. 154

సీ. శాంతనవుండు నాచార్యుండుఁ గర్ణుండు భూరిశ్రవుఁడు గురుపుత్రకుండుఁ
గృపుఁడు సైంధవుఁడును గృతవర్మయును గురురాజు నమానుషరథికవరులుఁ
గలయంగ నెన్నెడుకొలఁదులవారె వా రలిగినఁ జెడుదు రయ్యమరు లైన
నట్టివీరులబారి కగపడి యుండియు నేమియుఁ గా రైతి రీవ్రఁ బొండు

తే. తనయు లందఱు నీకూర్మితమ్ముఁడును మ
హాద్భుత మ్మిది దలఁప భీష్మాదు లైన
వారి నటె పోర నిర్జింప వచ్చు నెట్టి
పనియు భరమె దైవమునకుఁ బద్మనాభ. 155

వ. దైవంబు దుర్యోధనాదు లగునూర్వురకు నొక్కెత్తున నిట్లగునే యనివెండియు.

తరువోజ. కురురాజు మొదలైనకొడుకులనెల్లఁ గోల్పోవు టిప్పుడు గోవింద కలిగె
నరిగితి సంధి సేయఁగ రాక [1]యున్న నట యట్లు నీ చెప్ప లైనది కాదె
పరమహితంబుగఁ బలికిరి గంగపట్టియు విదురుండు పాటించి పెక్కు
వెరవుల నొత్తిన విన నైతి నావివేకుల [2]చూపేల వృథ వోవ నేర్చు. 157

వ. అని పలికి పశ్చాత్తాపదుఃఖంబు పెల్లున నొల్లంబోయి తెలిసి చిత్తస్థాయి యైన
పుత్రశోకం బడరి యలఁతి గానియలఁతఁ బెట్ట నూర కుండి యక్కోపవరాజ
పత్ని పద్మనాభుదెసఁ గనుంగొని కోపోద్దీపిత యై. 158

సీ. ధృతరాష్ట్రపాండుభూపతులకుమారులు తమలోన నీసున సమరమునకుఁ
దొడఁగిన నీ వడ్డపడ వైతి తగుచాలు మానిసుల్ గలిగియు మాననీయ
వాక్యుండ వయ్యును శక్యసమస్తకార్యుం డనఁ బేరొక్కనియును నుచ్చకి
చేసితి కురురాజుఁ జెఱుపన తిరిగితి నిఖలరాజులఁ బదసీకములను

ఆ. నామ మడఁచి తెల్లభూములుఁ బొడరొయ్య, నంతవట్టు ఫలము ననుభవింపు
మే పడంగ నిన్ను శాపానలజ్వాల, దగ్ధమూర్తిఁ జేయుదాన వినుము. 159

---

1 మగుడ నట్లొప్ప కీవప్ప డనినట్లకాదె. 2 మాటేల.

గాంధారి శ్రీకృష్ణునకు శాపం బిచ్చుట.

సీ. పూని పాతివ్రత్యపుణ్యఫలంబున సంపాదితం బైనసార[1]తపము
బలిమి సాధనముగాఁ బలికెద ను త్తమజ్ఞాతులఁ దమలోన సంగరమునఁ
బొలియఁ జేసితి గాన పొలియుదు రన్యోన్యఘాతుకు లై భవజ్జాతిజనులు
నీవును దప్పక నేఁ డాదిగా ముప్ప[2]దా అగునేఁ డైన-యద్దినమున
తే. నరయ ది క్కెవ్వరును లేనియగ్గలంపుఁ, గుత్సితంపుఁ దెఱంగునఁ గూలువాఁడ
విట్లు మీవధూజనములు నేడ్చువారు, పతుల సుతులను బంధులఁ బనివి పనివి.
క. అని ఘోరంబుగఁ బలికిన, విని విపులమనస్కుఁ డైనవిష్ణుఁడు చిఱున
వ్వున నానన మొప్పఁగ న,వ్వనితకు ని ట్లనియె గౌరవస్తుత్యముగన్. 161
తే. మున్న కాదె యాదవులకు మునివరేణ్య, కలితదారుణశాపంబు గలదు నీకు
నేల చర్వితచర్వణ మిట్లు సేయ, దీన నీ వేమి త్రవ్వితి దానిఁ జెపుమ. 162
క. యదువంశజాతులకుఁ ద,ప్పదు నాశము వారి సురలుఁ బరిమార్పఁగ లే
రది కారణంబు గాఁగఁ దె,గుదు రొండొరుచేత రణము ఘోరత్వమునన్. 163
తే. అనినపలుకులు విని పాండుతనయు లెదలు, వెఱపు పెంపునఁ గంపింప విహ్వలించి
యాత్మజీవితములదెస నాస లఱుఁగు, వదల విడిచిరి గౌరవవంశవర్య. 164
వ. ఇట్లు పలికినయచ్యుతుం డద్దేవి నుద్దేశించి లేవమ్మా మృతు లైనసకలబంధుమి
త్రులకు నగ్ని కార్యంబులు సేయింప వలయు నని వెండియు. 165
సీ. వినుము గాంధారి నీతనయుండు చేయుదుర్న్యయము లెఱుంగవె నాకు నీకు
శాంతనవునకు నాచార్యునకును బాహ్లీకునకుఁ దండ్రికి మాన్పఁ గొలఁదిగాని
దుర్మానమున నట్లు దొడరి యి ట్లయ్యె మీయపరాధమున వచ్చినట్టికీడు
నకు నింతనొవ్వంగ ననుబల్కఁదగునె యుమ్మలికంబు ధృతిఁబట్టి మాన్పుమింకఁ
తే. జేటునకుఁ జావునకు వగఁ జెందుజనుల
కినుమడింపఁడె మానసమున నలంత
రాచకూఁతుండ్రు సుతుల సంగ్రామనిరత
హృదయు లగువారిఁ గాంచఁ గోరుదుర కాదె. 166
వ. అని చెవి సూఁడినట్లు పలికిన విని నిరుత్తరయై గాంధారి యూరకుండె నట్టియెడ
ధృతరాష్ట్రుండు ధర్మనందనుతో నీవు మనమొనలం గలజనులకొలంది యెఱుం
గుదు చచ్చినవారి లెక్క దలంతేని నా కెఱిఁగింపు మని పల్కిన విను మెఱుక
పడ్డవా [4]రుత్తమజనంబులు డెబ్బదియాఱుకోట్లు నిరువది వేలును ప్రుక్కడిమూఁక
యెరువదినాలుగువేలు మున్నూటయిరువండ్రుఁ దెగి రని చెప్పిన నమ్మనుజపతి
వీ రిందఱు నేగతికిఁ బోదు రనుటయు. 167
తే. ప్రవ్వి రాత్మదేహాములు సమిద్ధ మైన
యస్త్రవహ్ని వేల్చిరి వా గమనలోక

---

1 ఫలము. 2 డాఱవయేఁడగు సంవత్సరమున. 3 దుర్మానియట్లులు. 4 ముప్పదంబులు.

మునకుఁ జని [1]నిర్జ రాంగనాజనవిలసితుఁ
డై నయమ రేంద్రసకుఁ బూజ్యు లగుదు రధిప. 168

క. తఱచుగ శస్త్రాస్త్రంబులు, నెఱఁకులు దూఱినఁ జలించి నిజధై ర్యంబుల్
మఱచి తెరలి చచ్చిరి కొం,దఱు గుహ్యకగతికిఁ బోవఁదగుదురు వారల్. 169

క. సమరమున నెత్తెఱంగున, సమసిననుం గీడు తెరువు చన [2]రు త్తమలో
కమునకు పోదురు జనములు, ప్రముదితు లై యండ్రు బుధులు పౌరవముఖ్యా. 170

క. అనిన విని నాథవంతులు, ననాథులును నైనవీరి కందఱికుఁ గృపా
ధనలోల చేయఁగా వ,చ్చున కాదే యగ్ని కార్యశోభనముఁ దగన్. 171

వ. అని పలుకుటయు ధర్మనందనుం డి ట్లను నీయఖిలజనంబులు నాహితాగ్నుల
యట్ల యట్లుం గాక వీర లిందఱ కుదకదహనక్రియాకరణయోగ్యులును లేరు
మన మేది కొలఁదిగా నిప్పని నేయుద మని పలికి తా రజ్ఞాతవాసంబు నిర్వ
హించి సముచితప్ర కారంబున విరాటాదులచేతం బరిజ్ఞాతు లైనసమయంబున
సంగతుం డై యది మొదలుగాఁ జెల్లెడుశాంతికపౌష్టికాది శ్రౌతస్మార్తక్రియా
కలాపంబులు నడపుచుం దమయొద్ద నున్న ధౌమ్య నాలోకించి విదురుని సంజ
యునిఁ గనుంగొని మీరు భరతకులులకుం దక్కఁ ననాథవంతు లైనవారలకు
విధ్యుక్తంబుగా నగ్ని సంస్కారంబు నేయుం డని పనిచి యత్తెఱంగునకుం దోడు
పడుటకై సూతజనంబులను దత్కాలసమాగతు లైనకరిపురజనంబులోనం
దగువారి నిరూపించి మున్న తెప్పించినచందనాగురుఖండక్షౌమవసనకస్తూరికా
కుంకుమఘృతతైలప్రభృతు లగువలయువస్తువు లాధౌమ్యముఖ్యుల కొప్పించి
నవా రయ్యవసరంబునం గూడికొనినబహు బ్రాహ్మణసంఘంబులతోఁ జని
దుర్యోధనదుశ్శాసనకర్ణశల్యాదులకు నభిమన్యుఘటో త్కచవిరాటధృష్టకేతుప్ర
ముఖులకును దక్కఁను బేరెఱుకపడునానాదేశాధీశులకుం బ్రచురకాష్ఠసంచ
యంబులను భగ్నరథావయవధ్వజధనుశ్శరకుంతాదులను సొదలు వేర్పించి
పితృమేధక్రియలు నడపి చిచ్చునం జొనిపి యనాథవంతు లైనభూకాంతుల
ననేకసహస్రసంఖ్యలం బ్రోవులుగాఁ బెట్టించి సమగ్రదారుసముదయంబు
లమర్చి యగ్ని యిచ్చి రప్పుడు ఋగ్యజుస్సామపఠనరవంబులును సామగాననాదంబులు
ను రమణీరోదనధ్వనులును రోదసీకుహరంబు నిండె ధూమంబున దిక్కులు పిక్క
టిల్లఁ జేతనభూతంబుల కెల్ల విపులవిషాదం బావహిల్లె నవ్విధంబునం దగవునడ
పించి. 172

ఆంతి ధర్మజునకుఁ గర్ణుండు దనకొడు కగుట దెలుపుట.

సీ. భూవర కురువంశపుంగవుం డగుధర్మతనయుండు ధృతరాష్ట్ర వినయ మొప్ప
మున్నిడుకొని యాఁడు మొ త్తంబుఁ దోడ్కొని బంధుజనంబులు బలసి రాఁగ
నరిగి గంగాస్నాన మాచరించి తిలోదకప్రదానము సర్వకౌరవులకు

---

1 నిర్ఝరాదరంబుగ విలసితు. 2 రుమరుల్లో, కమునక.

నయా్యంబి కేయుఁడు నక్కు-రుభార్యలు ననుజులుఁ దానును నధికనిష్ఠఁ
ఆ. జేసి రతనికడకు నాసమయంబున, నడలు నెమ్మనమున నడరి క్రమ్ము
కన్నునీరు మొగము గప్పంగఁ జని కుంతి, యెల్లవారు వినఁగ నిట్టు లనియె.
తరల వినుము కౌరవకోటికిం దనవిల్లు పెట్టనికోటగా
నని యెనర్చి భవద్బలంబుల నన్నిటి మిము నేవురం -
దనిపి యంబరచారు లెల్లను దన్ను మెచ్చి నుతింపఁ బా
ర్థునిమహాస్త్రము బల్విడిం దలద్రుంపఁ గూలినకర్ణునిన్. 174
క. జను లెల్లను రాధేయుం, డనుటను మీరలును వాని నట్టులకా నే
మ్మనమునఁ దలంతు రటు గా, దనఘు మదీయాత్మజన్ముఁ డాతం డరయన్. 175
ఆ. మీకు నగ్రజుండు నాకు భాస్కరుదయ, లలితకవచకుండలములతోడఁ
బుట్టినాఁడు గానఁ బోయంగవలయుఁ ది,లోదకంబు లమ్మహోన్నతునకు. 176
వ. అని తదీయజన్మప్రకారంబును దివాకరుప్రసాదభావంబును జెప్పుటయు దుస్స
హంబు లగునమ్మాటలు చెవులు సూఁడిన ట్లయిన బొండవులు పరమదుగిళా
వేశంబు నొంది రందు భీమాదులు నివ్వెఱపడి యుండ ధర్మనందనుండు దల్లడి
ల్లుచుం దల్లితో ని ట్లనియె. 177
సీ. అనిలజార్జునుల మార్కొన నేర్చె నెవ్వనియుత్సాహమూఁది సుయోధనుండు
వై దేహపాండ్రాదివసుధేశు లెవ్వనికడిమిసొంపున నరిగాఁపు లైరి
మనసైన్యకోటి యెవ్వనిబాహువీర్యసంపద కోడి యంతంత నొదుఁగుచుండు
నద్భుతం బొనరించె నమరుల కెవ్వనియసమానవివిధదివ్యాస్త్రమహిమ
తే. మమ్ము నందఱ నెవ్వనిమహితశక్తి, యొక్కఁడై సంగరంబునఁ జిక్కుపఱిచె
నట్టికర్ణునిఁ గొంగున నగ్ని డాఁచి, నట్టు లెమ్మెయి డాఁచి తోయమ్మ చెపుమ.
క. అర్జునుఁ డొకరుఁడు దక్కఁ, పార్జితశౌర్యమున నమ్మహాబాహుని వి
స్ఫూర్జితరథమున కెదు రై, గర్జిల్లఁగ రథికుఁ డెందుఁ గలుగునె జననీ. 179
తే. కర్ణుఁ దొలుచూలుగా నేల కంటి తల్లి, నీదుమంత్రంబు పరమవిషాదకారి
యయ్యె మాకెల్ల [1]నట్టినహాబలైక,గణ్య బ్రుంగుడుఁఅఁచుట కారణమున.
తరువోజ. భానుపుత్రునిచావు బంధుల నెల్లఁ బరమసంతాపంబు పాల్పడఁ జేసె
మానితబలుఁ డభిమన్యుండు పోర మడిసినప్పుడు నిట్టిమఱుకువ నాత్మ
మానదు ద్రౌపదేయులనాశమునకు నుడుక దివ్విధమున నుల్లంబు ద్రుపద
సూనులు ధృతరాష్ట్రసుతులును ద్రుంగుచొప్పున కిమ్మెయిఁ జొర గడల్ చాల.
ఆ. అతఁడు మాకు నన్న యని మున్న [2]యెఱుఁగంగఁ
గన్నఁ గుఱుకులంబు గలఁగఁబడక
మనుము మట్టు లైన [3]మనుజలోకమునకుఁ

---

1 నట్టి బలైకగణ్యుఁ, గర్ణబ్రుంగుడు. 2 యెఱుఁగుట, గలుగునేని కులము గలఁగఁ.
3 మనుజలోకమునన.

[1]గలుగ దడలు మాకుఁ గలుగ దడలు. 182

వ అని విలాపంబు సేసి విషాదశిథిలవర్ణంబులతో గోత్రనామంబు లుగ్గ
డించుచు నమ్మార్తాండనందనునకుం దిలోదకప్రదానంబు సేసెఁ దదనంత
రంబ భీమార్జుననకులసహదేవులుం జేరి రట్లు కర్ణుండు పాండవాగ్రజుం డగుట
యెఱింగి కురువధూజనంబు లార్తనాదంబు లెసంగ నాక్రందించిరి ధృతరా
ష్ట్రుండును గాంధారికుంతీపూర్వకంబుగా నతనికి నుదకకర్మం బాచరించె నయ్య
జాతశత్రుండాదినేఁ పుత్రునివలనిసౌభాగ్యత్రంబువలనఁబరిచారికాసమేతంబుగాఁ
దదాభర్యల రావించి గారవించి యతనికై యనేకవిధపుణ్యకర్మంబులు భూరి
దక్షిణంబులుగా ననుష్ఠించి కృతకృత్యతానందంబునొంది సకలబంధుసహితం
బుగా గంగాసముత్తరణం బాచరించె నని యిట్లఖిలజనాభినందితుండగుధర్మ
నందనుండు గర్ణుం దమయన్న యని యెఱింగినతెఱంగు వైశంపాయనుండు
జనమేజయున కెఱింగించిన నజ్జనపతి కురువంశుం డగునయ్యుధిష్ఠిరువర్తనం
బటమీఁద నెట్లుసెల్లె నని యడుగుటయు. 183

మందాక్రాంతము. వీణానాద ప్రతిమనిగమావిర్భవత్సారపుణ్య
శ్రేణీసంపాదిత [2]విమలతాస్థేమనిర్లేపచిత్త
త్రాణక్రీడాకలనసతతోత్సాహవద్దివ్యభావా
ప్రాణాపానాహరణనిపుణప్రావణీయానుభావా. 184

క. త్వంతాహంతానిరసన, శాంతాంతఃకరణయోగిజనవిజ్ఞేయా
చింతాసాగరమగ్న, భ్రాంతజనాధ్యేయ పరమభక్తివిధేయా. 185

మాలిని. భరితనియమచేతఃపద్మవిజ్ఞానకేలీ
పరిమళపరిపాకప్రౌఢసంపర్కశాలీ
పరిణతికృతదూష్యద్భంగిభూతాళిహేలా
కరణభృతిజగ[3]త్సంస్కర్తృతానందశీలా. 186

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కన సోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున స్త్రీపర్వంబునందు
సర్వంబును ద్వితీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి స్త్రీపర్వము సమాప్తము.

---

1 కాదు మఱియుం నెందుఁ గలదె యడలు. 2 సువిమలాశ్లేమనిర్లేపచిత్తా. 3 త్సంక్రాంతజ్ఞానంద.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము:—1927

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి	1-కి	రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము		1	4	
డిటో కాలికోబైండు		1	10	
అడవిమల్లెలు		0	8	
అధ్యాత్మరామాయణము, పద్యము	1	8		
అసంతుని ఛందము, ఛందోదర్పణం	0	14		
అనిరుద్ధచరిత్రము		0	8	
డిటో కాలికోబైండు		0	14	
అప్పకవీయము, శ్రీగిడుగురామమూర్తిపంతులుగారి విమర్శతో చక్కగ ముద్రితము		2	8	
అంబరీషోపాఖ్యానము, సటీక		0	4	
ఆముక్తమాల్యద, సటీక		3	8	
ఆంజనేయదండకం, హనుమద్దండకం	0	2		
ఆంధ్రభాగవతము, చక్కనిప్రతి	6	0		
డిటో అత్యుత్తమప్రతి 2-సం.	8	0		
ఆంధ్రభారతము, 7 సంపుటములు	15	12		
డిటో 3 సంపుటములప్రతి	15	0		
ఆది, సభాపర్వములుగలసంపుటం	2	4		
ఆరణ్యపర్వము ,,	2	4		
విరాటోద్యోగపర్వములు ,,	2	4		
భీష్మద్రోణపర్వములు ,,	2	4		
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు	2	4		
శాంతిపర్వము	2	4		
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	2	4		
ఆదిపంచకము, పద్యకావ్యము	6	8		
యుద్ధపరచకము ,,	4	4		
శాంతిసప్తకము ,,	4	4		
ఆంధ్రభారతవిమర్శనము	0	8		
ఆదిపర్వము, పెద్దచ్చు చిన్నసైజు	1	8		
ఆనందరంగరాట్ఛందము	1	8		

	ప్రతి	1-కి	రూ.	అ.
ఆంధ్రచంద్రాలోకము, సటీక		0	8	
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్య తీర్థజసమంచి శేషాద్రిశర్మకృతము, 5-సంపుటములు		12	0	
డిటో 7 సంపుటములు -		14	0	
ఆంధ్రబ్రహ్మాండపురాణము		5	0	
ఆంధ్రభాషాభూషణము		0	2	
ఆంధ్రనామసంగ్రహము వగైరా		0	12	
డిటో కాలికోబైండు		1	0	
ఆంధ్రభాషార్ణవము		0	12	
డిటో కాలికోబైండు		1	2	
ఆంధ్ర లలితోపాఖ్యానము		1	8	
ఉత్తరరామాయణము		2	0	
ఉత్తరహరివంశము		1	8	
కవికర్ణరసాయనము		1	8	
కవిసంశయవిచ్ఛేదము		0	6	
కళాపూర్ణోదయము		2	4	
కాశీఖండము, క్రొత్తకూర్పు		1	8	
డిటో కాలికోబైండు		1	12	
కుచేలోపాఖ్యానము, సటీక		0	4	
డిటో గట్టుప్రభుకృతము		0	6	
కృష్ణరాయవిజయము		0	8	
గజేంద్రమోక్షము, సటీక		0	8	
డిటో కాలికోబైండు		0	10	
గణికాగుణప్రవర్తనతారావళి		0	2	
గద్యపద్యసంగ్రహము		0	10	
గరుడాచలయతిగానము		0	2	
గోపీనాథరామాయణము, 2-సం		7	8	
చాటుపద్యమణిమంజరి, 1-వభాగ.		1	4	
డిటో రెండవభాగము		1	10	
చెన్నబసవపురాణము		1	2	
జైమినిభారతము		1	0	

ఆంధ్ర గ్రంథములు.

	ప్రతి	1-కి	రూ.	అ.
తారాశశాంకవిజయము		0		12
డిటో కాలికోబైండు		1		4
తెనుఁగుసమస్యలు		0		2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము కేతనకవికృతము		1		8
దశావతారచరిత్ర, క్రొత్తకూర్పు		2		0
దసరాపద్యములు		0		1
ధ్రువోపాఖ్యానము, సటీక		0		8
నరసభూపాలీయము, అట్టబైండు		0		10
డిడో కాలికోబైండు		1		0
నలోపాఖ్యానము, సటీక		0		6
నలచరిత్ర, ద్విపద		0		14
నిర్వచనోత్తరరామాయణము		0		12
నిరంకుశోపాఖ్యానము		0		6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము		0		4
నీలాసుందరీపరిణయము		0		4
డిటో కాలికోబైండు		0		8
నృసింహపురాణము		1		0
,, కాలికోబైండు		1		6
పంచతంత్రము, నారాయణకవిది		0		12
డిటో కాలికోబైండు		1		2
డిటో వేంకటనాథరాజకవిది		1		4
,, కాలికోబైండు		1		8
ప్రబంధరత్నావళి		1		8
ప్రభావతీప్రద్యుమ్నము		0		10
డిటో కాలికోబైండు		0		14
పారిజాతాపహరణము, చిన్నసైజు		0		8
డిటో కాలికోబైండు		0		12
బసవపురాణము		2		4
బ్రహ్మోత్తరఖండము		1		0
బిల్హణీయము, చక్కనికూర్పు		0		8
డిటో కాలికోబైండు		0		12
భాస్కరరామాయణము, క్రొత్త కూర్పు		4		0

	ప్రతి	1-కి	రూ.	అ.
భోగినీదండకము		0		1
భోజరాజీయము, అనంతామాత్య		1		2
మనుచరిత్ర, సటీక వావిళ్ల రామస్వామి శాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీద స్పుటమైన అక్షరములతో చక్కగ ముద్రితము		2		0
మార్కండేయపురాణము, మారన		1		12
డిటో కాలికోబైండు		2		2
మొల్లరామాయణము, చిన్నసైజు		0		10
డిటో కాలికోబైండు		0		14
రత్నపరీక్ష, సాంధ్రతాత్పర్యము		0		3
రసికజనమనోభిరామము		0		12
డిటో కాలికోబైండు		1		0
రంగనాథరామాయణము, ద్విపద		3		8
రంగరాయచరిత్రము		0		8
డిటో కాలికోబైండు		0		12
రాఘవపాండవీయము, సటీక		2		0
రాజశేఖరవిలాసము		0		8
డిటో కాలికోబైండు		0		12
రాజయోగసారము, ద్విపద		0		4
రామరాజీయము, చక్కనిప్రతి		0		12
రామాభ్యుదయము		1		4
డిటో కాలికోబైండు		1		10
రుక్మిణీకల్యాణము, సటీక		0		8
డిటో కాలికోబైండు		0		10
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి		0		8
డిటో కాలికోబైండు		0		12
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము		0		10
డిటో కాలికోబైండు		0		14
లంకావిజయము, రావణదమ్మీయము		1		4
డిటో కాలికోబైండు		1		8

	ప్రతి	1-కి	రూ.	అ.
వసుచరిత్రవిమర్శనము		1	0	
వసుచరిత్ర, సవ్యాఖ్యానము		4	0	
వశిష్టజనకసంవాదము(వేదాంతం)		0	8	
వాసిష్టరామాయణము, ద్విపద		1	4	
విక్రమార్కచరిత్ర, జక్కనకవిది		1	4	
డిటో కాలికోబైండు		1	10	
విజయవిలాసము		0	8	
డిటో కాలికోబైండు		0	12	
విదురనీతి, సటీక, ఆంధ్రభారతము లోనిది		0	5	
వీరభద్రవిజయము		0	12	
వేంకటాచలమాహాత్మ్యము		1	0	
డిటో కాలికోబైండు		1	6	
వేమనపద్యములు, చక్కనికూర్పు		0	6	
,, బ్రౌనుదొరగారిఇంగ్లీషుతో		1	4	
వేమనపద్యములు(2769) చిన్నసైజు		1	12	
,, (2769)ఆంధ్రతాత్పర్యము		3	8	
వైజయంతీవిలాసం, చక్కనికూర్పు		0	8	
వైశ్యపురాణము		1	4	
శకుంతలాపరిణయం, కృష్ణకవికృతం		0	12	
శతకంఠరామాయణము		0	12	
శశిరేఖాపరిణయము, అప్పప్పకవి		0	12	
శివలీలావిలాసము		0	6	
శ్రీనాథునివీథినాటకము		0	2	
శృంగారనైషధము, శ్రీనాథకవిది		1	0	
డిటో కాలికోబైండు		1	6	
శృంగారశాకుంతలము, పినవీరభద్ర కవిది		0	12	
సహస్రకంఠరామాయణము		0	12	
సప్తమస్కంధము, ప్రహ్లాదచరిత్ర		0	6	
,, సటీక, చిన్నసైజు		1	0	
డిటో కాలికోబైండు		1	4	
సారంగధరచరిత్ర, వేంకటకవి		0	10	
సానందోపాఖ్యానము, శివరామకవి		1	0	

	ప్రతి	1-కి	రూ.	అ.
సీతారామాంజనేయసంవాదము, సటీక		2	0	
డిటో మేలుప్రతి, కాలికో		3	8	
సులక్షణసారము, సటీక		0	10	
డిటో కాలికోబైండు		0	14	
హరిశ్చంద్రోపాఖ్యానము		0	12	
డిటో కాలికోబైండు		1	2	
హరివంశము, క్రొత్తకూర్పు		3	0	
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక		2	8	
హంసవింశతి, నారాయణామాత్య		0	14	
డిటో కాలికోబైండు		1	4	
హాలాస్యమాహాత్మ్యము		1	0	
శతకములు.				
భక్తిరసశతకసంపుటము	1	2	0	
,,	11	2	0	
ఆంధ్రనాయకశతకము		0	4	
మాతృశతకము		0	1	
సుమతిశతకము, సటీక		0	3	
కుమారీశతకము ,,		0	3	
దాశరథీశతకము ,,		0	4	
మానసబోధశతకము,,		0	3	
భాస్కరశతకము ,,		0	4	
కలువాయిశతకము ,,		0	4	
కవిచౌడప్పశతకము		0	2	
నృసింహశతకము		0	3	
చంద్రశేఖరశతకము		0	2	
దేవకీనందనశతకము		0	2	
సర్వేశ్వరశతకము		0	2	
సంపంగిమన్నశతకము		0	2	
కాంతాలలామశతకము		0	4	
కృష్ణశతకము		0	2	
వేణుగోపాలశతకము		0	4	
వృషాధిపశతకము		0	2	

	ప్రతి	రూ.	అ.
నారాయణశతకము		0	2
సింహాద్రినారసింహశతకము		0	3
జగన్నాయకశతకము		0	2
ప్రసన్న రాఘవశతకము		0	3
రామరాఘవశతకము		0	2
రామరామశతకము		0	2
రామతారకశతకము		0	4
రామప్రభుశతకము		0	2
రామలింగేశశతకము		0	3
భద్రాద్రిరామశతకము		0	2
ఉన్నవరాజగోపాలశతకము		0	4
శివముకుందశతకము		0	2
సదానందయోగిశతకము		0	2
ఉద్దండరాయశతకము		0	2
కామేశ్వరీశతకము		0	2
గొట్టుముక్కలరాజగోపాలశతకం		0	2
చెన్నమల్లుసీసములు		0	2
జ్ఞానప్రసూనాంబికాశతకము		0	3
పార్థసారథిశతకము, పానకాల రాయవిరచితము		0	2
భక్తచింతామణిశతకము		0	2
మహిజామనోహరశతకము		0	2
మహిషాసురమర్దనిశతకము		0	2
మాధవశతకము		0	2
మారుతిశతకము		0	2
ముకుందశతకము		0	2
రఘువీరశతకము		0	2
రఘుతిలకశతకము		0	2
రమానాయకశతకము		0	2
రంగేశశతకము		0	4
రమాధీశ్వరశతకము		0	2
రాజశేఖరశతకము		0	2
రుక్మిణీపతిశతకము		0	2
రేఫాల రాజలింగశతకము		0	4

	ప్రతి	రూ.	అ.
లావణ్యశతకము		0	4
విశ్వనాథశతకము		0	4
శివశతకము		0	2
శ్రీశైలమల్లేశ్వరశతకము		0	2
శిఖినరసింహశతకము, శకునశాస్త్రం		0	4
శ్రీనివాసశతకము		0	2
సీతాపతిశతకము		0	2
సూర్యనారాయణశతకము		0	2
ఒంటిమిట్ట రఘువీరశతకము		0	2
కాళహస్తీశ్వరశతకము		0	2
కాళహస్తిశతకము 'సాంబశివా మహాప్రభో'		0	2
కుక్కుటేశ్వరశతకము		0	3
కీరవాణిశతకము		0	4
చిత్తబోధశతకము, తాత్పర్యసహి		0	3

నాటకములు

ఎలెక్షన్ ప్రహసనము		0	2
శూరబొబ్బిలినాటకము		0	12
కమలాపహరణనాటకము		1	4
కర్ణభారము		0	2
మధ్యమవ్యాయోగము		0	3
రామవనవాసనాటకము		0	12
విచిత్రపాదుకాపట్టాభిషేకము		0	12
పాండవాజ్ఞాతవాసనాటకము		0	12
చినరంగారాయనాటకము		0	6
సంస్కారదర్పణము		0	12
స్వర్ణచూతము, ఎనమండ్ర నారాయణమూర్తిగారిది		0	10
కృష్ణాకుమారినాటకము		0	10

వచనగ్రంథములు.

ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, 3 సంపుటములు		7	0
డిటో ఒకటోసంపుటము		6	8
తిలకుగారిసెక్యూరిటీకేసు, ఉపన్యా		0	14

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
యజుర్వేదకథాసంగ్రహము	0	8
హైందవ చక్రవర్తులు	1	0
శ్రీవివేకానందవిజయము	1	12
ప్రాచీనదేశచరిత్రలు	1	12
భారతరమణీమణులు, ప్రథమభాగం	0	12
,, రెండవభాగం	0	8
వీరాంగనలు	0	12
పతివ్రతలకథలు	1	8
శ్రీమహాభక్తవిజయం, ప్రతిమలతో	4	0
నవనాథభక్తులచరిత్రము	2	0
నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది	0	8
పంచతంత్రము, వచనం, సులభశైలి	0	8
హితోపదేశము, సులభశైలి	0	12
సంగ్రహరామాయణము	0	10
సంగ్రహభారతము	1	0
సంగ్రహభాగవతము	1	0
తెనాలిరామలింగనికథలు, జీవితం	0	4
సంస్కృతనాటకకథలు	1	4
దశకుమారచరిత్రము	1	8
మదనకామరాజుకథలు	0	14
దక్కనుపూర్వకథలు	1	8
భోజకాళిదాసుకథలు	0	12
భోజునికథలు	0	8
విక్రమార్కునికథలు	0	8
బేతాళునికథలు	0	8
పరమానందశిష్యులకథలు	0	3
వైద్యులకథలు	0	4
తాతాచార్యులకథలు	0	6
సలుగురుమంత్రులకథలు	0	4
అయిదుగురుదొంగలకథలు	0	6

	ప్రతి 1-కి రూ.	అ.
జీవితచరిత్రలు		
స్వామిరామతీర్థజీవితము	0	2
శ్రీరామానుజాచార్యచరిత్ర	0	2
శాలివాహనచరిత్ర	0	3
శ్రీలాలాలజ్‌పతిరాయిజీవితము	0	2
రామకృష్ణపరమహంసచరిత్రము	0	3
బాలగంగాధరతిలకు చరిత్రము	0	4
శ్రీగోపాలకృష్ణగోక్లేజీవితము	0	2
శ్రీమహాదేవగోవిందరానడేజీవితం	0	2
శివాజీచరిత్ర, ప్రతిమతో	0	8
బుద్ధచరిత్రము ,,	0	4
శ్రీశంకరాచార్యచరిత్ర, ప్రతిమతో	0	3
శ్రీవేమనయోగిజీవితము ,,	0	2
దాదాభాయినౌరోజీచరిత్ర ,,	0	2
శ్రీకరంచంద్‌గాంధిజీవితము ,,	0	4
గౌరాంగచైతన్యస్వామిజీవితం	0	4
నెపోలియన్‌చక్రవర్తిచరిత్రము	0	4
సోదరినివేదితజీవితము ప్రతిమతో	0	2
శ్రీగైక్వారుగారిజీవితము ,,	0	2
వివేకానందస్వామిజీవితము ,,	0	2
శ్రీకృష్ణదేవరాయచరిత్ర ,,	0	3
ఆనిబిసెంటుచరిత్ర, ప్రతిమతో	0	4
లార్డ్‌క్లైవుజీవితము ,,	0	8
శ్రీచిత్తరంజనదాసుజీవితము ,,	0	4
ఆలీసోదరుల జీవితము ,,	0	4
మైరావణచరిత్ర, చక్కనికూర్పు	0	1
పండితమదనమోహనమాళవ్యా	0	2
శ్రీరామమూర్తిగారి కవిజీవితము	3	8
అనంతసాగరము, బుక్కరాయ సముద్రచరిత్ర	0	12

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

318